ఓం



నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక



గ్రంధకర్త :

ర్భయానంద" "రాజయోగి" షేక్ మస్తాన్

ఓం


భగవద్గీత 18:66



శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో మోక్ష యిష్యామి మాశుచా

హే మనుష్యుడా ! "సర్వధర్మాన్" సమస్తమయిన ధర్మాధర్మములు గల సంకల్పరూప మాయా యెరుకయనే అహంకారాన్ని సమూలముగా పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచల సద్గురువు కటాక్షముచేత "పరిత్యజ్య" పరిత్యాగముచేసి (అంటే విడచిపెట్టి "మామేకం" [illegible]లు లేక అంతటా పరిపూర్ణమై నిండి ఒక్కటైయున్న [illegible]స్వరూపమునై యున్న నన్నొక్కనిని మాత్రమే [illegible] శరణుపొందుము. "అహం" అహంకారరహితమైయున్న నేను "త్వా" అహంకార మమకారములతో కూడి జన్మ బంధములో యున్న నిన్ను "సర్వపాపేభ్యో" సర్వ పాప పుణ్యములకు మూలమైన నేను నేను అనే సంకల్ప అహం ప్రవృత్తిని రహిత పరిచి "మోక్ష యిష్యామి" జనన మరణములనే ఘోర సంసార దుఃఖమునుండి విడిపించెదను "మాశుచా" కనుక శోకింపనవసరం లేదు దుఃఖ రహితముగా నిర్భయ నిర్వాణ పరిపూర్ణ పరమ గురు స్వరూమైన నా స్వరూపముగా మార్చి వేయుదును. ధైర్యముగా యుండుము.

జై గురుదేవ్



ప్రతులకు :

శ్రీ కృష్ణ అచలగురు బోధానంద ఆశ్రమం,

నాగారాంసింగ్ నగర్, 2వ లైన్, రోటరీనగర్,

వైరా రోడ్, ఖమ్మం - 507 002.

Sri Nehru Art Printers, Kmm-3.
Cell : 9848673073

మిత్రులందరికి విన్నపము మేము చేస్తున్న భక్తి ప్రచారం ఈ బ్లోగ్స్ ద్వారా చేస్తున్నాము

http://telugudevotionalswaranjali.blogspot.in
http://gitamakarandam.blogspot.in
http://sundaravignanagrandalayam.blogspot.in
http://hindudevotionalswaranjali.blogspot.in
http://www.4shared.com/account/dir/7389418/29f7347/sharing.html
http://www.4shared.com/account/dir/17611451/d787ef46/sharing.html
http://www.4shared.com/account/dir/10277723/80937010/sharing.html
http://www.4shared.com/account/dir/8542654/5e21d7f2/sharing.html
http://www.4shared.com/account/dir/13927785/d05881/sharing.html
http://www.4shared.com/account/dir/7389329/5bfa0697/sharing.html
http://www.4shared.com/account/dir/oR3TndoY/sharing.html
http://www.4shared.com/dir/F2rw-Nf_/sharing.html
http://www.4shared.com/account/dir/WNtoWpN7/sharing.html
http://www.4shared.com/account/dir/nxtsJpm4/sharing.html
http://www.4shared.com/dir/gaxNSDyA/sharing.html
http://www.4shared.com/account/dir/oR3TndoY/sharing.html
http://www.4shared.com/dir/F2rw-Nf_/sharing.html
http://www.4shared.com/dir/yEUzuoce/sharing.html
http://www.4shared.com/dir/ntqVRt35/sharing.html
http://www.4shared.com/dir/aEQCrlBZ/sharing.html
videos URL: http://www.youtube.com/ysreddy94hyd
PDF BOOKS URL: http://www.scribd.com/ysreddy94hyd
E mail ID: ysreddy94hyd@gmail.com
\our mediafire folderlinks
http://www.mediafire.com/?86epi81waeayl
http://www.mediafire.com/?7900suod857zc
http://www.mediafire.com/?45h5fdfw4igzi
http://www.mediafire.com/?6o6gdhk35zvbc
http://www.mediafire.com/?0t92fowb91g18
http://www.mediafire.com/?xw75pfuld2dyy

ఓం సద్గురుభ్యో నమః




నిర్భయ నిర్వాణ పరమార్ధ ప్రదీపిక



(వేదవేదాంత సిద్ధాంత సంప్రదాయిక గ్రంధరాజము)

సద్గురుచరణం భవభయహరణం



సద్గురుచరణం భవభయహరణం

శ్రీ కృష్ణ అచల గురు బోధానంద ఆశ్రమం - ఖమ్మం

రచయిత చిరునామా :

"అ॥ప॥ నిర్భయానంద రాజయోగి" **షేక్ మస్తాన్,**

నాగారాంసింగ్ నగర్, రెండవలైను, C/o. రోటరీనగర్,
వైరారోడ్, ఖమ్మం అర్బన్ మం॥, ఖమ్మం జిల్లా.



ప్రథమ ముద్రణ :
మార్చి - 2006

ప్రతులు :
1000 కాపీలు

హక్కులు :
రచయితవి

వెల :
రూ॥ 125-00



టైప్ సెట్టింగ్ & ప్రింటింగ్ :
శ్రీ నెహ్రూ ఆర్ట్ ప్రింటర్స్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ & బుక్ బైండర్స్
గాంధీచౌక్, ఖమ్మం - 507 003.
ఫోన్ : 08742 - 223388, సెల్ : 9848673073.

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

గ్రంథకర్త సంప్రదాయము

1) శ్రీ శ్రీధర స్వాములవారు

2) శ్రీ శివరామ దీక్షితులవారు

3) శ్రీ కంబాలూరి అప్పబ్రహ్మం గారు

4) శ్రీ పరశురామ సీతారామస్వామి గారు

5) శ్రీ భాగవత కృష్ణ ప్రభుదేశికేంద్రుల వారు

6) శ్రీ పీల్ఖానా లక్ష్మణ శంకరస్వాముల వారు

7) శ్రీ సచ్చిదానంద పగడాల వేంకటేశ్వర అవధూతస్వామి వారు

8) శ్రీ బోధానంద సజ్జా రామమూర్తి రాజయోగీంద్రులవారు
[శ్రీ నిజానంద మిట్టపల్లి సత్యనారాయణ రాజయోగిగారు]

9) శ్రీ నిర్భయానంద రాజయోగి "షేక్ మస్తాన్"

శ్రీ గురుభ్యోనమః



విషయ సూచిక

వ. నెం.	పేజీ నెం.
1) సభాప్రార్థన, గ్రంధ జాగ్రత్త కొరకు	1
2) బోధానంద సద్గురుపద్యమాలిక	2
3) నిజానందసద్గురు పద్యమాలిక	3
4) నిత్యసత్యాలు తెలుసుకుందాం	4
5) గ్రంధకర్త పరిచయం	5
6) గ్రంధ పరిచయ పీఠిక	8
7) గ్రంధంపై పెద్దల అభిప్రాయం	10
8) కృతజ్ఞత	13
9) గురుబోధాధికార పత్రం	15
10) పరిపూర్ణ పరమగురునిత్య ప్రార్ధన	16
11) ద్వాదశ ఆదర్శ సూత్రములు	17
12) పంచ సూత్రములు	20
13) నిర్వాణ నిర్ణయం	21
14) మానవజీవిత పరమార్ధం	22
15) త్వరపడుడు లెండు మేల్కొనుడు	27
16) గురువు గురువుసేవ యొక్క మహిమ	36
17) అచల సద్గురు పంచరత్న స్తోత్రములు	48
18) అచలగురు పంపరధ్యాన	49
19) స్నానం, పీఠశుద్ధి, అచల పరిపూర్ణ ధ్యానం	50
20) ఆసనశుద్ధి, విభూతిధారణ, స్త్రీ కుంకుమధారణ, ఆచమనము	51
21) ప్రథమ ఘంటారావం, ప్రాణాయామం, సంకల్పం	52

వ. నెం.	పేజీ నెం.
22) గురుమాలామంత్రం, సద్గురు ధ్యానం	53
23) లఘుపూజ	54
25) అ॥ప॥ బృహద్గురు పూజ	55
26) ఆవాహనం	56
27) సింహాసనం	57
28) పాదయోపాద్యం	58
29) అర్ఘ్యం	59
30) ఆచమనీయం	60
31) పంచామృతం	61
32) శుద్ధోదకం	62
33) వస్త్రయుగ్నం	63
34) యజ్ఞోపవీతం	64
35) ఆభరణం	65
36) గంధం	66
37) అక్షతాన్	67
38) పుష్పములు	68
39) అథాంగపూజయామి	69
40) అధపత్రపూజ	70
41) అష్టోత్తర శతనామావళి	71
42) ధూపం	74
43) దీపం	75
44) మహానైవేద్యం	76
45) పానీయం	77
46) ఫలోపహారం	78
47) తాంబూలం	79
48) దక్షిణ	80

వ. నెం.	పేజీ నెం.
49) మంగళ నీరాజనం	81
50) మంత్రపుష్పం	82
51) ఆత్మప్రదక్షిణం	83
52) సర్వోపచారపూజ	84
53) క్షమాపణ	85
54) తీర్థగ్రహణం, గురుప్రసాద గ్రహణం, అధమానసపంచపూజ	86
55) శ్లోకమంగళహారతి, కందార్థదరువు-మంగళహారతి ద్వాదశ ప్రణామములు	87
56) శ్రీసద్గురు పాదాష్టకం	90
57) బృహద్గురు పరంపర మంగళహారతి	92
58) సద్గురు మంగళహారతి	93
59) గురుపరంపర మంగళహారతి	94
60) గురుపూజా తత్వం	95
61) పూజా తత్వం	98
62) సృష్టియొక్కనిర్మాణ కాలం	99
63) సృష్టియొక్క నిర్ణయం	100
64) బ్రహ్మాండ పిండాండ సృష్టినిర్ణయం	103
65) సాంఖ్య విచారణ బ॥పి॥ నిర్ణయం, ఈశ్వరునియొక్క పంచవదనములు	104
66) శరీర నిర్ణయం	105
67) జీవుని స్థూలశరీరభాగం, లక్షలజీవుల నిర్ణయం	107
68) సర్వాంగ లక్షణము	108
69) విరాట్ విశ్వరూపము	110
70) బ్రహ్మాండ పంచభూతములు	111

వ. నెం.	పేజీ నెం.
71) పంచభూతముల స్థూలశరీర. నిర్ణయం	112
72) పంచతన్మాతృకల వలన కల్గిన ఇంద్రియములు	113
73) పంచశక్తులవల్ల జీవనిర్ణయం, పంచబీజముల వలన ప్రాణనిర్ణయం పంచఅధిష్టాన దేవతల ప్రత్యగాత్మ నిర్ణయం జీవుని స్వప్నావస్థ వ్యవహార నిర్ణయం	114
74) జీవుని వ్యవహార నిర్ణయం, జీవుని తుర్యావస్థ వ్యవహార నిర్ణయం	115
75) పంచవిధ నివృత్తి శుద్ధిమార్గం పంచకోశముల నిర్ణయం పంచభూతముల నిర్ణయం	116
76) అర్ధవంచక జ్ఞానములు	121
77) పంచవిధముక్తి నిర్ణయం	122
78) పంచభూతములయెరుక దేహం పంచకాశముల నిర్ణయం, పంచాగ్నుల నిర్ణయం	123
79) పంచ పితరుల నిర్ణయం, పంచయజ్ఞముల నిర్ణయం	124
80) పంచమహాపాపముల. నిర్ణయం పంచవన్నెల నిర్ణయం	128
81) పంచముద్ర నిర్ణయం	129
82) పం॥భు॥ నిర్ణయం, పం॥క॥ నిర్ణయం పం॥మ॥ నిర్ణయం	130
83) పంచాంగములు పం॥వివేకముల నిర్ణయం	131

వ. నెం.	పేజీ నెం.
84) పంచ భ్రమలయొక్క నిర్ణయం	134
85) ప॥ ముఖముల నిర్ణయం, ప॥ విధమానసిక స్నానములు ప॥ విధ పురుషుల నిర్ణయం	135
86) 34 తత్వముల నిర్ణయం	136
87) 96 తత్వములు, పంచశీలములు	137
88) పంచాష్టకములు, త్రిమూర్తుల నిర్ణయం త్రివేణుల నిర్ణయం	138
89) నాడీత్రయ నిర్ణయం మండలత్రయ నిర్ణయం	139
90) తాపత్రయ నిర్ణయం వాసత్రయ నిర్ణయం	140
91) వ్యాధిత్రయ నిర్ణయం ఇచ్ఛాత్రయ నిర్ణయం	141
92) మాయాత్రయము, త్రివిధగతుల నిర్ణయం	142
93) భావాత్రయ నిర్ణయము అంతర త్రిపుటల నిర్ణయం	143
94) మధ్యమ త్రిపుటల నిర్ణయం, బాహ్య త్రిపుటల నిర్ణయం రక్షణత్రయ నిర్ణయం	144
95) ఈశ్వరత్రయ నిర్ణయం, భక్తిత్రయ నిర్ణయం	145
96) జ్ఞానత్రయముల నిర్ణయం, జీవత్రయ నిర్ణయం	146
97) శరీరత్రయ నిర్ణయం	147

వ. నెం.	పేజీ నెం.
98) ప్రతిబంధత్రయ నిర్ణయం	149
99) సంశయత్రయ నిర్ణయం, వర్ణత్రయ నిర్ణయం	150
100) మౌనత్రయ నిర్ణయం, కర్మత్రయ నిర్ణయం	151
101) త్రివిధ తపస్సుల యొక్క నిర్ణయం	152
102) త్రివిధ ప్రసాద నిర్ణయం	155
103) దేశత్రయ నిర్ణయం	156
104) త్రివిధ కుంభక ప్రాణామయ నిర్ణయం	157
105) త్రివిధ అభ్యాసయోగ నిర్ణయం, ఋణత్రయ నిర్ణయం	158
106) త్రివిధ వైరాగ్య నిర్ణయం	159
107) ఈశణత్రయములు	160
108) ప్రత్రేషణ	164
109) త్రివిధ విభేదముల నిర్ణయం	167
110) త్రివిధ కర్మఫలత్యాగ నిర్ణయం, త్రివిధ మోక్షాధికారల నిర్ణయం త్రివిధ వేదనిర్ణయం	168
111) త్రివిధములైన పాప నిర్ణయాలు త్రివిధ ధ్యానాంగనిర్ణయం	169
112) త్రికరణముల నిర్ణయం మనస్సంబంధ పాపములు	170
113) మాకు పాపములెవ్వి అనగా	171
114) శరీర పాపములెవ్వి అనగా	172
115) త్రివిధ ప్రతీతులు చతుర్వేదముల నిర్ణయం	175
116) చతుర్విధ మహావాక్య నిర్ణయం, ప్రజ్ఞాన అనువాక్యార్థ నిర్ణయం	176

వ. నెం.	పేజీ నెం.
117) అహం బ్రహ్మోస్మియను వాక్యార్థ నిర్ణయం, తత్వమసియను వాక్యార్థ నిర్ణయం, అయిమాత్మ బ్రహ్మ వాక్యార్థ నిర్ణయం	177
118) చతుర్వేద మహావాక్య నిరసన నిర్ణయం	178
119) చతుర్విధ అవాంతర వాక్యనిర్ణయం, చతుర్విధ అతీత వాక్య నిర్ణయం	180
120) చతుర్విధ యోగముల, చతుర్విధ భూతముల, చతుర్విధ శృశ్రూషలనిర్ణయం	181
121) సాధన చతుష్టయ సంపత్తి నిర్ణయం	185
122) చతుర్విధ బ్రహ్మవేత్తల నిర్ణయం	188
123) చతుర్విధ భావపదార్థ ని॥	189
124) చతుర్విధ పురుషార్థముల నిర్ణయం	190
125) చతుర్విధ ధ్యాసలు	192
126) చతుర్విధ వాక్కుల నిర్ణయం	193
127) చతుర్విధ ఆశ్రమాలనిర్ణయం	194
128) చతుర్విధ మోక్షమార్గాల ని॥	195
129) చతుర్విధ మోక్షమార్గాల ని॥	204
130) చతుర్విధ జీవావస్థల ని॥, చతుర్విధ శారీరక అ॥ని॥	206
131) చతుర్విధ మానవజాతుల వర్ణముల ని॥, చతుర్విధ సంబంధాల ని॥	207
132) చతుర్విధ భక్తుల ని॥	208
133) అ॥ చతుష్టయ నిర్ణయం	209

వ. నెం.	పేజీ నెం.
134) చతుర్విధ ఆహారాల ని॥ చతుర్విధ క॥ నిర్ణయం	210
135) షడ్ భావ పదార్థ ని॥	212
136) షడంగములు, అరిషడ్వర్గని॥	213
137) షడ్భావ వి॥ నిర్ణయం, షడ్గురువుల నిర్ణయం	215
138) షడ్ విధవేగ ని॥	216
139) ఈశ్వరుని యొక్క షడ్గుణైశ్వర్యాలు	217
140) జీవునియొక్క షడ్గుణ ని॥ షడ్ కోశముల ని॥, షడ్ శాస్త్రాల ని॥, షడ్ మతాల ని॥, షడ్ విధవేదాంగ ని॥ షడ్ విధసమాధుల ని॥	218
141) షడ్ విధ శిష్య ని॥	219
షడ్ విధ ధర్మపత్ని ల॥, షడ్ విధ నిషేధ ఆచారాలు	220
142) షడ్ విదోపాధాన కా॥	221
143) షడ్ భ్రమల ని॥, షడ్ చక్ర ని॥,. హంస ని॥	222
144) తారక మంత్రయోగ ని॥	223
145) ఆధార చక్రమందు హంస ని॥ స్వాధిష్ఠ చక్రమందు హ॥ ని॥	228
146) మణపూరక చక్రమందు హ॥ని॥ అనహాత చ॥ హ॥ని॥	229
147) విశుద్ధ చ॥ హ॥ని॥ ఆగ్నేయ చక్రమందు హ॥ని॥	230
148) సహస్రార చ॥హ॥ని॥	231

వ. నెం.	పేజీ నెం.
84) పంచ భ్రమలయొక్క నిర్ణయం	134
85) ప॥ ముఖముల నిర్ణయం, ప॥ విధమానసిక స్నానములు ప॥ విధ పురుషుల నిర్ణయం	135
86) 34 తత్వముల నిర్ణయం	136
87) 96 తత్వములు, పంచశీలములు	137
88) పంచాష్టకములు, త్రిమూర్తుల నిర్ణయం త్రివేణుల నిర్ణయం	138
89) నాడీత్రయ నిర్ణయం మండలత్రయ నిర్ణయం	139
90) తాపత్రయ నిర్ణయం వాసత్రయ నిర్ణయం	140
91) వ్యాధిత్రయ నిర్ణయం ఇచ్ఛాత్రయ నిర్ణయం	141
92) మాయాత్రయము, త్రివిధగతుల నిర్ణయం	142
93) భావాత్రయ నిర్ణయము అంతర త్రిపుటల నిర్ణయం	143
94) మధ్యమ త్రిపుటల నిర్ణయం, బాహ్య త్రిపుటల నిర్ణయం రక్షణత్రయ నిర్ణయం	144
95) ఈశ్వరత్రయ నిర్ణయం, భక్తిత్రయ నిర్ణయం	145
96) జ్ఞానత్రయముల నిర్ణయం, జీవత్రయ నిర్ణయం	146
97) శరీరత్రయ నిర్ణయం	147

వ. నెం.	పేజీ నెం.
98) ప్రతిబంధత్రయ నిర్ణయం	149
99) సంశయత్రయ నిర్ణయం, వర్ణత్రయ నిర్ణయం	150
100) మౌనత్రయ నిర్ణయం, కర్మత్రయ నిర్ణయం	151
101) త్రివిధ తపస్సుల యొక్క నిర్ణయం	152
102) త్రివిధ ప్రసాద నిర్ణయం	155
103) దేశత్రయ నిర్ణయం	156
104) త్రివిధ కుంభక ప్రాణామయ నిర్ణయం	157
105) త్రివిధ అభ్యాసయోగ నిర్ణయం, ఋణత్రయ నిర్ణయం	158
106) త్రివిధ వైరాగ్య నిర్ణయం	159
107) ఈశణత్రయములు	160
108) ప్రత్రేషణ	164
109) త్రివిధ విభేదముల నిర్ణయం	167
110) త్రివిధ కర్మఫలత్యాగ నిర్ణయం, త్రివిధ మోక్షాధికారల నిర్ణయం త్రివిధ వేదనిర్ణయం	168
111) త్రివిధములైన పాప నిర్ణయాలు త్రివిధ ధ్యానాంగనిర్ణయం	169
112) త్రికరణముల నిర్ణయం మనస్సంబంధ పాపములు	170
113) మాకు పాపములెవ్వి అనగా	171
114) శరీర పాపములెవ్వి అనగా	172
115) త్రివిధ ప్రతీతులు చతుర్వేదముల నిర్ణయం	175
116) చతుర్విధ మహావాక్య నిర్ణయం, ప్రజ్ఞాన అనువాక్యార్థ నిర్ణయం	176

“నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక” ఓం అ॥ప॥ “నిర్భయానంద” రాజయోగి షేక్ మస్తాన్

వ. నెం.	పేజీ నెం.
117) అహం బ్రహ్మోస్మియను వాక్యార్థ నిర్ణయం, తత్వమసియను వాక్యార్థ నిర్ణయం, అయిమాత్మ బ్రహ్మ వాక్యార్థ నిర్ణయం	177
118) చతుర్వేద మహావాక్య నిరసన నిర్ణయం	178
119) చతుర్విధ అవాంతర వాక్యనిర్ణయం, చతుర్విధ అతీత వాక్య నిర్ణయం	180
120) చతుర్విధ యోగముల, చతుర్విధ భూతముల, చతుర్విధ శృశ్రూషలనిర్ణయం	181
121) సాధన చతుష్టయ సంపత్తి నిర్ణయం	185
122) చతుర్విధ బ్రహ్మవేత్తల నిర్ణయం	188
123) చతుర్విధ భావపదార్థ ని॥	189
124) చతుర్విధ పురుషార్థముల నిర్ణయం	190
125) చతుర్విధ ధ్యాసలు	192
126) చతుర్విధ వాక్కుల నిర్ణయం	193
127) చతుర్విధ అశ్రమాలనిర్ణయం	194
128) చతుర్విధ మోక్షమార్గాల ని॥	195
129) చతుర్విధ మోక్షమార్గాల ని॥	204
130) చతుర్విధ జీవావస్థల ని॥, చతుర్విధ శారీరక అ॥ని॥	206
131) చతుర్విధ మానవజాతుల వర్ణముల ని॥, చతుర్విధ సంబంధాల ని॥	207
132) చతుర్విధ భక్తుల ని॥	208
133) అ॥ చతుష్టయ నిర్ణయం	209

వ. నెం.	పేజీ నెం.
134) చతుర్విధ ఆహారాల ని॥ చతుర్విధ క॥ నిర్ణయం	210
135) షడ్ భావ పదార్థ ని॥	212
136) షడంగములు, అరిషడ్వర్గని॥	213
137) షడ్భావ వి॥ నిర్ణయం, షడ్గురువుల నిర్ణయం	215
138) షడ్ విధవేగ ని॥	216
139) ఈశ్వరుని యొక్క షడ్గుణైశ్వర్యాలు	217
140) జీవునియొక్క షడ్గుణ ని॥ షడ్ కోశముల ని॥, షడ్ శాస్త్రాల ని॥, షడ్ మతాల ని॥, షడ్ విధవేదాంగ ని॥ షడ్ విధసమాధుల ని॥	218
141) షడ్ విధ శిష్య ని॥	219
షడ్ విధ ధర్మపత్ని ల॥, షడ్ విధ నిషేధ ఆచారాలు	220
142) షడ్ విదోపాధాన కా॥	221
143) షడ్ భ్రమల ని॥, షడ్ చక్ర ని॥, హంస ని॥	222
144) తారక మంత్రయోగ ని॥	223
145) ఆధార చక్రమందు హంస ని॥ స్వాధిష్ఠ చక్రమందు హ॥ ని॥	228
146) మణపూరక చక్రమందు హ॥ని॥ అనహత చ॥ హ॥ని॥	229
147) విశుద్ధ చ॥ హ॥ని॥ ఆగ్నేయ చక్రమందు హ॥ని॥	230
148) సహస్రార చ॥హ॥ని॥	231

వ. నెం.	పేజీ నెం.
149) షడ్ ధర్మములు, దర్శనాలు	232
150) షడ్ రుచులు, సప్త వ్య॥	233
151) విరాట్ విశ్వుని సం॥ని॥	
సప్తాంగ ఊర్ధ్వలోక ని॥	235
152) సప్త అధోలోక ని॥,	
సప్త దీపములు ని॥	
సప్త సముద్రాల ని॥	236
153) సప్తావర్ణముల ని॥	237
154) సప్త సం॥ ని॥,	
సప్తవిధ మేధా సం॥ ని॥	238
155) సప్తానములు ని॥,	
సప్తావస్థల ని॥,	
సప్తధాతువుల ని॥	239
156) సప్తవిధ చైతన్యభ్రాంతి ని॥	
సప్తవిధ జ్ఞాన భూమికల ని॥	240
157) సప్తవిధ అజ్ఞానజ్ఞాన	
భూమికల ని॥	241
158) అష్టవిధ సిద్ధులు వాటి ని॥	242
159) అష్ట పాశముల ని॥,	
అష్ట మధముల ని॥	
అంతరంగాష్ట మధముల ని॥	244
160) అష్టదళ ప॥హంస ని॥	245
161) అష్టవిధ గురువుల ని॥	246
162) అష్టవిధ పుష్పముల ని॥	248
163) అష్టవిధ ఆనందాల ని॥	
అష్టాంగయోగ ని॥	249
164) అష్టదిక్పాలకుల ని॥,	
అష్టవిధ భోగముల ని॥,	
అష్టకష్టముల ని॥	
పుర్యష్టకముల ని॥	253
165) అష్ట తనువుల ని॥	
అష్ట విధ పు॥జా॥ ని॥	
అష్టవిధ ప్రమాణ ని॥	254
166) అష్ట ప్రకృతుల ని॥	
నవవిధజ్ఞాన సంబంధకర్మ ని॥	255
167) నవవిధ భక్తి ని॥	256
168) నవవిధ సంస్కార ని॥	259
169) నవవిధ ధర్మ ని॥	
నవఖండముల ని॥	260
170) నవ ద్వారముల ని॥	
దశవిధసాంప్రదాయ ని॥	261
171) దశవిధ నాడుల ని॥	
దశవిధ నాదముల ని॥	
వివిధ సిద్ధుల ని॥	
దశవిధ వాయువుల ని॥	262
172) దశోపనిషత్తుల ని॥	263
173) షోడషోపచార పూజా ని॥	264
174) షోడశమహాదాన ని॥	
ద్వాదశాక్షరి మంత్రభావ ని॥	269
175) షోడశాక్షరి మంత్రభావ ని॥	272
176) పంచదశియనే స్వప్న దృ॥ని॥	275
177) అ॥బో॥ సి॥సూత్రాలు	278
178) అ॥సి॥యెరుక ని॥ సూ॥	284
179) భూమ సి॥ యెరుక ర॥సూ॥	287
180) పూర్ణబోధ సి॥గురువు ధర్మని॥	290
181) పూర్ణ గురుబోధ సి॥ శిష్యని॥	297
182) శిష్య విజ్ఞాపన	312
183) గురువు చెప్పెదనని వా॥చే॥	313
184) ఘోర సంసారం	314
185) ఘోర సంసార ని॥	315

వ. నెం.	పేజీ నెం.
186) మాయా స్వరూప స్వ॥ని॥	317
187) మాయ యెరుక రహిత ని॥	324
188) పరిపూర్ణముయెరుక ఒకటేనా	327
189) పరిపూర్ణ గురువుఎలా తెలుప	330
190) ప॥ యెరుక కాదాలనా	332
191) భ్రాంతి ఎవరికి కల్గును	333
192) భ్రాంతి రహిత ని॥	335
193) భ్రాంతి ని॥	
యెరుక ని., మరపు ని॥	336
194) ఖండ యెరుక ని॥	
అఖండ యెరుక ని॥	
అ॥ప॥ని॥	337
195) అజ్ఞాన ని॥,	
జ్ఞాన ని॥, భ్రాంతి రహిత ని॥	338
196) యీలోనెరుకెట్లున్నది	
యెరుకను విడిచె ని॥	339
197) శుద్ధమాయ శుద్ధ యె॥	340
198) జీవ బ్రహ్మైక్యము	341
199) పునర్జన్మ ని॥	342
200) శాశ్వత జన్మరాహిత్య ని॥	344
201) దేవుడనగా ఎవరు	345
202) లక్షణయుతుడనగా ఎవరు	347
203) పరిపూర్ణమును తే॥అ॥	348
204) ఆనంద రహిత ని॥	349
205) గురువును దేశికను ని॥	350
206) వేదమునందు ప॥ప॥ప్ర॥	353
207) యోగమనగానేమి	354
208) ఓంకార ని॥	356
209) ప॥బో॥సి॥ సింబల్ ని॥	359
210) దేహ ని॥	360
211) మనస్సు యొక్క ని॥	363
212) ద్వైతాద్వైత	366
213) ఆత్మ యొక్క సాక్షిత్వ ని॥	365
214) ప॥ స్వప్రకాశ ని॥	368
215) వైరాగ్య ని॥	369
216) ఆత్మసిద్ధ ని॥	374
217) జ్ఞానం యొక్క శ్రేష్టత్వ ని॥	376
218) ప॥ ప॥ జ్ఞానియొక్క ని॥	381
219) జీవుని యొక్క ని॥	383
220) ఈశ్వరుని యొ॥ని॥	384
221) బ్రహ్మము యొక్క ని॥	386
222) ప॥ప॥ నిర్ణయం	388
223) కర్మనిరసన మార్గం	390
224) నేననగా నెవరు	
నాయీ దేహేంద్రియాలు	391
225) ప్రాణము తానుగాదు	
మనస్సు తానుకాదు	393
226) బుద్ధితాను కాదు	395
227) బంధముక్తుల ని॥	403
228) ద్వాదశ సూత్ర బయలు ని॥	406
229) భ్రాంతిమూల మిదం జగత్	410
230) సంసార అ॥ మహావృక్ష ని॥	417
231) గురువనగా పరిపూర్ణమా ?	426
232) సజ్జన సాంగత్యముయొక్క	438
233) గ్రంథకర్తలు రచించిన త॥	
గురునీ పూజింతుమమ్మా	446
234) దేశిక వర్యుల మాట	447
235) విడువ జాలకే	
నమ్ము గురుచరణం	448
236) ఆదరిజేర్చె	449

వ. నెం.	పేజీ నెం.
237) దరిజేరే మానవా, పాడరా పాడరా	450
238) ఎందుకండీ మోహం	451
239) పదవేపదవే ఓమనసా	452
240) శ్రీ గురుచరణం, గురువరేణ్య బ్రోవరా	453
241) మానసా నీకెంత	454
242) గురువరా దయరాదా, మానస భజరే	455
243) వందనమిదే గైకొనుమా	456
244) మానవ జన్మము మహిలో, ఎంతమంచి గురుడు	457
245) అ॥సద్గురు బోధ	458
246) నరులారా పోదము	459
247).ఏదున్నా ఎంతున్నా	460
248) అనవవ్రతం సుద్గరుని, అప్రమాణ అచలంచ	461
249) శ్రీగురు బోధామృత	462
250) గురుదేవానను	463
252) శ్రీగురుదేవరా వేగమే వినరామానవానీవు	464
253) చెప్పకురా గురుబోధను	465
254) తెలియగలేవుర జీవా, విన్నారయామీరు	466
255) యెరుక మర్మము	467
256) గురుఃబ్రహ్మ	468
257) గురువరమీపద	469
258) వందనమయ్యా, గురుదేవామిము	471
259) హెచ్చరికో...	472

వ. నెం.	పేజీ నెం.
260) వెయ్యండి పరిపూర్ణ	474
261) వేయరా ఎగుర వేయరా, తెల్లవారగ వచ్చె	475
262) హారతి ఇవ్వాలే	476
263) మంగళహారతివ్వరే, మంగళహారతి	477
264) ఇతర పెద్దలు, గురు తత్వములు	478
265) యేదిరా ఈ జనన	479
266) జీవ జీవనమగు, గురుచరణంబులు	480
267) గురుచరణమే	481
268) సామాన్యమటోయి చేయదొక్క వీసము	482
269) రాదురాదు మరల..	483
270) నాతండ్రి ననుప్రేమ	484
271) దోచుకున్నాడే, భాస్కరుడౌడు	485
272) పూనరుచి తత్వం	486
273) జననమరణములు	487
274) నిన్నక్కడ నేడిక్కడ, జీవుడా నీకెంతజెప్పిన	488
275) ధ్యానము చేసెద	489
276) వేదాతం వేదగూఢార్ధం, మడిమడియని	490
277) రాజులేని రాజమందున	491
278) కుక్కబోతుందేమి	492
279) నీతివాక్య, కాదంటావా	493
280) చంచలంబుగ జగతిలోపల	494
281) ఎంతమోసం, వట్టీనిష్టలు	495
282) ఎందుకొచ్చెనో జన్మ	496
283) వినిమీ నాశిష్యరత్న	497
284) గురు ప్రసాదం	498
285) పరిపూర్ణమిద శాంతిమంత్రం	499
286) శాంతి మంత్రం	505

సభా ప్రార్ధన

కందార్ధ దర్వు :-

ప॥ వందేహం గురుపాగ పద్మములకున్। ❖ వందేహం గురుబోధ చరిత, సంగ్రహమునకున్। ❖ వందేహం వాగ్మాన సుశ్రేణికిన్। ❖ వందేగురు నామమునకూ ❖ వందానమయ్యా ❖ సభకూ సద్గురువులాకు ❖ వందానమయ్యా ❖ వందానమిదె గొనుడీ ❖ వందీత గురులారా ❖ బంధామోక్షములానె ❖ సంధీతెలిపిన మీకు ❖ వందనంబిదె బ్రహ్మవిద్యా ❖ సాంప్రదాయక గురువులారా ❖ వందనము గురుభక్తబృంద ❖ వందితా పరిపూర్ణులారా ❖ వందానమయ్యా ❖ సభకు సద్గురువులకు ❖ వందానమయ్యా॥

గ్రంథ జాగ్రత్త కొరకు

కందార్ధ దర్వు :-

ప॥ జతనముగా దాచి చదువుము ❖ రతనమ్ముల హారమిది రసికులగళమా ❖ యతనము దీనికి నేబహు ❖ యతనము గావించి తెచ్చి ❖ ఇస్త్రీరా నేడు ❖ బోధకూ బందోబస్తారా చూడూ ❖ రతనాలెట్లవు రాళ్ళు రతనాలన్ చనియంటే ❖ రతనాలీ పద్యాలే రశికూలెరిగెదు విని ❖ ఇస్త్రీరా నేడు ❖ బోధకు బందోబస్తారాచూడు ❖





బోధానంద సద్గురు పద్యమాలిక

కం॥
ధర **బో** ధానందుడై
పర **ధా** మము తెల్పియెరుక మరుపులు గల్గె
తెర **నం** దులేక జేయుము
వర **ద** యమూర్తీ సద్గురు రామాయార్యా

కం॥
యుగ **స** త్తు చిత్తు యెరుకనే
జగ **జ్ఞా** లమనే మాయా భ్రాంతిని తీసి
యుగ **రా** దు జన్మనిజమిది
నిగ **మా** గమాది సార తీతము తెలుపన్

కం॥
యిల **రా** జయోగమందున
కల **జ** న్మము ఎత్తి శిష్యగణముల బ్రోవన్
పలు **యో** గంబులు యెరుకనే
చెల **గి** యుపరిపూర్ణ బోధ పద్ధత తెలుపన్

కం॥
నాద **గు** జన్మము బాపగ
పాదె **రుం** గజేయ ధరలో కొచ్చితిరయ్యా
లేదు **భ** యమిక లేదని
బోదా **జే** సీనన్నిక కడతేర్చే సద్గురువర సజ్జారామా



నిజానంద సద్గురు పద్యమాలిక

కం॥
భవ **ని** జానందమమీ
రవి **జా** తుర్యమైన యెరుకవి రహితా
నీవా **నం** దరహితమ
భవ **ద** చల బోధరూపక దేశిక వర్యా

కం॥
భువి **మి** ధ్యయనుచు యెరుకను
నీవ **ట్ట** డుగు యెరుక మూలము దెలుపన్
జీవ **ప** రమెరుక సంధి
నావ **ల్లి** క కాదుకాదు గ్రంధిని వీడన్

కం॥
మాన **స** మున మిమునరువక
పూని **త్య** జింతు మాయ భ్రాంతిని యిలలో
అన **యా** ముగ అవనిలో మీ
ఘన **ఖ్యా** తిని పొగడుచుందు సత్యప్రవరా

కం॥
నాద **గు** యెరుకకు మూలము
పాదె **రుం** గలేక మిమ్ముల జేరితినయ్యా
నాది **భ** యమును తీర్చియు
బోధా **జే** యుము సద్గురు సత్యయాఖ్యా ।

నిత్య సత్యాలు తెలుసుకుందాం!

1. వందకోట్లకు అధిపతివైనా నిమిషం ఆయుస్సు కొనలేవని తెలుసుకో.
2. కోటికోట్లకు వారసునివైనా ఊపిరిపోగానే ఊరిబయట పారేస్తారని తెలుసుకో.
3. వందమంది డాక్టర్లు నీవెంట వున్నను నీ పరలోక ప్రయాణం ఆపలేరని తెలుసుకో.
4. ప్రపంచానికంతా అధిపతివైననూ నీ ఆయుస్సుకు అధిపతివి కాలేవని తెలుసుకో.
5. యావత్ ప్రపంచాన్ని జయించగలిగినను మృత్యువును జయించలేవని తెలిసుకో.
6. కాలం విలువైంది రేపు అనుపదానికి రూపులేదు. మంచి పనులు వాయిదా వేయరాదని తెలుసుకో.
7. లక్షలు కోట్లు ఉన్నాయని మురిసిపోవద్దు ఆ కోట్లు నీవెంటరావనీ, మృత్యువు నుండి తప్పించలేవని తెలుసుకో.
8. నీవు తిన్నది మట్టిపాలు ఇతరులకిచ్చినదే నీపాలని తెలుసుకో.
9. నీవు దాచుకున్నది జారిపోతుంది ఇతరులకిచ్చి సహకరించినదే నీ ఖాతాలో జమ అవుతుందని తెలుసుకో.
10. భోగాలకు ఖర్చుచేసి రోగాలను తెచ్చుకోకు, మంచి పనులకు ఖర్చుచేసి పుణ్యాన్ని పెంచుకో ఆ పుణ్యమే నీ రాతను నిర్ణయించునని తెలుసుకో.

సూక్తి :- ధర్మో రక్షిత రక్షతి అంటే ధర్మాన్ని నీవు కాపాడితే, ధర్మం నిన్ను కాపాడును.

గ్రంథకర్త పరిచయం

ఎందరో మహానుబావులకు ఆలవాలమైన భారతదేశము నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున ఖమ్మం జిల్లా వైరా మండలం గన్నవరం గ్రామమున దూదేకుల కులోద్భవులు భగవత్‌భక్తులు సచ్చరిత్రులు, అచలపరిపూర్ణ గురు సంప్రదాయకులైన కృష్ణసింహావారి ప్రియ శిష్యులు శ్రీ షేక్ మీరాసాహెబ్ గారు వీరిధర్మపత్ని మౌలాబి గారి పుణ్యదంపతుల గర్భమునందు ముగ్గురు కుమారులు.

1. సోందు 2. సిద్దయ్య. 3. మస్తాన్ ముగ్గురు కుమార్తెలు. 1. జాన్‌బీ 2. గాలమ్మ 3. హసాన్‌బీ అను ఆరు గురు సంతానము కల్గిరి. వీరందరికి విద్యాబుద్ధులునేర్పించి పెద్దచేసి వివాహములో నరించిరి. అట్టి పుణ్యదంపతులకు జన్మించిన 3వ కుమారుణ్ణి అయిన నన్ను మస్తాన్ అని అంటారు.

అట్టి నాకు మాతండ్రిగారు చిన్నతనము నుండియే విద్యాబుద్ధులతో పాటు భగవద్గీతాది ఆధ్యాత్మిక తత్వకీర్తనలు, కందార్ధములు మొదలగు జ్ఞానసంబంధములైన విషయములను తెలియజేసినారు. తదుపరినాకు యుక్త వయస్సురాగానే ఖమ్మం జిల్లా కోమట్లగూడెం గ్రామములో వున్న శ్రీ షేక్ యిమ్ముసాహెబ్. ధర్మపత్ని రోశమ్మ పుణ్యదంపతులకు యిద్దరు కుమారులు నలుగురు కుమార్తెలు జన్మించినారు. నలుగురిలో చిన్న కుమార్తె అయిన షేక్ సైదాబీతో 4-5-1973 వ సంవత్సరమున వివాహము జరిపించెను.

మా తండ్రిగారు గురు సంప్రదాయకులైనందున నాకు కూడా గురోపదేశమును యిప్పించాలని అనుకనేవారు యింతలో నా వివాహమైన సంవత్సరకాలమునకే మా తండ్రిగారు ది. 21-8-1974న పరమపదించినారు.

అప్పటినుండి వారు నాటిన ఆధ్యాత్మిక బీజములంకురించి అభివృద్ధినొంది నాకు కూడా గురుపరంపరలో పెద్దలసాన్నిద్యములో చేరాలని జన్మను తరింప చేసుకోవాలనే ప్రయత్నములో ఉండగా మా గ్రామములోనే ఉన్న వైశ్యకులోద్భవులు అచల పరిపూర్ణ గురు సంప్రదాయకులు అయిన చంద్రమాంబసమేత అ॥ప॥ నిజానంద మిట్టపల్లి సత్యనారాయణ రాజయోగి సద్గురువుల వారి సన్నిధికి వెళ్ళి వారి పాదములాశ్రయించి 1975వ సంతవత్సరమున బ్రహ్మజ్ఞానమనే గురూపదేశము నొందినాము. వారు బ్రహ్మ విద్యతోపాటు నాకు టైలరింగ్ వైద్యము కూడా నేర్పినారు.

సూక్తి :- "ఉత్తాదీ బట్టబయలు ఏమిలేదు"

అప్పటి నుండి గురుసేవజేస్తూ ఆధ్యాత్మిక ప్రాపంచిక సంసార జీవితంలో కాలము గడుపుచున్న మాకు పది సంవత్సరములకు మా గర్భము ఫలించి 1. షేక్ మీరావలి. 2. షేక్ అబ్బాస్ వలి అను యిరువురు కుమారులు జన్మించినారు.

యిట్లు సంసారక జీవితమును నడుపుకొంటు మద్గురుదేవుల వద్ద నుండి వారికి సేవజేస్తూ సాఖ్యము తారకము అమనస్కము మహోవాక్య విచారణ అచలపరిపూర్ణ బోధ విచారణ నంతయును గురుమూర్తి కరుణవలన తెలుసుకొనినాను.

యిలాగున 12 సంవత్సరములు గడిచినవి. తదుపరి నా పూర్వ జన్మ శుకృతమో లేక యీ జన్మ ప్రారబ్దమో లేక నా స్వయంకృత అపరాధమో దురదృష్ట వశమున మద్గురుదేవులకు దూరమై పోయినాను, మరలావారిసన్నిధిని ప్రవేశించుటకై వారి అనుమతి కొరకై 7-8 సంవత్సరములు కడు వేదనతో ఎదురుచూచినాను మరలా వారి సేవా భాగ్యమును నోచుకోనలేక పోయినాను. యిట్టి వేదన సమయములోనే కాళిగా ఉండలేక పెద్దలు వ్రాసిన గ్రంధముల నుండి సాంఖ్యము తారకము అమనస్కము అచలము అను విషయముల సేకరించి కొన్ని వ్యాసములతో కొన్ని తత్వములతో గ్రంధరచన చేసినాను.

వారికి దూరమై కొంత కాలము గడిచిన తరువాత విచారించుచున్న సమయములో ఒక ఆత్మీయ సహోదరి వైరానివాసి అ॥ప॥ రాయంకుల కృష్ణవేణి గారి ద్వారా వారి గురువుగారైన తాడేపల్లిగూడెం వాస్తవ్యులు శివరామదీక్షిత సంప్రదాయకులు సచ్చిదానంద పగడాల వేంకటేశ్వర అవధూత స్వామివారి ప్రియశిష్యులు అయిన అ॥ప॥ బోధానంద సజ్జారామమూర్తి రాజయోగీంద్రుల వారి పాదసన్నిధికి వెళ్ళినాము తప్పునాదేకాని మా గురువుగారి తప్పులేదని అన్ని విషయములు చెప్పి వారి దయకు పాత్రుడనైనాను.

గురుమూర్తికి దూరమై విలపించుచున్న నన్ను దగ్గరకు చేర్చుకొని వారి కరుణామృతదృష్టి నాపై సారించి హస్త మస్తక సంయోగ స్పర్శ చేత ఆశీర్వదించి స్వస్తిశ్రీ చాంద్రమాన భావనామ సంవత్సర శ్రావణ పౌర్ణమి శనివారం ది. 20-8-1994 తేదీన నాకు ఉపదేశముతో పాటు నిర్భయానంద రాజయోగి అనే దీక్షానామముతో గురుబోధాధికారము, గురుపీఠము నిచ్చి మరలా నాకు క్రొత్త జీవితమును ప్రసాదించినారు.

అప్పటి నుండి గన్నవరంలో మాయింటి వద్దనే శ్రీధర శివరామదీక్షిత పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచలము అనేపేరుతో గురుపీఠము నేర్పరుచుకొని వచ్చిన భక్తులకు బోధచేయుచు ఎవరైన అడిగితే గురూపదేశమునిచ్చుచు కాలము గడుపుచున్నాను.

బోధాధికారము పొందిన రెండు సంవత్సరములకే మద్గురుదేవుల అ॥ప॥ బోధానంద సజ్జా రామమూర్తి రాజయోగీంద్రులవారు ది. 16-2-1996 న పరమపద నిర్వాణ పరబయలైనారు. గురువుగారి ప్రధమవార్షికారాధ జరుపనిశ్చయించి గురువులను గురుపుత్రులను భక్తులను అందరినీ ఆహ్వానించి ది. 23-1-1997 గురుపౌర్ణమిరోజున గన్నవరంలో ఆరాధన జరిపినాము.

ఇట్టి ఆరాధనకు ఆత్మీయ సహోదరులైన ఖమ్మం నివాసులు ఆత్మానంద కొదుమూరు విశ్వనాధ రాజయోగిగారి ధర్మపత్ని పుష్పావతిగారు కూడావచ్చి ఆరాధన కార్యక్రమములు చూచి ఆనందించి మమ్ములను ఖమ్మం రావల్సిందిగా కోరినారు. మీరువస్తే మీకు అశ్రమం ఏర్పాటు చేస్తామని చెప్పినారు. వారి మాటకామోదించి ది. 18-3-1998 వ సంవత్సరమున ఖమ్మం వచ్చినాము. అశ్రమ నిర్మాణమునకు కావల్సిన స్థలమునకు పుష్పావతి విశ్వనాధం రాజయోగి గార్లు సహకరించినారు.

అట్టి స్థలములో ఒక చిన్న అశ్రమమును నిర్మించుకొని ప్రతి సంవత్సరము మద్గురుదేవులైన బోదానంద సజ్జారామమూర్తి రాజయోగిగారి వార్షికారాధనలు జరుపుచున్నాము. మరియు ప్రతి పౌర్ణమి గురుపూజ గురుబోధి కార్యక్రమములు జరుపుచున్నాము.

ఈ విధముగా గురుమూర్తి వలన మానవజన్మ లభించినందులకు వారి సేవా భాగ్యము లభించినందులకు ఎంతయో ఆనందముతో సంతోషించుచు రాజయోగముతో కాలము గడుపుచున్నాము. యిది గ్రంధకర్తగా నా పరిచయము.



ఇట్లు
"నిర్భయానంద రాజయోగి"
షేక్ మస్తాన్, ఖమ్మం.

గ్రంథ పరిచయ పీఠిక - గొప్పతనము

కం॥ జనుతార జనన మరణములను ✦ తొలగన్ ద్రోయ జాలు ✦
లక్షణయుతమై ✦ వినువారికి కనువారికి ✦ తనలా వెరిగించు దీన్ని ✦
తప్పాకవింటే ✦ అప్పుడేవారలెపూడు గంటే ✦ కనుకావినబుద్ధైతె
వినుడీ చదివేద మీకే ✦ కనుగోన మనసైతే కనుడీ పుస్తకమంత ✦
తప్పాకవింటే ✦ అపుడే వారలెపూడుగంటే ✦

పైన తెల్పిన పెద్దల వాక్యము ననుసరించి ఏ గ్రంథమైతే జీవునికియున్న జననమరణములనే ఘోర సంసార సాగరమును దాటింపజేయునో అదే పవిత్రమైన గ్రంథము ఆగమనిగమో పనిషత్ సారమహాత్ముల యొక్క బృహద్గ్రంథము విషయ సారాంశమును ఈ గ్రంథములో పొందుపరచినాము.

ఈ గ్రంథము గురు గురు బోధ సిద్ధాంత సంప్రదాయబద్ధముగా పండితులకు, పామరులకు. అబ్యాసులకు జిజ్ఞాసులకు జన్మరాహిత్య స్థితి కోరు ముక్షువులకు పరిపూర్ణ బోధ ఆరూఢతబొందిన అచలులకు సర్వమానవులందిరికి ఉపయోగపడగలదని భావించుచున్నాము.

దీనిలో బృహద్గురు పూజావిధాన గీతార్ధదర్పులు। వాటి అర్ధము వ్యాసములు సూక్తులు విషయ నిర్ణయములు తత్వములు సాంఖ్య విచారణ బ్రహ్మండపిండాండ విచారణ జీవబ్రహ్మైక్య తారక తత్వవిచారణ అమనస్క విచారణ మహావాక్యవిచారణ. అవ్యక్తచేతన అఖండాత్మ తత్వము యొక్క వస్తు నిరూపణ మాయా యెరుక భ్రాంతి యొక్క నిరూపణ మరియు కర్మమార్గములు యింకా అనేక విషయముల వాచ్చార్ధ లక్ష్యార్ధములను అనుభావార్ద నిర్ణయార్ధముగా వున్నది. ఉన్నట్లుగా నిరూపించి ప్రతి విషయము జన్మరాహిత్య విధానములో ఎంతవరకు ఉపయోగపడుతుందో తెలిపి తుట్టతుదుకు పరిపూర్ణ బోధ సిద్ధాంతమొక్కటియే జీవునికిగల జన్మబంధమును రహితమొనర్చగలదని అదేగొప్పదని అధిష్టాన అవ్యక్త చేతన అఖండ యెరుక చేతన బ్రహ్మము యొక్క చరాచర ప్రపంచమంతయు మిద్యయని లేనిదని యెరుకచేతనే యెరుకను విచారణ చేసి దేనినేలా విడిపించుకోవాలో తెలియజేసినాము.

ఇది సనాతనగురు సంప్రదాయ గురూపదిష్ట మార్గము ద్వారానే తప్ప ఎన్నిమార్గములనుసరించినా లాభములేదని, పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణ అచల

పీఠము యొక్క నిర్ణయము. మరియు యీ గ్రంథము యొక్క [illegible] అధికారి ప్రయోజనములనే అనుబంధ చతుష్టయమును తెలుపుచున్నా[illegible]

1) **<u>గ్రంథ విషయము :-</u>** సర్వవిషయములు నిరూపించినది కావున సర్వశ్రేష్టమైనది. జననమరణములకు మూలమైన మూలములేని గుర్తెరిగే శరీరము ఏమిలేదని అదిమాయ యెరుకభ్రాంతియని అట్టి యెరుక భ్రాంతని రహితమొనర్చి. జన్మరాహిత్య స్థితియైన పరిపూర్ణ పరబ్రహ్మ విద్యయే నిరూపించి గొప్పదని తెలియజేయు విషయము గల్గినది.

2) **<u>గ్రంధసంబంధము :-</u>** ఆత్మానాత్మా విచారణ ద్వారా వేద వేదాంత సిద్ధాంత విషయ నిర్ణయము ద్వారా జన్మరహిత మొనర్చే పద్ధతిని తెలిపేది. మరియు పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణ అచలస్వరూపునిగామార్చి వేయునదిగాన సంబందము.

3) **గ్రంధఅధికారి. :-** ప్రాపంచక విషయాదుల వెంటపడి వెంపర్లాడే బిక్షగాని వలెగాక దేహాదిదృశ్య ప్రపంచము అనిత్యమని ఆత్మయొక్కటియే సత్యమని సాధన చతుష్టయ సంపత్తి గలవాడై జన్మబంధమునుండి విడివడాలనే తీవ్ర వైరాగ్యము గలవాడే అచలపరిపూర్ణ పరబాహ్యనిర్ణయమును అచల పరిపూర్ణ సద్గురువు ద్వారా తెలుసుకొని నిశ్చయముగలవాడే అధికారి.

4) **<u>గ్రంథ ప్రయోజనము :-</u>** బహూనాం జన్మానామంతే అనేక జన్మల యొక్క పుణ్యఫలతమున మానవ జన్మరావడమే గొప్పతనము అట్టి మానవజన్మకొచ్చిన జీవుడు అనేక జన్మల నుండి అంటివచ్చుచున్న జన్మ బంధము విడిపింపజేసుకొని విడిపోవుటయే ప్రయోజనము.

యిలాంటి ఆద్యాత్మిక పరిపూర్ణ పరబ్రహ్మ జ్ఞానమును **గురోర్ముఖేన జ్ఞాతవ్యం అన్యధా గ్రంధకోటిభిః** శ్రోత్రియం బ్రహ్మనిష్టుడైనటువంటి సమకాలిక సద్గురువు ద్వారా మాత్రమే తెలుసుకోవీలు కలుగుతుంది. కాబట్టి మానవజన్మకొచ్చిన ప్రతి మానవుడు జన్మరాహిత్య స్థితి పొందవలెనంటే పరిపూర్ణ పరమ సద్గురువును ఆశ్రయించి కృతార్థులు గావలెను. అట్లు గాక ఎన్ని కర్మ సిద్ధాంతములు ఆచరించినప్పటికి ఎంతటి పండితుడైనప్పటికిని ప్రపంచములో ఎంతటి గొప్పవాడైనప్పటికిని ప్రయోజనము లేదు.

కనుక యట్టి బ్రహ్మజ్ఞానము యొక్కగొప్పతనములను జీవిత పరమార్ధమును గురుశిష్యపరంపరలో ఒకసద్గురువును ఆశ్రయించి వారివలన ఈ గ్రంథములోని

విషయము జననమరణభ్రాంతియనె ఘోర సంసార సాగరమును దాట జన్మరహిత స్థితియైన పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ స్తితి పొందుటకు అన్ని విషయములు ఉన్నందున యీ గ్రంధమంతయో ఉపయోగపడగలదని ఆశిస్తున్నాను.

గ్రంధముపై పెద్దల అభిప్రాయం



శ్రీ విజ్ఞానానంద మంచిరాజు శ్రీనివాసమూర్తి

యెర్రబాలెం గ్రామం,
మంగళగిరి మం॥, గుంటూరు జిల్లా.

శ్రీమద్బ్రహద్వాశిష్ఠ సిద్ధాంతము శ్రీమత్ రామడుగు శివరామ దీక్షితాచల సంప్రదాయక పద్ధతి సనాతనమై సాంప్రదాయక పద్ధతిలో గురుశిష్య న్యాయముగా శాఖోపశాఖలుగా విస్తరిస్తూ దూరావగ్రాహ్యమైన సిద్ధాంతమును వివరించి విస్తరించునట్లు ఆదినుండి నేటివరకు పరంపరగా అనేక గ్రంధరచనలు జరిగినవి.

అందు శ్రీమత్ రామడుగు శివరామదీక్షితుల వారినుండి పరశురామ సీతారామస్వామివారు భాగవతుల కృష్ణదేశికేంద్రుల వారు. శ్రీ పీల్ఖానా శంకర్‌రావు గారు సచ్చిదానంద వేంకటేశ్వర అవధూత స్వామివారు, అచల ఋషి దయానంద పొన్నాల రాజయోగి గారు, పరిపూర్ణ దర్శనాచార్య సదానంద ఇలపకుర్తి వీరవెంకట రామచందర్‌రావు గారు వరకు గ్రంధ రచనలు జరిగినవి. ఇవి ఏతత్సాంప్రదాయకులే కాక సాంప్రదాయేతరులకు కూడా విషయ నిరూపణ నిర్దుష్టముగా కలుగుట పట్ల ఎంతో ఆదర్శమై ప్రామాణికమైయున్నది.

అట్టి కోవలోనిదే ఈ గ్రంధము. వీరి కృషి గ్రంధపరిశీలన శ్లాఘనీ[illegible] సిద్ధాంతము వివరించుట పట్ల వీరు కేవలం గురు వాక్యము యథా[illegible] స్వీకరించునట్లు తోచుచున్నది. అంతేగాక సాంప్రదాయేతర అంశ[illegible] వేదాంతపరమైన అంశములను అత్యంత శ్రమతో ఏర్చికూర్చి పాఠకలోకమునకు అందించునట్లు వీరికృషి ప్రశంశనీయం. ఈ గ్రంధ పఠనము ద్వారా పాఠకులు వేదాంత విషయమునందు ఒక సమగ్ర అవగాహన కల్గించుకొనుటకు వీలున్నది. ఇది అభినందనీయము. చదువరులకు ఈ అంశమును గమనించి సిద్ధాంతమును అవగాహన చేసుకొనగలరు.

అభిప్రాయం



అ॥ప॥ "పూర్ణానంద" అనుమల ఉపేంద్రాచారి

ఇంటి నెం. 4-1-184, రోటరీనగర్,
ఖమ్మం - 507 002.

శ్రీ బ్రహ్మవిద్యా సిద్ధాంత అచల పరిపూర్ణ సంప్రదాయ గురుబంధుజనులు మరియు గురు పుత్రులకు, సర్వమానవాళికి జననమరణ భ్రాంతిరహిత పద్ధతిని తెలియజేసే ఈ గ్రంధమును ఏతత్ సాంప్రదాయ పీఠ వైరామండలం, గన్నవరం గ్రామంలో మిట్టపల్లి వంశ సంతానులైన శ్రీ నిజానంద మిట్టపల్లి సత్యయాఖ్యుల ప్రియ శిష్యుడు షేక్ మస్తాన్‌గారు గురుశిష్యుల మధ్య ఏవో కొన్ని ఒడిదుడుకుల వలన శ్రీ సచ్చిదానంద పగడాల వేంకటేశ్వరస్వామి ప్రియశిష్యుడు శ్రీ బోధానంద సజ్జా రామమూర్తి ఆర్యులవద్ద తనగురు సాంప్రదాయ ప్రతిభను వెల్లడించి గురువుగారిచే "శభాష్" అనిపించుకొని శ్రీ నిర్భయానంద దీక్షానామమును పొంది ఎంతో శ్రమకువోర్చి సర్వమానవాళికి గురుప్రసాదంగా గురుబోధను అందించాలని తపనచే జన్మఎత్తినందుకు గురుఋణము. ఋషి ఋణము తీర్చుకోవాలనే తపనచే

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" అనెడి ఈ గ్రంధములో మనందరికి అందించినారు.

ఈగ్రంధములో సర్వ గ్రంధములలో ఉండే సారాన్నేకాక ద్వైతులకు అద్వైతులకు విశిష్టాద్వైతులకే కాక అచల పరిపూర్ణ పరబాహ్యము శాశ్వతముగా సనాతనముగా ఉన్నటువంటి ఆత్మానాత్మల విచారములో మాయెయెరుక లేనివని అచల పరిపూర్ణ పరబ్రహ్మము నిత్యనూతనమని సృష్టికి పూర్వము సృష్టి ఉన్నప్పుడు సృష్టిలయమైనపుడు ఎప్పుడూ ఏకస్వరూపముగా ఉన్న నిజమైన దేవుణ్ణి వస్తునిరూపణగా

కం॥ ఘటమెదుటపెట్టి చూపిన యెటువలె బయలుండజూపి
అతిమాయలచే నటియించుచున్న యెరుకను తృటిలో
విడిపిస్తిరిపుడు తీరెమశ్చంక ఇక బుట్టాదు ఏరీతి శంక॥

అను కందార్థ వచనానుసారముగా సర్వవిషయములను వస్తునిరూపణగా నిరూపించి వ్రాసినారు. అంతేకాక నీయొక్క నిజస్వరూపము నీకు తెలియజేస్తుంది. ఇది సత్యము.

శ్రీ నిర్భయానంద షేక్ మస్తాన్ రాజయోగిగారు నేను పూర్ణానంద అనుముల ఉపేంద్రాచారినైన నాకు వారికి గత 8 సంవత్సరముల నుండి అత్మీయ సోదరులవలె మెలుగుచూ ఏతత్ సాంప్రదాయములో వారు చాలా అగ్రగణ్యులు. వారి పేరుకు తగినట్లు నిజంగా నిర్భయులే. అందులో సందేహం లేదు. ఈ గ్రంధాన్ని ముద్రించి వారింకా అందలేనంత ఎత్తుకెదిగారు.

కం॥ మోదమున ప్రొద్దుగూకక వాదీప్రతివాదులగుచు వరగురుశిష్యులు
వాదించిరనుచు నొక సంవాదము గల్పిస్తి కలగా వదలాక వినుడీ
మొదటినుండి తుదివెళ్ళ గనుడీ॥

కనుక ఈ గ్రంధాన్ని అమూల్య గ్రంధంగా చదివి చావు పుట్టుకలు లేనటువంటి అమృతాన్ని గ్రోలండి. ఎంత గ్రోలేవారికి అంత అందిస్తుంది.

ఇక ఆలస్యమెందుకు ? తనివితీరా గ్రోలి తరించండి ! తరింపజేయండి !!

కృతజ్ఞత

జీవిత గమనములో అనేక భౌతిక మానసిక శారీరక వ్యవహారిక ఆధ్యాత్మిక పరిణామములు, సహజము ఒకవైపు గృహస్తుగా మరో వైపు ఆధ్యాత్మిక జీవితమును నిరంతరము అనుభవించుచు అనేక ఒడిదుడుకులను కష్టసుఖములను లాభనష్టములను అనుభవించుచు జీవించుచుండటం సర్వజన విదితమే.

యిట్టి జీవిత పోరాటములో సతమతమగుచు జీవించుచున్న పదుగురిలో ఒకడైన నేను నాకు జనమమునిచ్చి జన్మము శరీరముతో బాటు చిన్న తనము నుండియే ఆధ్యాత్మిక బీజములంకురింపజేసి పరమార్దసంబంధములగు విషయములను నాహృదయములో నింపి గురు సంప్రదాయ జన్మరాహిత్య మార్గము వైపు నడిపించిన అ॥ప॥ శ్రీశ్రీ ధరశివరామదీక్షిత సంప్రదాయకులను అ॥ప॥ కృష్ణశింహ్‌వారి ప్రియశిష్యులును నామాతా పితృ దేవులైన అ॥ప॥ మౌలాబీ సమేత షేక్ మీరాసాహెబ్ రాజయోగిగారి పాద పద్మములకును

మరియు బ్రహ్మోపదేశం బొనరించి పరమార్ద జీవితము నొసంగి నా జన్మ సాఫల్యత నొందింపజేసిన మత్ ప్రధమ గురుదేవులు అ॥ప॥ దయానంద షేక్ బురహానుద్దీన్ సద్గురు స్వాములవారి ప్రియ శిష్యులు అ॥ప॥ చంద్రమాంబా సమేతా నిజానంద మిట్టపల్లి సత్యనారాయణ రాజయోగిగారి పాదపద్మములకు

మరియు నాజన్మ ప్రారబ్దమో లేక స్వయంకృతమో గురుమూర్తికి దూరమై విలపించుచున్న నన్ను దగ్గరకు చేర్చి అభయమిచ్చి ఆశీర్వదించి నాకు మరలా క్రొత్త జీవితమును ప్రసాదించి ఉపదేశముతోపాటు గురుబోధాధికారము నిర్భయానంద అనే దీక్షానామము గురుపీఠమునిచ్చి ఆదరించిన మద్గురుదేవులు శ్రీశివరామదీక్షిత సంప్రదాయకులు అ॥ప॥ సచ్చిదానంద పగడాల వెంకటేశ్వర అవధూత స్వామివారి ప్రియశిష్యులు అ॥ప॥ శేషమాంబా సమేత ॥బోధానంద సజ్జారామమూర్తి రాజయేగీంద్రుల వారి పాద పద్మములకు

మరియు ఈగ్రంధమును రచించుటకు మహనీయులు మహాత్ములు పెద్దలు పరిపూర్ణ పరమ గురువులు రచించిన అనేక బృహద్ గ్రంధముల నుండి అనేక విషయములను వారి అనుమతిలేకనే గ్రంధములో వ్రాసినందులకు వారి

గ్రంధములు, సహాయపడినవి. వారందరికీ నాహృదయ పూర్వక ద్వాదశ పాదాభివందనములు అర్పించుకొనుచున్నాను.

మరియు యీ గ్రంధమును ప్రకాశింపజేసి వెలుగులోనికి వచ్చుటకు అడిగినదే తడువుగా వారి వారి శక్త్యానుసారము విరాళములందించి గ్రంధము ధ్రణకు బాధ్యత వహించిన వదాన్యులైన వారందరికీ గురువులకు గురువైన జగద్గురు అచలపరిపూర్ణులు శ్రీకృష్ణపరమాత్మ ఆయురారోగ్య అష్టైశ్వర్య భోగభాగ్యముంచి తుదకు భక్తి జ్ఞాన వైరాగ్యమనే పరమార్థ జీవితమును ప్రసాదించి తుదకు జనన మరణ భ్రాంతి రహిత స్థితియైన పరబ్రహ్మ నిర్వాణస్థితి కల్గింప జేయాలని త్రికరణ శుద్ధిగా కోరుకొనుచున్నాను.

గ్రంధ ముద్రణ కొరకు విరాళములందించిన వారి జ్ఞాపకార్ధము వారి ఫొటోలతోసహా పేర్లు ప్రత్యేకముగా ముద్రించి నా హృదయపూర్వక కృతజ్ఞతను వెల్లడించుకొనుచున్నాను.

మరియు యీ గ్రంధ ముద్రణలో డి.టి.పి.ని సకాలములో తప్పులు లేకుండా గ్రంధమును సర్వాంగ సుందరముగా తయారు జేసినందులకు "**శ్రీ నెహ్రూ ఆర్ట్ ప్రింటర్స్**" ప్రొప్రయిటర్ శ్రీయుత **పసుపులేటి లక్ష్మీనారాయణరావు & సన్స్** గారికి మరియు వారి సిబ్బందికి గురు పరమాత్మ ఆయురారోగ్య అష్టైశ్వర్య భోగ భాగ్యములనిచ్చి పరమార్థ జ్ఞానమును ప్రసాదించాలని కోరుకొనుచు కృతజ్ఞత తెలుపుకొనుచున్నాను.

మరియు యీ గ్రంధము యొక్క గొప్పతనమును గూర్చి అభిప్రాయపీఠిక వ్రాసి తెలియజేసిన సాటి గురువులకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేసుకొనుచున్నాను.



ఇట్లు

"నిర్భయానంద రాజయోగి"

షేక్ మస్తాన్, ఖమ్మం.

బృహద్వాశిష్ట సిద్ధాంత శివరామ దీక్షిత ఓం అచల గురుపీఠము

అచల గురు బోధాధికార పత్రము



గురుర్బ్రహ్మ, గురుర్విష్ణు, గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమః

స్వస్తిశ్రీ చాంద్రమానేన భావనామ సం॥ర శ్రావణ శుద్ధ పౌర్ణమి శనివారం ది. **20-8-94** న గన్నవరం గ్రామము, వైరామండలం, ఖమ్మం జిల్లా, నివాసులు, గురుపుత్రులు అయిన అచల పరిపూర్ణ **షేక్ మస్తాన్** యొక్క పరిపూర్ణ జాగ్రత్తను మేము గుర్తెరిగి, భయరహితమైన నిర్భయులలో **"నిర్భయానంద"** మనే గురుబోధాధికార దీక్షా నామమునిచ్చి బృహద్వాశిష్ట సిద్ధాంతమైన అచలపరిపూర్ణ ప్రబోధమును లోకములో ప్రచారము చేయుచు తన్నాశ్రయించిన వారికి సాంఖ్య-తారక అమనస్కబోధలు పూర్తిగా తెలిపి తదుపరి అచల పరిపూర్ణ ప్రబోధచే పూర్ణ సూచన గావించి జననమరణభ్రాంతి రహితులుగా చేయుటకు యిప్పటినుంచి అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణమునందుపూర్ణ జాగ్రత్త కల్గినిర్భయుడవై యున్నావని సంతసించుచు అందరి అచలులు ముందు **"అచల పరిపూర్ణ నిర్భయానంద షేక్ మస్తాన్"** ను అచలసద్గురువుగా చేసి మేమిచ్చిన గురుబోధాధికార ప్రధాన పత్రము.

సీ॥ నీమీది దయచేత నీకిస్తి యీబోధ.
అధికారమును చాల జాగ్రత్తగాను
నిన్నాశ్రయించిన మానవుల మది దెలిసి
బోధ చేయుము జన్మబాధ దొలగ
అవనిలో యీ బోధ సాటేది లేదనుచు.
జయభేరి మ్రోగించి చోద్యముగను
ద్వాదశి నిజమని షోడసి లేదని
మంత్ర మంత్రార్థ మర్మంబు దెలుప
గీ॥ యిచ్చినాడను నీవుగట్టి వాడవనుచు
బాధలుడిగించు సద్గురు బోధయందు
భయములేదిక నీకు నేనుండగాను
నిర్భయానంద మస్తాన్ శిష్యరత్నా

గురుబోధాధికార ప్రధానం చేసినవారు
బృహద్వాశిష్ట సిద్ధాంత శివరామ దీక్షిత
అచల గురు పీఠాధిపతి బోధానంద దీక్షిత

శ్రీమాత అచలాశ్రమం-తాతేపల్లిగూడెం
శ్రీరామనగర్, పశ్చిమగోదావరిజిల్లా ఆంధ్ర

సాక్షులు 1

2



పరిపూర్ణ పరమ గురు నిత్య ప్రార్థన



1) **పరిపూర్ణ. పరబ్రహ్మ నిర్వాణ "పరమగురూ" :-** మా చిత్తము సర్వకాల సర్వావస్తలయందు మీ ఆజ్ఞానుసారము వర్తించులాగున మీ స్మరణలోనే యుండి తమరొసంగిన త్రివిధ ప్రసాద నిర్ణయమును మరువకుండునట్లు జనన, మరణ బ్రాంతి రహిత స్థితి అయిన అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణులంజేయ అనుగ్రహింపుము.

2) **పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వికార నిజగురూ :-** ఎన్నో జన్మలయందు పుట్టుచూ, గిట్టుచూ పుణ్యవశమున తుదకు పవిత్ర మానవ జన్మయనే చివరి కూడలిపై చేరియున్న నన్ను మరలా జన్మ బందములో పడకుండ యుండగలందులకు మీ పాదముల బడితిని. అట్టి నన్ను మీ యొక్క కరుణామృత దృష్టిచేత నిర్మాణ నిర్యాణములు లేని పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణులంజేయ ప్రసాదింపుము.

3) **పరిపూర్ణ పరబ్రహ్మ నిరాకార అచలగురూ :-** నేను, నాది యను అహంకార మమకారములు గల స్వార్ధ దృష్టి నాకు లేకుండా జేసి చివరకు నేను మేనులుగా యున్న నేనును లేకుండా జేసి, నేనే లేనప్పుడు ఈ బ్రాంతితో పనియేమని అనభవైక వేధ్యునిగా జేసి పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణులంజేయ కరుణింపుము.

4) **పరిపూర్ణ పరబ్రహ్మ నిర్విశేష సద్గురూ :-** జన్మజన్మల నుండి వచ్చుచున్న ఈ నా కర్మను కాల్చి వేసి బ్రహ్మాధి దేవతలకుకూడా అందరాని అలవిగాని శుద్ధమౌ, బుద్ధమౌ, పరిపూర్ణ ద్వాదశి **"అయః వ్యర్ధ బాహ్యా కోపీనబవతి** అను అబావములో మూలము లేకనే యున్న **"మూలా భావ మిధంజ్ఞాతు నశరీరం నఖిమపి"** అను షోడశిభావనను **"స్వప్నే ప్రతీయమానాని శరీరం యదాతాదా"** అనే పంచదశి దృష్ఠాంతము చేత లేకుండా జేసి పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణులంజేయ దయజేయుడూ.

5) **పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వికల్ప జగద్గురూ :-** నాకు తెలియని విషయమేదియూ లేకుండా పరిపూర్ణ బోదను పూర్ణముగా తెలియజేసి తెలిసితినన్న గర్వమును అమూలాగ్రముగా తీసివేసి చలన రహితమై అధిష్ఠాన అవ్యక్త బ్రహ్మ చేతన మాయా బ్రాంతి యందు బ్రాంతి రహితునిగా జేసి అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణులంజేయ ప్రార్థించుచున్నాను.

పాహిమాం ! పాహిమాం ! పాహిమాం ! -:జై గురుదేవ్ :-

పరిపూర్ణ, పరబ్రహ్మ నిర్వాణ అచల పీఠము యొక్క ద్వాదశ ఆదర్శ సూత్రములు

1) నిర్మాణ రహితం
2) నిర్యాణ రహితం
3) నిర్వికార నిరహంకారం
4)నిర్వి శేషనిర్లేపకం
5) నిర్వచన నిరాదారం
6) నిర్వికల్ప నిరంజనం
7) నిర్విషయ నిరూపమానం
8) నిర్వాపార
9)నిర్వాసనా నిరామయం
10) నిర్వాదనిరిపేక్షకం
11) నిర్వాకరహితం
12) నిర్వహణా రహితం

ఓం పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణం

1) **నిర్మాణ రహితమనగా :-** స్వతసిద్ధమై అప్రమాణమై కేవల అమలనిర్గుణ పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణమై మార్పులేక ఎల్లప్పుడు ఒకే తీరుగా వుండుటవలన పుట్టుక లేకపోవడం వలన నిర్మాణరహితము పరిపూర్ణము.

2) **నిర్యాణ రహితమనగా :-** పుట్టిన దానికి మరణము తప్పదు. జగత్తు పుట్టినది ,కాన నశిస్తుంది. పరిపూర్ణము పుట్టుచావులు లేనిది కనుక నిర్యాణరహితము పరిపూర్ణము.

3) **నిర్వికారం నిరంజనం :-** అస్తితే,జ్యాయితే, వర్ధతే, పరిణయతే, అపక్షయతే, వనస్యతే, అను షట్ భావ వికారములు కలిగినది. ఈ ఎరుక ప్రపంచం ఏ వికారము లేనిది భయలు అందుకే నిర్వికార రహితం పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణం.

4) **నిర్విశేషం :-** అనేక వేషాలు, విశేషాలలో ఆలరారుచున్నది. ఈ మాయా సంకల్పరూప యెరుక ఎట్లనగా ఇది సర్వలోకాలను తాను సృష్టిజేసుకొని అంటే తానే లోక స్వరూపముగా మారి లోకము వేరు నేనువేరు లోకము నశిస్తుంది. నేను మాత్రం నశించనని తానొక విశేషమైన దానిగా నిర్ణయించుకుని కారణ కార్యములు రెండూ తానై కూడా తనకు సంబంధం లేనట్లుగా చెప్పచూ

అంతా అబద్ధం, నేను మాత్రం సత్యం అనే అహం ప్రవృత్తి కలిగి వెర్రి చేష్టలతో అనేక విశేషాలతో విర్రవీగుచున్నది. అచలం పూర్ణపరబ్రహ్మ నిర్వాణ పరబయలు ఏ విశేషములు లేనిది కాన నిర్విశేషమని చెప్పబడుచున్నది.

5) **నిర్వచన రహితమనగా :-** వచించడానికి వీలుకానిది, మాటలేనిది అని అర్థం. శబ్దరహితమైనది పరిపూర్ణము అనిర్వచనీయమైనది నిర్వచించడానికి వాక్కు, మనసు పనిచేయాలి. పంచ తన్మాత్ర సహితమును మాత్రమే మనస్సు వాక్కు నిర్వచించును. తన్మాత్ర రహితము గనుక నిర్వాణ పూర్ణము. అనిర్వచనీయమై నిర్వచనమైనది.

6) **నిర్వికల్పం అనగా :-** సంకల్ప, వికల్ప మనోరూపమైన ఈ పిండాండ యెరుక దేహాది దృశ్య ప్రాపంచ భావనలో మునిగి సంకల్ప సకల వ్యవహారములు చేస్తూ వాటి వలన వచ్చే సుఖదుఃఖములను, లాభనష్టములను, జనన మరణములను బొందుచున్నది. అచల పరిపూర్ణ పరబ్రహ్మము ఏ సంకల్ప వికల్పములు లేక సంకల్ప వికల్పములు చేయు మనోరూపం యెరుక యొక్క జోలి యెరుగక నిర్వికల్పమై వున్నది.

7) **నిర్విషయ రహితమనగా :-** విషయ వాసనలలో జిక్కి జనన మరణములనే ఘోరనరకములను పొందుచూవున్నది. మాయయెరుక అట్టి మాయ భ్రాంతియందు తగుల్కొనక నిర్విషయమై, సుఖదుఃఖ రహితమై వున్నది కనుక నిర్విషయం పరిపూర్ణం.

8) **నిర్వ్యాపార రహితం :-** బ్రహ్మాండమునందు అవ్యక్త చేతన ఈశ్వరరూపమై సమస్త జగత్‌నుండి సర్వ వ్యవహారము చేయుచూ పిండాండమునందు ఈశ్వరుడై ఇంద్రియములతో కూడి నాల్గవస్తలయందు వ్యవహరించచున్నది యెరుక, బ్రహ్మాండ, పిండాండ వ్యవహారములు లేకయున్నది. గాన నిర్వాపారం పరిపూర్ణం.

9) **నిర్వాసన నిరామయం :-** పిండాండ అధిష్ఠాన జీవుడు పూర్వజన్మ వాసనలచేత ప్రారబ్ధమున వాటి ననుభవించచూ మరలా ఆగామిని తయారు చేసుకుని మరల సంచిత కర్మకు పాత్రుడవుచున్నాడు. ఇలాగున త్రివిధకర్మల వాసనలలో జిక్కి అందులో నుండి బయటికి రాలేక జనన మరణములనే సంసారబంధములో పడిపోతున్నాడు. కావున పరిపూర్ణ పరబ్రహ్మము త్రివిధ కర్మ వాసనా రహితమైనది కాన నిర్వాసనా నిరామయమైనది.

10) **నిర్వాదా నిరపేక్షకం :-** ఈ సమస్త వ్యవహారములకు నేనే కారణమని నేనే లేకపోతే ఈ దేహ వ్యవహార జగత్తే లేదని తాను కాని దేహాత్మ భావముతో నానా మతముల నాపాదదించుకుని నానా సిద్ధాంతములలో మునిగి కరకట్టలు తెగిన నదివలె పొంగిపొర్లుచూ నేనే బ్రహ్మము - బ్రహ్మమే నేను అను మహదాంకారములో మునిగి నాకంటే గొప్పది లేదని సర్వవాదములు తానే కల్పించుకొని వాదించచూ విర్రవీగుచున్నది. ఈ పిండాండ అధిష్ఠానచేతన మాయా శబళిత బ్రహ్మనే యెరుక. కాని పరిపూర్ణము ఏ వాదములు లేక వాదనలకందని వాదన రహితమై వున్నది.

11) **నిర్వాక రహితమనగా :-** జనన మరణ రహితమైన ఈ సర్వ బ్రహ్మాండమును తానే సృష్టిచేసి తాను మాత్రమే సత్యమని, జగత్తు అసత్యమని తన స్థితిని తాను తెలియక యున్నది. మాయాచేతన బ్రహ్మము.ఇట్టి మాయా చేతన బ్రహ్మముచే సృష్టి చేయబడిన సమస్తము లేనిదే అయిపోతుంది. దీనిని చూచుకుని ఈ యెరుక ఏదో గొప్ప చేశాననే అహంకారముతో విర్రవీగుచున్నది.ఉదా॥ మన వాడుకలో గూడా వాడుతూ వుంటాము ఈ పదాన్ని "ఆ చేశావులే నిర్వాకం మహా" అంటాం. అలాగే అయ్యగారిని చేయబోయి కోతిని చేసినట్లు వున్నది ఈ యెరుక యొక్క నిర్వాకం. కనుక ఏ నిర్వాకము లేనిది పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణము.

12) **నిర్వహణ రహితము :-** నిర్వహణ రహితమనగా నేరవేర్చువాడు, నిర్వహించేవాడు అని అర్థము. ఈ పిండ బ్రహ్మాండ అవ్యక్త చేతన బ్రహ్మము "స్యేకామయుత బహుశ్యాం" అంటే తను ఒక్కటిగా లేక అన్నిటిగా కావాలనే సంకల్పముతో అన్నియుతానే అయి తాను అన్నింటిలో వుండి తనూ మాత్రము వేరని తాను మాత్రమే సత్యమని అనుకొని ఈ సర్వ బ్రహ్మాండమును నిర్వహించుచున్నాడు. అందుగల రాకడ పోకడలకు లాభనష్టములకు, సుఖదుఃఖములకు తానే కర్త యని నిర్వహణ చేయుచున్నాడు. కాని ఈ అచల పరిపూర్ణ పరబ్రహ్మము ఏనిర్వహణలు చేయక యుండుటచేత దానిని నిర్వహణ రహితము అన్నారు.

పరిపూర్ణ. పరబ్రహ్మ నిర్వాణ. అచల. పీఠము యొక్క అర్థము

(పంచ సూత్రములు)

1) **పరిపూర్ణము అనగా :-** అంతటా నిండియుండునది. యీ పరిపూర్ణ పరబాహ్యము సర్వేసర్వత్ర పిండబ్రహ్మాండములకు అంతర బాహ్యమునందు ఆది మద్యాంతరహితమై ముల్లు గ్రుచ్చ సంధిలేక నిండి నిబిడీకృతమై సర్వము అదే అయి వుండుటచేత పరిపూర్ణమనబడును.

2) **పరబ్రహ్మము అనగా :-** ఈ కనపడే బ్రహ్మాండ జగత్తుకు కారణమై రాకడ పోకడ కల్గిన ఏ అధిష్ఠాన చేతన అవ్యక్త బ్రహ్మము వున్నదో అట్టి దానికి వేరై ఏమీ లేక అనగా అయ్యది ఆవాగ్మానస గోచరమగుట వలన బ్రహ్మమని గాని బయలని గాని నిర్ధేశించుటకు వీలులేక వరమైయుండుట చేత వరిపూర్ణ పరబ్రహ్మమనబడును.

3) **నిర్వాణమనగా :-** పైన తెల్పిన పరిపూర్ణ పరబ్రహ్మము నిర్మాణ, నిర్యాణములు అనగా జనన, మరణములు లేనిదై నిరావరణమై ఎల్లప్పుడూ ఒక్క తీరుగా యుండు స్థితి దేనికి కలదో దానిని నిర్వాణమనబడును.

4) **అచలమనగా :-** చలనము లేనిది అని అర్థము. చలనము కలిగిన సమస్త బ్రహ్మాండ అవ్యక్త చేతన అధిష్ఠాన బ్రహ్మము సంకల్ప వికల్పములతో చలించుచున్నప్పటికిని తాను చెలించక చలించేదానిని గుర్తెరుగనిదై సర్వత్రా నిండి కదలటానికి వెలితి లేని కారణముచేత సచల మాయకు వేరై యుండుటచేత అచలము అనబడును.

5) **పీఠమనగా :-** వేదిక లాంటిది కదలనటువంటిది. ఈ పిండ బ్రహ్మాండ అధిష్ఠాన చేతనము దేనియందు వుండి సకల వ్యవహారములు చేయుచూ ఆటాడుచన్నప్పటికిని అది కదలక, మెదలక గుర్తెరుగకుండునది యేదో దానినే పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచల పీఠమనబడును.

1) పరిపూర్ణము: సంపూర్ణముగానిండి ఏమి లేనిదై
2) పరబ్రహ్మము: చైతన్య ప్రపంచమునకు వెరై పరమై
3) నిర్వాణము : జనన, మరణములు లేనిదై
4) అచలము : చలించే సచలమాయ లేనిదై
5) పీఠము : కదలక, మెదలక వుండునది.

నిర్వాణ నిర్ణయం

భ: గీ. 5 వ అ.

24-25-26 పరమాత్మయందు మనస్సును లగ్నముచేసినవారు బ్రహ్మవేత్తలు బ్రహ్మనిర్వాణము పొందెదరు.

6-15లో

పరమానందమునకు పరాకాష్టయైన నిర్వాణ పదమును పొందెదరు

2-72లో

మోహర ప్రాయుడైన యోగి అంత్యకాలమున బ్రహ్మని నిర్వాణమును పొలయునా.

పండితశివానందస్వామి వారి గ్రంధం ఉత్తారాతీతములో 1997లో ఆనందంగారిచే ప్రింటు చేసినది 46 వ పేజీలో లింగదేహభంగనర్ణయములో

శృతి :

తన్మోక్షం పరమంసుఖం సుఖంనిర్వాణంచ మహాసుఖం అన్నారు. అనగా సుఖసంబంధమైన మోక్షము ఉత్కృష్టమైన సుఖము. నిర్వాణంచ మహాసుఖం అనగా దేనిని విడచిపెడితే స్వనాశనమో అదే నిర్వాణ మహాసుఖం.
యింకా 48వ పేజీలో పరమనిర్వాణఫలనిర్ణయం అని వ్రాసినారు.

శివరామదీక్ష స్వప్న :

163 పే॥ యీ అహంకారత్రయమును మీరినవాడు పరమనిర్వాణమును పొందును అని వున్నది.
(భ.గీ. 124 వ పేజీ) కామవర్జితమగు నిష్కళంక "నిర్వాణ" పదవిని సమకూర్చును.

జననిగారి గ్రంధం. 164 పేజి (నిర్వాణులన్) జేయు విశ్వేశ్వరా.

జనని గ్రంధం :

165 పేజీ నిరాకార పరసూచననొసగి (నిర్వాణుల) చేయుడు

జనని గ్రంధం 199 పేజీలో

గురుభక్తిలేని వాడు (నిర్వాణ) రహితుడు
201వ పేజీలో గురుభక్తి (నిర్వాణ) మార్గమునకుగొం పోవురాజబాట

మానవ జీవిత పరమార్థం

జనన మరణ భ్రాంతి రహిత స్థితి కోరు బ్రహ్మజిజ్ఞాసులారా దుర్లభంమానుషం దేహం వివేకమతి దుర్లబం అనే శృతి నిర్ణాయనుసారముగా ఈ మానవ జన్మ అత్యంత దుర్లభమైనదని అందనూ వివేకవంతుడై యుండుట మరీ దుర్లభమైనదనియు చెప్పబడినది.

ఎన్నియో జన్మల పరిపాకము వలన మానవ జన్మ లభించినది. ప్రాణకోటిలో మానవజన్మ చాలా గొప్పది. భగవంతుడు ఏ ప్రాణికిని లేని జ్ఞాన సంపదశక్తిని మానవులకొసంగినాడు. దేవతలు సహితము మానవజన్మనాశించి పరితపించుచున్నారు. ఎందుకు ?

స్వర్గలోకముకన్న ఈ మృత్యు లోకమందున్న విషయ సుఖములకాశించియనే కాదు. మరి దేవతా లోకమందున్న అమరత్వము కన్న మానవలోకమునందున్న చావు యందు వారికభిరుచి కల్గియా? కాదు మరి స్వర్గ సుఖములయందు సుఖపడలేక స్వర్గ జీవితమునందు వెగటు చెందియా? కాదు మరి నిత్య పరిణామమునకు గురిఅవుచున్న ఈ మానవ వైజ్ఞానిక జీవితము యందు అభిలాష జనించియా ? అందుకూ కాదు మరి ఎందుకంటావా ? వుంది ఈ మానవ శరీరము యందు ఈ మానవజన్మ యందు అత్యధిక "శ్రేష్ఠత్వము" విశిష్ఠత.

అవిశిష్ఠతలను మన పూర్వికులు గమనించారు, అనుభవించారు. దేవతలు సహితము అవిశిష్ఠతను సంపాదించుకొనుటకు ఉబలాటపడుతున్నారు. ఎందుకనగా ఈ మానవోపాదియందు వున్న జీవునకు మాత్రమే శాశ్విత జన్మరాహిత్యమును సర్వమానవ సౌభాతృత్వమును కల్గియున్నది. అట్టి జన్మరహితస్థితిని పొందుటకు అర్హత సంపాదించాలి. అట్టి అర్హత ఈ మానవ శరీరమును పొందుటయే కాన (ముందుగా అద్వైత నిర్ణాయనుసారము విచారించుదుము.)

ఈ శరీరము సామాన్యమైనదికాదు. అధిష్ఠాన అఖండ చేతన బ్రహ్మ పరమాత్మకు మందిరమైయున్నది. దేహాదేవాలయః ప్రోక్తో జీవోదేవో సనాతన అనునట్లు శరీరమను రధములో జగన్నాధుడున్నాడు బయట పుణ్యక్షేత్రములలో వెతుకుటకంటే అతి సమీపమునగల శరీరము యందు పరమాత్మను వెతికి తెలుసుకొనుట శ్రేయస్కరము.

పైగా ఈ మానవ శరీరము యందు ఒక విశిష్ఠత కలదు. అది సచ్చిదానంద పరబ్రహ్మము యొక్క సత్యరూపానుభూతి అనగా మానవుని మేధస్సు నందు పరబ్రహ్మమును ప్రత్యక్షముగా సాక్షాత్కరించుకుని జీవరూపముగాయున్న తాను పరబ్రహ్మ స్వరూపునిగా మారు శక్తి సామర్థ్యములు కలవు. ఇతర దేవతా శరీరములకు గాని పశుపక్షాది శరీరములందు కాని వెయ్యేల సృష్టిలో 84 లక్షల జీవ దేహములకు ఇట్టి ప్రజ్ఞావిశేషము లేదు కొద్దికొద్ది పుణ్యముల మూల్యమును చెల్లించిన వారికి ఈ సంసారమును దాటుటకు దేహమనే పడవలెను. ఆ జన్మలకు ప్రసాదించెను.

కాని మానవుడట్లుకాదు. మహాపుణ్య పణ్యేన అనునట్లు గొప్ప పుణ్యమును ఖరీదు చెల్లించినందువలన అతనికి ఈ మానవజన్మ దేహమును సర్వసౌకర్యములతో గూడినట్టియు శక్తివంతమైనట్టి శరీరమనే దివ్యనౌకను మనకు ప్రసాదించెను.

ఇలాంటి ఉత్తమోత్తమమైన ఈ శరీరము లభించినందులకు మానవుడు ప్రపంచిక బౌతిక వ్యాసంగములను కట్టిపెట్టి ఈ శరీరమునుండి జీవుడు వెళ్ళిపోకముందే పెద్దల సాంగత్యము చేత గురువును చేరి గురుముఖత జ్ఞానమును పొందవలెను. లేకున్నచో ఇట్టి అవకాశము దొరుకుట మహా దుర్లభము.

జడమైన ఈ శరీరము యందు వెతుకుచూ రాగారాగా ఒక మహా చైతన్యము ప్రత్యక్షము కాగలదు ఈ శరీరము జన్మించిన తోడనే శరీరములో కూడి ఈ ప్రత్యక్షచైతన్య బ్రహ్మమున్నది. ఈ చైతన్యము సత్తాచేతనే ఈ శరీరము ప్రకాశించుచున్నది. లేకుంటే ఇది శవముతో సమానము.

అయితే ఈ చైతన్య బ్రహ్మము మనస్సు దేహముతో కూడి చేయు దుష్ప్రభాముచే మరుగుపరచబడి యున్నది కావున విశేషమైన సత్కార్మచరణ సజ్జన సాంగత్యముతో సద్గురు ముఖతా పంచకోశముల విచారించి అవి జఢములని విచారించి దేహమును దేహభావనను వేరు చేసి దేహియగు చైతన్య పరమాత్మను కనుగొనవలెను.

ఈ సత్యమునే శ్రీ కృష్ణపరమాత్మ గీత యందు "జ్ఞాన చక్షుషా" అను పవిత్ర పదము ద్వారా దేహమునందు చైతన్య స్వరూపమగు పరమాత్మను జ్ఞాన నేత్రముచే ధర్శించి ధన్యుడు కమ్మనేను. కాన ఈ శరీరము జఢమైనదే కావచ్చు ఈ జఢరూపమైన ఈ శరీరము ద్వారానే సంకల్పరూపమైన మనస్సు ద్వారా ఆత్మానాత్మ

విచారణ చేసి చైతన్య పరమాత్మను పొందుటకు అవకాశమున్నది. యిట్టి శరీరము లేకపోయినచో తన యొక్క నిజరూపమయివున్న పరబ్రహ్మ స్వరూపమును ధర్మించలేము కదా.

ఈ శరీరము పృధ్వి, జలము అగ్ని వాయువు ఆకాశము అను పంచ భూతముల యొక్క సమ్మేళనముచేత ఏర్పడినది అందుకే దీనిని పాంచ భౌతిక శరీరమని చెప్పబడుచున్నది ఈ శరీరమే సమస్త ప్రపంచమునకు సంబంధ బాంధవ్యములు కల్పించుచున్నది. పంచ భూతాత్మికమైన ఈ శరీరము తనలో గొప్ప మాణిక్యమును దాచుకొని యున్నది ఈ దేహ పీఠికను దేహాత్మ భావమును విడచి తెరచి చూచినపుడు పరమాత్మ రూపమాణిక్యము అను ప్రత్యక్ష దైవము దృగ్గోచరము కాగలదు.

కనుక జనులీరహస్యమును కనుగొనజాలక దేవుని కొరకై ఎక్కడెక్కడో వెతుకుచున్నారు. ఏ ఒకానొక ధీరుడు మాత్రమే ఈ అమృత తత్వమగు పరబ్రహ్మమును యెరుగగోరి సద్గురువును చేరి వారిని భక్తి శ్రద్ధలతో శేవించి అధ్యాత్మిక విచారణద్వారా గురు సూచన ద్వారా తన దృష్టిని భహిర్ముక వస్తు జాలమునుండి అంతర్ముకముగా మరల్చి ప్రత్యగాత్మను తనయందె వీక్షించి పరమానందము పొందుచున్నాడు.

కాబట్టి ఈ శరీరమును ఉపేక్షించరాదు. "శరీర మాధ్యంఖలు ధర్మసాధనం" యీ శరీరము ద్వారానే గురుమూర్తి ద్వారా సాంఖ్య తారక అచల పరిపూర్ణ నిర్ణయములను తెలుసుకోవీలుపడుతుంది. లేకపోతే లేదు. ఓడ సరిగా లేనిచో సముద్రమును ఏవరైన దాటగలరా ?. సాదనము సరిగా లేనిచో సాధ్యమునెవరైన బడయగలరా ? దేహము, ఇంద్రియములు, మనస్సు, బుద్ధి ఈ నాలుగు కూడా మానవుడు ధరించిన ఉపాదులు మాత్రమే ఈ ధరించిన ఉపాదుల యొక్క రహస్యమును గుర్తెరిగినప్పుడే ఆ వస్తువులను మనము సరైన పద్ధతిలో ఉపయోగించుకోగలము.

కనుక ఈ దేహాన్ని సరైన స్థితిలో వుంచుకొని నిత్యానిత్య వస్తు పరిశీలన గావించి సద్వినియోగం చేయాలి యుక్తాహార, విహారములచే దేహమును ఆరోగ్యవంతముగా వుంచుకొని అందు దాగియున్న చైతన్య పరబ్రహ్మమును ధ్యానించి విచారణద్వారా పరిరక్షించి జీవుడు తరించవలసియున్నాడు.

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

ఇట్టి పంచ బౌతికమైన మట్టిలో నిర్మితమైన దేహమును దేవాలయమును విషయ వాసనలనే సర్పములను రాగద్వేషములనే మూషికముల చేరనివ్వక దుష్ఠ సంకల్పములనే చెత్తాచెదారముతో నింపక శుభ్రపరుచుకొని పరిశుద్ధుడై సద్విషయములయందు సదా మగ్నుడై మానవత్వమును మరువనివాడై నిరంతరము పరబ్రహ్మను భూతి చింతనాపరుడైవుండి మానవ జీవితమును సార్ధకమొనరించుకోవలెను. లేనిచో జన్మకొచ్చిన కర్తవ్యము వ్యర్థమగును.

ఈ విధముగా మానవోపాదికి వచ్చిన మానవుడు పైన తెల్పిన విధముగా ఆత్మానాత్మ విచారణచేసి దేహాత్మ భావముల శుద్ధ మొనర్చుకొని తాను పరబ్రహ్మ స్వరూపుడై మహాద్వైత సిద్ధాంత నిర్ణయమును అచల పరిపూర్ణ సద్గురువు ద్వారా జనన, మరణ బ్రాంతి రహిత విధానమును విచారణ గావించవలెను. మానవునిగా పుట్టిన వారు మరల పుట్టుక లేకుండా చేసుకోవడమే మానవ జన్మయొక్క కర్తవ్యము.

అయితే పైన తెల్పిన అద్వైత సిద్ధాంత నిర్ణయమైన బ్రహ్మమే నేను నేనే బ్రహ్మమును విచారణయందు జన్మరహితము అగునాయంటే ఆ పద్ధతి యందు జన్మరహితము కాదు. ఎందువలననంటే శృ॥ ఆత్మవస్తుకామాయ సర్వం ప్రియంభవతి అను బృహదారుణ్యకోపనిషత్తు చెప్పుచున్నది తనయందలి ప్రేమ చేతనే సర్వమునందు ప్రేమ కల్గుచున్నది. తనయందే ప్రేమ లేనివానికి దేనియందును ప్రేమ కల్గదుగదా.

అట్లు తన యొక్క స్థితిని తెలియజేయ గలందు కొరకై దేహము దేహాది ధృశ్య ప్రపంచము తాను కాదని దేహేంద్రియములకు సాక్షిరూపముగా యుండబడిన ఏ పరమాత్మ చైతన్యమున్నదో అదియో నీవని తన స్వరూపమైన బ్రహ్మము నందు నిలబెట్టుట కొరకు చెప్పవలసి వచ్చినది.

అయితే అచల పరిపూర్ణ భోద నిర్ణయములో దేహి దేహము రెండూ ఒకటేనని దేహి రూపము దేహ రూపము ఈ రెండూ ఆ సచ్చిదానంద పరబ్రహ్మమేనని ఒకటిని విడచి ఒకటి లేదు.

ఎట్లనగా? బెల్లము విడిచి, తీపిని తీపిని విడిచి బెల్లము లేనట్లుగా ఆత్మానాత్మలుగా యుండబడినవి పరమాత్మేనని తేలినది. కావున సర్వకర్మలకు మూలము అధిష్టాన అవ్యక్త చైతన్య బ్రహ్మమే కారణము. ఇట్టి కారణ స్వరూపమైన అవ్యక్త చైతన్యమే జన్మకు కారణమౌతున్నది.

ఇట్టి జన్మవలన కర్మ - కర్మవలన జన్మ విడదీయ రానిదిగా యున్నది. జన్మ కర్మలకు మూలమైన కారణ బ్రహ్మమును అచల సద్గురు ముఖత విచారించినట్లయితే ఇది మూలము లేకనే ఎండమావుల యందు జలము వలె రజ్జుసర్ప భ్రాంతి వలె శశి విశాణమువలె స్థాణువు పురుషునివలె యున్నది.కాన దీనినే మూలము లేని గుర్తెరిగే శరీరమన్నారు. పెద్దలు.

ఈ మూలము లేని గుర్తెరిగె శరీరమనే మాయతెరను తొలగించితే అంతా అయఃవ్యర్థబాహ్య కోపీనభవతి యనే ఉత్త బట్టబయలు మాత్రమే యున్నది. అట్టి పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణపర బయలునందు జనన మరణములు కల్గిన మాయయెరుక రహితమౌతుంది. కాన మానవోపాదికొచ్చిన ప్రతి మానవుడు జన్మరహిత విధానమును పరిపూర్ణ భోద ఆరూఢత కల్గిన సద్గురు గురుమూర్తిని చేరి జన్మరహిత విధానమును తెలుకోవలెను.

బ్రహ్మయే నేను నేనే బ్రహ్మను అనునదియే అహంకారములలోకెల్ల మహందాహంకారము ఇట్టి అహంకారమునందు భ్రాంతి రహితము గావించుకోవలెను. భ్రాంతి మూలం మిదం జగత్ భ్రాంతి రహితం మిదం మోక్షం భ్రాంతి రహితమే జనన మరణ రహితమని దేహి దేహములు ఆత్మనాత్మలుగా ప్రకృతి పరమాత్మలుగా క్షేత్ర, క్షేత్రజ్ఞులుగా సుఖదుఃఖములుగా పాపపుణ్యములుగా యుండబడిన అధిష్ఠాన అవ్యక్త చైతన్య బ్రహ్మమునందు భ్రాంతి రహితులై అచల పరిపూర్ణ పరబ్రహ్మమనే నిజమని ఉత్తదీ బట్టబయలు ఏమీలేదు అను ద్వాదశి మంత్రమును విడువకుండా మూలము లేని గుర్తెరిగే శరీరం ఏమీలేదు అనే షోడశాక్షరీ మంత్రమును ఎల్లప్పుడూ మననం చేస్తూ లేని ఈ కార్యకారణములు గా యున్న ప్రపంచభావమును స్వప్నే ప్రతీయ మానానీ శరీరం యదాతదా. కలలో దోచిన శరీరాలు ఎలాగో అలాగే నను కల భావము కల్గి జన్మరహిత విధానమునందు ప్రయాణించవలెను.

ఇట్టి మానవ జన్మ శ్రేష్ఠత్వము నెరిగి మరల జన్మకు బద్దుడు కాకుండా అచల పరిపూర్ణ సద్గురు సన్నిధిలో పైన తెల్పిన త్రివిధ ప్రసాదములు నిర్ణయమును వాచ్యార్థ లక్ష్యార్థములతో ఆరుఢతను పొందవలెను.

చెట్టుకు వున్న కాయ పరిపక్వముగా పండినప్పుడు చెట్టును పట్టుకొని వుండబోదు. చెట్టు పండును పట్టుకొనబోదు. అదే పద్దతిగా జనన మరణ భ్రాంతి రహిత స్థితి కల్గిన అంతఃకరణమును యెరుకను పట్టుకోలేదు. యిదే యెరుక భ్రాంతి రహిత విధానము.

ఇట్టి నిర్ణయమే రహిత స్థితి కోరునట్టి బ్రహ్మ [illegible] హరించకముందే బంధితములగు సాదనలయందు మునగక [illegible] వాయిదా వేయక అనవసరమగు ప్రపంచ విషయవాసనలయందు తగు[illegible] శరీరము ఆరోగ్యముగా వున్నప్పుడే వార్ధక్యమరణములు సంబవింపకముందే మానవ జన్మకొచ్చిన మనము "శ్రోత్రియం బ్రహ్మనిష్ఠుడైన" సమర్థత కల్గిన సమకాలిక పరిపూర్ణ పరమ సద్గురు పాదములనాశ్రయించి జాగ్రత్త పరులమై జన్మ కర్తవ్య సార్థకతను వృదా కానివ్వక సార్థక జీవనము సాగిపోగలందులకు మనసా - వాచా - కర్మణ తను మన ధనముల నర్పించి "గురు" సన్నిధిలో జన్మచరితార్థ గావించి కృతార్థులగుటయే మానవజన్మయొక్క శ్రేష్ఠత్వ కర్తవ్యమై వున్నది. ఇదే జీవిత పరమార్థం.

"జై గురుదేవ్"





తస్మాత్ జాగ్రత్తః జాగ్రత్తః జాగ్రత్తః
త్వరపడుడు, లెండు, మేల్కొనుడు



ఉత్తిష్ఠ జాగ్రత్తః ప్రాప్యవరాన్ని బోధితః మానవ జన్మ కర్తవ్యమును గుర్తెరిగి లెండు మేల్కొనుడు అనిఉపనిషత్తులు ఘోషించుచున్నవి లెండి మేల్కొనండి అని మహ్మాతులు, పెద్దలు ఉద్ఘోషించుచున్నారు. జన్మ జన్మాంతరముల అజ్ఞాన తమస్సునపడి నానాయాతనలననుభవించుచున్న జీవరాసులగురించి పై విధముగా హెచ్చరిక చేయుచున్నారు.

కావున వారి వాక్యములను ఆలకించి మోహనిద్రనుండి లేచి మత్తును పారద్రోలి జన్మరహిత విధానము కొరకు అచల పరిపూర్ణ సద్గురువుల నాశ్రయించి మార్గమును వెతుకకొనవలెను. కనుక

కం॥ జనులారా జననమరణములను తొలగన్ - త్రోయజాలు లక్షణయుతమై వినువారికి కనువారికి తనలా వెరిగించు దీన్ని తప్పక వింటే అని అచల సద్గురువులైన భాగవత కృష్ణదేశిక ప్రభులవారు సెలవిచ్చినారు.

ఓ జనులారా ఇప్పటికి ఎన్నియో జన్మలు గడిచినవి. మనము అజాగ్రత్తగా యుండినచో ఇంకెన్నియో జన్మలు రానున్నవి. ఈ అనంత జీవితము ఒక పెద్ద గొలుసువలె యున్నది. ఒక్కొక్క జన్మ ఒక్కొక్క రింగు వంటిది. వెనుకటి జన్మలెన్నియో గతించిపోయినవి. కాన మనము వాటిని ఏమీ చేయ జాలము. రానున్న జన్మలు మాత్రమే మన చేతిలో వున్నవి. వాటిని అంతమొనర్చుటకుగల శక్తి సామర్థ్యములు మానవులకే కలదు.

కావున శరీరము ఆరోగ్యముగా యున్నప్పుడే, వార్థక్యము రాకపూర్వమే ఇంద్రియముల శక్తి క్షీణించకముందే కాలము ఆయుష్యను హరించకమునుపే తన శ్రేయస్సును గూర్చి ఆలోచించుకోవలెను.

ఇప్పుడేమి తొందర ఇంకా పిల్లల వివాహము కాలేదు,వారి చదువులు పూర్తికాలేదు, వారికి ఉద్యోగములు రాలేదు నేనింకా రిటైర్ కాలేదు అని ఈ విధముగా మీన మేషములు లెక్కించు కొనుచుండినచో జననమరణములనే ఘోర సంసార, సముద్రములో మునిగిపోయే మహాప్రమాధము వాటిల్లగలదు.

ప్రాణకోటిలో మానవజన్మ చాల గొప్పది. ఇట్టి మానవ శరీరావరణములో అనేక సంకల్పములు కలిగిన అరిషడ్ వర్గాధి శత్రుగుణములు చేరి మనస్సు , బుద్ధి అను ఇంద్రియములను నిలయముగా చేసుకుని జ్ఞానమును మరుగు పరచి అజ్ఞాన మరుపుచేత మానవత్వమును నాశమొనర్చి పాప పుణ్య కార్యములు చేయించుతూ తద్వారా జన్మ పరంపరలు బడవేయుచున్నది.

కావున మానవునియొక్క ఆయుష్య అతి స్వల్పము. నూరు సంవత్సరముల కాలము. ఈ కాలము అనంత కాలము యొక్క అతి స్వల్పడగు ఒకానొక అంశము మాత్రమే అయి వున్నది. ఇట్టి స్వల్ప కాల మనుష్య దేహమందుండి "నేను" నాది అను అహంకార మమకారములో గూడి దేహాది దృశ్యప్రపంచముతో కూడి తనవికానివాటిని తనయందారోపించుకొని ఈ బంధువులు నావారు, ఈ ఇల్లునాది, ఈ భార్యబిడ్డలు నావారు, ఈ ధనము నాది, ఈ సర్వానికి అధిపతిని నేనే అను అభిమానమును ఈ జీవుడు కలిగియుండుట ఆశ్చర్యములలోకెల్ల మహాశ్చర్యముగా వున్నది.

"శృతి॥ శ్లో॥ **అర్థాగృహే నివర్తంతే శ్మశానే మిత్రభాందవా సకృతం, దుకృతం చైవ గశ్చంత మను గచ్చతిః** జీవుని యొక్క బంధువులు, ధనము, గృహము, తల్లిదండ్రులు సోదరులు, స్నేహితులు, భార్యాబిడ్డలు ఇవి అన్నియు

తనవెంటరావు. ధనము ఇంటివద్దనే ఆగిపోవును. బంధువులు, స్నేహితులు, సోదరులు, భార్యాబిడ్డలు శ్మశానము వరకే వచ్చి ఆగిపోయెదరు. తాను సంపాదించిన పుణ్యాపాపములే తనవెంట వచ్చుచున్నవి. పాపము వలన నరకము, పుణ్యము వలన సుఖమును పొంది పిదప ఈ పుణ్యాపాపములు క్షీణించిన తోడనే మరల జన్మకు వచ్చుచున్నాడు.

అయితే ఈ జన్మకు రాకుండా ఉండేమార్గము ఆలోచించవలెను. దేహము నేననుట పాపమును, కారణరూప అధిష్ఠాన, అవ్యక్త చేతన బ్రహ్మమును నేననుట పుణ్యమును కల్గుచున్నది. ఈ రెండునూ జన్మ సహితములే అజ్ఞాన మరపు వీడి శుద్ధజ్ఞాన మెలకువను పొందుటకు అవకాశము వున్నది.

ఈ శుద్ధజ్ఞానమే తనయొక్క స్వరూపము. తాను లేకుండా పోవడమే జన్మరహితము. ఈ శుద్ధజ్ఞాన స్వస్వరూప నిర్ణయమును యెరిగితేనే అచల పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణ పరబయలు స్థితి యెరుగగలందులకు ఉపయోగపడును. తద్వారా జన్మరహితమగును. కాబట్టి ముందుగా అద్వైత నిర్ణయానుసారము ఆత్మానాత్మ విచారణచేత పరమాత్మ నిర్ణయమును తెలియజేయగలము.

శ్లో॥ **దేహోహం మితి సంకల్పో మహపాప మితిస్ఫుటం**

తాను కాని దేహమును తానని గ్రహించుటయే మహా పాపము. అదియే నరకం, అదియే అజ్ఞాన మరుపు.

శ్లో॥ సాకాల సూత్ర పదవి - సాయూహ వీచి వాగుణః
సాసి పత్ర వన శ్రేణియా దేహోహ స్తితిః॥

ఈ దేహము నేను అని తలంచియుండు స్థితి ఏదికలదో అదియో కాలసూత్ర నరక పదము. అదియే మహావీచి నరకజాలము అదియే అసిపత్ర వన పంక్తి అని చెప్పబడుచున్నది. కనుక దేహాభిమానమును వదలి-మానవ జీవితము తరించుటకు వలయు జ్ఞానమును సంపాదించుకోవలెను.

ఇట్టి జ్ఞానము దేహమాలిన్యముచేత కప్పబడియున్నది. తానుకాని దేహమును తాను అనుటవల్ల దేహ సంబందములైన అరిషడ్ వర్గములనే దొంగలు అధిష్టాన అవ్యక్త చేతన పరబ్రహ్మమను జ్ఞానరత్నమును దొంగిలించుట కొరకై పొంచియున్నారు. అని మహనుబావులొకరు "జ్ఞానరత్నములు" అనదగిన పంచస్తుతి వాక్యములను ఈ క్రింది విధముగా తెలిపియున్నారు.

ఒక రాజ్యములో దొంగలబెడద నివారించుటకై జనులందరు మేల్కొని యుండుటకు సాయంత్రం 6 గంటలనుండి ఉదయం తెల్లవారుఝాము వరకు చాటింపు వేయుటకు ఒక దండోర పనివారికి అప్పగించెను. ఆ దండోరవేయువాడు రాజుకు, ప్రజలకు జ్ఞానోదయము కలుగులాగున మేల్కువ కలిగింప దలచినవాడై ఒక్కొక్క ఝాముకు ఒక్కొక్క శ్లోకము చెప్పుచూ దండోరా వేయుచూ జ్ఞానోదయమనే మెలుకువ కల్గించెను అవి ఏమనగా?

శ్లో॥ **కామ క్రోదోచ్ఛ లోబచ్ఛ, దేహేతిష్టంతి తస్కరః**
జ్ఞానరత్నాపహరాయ తస్మాత్ జాగ్రతః జాగ్రత్తః

కామము, క్రోదము, లోబము అను యీ ముప్వురు దొంగలు ఈ మానవ శరీరమనే రాజ్యములో జ్ఞానరత్నమును దొంగిలించుట కొరకై పొంచివున్నారు. కావున మానవులందరూ చాల గొప్పదైనటువంటి జ్ఞానరత్నమును వారికి దొరకనివ్వక ఎల్లప్పుడు సద్గురుమూర్తి ఉపదేశించిన తారకమంత్రము బ్రహ్మమే నేను నేనే బ్రహ్మ అధ్యాత్మిక తత్వచింతనయందు సదా మేల్కొని యుండుడి అని మొదటి ఝాము దండోరా వేసెను.

కామము :- అనగా కొరిక, కనపడినవాటిని అన్నింటిని సంపాదించవలెను, అనుభవించవలెనని ఆశించుట.

క్రోదము :- తానే గొప్ప అనియు, తనకంటే గొప్పవారు లేరనియు సంకల్పముతో కోపము కలిగి పగ సాదించి వారికి కీడు చేయుట.

లోభము :- అనగా తనకు దొరకు వస్తువులన్నియు తానకే లభించవలయునని, తన సొమ్ము ఏదైనను ఇతరులకు ఇవ్వనిరాకరించుటయు తానే అనుభవించవలెను అని దురాశ కల్గి యుండుట అను ఈ మూడు సంకల్పములే ఈ ముప్వురు దొంగలు.

1. కామమునకు మించిన దుఃఖము లేదు 2. క్రోదమునకు మించిన శత్రువు లేదు 3. లోబమునకు మించిన వ్యాది లేదు 4. జ్ఞానమునకు మించిన సుఖము లేదు. సర్వ దుఃఖములకు కారణము కామమే కనుక కోరికచేత సంపాదించిన వస్తువులను కాపాడుకొనుటకై క్రోదము కల్గి సర్వము తనకే దక్కాలి. తాను ఎవ్వరికి తీసిపోకుడదు.

మరల రెండవ ఝామున జాగ్రత్త కొరకు ఈ విధముగా దండోరా వేయుచున్నాడు.

శ్లో॥ **జన్మ దుఃఖః జరా దుఃఖః జాయా దుఃఖః పునః పునః**
సంసారసాగరం దుఃఖం తస్మాత్ జాగ్రత్తః జాగ్రత్తః

ఈ ప్రపంచమునందు జన్మించినప్పటి నుండి చనిపోవువరకు దుఃఖమనే వ్యాది వుండనే వున్నది. పుట్టుటకు ముందు లోకములో రావటానికి పుట్టుక ద్వారము దగ్గర (యోని) కొచ్చి బయటపడలేక దుఃఖ పడుచున్నారు. బయటపడిన తర్వాత బాల్యము నందు ఏమీ తెలియక అనేక బాధలననుభవించ బడుతున్నాడు.

యవ్వనమందు కామ, క్రోద, మదమాత్సర్యములు కలవాడై అహంకారముతో తిరిగి దుఃఖపడుచున్నాడు. తర్వాత కౌమార దశయందు భార్య పిల్లలతో సంసారమును పోషించుట కొరకై నానా యాతనలు బడుచూ దుఃఖ పడుచున్నాడు. తర్వాత వార్దక్య దశయందు శక్తి హీనుడై రోగముల బారిన పడి కుటుంబ సభ్యులచేత చీత్కారింపబడిన వాడై దుఃఖపడుచున్నాడు.

తదుపరి మరణ కాలమునందు శరీరమునుండి ప్రాణమును విడువ లేక బ్రతక లేక మహా భయంకరమగు దుఃఖము పొందుచున్నాడు. మరణము తర్వాత బ్రతికియున్నప్పుడు చేసిన పాప, పుణ్యములను అనుభవించుటకై పుట్టుచున్నాడు. **"పునరపి జననం-పునరపి మరణం"** అనే చర్వితచర్వణముగా జీవుడు ఈ ఘోర సంసారమున జిక్కి దరి గానక పోతున్నాడు.

కాబట్టి ఈ దుఃఖనిలయమైన జన్మ ఘోర సంసారములనుండి బయట పడవలెనన్న మానవజన్మ యందున్నప్పుడే కర్మ-భక్తి-ధ్యాన్న-జ్ఞాన-వైరాగ్యాధులచే ఆత్మానాత్మ విచారణమగు గురుమకత సాంఖ్యతారక - అమనస్క - అచల పరిపూర్ణ నిర్ణయమెరుగుటకై అలసింపక సద్గురు ఉపదేశమైన బ్రహ్మోపదేశమునందు బ్రహ్మమే **నేను, నేనే** బ్రహ్మము అట్టి బ్రహ్మయే సత్యమని - జగత్ మిద్య అని తెలసి అనిత్య అశాశ్వతములైన దేహ సంబంద భార్య, పుత్రులు, ధనము, ఇల్లు, మొదలగువానియందు ఆశ విడచి పెట్టి సుఖదుః ఖములు శరీరానికే గాని దేహ విలక్షణుడైన, సాక్షిరూపుడైనైయున్న నాకు లేవని సకల సంకల్పములు నశించిన వాడై సదా బ్రహ్మమునందు యుండుటకై మోక్షము పొందుటకు సిద్ధముగా యుండుడి - జాగ్రత్త - జాగ్రత్త - జాగ్రత్తః అని రెండవ ఝామున ప్రజలందరూ అజ్ఞానమునుండి జ్ఞానమనే మెలుకువ నొందించుటకై దండోరా వేసెను.

మూడవ ఝాము ఈ క్రింది విధముగా దండోరావేయుచున్నాడు.

శ్లో॥ మాతానాస్తి పితానాస్తి నాస్తిబంధు సహోదరా
అర్థం నాస్తి గృహంనాస్తి తస్మాత్ జాగ్రత్తః జాగ్రత్తః

ఈ ప్రపంచములో తల్లిదండ్రులు మరియు అన్నదమ్ములు, బంధువులు, ధనము, గృహము, ఇవయన్నియు అశాశ్వితములైనవి. ఎవ్వరు కూడా మన కష్టములనుండి తప్పించ లేరు. ఈ అశాశ్విత దేహ సంబందములైన వస్తువులను నమ్ముకొనక నిత్యయుక్త, నిరాకార కేవలం పరబ్రహ్మ రూపమే నేనని, పరమార్థ చింతనలో యుండి జాగరూకులై యుందురుగాక యని దీనిలో చెప్పెను.

మరల నాలుగవ ఝామున యీ విధముగా దండోరా వేయుచున్నాడు.

శ్లో॥ **ఆశయ బద్దతేలోకే కర్మణా బహుచింతయా**
ఆయుక్షీణం, నజానాతి. తస్మాత్. జాగ్రత్తఃజాగ్రత్తః

ఆశయను మాయ బంధము చేత ఈ ప్రపంచము బందింపబడియున్నది. ఆశవలన క్రోదము, దాని వలన అవివేకము, దానివలన స్మృతిభ్రంశము, దానివలన స్మృతి వినాశనము, దాని వలన బుద్ధిచెడి మానవుడే నశించుట జరుగుచున్నది. అట్టి ఆశలను తీర్చుకొనుటకై అనేక పాపములు చేయుటతోనే మానవుని యొక్క కాలము. ఆయుష్య ముగిసిపోవుచున్నది.

కావున ఆయుష్య క్షీణించ మరణం సంబవింపక ముందే ఆలస్యము చేయకుండా సమకాలిక సద్గురువుల చేరి సద్గ్రంద పఠనము చేత ఆత్మానాత్మ వివేక విచారణ చేత సత్య జ్ఞానానంద పరబ్రహ్మమే తానని అనాదియగు అజ్ఞానమయుడగు జీవుడు జీవభ్రాంతి తాను కానని ఎల్లప్పుడూ తత్వ చింతనతో జాగారుకలై యుందురు గాకయని దీని భావము చెప్పబడెను.

మరల అయిదవ ఝామున ఈ క్రింది విధముగా దండోర వేయుచున్నాడు.

శ్లో॥ క్షణం చిత్తం క్షణం విత్తం క్షణం జీవిత మవాయో।
యమస్య కరుణా నాస్తి తస్మాత్. జాగ్రత్తఃజాగ్రత్తః

మానవుని యొక్క మనస్సు సంకల్ప వికల్పములతో కూడి క్షణికమైనది. సిరిసంపదలు కూడా క్షణికమైనవి. జీవితమన్నది నీటి బుడగలగా

క్షణబంగురమైనదే. ప్రాణము ఎప్పుడు పోవునో ఎలా పోవునో ఎవరూను చెప్పలేరు.

జీవుల కర్మములను గమనించు యముడు ఈ దేహమునుండి ప్రాణమును వేరు చేసి తీసుకు వెళ్ళేటప్పుడు అయ్యా యమధర్మరాజు గారు ఒక నిముషం ఆగండి మావాళ్ళకు అన్ని చెప్పి వస్తాను . చెక్కు బుక్కులు చూపించి డబ్బుల పెట్టె తాళము మా పెద్దబ్బాయికి ఇచ్చి మా వాళ్ళందరిని ఒకసారి చూచుకొని మా చంటబ్బాయిని ఒక్కసారి ముద్దాడి వస్తానని అన్నను ఒక్క రెప్పపాటు కాలం కూడా ఒప్పుకోడు ఒక్క పచ్చకాగితం ఇస్తానన్న ఒప్పుకోడు.

అయ్యా యమధర్మరాజుగారు ఫైవ్‌స్టార్ హోటల్‌కు వెళ్ళి వద్దామన్న ఒప్పుకోడు. ఆయనే యమధర్మరాజు. ధర్మమును నియమముగా పాలించువాడు కాబట్టి ఆయన్ని మీరు ఒక్క నిముషం అడిగితే అయనేమన్నాడంటే ఓరి పిచ్చివాడా, మూర్ఖుడా నీకు ఒక్కనిముషం ఏమిటి ఎన్నోగంటలు ఎన్నోరోజులు, నెలలు, సంవత్సరములు 20 సం॥, 50 సం॥, 80 సం॥, 100 సం॥ ముల కాలము నీకిచ్చితిని.

ఇంతకాలము నీవు వృదా చేసి ఒక్క నిముషములో నీవు ఏమి చేయుదవు రమ్ము అని గట్టిగా గర్జించి మెడమీద చెయ్యి వేసి వెంట లాగుకొని పోవును. కాబట్టి నాయనలారా కాలముయొక్క విలువను తెలుసుకుని నిద్రబోవక ఎల్లప్పుడు పరమాత్మను గురించి చింతించుచూ జాగారుకులై మెలకువగా యుండుడి అని ఐదవ ఝాము దండోర వేసెను.

కనుక మానవులారా త్వరపడుడి **"ఉద్ధరేదాత్మానామ్"** మీ పవిత్రమైన జన్మమును మీరే ఉద్ధరించుకోవలెను. మీ జన్మమును మీరే సార్ధకత మొనరించుకోవలెను. మీకై మరెవ్వరును చెయ్యరు. అవసరానుసారముగా సాదు సజ్జనులు పెద్దలు సద్గురువులు సచ్ఛాస్త్రములు మీకు మార్గము తెలుపుటకు సహాయము చేయుదురేగాని నడువవలసినది మీరే.

కనుక మనలో అఖండమైన, అనంతమైన శక్తి వున్నది. ఈ శక్తి బలము ద్వారా మనలో వున్న పశుత్వము అజ్ఞానము, జీవత్వము వీడి దైవత్వము పొందుటకు ఇప్పుడే ఇచటనే ఈ దినము ప్రయత్నము చేయండి. రేపు, మాపు అని వాయిదా వేయకండి.

శ్లో॥ కాలక్షేపోన కర్తవ్యం క్షీణ మాయార్థినే దినే
యమస్యకరుణానాస్తి కర్తవ్యం సద్గురుంబజే

అని శాస్త్రము భోదించుచున్నది మనమావిధంగా ఇప్పుడు ఈ పని చేయుదము. రేపు ఆపని చేయుదము. మరుసటి దినమున మరియొక పని చేయుదము అని లెక్కలు వేస్తున్నట్లయితే మన ప్రక్కనే పొంచి వున్న మృత్యువు వీనికి ఈనిముషమైపోయినది. ఈ గంట గడిచినది. ఈ దినము గడిచినది. ఈ నెల దాటినది. ఈ సంవత్సరము అయి పోయినది. అని మన జీవితమును కూడా లెక్కపెట్టు చుండును.

కాని జాగ్రత్తగా ఆలోచించి త్వరపడి మెల్కొకొనకుండా వుండిన తిరిగిపోయిన కాలము మరల తిరిగి రాదు. పోతే రానిది కాలము వస్తే పోనిది జ్ఞానము కాలము చాలా విలువైనది, కోటాను కోట్లు వెచ్చించిన మరల రాదు. ఈ కాలము మానవ జీవితమనే ఏనుగుకు సింహము వంటిది.

ఈ ప్రపంచములో సమస్తము పద్నాలుగు లోకానులోకములలో కాలమునోట పడవలసినదే కాలమునకు వశము కానివాడు కాలకాలుని పొందగలుగును. (పరమేశ్వరుని పొందగలుగును) ఆయుష్య గాలిచే రెపరెపలాడు తామరాకుపై నీటి బిందువు వలె క్షణబంగరమైనది. భోగములు :- మేఘముల మధ్య మెరియుచుండెడి చలనములైనవి.

శ్లో॥ అనిత్యాని శరీరాని విభవోనైవ శాశ్వతః
నిత్యం సన్నిహితో మృత్యుం కర్తవ్యో ధర్మసంగ్రః

శరీరము వైభవములు శాశ్వతములు కావు. మృత్యువు ఎల్లప్పుడు దగ్గరనే కాచుకుని యున్నది. కావున ప్రతి ఒక్కరును అశాశ్వత వస్తు పదార్థమందు విరక్తి కలిగి జనన, మరణ రహిత కొరకై అచల పరిపూర్ణ సద్గురు చరణములాశ్రయించి జనన మరణములకు మూలమైన మాయ యెరుకన ఏమి లేదని పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలే సత్యమని, వున్నదని జాగ్రత్తలో జాగ్రత్త కలిగి జాగ్రత్తపరులై వుండుటకు త్వరపడుడు, త్వరపడుడు త్వరపడుడు.

శ్లో॥ ఆయుర్వర్ష శతంనృణాం పరిమితం రాత్రేతదర్ధం గతమ్ ।
తస్మార్ధస్య పరస్య చార్ధమపరం బాలత్వ వృద్ధత్వయోనిశేషం
వ్యాది వియోగ దుఃఖ సహితం సేవాది భిర్నీయతే
జీవేవాది తరంగ బుదవు సమే సౌక్యం కుతః ప్రాణినామ్॥

మానవుని ఆయుర్ధాయము వంద సంవత్సరములకు పరిమితమైనది. ఇందులో సగభాగము నిద్రలో హరించిపోవుచున్నది. అందులో సగభాగము బాల్యమందును, వృద్ధాప్యమునందును గతించి పోవుచున్నది. అందులో సగబాగము వ్యాధులతో వియోగ శోకములతో దుఃఖములతో సేవించుటతో నరిపోవుచున్నది. జీవితవు సాగరతరంగవులలో గోచరించు నీటిబుడగవలెనున్నది. ఇక ప్రాణులకు సుఖమెక్కడ కల్గుతుంది.

ఆత్మానాత్మ వివేకజ్ఞానమును సంపాదించి జన్మరహితమును పొందు విషయమునకు తెలుసుకొనుటకు సమయమెక్కడున్నది. **"చేద్దాములే చూద్దాములే"** అంటు పలువరిస్తున్నాడు.

నీటి బుడగలాంటి శరీరబ్రతుకు పైన మానవునికి ఏంటి విశ్వాసము యింతకన్న బ్రాంతి మరియొకటి యున్నదా ?

కావున మిత్రమా కళ్ళుతెరచిచూడు కాలము ఎవ్వరినీ కనికరించదు. కాలరూప సుడిగుండానికి ఆహుతి కాకు. కాలాన్ని వినియోగించుకో. గొర్రెల మంద వెనుక తోడేలు వలె గలము పట్టుకుని కాలమనే యముడు వెంటాడుతున్నాడు. కనుక ప్రతిక్షణము నీ హృదయము పరమాత్మతో నిండి యున్నదో లేదో చూచుకుని ఆలోచించుకో. ప్రవాహం చాలా తీవ్రమైనది. ప్రస్తానము ప్రసన్నముగా వున్నదో లేదో చూచుకో..

జాగ్రతః జాగ్రతః జాగ్రతః

జై అచల సద్గురుప్రభు మహారాజ్‌కు జై!



గురువు, గురు సేవయొక్క మహిమ



శ్లో॥ గురుః బ్రహ్మ గుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః

అను శృతి శ్లోకము పురాతనమునుండియు కూడా మనందరిచేత ధ్యానింపబడుచున్నది. ఈ శ్లోకమున "గురువు" త్రిమూర్తాత్మ స్వరూపుడనియు మూర్తిత్రయమునకు కూడా ఆధారభూతుడైన పరబ్రహ్మమగును. గురువు, గురుభక్తి, గురుసేవ, గురుధ్యానము, గురుభోధ, గురుసాంప్రదాయము అనేవి సృష్ట్యాధినుండి పరమ పునీతమైన ఆధ్యాత్మిక క్షేత్రమైగు మన భరత ఖండములో ఈ గురుశిష్యసాంప్రదాయము పరంపరగా వచ్చుచున్నవి. మరి ఏ ఇతర దేశములయందు కూడా ఎక్కువగా ఈ గురువు, గురుభక్తి, గురుసేవ కనపడదు.

ఈ గురుసేవ, గురుభక్తి అఖండముగా కలిగినవాడే ఇలా గురు పీఠాన్ని అలంకరించుగలుగువాడు యదార్థ శిష్యత్వము లోనుండి యాదర్థ గురుత్వము ఉదయించును.

కథ :- మహారాష్ట్ర భక్త శికామణి అయిన ఏకనాధ స్వామి వారు మహాభాగవతోత్తముడు, సద్గురువు వారికి అనేకమంది శిష్యులున్నారు. అందులో ఒకడు కుస్తీలు పట్టే వస్తాదు మంచి బలిష్ఠుడు చూడటానికి మొద్దులా వుండేవాడు. మిగతా శిష్యులు అతనిని చూచి వినోదాలడుచుండేవారు. కాని అతనిలో అఖండ గురుభక్తి వుండేది. బయట కుస్తీలోనే కాక మనస్సు పోరాటంలో కూడా జగత్‌జెట్టి అని ఎవరికీ తెలియదు. ఆయనెప్పుడూ హృదయములో గురుభక్తి కలిగి గురుధ్యానంలో నిమగ్నమై ఉండెడివాడు.

అయితే ఈ ఏకనాధస్వామివారు భాగవతాన్ని రచిస్తుండేవారు. వారు శరీరాన్ని చాలించేవరకు వ్రాస్తునే వున్నారు. నిర్యాణకాలము సమీపిస్తూవున్నది. ఇంకా వారి రచన పూర్తి కాలేదు. అయితే శిష్యులందరు ఆ భాగవతము పూర్తి అయ్యేవరకు శరీరము విడువవద్దని ప్రార్థించారు.

దానికి ఏకనాధస్వామి గురువుగారు సమ్మతించలేదు. అయినను ఈ భాగవతమును నా తరవాత అధిక గురుభక్తి గురుసేవ, గురు మహిమ గల శిష్యునిచే సంపూర్తి చేయబడుతుంది అని సెలవిచ్చారు.

ఏ శిష్యునిపై ఈ కార్యభారము పడుతుందోనని అందరూ ఎదురు చూస్తున్నారు. ఏకనాధస్వామి వారికి అంత్యకాలము ఆసన్నమైనది. ఆ మరణ శయ్యపై ఉన్న గురుదేవులు ఆ కుస్తీలు పట్టె మొద్దు శిష్యుని పిలిచి చెంతకు చేరదీసుకుని తన హస్తమును శిష్యుని హస్తము పై నిమురుచూ నాయనా కుమారా ఈ మహాభాగవతాన్ని సంపూర్తిచేయి అని దీవించారు. అప్పుడు అందరికి అశ్చర్యమైపోయింది.

ఆయన శిష్యులలో మహా పండితుడైన ధిగ్గజ ధీరులున్నారు. ఎవరికి కూడా ఆ యోగ్యత కలుగలేదు. ఆ గురుదేవులైన ఏకనాధస్వామి వారి కరుణామృత దృష్టి, ప్రేమ ఆలోన హృదయములో ఆత్మ విద్యను కుస్తీ పట్టె ఆ మొద్దు శిష్యునిపైన ప్రవహించినది. ఆ గురుదేవుల నిర్యాణాంతరము అతడు శేషించిన భాగవత రచనా కావ్యాన్ని అత్యద్భుతముగా రచించాడు.

చూచారా ఆ గురుభక్తి గురుసేవ వలన అసమానమైన ఆ ఏకనాధ భాగవతమును గురుదేవునికి రవ్వంత తీసిపోకుండా వ్రాసాడు. ఆ గురుభగవానులో ఏకత్వసిద్ధి పొందిన అతడికి చదువురాకపోయినను ఆ మహాకావ్య నిర్వాహణము సులభసాధ్యమైనది.

ఓహో గురువును, గురుభక్తిని గురుసేవను పొందిన ఆ గురుకృపాకటాక్ష మహిమ ఎలాంటిదో ఈ శిష్యుని వలన మనకు తెలియుచున్నది. ఈ విధముగా గురుభక్తి, గురుసేవ, గురుకృప కలిగించినటువంటి **"గురువును" గురుబ్రహ్మయని, గురువును విష్ణువని గురువే సాక్షాత్ పరబ్రహ్మ**స్వరూపమని వర్ణించి చెప్పిన ఈ శ్లోక మహిమను కొంత విచారించుదము.

ఒకనొకప్పుడు జగన్మాతయగు పార్వతీదేవి గురువులకు గురువును యోగీశ్వరుడును జగద్గురువు అయిన యీ పరమేశ్వరుని త్రికరణ శుద్ధితో వినయవిధేయతలతో ప్రార్థించి ఈ క్రింది విధముగా అడిగెను. ఓస్వామి "గురువనగానేమి" ? ఆ గురువు ఎవరు ? ఆ గురువుయొక్క మహిమా విశేషాలేమిటి ? శిష్యుడనగా ఎవరు ? ఆ శిష్యునియొక్క కర్తవ్యమేమిటి గురువు, గురుభక్తి, గురుసేవ, శిష్యనిర్ణయము ఆ గురువు యొక్క మహిమను తెలుపమని అడిగెను.

అందుకు పరమేశ్వరుడు అత్యంత ఆనందము పొంది దేవీ నీవడిగిన ఈ ప్రశ్నలు నీకుపయోగపడి తరువాత లోక శ్రేయముకొరకు ఉపయోగపడును.

ఒక్కో ప్రశ్నకు, ఒక్కొక్క సమాదానము చెప్పెదను. ఆ పార్వతీ పరమేశ్వరుల యొక్క సంవాదరూపమే "గురుగీత" (ఇది స్కంద పురాణములో వున్నది)

ఇట్టి గురుగీత లో గురుస్తోత్ర సంబందములగు మంత్రములెన్నియో కలవు. కాని వాటిని అన్నింటిని ఎవ్వరు పఠించరు. వారివారి అభిరుచిని బట్టి ఏవో కొన్ని మంత్రములు పఠించెదరు. ఎవరెన్ని మంత్రములు పఠించిననూ ఈ పైన తెలిపిన **"గురుబ్రహ్మ" "గురుర్విష్ణు"** మంత్రమును సర్వమానవులు ముముక్షువులు. అవస్యముగా పఠించి ఏ తీరుదురు.

"గురుగీత" యందు పరమేశ్వరుడు అనేక గురుస్తోత్రములు తెలుపగా ఈ "గురుబ్రహ్మ" "గురుర్విష్ణు" "గురుర్ధేవో మహేశ్వరః" గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః అనే మంత్రమును మాత్రమే ఎక్కువగా గురువులు, గురుశిష్యులు, శిష్యప్రశిష్యులు సమస్త భక్తాగ్రేసరులు అందరు దీనిని స్తుతించుటకు కారణమేమి ? దీనియందేదియో ఒక విశేషముండియే తీరవలయును. ఈ మంత్రమునకింత ప్రాశస్తమెట్లు కలిగినది. కనుక మనమీ మంత్రమును గూర్చి కొంత విచారించుదము.

సర్వసాధారణముగా మనమందరము ఈ విశ్వమంతటికి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులే సృజించి, పాలించి లయింపజేయుచున్నారని విశ్వశించుచన్నాము. ఈ ముగ్గురు మూర్తులే గొప్పవారని భక్తి శ్రద్ధలతో వారినే స్మరించున్నాము. ఇట్టి త్రిమూర్తుల నామము చేత పిలువబడుచున్న ఏకైక పరమ సద్గురు మూర్తి ఎంత శ్రేష్టుడో కదా ! ఈ ముగ్గురు మూర్తులొనర్చు కార్యములను "శ్రీగురు" దేవులు విశేషమైన పనులొనర్చెదరు కాబోలు !

శ్రీగురు బ్రహ్మరూపమున సృష్టియూ విష్ణురూపమున సంరక్షణయూ, మహేశ్వరూపమున లయమొనర్చుచూ సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపమున సాక్షాత్కరింపజేయుచున్నాడు. ఈ విధముగా ఆలోచించినచో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కంటెనూ అధికుడను విషయము తెటతెల్లమగుచున్నది. అదెలాగో ఒక్కొక్క మూర్తి క్రియలను శ్రీ సద్గురు మూర్తి ఎట్లొనర్చుచున్నారో ఒకింత విచారించెదము.

1) గురుబ్రహ్మ అనగా :- గురుదేవుడు బ్రహ్మవంటివాడని అర్థం, బ్రహ్మ దేవుడు వారివారి కర్మానుసారముగా జీవులను సృష్టి చేయుచున్నాడు అయితే ఈ "గురుబ్రహ్మ" దేవుడు ఏమి సృష్టి చేయుచన్నాడనగా.

బ్రహ్మదేవుడు సృష్టించినటువంటి కర్మజీవులకు ఈ గురుబ్రహ్మ పంచాక్షర, అష్టాక్షర, తారక మంత్రం చతుర్వేద మహావాక్యములు, ద్వాదశి, షోడశి, పంచదశి అనే మంత్రార్థములను ఉపదేశించి ఆ కర్మ జీవుల హృదయమందు ఆధ్యాత్మిక బీజముల సృష్టిజేసి ఆకర్మ దేహమును మంత్ర దేహముగా లేక దివ్య దేహముగా మార్పు చేయుచున్నాడు.

ఇట్టి గురు మంత్ర ధీక్షనొసంగబడిన మానవుడెన్నింటికి అధోగతి నొందడు. జీవులకు బ్రహ్మ వ్రాసిన వ్రాతను తుడిచివేసి బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మము, పరబ్రహ్మ స్వరూపమును తనయందు సృష్టిచేసి పరబ్రహ్మ స్వరూపునిగా మార్చివేయుచున్నారు.

గురుమంత్రము యొక్క ప్రభావము యిట్టిదైయున్నది. కావున జగత్సృష్టి జేయు బ్రహ్మదేవుని కంటే ఆయన నిర్ణయించిన కర్మమును రహితమొనర్చి పరిశుద్ధునిగా మార్చి పరమాత్మ భావమును సృష్ఠిజేయు "గురుబ్రహ్మ" దేవుడే గొప్పవాడని చెప్పవచ్చును.

2. గురుర్విష్ణు అనగా :- గురువు విష్ణువువంటివాడని అర్థము. విష్ణువు-బ్రహ్మ సృష్ఠించిన జీవులందరిని వారివారి కర్మానుసారముగా పుణ్య,పావ ఫలితములనొసంగి సంరక్షించుచూ, పోషించుచున్నారు.

అయితే ఈ గురుర్విష్ణు అనబడిన గురుదేవుడు తమ్మాశ్రయించిన భక్తులకు, శిష్యులకు మంత్రోపదేశము, బ్రహ్మోపదేశము అనే ఆధ్యాత్మిక బీజములు నాటుటతోనే ఊరకయుండక గురువు పదేపదే శిష్యులయొక్క క్షేమములరయుచూ వారి సాదనావిధానములందు ఏవైన లోటుపాటులున్నచో వాటిని సరిదిద్దుచూ వారి సంశయము విచ్చేదమొనర్చి మంత్ర మంత్రార్థములను తెలుపుచూ శిష్యులు మరల కర్మకు మూలమైన అజ్ఞాన రూప జనన మరణములతో కూడిన సంసారసాగరమున మునకలు వేయకుండా వారివారికి తగు సులువైన పద్ధతుల మార్గముల ద్వారా వారిని రక్షించి, పోషింతురు.

కాని సద్గురువులయొక్క మహిమ అపారమైనది. అద్భుతమైయున్నది. వారు కేవలము త్రివిధ ధీక్షలచేత శిష్యుని రక్షించి, వారిని ఉన్నతయగు స్థితినినొందింపజేయుదరు. ఇట్టి కర్మదేహమును భంగమొనర్చి కర్మ రహితమైన పరబ్రహ్మనుభూతిని పొందింపజేయు సద్గురువు లభించుట ఎంతో పూర్వజన్మ సుకృతమున్నవారికే కలుగును.

కావున విష్ణువు వారి కర్మానుసారముగా పుణ్యపాపములనుండి పోషించును. కాని గురువు ఆ జీవుల యొక్క పుణ్య, పాప, కర్మలను తుడిచివేసి, కర్మరహితము గావించి జన్మరహితమైన పరిపూర్ణ పరమపదమును తెలియజేసి జన్మకర్మలకు భాధ్యుడు గాకుండా ఈ గురువు పోషించుచుండును. కావున విష్ణువు కంటే గురుర్విష్ణు అన్న గురు భగవానుడే గొప్పవాడని అనుటకు అణుమాత్రమైన సంశయము లేదు.

3. **గురుర్దేవో మహేశ్వర అనగా :-** గురువు మహేశ్వరుని వంటివాడని అర్థము లయమొనర్చుట మహేశ్వరుని కార్యమైయున్నది ఇచట లయమనగా అనేకులు అంతమనియు, నాశనమనియు భావించుచున్నారు.

కాని ఈ అభిప్రాయము సరికాదు. లయమనగా రూపనామక్రియలు కలిగి కర్మసహితమును అవ్యక్తమైన వస్తు జాలము అంతయు అవ్యక్తమొనర్చుట లేక అనేకమును ఏకము చేయుట అనబడును.

అయితే ఈ కార్యమును గురుమహేశ్వరుడు ఎట్లు ఒనర్చుచున్నాడనగా ఆనాదిగా ఆ విద్యచే మోహితుడైన, భ్రమయందున్న శిష్యుని అజ్ఞానమును జ్ఞానబోదచే దూరీకృతమొనర్చి, నాయనా శిష్యా నీవు నామరూపములతో కూడి వ్యవహరించు జీవుడవుకావు. నీకీ నామరూపములు ఆఘాతకముగా ఏర్పడినవి. యివి సినిమా బోర్డువలె ఎప్పటికప్పుడు మారిపోవును. నీవు శుద్ధమగు పరబ్రహ్మ స్వరూపుడవు.

నీవు అనాది యగు, అవిధ్యచే, జీవుడనని భ్రాంతినొందితివి. ఇక మీద నీవిట్టి భ్రాంతి నొందకము. నీవు జీవుడవెంతమాత్రము కావు. నీవు కేవలమగునిత్యశుద్ధ, బుద్ధమగు,సచ్చితానంద, పరబ్రహ్య స్వరూపుడవై యున్నావు.

అని బోధపరచి, అవిధ్యదేహ జీవత్వములను లయింపజేసి, పరబ్రహ్మానుభూతి నొందింపజేయుటచే, యీశ్వరుడొనర్చు లయముకంటెను, సద్గురు. మహేశ్వరుడొనర్చు లయము చాలా విశేషమైనది. అందుచేత గురుదేవుని మహేశ్వరుడనియు, మహేశ్వరునికంటెను కూడా గొప్పవాడనుటలో అతిశయోక్తి లేదు.

4. **గురుసాక్షాత్, పరబ్రహ్మః** అనగా :- గురువు సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపము అని అర్థము. యీ పైన ఉదహరించిన దానిని బట్టి బ్రహ్మగా, విష్ణువుగా మహేశ్వరునిగా సద్గురునకు కొంత కర్తవ్యమున్నది.

కానీ పరబ్రహ్మ స్వరూపము కర్తవ్య రహితము. శుద్ధ నిర్గుణ సచ్చిదానందమును అయియున్నది. జ్ఞాన చక్షువుచేతే సద్గురు సహాయమున దర్శింప వీలగును. పరుశవేది ఇనుమును బంగారముగా చేయునట్లు శుద్ధ నిర్గుణ, సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపుడుఅయిన గురుదేవుడు కేవల కృపా కటాక్ష వీక్షణ దీక్షల చేత వారినాశ్రయించిన శిష్యులను పరబ్రహ్మ స్వరూపునిగా చేయుచున్నాడు.

ఈ విధముగా సద్గురువు సచ్చిదానంద నిర్గుణ నిరాకార పరబ్రహ్మమేయుండి, తమ్మాశ్రయించిన శిష్యుల భౌతిక, దేహమునందు అద్యాత్మిక బీజములు నాటి అదేహమును మంత్ర దివ్య దేహముగా సృష్టిజేసి, విష్ణు స్వరూపంబు ధరించి అజ్ఞాన రూపమును జనన మరణ ఘోరసంసార సాగరమునందు పడకుండా పోషించుచూ మహేశ్వరరూపమును ధరించి అవిధ్యా అజ్ఞానమును రహితమొనర్చి జీవుని జీవగుణమును బ్రహ్మమునందు బ్రహ్మానుభూతిని పొందింపజేసిన అచలసద్గురుమూర్తికి త్రికరణశుద్ధిగా, తనుమనధనములనర్పించి నిదురవచ్చేవరకు, తాను చచ్చేవరకు గురుపాదముల విడువకుండా, హృదయమున నిల్పి సదా ఎల్లపుడు వారు చెప్పిన మంత్రము మంత్రార్థభావములను మననముచేసుకుంటూ, ధ్యానము చేయవలెను.

ఏలననగా గురుదర్శనమే	-	జన్మపావనము.
గురుసేవయే	-	జనన మరణ రహితము.
గురువాక్యమే	-	భ్రాంతి రహితము.
గురు శరణమే	-	భవ భయహరణం.
గురు మంత్రమే	-	మహా పాపక్షయము.
విద్యలలో కెల్ల	-	బ్రహ్మ విద్య గొప్పది.
పవిత్రములతో కెల్ల	-	అతిపవిత్రమైనది.
రహస్యములలో కెల్ల	-	అతి రహస్యమైనది.
ఆచరణలో	-	బహుతేలికైనది.
గురువుండుస్తానమే	-	కాశీ యని.
గురుమూర్తిని	-	కాశీ విశ్వేశ్వరుడనియు,
గురుపాదోదకమే	-	గంగానదీ తీర్థ మనియు,
గురువును	-	బ్రహ్మమనియు,
గురువును	-	విష్ణువు అనియు,
గురువుని	-	మహేశ్వరుడనియు,
గురువుని	-	సాక్షాత్పరబ్రహ్మ

స్వరూపమని తలంచి ఏ మానవులయితే అట్టి సద్గురు మూర్తినిచేరి గురుభక్తి గురుసేవ సేయుదురో, వారి పాదములకు నేను నమస్కరిస్తున్నాను. అని ఈశ్వరుడు, పార్వతితో చెప్పెను.

అప్పుడు పార్వతి కూడా అట్టి గురుపుత్రుని పాదములకు నేను కూడా నమస్కరిస్తున్నాను అనెను. ఎప్పుడైతే పార్వతీ పరమేశ్వరులు నమస్కరించారో విష్ణువు చేసెను. విష్ణువు చేస్తే బ్రహ్మ చేసెను, బ్రహ్మ చేస్తే పదనాలుగు భవనంబులలో ఉన్న దేవతలందరూ కూడా చేశారు. అందుచేత గురువును చేరి గురుభక్తి, గురుసేవ చేసి, బ్రహ్మానుభూతినిపొందిన మానవుడే సర్వమానవులలోకెల్ల శ్రేష్టుడు.

కంద॥దర్వు.

శ్రీ గురుడే బ్రహ్మ విష్ణువు. ✦ శ్రీగురుడే రుద్రమూర్తి.శ్రీ పరబ్రహ్మం.✦
శ్రీ గురుని కన్న దైవము ✦ యే గతిగాజూచినాను, ✦ ఏ ఎవరూ లేరిలనూ, ✦
గురుడే యిష్టాదైవముగానూ, ✦ ఏ నరుడూ తలచునో, ఆ నరుని సరియెవరు ✦
చరణారేణువుకొరకు అమరూలెల్లా తిరుగు, ✦ ఎవరూ లేరిలనూ, ✦
గురుడే యిష్టా-దైవముగాను ✦

కాబట్టి " బ్రహ్మ విద్బ్రహ్మైభవతి" బ్రహ్మమును తెలుసుకున్నవాడు బ్రహ్మయేఅగును. అట్టి పరబ్రహ్మ స్వరూపమును పొందినవారే శిష్యులను బ్రహ్మస్వరూపులుగా చేయుదురు. అచల పరిపూర్ణ సద్గురువు మాత్రమే శిష్యుని భ్రాంతి రహితునిగా చేసి, పరిపూర్ణునిగా చేయగలడు.

ఉదా:- ధనవంతుడు ఇతరులను కూడా ధనవంతులుగా చేయునట్లు డాక్టరు అయనవాడే యితరుల డాక్టరునిగా చేయగల్గును.ఉత్తమ ఉపాధ్యాయుడే విద్యార్ధులను ఉపాధ్యాయులుగా చేయునట్లు అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ స్థితి గల్గిన సద్గురువు శిష్యుని పరిపూర్ణునిగా చేయును. ఇట్టి సద్గురుమూర్తిని గురుభక్తి, గురుసేవ, గురుశుశ్రూషావిధామును గూర్చి "భాగవతకృష్ణ ప్రభుదేశికేంద్రులవారు". తమ కందార్ధములలో ఈ విధముగా తెలిపినారు.

కం॥ నాలుగుశూశ్రూషణములు, ✦ లోలతగావించుకొనుచు, లోకాతీతం ✦
బాలోకించీ గురునిచే, ✦ యీ లోకము జోలి విడువు. ✦
యింతేచాలన్నా ✦ నీతో కూడా యిది మరువకన్నా ✦
కీలు దెలియని చదువు చాలా చదివెందుకూ, ✦ చాలించి నీవిట్టి
కీలు తెలసితివేనీ ✦ చాలూ-చాలన్నా ✦ నీతో కూడా యిది మరువకన్నా✦

తీ॥ గురుమూర్తికి, చతర్విద శుశ్రూషలు, వాచ్చార్ధ లక్ష్యార్ధములుగా, తెలునుకొని , సేవజేసి లోకము-లోకకారణము అధిష్టానమునకు అతీతముగాయుండి, గురువు తో కూడి యుండి, శరీరము లేనిది. జ్ఞానకర్మాలులేనిది. తనకుతానే స్వతః సిద్ధముగాగా యున్న పరిపూర్ణ పరమగురు స్వరూపమగు బట్టబయలును. గురుసూచనకాగానే మూలములేని గుర్తెరిగే. శరీరమనే మాయ మాయమైపోవును.

ఇట్టి మాయం ఏమీలేదని పరిపూర్ణ పరబాహ్యావేం నత్యమని నిదురవచ్చేవరకు, తాను చచ్చే వరకు గురుమర్మమును తెలుసుకొనక ఎన్ని శాస్త్రములు చదివి వినీ ఏమితెలియబడదు.

కం॥ ప్రొద్దున నిద్దుర మేల్కొని ✦ వద్దకి యేతెంచి గురుని వ్రక్రజనితమౌసుద్దులు ✦
మ్రొక్కి వినుము. ఏ. ప్రొద్దిది ✦ బహుముద్దు సుమ్మి ✦ పుట్టినందులకూ ✦
గురుచరణాము పట్టినందులకు ✦ నిద్దామౌభక్తి చే, నీవిట్లు. జేసితే ✦
దిద్ది తీరిచి బోధ తెరవు జూపు నునీకు ✦పుట్టీనందులకు ✦
గురుచరణాము పట్టీనందులకూ, ✦

తీ॥ ప్రతి దినము ఉదయముచే భక్తిశ్రద్ధలతో, గురువు చెప్పిన గురుభావమును అనగా, త్రివిధ ప్రసాదములైన మంత్ర నిర్ణయములనుమననము చేనుకోవలెను. నీవు మానవ జన్మఎత్తినందులకు, గురుపాదము లాశ్రయించినందులకు, నీజన్మ సార్ధకముగును. జనన మరణ రహిత స్థితి కల్గి లేనియెరుక మటుమాయమగును.

కం॥ గురుచరణ జలము గోదావరి యని, ✦ గురుమూర్తి రామభద్రుడని ✦
తత్పురమును, భద్రాచలంమని ✦ గురుమంత్రమే తారకమని ✦ గురిగల్గినట్టి✦
తిరిగి రానీ మరుగెరుగునట్టి ✦ గురుడున్నచోటే, సుందుర శేషగిరి భద్ర ✦
గిరి రంగనాయక పురమున దగియుండు ✦ గురిగల్గి నట్టి ✦
తిరిగిరాని మరుగెరిగినట్టి ✦

కం॥ గురునకు సేవలు జేయుచు ✦ గురుభావము గన్నవాడు గురుపుత్రుడిలన్✦
గురిగుర్తులు రెండురుగని దొరలైతే నేమి ముక్తి ✦ దొరుకాదోయన్నా ✦
తుదకు ఘోరనరకామౌనన్నా ✦ పరమార్థమును రోసి హరినీ నాయక
దొడ్డా ✦ దొరలానికొలిచేట నరులాచెన్నడుముక్తి ✦ దొరుకాదోయన్నా ✦
తుదకు ఘోరనరకా యన్న తుడుకూఘోరనరకామౌనన్నా ✦

తా॥ జననమరణాలను రహిత పరచేటువంటి పరిపూర్ణ భోదనిర్ణయమును వదిలి పెట్టి పాపపుణ్యముల ప్రసాదించి జననమరణములలో బడద్రోయు యితర దేవతల నుపాసించువారు ఘోరరౌరవమనే నరకములను పొందెదరు. గురుసేవజేసి గురుభావమైన అభావపరిపూర్ణ పరబాహ్య నిర్ణయమెరిగినవాడే గురుపుత్రు డనబడును. యీ రెంటి నిర్ణయమెరుగని వారు లోకములో పెద్ద హోదాగల్గి అధికారముగల్గి మాయలోమునిగి యున్న వారే దొరలైనను వారికిక నరకముతప్పదు.

కాబట్టి యిట్టిగురుశుశ్రూషావిధానమునందు వేద వేదాంత తత్వజ్ఞానమును స్వయముగా న్స్మృత్యుృష్టగ్రంధపఠనము ద్వారా గ్రహింపజాలము. సందేహంబులు నశింపవు. అచలపరిపూర్ణబోధ ఆరూఢత బోందిన " స్త్రోత్రియం" బ్రహ్మని యిష్టడైన సద్గురుద్వారానే గ్రహించవలెను. పుట్టి నదాదిగ నైష్ఠిక బ్రహ్మచర్యములోనున్నప్పటికి సనకసనందనాది, మహాయెూగీశ్వరులుకూడా యీ జీవబ్రక్ష్మీహ్మైక్య జ్ఞాన విషయమునందు సంశయగ్రస్తులై పరమగురువగు దక్షణామూర్తిని శరణుబొంది వారిదయకు పాత్రులై సర్వసంశయములు నశించి తత్వజ్ఞానపరిపూర్ణులైరి.

పరిపూర్ణపరమాత్మయందు పరిపూర్ణుడైన అచలసద్గురు మూర్తియందు పరాభక్తి యున్న వారికి మాత్రమే సకల వేదవేదాంతార్థము స్పష్టముగా యున్నది.

అలాగే జగద్గురువు అయిన శ్రీ కృష్ణభగవానుడుకూడా సాక్షాత్, పరమాత్ముడైయుండికూడా సద్గురువులైన సాంధీపమహాఋషి ఆశ్రయమునకు చేరి పంద్రెండు సంవత్సరములు గురుపాదసేవాతత్పరుడై పరిపూర్ణపరబ్రహ్మ నిర్వాణస్థితి అనుభవమును పొందియున్నాడు. మరల అర్జునుడు తన్ను శరణుపొందినపుడు శ్రీకృష్ణ పరమాత్మ సాక్షాత్ భగవత్స్వరూడైయుండినను గురుభక్తి, గురుసేవ ద్వారానే యీ పరిపూర్ణ పరబ్రహ్మవిద్యను తెలుసుకొను అవకాశము కలిగినదని, అర్జునునకు భగవద్గీత యందు 4వ అధ్యాయములో 34వ శ్లోకమున గురుభక్తి గురుసేవ విశిష్టత గురించి తెలియజేసెను.

శ్లో॥ తద్వీద్ధి ప్రణీపాతేన ✦ పరి ప్రశ్నేన సేవయా ✦
ఉపదేక్షం తితేజ్ఞానం ✦ జ్ఞానినత్ తత్వ దర్శినవతి (భ.4=34) ✦

తా॥ తత్వ వేత్తలను జ్ఞాన పుంగవుల ద్వారా పరమార్థతత్వమును ప్రత్యక్షముగా అనుభూతమొనర్చుకొనిన గురువుద్వారా వారికి సాష్టాంగ నమస్కారముచేతను సందేహముల గూర్చి సమయముజూచి వినయముగా ప్రశ్నచేసి నిష్కపటముగా వారికి, సేవజేయుటచేతను యీ పరమార్థ జ్ఞానమును నెరుగవలయును, వారు నీకు తప్పక ఉపదేశించగలరు.

ఇందువలన గురువును బహువిధములుగా సేవింప వలయునను, విషయము స్పష్టమగుచున్నది. ఇట్లు అనేక ప్రమాణము లున్నవి. గురువనగా అన్నిటికంటే పెద్దది గొప్పది అని అర్థము. అట్టి గుణరూపములు లేని పరమ"గురు" స్వరూపమును. మహాత్ములైన పెద్దలు అనుభూతి మొనర్చుకొనుట చేత వారిని పవిత్రగురుశబ్ధముచే పిలువబడుచున్నారు. కనుక గురువును సామాన్య మానవునిగా తలంచకూడదు. సాక్షాత్ పరిపూర్ణ పరబ్రహ్మ స్వరూపముగా నెంచవలయును.

కం॥ గురుడు నరుడంచు దలచిన ✦ గురుమంత్రముమరచియున్న ✦
గురుపుత్రుల నాదరణ మొనర్చుకుండిన ✦ గురువును విడనాడి రెండో ✦
గురును చేరిననూ ✦ సద్గురు బోధ నెరిగీ దూరిననూ, ✦ యొరుకా
మహాతత్వమునెరిగినటువంటి ✦ నరునాకు తప్పాదు. నరకము నిజమింకో ✦
గురునీ చేరిననూ, ✦ సద్గురు బోధనెరిగీ దూరిననూ ✦

తా॥ గురువును సామాన్య మానవునిగా నెంచువారును గురు మంత్రములు మరచిన వారికిక గురుమంత్రములనగా1)ఉత్తదీ బట్టబయలు ఏమీలేదు. 2) మూలములేని గుర్తెరిగే శరీరము ఏమీ లేదు. 3) కలలో దోచిన శరీరాలు ఏలాగో అలాగే, అని మూలములేని గుర్తెరిగే శరీరమును దాని చేతనే మూలము విచారించి యిదిలేనిదని ఉత్తమబట్టయలు ఉన్నదని, యీ గుర్తెరిగే శరీరము తల భావముతో ఎగురుగొట్టవలెను. యిదిఎపుడు మరవకుండా ఉండవలెను.

కావున ఇట్టి పరిపూర్ణ పరబాహ్యగురుస్వరూపమగు గురువును త్రికరణ శుద్ధిగా తను మన ధనములనర్పించి, సేవజేయునట్టి శిష్యునికి యీ లోకమున

కానీ, ఏడు లోకములందు కానీ సాటి ఎవ్వరూ లేరు. " **పూర్వేషామపి గురుః కాలేననావచ్ఛేదాట్** " పరిపూర్ణ పరబ్రహ్మ స్వరూపుడగు గురువు గురువులందరకు గురువు కాలమును గూడా నతిక్రమించియున్నాడు.

" సర్వ బ్రహ్మాండమునకు ఆత్మగురువు. ఆత్మకు అచలము గురువు " కావున యిట్టి గురువరముకంటే ఎక్కువైనది లేదు. అద్వైత నిర్ణయవిచారణయందు అధిష్టాన అవ్యక్తి చైతన్య బ్రహ్మమును గురు స్వరూపముగా నెంచవలయును.ఎటుల విచారించినను పవిత్ర మైన గురుపదమునకు హాని లేకుండా వ్యవహరించవలెను.

కొందరు అచల పరిపూర్ణ గురుసాంప్రదాయకులు. అధిష్టాన. అఖండ అవ్యక్తి చేతన బ్రహ్మమును గురుశబ్దమును. అసభ్యకర మాటలచేత అపవిత్ర పరచుచున్నారు. కాన వీరు "గురు" నిర్ణయముతెలయని వారే వారే అధములు. పైన తెల్పిన గురుస్వరూపము త్రిమూర్త్యాత్మకస్వరూపమై యున్నంతమాత్రాన గురుస్వరూపమును, " యెరుక యనువచ్చునా మాయ మనవచ్చునా అబద్ధమని యనవచ్చునా అంటేనరకమే.

శ్లో॥ అచల పరిపూర్ణ భావంబు నరయ భువిని
దేవతల కైన గురులేక తెలియతరమే
బయలు గురురూపదారియై పలుకకున్న
నవ్యతరబోగి శ్రీ సదానంద యోగి.

కం॥ మాటలేనట్టి బయలున,
మాట కల్గిన దనుట వినుట మాయగదయ్యా
మాటమాయైతే మానెను,
మాటను మాట్లాడి మనము మానుద మవలన్.

పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ ప్రీతి గల్గిన గురువు శిష్యులకొరకై, శిష్యుల యొక్క జనన మరణ రహిత బ్రాంతి స్తితిని తెలుపుటకై బోదరూపముగా వల్కినంతమాత్రమున గురువు యెరుకయగునా పలికే పలుకు మాయమన్నారుగాని పల్కురహితమైన పరిపూర్ణ గురుస్వరూపమును మాయఅనలేదు. పంచతన్మాత్ర రహితమైనపరిపూర్ణమును పంచతన్మాత్ర సహిత మైన యెరుకచేత సాకారా గురుస్వరూపము చేత తెలుసుకొనవలెను. అట్లుగాక పరిపూర్ణ యెరుకల నిర్ణయము తెలియజాలదు.

ఏవిధముగా విచారించిచూచిన గురువు కన్న గొప్పవాడు. గురుస్వరూపము కన్న గొప్పది లేదు. అందుకే అనాదికాలము నుండి యీ "గురుబ్రహ్మగురుర్విష్ణు ,గురుదేవో మహేశ్వరాః " అనుశృతి శ్లోకము సర్వమానవులచేత, సర్వదేవతలచేత సర్వఋషిపుంగవులచేత సర్వయోగులచేత స్తుతించబడుచున్నది. ఇంత మహిమ గలిగిన గురువును, గురుభావమును ఏకాలమందును మరకువక సేవించుచుండువారికి పరిపూర్ణ పరబ్రహ్మతత్వజ్ఞానము లభించి, జనన మరణములనే ఘోరసంసార నరకమునుండి బయటపడగలరు.

గురుసేవ చేయుట చాలా కష్టము ఏ పనైనా చేయగలరేమొకాని, గురుసేవ చేయలేరు. అందుకే "సామాన్య మటోయి సద్గురుని సేవ జేయుట, సామాన్య మటోయి" అన్నారు. దైవసేవ మాతాపితృసేవ దీన జనసేవ పతితసేవ దేశసేవ యివి ధర్మయుక్కతములైన గురువులను గురుపుత్రులను సాధువులను జ్ఞానులను సేవించుట వలన దేహాదిదృశ్య ప్రపంచ అభిమానము వదిలి " బ్రహ్మమే నేను " " నేనే బ్రహ్మము" అను అధ్వయభావ ఆత్మను సంధానమును కల్గింపజేయు, శారీరక, మానసిక వాక్కుత పస్సులని, గీతా శాస్త్రాములను డువు చున్నది.

గురువు :- మూర్జాల కిశోరన్యాయము.
శిష్యుడు :- మర్కట కిషోర న్యాయము.
గురువు :- భ్రమరకీటక మత్యకిశోర న్యాయము.

ఈ విధముగా గురుశిష్యుల న్యాయమును వేదాంతశాస్త్రములలో చెప్పబడియున్నది. గురువు శిష్యునకు పరిపూర్ణ పరబ్రహ్మ తత్వమును బ్రమరము ఘీంకారము చేయువిధమున శిష్యుని తన స్వరూపునిగా చేయుచున్నాడు. శిష్యుని భ్రమస్వరూపమును మరువక స్మరించి స్మరించి పరిపూర్ణుడగుచు సేవింపజాలము.

శ్లో॥ కర్ణదారం గురుం ప్రాప్య, తద్వాకం సుదృదంప్లవమ్
సంసార సాగర తీరం మోక్షసారం హి గచ్ఛతిః

ముముక్షుడుఅనెడి పాంధుడు జిజ్ఞాసి, సద్గురు వనెడి నావను జేరి భక్తి సేవలతో అతని ఉపదేశమునే ఓడను బడసి తద్వార సంసార సాగరమునే సముద్రమును దాటిమోక్షమనెడి తీరము చేరవలెను.

ఇంకా సాధన చతుష్టయ సంపత్తియనే అధికార పత్రముగైకొని లక్షణయుతుడై వేదవేదాంత సిద్ధాంత ప్రోక్తమైన పరిపూర్ణ పరబ్రహ్మ వస్తువునెరుగుటకై సశ్చిష్యుడు పత్ర, పుష్ప, ఫలాదులు చేత బూని,

శ్రోత్రియంబ్రహ్మనిష్టుడైనఅచలరిపూర్ణ సాంప్రదాయక సద్గురువును ఆశ్రయించినచో అతడే జనన మరణములనే ఘోర సంసార బంధమునుండి, విడిపించి పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ. అచల స్తితిని పొందింపజేయగల సమర్దుడు.

శ్రీ సద్గురోభ్యో నమః :-జై గురుదేవ్:-



అచల సద్గురు పంచరత్న స్తోత్రములు



1. శ్రీ గురోప్రభోపరం పదాంతికే గురుంభజే
అమాత్యశేఖరా భవేత్త దైవతా ముపాస్మహే
పరిపూర్ణ బోధరూపకే పరోపకార వేతిదా
సత్యానారాయణంభజే కృపాక టాక్ష సేవితం

2. నిరంతరం విలక్షణత్ ప్రబోధకా వ్రజాధిపా
గురుంభజే భజామ్యహం నమోనమః పరాత్పరం
అనన్య భక్తసేవితా మహిద్విచార వర్తనమ్
సత్యానారాయణంభజే కృపాకటాక్ష సేవితం

3. అఖండ ఖండ మండలా అహం పదార్థ రహితః
ప్రజ్ఞాన రహిత సేవితా ప్రియాను రాగణంభజే
భావతీత త్రిగుణరహిత సద్గురుం భజామ్యహ్నాం
సత్యానారాయణంభజే కృపాకటాక్ష సేవితం

4. శ్రీ గురూ రహస్య సద్విచార మార్గ వర్తనం
మనోప్రకాశ రూపకం త్రిరూప కర్మ నాశనమ్
ద్వయదోషరహిత అచల బోధరూప, సూత్రకం
సత్సానారాయణం భజే కృపాకటాక్ష సేవితం

5. శ్రీ పరంతపాధిపా బ్రహ్మపదేశికంభజే
విదేహనంద పూజితం అనంత కేవతాత్మకం
నిష్కల్మ షోపదేశికా శ్రీ చంద్రమాంబ సమేహిత
సత్యానారాయణం భజే - కృపాకటాక్ష సేవితం॥



అచల గురు పంపర ధ్యాన్నము

శ్లో॥ ఓం నమో బ్రహ్మాదిభ్యో। బ్రహ్మవిధ్యా సాంప్రదాయ కర్తుభ్యో।
వంశ ఋషిభ్యో। నమో గురుభ్యః సర్వోపప్లవ రహిత।
ప్రజ్ఞాన, ఘన, ప్రత్య గర్ధో। బ్రహ్మోవాహ, మస్మి। అహం, పదార్ధ రహితః

శ్లో॥ ఓంకార పీఠ సిద్దాంతం। బ్రహ్మవిద్యోపదేశికం।
శ్రీమన్నారాయణం సూర్యం। సద్గురుభ్యో నమోనమః

శ్లో॥ యాజ్ఞ వల్కంచ, జనకం। శుకసాంధీపమీశ్వరం।
కృష్ణార్జున సహితం। ఉద్ధవాంచ। సద్గురుభ్యోనమోనమః

శ్లో॥ శ్రీధరస్వామి యోగీంద్రం। శివరామాఖ్య దీక్షితం।
కంబాలూరి అప్పబ్రహ్మం। సద్గురుభ్యో నమోనమః

శ్లో॥ పరుశురామ శితారామ। భాగవత, కృష్ణ యోగీనాం
పీల్కాణ లక్ష్మణశంకరాచార్య సద్గురుభ్యోనమోనమః

శ్లో॥ బృహద్వాశిష్ట సిద్దాంతం పూర్ణబోదోపదేశికం
వెంకటేశ్వర యోగీంద్రం, సద్గురుబ్యోనోయో,నమః

శ్లో॥ బృహధ్యాశిష్ణ, సిద్దాంతం। పరిపూర్ణ, బోదోపదేశికం।
బోధానంద, రామమూర్తి రాజయోగీంద్రం। సద్గురుభ్యో నమో, నమః

శ్లో॥ (పూర్ణబోధ సిద్దాంతం నిజానందోప దేశికం
సత్యన్నారాయణ రాజయోగీంద్రం। సద్గురుభ్యోనమో నమః)

శ్లో॥ బోధానంద రామమూర్తిం। పూర్ణబోధ ప్రసాదితాం।
నిర్బయానంద రాజయోగీంద్రం। మస్తాన్ సద్గురుభ్యో నమో నమః

శ్లో॥ అస్మద్గురు, సమారంబా। కృష్ణ సాంధీప, మధ్యమాం
ఓంకార, పీఠ పర్యంతాం। వందే గురు పరంపరాంన్

శ్లో॥ వందేహం, గురుపాద పద్మములకున్, వందేసు బోదోక్తికిన్
వందేహం గురు చరిత్ర సంగ్రహమునకున్ వాగ్మాన సుశ్రేణికిన్
వందేహం, గురునామధేయ మునకున్, వందే గురుస్తలముకున్
వందేహం, గురుభక్త బృంద మునకున్, వందే సమజ్ఞాతకున్

స్నానము

శ్లో॥ గంగేచ, యమునే చైవ, గోదావరి సరస్వతి
నర్మదే సింధుకావేరి, జలేస్మిన్, సన్నిధింకురు॥

కావేరీ, తుంగభద్రాచ, కృష్ణవేణీచ గౌతామీ
భాగీరధీచ విఖ్యాతః, పంచగంగా ప్రకీర్తితా॥

(అని చదివి ఉదకమును గురుదేవుని మీదను పూజాద్రవ్యముల మీదను పుష్పములతో చల్లుకోవలయును).

పీఠ శుద్ధి

శ్లో॥ అపవిత్రా పవిత్రోవా, సర్వావస్తాంగతోపివా
యస్మరేత్పుండరీకాక్షం। సభాభ్యంతర శ్శుచిః

(అని చదివి సభానదులపై జలమును (ప్రోక్షింపవలయును) అపవిత్రుడైనప్పటికిని పవిత్రుడైనప్పటికిని.

అచల పరిపూర్ణ ధ్యాన్నం

శ్లో॥ పూర్వమేవా నిరాలంబం ఆగ్నేయోనిర్గుణం తదా
దక్షణే నిత్యాశుద్ధంచ నైఋత్యాని రుపద్రవం

శ్లో॥ పశ్చిమే నిష్కశంచైవ వాయువ్వేచ నిరంజనం
ఉత్తరేచ నిరాకాశా, మీశాన్యే నిర్మలోభవేట్

శ్లో॥ ఊర్ధమేవా నిరాకారం అంధశ్చ నిర్వికారకం
అంతర్భ హిశ్చసర్వత్ర అచలోయా సనాతనః

ఆసన శుద్ధి

శ్లో॥ పృద్విః త్వయా దృతాలోకాన్। దేవిత్యం విష్ణునాసః
తృంచధారాయమాందేవి పవిత్రం। కురుచాసనం।

(యిట్లు ద్యానించి అష్ట దిక్కులకు జలము ప్రోక్షించి అసనముతాకి నమస్కరించవలెను.) నెవడు పుండరీకాక్షుని స్మరించునో వాడు బయట లోపల శుచియగుచున్నాడు.

విభూతి ధారణ

శ్లో॥ శ్రీకరంచ, పవిత్రంచ। రోగదోష, నివారణం।
లోకవశీకరం, పుణ్యం। భస్మైత్రైలోక్య పావనం॥

(అని విభూతి ధరించవలెను)

స్త్రీ కుంకుమ ధారణ

శ్లో॥ ఓంకార, పంజర, శుకీం ఉపనిష దుధ్యాన, కేళీకళకంఠీం
ఆగమ విపినమయూరీ। మార్యామంతర్విబావయోగౌరీం

(అని కుంకుమ ధరించవలెను)

ఆచమనము

ఓం శ్రీ గురుదేవాయ స్వాహా
ఓం శ్రీ గురునాధాయ స్వాహా
ఓం శ్రీ పరబ్రహ్మణేనమః స్వాహా

(అనుచుముమ్మారు తీర్థము, పుచ్చుకోవలెను)

ప్రధమ ఘంటారావం

శ్లో॥ ఆగమార్ధంతు దేవానాం। గమనార్ధంతు రాక్షసాం।
కురుఘంటా, రవంతత్రా। దేవతాహ్యాన లాంచనం॥

(అనుచు స్మరించి ఘంటవాయించవలెను)

ప్రాణాయామం

శ్లో॥ అంగుళైగ్రైః నాసికాగ్రం। సంపీధ్యం పాపనాశనం।
ప్రాణాయామ, మిదంప్రోక్తం। ఋషిభిః పరికల్పితా।
ఓం భూః॥ ఓం భువః॥ ఓం సువః॥ ఓం మహః॥ ఓం
జనః॥ ఓం తపః॥ ఓం సత్యః॥ ఓం తత్సర్వితుర్య రేణ్యం భర్గో దేవస్య
ధీమహీ। దీయో యోనః ప్రచోదయాత్॥ ఓం ఆహోజ్యోతిర సోమృతం
బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

సంకల్పము

ఓం శుభాభ్యాం, శుభతిదే, శుభ శోభనే, ముహుర్తే ఆద్యం బ్రాహ్మణః ద్వితీయ ప్రహార్దే। శ్వేత వరాహ కల్పే, వైవస్వత, మన్వంతరే- కలియుగే- ప్రధమ పాదే జంభూద్వీపే, భరతవర్షే భరతఖండే, మేరోర్దక్షణ దిగ్భాగే, అస్మిన్ లక్ష్మినివాసగృహే, వర్తమానే వ్యవహారిక చాంద్రమానే। శుభసంవత్సరే। శుభ ఆయనే। శుభఋతే। శుభమాసే। శుభపక్షే। శుభతిధే। శుభవాసరే। శుభనక్షత్రే। శుభయోగే। శుభకరణ। ఏవంగుణ విశేషణ విశిష్టాయాం। శ్రీమాన్, సైదాభీ సమేత నిర్భయానంద రాజ యోగీ॥ షేక్ మస్తాన్ నామధేయశ్య। యిష్ట కామార్ధ పలసిద్ధ్యర్థం। భక్తిజ్ఞాన, వైరాగ్య సిద్ధ్యర్థం। త్రివిధకర్మరహితం। ధర్మార్ధ కామ, మోక్షం। అహంపదార్ధ రహితం। జనన మరణ భ్రాంతి రహిత సిద్ధ్యర్థం। శ్రీమహావిష్ణు పర్వంతాం శ్రీ సద్గురు పాదపూజా మహాకరిష్యే॥

గురుమాలా మంత్రం

శ్లో॥ ఓం నమో శ్రీ గురుదేవాయ। పరమపురుషాయ।
సర్వదేవతా వశీకరాయ। సర్వారిష్ట వినాశాయ।
సర్వమంత్రశ్చేదనాయ। త్రైలోక్యం వశమానాయ స్వాహాః ॥

శ్లో॥ సంసార సాగర, సముద్ధరణైక మంత్రం।
బ్రహ్మాది, దేవముని పూజిత, శిద్ధ మంత్రం।
దారిద్ర్య దుఃఖ భవరోగ వినాశమంత్రం।
వందేమహా భయహరం గురురాజ మంత్రం।

సద్గురు ధ్యాన్నం

శ్లో॥ గురుర్భ్రహ్మ గురుర్విష్ణు। గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మం। తస్మై శ్రీ గురువేనమః ॥

శ్లో॥ చైతన్యం శాశ్వితం। వ్యోమాతీతం నిరంజనం॥
నాదబిందు కళాతీతం। తస్మై శ్రీ గురువేనమః ॥

శ్లో॥ మన్నాథ శ్రీ జగన్నాధో। మద్గురుశ్చ జగద్గురు
మమాత్మా సర్వభూతాత్మా। తస్మైశ్రీ గురువేనమః ॥

శ్లో॥ అఖండ మండలాకారం। వ్యాప్తం యేనచరాచరం
తత్పదం దర్శితం యేన। తస్మైశ్రీ గురువేనమః ॥

శ్లో॥ స్థావరం జంగమం వ్యాప్తం। యత్కించ చరాచరం
త్వంపదం దర్శితం యేన। తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ అనేక జన్మ సంప్రాప్తే। కర్మ బంధవిధాయనే।
జ్ఞానానాల ప్రభావేన । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ అజ్ఞాన తిమిరాంధస్య । జ్ఞానాంజనశలాకయా
చక్షురున్మీలితం యేన । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ త్వంపితాత్వంచమేమాతా । త్వంబంధోస్త్వశ్చదేవతా
సంసార ప్రీతి భంగాయ । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ సచ్చిదానందరూపాయ । సుబోధైక్య సుఖాసనే
నమోవేదాంత వేద్యాయ । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ నిరాకారం నిరాధారం । నిస్సంగం నిష్ప్రపంచకమ్
నిరామయం నిరాడంబరం । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ చిన్మయం వ్యాపితం సర్వం । త్రైలోక్యం సచరాచరం
అశిత్వం దర్శితం యేన । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ బ్రహ్మానందం, పరమ సుఖదం కేవలం జానమూర్తిం
ద్వంద్వాతీతం గగన సదృశ్యం తత్వమశ్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం, త్రిగుణ రహితం సద్గురుంతం నమామి।

శ్లో॥ హృత్పుండరీక,మధ్యస్థం - సకలామ్నాయ సంస్తుతం।
ధ్యాయామ్యహం సదాభక్త్యా సకలాభీష్టదాయకం॥

శ్రీ మధఖండ సచ్చిదానందరహిత నిత్య పరిపూర్ణాచల శేషమాంబ సమేత బోధానంద సజ్జారామమూర్తి రాజయోగి స్వగురు పరమగురు పరమేష్ఠి గురు, సద్గురు, జగద్గురు, నిజగురు, పరిపూర్ణ గురు పరబ్రహ్మణే నమః

ధ్యాయామి - ధ్యాన్నం సమర్పయామి

లఘుపూజ

శ్లో॥ ధ్యాన। మహహనం। సింహా। సనం। పాద్యం। తదైవచ
అర్ఘ్య। మాచమనీయంచ। స్నానం। పంచామృతై సహః

శ్లో॥ శుద్ధోదకం। వస్త్రయుగ్మం। యజ్ఞసూత్రం విభూషణం
విలేపనం। చాంక్షతాంశ్చ- పుష్ప- స్వర్ణ వినిర్మితం

శ్లో॥ దూప। దీపంచ। నైవద్యం। పానీయం। ఫలమేవచ।
తాంబూలం। దక్షణార్థిక్యం। మంత్రపుష్పం। ప్రదక్షణం।

శ్లో॥ నమస్కారం దేశికేంద్రం। మయాతుభ్యం నివేదితమ్
కృపయాగృహ్యతాస్వామిన్। న్యూనాదిక్యం నచింతయా॥



అచల పరిపూర్ణ బృహద్గురు పూజా విధానం

ధ్యాన్నము

ద॥ పూజా జేయగ పూనీతీ * మద్గురుపాద * పూజాజేయగ పూనీతీ
* పూజితం బగు గురుపదంబులు * పూజ జేయగ పూనివచ్చితి
* పూజ జేసేద, భజన, జేసెద * జనన మరణము, బాపె గురునీ
* పూజా జేయగ పూనీతీ * మద్గురు పాద * పూజాచేయగ పూనీతీ*

శ్లో॥ హృత్పుండరీరీ,మధ్యస్థం - సకలామ్నాయ సంస్తుతం।
ధ్యాయామ్యహం సదాభక్త్యా సకలాభీష్టదాయకం॥

గీ॥ప॥ శ్రీ మదఖండ సచ్చిదా। నందరహిత।
నిత్య నిర్మల నిర్గుణ। మప్రమేయ
ద్వాదశాక్షరి మంత్రోప। దేశికేంద్ర
మద్గురూవర్య శ్రీసత్య। రాయయార్యా॥

ద॥ ధ్యాన్నామూగావించేదా* మద్గురు దేవా* మదిలోన మేము వేడేదా*
ఎన్నాతరమూ గానీ * యున్నా పరమును తెలిపే *
కన్నా తండ్రివి యనుచు* నిన్నే నెరనమ్మీయు* ధ్యాన్నామూగావించేదా॥

శ్లోకార్థం :- హృత్పుండరీక, మధ్యస్థం అనగా హృదయమనే తామర పుష్పము మధ్యనుండువాడును "సకలామ్నాయ సంస్తుతం" అనగా సకలమైన వేదమంత్రముల చేత స్తుతించబడ్డవాడును. "సకలా భీష్టదాయకం" అనగా సకలమైన కోరికలను ప్రసాదించువాడును. "ద్యాయాంమ్యహం" నేను ఎల్లపుడు భక్తి శ్రద్దలతో మిమ్ములను ధ్యానించెదను.

శ్రీ మధఖండ సచ్చిదానందరహిత నిత్య పరిపూర్ణాచల శేషమాంబ సమేత బోధానంద సజ్జారామమూర్తి రాజయోగి స్వగురు పరమగురు పరమేష్ఠి గురు, సద్గురు, జగద్గురు, నిజగురు, పరిపూర్ణ గురు పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు ధ్యాన్నం సమర్పయామి

శ్లో॥ త్వంపితాత్వంచమేమాతా । త్వంబంధోస్త్వశ్చదేవతా
నంసార ప్రీతి భంగాయ । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ సచ్చిదానందరూపాయ । సుబోధైక్య సుఖాసనే
నమోవేదాంత వేద్యాయ । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ నిరాకారం నిరాధారం । నిస్సంగం నిష్ప్రపంచకమ్
నిరామయం నిరాడంబరం । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ చిన్మయం వ్యాపితం సర్వం । త్రైలోక్యం సచరాచరం
అశిత్వం దర్శితం యేన । తస్మై శ్రీగురువేనమః ॥

శ్లో॥ బ్రహ్మానందం, పరమ సుఖదం కేవలం జానమూర్తిం
ద్వంద్వాతీతం గగన సదృశ్యం తత్వమశ్యాది లక్ష్యం
ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం, త్రిగుణ రహితం సద్గురుంతం నమామి।

శ్లో॥ హృత్పుండరీక,మధ్యస్థం - సకలామ్నాయ సంస్తుతం।
ధ్యాయామ్యహం సదాభక్తా। సకలాభీష్టదాయకం॥

శ్రీ మధఖండ సచ్చిదానందరహిత నిత్య పరిపూర్ణాచల శేషమాంబ సమేత బోధానంద సజ్జారామమూర్తి రాజయోగి స్వగురు పరమగురు పరమేష్ఠి గురు, సద్గురు, జగద్గురు, నిజగురు, పరిపూర్ణ గురు పరబ్రహ్మణే నమః

ధ్యాయామి - ధ్యాన్నం సమర్పయామి

లఘుపూజ

శ్లో॥ ధ్యాన। మహహనం। సింహా। సనం। పాద్యం। తదైవచ
అర్ఘ్య। మాచమనీయంచ। స్నానం। పంచామృతై సహః

శ్లో॥ శుద్ధోదకం। వస్త్రయుగ్మం। యజ్ఞసూత్రం విభూషణం
విలేపనం। చాంక్షతాంశ్చ- పుష్ప- స్వర్ణ వినిర్మితం

శ్లో॥ దూప। దీపంచ। నైవద్యం। పానీయం। ఫలమేవచ।
తాంబూలం। దక్షణార్థిక్యం। మంత్రపుష్పం। ప్రదక్షణం।

శ్లో॥ నమస్కారం దేశికేంద్రం। మయాతుభ్యం నివేదితమ్
కృపయాగృహ్యతాస్వామిన్। న్యూనాదిక్యం నచింతయా॥



అచల పరిపూర్ణ బృహద్గురు పూజా విధానం

ధ్యాన్నము

ద॥ పూజా జేయగ పూనీతీ * మద్గురుపాద * పూజాజేయగ పూనీతీ
* పూజితం బగు గురుపదంబులు * పూజ జేయగ పూనివచ్చితి
* పూజ జేసేద, భజన, జేసెద * జనన మరణము, బాపె గురునీ
* పూజా జేయగ పూనీతీ * మద్గురు పాద * పూజాచేయగ పూనీతీ*

శ్లో॥ హృత్పుండరీరీ,మధ్యస్థం - సకలామ్నాయ సంస్తుతం।
ధ్యాయామ్యహం సదాభక్తా। సకలాభీష్టదాయకం॥

గీ॥ప॥ శ్రీ మదఖండ సచ్చిదా। నందరహిత।
నిత్య నిర్మల నిర్గుణ। మప్రమేయ
ద్వాదశాక్షరి మంత్రోప। దేశికేంద్ర
మద్గురూవర్య శ్రీసత్య। రాయయార్యా॥

ద॥ ధ్యాన్నామూగావించేదా* మద్గురు దేవా* మదిలోన మేము వేడేదా*
ఎన్నాతరమూ గానీ * యున్నా పరమును తెలిపే *
కన్నా తండ్రివి యనుచు* నిన్నే నెరనమ్మీయు* ధ్యాన్నామూగావించేదా॥

శ్లోకార్థం :- హృత్పుండరీక, మధ్యస్థం అనగా హృదయమనే తామర పుష్పము మధ్యనుండువాడును "సకలామ్నాయ సంస్తుతం" అనగా సకలమైన వేదమంత్రముల చేత స్తుతించబడ్డవాడును. "సకలా భీష్టదాయకం" అనగా సకలమైన కోరికలను ప్రసాదించువాడును. "ద్యాయాంమ్యహం" నేను ఎల్లపుడు భక్తి శ్రద్దలతో మిమ్ములను ధ్యానించెదను.

శ్రీ మధఖండ సచ్చిదానందరహిత నిత్య పరిపూర్ణాచల శేషమాంబ సమేత బోధానంద సజ్జారామమూర్తి రాజయోగి స్వగురు పరమగురు పరమేష్ఠి గురు, సద్గురు, జగద్గురు, నిజగురు, పరిపూర్ణ గురు పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు ధాన్నం సమర్పయామి

ఆవాహనం

శ్లో॥ ఆగచ్ఛానంతదేవేశా। భోగమోక్ష ప్రదాయకా।
నాకేశా ముఖలో కేశా। వందితాంఘ్రి ద్వయాంబుజ

గీ॥ప॥ అండజేరితి మీ పాద। పంకజముల
ఖండఖండమై నఖండ। మాయన్
చండివేయుము దాన్నినా। చెంతలేక
దండి సద్గురు, శ్రీ సత్య। రామయార్య ॥

దరు॥ ఆహ్వానించెదగురురాయా* మదిలోనానా*
అహంభావము లెడబాయా*అహం బ్రహ్మంబానే*
మోహోపాశము*తీసి బాహాటముగ అచలా* పూర్ణ భావము
తెలుపా * ॥ఆహ్వా॥

శ్లోకార్థం :- "అనంతదేవేశా" అనగా సర్వదేవతలకు ప్రభువైన వాడా ! "భోగమోక్ష ప్రదాయక" అనగా బోగ మోక్షముల ప్రసాదించు వాడా॥ "నాకేశ ముఖ లోకేశా" అనగా ఏడేడు పద్నాలుగు లోకములకు ప్రభువైన వాడా॥ "వంది తాంఘ్రి ద్వయాంబుజ" అనగా నేను మీ యొక్క పాద పద్మములకు నమస్కరించుచున్నాను.

దర్వు అర్ధము :- ఓ గురుదేవా స్వాగతం సుస్వాగతం. పరిపూర్ణమై అచలమై సర్వకాల సర్వావస్థల యందు అంతటా వ్యాపించి ములు గ్రుచ్చసందులేక నిండీనిబిడీ కృతమై యున్న మీకు ఆహ్వానమాస్వామీ ! కానీ

తనుమనధనముల నర్పించి ! శరణాగతుడనై అర్ధించుచున్నాము. రమ్ము ! యిచ్చట పూజ జరుగునంతకాలము మీదివ్య సన్నిధి మాకనుగ్రహింపుము.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు ఆవాహనం సమర్పయామి

సింహాసనము

శ్లో॥ రత్న సింహాసనం వందే। సంగృహాణ సమర్పితం।
చంద్రమండల సంకాశ। సంస్మితానన పంకజా॥

గీ॥ప॥ అందుయిందన కంతటా। నిండియున్నా
పొందగను మాకుఏ ఆసన। మీయగలను
అందముగ, నా హృదయ। పీఠంబు నందు
ముందు కూర్చుండు శ్రీ సత్య। రామయార్యా॥

దర్వు. హృదయా పీఠమునందూనా* వేంచేసీయూ* కదలాక కూర్చుండు మా*
మోదామలరగ నాదూ* బాధాతీర్చిన స్వామీ* షోడ షోపచార*
పాదపూజలు జేతు*... హృదయ॥

శ్లోకార్థం :- చంద్ర మండలము వంటి ప్రకాశము గలవాడా! "సంస్మితానన పంకజ" అనగా చిరునవ్వుగల తామర పద్మము వంటి ముఖము గలవాడా! "సంగృహణ" అనగా గైకొనుము రత్న సింహాసనమును భక్తి పూర్వకముగా మీకు సమర్పించుచున్నాను.

దర్వు అర్ధము :- గురు ప్రభో అనంత కోటి బ్రహ్మాండములు మీలోనే యున్నవి ఒకప్పుడుండి ఒకప్పుడులేక ఒకచోట యుండి, వేరొకచోట లేని వాడవుకాదు. భూత భవిష్యత్ వర్త మానములందుండు మీకు ఏ ఆసనమీయగలను స్వామీ ! సాధన చతుష్టయ సంపత్తియనే నాలుగు కాళ్ళు అమర్చి సుగుణములనే మణి మాణిక్యరత్నములు పొదగబడిన నా హృదయమునే మీకు ఆసనముగా సమర్పించుచున్నాము.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు రత్న సింహాసనం సమర్పయామి

పాదయోపాద్యం

శ్లో॥ పాద్యగృహాణ భోస్వామిన్। మయానీతం శుభప్రదం।
కృష్ణవేణిజలం భక్త్యా తీర్ధ పాద జగద్గురు।

గీ॥ప॥ పదహారు కళలచే। ప్రబలు చున్న
కుదురు యెరుకను బోధచే। పాదుతీసి
ఆద్యాంతములులేని। అచలంబు తెలిపి
బాధాతీర్చిన శ్రీ సత్య। రామయార్యా

దర్వు. పాదోద కమునిచ్చేదా * ఆధ్యాంతరహిత* పాదాములను కడిగేదా*
వాదాబేధములేని* బోధాజేసిన మీకు* పాదు యెరుకను బట్టి*
పాదాజలముగ జేసీ* ॥పాదోద॥

శ్లోకార్ధం:- సమస్త జగత్తు గురువై నాకు ప్రభువు అయిన వాడా "మాయానీతం" అనగా నాచేత శుభప్రదమైన "కృషవేణీజలంభక్త్యా" అనగా సమస్త నదీ తీర్ధముల జలమును మీ పాదములను కడుగుటకు తెచ్చినాడనుస్వామి॥

దర్వు అర్ధము :- అది మద్యాంతరహితా మీ పాదములే నిఖిల భువనముల, నాక్రమించియుండ మీ పాదజలమే సకలలోకముల పవిత్రము చేయుచుండ మీపాదములు కడిగి పవిత్రము చేయు జల మెచ్చటున్న ది స్వామి అయిననూ మేము తరించు నిమిత్తము మీ కృపాకటాక్షముచే సంకల్ప మనోరూప మాయ యెరుకను పరిశుద్ధ జలముగా జేసి మీ పాదములు కడుగు భాగ్యము ప్రసాదించి ఆశీర్వదింపుము.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు పాదయోపాద్య సమర్పయామి

ఆర్ఘ్యం

శ్లో॥ అర్ఘ్యం దాసామ్యహం భక్త్యాతవపాణితలే విభో।
గోదావరీజలం హేమ। కలశస్తం సువాసితం॥

గీ॥ప॥ హస్తమస్తక సంయోగ। స్పర్శచేత
నాదుయెరకను తీసేమీ। హస్తములకూ
అర్ఘ్యమును బెట్టినా। తనవితీరా
భక్తి పూజింతు శ్రీ సత్య। రామయార్యా

దర్వు. హస్తాములను కడిగేదా* శ్రీ గురురాయ* అర్ఘ్య మర్పణ జేసేదా*
హస్తామస్తకసం* యోగాముచేతాను* అస్తిర తనువెరుకా
లంటాకుండగ జేసే* ॥హస్తా॥

శ్లోకార్ధం :- "విభో" అనగా ఓప్రభో తవపాణితలే అనగా మీ యొక్క హస్తముల చివరి భాగమునందు "సువాసితం" మంచి సుగంధమైన "హేమకలశస్తం" అనగా బంగారు పాత్ర యందు గోదావరీ నీటిని దాసుడనైన నేను అర్ఘ్యమును పెట్టుచున్నాను.

దర్వు అర్ధము :- సద్గురు పవిత్రమైన మీ హస్తములను నాదు మస్తకముపై నుంచి దేహాత్మ భావమునిడిపించి బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మమను మహదాహంకారమును హస్తమస్తక సంయోగస్పర్శచేత అహం ప్రవృత్తిని నివృత్తి చేసిన మా ఆర్త రక్షణ ప్రశస్తమగు మీ పవిత్ర హస్తములకు అర్ఘ్యముచే తనవి దీర కడిగెదనుస్వామి.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు అర్ఘ్యం సమర్పయామి.

ఆచమనీయం

శ్లో॥ ఆచమ్యతాం మయాదత్తాం। హేగురో యమునాజలం।
తృదర్థం కృపయాభావ। భవబాధా నికృంతనా॥

గీ॥ప॥ పంచతత్త్వాల భ్రాంతిని। బారద్రోలి
సంచితాగామి ప్రారబ్ధ। కర్మములను
అంచితముగ, నాకర్మ। రూపు మాపి
దృంచివేసిన, శ్రీసత్య। రామయార్యా

దర్వు : ఆచామనము నిచ్చేదా* ఆచార్యుడా* వాచా లత్వముబాపగా*
సచరా చారములందంతాటనిండున్న *అచలాసూచనజేసీ*
వచనా రహిత ముజేసే* ॥ఆచ॥

శ్లోకార్థము :- "హేగురో" అనగా ఓగురో "భవబాధనికృంతన" పుట్టుక చే నన్నిహితమైన నంసారబాధ లేకుండాచేయు వాడా. పవిత్రమైన యమునాజలమును "తృదర్థం" మీ నిమిత్తం "మయాదత్తం" నాచేయివ్వబడినది. "కృపయాబావా" కృపగల హృదయముగలవాడవు గాన ఆచమనము చేయుము.

దర్వుఅర్థము :- వచన రచనలచే వాచాలత్వముచే నుండిన నాయెరుకను అచలపరి పూర్ణ సూచన చేత రహిత మొనర్చిన మీకు ఆచమనీయము నీయగలనా స్వామి అయిననూ దేహేంద్రియ మనో బుద్ధుల శుద్ధి జేసి వాటినే పవిత్రజలముగాజేసి సచలభ్రాంతిని బాపే, అచలపరి పూర్ణుడవైన మీకు ఆచనమనీయమును అర్పించుచున్నాను. కనికరించండి.

శ్రీ మధఖండ సచ్చిదానందరహిత నిత్య పరిపూర్ణాచల శేషమాంబ సమేత బోధానంద సజ్జారామమూర్తి రాజయోగి స్వగురు పరమగురు పరమేష్ఠి గురు, సద్గురు, జగద్గురు, నిజగురు, పరిపూర్ణ గురు పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు ఆచమనీయం సమర్పయామి.

పంచామృతం

శ్లో॥ శర్కరాదధి మద్వాజ్య। క్షీర మిశ్ర మిదంవిభో।
పంచామృతం మయాదత్తం। స్నానంకురు జగత్పతే।

గీ॥త॥ పంచభూతాల ప్రాపంచ। సరళి దెలిపి।
అంచితంబుగ ప్రజ్ఞాన। తేల్వి జూపి।
ఎంచిచూడంగనది మాయ। యంచు దెలిపి।
మంచిగను తెల్పే శ్రీసత్య। రామయార్యా।

దర్వు : పంచామృతాస్నానాము* చేయించేదా* సంచీతముల దృచుమా*
కొంచేమన కను గురూ* పంచాజేరకయున్న* ఎంచారానీ యెరుక
దృంచావశమూగాదూ ॥పంచా॥

శ్లోకార్థము :- "జగత్పతే" జగత్తుకు భర్తయైనవాడా "విభో" నా ప్రభువా "శర్కర" పంచదార "దది" పెరుగు "మధ్వా" తేనే, "ఆజ్య" నెయ్యి "క్షీర" పాలు ఈ అయిదు ద్రవ్యములచే కూడిన పంచామృతములు నాచే యివ్వబడినవి. గాన స్నానం చేయండి.

దర్వు అర్థము :- గురు ప్రభో నాలో వున్న పంచేంద్రియములను క్షీర, దది, ఘృత, మదు, శర్కరాదులనే పంచామృతముగా జేసి, అర్పించుచున్నాను. యిట్టి పంచేంద్రియ వ్యవహారము మీ పంచజేరక, వాటిని దృంచ నా వశము గాదు. కనుక మా యందు దయయుంచి మా బ్రతుకులను పరిపూర్ణ బోధామృత మాధుర్యముతో నింపుము.

శ్రీ శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు పంచామృతస్నానం సమర్పయామి.

శుద్ధోదకం

శ్లో॥ తప్తకాంచన కుంభస్తం। కించి దూష్టం సువాసితం।
మయానీతం జహ్ను కన్య। జలస్నానం కురు ప్రభో

గీ॥ప॥ మొద్దులనైన దొల్తురో। మీ ప్రజ్ఞ చేత।
వద్దికతో యీమొద్దు। తెల్వి యెరుకన్
పద్ధతిని తెల్పినాజన్మ। రద్దు జేయు
సద్గురూ వర్య శ్రీ సత్య। రామయార్యా

దర్వు: శుద్ధో దకమూ తెచ్చీతీ* జేయుము తంద్రీ* శుద్ధీగస్నానంబూనూ*
శ్రద్ధాతోనా వద్ద* వున్నా గుణములు తీసి* హద్దు మీరక
హృదయ* శుద్ధీజేసీ మీకు* ॥శుద్ధో॥

శ్లోకార్థము :- "తప్త కాంచన కుంభస్తం" అనగా శుద్ధి చేయబడిన బంగారు కలశమందు "కించిదూష్టం సువాసితం" అనగా కొంచెము వేడి చేయబడిన శుభ్రమైన "మయానీతం " నాచేత యివ్వబడిన "జహ్నుకన్య" అనగా జాహ్నవి మునివల్ల విడువబడిన గంగను తెచ్చినాడను. స్నానము చేయండి ప్రభో।

దర్వు అర్థము:- శరీరమేలేని అశరీరులు మీకు మలినమెక్కడిది? శుద్ధి చేయడానికి సచలసంకల్ప తిక్కమాయా భ్రాంతిచే మొద్దునై కించిత్ గుణములచే నిండియున్న నా హృదయమును శుద్ధనిర్గుణ పరిశుద్ధమైన బోధోదకముచే శుద్ధిజేసిన మీకు గురుసేవాయనే మంచి శుద్ధోదకమును తెచ్చినాడను. స్నానము జేసి, మమ్ముల తరింపజేయ ప్రార్థన.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు శుద్ధోకస్నానం సమర్పయామి.



వస్త్రయుగ్మం

శ్లో॥ వస్త్ర యుగ్మం మయాదత్తం। త్వదర్థం స్వర్ణ తంతునా।
నిర్మితం నిర్మలం స్వామిన్। నిత్య కళ్యాణ పావన।

గీ॥ప॥ నేనుమేనులులేని మీకెట్లు। వస్త్ర మిత్తు
మేనున్నదని నేనునా। ముదము మీర
పూని చేయగవచ్చితి। పూజనేను
ధీనుడను బ్రోవు శ్రీసత్య। రామయార్య

దర్వు: పట్టు మిచ్చెదా వస్త్రామూ* శ్రీ గురుదేవా* కట్టుకోవయ్యస్వామీ*
పట్టువదలక గూరు* పదములు గట్టీగ* పట్టుకోని పట్టు*
పీతాంబరములను* ॥పట్టు॥

శ్లోకార్థము :- ఓ స్వామి నిత్యము కళ్యాణములతో గూడిన పవిత్రమైనటువంటి వాడా "త్వదర్థం" అనగా మీ నిమిత్తము బంగారు దారములచే నిర్మితమైన మలినములేని పవిత్ర వస్త్రముల జంట సమర్పించుచున్నాము.

దర్వు అర్థము :- ఓ సద్గూరూ నేను మేనులు లేక అనహంకార అనిమిషులైన మీకు ఏ వస్త్రమునిచ్చి పూజింతును. నేను మేనులుగాయున్న నన్ను నేనే రహిత పరచుకోగలందులకై మంత్రములనే దారములచే జ్ఞానమనే బంగారు పట్టు వస్త్రమును తయారు చేసి మీకర్పించి పూజ చేయవలెనని నా సంకల్పము తండ్రీ.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు వస్త్రయుగ్మం సమర్పయామి



యజ్ఞోపవీతం

శ్లో॥ కార్పసతంతునా శుభ్రం। రజితం తేర్పితం మయా।
నంగృహాణ మిదం యజ్ఞం। సూత్రం పాత్రం దయానిధే।

గీ॥ప॥ అజ్ఞాన మూలంబు జ్ఞానమే। యంచు తెలిపి
ఏజ్ఞానము సర్వము। నెరుగు చుండో
అజ్ఞానమే మాయ। యెరుక యనుచు
ప్రజ్ఞచే తెల్పె శ్రీసత్య। రామయార్య

దర్వు : యజ్ఞోప వీతామూను* అజ్ఞకు మీరా* ప్రజ్ఞాచే, వేసేదానూ*
సుజ్ఞానతీతమ్ము* సౌజ్ఞాచే తెలిపీనా*అజ్ఞానమనే త్రివిధ*నాడీ
సోహంబానే * ॥యజ్ఞోప॥

శ్లోకార్థము :- దయకుస్తాన భూతుడవైన దయానిదే "**కార్పాస**" పత్తి "**తంతు**" దారము అను వీటిని "**రజితం**" వెండితో తయారు చేయబడిన యజ్ఞోపవీతముఅనే సూత్రమును గ్రహింపుము.

దర్వు అర్థము :- "గురుదేవా" జ్ఞాన జ్ఞాన సుజ్ఞాన తీతమైన ప్రజ్ఞాన రహిత అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబాహ్యమును సౌజ్ఞచే తెలిపిన మీకు నాలోనున్న నేనైయున్న త్రివిధ నాడీ సోహంబను అహం బ్రహ్మమును యజ్ఞోపవీతముగా వేయదలచినాను అనుగ్రహించండి.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు యజ్ఞోప వీతం సమర్పయామి

ఆభరణము

శ్లో॥ కిరీట కుండలం రత్నం। కంకణాధీని తేమయా।
సంగృహ్యతాం భూషణాని। అర్పితాని నిరంజన।

గీ॥ప॥ ధూషభూషణ ద్వయదోష। నాశరహిత
దూషించే వారల దోష। మెంచబోక
భూషితుడవైన మీకివే। భూషణములు
దోషమును బాపు శ్రీసత్య। రామయార్యా

దర్వు: భూషాణములనిచ్చేదా*సర్వాభరణ* భూషాణములనిచ్చేదా*
ధూషభూషణ యానె *దోషగుణములనెల్ల* రోసీవేసియు వేష*
బాషాలేమియులేని ॥భూషా॥

శ్లోకార్థము :- నిరంజనుడవైన సద్గురుదేవా నాచే చేయించి యివ్వబడిన యీ బంగారు కిరీటము, కుండలములు రత్నములు, కంకణములు అనేక ఆభరణములు మీవిగా బావించి, గ్రహించండి అర్పించుచున్నాము.

దర్వు అర్థము :- దూషణభూషణ అనే ద్వయదోషములులేని సద్గురూ పరిపూర్ణ భూషితుడవైన మీకు దూషభూషణములనే సర్వదోష గుణములదీసి పవిత్రమైన మంచి గుణములనే ఆభరణములతో పూజించ, వచ్చినాడను కరుణించి కాపాడండీ.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు సర్వాభరణ భూషాణాని సమర్పయామి

గంధం

శ్లో॥ మలయాచల సంభూతం। కర్పూర కలితం విభో।
విలేపనం త్వదర్ధంబో। గృహ్యతా మర్పితం మయా।

గీ॥ప॥ గంధపంచక విషయాదు। లేమిలేక।
సంధి తెల్పియు నాహృదయ। గ్రంధిబాపి ।
బంద రహితముచేసే శ్రీ। అచలగురుడా
చందనంబిదే శ్రీ సత్య। రామయార్య

దర్వు: గంధాము పూసేదానూ* మద్గురునాకు* గంధాము పూసేదానూ*
అంధ సంసార *సంబంధ రహితాముజేసే* భందమోక్షములేని*
ధ్వంద్వ రహితను *॥గందాము॥

శ్లోకార్థము :- ఓ ప్రభో "మలయాచల" మలయాద్రి పర్వతమునందుండబడిన "కర్పూర కలితం" అనగా పచ్చ కర్పూరముతో మిలితంచేయబడిన "త్వదర్థం" మీనిమిత్తం తెచ్చిన మంచి గంధమును అర్పించుచున్నాను. గ్రహించి అనుగ్రహించండీ॥ (సమస్త గంధాదులకు అతీతుడవైన మీకు సుగంధమా తండ్రీ)

దర్వు అర్థము :- సచ్చితానంద రహిత సద్గురూ మా బ్రతుకును దహింపజేసే దేహవాసనను శోకమోహముచే దుఃఖమును కల్గించే లోక వాసనను చిత్త చాంచల్యము కల్గించే శాస్త్రవాసనను మరియు పంచేంద్రియ విషయ వాసనలతో నిండిన నా హృదయగ్రంధిని రహిత మొనర్చి బంధ మోక్షములనె జన్మ బంధమును బాపే తమకు మంచి గంధముతో బాటు మా యొక్క వందనములందుకొని దరిజేర్చగలరని ప్రార్ధించుచున్నాను.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు శ్రీ గంధం సమర్పయామి

అక్షతాన్

శ్లో॥ తండులాన్, దవళాకారాన్। హరిద్రాచూర్ణ మిశ్రితాన్।
గుహ్యాతాం మక్షతాన్। మయాదత్తాం మనోహరాన్।

గీ॥ప॥ అక్ష యాత్ముడు సద్ధర్మ। గురువరేణ్య।
చక్షురాగ్రమున నున్ననా। సాక్షిబాపు।
పక్షపాతములేక దీక్ష। త్రయమునిచ్చి।
రక్షణముచేయు శ్రీసత్య। రామయార్యా।

దర్వు: అక్షాతలను వేసేదా* సాక్షిని బాపా* రక్షించా మనీవేడేదా* అక్షయా
పరిపూర్ణ *అక్షూల కందావూ* లక్ష్యా సాధనలెన్నీ* చేసన
గురువర్యా* ॥అక్షాత॥

శ్లోకార్థము :- మోహవర్జితులైన మనోహరా మనస్సుకు ఆహ్లాదకరమైన "దవళాకారాన్" తెల్లని "తండులాన్" బియ్యమును "హరిద్రాచూర్ణమిశ్రితాం" పసుపు చూర్ణముచే బాగా మిశ్రమము చేసీ "క్షుతము" కానట్టి యిరిగిపోనట్టి అక్షతలను మీకు అర్పించుచున్నాను. (చ్యుతముకానట్టి అచ్యుతుడనైన మీకు అక్షతలాస్వామీ)

దర్వు అర్థము :- అక్షయ పరిపూర్ణ పరమగురూ సర్వసత్తా చైతన్య సాక్షిరూపమై సర్వేంద్రియవ్యహారములకు ఆధారమైయున్న సాక్షి యెరుకను దీక్షత్రయములచే మమ్ము రక్షణచేయు మీకు అక్షతలను సమర్పించుచున్నాను. పక్ష పాతములేక కరుణామృత దృష్టిచే మమ్మాశీర్వదించండి స్వామి

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు అక్షతాన్ సమర్పయామి

పుష్పములు

శ్లో॥ పుష్పాన్యానేకానీ సుపల్లవాని। సుగంధ యుక్తాని మనోహరాణి।
త్యాంగృహ్యతాం దేవ। మయార్పితాని। జలాశయస్తాని।జపాధికాని

గీ॥ప॥ ద్వాదశాక్షరీ మంత్రమే। తొలి పుష్పమంచు
షోడశాక్షరి నెరుగుటే మలి పుష్ప మంచు।
ఎరిగి విడుచుట మూడవ। పుష్పమంచు
పూజజేస్దెద శ్రీ సత్య। రామయార్యా

దర్వు॥ కొల్లగ పూజించెదా* సద్గురుదేవా *యుల్లాము రంజిలాగా*
ఎల్లాలోకములన్నీ *కల్లా జగమూలానే* మల్లె మొల్లలు జాజి*
తెల్లాకలువలు దెచ్చి* ॥కొల్లాగు॥

శ్లోకార్ధము :-. సద్గురుదేవా జలాశయములందుండె "జపాదికాని" మంకెన పువ్వు "సుపల్లవాని" మంచి పలువ రెమ్మలతో మృధువైన చిగుళ్ళతో మంచి సువాసనగల మనోహరమైనటువంటి అనేక పుష్పములు తెచ్చినాడను మీా పాద పూజ చేయుటకు అనుగ్రహిమివ్వుడు.

దర్వు అర్ధము :-. అయ్యా తమరు ప్రసాదించిన ద్వాదశి, షోడషి, పంచదశి అనే త్రివిధ మంత్రపుష్పములతో మరియు దైవ గుణమణి కుసుమములైన అష్టవిధ పుష్పములతో మరియు ప్రకృతి సంబంధమైన మల్లె మొల్ల మాలతీ చంపక రసాల చామంతికా పుష్పములతో మీాపాదముల పూజించ వచ్చినాడను. కరుణించుము స్వామీా.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీమద్గురునకు నానావిధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి



అథ అంగపూజయామి

1) ఓం తీర్ధ పాదాయనమః	పాదౌ పూజయామి
2) ఓం నిగమమంజీరాయనమః	గుల్ఫౌ పూజయామి
3) ఓం స్మరతూణీర జంఘాయ నమః	జంఘౌ పూజయామి
4) ఓం ముక్తికాంత సేవితాయనమః	జానునీ పూజయామి
5) ఓం రత్నస్తంబోరు యుగళాయనమః	ఊరుంపూజయామి
6) ఓం పులినతల జఘనాయనమః	జఘనౌపూజయామి
7) ఓం మణికాంచన కలాప శోభితాయనమః	(నడుము) కటింపూజయామి
8) ఓం గంభీర నాభీ మండలాయనమః	నాభిం పూజయామి
9) ఓం విశ్వోదరాయనమః	ఉదరం పూజయామి
10) ఓం దయార్ద్రహృదయాయనమః	హృదయంపూజయామి
11) ఓం విశాల వక్షాయ నమః	వక్షస్తలం పూజయామి
12) ఓం కంబుగ్రీవాయనమః	కంఠం పూజయామి
13) ఓం వరదాన దురీణాయ నమః	హస్తౌ పూజయామి
14) ఓం ఉన్నత స్కందాయనమః	భుజౌ పూజయామి
15) ఓం స్మితవ్రక్తాయ నమః	వక్త్రం పూజయామి
16) ఓం చంపక నాసాయనమః	నాసికాం పూజయామి
17) ఓం పల్లవాధరాయనమః	అధరం - పూజయామి
18) ఓం పుండ్రేక్షు కార్ముక భృవేన్నమః	భ్రూయుగ్మం పూజయామి
19) ఓం కరుణాకటాక్ష వీక్షణాయనమః	నేత్రౌ పూజయామి
20) ఓం పుష్పకర్ణాయ నమః	కర్ణౌ పూజయామి
21) ఓం రాకాసుదాంసువదనాయనమః	ముఖం పూజయామి
22) ఓం సులలాటాయనమః	లలాటం పూజయామి
23) ఓం నీలకుంచిత మూర్ధ్ని జాయ నమః	కేశాన్‌పూజయామి
24) ఓం సువృత్త శిరస్కాయ నమః	శిరః పూజయామి
25) ఓం సర్వాత్మనే నమః	సర్వాంగాని పూజయామి

గీ॥ ప॥ అంగమేలేని మీకంగ। పూజయెట్లు
అంగముండిననాకెగా। భంగమరయ
అంగమందున అంగనా। మణిని తెలిపి
భంగపరచిన శ్రీ సత్య। రామయార్యా

దర్వు॥ అంగపూజలు జేసేదా* నిస్సంగుడా* సంగరహితము జేయుమా*
అంగ లింగము భంగ* పరచే గురుపుంగవునీ* యింగీతమును
నిల్పి*పొంగూచు మదిలోన *॥అంగా॥

దర్వు అర్థము:- సంగరహిత సాంప్రదాయకా అంగమేలేని మీకు అంగ పూజ ఎలా చేయుదునయ్యా అంగమున్న నాకు నేనే భంగమయ్యేందుకే అంగమందున అంగనా మణియైన యెరుకను భంగపరచే గురు పుంగవులని యింగితము నెరిగి మీకు అంగపూజలు చేయనెంచినాడను.

శ్రీ మధఖండ.............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురు సర్వ అథాంగ పూజ సమర్పయామి

అథ పత్ర పూజ

1) ఓం అచింత్యాయనమ : బిల్వ పత్రం సమర్పయామి
2) ఓం బృందారకవందితాయనమః తులసీదళం సమర్పయామి
3) ఓం భువనరక్షణ తత్పరాయ నమః వకుళపుష్పం సమర్పయామి
4) ఓం భూరి విభవాయనమః పున్నాగపుష్పం సమర్పయామి
5) ఓం జగజ్జనన కారణాయనమః కేతకాపుష్పంసమర్పయామి
6) ఓం చరాచర గురువేనమః చామంతికాపుష్పంసమర్పయామి
7) ఓం సుప్రభావాయనమః చంపకపుష్పం సమర్పయామి
8) ఓం అపవర్గ ప్రదాయనమః శతపత్రపుష్పంసమర్పయామి
9) ఓం అనంతాయనమః జాజీపుష్పసమర్పయామి
10) ఓం మోహవర్జితాయనమః కరవీర పుష్పంసమర్పయామి
11) ఓం ముకుందాయనమః రసాలపుష్పం సమర్పం
12) ఓం ప్రకృతి పురుష విలక్షణాయనమః మాలతీపుష్పంసమర్పయామి

13) ఓం నిత్యాయైనమః కల్హారపుష్పంసమర్పయామి
14) ఓం ఆగ్నేయ చక్ర నిలయాయనమః అతసీత పుష్పంసమర్పయామి
15) ఓం నాదుబిందు కళాతీతాయనమః పారిజాతపుష్పంసమర్పయామి
16) ఓం భూతాత్మనేనమః అశోకపుష్పం సమర్పయామి
17) ఓం మండల త్రయ తీతయానమః నీలోత్పలపుష్పంసమర్పయామి
18) ఓం అనంతాయనమః మల్లికా పుష్పంసమర్పయామి
19) ఓం అవ్యక్తాయనమః
మాలతీపుష్పంసమర్పయామి

గీ॥ప॥ పుత్ర మిత్ర కళత్ర। భ్రాంతిబాప
సూత్రగాత్రములెరెంటి। సూత్రంబు దెలిపి
గాత్రమున సూత్రమున్ ద్రుంచివేసి।
పవిత్రమును జేసె శ్రీసత్య। రామాయార్యా

దర్వు. పత్రాపూజలు జేసేదా* సూత్రాత్మ రహితా* స్తోత్రాము గావించేదా*
ధాత్రీలో మీకంటే* దైవాములేరానే* మాత్రమూ మరువాక*
చిత్తామందున నిల్పి* ॥పత్ర॥

దర్వు అర్ధం:- అచలపరిపూర్ణ పరమగురూ సూత్ర గాత్రములరెంటి సూత్రము నెరిగించి ఆ సూత్రమే జన్మ బంధమునకు కారణమని దానిని ద్రుంచి వేసి పవిత్రులను జేసె మిమ్ముల పత్రములతో పూజలు జేస్తూ స్తోత్రము గావించెదను.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురు సర్వ అనేకపత్రపుష్పం సమర్పయామి

అష్టోత్తర శతనామాని

1) ఓం శ్రీ గురుభ్యో నమః
2) ఓం సద్గురువే నమః
3) ఓం సర్వాధారాయనమః
4) ఓం స్వచ్ఛాయనమః
5) ఓం శుద్ధాయనమః
6) ఓం నిర్మలాయనమః

7) ఓం విశ్వోధరాయనమః
8) ఓం నిరాలంబయనమః
9) ఓం రమ్యాయ నమః
10) ఓం నిర్లేపాయ నమః
11) ఓం నిర్వాసనాయ నమః
12) ఓం నిర్గంధాయ నమః
13) ఓం స్వప్రకాశాయ నమః
14) ఓం నిత్యతృప్తాయ నమః
15) ఓం అనంతాయ నమః
16) ఓం అద్వితీయాయ నమః
17) ఓం వేదావాచమ వేధ్యాయనమః
18) ఓం పరంజ్యోతివే నమః
19) ఓం ప్రణవాతీతాయ నమః
20) ఓం అచలాయ నమః
21) ఓం అపరిమితాయ నమః
22) ఓం అప్రమేయాయ నమః
23) ఓం అవ్యయాయ నమః
24) ఓం అచ్యుతాయ నమః
25) ఓం అహంకార వర్జితాయ నమః
26) ఓం విశ్వాత్మనే నమః
27) ఓం ప్రపంచాతీతాయ నమః
28) ఓం మాననీయాయ నమః
29) ఓం క్షరాక్షర విలక్షణాయ నమః
30) ఓం దృగ్ దృశ్యాతీతాయ నమః
31) ఓం ద్వైతాద్వైత వినుర్ముక్తాయ నమః
32) ఓం అఖండాయ నమః
33) ఓం ఖండా ఖండ విరహితాయ నమః
34) ఓం ఆదిమధ్యాంత శూన్యా నమః
35) ఓం నిరంజనాయ నమః
36) ఓం నిర్వికల్పాయ నమః
37) ఓం నిరాకారాయ నమః
38) ఓం నిరాఖ్యాతాయ నమః
39) ఓం పరమానంద స్వరూపాయ నమః
40) ఓం సగుణ నిర్గుణతీతాయ నమః
41) ఓం సర్వసాక్షిణే నమః
42) ఓం సాక్ష్యాతీతాయ నమః
43) ఓం త్రిగుణాతీతాయ నమః
44) ఓం సర్వభూతాంత రస్తాయనమః
45) ఓం సుఖదుఃఖ విరహితాయ నమః
46) ఓం క్షేత్ర జ్ఞాయ నమః
47) ఓం సర్వోపనిషత్ సారాయనమః
48) ఓం నిష్కళంకాయ నమః
49) ఓం నిరాభాసాయ నమః
50) ఓం స్వచ్ఛందాయ నమః
51) ఓం సృష్టి స్థితియంత కారాణాయ
52) ఓం కర్తుత్వరహితాయ నమః
53) ఓం సచ్చిదానంద తీతాయ నమః
54) ఓం అపరోక్షాయ నమః
55) ఓం సకలమంత్ర స్వరూపాయ నమః
56) ఓం ఆకాశతనవే నమః
57) ఓం నిరాధారాయ నమః
58) ఓం నిస్తేజనేనమః
59) ఓం అవికారాయ నమః
60) ఓం అమలాయ నమః
61) ఓం పరతత్వాయ నమః
62) ఓం పరంధామ్నే నమః
63) ఓం అజాయ నమః
64) ఓం అగమ్యాయనమః

65) ఓం షడ్గుణైశ్వర్య సంపన్నాయ నమః
66) ఓం సనాతనాయ నమః
67) ఓం త్రిమూర్త్యాత్మనే నమః
68) ఓం అనాధ్యంతాయ నమః
69) ఓం సర్వోపాధి వినుర్ముక్తాయ
70) ఓం భక్తభీష్టఫల ప్రదాయ నమః
71) ఓం భవరోగ భేషజాయ నమః
72) ఓం సహస్రార చక్ర నిలయా నమః
73) ఓం సనకాదిముని వందితాయః
74) ఓం కామక్రోదాది నికృంతాయ
75) ఓం కరుణ రసార్ద్ర హృదయా నమః
76) ఓం బ్రహ్మవిష్ణు మహేశ్వరస్తుతా నమః
77) ఓం బ్రహ్మాండ జనకాయ నమః
78) ఓం పరమపావనాయనమః
79) ఓం దీనజనానుగ్రహాయ నమః
80) ఓం దివ్యపురుషాయ నమః
81) ఓం ప్రసన్నపారిజాతయ నమః
82) ఓం పురాణపురుషాయనమః
83) ఓం నిరుపద్రవాయ నమః
84) ఓం నిత్యకళ్యాణాయ నమః
85) ఓం సర్వోపనిషత్పంజరకీరాయ నమః
86) ఓం శబ్ధాతీతాయ నమః
87) ఓం జగన్నాధాయనమః
88) ఓం జగద్గురువే నమః
89) ఓం విష్ణువేనమః
90) ఓం సర్వతోభద్రాయ నమః
91) ఓం నిగమార్థ ప్రతిపాదకాయ నమః
92) ఓం నిస్సంగాయ నమః
93) ఓం సహజానందాయనమః
94) ఓం చిన్మయాయ నమః
95) ఓం శ్రీమతే నమః
96) ఓం సహజామనస్కాయనమః
97) ఓం సాయుజ్యప్రదాయనమః
98) ఓం పంచబ్రహ్మమయానమః
99) ఓం అజఢాయ నమః
100) ఓం జఢాజఢ విలక్షణాయ నమః
101) ఓం భావాభావ మద్యస్తాయ నమః
102) ఓం అమనస్కాయ నమః
103) ఓం అఖిలాండ కోటి బ్రహ్మాండ నమః
104) ఓం సర్వాదయె నమః
105) ఓం సర్వాదయె నమః
106) ఓం పరాత్పరాయ నమః
107) ఓం లక్ష్యా తీతాయ నమః
108) ఓం మనో వాగ్గోచరాయ నమః

గీ॥ప॥ అతులిత్‌బుంగ మీరూప। మెన్న తరమే।
యతి వరులకైనను। కష్టతరమే।
బ్రతికినన్నాళ్ళు పూజనే। మరక జేతూ।
గతిని బాపుము శ్రీ సత్య। రామయార్యా।


దర్వు శతనామ స్మరణంబుతో* మంతనమూన* సతతాము
స్మరియుంతూనూ* మత మిత వ్రతమానే* యెరుకా పైత్యము
తీసి* ప్రతిలేనిదే బట్ట* బయలూ జాపిన స్వామీ *॥శత॥

దర్వు అర్థము. :- పరిపూర్ణ పరమపురుషా నామ రూపక్రియా రహితమైన మిమ్ముల సోత్రము జేయుటకు హరిహర బ్రహ్మేంద్రులకైనను వశముకాదు. అట్టి మీనామమును నామరూపక్రియా సహితమై ననాయక్క సంకల్ప యెరుకభ్రాంతి రహిత మయ్యెందుకొరకై మిమ్ములను మీనామమును శతకోటినామములతో నిదురవచ్చే వరకు నేనుచచ్చే వరకు సోత్రము చేస్తూనే వుంటాను స్వామి.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు అష్టోత్తర శతనామాని సమర్పయామి





శ్లో॥ చందనాగరు కర్పూర। శర్కరాజ సమన్వితం
ధూపాయం గుహ్యతాం స్వామిన్। త్వమిమంతే మయార్పితం

గీ॥ప॥ చరులమైనట్టి జపహోమ। నియమములను
అపరిమితయగు పరిపూర్ణ। బోధచేత
పాపగుణముల యెరుకను। బాపుమయ్య
ఓపలేనిక శ్రీ సత్య। రామయార్యా

దర్వు: దూపాము వేసే దానూ* ఓ పరిపూర్ణ గురురాయ* నా పాపములు
బాపూమా* పాప పుణ్యములానే* రూపాముగా యున్న*
పాపలోపల జ్యోతి* వ్యాపాకమును బట్టీ *॥దూపా॥

శ్లో॥ అర్థము :- స్వామీ మంచి గంధము, అగరుచెక్క, కర్పూరము, "శర్కర" పంచదార, "ఆజ్య" నెయ్యి సమముగా కూర్చబడిన ధూపమును అర్పించుచున్నాము.


దర్వు అర్థము :- పరమాత్మా సచల సంకల్ప మాయా భ్రాంతి సహితములైన జప, తప యజ్ఞ, యాగ, తీర్థ, వ్రత పూజలు అనే సర్వసంకల్పములను ధూపముగా

జేసి మీకు అర్పించెదను. నా పాప సంకల్ప రూప వ్యాపక చైతన్య యెరుకను రహితమొనర్చి నన్నుకృతార్థునిగా చేయగలరని వేడుకొనుచున్నాను.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు దూపమాఘ్రామయామి





శ్లో॥ వహ్నినా యోజితం సాధ్యం। దీపం వర్తి త్రయా న్వితం।
గృహాణ జ్ఞానతి మిరహర। జ్ఞాన ప్రవర్ధనం

గీ॥ప॥ రూపమున్న దేహంబు। ప్రమిదజేసి
చపలమనసును వత్తిగా। జేసి వేసి
అపరిమిత గురుభక్తి। చమురు బోసి
ఆపజ్యోతినుంతు శ్రీ సత్య। రామయార్యా

దర్వు॥ దీపాము పెట్టేదనూ* ఆపజ్యోతి రూపామునిచ్చేదానూ*
చూపురూపులుగల్ల రాపుయున్నదిలేక* పాప రహితామైన*
పరిపూర్ణా* రూపూడా॥ దీపము॥

శ్లోకార్థము :- వహ్నినా అగ్ని యోజితం కూడనటువంటి సాధ్యమైనటు వంటి వర్తి త్రయానిత్యం మూడు వత్తులతో కూడినటువంటి అజ్ఞాన చీకటిని హరింపజేసి జ్ఞాన వృద్ధిని పొందింపజేయు జ్యోతిని వుంచుతున్నాను.

దర్వు అర్థం. :- పరిపూర్ణ పరమసద్గురూ, చీకటి వెలుగుగాని (అంతట) మీ రూపమును వేరొక దీపము చేత ఎలాచూచెదను. అయిననూ ఈ దేహమును ప్రమిదగా జేసి మనస్సును వత్తిగా జేసి గురుభక్తయనే చమురుబోసి బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము అను ఐక్యాను సంధాన ఆపజ్యోతిని వెలిగించి దీపముగా పెట్టుచున్నాను.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు దీపం దర్శయామి

మహా నైవేద్యం

శ్లో॥ శాల్యన్నం షడ్రసోపేతం। పంచభక్ష్యాది సంయతం।
నైవేద్యం దేవదద్రాజ్యం। సమిశ్రం ప్రతి గుహ్యతాం।

గీ॥రు॥ దేహమేలేదు పుట్టి। చచ్చుటెట్లు
మోహమేలేదు శోకంబు। కల్గుటెట్లు
ప్రాణమేలేదు ఆకలి। దప్పికెట్లు
నాదుభ్రాంతే శ్రీ సత్య। రామయార్యా

దర్వు॥ మహా నైవేద్యమునూ* అర్పించేదా* మోహ భ్రాంతినితీయుమా*
మోహములో సోహం* బ్రహ్మము అని యేటి* అహంపదార్థ*
రహితుని జేయగమీ* ॥ మహా॥

శ్లోకార్థము :- ఓ ప్రభో దేవా ఆరు రుచులతో కూడినటువంటి పంచభక్ష్యాది ఐదురకములైన భక్ష్యములు కూడకున్నటువంటి నైవేద్యం పెరుగు, నెయ్యితో కూడుకున్నట్టి శాల్యన్నపు బియ్యపు అన్నము అర్పించుచున్నాను.

దర్వుఅర్థము :- పరమసద్గురుదేవా షడూర్మి రహితుడవై సర్వము మీలోనే ఉన్న మీకు పంచభక్ష్యాది నైవేద్యము లేలాపెట్టగలను. నా మోహము తొలగిపోవుటకే నా మనస్సునే నైవేద్యముగా అర్పించుచున్నాను.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు మహానైవేద్యం సమర్పయామి

పానీయం

శ్లో. పానీయం శీతలం స్వచ్ఛం। మధ్యమద్యే మయార్పితం।
సుగంధ యుక్తం మధురం। పిబత్తం పురుషోత్తమ

గీ॥ప॥ అష్టమదమనే అభిమాన। మేమిలేక
త్రికరణముల హృదయ। శుద్ధిచేసి
తెచ్చినాడను పవిత్ర। జలము మీకు
ప్రేమగైకొను శ్రీ సత్య। రామయార్యా

దర్వు॥ ఉదకాపానము జేయగా* సదసద్రహితా*నన్ను వేగమే బ్రోవగా*
పదియారు కళలాచే* ప్రబలుచున్నా యెరుక* పదిలామైనా
బట్ట బయలూను గని పారే* ॥ఉద॥

శ్లోకార్థము :- ఓ పురుషోత్తమా చల్లనైన స్వచ్ఛమైనటువంటి సుగంధయుక్తం మంచి సువాసనలతోకూడుకున్న (మధురం) మంచి రుచివంతమైనటువంటి పరిశుద్ధ జలమును మీకు అర్పించుచున్నాను. పిబత్యం స్వీకరింపుము

దర్వుఅర్థము:-

సచ్చిదానందరహితా,సద్గురూ "అష్టమదములనే"అభిమానములనొదలి త్రికరణముల శుద్ధిగా హృదయమును పవిత్ర మొనరించి పరిపూర్ణపరబ్రహ్మ నిర్వాణ పరబయలును గనిపారెపోయే యెరుకను పవిత్ర జలముగా జేసి తెచ్చినాడను స్వీకరింపుము.

శ్రీ మధఖండ.............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు మద్యే, మద్యే పానీయం సమర్పయామి

ఫలోపహారం

శ్లో॥ సుఫక్వాన్యేనేకాని రంభా। మ్రజంభూసఖర్జూర నారింజద్రాక్షాదికాని
త్వమేతాని సంగృహ్యతాం। స్వప్రకాశ ఫలానిప్రదేయాని సర్వాని తేజ్య

గీ॥రు॥ యిల మోహములు కల। వంటివనుచు
మేల్గాని మరణంబు। రిత్తయనుచు
తెలుసుకొని తెలివియే। లేని దనుచు
తెలియజెప్పిన శ్రీసత్య। రామయార్యా

దర్వు॥ ఫలమూలారాగించుమా* కలయెరుకాల భ్రాంతీ రహితము జేయూమా*
పలు విధమూలైన* యిలసంశయములన్ని* ఫలమూలు గాజేసీ*
తెచ్చీవాడను తంఢ్రీ ॥ఫల॥

శ్లోకార్థము :- స్వామీ బాగుగా పండినటువంటి అనేక రకములైన రంభ అరటిపండ్లు ,మ్రజంభూ మామిడిపండ్లు, అల్లనేరేడుపండ్లు, ఖర్జూర, నారింజ, ద్రాక్షా, మొదలగు సమస్త ఫలములను ఆరగింపుము.

దర్వుఅర్థము :- తంఢ్రీ అచల స్వరూపా! పంచ జ్ఞానేంద్రియముల ద్వారా అనుభవించెడు. పాప పుణ్యములనే యిల సంశయము లన్నింటిని ఫలములుగా జేసి తెచ్చినాడను కలయెరుక భ్రాంతిని రూపుమావగలరని మనవి చేసుకొనుచున్నాను.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు ఫలోపహారనైవేద్యం సమర్పయామి

తాంబూలం

శ్లో॥ తాంబూలం గృహ్యతాంపూగీ। ఫలకర్పూర సంయుతం
నాగవల్లీ దళాద్యంతం। గురోర్తుభ్యంమయార్పితం

గీ॥వ॥ దేహమందుండి సర్వము। నెరుగుచుండె
నేనునేననె మాయ। ఆకు మడచి
శంకలన్నియు తీసి। వక్కలుగును
వేసి తెచ్చితి శ్రీ సత్య। రామయార్యా

దర్వు॥ మెండుగాతాంబూలమూ* శ్రీగురుదేవా* దండీగ నర్పింతూనూ
పిండబ్రహ్మాండా మనే* పండుటాకులోన* దండీ
యాలుకలానే ఖండావాంచలు వేసీ* ॥మెండుగా॥

శ్లోకార్థము :- నాగవల్లీ తమలపాకులు దళాద్యంతం మొదళ్ళు చిగుళ్ళు కూడుకున్నవి పూగీ, జాజికాయ, జాప్రత్రి, ఫల, పోకచెక్క, పచ్చ కర్పూరం, మొత్తము మిళితముచేసి అర్పించుచున్నాను.

దర్వు అర్థము :- సద్గురో యీ దేహమునందుండి సర్వమును గుర్తెరిగే నేననే చైతన్యమును ఆకుగాచేసి శంకలన్నియు వక్కలుగా జేసితాంబూలముగా తెచ్చినాడను. వేసుకొండిస్వామి

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురనకు తాంబూలం సమర్పయామి

దక్షిణ

శ్లో॥ సువర్ణోధరగర్భస్తం। స్వర్ణ బీజం మయార్పితం।
అనంత పుణ్యదంస్వామిన్। తేగృహాణ మచ్యుత।

గీ॥ప॥ అక్షరాక్షర ద్వయదోష। నాశరహిత
దీక్ష కంకణ ధారివై। జగతియందు
మోక్షపేక్షను ద్రుంచగా। విచ్చేసిరయ్య
ఆశ్రయించితి శ్రీ సత్య। రామయార్యా

దర్వు॥ దక్షాణముగనిచ్చేదా* అక్షాయాత్మా విక్షేపమణచి వేగా* అక్షాయ పరిపూర్ణ
భోధజేసిన మీకు* తక్షణమే తనుమాన ధనమూలు సర్వాము ॥దక్షణ॥

శ్లోకార్థము :- ఓ స్వామీ మీ యొక్క గర్భ గోళము బంగారు వర్ణముగలది స్వర్ణబీజములు మీ ఉదరములో కలవు అంతములేని పుణ్యమూర్తివి కనుక నాచే ఇవ్వబడిన ఈసువర్ణ పుష్ప దక్షిణను గైకొనుము.

1. అక్షయాత్మా సద్ధర్మాగురుదేవా దక్షణార్పింతు మహానుభావా ॥అ॥
2. ధనము ధాన్యములను యింద్రియములు మనసు భూత తన్మాత్ర ప్రాణములు
3. అష్టాబంధూలు అన్నినీ సొమ్ము। కష్టాపెట్టాకు కలపునా సొమ్ము ॥అ॥
4. నేనూనాదీ సర్వమూ నీదాయే। ముందు వెనుకను నీవే మాకాయే ॥అ॥
5. సర్వామర్పింతూ మీకు సర్వేశా। మర్మాముంచాకు మదియూవిశ్వేశా॥అ॥
6. ఎందారుండీనా ఏమీలేదాయె। ముందువెనుకాను నీవే మాకాయో॥
7. లేనిమాయ లేకుండా జేయుమీ। కానీమాయగాకుంది జేయుమూ। ఏమిలేనిదీ లేకానెపాయే రామదాసూకు జోకాలేదాయే.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీ మద్గురునకు సువర్ణ దక్షణాన్ సమర్పయామి.

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

మంగళ నీరాజనం

శ్లో॥ నీరాజనం మయాదత్తం। రాజరాజేశ పూజితం
గృహాణ జగదుత్పత్తి। హేతుభూత ఘనాశనా.

గీ॥ప॥ యెరుక మరుపులుగా। నున్న - యెరుకన్
పూర్ణ బోధనే గడ్డ।పలుగు తోను
ఎరుక కూకుడు వేరు। నెరిగి త్రవ్వె
మరుగు తెల్పిన శ్రీ సత్య। రామయార్యా।

దర్వు॥ హారాతులను ఇచ్చేదా* జయమంగళంబని* కరమూల
భజియించేదా* గురుడే దైవంబాని* గురినిల్పి ఏప్రొద్దు*
మరువాక గురు కన్న* యితరాములే దాని* ॥ హారతు॥

శ్లోకార్థము :- రారాజులచే పూజించబడ్డ గురుదేవా! పిండాండ సంకల్ప జగత్తుకు హేతువును. నాశనము చేయువాడా మీకిదే నీరాజనం.

దర్వు అర్థము:- పరమ పావన మూర్తీ, సర్వమంగళ స్వరూపుడవైన మీకు నీరాజనములెక్కడ? నాది-నేను అనే అహంకార -మమకార అజ్ఞానాందకారమును పారద్రోలిన మీకు జీవబ్రహ్మైక్య స్థితిలో దేధీప్యమానంగా ప్రకాశించే అఖండ జ్ఞానజ్యోతిని వెలిగించి నాలోనున్న వాసనలను కర్పూరహారతిగా జేసి ఆత్మార్పణ జేయుచున్నాను.

శ్రీ మధఖండ............పరబ్రహ్మణే నమః
శ్రీమద్గురునకు మంగళనీరాజనంసమర్పయామి

మంత్ర పుష్పం

శ్లో॥ సుకేతకీ పాటల పారిజాత। చాంపేయ కంజాతు రసాల
మల్లికా సంయుత। మంత్రపుష్పం గృహ్ణామి శివశంకరాచ్యుత।

గీ॥రు॥ మంత్రములుగాని। మంత్రార్థ సారమైన
మంత్రములు మూడు నా। చెవిలో చెప్పి
తంత్రములు బాపె-ఆది మ।ద్యాంత రహిత
అంజలిఘటింతు శ్రీ సత్య। రామయార్యా।

దర్వు। మంత్రపుష్పమునిచ్చేదా* మహనీయ మూర్తీ*
కుతంత్రాములను వీడేదా* మంత్రమహిమలు
యానే* తంత్రములో మాయా* మంత్రాములేని
గురుబోధ జేసిన మీకు* ॥మంత్రా॥

దర్వుఅర్థము :- వేదవేదాంగ శిద్ధాంత నిర్ధారణోద్ధారకా, సర్వవేద వేదాంత మంత్రసారముల కావలనున్న మంత్రములు గాని త్రివిధ మంత్ర మంత్రార్థ నిర్ణయమును నాకు తెలిపి పరిపూర్ణునిగా జేసిన మీకు మంత్ర, తంత్ర,యంత్ర రూపముగాయున్న మాయను మంత్రపుష్పముగా జేసి సమర్పించుచున్నాను.

శ్రీ మధఖండ సచ్చిదానంద రహిత నిత్యపరిపూర్ణాచల శ్రీ శేషమాంబా, సమేత భోదానంద సజ్జా రామమూర్తి రాజయోగీ, స్వగురు, పరమగురు, పరమేష్ఠిగురు, సద్గురు, నిజగురు, పరిపూర్ణ గురు పరబ్రహ్మణే నమః

శ్రీమద్గురునకు మంత్రపుష్పం సమర్పయామి.

ఆత్మ ప్రదక్షిణం

శ్లో॥ జన్మాంతర కృతానాని। యాని పాపానిమే ప్రభో।
నశ్యంతుతేతాని తాని। ప్రదక్షిణం పదే పదే

గీ॥ప॥ ఆదిమద్యాంతరహితు। డనాదివాడ
వాదబేధ వివాద। శూన్యరహిత
తానుపుట్టక, చావక। యున్న గురుడా
అచల పరిపూర్ణ శ్రీసత్య। రామయార్యా

దర్వు॥ ఆత్మా ప్రాదక్షణమూ అర్పించేదా* అచలాచార్యులకూనూ*
ఆత్మానాత్మాలుగానీ* అంతటా నిండున్న* కేవలాత్మా
అచల* గురు స్వరూపము నాకూ* ॥ఆత్మా॥

దర్వు అర్థము :- బోధానంద సద్గురూ! ఆత్మానాత్మలు గాక, అచల గురు స్వరూపమై అంతటా నిండియున్న మీకు ప్రదక్షిణ మెట్లాచరింతును. జన్మజన్మలనుండి నన్నంటియున్న త్రివిధ కర్మరూడ, నాశనముకొరకై. పదే పదే మీకు ఆత్మ ప్రదక్షిణము చేయుచున్నాను. మమ్ము కృతార్థులుగా చేయుము.

శ్లో॥ 1) పూర్వమేవా నిరాలంబం। ఆగ్నేయే నిర్గుణం తధా।
దక్షణే నిత్యశుద్ధంచ। నైరుత్యే నిరుపద్రవం।

శ్లో॥2) పశ్చిమేనిష్కళం చైవ। వాయువ్యేచ నిరంజనం।
ఉత్తరేచ నిరాకాశ। యీశాన్యే నిర్మలో భవేత్।

శ్లో॥ 3) ఊర్ధ్వమేవ నిరాకారం। అధశ్చ నిర్వికారకం।
అంతరబహిశ్చ సర్వత్రా। అచలోయం సనాతన।

శ్రీ మధఖండ.............పరబ్రహ్మణే నమః

శ్రీమద్గురునకు ఆత్మ ప్రదక్షణ నమస్కారాన్ సమర్పయామి.

సర్వోపచార పూజ

శ్లో॥ యశ్వన్నృత్యాచ।నామోక్తాన్ తపః పూజాక్రియదిష సంపూర్ణ తాంమంతి
సద్యోవందేత మచ్యుతః

గీ॥ప॥ ఎన్ని జన్మాలు ఎత్తి।యిటకొచ్చినానో
ఎన్ని జన్మలు ఎత్తుట। కేగవలెనో
ఉన్నయీజన్మసున్న। గాకముందే
నన్ను బ్రోవుము శ్రీసత్య। రామయార్య

దర్వు॥ సున్నాజేయుముగుర వర్యానా జన్మాము* సున్నా
జేయుముగురువార్యా* ఉన్న బయలును జూపి* మన్నానతో
నన్ను* ఎన్నారానీ జన్మా* లెత్తకుండగ జేసి* ॥సున్నా॥

దర్వుఅర్థము :- పరమదయానిధీ నేను భక్తితో జప, తప, స్మరణ, భజన, చతుర్విధ శుశ్రూషలచే, సర్వోపచారములతో మీ పూజను పత్ర-ఫల-పుష్పములచే సంపూర్ణముగా చేసితిని. వీటిని అంగీకరించి మమ్ములను అనుగ్రహింపుము.

శ్రీ మధఖండ సచ్చిదానందరహిత నిత్య పరిపూర్ణాచల శేషమాంబ సమేత బోధానంద సజ్జారామమూర్తి రాజయోగి స్వగురు పరమగురు పరమేష్ఠి గురు, సద్గురు, జగద్గురు, నిజగురు, పరిపూర్ణ గురు పరబ్రహ్మణే నమః

శ్రీ మద్గురునకు సర్వోపచార పూజన్ సమర్పయామి.

క్షమాపణ

శ్లో॥ మంత్రహీనం క్రియాహనం - భక్తిహీనం జనార్దన। యత్పూజితం మయాదేవ
పరిపూర్ణ। తదస్తుతే

శ్లో॥ మన్నాధో శ్రీ జగన్నాధో। మద్గురూచ జగద్గురు। మమాత్మ సర్వభూతాత్మా
తస్మై శ్రీ గురువేనమః

గీ॥ప॥ పరమసద్గురు శ్రీ సత్య। నారాయణార్యా।
కరుణతో గురుబోధ। తెలిపినారు
రార మస్తాను రారమ్మ।నుచు పిలిచి
గురుపీఠబోధాధికారమిచ్చె శ్రీ। రామయార్యా.

దర్వు. పరమాగురు మూర్తులానూ* క్షమియించామని* నిరతామూ*
స్మరియంతునూ* ధరిలోన పరిపూర్ణ* గురుబోధ నెరిగించే*
శ్రీధరా శివరామ కృష్ణ ప్రభు అవధూత ॥పరమా॥

శ్రీ శ్రీధర, శివరామదీక్షిత పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణ అచల గురుపీఠ సంప్రదాయకులైన మద్గురు దేవులు అ॥ప॥నిజానంద॥ మిట్టపల్లి సత్యయార్యులు అ॥ప॥ బోధానంద సజ్జారామమూర్తి రాజ యోగీంద్రులు వారి పాదపద్మములకు మరియు సంప్రదాయక పెద్దలందరికీ ద్వాదశ క్షమాపణ వందనము లాచరించి నే చేయు విన్నపమేమనగా?

అయ్యా! తెలిసీ తెలియక నేజేసిన యీ పూజయందు మంత్రలోపము, క్రియాలోపము , భక్తలోపము, యింకా ఎన్నియో దోషములుండవచ్చును. కరుణామయులైన మీరు మీ యొక్క కరుణామృత దృష్టిచే మా యొక్క తప్పిదములను దయతో ఆదరించి ఆశీర్వదించి కాపాడగలరని ప్రార్థించుచున్నాము.

శ్రీ సద్గురు ప్రభు మహరాజ్‌కు జై !!!
జై గురుదేవ్ - జై గురుదేవ్ - జై గురుదేవ్

తీర్థ గ్రహణం

శ్లో॥ అజ్ఞానమాల హరణం। జన్మకర్మ నివారణం।
జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం। గురుపాదోదకంపిబేత్।

శ్లో॥ గురుపాదోద్ధితం తీర్థం। పీత్వా త్రిపుటినాశనం।
సర్వద్వంద్వ వినాశంచ। విద్యతేన పునర్భవం।

శ్లో॥ అకాల మృత్యు హరణం। సర్వవాధి నివారణం।
సమస్తపాపక్షయకరం। గురుపాదోదకం పిబేత్।

గురు ప్రసాద గ్రహణం

శ్లో॥ గురోరుచ్చిష్టం ప్రసాదం। భుక్త్వా త్రిపుటినాశనం।
సర్వద్వంద్వ వినాశంచ। విధ్యతేన పునర్భవం।

శ్లో॥ గురుపాదోదకం పానం। గురోరుచ్చిష్టం భోజనం।
గురుమంత్ర సదా ధ్యాన్నం। గురుస్తోత్ర సదాజపేత్।

అధమానస పంచపూజ

॥లం॥ పృధ్వీతత్వాత్మనే సద్గురుభ్యోనమః సుగంధం సమర్పయామి

॥హం॥ ఆకాశతత్వాత్మనే సద్గురుభ్యోనమః పుష్పం సమర్పయామి

॥యం॥ వాయుతత్వాత్మనే - సద్గురుభ్యోనమః దూపం సమర్పయామి

॥రం॥ తేజోతత్వాత్మనే- సద్గురుభ్యోనమః దీపం సమర్పయామి

॥వం॥ సలిల తత్వాత్మనే - సద్గురుభ్యోనమః అమృతోపమాన నైవేద్యం సమర్పయామి

॥సం॥ సర్వతత్వాతనే సద్గురుభ్యోనమః సర్వోపచార పూజాన్ సమర్పయామి

శ్లోక మంగళ హారతి

శ్లో॥ మంగళం గురుదేవాయ। మహనీయ గుణాత్మనే।
మంగళం నిర్వకల్పాయ। నిరాకరాయ మంగళం।

శ్లో॥ మంగళం నిత్యపూర్ణాయ। నిర్మలాయ నిరంజనే।
నిరాలంబాయ నిత్యాయ। నిర్విశేషాయ మంగళం।

శ్లో॥ మంగళం ద్వంద్వహీనాయ। మాయాతీతాయ మంగళం।
సశ్చిదానంద రహితాయ। సర్వోత్కృష్టాయ మంగళం।

శ్లో॥ మంగళం అచలానంత। మహోవాక్య విలక్షణే।
నిరాధారాయ - నిత్యాయ - నిష్కళంకాయ మంగళం॥ -

కందార్థ దర్వు - మంగళహారతి

దర్వు॥ యింగిత మునేరిగి* సద్గురు పుంగవునకు పూజజేయ* సంగము
బాపున్ *శృంగారమైన* గురునకు* బంగారపు పళ్ళెరమునా*
మంగాళమనరే* నిత్యశుభ మంగాళమనరే* పొంగుచు
సిద్ధాంతపరిపూర్ణ బోధాను* ప్రకట పరచిన గురు* పీఠ-పీఠ
ములాకు* అంగమందున బ్రహ్మజ్ఞానం బెరిగియాత్మా లింగమూతో*
కూడుకొని నిస్సంగులై *గురుబోధ జేసెటి పుంగవులకు* మంగళమనరే
* నిత్యము శుభ మంగాళమనరే*

గురు పాదుకా ద్వాదశ ప్రణామములు

1. ఓం నమో నిగమాంత నిర్గుణ। నిర్వికార నిరామయ
నిరంజన నిరుపద్రవాయ। నిరూపమాన దయామయా।
జన్మమృత్యు భయాది హృదయగ్రంధి। మాన్పిన గురుదయా।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

2. ఆత్మనాత్మ వినాశరహిత। కేవలాత్మ గురువరా।
అమల సద్గురు మప్రమేయ। మనంత మాధ్యమ బ్రోవరా।
సర్వకర్మ విలక్షణా వేదాంతవేధ్య। మగోచరా
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

3. సర్వభ్రాంతి వివర్జితా। పరిపూర్ణ భోదవిరాజితం।
సర్వద్వంద్వ విసర్జితం। బ్రహ్మోపదేశిక పూజితం।
షోఢశాక్షరి మంత్రమూల। నిరూపకం విసర్జితం।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

4. అచల గురు స్వరూప సద్గురు। పరమ తత్వ దయానిధే।
సర్వవ్యాపక సాక్షితీత। చలనరహితా రాగధే।
నాధుబిందు కళలు మీరిన। బయలు సూచక మీకిదే।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

5. క్షరాక్షర విలక్షణా ధ్వయదోష। రహిత దేశికా।
త్రివిధకర్మ వినాశక। భవరోగ వైధ్య పోషకా।
పరమపావన పరంధామా। పరాత్పరా మము వీడకా।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

6. పంచభూత ప్రపంచ సరళిని। ఎంచి చూపిన సద్గురో।
సంచితా ఆగామి కర్మల। ధృంచిపెంచిన మద్గురో।
అంచితంబుగ బయలు నెరుక। పుట్టలేదనే నిజగురో।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

7. సాంఖ్యతారక మహావాక్య। ధ్వైత అచలప్రభోదకా।
మంత్రరాజ త్రయాధిగోప్య। మనామయా నిజదాయకా।
సత్తు, చిత్తానందరహిత। పరోక్షభూమ నిరూపక।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

8. బ్రహ్మ విష్ణు మహేశ్వరస్తుత। పరమపురుషుడు మీరయా।
అపరహితనంతమలాయా। ఆధ్యాంతరహిడవేనయా।
అద్వితీయ పరోక్ష మక్ష్యుత। మీకు సాటిలేరయా।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

9. ద్వాదషాక్షరీ భోదమూల। పరాత్పరా కృపజూడుమా।
సచలయెరుక నిరూపనిరసన। అచలభోదను తెలుపుమా।
ఆర్యవందిత మప్రమేయ। మనంత మాధ్యమ బ్రోవుమా।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

10. ప్రకృతి ద్వయధోష రహితా। ప్రపంచతీతా ఈ క్షణం।
ప్రజ్ఞాన బ్రహ్మయమాత్మ బ్రహ్మనే। అహంబాపుము తక్షణం।
ద్రష్ఠదర్శన దృశ్యమాత్రుక। సర్వసాక్షి విలక్షణం।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

11. ఆగమా నిగమోపనిషత్సార। భోదనిరూపకం।
పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ। మచల ప్రభోదకం।
పంచవింశతి తత్వధర్శనా। ద్రష్ఠ నిరసన మనంతకం।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

12. అయంవ్యర్ధ బాహ్య। కోపీనభవతీయని నయముగా।
నాస్వయం జన్మాభయం లేకుండా మీరు చేయగా।
హస్తమును నా మస్తకంబుననుంచి। నన్ కడతేర్చగా।
పరిపూర్ణ పరబ్రహ్మ సద్గురో మీకిదే ప్రణామముల్ ॥

జై అచల సద్గురు ప్రభుమహరాజ్ కి జై



శ్రీ సద్గురు పాదాష్టకం

(శంకరాచార్య విరచితం)

శ్లో॥ శరీరంనురూపం తదా ❖ వాకళత్రమ్
యశశ్చారు చిత్రం ❖ ధనం మేరుతుల్యమ్
గురోరంఘ్రి పద్మే ❖ మనశ్చేన లగ్నమ్
తతః కిం తతః కిం ❖ తతః కిం తతః కిమ్

తా॥ సుందరమైన శరీరము రూపవతియగు భార్య, గొప్ప కీర్తి ప్రతిష్టలు, మేరు పర్వతమంత ధనము వున్నప్పటికిని, మనస్సు గురుదేవుని యొక్క పాద పద్మములయందు సంలగ్నము కానిచో ఏమి ఫలము ? ఏమి ఫలము? ఏమి ఫలము ? ఏమి ఫలము ?

శ్లో॥ కళత్రం ధనం పుత్ర ❖ పౌత్రాది సర్వమ్
గృహం భష్ఠవాః ❖ సర్వమే తద్దిజాతమ్
గురోరంఘ్రి పద్మే ❖ మనశ్చైన లగ్నమ్
తతః కిం తతః కిం ❖ తతః కిం తతః కమ్

తా॥ భార్య, ధనము, కుమారులు, మనుమలు, ఇండ్లు, బంధువులు మొదలగునవి అన్నియు లభించినప్పటికి గురుపాద పద్మములందు, మనస్సు లగ్నము కానిచో ఏమిలాభము ? ఏమి ఫలము ? ఏమి ఫలము ? ఏమి ఫలము ?

శ్లో॥ క్షమా మండలే ❖ భూప ❖ భూపాలబృందై :
సదా సేవితం యస్య ❖ పాదార విందమ్
గురోరంఘ్రి పద్మే ❖ మనశ్చేన లగ్నమ్
తతః కిం తతః కిం ❖ తతః కిం తతః కిమ్

తా॥ భూమండలమున గల రారాజులందరును తన పాదపద్మములను ఎల్లపుడు కొలుచుచున్నప్పటికిని, మనస్సు గురుదేవుని యొక్క పాదపద్మములయందు సంలగ్నము కానిచో ఏమి ఫలము ? ఏమి ఫలము ? ఏమి ఫలము ?

శ్లో॥ షడంగాదివేదో ❖ ముఖేశాస్త్ర వద్యా ❖ కవిత్యాది గద్యం ❖ సుపద్యం కరోతి
గురోరంఘ్రి పద్మే ❖ మనశ్చేన లగ్నమ్ ❖ తతః కిం తతః కిం ❖ తతః కిం తతః కిమ్

తా॥ ఆరు అంగములతో కూడిన నాలుగు వేదములను తక్కిన విద్యలను అన్నింటిని కంఠస్థము చేసినప్పటికిని, కవిత్వము, గద్యము, పద్యము చక్కగ చెప్పగలిగినప్పటికిని, మనస్సు గురు దేవుని యొక్క పాద పద్మములయందు సంలగ్నము కానిచో ఏమి ప్రయోజనము ? ఏమి ప్రయోజనము ? ఏమి ప్రయోజనము ?

శ్లో॥ విదేశేషు మాన్యః స్వదేశేషు ధన్య ❖ సదాచార వృత్తేషు ❖ మత్తౌన చాన్యః
❖ గురోరంఘ్రి పద్మే ❖ మనశ్చేన లగ్నమ్ ❖ తతః కిం తతః కిం తతః కిమ్

తా॥ విదేశములందు సన్మానములు లభించినప్పటికిని స్వదేశముల ఖ్యాతి గడించినప్పటికిని సదాచారములనందు అందరికంటే మేటిగా నున్నప్పటికిని మనస్సు గురుదేవునియొక్క పాదపద్మములందు లగ్నముకానిచో ఏమి ఫలము ? ఏమి ఫలము ? ఏమిఫలము ?

శ్లో॥ నబోగో నయోగో ❖ నవాజిరాజౌ ❖ సకాన్తా సుఖేనైవ ❖ విత్తేషుచిత్తం
❖ గురోరంఘ్రి పద్మేమన్చేన లగ్నమ్ ❖ తతః కిం తతః కిం ❖ తతః కిం తతః కిమ్

తా॥ భోగములందుకానీ యోగములందుకానీ రధగజతురగాదులందుగాని కాంతలందుగాని ఇచ్చలకున్నప్పటికిని, మనస్సు గురుదేవునియొక్క పాదపద్మములందు సంలగ్నము కానిచో ఏమి ఫలము ? ఏమిఫలము ? ఏమిఫలమ ?

శ్లో॥ యశోమేగతం ❖ దిక్షు దానప్రతాపాత్ ❖ జగద్వస్తుసర్వం ❖ కరేయత్రసాదత్
గురోరంఘ్రి పద్మే మనశ్చేన లగ్నమ్ ❖ తతః కిం తతః కిం ❖ తతః కిం తతఃకిమ్

తా॥ తాను దానధర్మములు చేయువాడని కీర్తి దిగంతములు వ్యాపింపజేసినప్పటికిని జగత్తున పొందదగిన వస్తువులన్నియు చేతికి చిక్కినప్పటికిని మనస్సు గురుదేవుని యొక్క పాదపద్మములయందు సంలగ్నము కానిచో ఏమి ఫలము ? ఏమి ఫలము ?

శ్లో॥ అరణ్యే నివాసం ❖స్వగేహేచ కార్యః ❖నదేహే మనో ❖వర్తతే మేత్వనర్ఘ్యే
గురోరంఘ్రి పద్మే మనశ్చేన లగ్నమ్ ❖ తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్

తా॥ గృహస్త, వానప్రస్థములందుగాని, శరీర విషయములందుగాని, అమూల్యమగు దేనియందుగాని వాంఛ లేకున్నప్పటికిని మనస్సు గురుదేవుని యొక్క పాదపద్మముల యందు సంలగ్నము కానిచో ఏమి ఫలము ? ఏమి ఫలము ? ఏమి ఫలము ?

శ్లో॥ గురోరష్టకం యం ❖పఠేత్పుణ్యదేహి ❖యతిర్భూపతి ❖బ్రహ్మచారీ చగేహి
లభేద్వాంచితార్థం ❖పరంబ్రహ్మ సౌఖ్యమ్ ❖గురోరుక్తమార్గే ❖మనోయస్య లగ్నమ్

తా॥ ఇతి మత్పరమహంస పరివ్రాజికాచార్య మశ్చంకరాచార్య విరచితమ్.

గుర్వష్టకమ్ సమాప్తమ్

బృహద్గురు పరంపర మంగళహారతి

1. శ్రీకరంబైనట్టి ఓంకారపీఠమున। ప్రాకటంబుగహరికి। భానునకునూ। ఏకముగ వెలిగేటి యాజ్ఞవల్కికి। మరియు జోకతో రాజఋషి। జనక పతికీ ॥జయ మంగళం ॥ నిత్యశుభమంగళం। జయాజయ మంగళం। మహోశ్శుభ మంగళం॥

2. శుద్ధతత్వజ్ఞుడై శుకయోగికిని నిత్యసద్ధర్మ మార్గుడై సాంధీపుకూ శిద్ధముగ పూర్ణుడౌ శ్రీకృష్ణమూర్తికి వద్దికతో అర్జునా ఉద్ధవులకూ ॥జ॥

3. శ్రీమించి వెలిగేటి శ్రీధరాస్వామికీ ధీమించు శివరామ దీక్షితులకూ కామితార్థము నిచ్చు ఘన అప్ప బ్రహ్మము వేమారు శ్రీ సీతరాములకునూ ॥జయ॥

4. పరిపూర్ణ బోధను ప్రకట పరచినయట్టి వంభాగవత కృష్ణ గురునకిపుడు నిరతంబు పరతత్వ మెరిగించే ఫీల్కాణ వరలక్ష్మణా ప్రభుచరణములకూ ॥జయ॥

5. గురుతుగా ఓంకార గురుపీఠ సిద్ధాంత పరమతత్వార్థమూ భక్తులకునూ కరుణతో బోధించి కడతేర్చునటువంటి వరవేంకటేశ్వరా గురునకిపుడూ ॥జయ॥

6. ధరలోన ఆచంట పురమందు నివసించి పరమభక్తులకునూ పావనముగా పరిపూర్ణ బోధనూ కరుణించి నటువంటి వరరామమూర్తి సద్గురునకిపుడూ ॥జయ॥

7. ధరణిలో ఖమ్మంబునందునా పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పీఠమునంచీ యెరుక మరుపులు లేని పూర్ణ బోధనుతెలుపు నిర్భయానందగురు మస్తానునకునూ ॥జ॥

8. నాకు మూలములేక - నీకు మూలముగాక - లోక లోకములెల్ల ఏకముగనూ ప్రాకటాయైయున్న పరిపూర్ణ బోధను ప్రకటపరచిన గురు పీఠములకూ ॥జ॥

సద్గురు మంగళహారతి

1. శ్రీదేశిక సద్గురువర సర్వవ్యాపక
సదాహృదయ నిరామయా సర్వమంగళం ॥శ్రీ॥

2. గురువరమీ దగు రూపము తెలియగ నాతరమమా
వరగువర మీ కరుణచె - నెరిగింపుము పరమా
యెరుకను లేదానీ- పరమే నిజమానీ
ఏర్పడ తెల్పిన గురుపరమేశ్వర మంగళరూపా ॥శ్రీ॥

3. గురువులకెల్లను గురువువైన పరిపూర్ణ మంగళం
అరమరలేకను యెరుకను తీసే - గురునకు మంగళం
బోధానంద శ్రీ సజ్జారామ సద్గురునకు మంగళం
నిజానంద శ్రీ సత్యయాఖ్య - సద్గురునకు మంగళం
(నిర్భయానంద మస్తాను సద్గురునకు మంగళం)
పరమపురుష యెరుక రహిత నిర్గుణ మంగళ హారతి ॥శ్రీ॥

గురు పరంపర మంగళహారతి

1. తెల్లవారగలేచి యుల్లామందున సంతొసిల్లూచు వెళ్ళేటి
చెలియా లెక్కడికే ముల్లోకములు యెరుకే మూలాము
లేదానే శ్రీహరికి శ్రీరవికి హారతిచ్చుటకే ॥మం॥

2. అత్తారు పన్నీరు అగరు జవ్వాజులు ఎత్తూక వెళ్ళేటి
వేత్తాలెక్కడికే సత్తుచిత్తులు లేని యాజ్ఞవల్క్య జనక
శుకయోగి సాంధీప ఋషులా సన్నిధికే ॥జ॥

3. బంగారు పళ్ళేరమందు హారతి బెట్టి మంగళామని
పాడెంగాన లెక్కడికే అంగాలింగా రహితా శ్రీ కృష్ణ పరమాత్మ
అర్జున ఉద్దవుల పూజజేయుటకే ॥మం॥

4. త్రికరణ శుద్ధీతో తనుమాన ధనమూలు వినయా మర్పించే
వివేకూలెక్కడికే శ్రీ ధరా శివరామ దీక్షితాప్ప
బ్రహ్మ సీతారాముల సేవ జేసీ వచ్చుటకే ॥జయ॥

5. జయ జయ ద్వనులాచే దద్దరిల్లుచు పాట పాడూచు,
వెళ్ళేటి పణతూలెక్కడికే భయమేమి లేదానే భాగవత
ఫీల్కాణ అవధూత స్వాములకు ప్రణమిల్లుటాకే

6. ధీక్షాతో తాంబూల దక్షాణములుగోని - నిక్షేపముగ వెళ్ళే
దక్షూలెక్కడికే తక్షణమె బ్రోచె శ్రీసజ్జారామయ
సత్యాయార్యూల పాదపూజ జేయుటకే ॥జ॥

7. నాకు మూలములేక నీకు మూలముగాక లోక లోకము
లెల్ల ఏకముగనూ ప్రాకాట పరిపూర్ణ పీఠ గురువుల నెల్ల పూజించె మస్తాను
గురుడూరారమ్మా ॥జ॥

గురు పూజా తత్త్వము

1) పూజాజేయగబూనితీ గురుదేవా పూజాలందుకో వేడితి
గురుదేవా ॥ యీజగములో మీరు పరిపూర్ణ గురుడవై నాజన్మబాపగా
యేతెంచెనాస్వామి నిజబోధమాకూజేయ గురుదేవ
యీ జగములోకొస్తివా గురుదేవా ॥ ॥పూ॥

2) తల్లిదండ్రిగురువు ధాతదైవమునీవు యుల్లమున మీ
పద్మములు నిలిపియు తెలవారగలేచెదా గురుదేవా ॥
ఎల్లపుడూ **ధ్యానించెదా** ॥గురుదేవా ॥ ॥పూ॥

3) భావాములోపలా భగవంతుడావని భావించిమీ
పాద పూజజేయగమేము **ఆవాహనము** జేయగా
గురుదేవా మోహాములెడబాయెగా గురుదేవా ॥పూజ॥

4) ఆశపాశములేని దోషగుణములదీసి భేషైన
నవరత్న హృదయపీఠము మీకు **ఆసనంబు** గనిచ్చెదా ॥గురుదేవా॥
సంశయంబులు దీర్చవా గురుదేవా ॥పూజ॥

5) మోదాముతోనీదు పాదసిద్ధీజలము నాదుమస్తకమందు
ఆనందముగ దాల్ప **పాదోదకము** నిచ్చెదా
గురుదేవా పాదాములనుగడిగెదా గురుదేవా ॥ ॥పూ॥

6) హస్తాములనునాదు మస్తాకముననుంచి అస్థిరముబాపెమీ
హస్తాములకునేను **అర్ఘ్యమర్పణజేసెదా** ॥గురుదేవా॥
శీఘ్రముగననుబ్రోవవా గురుదేవా ॥ ॥పూ॥

7) అచలపరిపూర్ణ పరబ్రహ్మరూపుడా సచలమాయనుబాపే
సద్గురువర్యుడా **ఆచామనము** లిచ్చెదా గురుదేవా
అచల సూచన జేయగా గురుదేవా ॥ ॥పూ॥

8) సంచితాదులుగల మించినాభక్తిచే వంచనాలేక
వైరాగ్యంబుతోడుతా **పంచామృతస్నానము** గురుదేవా
మంచిగా జేసెదము గురుదేవా ॥ పూ॥

9) జనన మరణాఘోర సంసారవారధిని నీనావలోనన్ను దరిజేర్చి
నాతండ్రి **స్నానాము** గావించెదా గురుదేవా
మనసారా పూజించెదా గురుదేవా ॥ పూజ॥

10) పట్టువదలక గురు పదములు గట్టిగా పట్టుకోనిపట్టు
పీతాంబరంబులు పట్టుమిచ్చెద **వస్త్రము** గురుదేవా
కట్టుకోవయ్యా స్వామి గురుదేవా ॥పూ॥

11) సుజ్ఞానతీతంబు వేగదెలిపినమీకు అజ్ఞానమనే త్రిగుణ
దారములు దీసియూ **యజ్ఞోపవీతామును** గురుదేవా
ప్రజ్ఞాచే వేసెదమూ గురుదేవా ॥పూ॥

12) ధరదూష భూషణ దోషరహితుడవయ్యా
పరగ **సర్వాభరణముల** నిచ్చెదామయ్యా ధరియించు
మునినాయకా గురుదేవ కరుణించు శ్రీనాయకా గురుదేవ ॥పూజ॥

13) బంధామునాహృదయ గ్రంధీనివిడనాడ అందుఇందనరాక
అందమౌ గురునాకు **గంధాము పూసేదనూ** గురుదేవా
బంధమోక్షములేకనూ గురుదేవా ॥పూ॥

14) అక్షయాపరిపూర్ణ అక్షువులకందావు లక్ష్యసాధనలెన్ని చేసినా
గురువర్యా **అక్షాతలను** వేసెదా గురుదేవ
రక్షాకుడని వేడెదా గురుదేవా ॥ ॥పూ॥

15) ఎల్లలోకములన్నీ కల్లజగమూలానే మల్లెమొల్లలుజాజి
తెల్లకలువలుదెచ్చి కొల్లాగపూజించెదా గురుదేవా
యుల్లాము రంజిల్లగా గురుదేవా ॥పూ॥

16) అంగమేలేని వీకంగపూజలు యెట్లు అంగముండిన
నాకె భంగమరయెగనేను **అంగపూజలు** జేసెదా గురుదేవా
సంగ రహితముజేయుమా గురుదేవా ॥ ॥పూ॥

17) సూత్రగాత్రమురెంటి సూత్రంబుదెలిపియూ గాత్రసూత్రము
రెంటి దృంచివేసిన మీకు **పత్రపూజలు** జేసెదా గురుదేవా
స్తోత్రాము గావించెదా గురుదేవా ॥పూజ॥

18) మతమితంబులు లేని అమితంబు దెలిపియూ
వెతలున్ననాయెరుక గతిలేకజేసిన **శతనామస్మరణంబు తో**
గురుదేవా సతతంబు స్మరియింతును గురుదేవా ॥పూ॥

19) అపరాధినేనాథు కపటవిద్యలు మాన్పి నెపములెంచకనన్ను
సఫలతాజేయగా **ధూపమర్పణ** జేసెదా గురుదేవా
నాపాపములు బాపవా గురుదేవా ॥పూ॥

20) పాప గుణముల చమురు వత్తిగాజేసియు వోపీకతో జ్ఞాన
జ్యోతినేవెలిగించి **దీపమర్పణ** జేసెదా గురుదేవా
పాపహరణము జేయగా గురుదేవా ॥ పూ॥

21) ఆమహాపరిపూర్ణమునుదెల్పె గురుదేవా మోహాముచేనున్న
నాదు అహమునుదీసి **మహానైవేద్యంబునూ** గురుదేవా
ఆహారముగనిత్తును గురుదేవా ॥పూ॥

22) మీదారితోసాటి ఏదారిలేదయ్యా ఏదారిలోనైనా సాధనాబాధలే
ఉదకపానముజేయగా గురుదేవా బోధమాకూ దెల్పుమా
గురుదేవా ॥ పూ॥

23) ఫలరహితమైన యా ఫలములన్నీదెస్తి ఇలవేల్పునీవే మాదేవ
దేవుడవంచు **ఫలోపహారములనూ** గురుదేవా
చాలగానర్పింతునూ గురుదేవా ॥పూ॥

24) అండాండపిండాండ బ్రహ్మాండమంతయూ పండుటాకులుయని
దండియాలుకలతో మెండుగా **తాంబూలము** గురుదేవా
దండిగానర్పింతును గురుదేవా ॥ పూ॥

25) అక్షయాపరిపూర్ణ బోధదెల్పిన మీకు ఈక్షణమే తనుమనాధనముల
యెరుకనూ **దక్షాణముగ** నిచ్చెదా గురుదేవా
రక్షించమనివేడెదా గురుదేవా ॥పూ॥

26) సంఘరహితముజేసె నిస్సంగుడావని పొంగుచూమదిలోన
మీపాదములు నిల్పి **మంగళామనిపాడెదా** గురుదేవా
ఇంగితమున నిల్పెదా గురుదేవా ॥పూ॥

నొటు : అద్వైత బోధ కు సంబంధించిన విషయములు గ్రంథకర్త వివిధ గ్రంథముల నుండి సేకరించినవి **99** పేజి నుండి **277** పేజి వరకు ఇవ్వబదినవి పాఠకులు శ్రద్ధతో చదివి విషయములను గ్రహించే ప్రయత్నము చేయగలరు

27) రాత్రిపవలోయనక ధాత్రిలోమీపూజ ఆత్రుతోనాదు
శత్రుత్వమునుబాప **మంత్రపుష్పము** నిచ్చెదా గురుదేవా
తంత్రబోధలు మాన్పవా గురుదేవా ॥పూ॥

28) ముదమునా పదహారు పదియైదుతోకలిపి అదురుబెదురూలేక
ఎదురుగున్నాగురుని **ప్రాదక్షిణము** జేసెదా గురుదేవా
హృదయాములో నిలిపెదా గురుదేవా ॥పూ॥

29) శరణు శరణు శరణు శరణంచు మ్రొక్కుచూ కరము
శిరము భుజము పదములు ధరమోపి బరువాడి **సాష్టాంగము**
గురుదేవా సరగూనజేతుమయ్యా గురుదేవా ॥పూ॥

30) గుణరూపములు లేని గుర్తురహితుడమీకు గుణరూపములు
దలచి పూజజేసితినయ్యా నాగుణములను బాపగా గురుదేవా
క్షమియించి ననుబ్రోవవా గురుదేవా ॥పూ॥

పూజా తత్త్వము

1. పూజలు చేయరారే పూబోటులారా మీరు
నిజగురు పాదములా పూజలు జేయ మనము

2. సరసిజ గురుపద। ద్వయములు హృదయములో।
మరువక వేడితివా। మరలిక జన్మరాదూ। ॥పూజలు॥

3. మనసున ధ్యానముతో వినయము నాహ్వానించి
ఎనలేని హృదయమును। సింహాసనము జేసీ ॥పూజలు॥

4. విదితము పాదములు ఉదకము జేతా కడిగీ
ఆర్ఘ్యము అర్పణ జేసీ। ఆచమనీయునిచ్చీ ॥పూజలు॥

5. సంచితామూలు దృంచే। పంచామృతముతోటి।
మంచిగ ఉదకాస్నానం। గావించి వస్త్రామిచ్చీ ॥పూజలు॥

6. అజ్ఞానమును బాపె। యజ్ఞోపవీతమును
ప్రజ్ఞాచే భూషణముల్। గంధము అర్పించియు॥

7. శతనామ స్మరణాతో। ధూపము దీపామిచ్చీ
నైవేద్యపానీయము। ఫలహారాములు బెట్టితి। ॥పూజలు॥

8. లక్షణ యుతూ నాకూ। అక్షతాలానూ వేసీ।
పత్రము పుష్పాలతో। గురునకు సర్వాంగము। ॥పూజలు॥

9. అంబరతీతూనకూ। తాంబూలములనిచ్చీ।
దండిగ దక్షణాతో। ప్రాదక్షాణము జేసీ। ॥పూజలు॥

10. శ్రీ సత్యారామాయార్యా - పరిపూర్ణా గురూపూజ। ॥పూజలు॥
నిర్భయానందమస్తాన్ నిర్భయముగా జేసే ॥పూజలు॥

సృష్టి యొక్క నిర్మాణ కాలం

ఇది వ్రాసేనాటికి ది.25-08-1994 వరకు ఒక్క అద్భుతము తొంభై ఏడుకోట్ల యిరవైతొమ్మిది లక్షల నలభైతొమ్మిది వేల అరవై ఎనిమిది వర్షములు.

అనగా :- 1,97,29,49,068, ఇది వేద ధర్మం.అనే మాస పత్రికలో 46వ పేజీ నుండి గ్రహించబడినది. దీనిని బట్టి ఈ పుస్తకం ప్రింటు వేసే నాటికి లెక్కపెట్టి వ్రాయవలెను.

భగవద్గీత, 73వ పేజీలో బోధించిన కాలము
భగవద్గీత బోధించిన కాలము -కృష్ణుని వయస్సు

కలియుగము 38 సం॥లకు పూర్వము అనగా ద్వాపర యుగాంతమున

బోధింపబడినది. కనుక కలియుగము యిప్పటికి అంటే 1962వ సం॥ నాటికి 5063 సం॥లములు అయి ఉన్నది. కలియుగముకంటే 2001వ సం॥మునకు 5102 సం॥ములు అయిఉన్నది. కలియుగముకంటే ముందు ద్వాపరయుగముచివరన కలియుగంలో 38 సం॥లు యీ కలియుగం 2001 నాటికి

నాటికి	5102 సం॥
	80
2001 నాటికి మొత్తం	5192 సం॥

గీత బోధించి 2001 నాటికి- 5102 సం॥లు అయిఉన్నది. అప్పుడు కృష్ణుని వయస్సు125 సం॥ 7 నెలల, 8 రోజుల30 ఘడియలు. గీత బోధించుసమయమున కృష్ణుని వయస్సు 87 సం॥లు. (భగవద్గీత 73వ పేజీలోనుండి సేకరించినది.

కలియుగము క్రీస్తు పూర్వము 3102 వసం॥మునుండి ప్రారంభమయి ఉన్నది. ఇది వ్రాసే సం॥నాటికి అంటే 2003 వ సం॥నాటికి

ఇది వ్రాసే సం॥నాటికి అంటే 2003 వ సం॥నాటికి	3102
	2003
ఐదువేల నూటాఅయిదు సంవత్సరములు	5105



సృష్టి యొక్క నిర్ణయం

ఈ సృష్టి ఆదిలో స్వతసిద్ధమై అప్రమాణమై స్వప్రకాశ రహితమై ఉత్త బట్టబయలైన అచల పరిపూర్ణ పరబ్రహ్మమేయుండెను. యిది ఆది మధ్యాంత, రరహితమై అనంతమై అద్వయమై విభజించుటకు వీలులేక జ్ఞాత జ్ఞాన జేయములులేక అంతటా అదే అయి ఉన్నది. ముల్లుపెట్టే సందులేక పరిపూర్ణమై దేశకాలాలుదులేక "**యతో వాచ నివర్తంన్తే అప్రాప్య మనసా నహః**"

పంచతన్మాత్ర రహితమై అవాఙ్మానసమై ఎల్లపుడు ఒక్కతీరుగా యుండి, త్రిపుటని అధిగమించి, ఉండునది ఏదియో అదియే పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణ అచలము అట్టి అచల పరిపూర్ణ పరబ్రహ్మమొక్కటే ఉండుట వలన ఏకమైన తనలో బేధములు, గోచరించు అవకాశములేదు.

మరియు జగత్తు ఎలా ఆవిర్భవించినది? బ్రహ్మమునుండి ఆవిర్భవించినది. అని చెప్పుదువా మరి అదియే నిజమైనచో, తననుండి ప్రత్యేకముగా ఒక వస్తువు కదలి వచ్చినచో, అలా కదలి వచ్చిన వస్తువు పరిమితమైనది. పరిమితమైన వస్తువు బ్రహ్మమునుకూడా పరిమితమొనర్చును.

గాన, బ్రహ్మమునుండి ఏదియు ఆవిర్భవించుటకు వీలులేదు. మరియొక విధముగా బ్రహ్మమే జగత్తుగా పరిణామము చెందినది. అని బావింతుమా ? ఇదికూడా సంభవము కాదు. పాలు పెరుగుగా మారినట్లు బ్రహ్మము. జగత్తుగా పరిణామంచెంది యిట్టి బ్రహ్మ స్వరూపము కోల్పోయి, శూన్యమగును.

అచల పరిపూర్ణ బ్రహ్మమునుండి జగత్తు ఆవిర్భవించుట అసంభవము. బ్రహ్మమే జగత్తుగా పరిమాణము చెందుటఅనేది అనూహ్యము. మరి జగత్ సృష్టి ఎలా ఆవిర్భవించినది? అసలు జగత్తు ఆవిర్భవించనేలేదు. బ్రహ్మము పరిణామము చెందినదీలేదు. బ్రహ్మము నందు జగత్తు ఆరోపించబడినదేకానీ వాస్తవానికి అసలు జగత్తు అనేది లేనేలేదు.

జగత్తుకు కారణము అయిన అధిష్టాన అవ్యక్త చేతనము పరిపూర్ణ పరబ్రహ్మ మునందు రుజ్జువునందు సర్పము ఆరోపించబడినట్లుగా యున్నది. యిదియే మాయ" **ఇదియే మూలములేని గుర్తెరిగే శరీరము** " లేని వస్తువు ఉన్నట్లుగా తెలియుటయే మాయ రజ్జువునుండిపాము ఆవిర్భవించలేదు. రజ్జువుసర్పముగా పరిణామము చెందినదీ లేదు. రజ్జువు రజ్జువుగానే యున్నది. రజ్జువు తెలియని దశలో దానిస్థానములో లేని సర్పము గోచరించినది ఆ లేని సర్పము గోచరించుటయే **మిధ్యలేక మాయ** పరిపూర్ణ పరబ్రహ్మము అనిర్వచనీయమైన అసద్వస్తువు. మాయా చైతన్య అవ్యక్తబ్రహ్మము కూడా

అనిర్వచనీయమే. నిర్వచించవలసి వచ్చినపుడు మనోహక్కులు పనిచేయాలి. కానీ ఆ రెండుకూడా మాయ యొక్క వ్యక్తి స్వరూపములే అను విషయము మరువరాదు. కనుక మాయలో కూర్చొని మాయను ప్రశ్నించలేము.

కార్యస్థితినుండి, కారణ స్థితిని ఊహించలేము. స్థూలము సూక్ష్మమును అవగతమొనర్చుకొనుట బహుకష్టము.


కనుక యీ ప్రపంచసృష్టి మాయనిర్మితమైయున్నది. యిట్టిమాయఅవ్యక్తి మహత్తు మహదాహంకారరూప "ఓం"కారమై "అ" కార " ఉ " కార మకారములుగా, బ్రహ్మ, విష్ణు,శివుడుగా, నాదు, బిందు, కళలుగా సత్తు చిత్తు ఆనందములుగా తమోగుణరజోగుణ, సత్వగుణములు అనే త్రిగుణములు చోటుచేసుకొని ఉన్నది. యీ మాయకు ప్రత్యేకమనుగడలేదు.

గనుక మాయ చైతన్యబ్రహ్మముకూడా అచలపరిపూర్ణ పరబ్రహ్మమునే, ఆశ్రయించుకొనియున్నది. అనిర్వచనీయమైన ఈ మాయకు ఆది తెలియకున్నను అంతమున్నదని మాత్రము చెప్పవచ్చును. అందుకే దీని మూలము హరహరబ్రహేంద్రాదులకైనను, వశముగాక యున్నది. గనుక దీనిని శివరామదీక్షితులవారు "మూలములేని గుర్తెరిగే శరీరం ఏమీలేదు." అన్నారు. అచల పరిపూర్ణ పరబ్రహ్మమువలె మాయనిత్యము కాదు. పరిపూర్ణపరబ్రహ్మమునందు యీమాయ అధిష్టాన అవ్యక్త చేతన అఖండ మాయ ఏవిధముగా బ్రహ్మండ పిండాండమములను ఎలా సృష్టి జేసినదో విచారించుదము.

పరిపూర్ణ పరబ్రహ్మమునందు బ్రహ్మాండ పిండాండ సృష్టి నిర్ణయం



ఆదిలో స్వతసిద్ధమై స్వప్రకాశరహితమై ఆది మధ్యాంత రహితమై అనంతమై అద్వయమై అప్రమాణమై అవాఙ్మానసగోచరమై సర్వకాల సర్వావస్థలయందు సర్వదేశములయందు ములుగ్రుచ్చ సంధిలేక నిండి నిబిడీకృతమై అంతటై అదే అయి యున్న బట్టబయలైన పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచలమొక్కటియే ఉన్నది. దీనినే "ఉత్తది, బట్టబయలు ఏమీలేదు" అన్నారు పెద్దలు.



అట్టి దానిలో దానికి తెలియకుండగనే దాని ప్రమేయం లేకుండగనే మూలము లేకనే సర్వ సత్తాంశ చలనము కలిగిన మాయాశబలిత బ్రహ్మమని అవ్యక్త చేతన అఖండ యెరుక బ్రహ్మము రజ్జువునందు సర్ప భ్రాంతి ఎండమావులయందు జల భ్రాంతి స్థాణువునందు పురుష భ్రాంతి లాగునా లేకనే ఉన్నట్లుగా తోచబడినది. ఇదే అవ్యక్త మహత్తు మహదహంకార పంచ తన్మాత్ర పంచ భూతములుగా బ్రహ్మాండ పిండాండములుగా మార్పుచెంది సర్వ ప్రపంచమును తాను సృష్టి చేసుకొని తాను ప్రపంచంలో ప్రపంచం తనలో విడదీయరానిదిగా ఉండే సర్వ వ్యవహారములు చేయుచున్నది. దీనినే "మూలములేని గుర్తెరిగే శరీరం ఏమీ లేదు." అన్నారు పెద్దలు.

సాంఖ్య విచారణ బ్రహ్మాండ పిండాండ నిర్ణయం

గు॥ కుమారా! చెప్పుచున్నాను. వినుము. ఆత్మానాత్మ విచారణ ద్వారా ఆత్మనిర్ణయమును అనాత్మనిర్ణయమును అనగా కనుపించే బ్రహ్మాండ పిండాండములను విచారించి తెలుసుకొనుట సాంఖ్యవిచారణ అనబడును. ఎట్లనగా ?

శ్లో॥ బ్రహ్మణోరవ్యక్తః, అవ్యక్తాన్, మహత్,
మహతః మహదాంకార, మహదహంకారాత్, పంచతన్మాత్రణి
పంచతన్మా త్రేభ్యో, పంచమహాభూతాని.
పంచమహోభూతేభ్యో, అఖిలంజగత్.

సత్వసిద్ధమై అప్రయాణమై స్వప్రకాశరహితమై ఉత్తబట్టిబయలై కేవల అమలనిర్గుణ, పరిపూర్ణ పరబ్రహ్మయను "పరాకాశ"ము నందు తనంతతానుగాలేని అధ్యారోప అవ్యక్తమునందు" మహత్త"ను హిరణ్మయవర్ణావర్ణములుగల దహరాకాశముకల్గెను. యిట్టి దహరాకాశహిరణ్మయ రూపమహత్తునుండి "మహదహంకారంబను అకార, ఉకార, మకార, శుద్ధ సాత్విక తమోరాజసాంకారములనెడి తత్వాకాశము కల్గెను. యిట్టి తత్వాకాశ సత్వరఃసమోగుణ అకార, ఉకార, మకార, మహదాహంకారమునుండి, పంచతన్మాతృకలను శబ్దస్పర్శ, రూప, రస గంధములనేడు. నిరవయాకాశముకల్గెను. యిట్టి నిరవయాకాశరూపతన్మాతృకల నుండి పంచమహా భూతములు కల్గెను.

యిట్టి స్థితియందు బ్రహ్మాండ పిండాండముల గొల్పించిన విధము, ఎట్లనగా?

ఈశ్వరుని యొక్క పంచ వదనములు

ఈశాన్య ముఖమునందు	"ఆకాశము" పుట్టెను	"పరమాత్మ"
తత్పరుష ముఖమునందు	"వాయువు" పుట్టెను	"జీవాత్మ"
అఘోర ముఖమునందు	"అగ్ని" పుట్టెను	"అగ్నిదేవుడు"
వామదేవ ముఖమునందు	"జలము" పుట్టెను	"చంద్రుడు"
సద్యోజాత ముఖమునందు	"పృధ్వి" పుట్టెను	"సూర్యుడు"

ఇవి పరమేశ్వరుని పంచవదనములందరు యిట్టి బ్రహ్మాండము నందు భూతములలెట్లు కలిగిన వనగా?

1. బ్రహ్మాండమునందు	ఆకాశము పుట్టెను.
2. ఆకాశమునందు	వాయువు పుట్టెను.
3. వాయువునందు	అగ్ని పుట్టెను.
4. అగ్నియందు	జలము పుట్టెను.
5. జలమునందు	పృధ్వి పుట్టెను.
6. పృధ్వియందు	ఔషదులుద్భవించెను.

ఇంకనూ,

సూర్యచంద్రులున్నూ, - అష్టదిక్పాలకులున్నూ
దేవేంద్రాదిదేవతలున్నూ - సప్తమహాఋషులున్నూ
సప్త పర్వతములున్నూ - సప్త సముద్రములున్నూ
360 ఔషధులున్నూ - ఎనబదినాలుగు లక్షల జీవులున్నూ
నవగ్రహరాసి తారా ప్రదాదులును, ఉద్భవించినవి.

శరీర నిర్ణయము

ఇట్టి స్థితియందు శరీర మెట్లుఉద్భవించినదనగా ! వృద్ధి చెందుచున్నదనగా పృధ్వి యందు ధాన్యంబు పుట్టి ఆధ్యాన్యముమనుషులకు అన్నంబై, అన్నం భక్ష్య, బోజ్య పక్వాన్నంబై పంచమహావధార్వంబై, షడ్రుపోపాదుల నను భవించుచుండ అష్టసుశ్లేష మూత్ర శుక్ల పురీషాదుల సారంబైసుందరాంగియందు పడిన అన్నరసము వలన రుధిరమేర్పడి,

రుధిరంబువల్ల -	**మాంసమేర్పడును.**
మాంసంబు వల్ల -	**మోదంబుకల్గి**
మోదంబువల్ల -	**శల్యములేర్పడి**
శల్యరబుల వల్ల-	**మధ్యంబు కల్గి**
మధ్యంబు వల్ల -	**శుక్లమేర్పడి**
శుక్లంబువల్ల -	**సంయోగంబు కలిగెను.**

ఈ విధముగా స్త్రీ పురుష సంయోగము వలన శుక్లశోణితంబులు మిశ్రమంబై, రెండూ కలసి పెరుగు, చింతపండు కూడినట్లు తదుపరి ఒక రాత్రికి స్కలితంబై అయిదవ రాత్రికి, మలినంబై, ఏడవరాత్రికి, వసవసలై, ఎనిమిదవ రాత్రికి గుడగుడలై పదియవ రాత్రికి అండంబై. స్త్రీ గర్భమునందు ఏర్పడును. యిట్టి స్త్రీ గర్భమునందు పిండమెట్లేర్పడుననగా ?

ప్రథమ మాసమున	**శిరస్సు ఏర్పడును.**
ద్వితీయ మాసమున	**బాహులేర్పడును.**
తృతీయమాసమున	**ఉదరమేర్పడును.**
చాతుర్మాసమున	**సర్వాంగములేర్పడును.**
అయిదవ మాసమున	**రోమములేర్పడును.**
ఆరవ మాసమున	**శల్యమునేర్పడును.**
ఏడవ మాసమున	**జీవుడు సంపూర్ణుడై ఉండును.**
ఎనిమిదవ మాసమున	**స్థూల శరీరుడై జన్మస్తానమున తిరుగుచుండును.**
తొమ్మిదవ మాసమున	**తనయొక్క జన్మస్థావరం బెరిగి బయటకు వెడలిబడును.**

ఇట్లు జన్మించి పెరిగి పెద్ద వాడగును. పెద్దవాడైన జీవుని స్థూల శరీరము క్రింద తెల్పిన యింద్రియ పదార్థములతో నింపబడును.

జీవుని స్థూల శరీర భాగములు

8 జానలు పొడవు, **4** జానల వెడల్పు **33**కోట్ల రోమములు, **72** వేల నాళ్ళు **66** ఎముకలు **92** కీళ్ళు **33** మూరల ప్రేగు, **1** శేరు గుండె **4** శేరుల రక్తం, **5** మణుగుల మాంసము **1** సోలెడుపైత్యము, **1/2** సోలెడు శ్లేషము **100** మర్మంబులు, **108** నాడీ చక్రములు, **5** పంచేంద్రియములు, **5** కర్మేంద్రియాలు **10** వాయువులు **15** చలన వాయువులు, **9** రంధ్రములు, **32** దంతములు, **8** సంగమములు, మొదలుగునవి.

వీటన్నింటితో జీవుని యొక్క స్థూలశరీరము నింపబడును.

84 లక్షల జీవుల నిర్ణయం

శ్లో॥ స్థావరోలక్షవింశత్య జలజోనవలక్షకం క్రిమేణారుసంఖ్యాశ్చ
చతుర్ లక్ష మానుషః త్రిలక్ష గవానంచ పక్షి జాం దశలక్షకం.

స్థావరములు	2000000
జలచరములు	900000
క్రిమికీటకములు	1100000
మనుష్య బేధములు	400000
గోవులు మృగజాతి, పిండజములు	3000000
పక్షివర్ణములు	1000000
మొత్తం	84,00,000

సర్వాంగ లక్షణము

శ్లో॥ ప్రథమ తారకం చైవ -	"**ఆకాశం**"	"న"	"0"
ద్వితీయం దండముచ్యతే -	"**వాయువు**"	"మ"	"-"
తృతీయాంకుండలాకారం -	"**అగ్ని**"	"శి"	"ర"
చతుర్థం అర్ధచంద్రుకం -	"**జలము**"	"వా"	"◡"
పంచమం బిందుసంయుక్తం-	"**పృధ్వి**"	"య"	"."
ఓమితి జ్యోతి రూపకం -	"**పరంజ్యోతి**"	"."	"ౕ"

శ్లో॥ ఓంకారం వదనాదేవి. ముఖము.
వాయుకారం - భుజద్వయం. భుజములు
శికారోదేహ మధ్యశ్యాత్ - గర్భము.
నయకారో పదద్వయం - రెండుపాదములు.

శ్లో॥ "**ఓం**" కారపంచభూతాత్మ- పంచభూతములు (పంచాక్షరి)
"**న**" కారంచ దశేంద్రియం- విషయేంద్రియ కర్మేంద్రి-10
"**మ**" కారం మనస్వానం- మనస్సు
"**శి**" కారం బుద్ధి నాయకం- బుద్ధి.
"**వా**"కారం దశవాయువః- దశవిధవాయువులు
"**య**" కారం త్రి గుణం బవేత్- మూడుగుణములు

ఇట్టి ఓంకారమునందే సమస్త బ్రహ్మండము - సకల వేద వేదాంత, వేదాంగ పంచభూతములు పుట్టినవి.

ప్రశ్న:- ఇట్టిఓంకార పంచాక్షరీ మంత్రము ప్రణవయుక్తము కాని యెడల మంత్రముకాదా?

జ:- కాదు పంచాక్షరీ అనగా శరీరేంద్రియ నిర్ణయము. అని యెరుగవలెను.

ప్రశ్న:- ప్రణవమేమంత్రమైన యెడల తక్కిన పంచాక్షరము లెందుకు ?

జ॥. పంచాక్షరస్వరూపమైన దేహేంద్రియములతో కూడుకొని ప్రణవముండుట చేత

దేహేంద్రియములు చలించుచున్నవి. కాన యింద్రియములవిడచి, ప్రణవము. ప్రణవమును, విడిచి దేహేంద్రియములులేవు. రెండూ ఒక్కటే.

ప్రశ్న:- మంత్రార్థము మంత్రసారము మంత్ర గోప్యము మంత్రైక్యము అనగానేమి ?

జ॥.1. సకల చరాచర ప్రపంచము ఏ శక్తిచేత ప్రకాశింపబడుచున్నదో, దేనియాధారము చేత యీ బ్రహ్మండ పిండాండములు, మనగలుగుచున్నవో అదియే మంత్రము. (అనగా ప్రణవము ఓంకారము.)

2. **మంత్రార్థము అనగా:-** ప్రపంచమే తానై, తానే ప్రపంచమై, ప్రపంచమునకు సాక్షియైయుండు సచ్చిదానంద స్వరూపము.


3. **మంత్రసారము అనగా:-** గురుముఖాతా, ఆత్మానాత్మ విచారణ నెరిగి అందుద్భవించు బ్రహ్మమునందు ఆనందించుట.

4. **మంత్రగోప్యము అనగా:-** ఇతరులు దీనిని వినినను, చదివినను, పొందుటకు వీలుకాక యున్నది. అట్టి మంత్రగోప్యమును, గురువును చేరి గురుముఖతా మాత్రమే తెలియబడును.

5. **మంత్రైక్యము అనగా:-** సచ్చిదానంద స్వరూపమగు పరమాత్మయేతానని, దేహదిదృశ్య ప్రపంచ జీవగుణములు వీడుట కనుక ఆకాశాదిక భూతంబులు, పంచాక్షరములగు నమశివాయః యను మంత్రమాయెను.

ఎట్లనగా అకార, ఉకార, మకారములుగా యున్న ఓంకారమే సమస్త ప్రపంచమునందు ప్రణవరూపమాయెను. కనుక ప్రణవము మినహా, పంచభూతములులేవు. అందుచేత పంచాక్షరీ మంత్రమును. ప్రణవమని, గాయత్రి యనిసోహంమని అజపమని, తారకమని యనబడును. కనుక ఓంకారములోని కళయే తానైన పరబ్రహ్మము ఖ్యాతీరుగ, ఓంమిత్యేకాక్షరం బ్రహ్మస్వరూపముగా యుండబడినది. యిది అవ్యక్త అధిష్టాన అఖండచేతన బ్రహ్మయే ఈ అధిష్టాన చేతన బ్రహ్మము అచల పరిపూర్ణ సద్గురుముఖతావిచారించితే లేనిదాయెను. ఆత్మానాత్మలుగా ప్రపంచపరమాత్మలుగా యెరుకమరుపులుగా ఉన్నయియెరుకను సమూలాగ్రముగా విచారించిన వారికి ఓంకారప్రణవప్రపంచము బ్రాంతి యేనను నిశ్చయము కల్గును. కనుకనే ఓంకార ప్రణవ పంచాక్షరముల విచారించవలసి వచ్చినది. దీనియందు భ్రాంతిలేకుండా చేయగలందులకు , విచారించితిమి యిదియే బ్రాంతి భ్రాంతి లేకుండటే జన్మరహితము అని అచలగురుసాంప్రదాయ ప్రభోదయెక్క శాసనము.

విరాట్ విశ్వరూపము - బ్రహ్మాండ పంచీకరణ పటము



మహాకాశం	దహరాకాశం	తత్వాకాశం	నిరవయాకాశం	భూతాకాశం		
అవ్యక్తము	మహత్తు	మహదాహంకారం	పంచ తన్మాత్రకలు	పంచ భూతములు	అనాత్మ	పంచ స్తబకములు
దేవతలు	బీజములు	శక్తులు	తన్మాత్రకలు	భూతములు	సృష్టి	
సదాశివుడు	"అం" బీజము	పరా శక్తి	శబ్ద తన్మాత్రక	ఆకాశ భూతం	ఆకర్షింప జేయుచున్నాడు.	ఆకాశ భూత స్తబకమందురు
ఈశ్వరుడు	"యం" బీజము	ఆది శక్తి	స్పర్శ తన్మాత్రక	వాయు భూతం	జీవులను విస్తీర్ణింప జేయుచున్నాడు.	వాయు భూత స్తబకమందురు.
రుద్రుడు	"రం" బీజము	జ్ఞానా శక్తి	రూప తన్మాత్రక	అగ్ని భూతం	రూపములనిచ్చి మార్పు జేయుచున్నాడు	అగ్ని భూత స్తబకమందురు.
విష్ణువు	"వం" బీజము	ఇచ్ఛా శక్తి	రస తన్మాత్రక	జల భూతం	సర్వ జీవులను పోషించుచున్నాడు	జల భూత స్తబకమందురు.
బ్రహ్మ	"లం" బీజము	క్రియా శక్తి	గంధ తన్మాత్రక	పృథ్వీ భూతం	సర్వమును సృష్టిజేయుచున్నాడు	పృథ్వీ భూత స్తబకమందురు.
"100"	"95"	"90"	"85"	"30"		
క్షేత్రజ్ఞులు	విత్తనములు	పరికరములు	ఎరువులు	క్షేత్రములు		
ప్రత్యగాత్మ	ప్రాణము	'జీవుడు	ఇంద్రియములు	స్థూల శరీరం		
అర్ధ మాత్రుక	"మ" కార	"ఉ" కార		"అ" కార	ప్రణవపాద చతుష్టయం	
ప్రత్యగాత్మ	ప్రాజ్ఞ	తైజస		విశ్వ	ఆత్మపాద చతుష్టయం	
పరమాత్మ	అవ్యాకృత	హిరణ్యగర్భుడు		విరాట్టు	బ్రహ్మ పాద చతుష్టయం	
మహాకారణం	కారణము	సూక్ష్మము		స్థూలము		
తుర్యము	సుషుప్తి	స్వప్నము		జాగ్రత		

ఇది బ్రహ్మాండమునందు అఖండ యెరుక (ఈశ్వరుని) యొక్క వ్యవహార నిర్ణయం

బ్రహ్మాండ పంచభూతముల నిర్ణయం

పంచ భూతములు	ఆకారములు	వర్ణములు	గుణములు	ధర్మములు	కర్మములు
ఆకాశ భూతము	వర్తులాకారం	సునీల వర్ణము	శబ్ద గుణము	బయలై ఉండుట	అవకాశ మిచ్చుట
వాయు భూతము	షట్కోణాకారం	ధూమ్ర వర్ణము	స్పర్శ గుణము	చలించుట	విస్తరింప జేయుట
అగ్ని భూతము	త్రికోణాకారం	అసేతు వర్ణము	రూప గుణము	వెలుగుట	కాల్చుట
జల భూతము	అర్ధచంద్రాకారం	శుభ్ర వర్ణము	రస గుణము	తడుపుట	పోషించుట
పృథ్వి భూతము	చతుష్కోణాకారం	రక్త వర్ణము	గంధ గుణము	కఠినత్వము	పుట్టించుట
"ఆత్మ"	సర్వాకారం	పాటలీ వర్ణము		సర్వ సత్తాంశము	

1) పంచభూతముల వలన స్థూల శరీరమాయెను.
2) పంచ తన్మాత్రకల వలన ఇంద్రియములాయెను
3) పంచ శక్తుల వలన జీవుడాయెను.
4) పంచ బీజముల వలన ప్రాణమాయెను
5) పంచ అధిష్టాన దేవతలవలన ప్రత్యగాత్మాయెను.

పంచభూతముల వలన కలిగిన స్థూల శరీర నిర్ణయం

అవకాశాంశ (ఆ) స్వరూపంబగు ఆకాశభూతము రెండుభాగములై సగ భాగము తన నిజాంశము నందు జేరి	**శోకము** (ఆ) శోకము కల్గినపుడు శరీరము శూన్యమ గును ఆకాశం శూన్యత్వంగనుక .	**కామము** (వా) అవకాశాంశ ఆకాశం రెండవ భాగము నాల్గై అందొక భాగము వాయువున కలసి "కామ" ఆకాశం శూన్యత్వం వాయువు చలనత్వం రెండున్నవి.	**క్రోధము** (అ) అవకాశాంశ ఆకాశం రెండవ భాగములగ్నిలో చేరి "క్రోధము" ఆకాశ శూన్యత్వం అగ్ని దహించు శక్తి రెండున్నవి.	**మోహము** (జ) అవకాశాంశ ఆకాశం మూడవ భాగం జలములో కలసి "మోహ" ఆకాశ శూన్యత్వము జలము యొక్క ప్రసరణ శక్తి రెండున్నవి.	**భయము** (పృ) అవకాశాంశ ఆకాశం నాలుగవ భాగం పృథ్విలో కలసి "భయ" ఆకాశ శూన్యత్వం పృథ్వి జడత్వం రెండున్నవి.
చలనాంశ (వా) స్వరూపంబగు వాయు భూతము రెండుభాగములై సగ భాగము తన నిజాంశము నందు జేరి "పరుగుట."	**(దాటుట)** (ఆ) చలనాంశ వాయువు రెండవ భాగము నాలుగై అందొక భాగము ఆకాశము పకేగి దాటుట వాయువు చలనాంశం ఆకాశ శూన్యత్వం .	**పరుగుట** (వా) చలనాంశ స్వరూపం వాయువు తనలో తాను చేరి పరుగుట స్వభావము కలదిగాన	**తిరుగుట** (అ) చలనాంశ వాయువు రెండవ భాగం అగ్నిలో కలసి "తిరుగు" వాయువు శూన్యత్వం అగ్ని ఎండించు స్వభావం రెండున్నవి.	**చలనము** (జ) చలనాంశ వాయువు మూడవభాగం జలమున కలసి "చలనము" వాయువు యొక్క శూన్యత్వం జలము యొక్క చలనత్వం రెండున్నవి.	**సంకోచం** (పృ) చలనాంశ వాయువు నల్గవ భాగం పృథ్విలో జేరి "సంకోచం" వాయువు చలనత్వం పృథ్వి సంకోచత్వం రెండున్నవి.
తేజోఅంశ (అ) తేజోఅంశ స్వరూపంబగు అగ్ని రెండు భాగములై అందొక బాగము తనయందు జేరి ఆకలి అయెను	**నిద్ర** (ఆ) తేజోఅంశమగు అగ్ని రెండ వ భాగం నాల్గై అందొక భాగం ఆకాశమున జేరి "నిద్ర" అగ్ని దహనశక్తి ఆకాశ శూన్యత్వము రెండున్నవి.	**దప్పిక** (వా) తేజోఅంశమగు అగ్ని రెండవ భాగం వాయువులో చేరి దప్పిక అగ్ని దహించు శక్తి వాయువు ఎండించు శక్తి రెండున్నవి	**ఆకలి** (అ) తేజోఅంశమగు అగ్ని రెండు భాగములై అందొకబాగం తనయందే జేరి ఆకలి అగ్నికి భస్మ శక్తి దీనియందు ఒక్కభూతము ఉన్నది.	**సంగమము** (జ) తేజోఅంశమగు అగ్ని మూడవభాగం ద్రవాంశ జలమువజేరి సంగమం తేజోఅంశము యొక్క వేడి జలము యొక్క చలనం రెండున్నవి	**ఆలస్యం** (పృ) తేజోఅంశమగు అగ్ని నాలుగవ భాగం పృథ్విలో కలిసి ఆలస్యం. సోమరితనము కల్గినపుడు పృథ్వికూడా శరీరము జడముగనుక
ద్రవాంశ (జ) స్వరూపంబగు జల భూతము రెండు భాగములై అందొక భాగము తన యందు జేరి "శుక్లము" అయ్యెను.	**చొల్లు** (ఉష్మి) (ఆ) ద్రవాంశ మగు జలము రెండవభాగం నాలుగై అందొకభాగం ఆకాశమున కలసిఉష్మి ఉష్మి ఉచ్చనీచ స్వభావం ఆకాశం కూడా ఉచ్చనీచ స్వభావము గనుక.	**చెమట** (వా) ద్రవాంశ స్వరూపమగు జలము రెండవభాగం వాయువులో చేరి చెమట. ఇది శ్రమవలన కల్గును. వాయువు శ్రమ వ్యసన స్వభావం గాన.	**మూత్రం** (అ) ద్రవాఅంశమగు జలం అగ్నిలో కలసి మూత్రం ఇది ఉష్ణముగా ఉండును. అగ్ని ఉష్ణస్వభావం కనుక.	**శుక్లము** (జ) ఇది ద్రవము. జలము కూడా ద్రవాంశముగాన శుక్లమాయెను.	**రక్తము** (పృ) ద్రవాంశమగు జలము నాలుగవభాగం కఠినాంశ పృథ్విలోజేరి రక్తం పృథ్వి రక్తవర్ణముగాన ద్రవాంశము జలము గనుక.
కఠినాంశ (పృ) స్వరూపంబగు పృథ్వి భూతము రెండు భాగములై అందొక భాగము తన యందు జేరి "అస్తులు" అయెను.	**నఖరోమాలు** (ఆ) కఠినాంశమగు పృథ్విరెండవభాగం నాలుగు భాగాలై అందొక భాగం ఆకాశమున కలసి నఖరోమములు గోళ్ళు కత్తిరించిన బాధలేదు.ఆకాశం శూన్యత్వం కనుక.	**చర్మం** (వా) కఠినాంశ పృథ్వి రెండవ భాగం వాయువులో కలసి శీతోష్ణాది స్పర్శయెరుగు చర్మము వాయువు స్పర్శగుణం కలదిగనుక.	**నరములు** (అ) కఠినాంశ పృథ్వి మూడవభాగం అగ్నిలోజేరి నరములు నరముల వలన తాపపరీక్ష తెలియును. అగ్నితపనశక్తి స్వభావంకలది గాన.	**మాంసం** (జ) కఠినాంశమగు పృథ్వి నాల్గవ భాగం ద్రవాంశ జలములో కల్గి మాంసము మాంసము తడిగా, గట్టిగా ఉండునది కనుక.	**అస్తులు** (పృ) పృథ్వి కఠినాంశము కనుక తన నిజాంశములో కలసి అస్తులు అయ్యెను.

పంచ తన్మాత్ృకల వలన కల్గిన ఇంద్రియములు

ఆకాశం	వాయువు	అగ్ని	జలము	పృథ్వి
జ్ఞాత కూటస్థుడు భ్రూమధ్యం ఎరుగుట	**సమానం** జయుడు నాభి పచనం	**శోత్రం** దిక్కులు చెవులు శబ్దము	**శబ్దము** సదాశివుడు చెవులు ధ్వని	**వాక్కు** అగ్ని నోరు వచించుట
మనస్సు చంద్రుడు కంఠము సంకల్పం	**వ్యానము** విశ్వయోని సర్వాంగం స్పర్శ నెరుగుట	**త్వక్కు** వాయువు చర్మము తాకుట	**స్పర్శ** ఈశ్వరుడు చర్మము స్పర్శ	**పాణి** ఇంద్రుడు చేతులు దానం
బుద్ధి బృహస్పతి ముఖము నిశ్చయించుట	**ఉదానం** అజుడు కంఠము పలికించుట	**చక్షువు** సూర్యుడు కన్నులు రూపం	**రూపం** రుద్రుడు కన్ను వర్ణన	**పాదం** విష్ణువు కాళ్ళు గమనం
చిత్తము క్షేత్రజ్ఞుడు నాభిస్థానం చింతనజేయుట	**ప్రాణము** విశిష్టుడు హృదయము ఉచ్ఛ్వాసనిశ్వాస	**జిహ్వ** వరుణుడు నాలుక రసం	**రసం** విష్ణువు నాలుక రుచి	**గుహ్యం** బ్రహ్మ లింగం ఆనందం
అహంకారం రుద్రుడు హృదయము అభిమానించు	**అపానం** విశ్వకర్త గుదము విసర్జించుట	**ఘ్రాణము** అశ్వనీదేవతలు ముక్కు వాసన	**గంధం** బ్రహ్మ ముక్కులు వాసన	**గుదం** మృత్యువు పాయువు విసర్జించు

పిండాండమందు జీవుని జాగ్రతావస్థ యొక్క వ్యవహార నిర్ణయము

పంచశక్తుల వలన జీవ నిర్ణయం

పంచభూతములు **5** పంచభూతముల వలన ఏర్పడిన యింద్రియములు **25** పంచతన్మాత్రుకలు **5** పంచతన్మాత్రుకల వలన కల్గిన యింద్రియములు**25** యింద్రియాది దేవతలు25 పంచ శక్తుల చేతనము5 **మొత్తం 90.**

యీ పంచ శక్తులుచేతనము యొక్క చేరికకే వ్యాపకచే తనముగల "జీవుడు" ఆయెను.

పంచ బీజముల వలన ప్రాణ నిర్ణయం

పంచభూతములు **5** పంచభూతముల వలన ఏర్పడిన యింద్రియములు **25** పంచతన్మాత్రుకలు5 తన్మాత్రుకల వలన కల్గిన యింద్రియములు **25** యింద్రియాది దేవతలు25 పంచ శక్తుల చేతనము5 పంచ బీజముల చలనాంశములయొక్క చేరికకే చలనస్వరూపుడైన "ప్రాణము"**మొత్తం 90**

పంచ అధిష్టాన దేవతల వలన ప్రత్యగాత్మ నిర్ణయం

పంచభూతములు**5** పంచభూతముల వలన ఏర్పడిన యింద్రియములు **25** పంచతన్మాత్రుకలు **5** పంచతన్మాత్రుకల వలన కల్గిన యింద్రియములు**25** యింద్రియాది దేవతలు25 పంచ శక్తుల యొక్క చేతనము **5** పంచబీజముల యొక్క చలనాంశములు5 పంచ అధిష్టాన దేవతల యొక్క, ప్రకాశముయొక్క**5** చేరికకే సర్వ సత్తాంశమైన స్వప్రకాశమైన **100** "**ప్రత్యగాత్మ**" మనే పదార్ధమాయెను.

జీవుని స్వప్నావస్త యొక్క వ్యవహార, నిర్ణయము

ప్రాణేంద్రియములు-**5**, జ్ఞానేంద్రియములు **5** కర్మేంద్రియములు **5**, మనోబుద్దులు **2**, యీ మొత్తము **17** తత్వముములుజేరి సూక్ష్మశరీరము కేవలము ప్రాణమనుంబుల సమ్మేళనముచే సూక్ష్మశరీరముగా నేర్పడుచున్నది. యిట్లు సూక్ష్మ శరీర లింగశరీరమందు ప్రాణమనంబులు కామ పద్దతి ద్వారా సంకల్ప వికల్పములు. జీవుడు యధేచ్ఛగా నెరవేర్చు కొనగలుగుచున్నాడు. దీనికే తైజసుడని,

స్వప్నకల్పితుడని వ్యవహరింతురు. స్థూల శరీరము, శయ్యపై పరుండియుండగా, యింద్రియములు, జీవుడు, ప్రాణము, ప్రత్యగాత్మ యీనాలుగు కూడి జరుపునట్టి వ్యవహారమును స్వప్నావస్తయని, యందురు. దీనికిస్తానము కంఠము.

జీవుని సుషుప్తావస్థ యొక్క వ్యవహార నిర్ణయం

యింద్రియములు జీవుడు సూక్ష్మశరీరమందుండగా ప్రాణము, ప్రత్యగాత్మ యీ రెండూ జరుపునట్టి వ్యవహారమును కారణ శరీరమందురు. యిట్టి కారణ శరీరమందున్న ప్రత్యగాత్మను ప్రాజ్ఞుడనియు, పారమార్ధికుడనియు చెప్పబడుచున్నాడు. యిట ప్రాణప్రత్యగాత్మలు జరుపు నట్టిస్థితికి సుషుప్తావస్థయందురు. దీనికి స్థానము హృదయము.

జీవుని యొక్క తుర్యావస్త యొక్క వ్యవహార నిర్ణయం

ప్రాణము ప్రత్యగాత్మ యందు ఐక్యముగా యుండి, ప్రత్యగాత్మగాయుండి, సకలమును, మరచి కారణరూపుడై బీజరూపుడై అణుస్వరూపంబున సర్వబాహ్యసంకల్పములను వదిలి, నేను బ్రహ్మమే, బ్రహ్మయే నేను అను సంకల్పమాత్రుడైయుండి, ఉండుట వలన, యీతనిని మహాకారణ శరీరమని ప్రత్యగాత్మయని వ్యవహరింతురు. యిట్టి స్థితికే తుర్యావస్త యందురు. దీనికి స్థానము సహస్రారము.

కావున జాగ్రత్త స్వప్న సుషుప్తి తుర్యావస్తలు స్థూల-సూక్ష్మ కారణ మహాకారణ శరీరాదులు విశ్వతైజస- ప్రాజ్ఞ ప్రత్యగాత్మలుగా యుండబడినది. దీనినే అవ్యక్తచేతనబ్రహ్మము ఆత్మయందురు. యిదియే యెరుక స్వరరూపమైతే తుర్యావస్తయందు రహితమైనదా యంటే లేదు. ఎందుచేతనంటే యిది అట్టి స్తితియందు నేనేవున్నాను. అను మహాంకారము కల్గి సృష్టికి నేను వ్యతిరేకినైఉన్నాను. సృష్టియావత్తు లేనేలేదు. అను వికార పైత్యముగా పిండాండమునందు ఖండస్వరూపముగా ఉన్నది. యిట్టి ఖండాఖండములుగా యున్న యీ అవ్యక్తిచేత్యన్య, అఖండయెరుక అచలపరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణాస్తియందు నిలచి విచారించితే యండమావులవలే కుందేటి కొమ్మువలె స్వప్న రాజ్యమువలె లేకనే ఉన్నట్లుగా తోచుచున్నది. యిది అసలు పుట్టనేలేదు.

పుట్టినదంటే అబద్ధమే నీకున్న సంకల్ప వికారభ్రాంతి పుట్టినట్లుగా తోచుచున్నది. అచలపరిపూర్ణ సద్గురుకృపచేత యీమూలములేని, గుర్తెరిగే శరీరము అనే గురుతు విడచిచూస్తే, పట్టి విడుపులు లేని పరిపూర్ణ పరబ్రహ్మమే స్వతఃసిద్ధమై యున్నది. ఈ యెరుక యొక్క వ్యవహారము బ్రహ్మండ పిండాండములయందు నాలుగు అవస్తలయందు నాలుగు శరీరముల యందు ఎలా వ్యవహరించుతున్నదో, తెలుసుకునేగలందులకు యీవిచారణ చేయవలసి వచ్చినది. అప్పుడు యెరుక వ్యవహారము తెలిసికొని యిట్టి యెరుక పరిపూర్ణములో లేకనేతోచినది అని దాని యందు భ్రాంతి వదిలించుకొని , జనన మరణములులేని పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణస్తితి, పొందుటకు ప్రయత్నము చేయవలెను.

పంచవిధ నివృత్తి శుద్ధి మార్గము

1. శరీర శుద్ధి, న్యాయార్థిత షడషోపేతమైన ఆహారమువలన మరియు స్వస్తికాసనము వలన కల్గును.
2. యింద్రియ శుద్ధి- తారకాయోగ విచారణములన కల్గును.
3. జీవశుద్ధి - సాంఖ్యవిచారణ వలన కలుగును.
4. ప్రాణశుద్ధి - అమనస్క విచారణ వలన కల్గును.
5. ఆత్మశుద్ధి - ఆత్మానాత్మ విచారణమున కలుగును.

పంచ కోశముల నిర్ణయము

1) అన్నమయకోశము
2) ప్రాణమయకోశము
3)మనో యమకోశము
4) విజ్ఞానమయ కోశము
5) ఆనందమయ

అను యీ అయిదు కోశములను, పంచకోశములందురు.

పంచభూతములు లయించు నిర్ణయం

పృధ్వి పైనున్న సకల చరాచర జీవరాసులు మొత్తం ప్రళయ కాలమునందు పృధ్వినందు లయించును. పృధ్వి జలమునందు లయించును. (మట్టిపెళ్ళ

మాదిరిగా) జలము అగ్నియందు లయించును (కాలిన ఇనుముపై నీరు పోసిన విధముగా) అగ్ని వాయువునందు లయించును. (వేంఘంములలో పొగపోయినట్లుగా) ఆకాశము నిరవయాకాశమునందు లయించును. నిరవయాకాశము తత్వాకాశమందు లయించును. తత్వాకాశము దహరాకాశమునందు లయించును. దహరాకాశము అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మమైన మహాకాశమునందు లయించును. ఇట్టి మహాకాశ అధిష్టాన అఖండచేతన పరమాత్మ దేనియందును లయించదు. ఇది పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరాకాశములో ఉండి నిర్గుణముగా తనయందు తానే వృక్షము బీజమునందు ఇమిడియున్నట్లుగా. ఆత్మచేతనము సమస్తమును తనయందు ఇమిడ్చుకొని సూక్ష్మాతిసూక్ష్మయమును మరలా పరిణామ దశయందు జగత్తుగా మారిపోవుచున్నది. ఈ లాగున చర్వితా ఛర్వణముగా పుట్టుచూ గిట్టుచూ రాకడపోకడ కల్గియున్నది. ఈ రాకడపోకడ కలిగిన మాయయెరుకను విచారించి దానియందు తగుల్కొనక రాకడ పోకడలేని అచలపరిపూర్ణ పరబాహ్యమునందు స్థితి గల్గియుండవలెను. సూర్యుడు ఉదయిస్తే చీకటి పోయినట్లుగా సర్వభ్రమాత్మకమైన అఖండ సచ్చిదానంద మాయయెరుక నశించిపోవును. (శిఖా కర్పూరవత్) ఇదే జననమరణ భ్రాంతిరహిత అచలప్రబోధ నిర్ణయ శాసనము. జీవాత్మ, ప్రత్యగాత్మ, సూత్రాత్మ, పరమాత్మలు అనే వార్త పుట్టనేలేదు. పిండబ్రహ్మాండములుగా విస్తరించి వ్యవహరించుచున్న ఈ మాయ యెరుక పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలును అసలు తోచనేలేదు. ఇదే ధృఢము.

ప్రశ్న:- అన్నమయ కోశము అని దేని నందురు ?

జ॥. అన్నరసంబు వలన పుట్టి అన్నరసంబువలన పెరుగుచున్నది. యిది పుట్టుట, చచ్చుట అనే మార్పు కల్గి ఉన్నది. అది స్థూల శరీరము, పంచబౌతికమైనది. చర్మము మాంసము, రక్తము, శల్యములతో కూడి పాదములు, తొడలు, రొమ్ములు, భుజములు, వీపు, శరీరము, మొదలగు అవయవములతో, ఉపాంగములతో, కూడియున్నది. యిది స్వంతముగా మనుగడను సాగించనులేదు. మానవుని సూక్ష్మకోశములచేత యిది నడిపించబడుచున్నది.తనకు తానుగా చరియంచలేదు. నేను నాది అనే ప్రసిద్ధి కల్గి మోహాత్మకమై యున్నది. దీనికి జనన మరణములు ఉన్నవి కాన యిది ఆత్మకాదు. కనుక అన్నమయకోశమైన స్థూలశరీరము నీవు విడనాడుట వలన నీకీ సత్యము

తెలియదు. దేహముతో నీకున్న సంబందమును గుర్తించితే చాలు స్వప్నము లోని నీ దేహముతో నీకేమాత్రము సంబందమున్నదో దేహముతో కదా నీకు అలాంటి సంబంధమే యుండాలి. కనుక అన్నయమకోశమునకు వేరై ఉన్న ఆత్మవేనీవని అన్నయమకొశమునేను కాదని, విచారణ చేసి ఆత్మవైయుండవలెను.

ప్రశ్న:- ప్రాణమయ కోశమనగానేమి ?

జ॥ కర్మేంద్రియములు ప్రాణేంద్రియములు కలిసి ప్రాణమాయకోశము అనబడును. అన్నమయకోశము నాశ్రయించుకొని , ప్రాణమయకొశము చరించును, దీనికి ఆకలిదప్పికలున్నవి. ఉచ్వాస నిశ్వాసములు జరుపుచుండును. యిది తనను ఇతరులనుగానీ తెలుసుకోలేదు. కొన్ని రోజులు అన్న పానీయములు లేకపోతే ప్రాణముపోతుంది. యీ ప్రాణముజడము చైతన్యవంతమైన ఆత్మ విలక్షణముగాయున్నందున యిది ఆత్మకాదు.

3.ప్రశ్న:- మనోమయ కోశముఅనగానేమి ?

జ॥. పంచజ్ఞానేంద్రియములతో కూడిన మనస్సు మనోమయ కోశమనబడును. జ్ఞానేంద్రియములతో కూడి జ్ఞానమునుపొందును యీ మనోమయకొశము, ద్వైతప్రపంచమును సృష్టించును. గాలిమేఘములను ఆకాశమున సృష్టించి,సూర్య ప్రకాశమును కనబడకుండా చేయునట్లు మనస్సు కూడా హృదయాకాశమున అజ్ఞానమేఘమును సృష్టించి, ఆత్మ ప్రకాశమును మరుగున పరచును అదే మనస్సు అజ్ఞానమును అంతరింపజేనుకొని ఆత్మను తెలియువరచును. యీ మనోమయకోశమునకు జ్ఞానేంద్రియాము లనే అయిదు ద్వారములుకలవు. యీ మనోమయముజ్ఞానేంద్రియ ద్వారములందు ఎలావ్యవహారము జేయుచున్నాదో విచారించుదాము.

1) <u>తూర్పు దిశయందు ద్వారము</u> :- యిది నేత్రము వరకుండును యీ ద్వారమున మనస్సు నేత్రేంద్రియరూపము న పరిణమించి లోకవ్యవహారముల కొరకు రూప నిర్మాణములోనర్చుచుండును. పరలోక ప్రాప్తి కొరకు బ్రహ్మ ప్రకాశమును నిష్టతో నుపాసించుచుండను.

2.దక్షిణ దిశయందు ద్వారము:- యిది శ్రోత్రము వరకుండును యీ ద్వారము నుండి మనస్సు శోత్రేంద్రియ రూపమున పరిణమించి, లోకవ్యవహారములు, వినుచుండును పరలోకప్రాప్తి కొరకు ధర్మసంబంధములైన శబ్దముల వినుచు దశవిధ

నాద ములలో మేఘనాదమునందు, శాంత చిత్తుడై సాధనతో శబ్దబ్రహ్మమును నిష్టతో సమముగా నుపాసించుచున్నాడు.

3.<u>పడమర దిశ యందలి ద్వారము</u> :- యిది పాయుపస్తల వరకు ఉండును. యీ ద్వారమునుండి మనస్సు ప్రపంచసౌఖ్యము కొరకు ఊర్ధ్వ అధోరూపములను జిహ్వాపస్తల యందు భ్రాంతి కల్గి యుండును. యిది పరలోక సుఖము కొరకు బ్రహ్మ స్వరూపముగా ఉపాసనగావించుచుండును.

4. **<u>ఉత్తర దిశయందు ద్వారము</u>** :- యిది రక్తనాళముల నుండి మనస్సు త్వగింద్రియరూపమున పరిణమించి లోక స్వరూపమగు జ్ఞానేంద్రియముల ద్వారా కర్మేంద్రియముల ద్వారా శబ్ద స్పర్శ రూప,రస, గంధ, వచన, దాన, గమన విసర్జన ఆనందములు తెలయుచుండును. యిది పరలోక ప్రాప్తి కొరకు జ్ఞానం తరేంద్రియములను ఏక మొనర్చి యిడాపింగళ, సుషమ్నా ద్వారము గుండా భ్రూ మధ్యమున చేరి అటనుండి సహస్రార ముందున్న పరమాత్మయందు ఐక్యమగుటకు ప్రయత్నము చేయును.

5. **<u>ఊర్ధ్వ దిశయందలి ద్వారము</u>**:- యిదియే సుషమ్నా ద్వారము. బ్రహ్మ రంధ్రము. యిది ఆపాదమస్తకము బ్రహ్మలోకము వరకుఉండును. లోక వ్యవహారమునందు త్రికరణ శుద్ధిగా, ప్రవర్తించి,భుజించి, అన్న పానాదుల నుండి యోజస్సు నుగ్రహించి అస్కలిత బ్రహ్మచారిగా, బ్రహ్మమై యుండును. పరలోక ప్రాప్తి కొరకు చంద్ర అగ్ని ,సూర్య, లోకములకు అతీతముగా యున్న బ్రహ్మమును పొందుటకు ప్రయత్నము చేయును. యీ పంచద్వారముల వ్యవహార నిర్ణయము అవస్థా పద్ధతులేకాని భ్రాంతి రహిత విధానములు కావు. యివి మనోమయకోశము యొక్క వివరణములు.

4. ప్రశ్న. విజ్ఞాన మయ కోశము అనగానేమి ?

జ॥ పంచ జ్ఞానేంద్రియములతో కలిసిన బుద్ధి విజ్ఞానమయ కోశము అనబడును. యిది కర్తృత్వ భోక్తృత్వములు కలది. యిది అహంవృత్తిని విస్తృతం చేయును. నేనేకర్తను, నేనే భోక్తను, నేనే విషయభోగములననుభవించేది. అనే అహంకారమున్నది. జాగ్రతావస్తలలో చైతన్యము యొక్క ప్రతిబింబమే విజ్ఞానమయ కోశము, నేను, నేను, అను కర్తృత్వ భోక్తృత్వముల వల్ల,

అభిమానము తో కూడి సంసారము యొక్క సుఖ దుఃఖములు అనుభవిస్తున్నది. కావున యిది ఆత్మకాదు.

5.ప్ర॥ ఆనందమయ కోశము అనగానేమి?

జ॥ చిత్తము ప్రకృతితో కూడుట తమోగుణ పరిణామమైన ఆనంద ప్రతిబింబ యుక్త సూక్ష్మాంతఃకర వృత్తియే, ఆనందమయకోశము. యిది గాడనిద్రలో ఎక్కువగా వ్యక్తమై సుఖాను భూతిని, పొందుతుంది.జాగ్రత్త స్వప్న దశల్లో తక్కువ లభిస్తుంది. యిది ప్రియం, మోదం, ప్రమోదం, అనే గుణాల వల్లయున్నది. ఒక వస్తువును చూచుట వలన మనకు కలిగెడు ఆనందమును, ప్రియం అందురు. ఉదా:- మనకు జిలేబి అంటే యిష్టము అనుకుందాం, దాని రూపమున అంగడిలో గాజు పెట్టెలో చూసే ఆనందించేది ప్రియం. దానిని మనం పది రూపాయలచ్చి సన్నిహితంగా తెచ్చుకోవటం వలన కలిగె ఆనందం మోదం అందురు. అంటే యిట్టి వస్తు ప్రాప్తి వలన కలిగే సుఖం పుణ్యకర్మఫలంగా లభిస్తుంది. యిది తమోగుణ ఉపాది ఎకరాల రాసి కనుక, ఒక కాలములో, ఒక దశలో మాత్రమే తెలియుచున్నది. గనుక యిది ఆత్మకాదు.(యీ ఆత్మనే హిరణ్యమయకోశము అందురు.)

పైన వివరించిన, పంచకోశములు, నశించేవి. యివి సత్యముకానేరవని వీటికి విలక్షణంగా యుండిన ఆత్మామార్పు ఎరుగనిదై, సాక్షియై యుండుటచేత ఆత్మను శాశ్వితమని పంచకోశములు అశాశ్వితమని శాశ్వితమయిన ఆత్మన యందు చరించాలని తెలుసుకున్నాం. అయితే మహాద్వైత సిద్ధాంతరీత్యా ఆత్మయొక్క సత్తాలేక పంచకోశములు పనిచేయలేవని అవి జడములని, జడములైన పంచకోశములయందుండి, తాను సర్వసంకల్ప వికల్పములు చేయుచున్నాడు.అయితే వాటియందు కలిగే సుఖదుఃఖములు జడ పదార్ధములైన పంచకోఃశములు భరించలేవు. కదా. కారణ రూపమైన ఆత్మ వాటిని అనుభవించు చున్నది. పంచకోశములకు ఆత్మకు అవినాభావ సంబంధమున్నది. సృష్టి కారణ మైన అధిష్టాన అవ్యక్త కారణముచేతనమే సర్వ రూపములుగా మార్పుచెంది అందుండి సుఖ దుఃఖములను అనుభవించుచున్నది.

కం॥ ఆటాడి ఆడకుండును ఆటాడిన మేను బొమ్మ ఆటాడకనే ఆటాడు యెరుకయనెడి ఆటాడించేటి వాడు అతడే రా కర్తా అంతటి కీ యీ అచలామకర్తా చేటు పాటుల రెంటి చేవచ్చు ఫలము ముమ్మాటికి అనుభవించి జననా మరణములొంద అతడే కర్తా అన్నిటికి యీ అచలమకర్తా.!!

అన్నారు పెద్దలు. జ్ఞానేంద్రియములుగా పంచకోశములుగా జ్ఞాతయేమనోరూపుడై లౌకిక పరమార్దిన వ్యవహారములయందు సకలకర్మలు చేయుచు చేయించుతూ ఉన్నవాడు అధిష్టాన అఖండ అవ్యక్య చేతన మాయ యెరుకయే అతడే కర్త, కర్మ జ్ఞాన ఫలంబుల అనుభవించి, జనన మరణముల పొందుటకు సృష్టికి కారణమై, సంచకోశములకు సత్తానిచ్చుచు సాక్ష్యమాత్రుడై ఏకారణ బ్రహ్మమున్నదో, అదియే కర్త. అనుభవించువాడు, కాని అచల పరిపూర్ణ పరబ్రహ్మముచేయుంచే వాడుకాదు. చేసేదికాదు.

ముందుగా ఆత్మ విచారణచేసి పంచకోఃశములనుండి విడివడిన దశలో ఆత్మ మిగులు చున్నది. పంచకోశములు తానుగానని, ఆత్మయేనని, తెలిసికొని పిదప అనాత్మలుగా పంచకోఃశములుగా ఉన్నది. ప్రజ్ఞానఘనాత్మయేనని, పంచ కోశములను ఆత్మను రెండును త్యజించవలెను అపుడు స్వతసిద్ధమై కారణరహితమైన పరిపూర్ణ పరబయలు మాత్రమే ఉంటుంది. మలయ మారుతము యొక్క స్వర్శ వలన మేఘములయందీ జలము, నామమాత్రమైన మిగలకుండా ఎట్లు నశించునో అట్టి అచల పరిపూర్ణ పరబ్రహ్మనిర్యాణ స్తితి గల్గిన సద్గురు ముఖతా విచారణ జేసితే యీ అఖండ సచ్చిదానంద అవ్యక్త అధిష్టాన చేతన మాయయెరుక యందు (భ్రాంతి) నశించును.

అర్ధవంచక జ్ఞానములు

1. 1. స్వస్వరూప జ్ఞానం 2. ఫలస్వరూప జ్ఞానం, 3. పరస్వరూప జ్ఞానం 4. ఉపాయ స్వరూప జ్ఞానం. 5. విరోది స్వరూప జ్ఞానం. నేనెవరు అనే దాన్ని గురించి, తెలుసుకొనేజ్ఞానాన్ని, స్వరూపజ్ఞానమంటారు.
2. నా జీవితానికి లక్ష్యమేమిటి? అంటే నేనేమి పొందాలి. అనేదానిని ఫలస్వరూప జ్ఞానము అని అంటారు.
3) దానిని యిచ్చునదెవరు అంటే పొందించు భగవస్వరూపమే దీనిని పరస్వరూపజ్ఞానము లని అంటారు.

4. పొందవలసిన దానిని పొందుటకు సాధన ఏమి దీనిని ఉపాయస్వరూప జ్ఞానమంటారు.

5. దానిని పొందుటకు ఆటంకములేమి? అవి తొలగుట ఎట్లు, దీనిని విరోధి స్వరూప జ్ఞానము అని అంటారు.

కనుక యీ అర్ద పంచమ జ్ఞానము చేతనే మానవ జన్మను సార్ధకపరచాలనే ఋషులు, పెద్దలు అంతా ఎంతో పరిశ్రమించి ఎన్నో విషయాలను మనకందించినారు. వేదాలన్ని యీ జ్ఞానంను యివ్వడం వల్లనే సార్ధకమయినాయి. ఎందరు మహాత్ములు ఎన్ని విధముల ఉపదేశించిన యీ అర్ధపంచక జ్ఞానాన్ని వివరించటానికే ఒక్కొక్కరు ఒక్కోరకంగా యీ అయిదింటిని వివరించి, విస్తరించి కొందరు, సూక్ష్మీకరించి, రకరకాలుగా మనకు అందించినారు. యిట్టి అర్ధపంచక జ్ఞానమున విచారించి, తెలుసుకొని తన స్వరూప నిర్ణయమెరిగి తదుపరితాను తానుఉన్న యీ స్వరూపము కారణ రూపమాయయే అని అచల పరిపూర్ణ నిర్ణయము ద్వారా గుర్తెరిగి తానే లేని స్థితిని పొందవలెను.

పంచవిధముక్తి నిర్ణయము

II. 1. **సాలోక్యము** అనగా దేవలోకమునందుడుట

2. **సారూప్యము** అనగాదేవరూపును పొందుట.

3. **సామీప్యము** అనగా దైవమునకు చేరువగుట.

4. **సాయుజ్యము** అనగా దైవములో ఐక్యమగుట.

5. **విదేహకైవల్యము** అనగా దైవమే తానై యుండుట.

ఈ పంచ విధ ముక్తుల ద్వారా, జన్మ రహితము కానేరదు. యీ అయిదు కర్మకు హేతువులే. జన్మరహిత విదానమును కోరువారు. పరిపూర్ణ బోధ సిద్దాంతము నిర్ణయము ద్వారా పంచవిధముక్తి రహితము గావించుకోవలెను. వృక్షము యొక్క వేరును కొట్టి వేస్తే పర్ణశాఖ ఫలములు యీవత్తు నశించి పోయినట్లు సూర్యుడు వస్తే నక్షత్రములు కానరానట్లు శిఖ కర్పూరవతుగా యెరుకమరుపుల విచారణను యెరిగి, యెరుక రూపమయిన పంచవిధ భ్రాంతి

రహితమును గావించుకోవలెను. అపుడు సర్వభ్రాంతులు నశించి, జన్మరహిత స్థితి కలుగును.

పంచ భూతములే యెరుకకు దేహము

1) పృద్వి యే యెరుకకు **చరణములు**
2) జలముయే యెరుకకు **కటి**
3) అగ్నియే యెరుకకు **హృదయము**
4) వాయువుయే యెరుకకు **కంఠము**
5) ఆకాశమే యెరుకకు **శిరస్సు**

యివి అఖండాత్మకు, శరీరము.

పంచాకాశముల నిర్ణయం

1) ఘుటాకాశము, 2) చిదాకాశము, 3) దహరాకాశము,
4) మఠాకాశము, 5) హృదయాకాశము.

ఈ అయిదు పంచాకాశములనబడును. వీటిని తన హృదయములోనే నేరుగవలెను. యీ పంచాకాశములు, యెరుక యొక్క స్వరూపమేనని, యెరుగవలెను.

పంచాగ్నుల నిర్ణయం

1) **ఉదరాగ్ని**:- యిది ఆకలిచేతపించేస్థితి.

2) **మందాగ్ని**:- యిది ఆకలిలేక తపించే స్థితి.

3) **కామాగ్ని**:- యిది పరస్త్రీ సంగముకోరి తపించునది.

4) **శోకాగ్ని** :- తాపత్రయాది దుఃఖములచే తపించునది.

5) **బడబాగ్ని**:- మరణ సంబంధములైన ఆపదల గురించి తపించుట వాటిని పంచాగ్నులందురు. యివి మోక్ష సాధనకు ప్రతిబంధనములు,ఆత్మానాత్మవిచారణ చేత, నిగ్రహించి, యివి దేహసంబంధములేయని, ఆత్మకులేవని , ఆత్మే తానై

యుండవలెను. అట్లు తానైన ఆత్మఅయిన జ్ఞానికి అచల పరిపూర్ణ బోధ నిర్ణయములో తనను తాను రహిత పరచుకొనుటకు ఉపయోగపడును. యింకా యివిగాక,

1) **కాలాగ్ని:-** యిది పాదములయందు

2) **క్షుదాగ్ని:-** యిది నాభియందు

3) **శీతాగ్ని :-** యిది హృదయమందు

4) **కోపాగ్ని:-** యిది నేత్రముయందు

5) **జ్ఞానాగ్ని :-** యిది ఆత్మయందు ఉన్నది.

పైన తెలిపినవి. యివి రెండూ ఒకటే. యివి తన హృదయమందే యున్నవి. యివి తాను దేహ భావమునందున్నపుడు, యివి బాధించును. తానైన ఆత్మయందు అణిగిమణిగి యుండును. మరల కర్మ సంకల్పము వలన పెరుగును. కాన , తాను లేకండుటే దీనికి ప్రతిఫలము.

పంచ పితరుల నిర్ణయం

ప్రశ్న:- పంచపితరులనగా నెవరు?

శ్లో॥ జనితాచోపనే తాచయశ్చ విధ్యాం ప్రయశ్చతి అన్నదాతా
భయమత్రా తపంచైతే, పితః., స్మృతాః.

1) కన్న తండ్రి, 2) ఉపనయనము చేయువాడు. 3) విద్య నేర్పినవాడు
4) అన్న మునిడువాడు 5) భయమును తీర్చువాడు

వీరిని పంచపితరులందురు.

పంచ యజ్ఞముల నిర్ణయం

ప్రశ్న:- పంచ యజ్ఞములు అని వేటినంటారు?

జ॥. **1) దేవయజ్ఞం 2) పిత్రుయజ్ఞం 3) ఋషిబ్రహ్మ యజ్ఞం**
4) మనుష్య యజ్ఞం 5) భూతయజ్ఞం

మన సంస్కృతికి మూల సిద్ధాంతం కృతజ్ఞత ఈ కృతజ్ఞతను ప్రకటించే విధానమే యజ్ఞం.

యజ్ఞమంటే అగ్నిహోత్రములో నేతిని వేయడం మాత్రమేకాదు. కృతజ్ఞతా ప్రకటన స్వార్థత్యాగం వీటినే యజ్ఞం అంటారు. పైన తెలిపిన ఈ ఐదు యజ్ఞములను ప్రతివారు చేసితీరాలి అని వైదిక సంస్కృతి శాసిస్తుంది. ఈ ఐదు యజ్ఞాలు ఆచరించినవాడు ఋణగ్రస్తుడైపోతాడు. దానితో అతడు తరించలేడు అంటున్నాయి శాస్త్రాలు.

1) మొదటిది దైవయజ్ఞం : ఇది దేవతల పట్ల కృతజ్ఞతను ప్రకటించడం. ప్రకృతి శక్తుల్ని నిర్వహించే చైతన్యాన్నే దైవం అన్నారు. అది కంటికి గోచరించదు. అలాగని దానిని లేదనలేము. శరీరంలో ప్రాణం కంటికి కనపడదు. వృక్షానికి మూలం ప్రత్యక్షం కాదు భవనానికి పునాది దృగ్గోచరం కాదు. అలాగని అవి లేవనలేము కదా. పసిపిల్లవాడు వాటిని నమ్మకపోవచ్చు. ప్రకృతి శక్తుల వెనుక ఉన్న విశ్వ నిర్వహణ శక్తిని తపోదృష్టితో దర్శించిన ఋషులు ఆ శక్తికి కృతజ్ఞతను తెలపాలన్నారు.

అంతేకాదు మన ఇంద్రియ శక్తులలోను దేవతా శక్తులు నిక్షిప్తమైయున్నాయని దర్శించింది మన సంస్కృతి. మన కంటిలోని దర్శన శక్తిని సూర్యశక్తిగా నాశికలో ఊపిరిని వాయుశక్తిగా నాలికపై తడిని వరుణశక్తిగా చేతిలో పటుత్వాన్ని ఇంద్రశక్తిగా కాలిలో నడకను విష్ణుశక్తిగా ఇలా ఒక్కొక్క ఇంద్రియములో ఒకొక్క దేవతను దర్శించారు. మొత్తంగా శరీరమంతా ఒకేచైతన్యం ఉన్నప్పటికి ఒక్కొక్క ఇంద్రియములో ఒక్కొక్క విధముగా వెల్లడౌతుంది. ఆ ప్రకటనలే దేవతలు. వీరు బయట విశ్వములోను ఇటు దేహములోను ఉన్నారు.

వారికి కృతజ్ఞతను ప్రకటించడమే దేవయజ్ఞం. ఏపేరుతో ఏ పద్ధతితో ఏ మతంతో ఆరాధించిన అందులో కృతజ్ఞతాభావమే ఉంది. కనిపించేవాటిని కదిలించే కనిపించని మూలశక్తిని దైవంగా ఆరాధించి అహంకారాన్ని త్యాగంచేయడమే అన్ని మతాల మౌళిక సిద్ధాంతం. అందుకే ఇది సర్వమత సమ్మతమైన మాట. దైవము ఏదో ఇవ్వాలని ఆరాధించడం కాదు. ఎన్నో ఇచ్చాడని గుర్తించి ఆనందించడమే దేవతారాధన. తీర్చుకోవలసిన వాటిలో ప్రథమ ఋణం దేవఋణం.

2) రెండవది : పితృయజ్ఞం ఇది తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతను ప్రకటించడం ప్రధాన కర్తను దేవతల తరువాత పితృదేవతలే. నిజానికి తల్లిదండ్రుల స్థానం దేవతలతో సమానం. ఈ మాతాపితృల భక్తిపై రామాయణాది ఇతిహాస పురాణాలు చాలా విశేషాలను ప్రతిష్టించాయి.

దేహానికి కారకులై పోషకులైన తల్లిదండ్రులపట్ల ఆదరభావం అత్యంత ఆవశ్యకమైన విద్యుక్త ధర్మంగా భావించిన గొప్ప సంస్కృతికి వారసులం మనం ఎవరిపని వారు చేస్తారు. అందులో కృతజ్ఞతలు ఎందుకు ? అనుకునే స్వార్ధ వ్యక్తి ఇవన్నీ పాపంగా భావిస్తాం మనం. లెక్కలేనన్ని అనాధల జీవితాలను చూస్తే తల్లిదండ్రుల ప్రేమలోని గొప్పతనం అర్ధమౌతుంది.

శ్రవణకుమారుడు, శ్రీరాముడు వంటి ఎందరో మహాత్ములు ఈ ఆదర్శానికి ప్రతీకలు. కుటుంబవ్యవస్థలో మాతాపితరులది పూజ్య స్థానం. జీవితాంతం నొప్పించకుండా తల్లిదండ్రులను ఆదరించడం తదనంతరం ప్రతియేటా వారిని స్మరించే శ్రార్ధకర్మలను చేయడం మనకు ఆచారం. ఈ కర్మ వ్యవహారాలను చాదస్తంగానూ, మూఢనమ్మకంగానో పరిగణించడం సరియైన దృక్పదం కాదు. ఈ ఆచారాలను పరలోక విశ్వాసాల గురించి ఇక్కడ ప్రస్తావించడంలేదు.

జన్మనిచ్చినవారు కళ్ళముందు లేకుండా వారిని తలచుకునే ఈ ప్రేమ భావనను కాదనలేంకదా అందునా తల్లిదండ్రులతోపాటు తాతముత్తాతలవరకు ఈ ఆచారంలో స్మరిస్తాం. అంటే పూర్వతరాల రక్తాన్ని పంచుకొని పెరుగుచున్న దేహంతో వారికి కృతజ్ఞత ప్రకటిస్తున్నామంటే ఎంత ప్రేమచింతన మన జీవనవిధానాలలో నిక్షిప్తం చేశారో గమనించాలి.

పాండురంగని కృపనుపొందిన పుండరీకుని కథను పరిశీలిస్తే మాతాపితృభక్తుణ్ణి భగవంతుడే అనుగ్రహిస్తాడని స్పష్టమౌతుంది. అందుకే మాతృదేవోభవ పితృదేవోభవ అని వేదాల శాసనం. తల్లిదండ్రుల యందు దయలేని పుత్రుండు పుట్టనేమి వాడు గిట్టనేమి అని శతకకారుల వివేదం. ఈ రెండవయజ్ఞ నిర్వహణవలన కుటుంబవ్యవస్థ తద్వారా సమాజక్షేమం సాధ్యపడతాయి.

3) మూడవది : ఋషియజ్ఞం అంటే బ్రహ్మయజ్ఞం. మనిషి పశువులా కేవలం ఆహారనిద్రాభయమైదునాలతో తృప్తిపడకుండా ధర్మమని జ్ఞానమని సంస్కారాలు

అలవరచుకున్నాడంటే దానికి కారణం ఋషులు. అంటే జ్ఞానభిక్షను పెట్టిన మేధావులు. మనిషిని మనిషిగా తీర్చిదిద్ది క్రమంగా దివ్యత్వానికి పరిణమింపజేసే బోధలను వేదాలు మొదలుకొని అనేక గ్రంధాలద్వారా అందించిన మేధావులు, ఋషులు వారి బోధలద్వారా న్యాయం, ధర్మం, కుటుంబము, వ్యవస్థ, ప్రవక్తల సరళిని ఏర్పరచుకొని నిర్మాణమైనది. కనుక ఎంతో విజ్ఞానాన్ని అందించిన వారు ఋషులు.

4) నాలుగవది : మనుష్య యజ్ఞం అంటే అతిధి యజ్ఞం. మనుగడకు కారణమైన తోటిమానవులెందరో - సమాజంలో ఎందరి సహకారం వలనో మన జీవితం సాగుతుంది. మననోటికి అన్నం అందుతుంది అంటే పండించే రైతు మనదాకా తెచ్చిన వ్యాపారి మనల్ని సమయానికి ఆదుకునే మిత్రులు, సమాజం అన్నీ మన ఉనికికి హేతువులు, సేతువులు. ఈ స్నేహభావాన్ని ప్రసరిస్తే మానవసేవకు సిద్ధపడతాం. ఈ మానవసేవ అతిధిపూజగా దానధర్మాలుగా ప్రత్యక్ష సాకారంగా పలు రూపాలతో ఉంటుంది. ఇది మనుష్యయజ్ఞం అంటే సాటి మనుష్యుని పట్ల తీర్చుకోవలసిన ఋణం.

5) ఐదవది : భూతయజ్ఞం ప్రాణికోటి పట్ల కృతజ్ఞత ప్రకటించడం అంటే ఆవు, కుక్క, గాడిద,. గేదె ఇతర జంతువులు, మొక్కలు, వృక్షాలు అన్నీ మనకు పోషకాలౌతున్నాయి. సహకారులౌతున్నాయి. జంతువులకు అన్నోదకాలు ఏర్పరచి ఆదుకోవడం వృక్షాలను పెంచి పోషించడం భూతయజ్ఞం. ఆవులకు, కుక్కలకు, గువ్వలకు ఆహారాన్ని సమకూర్చి ఆదుకునే సాంప్రదాయం మనది.

ఈ పంచయజ్ఞాలు మానవుని ప్రేమభావనకు ప్రతీకలు. వ్యక్తిని కేంద్రంగా చేసుకొని విశ్వమంతా విస్తరించిన కృతజ్ఞతాభావనకు ఒక సమగ్ర వ్యక్తీకరణ. జీవితాన్ని పంచయజ్ఞాలతో గడపాలని సాంప్రదాయం.

దీనిని అతిక్రమిస్తే పాపం. గీతాసారాంశం వేదాల హృదయం భారతీయ ప్రాచీన ధర్మాలసారం. పంచయజ్ఞ సిద్ధాంతం. అహింసకు, సామాజిక బాధ్యతకు నిలువెత్తు దర్పణమిది. ఇది మతపరమైన భావనకాదు. విశ్వజనీనమైన సిద్ధాంతం. ఏమతం వారికైనా ఏదేశం వారికైనా వర్తించే విధానమిది అందుకే ప్రపంచానికి భారతీయ తాత్వికచింతన ఇచ్చిన సార్వజనీన సిద్ధాంతంగా వీరు ప్రతిపాదించవచ్చు. ఈ పంచయజ్ఞాలను నిర్వహించడమే భగవంతునికి ప్రీతిపాత్రం.

వీటినే పంచయజ్ఞములందురు. వీటినే యింకోవిధముగా

1. పాఠము **హోమము**
2. హోమము **తర్పణము**
3. సపర్య **అతిదిపూజ**
4. తర్పణము **వేద ద్వయం**
5. బలి **భూతయజ్ఞము**

ఈ రెండూ ఒక్కటే. మానవుడు బౌతికంగా, యీ పంచ యజ్ఞములాచరించుటచే సదాచార సంపన్నుడౌను. తదుపరి ఆత్మ జ్ఞానముపొంది, జన్మరహిత విధానమమునందు ప్రయాణించవలెను.

పంచ మహాపాపముల నిర్ణయం

ప్రశ్న:- పంచ మహాపావములనగా నేమి?

జ॥ 1. **స్వర్ణస్తేయము** - బంగారము దొంగిలించుట

2. **సురాపానము** - కల్లుత్రాగుట

3. **బ్రహ్మా హత్య** - బ్రహ్మజ్ఞానిని చంపుట

4. **గురుపత్నిసంగమము** - గురు భార్యను కూడట

5. **పైవారితో చెలిమి** - పైన తెల్పిన దుర్మార్గులతో స్నేహము చేయుట, యీ అయిదింటిని పంచమహా పాపములు అందురు. వీటిని త్యజించవలెను.

పంచ వన్నెల నిర్ణయం

ప్రశ్న:- పంచ వన్నెలు అనగా నేమి?

జ॥ **1) ఎరుపు, 2) తెలుపు, 3) పసుపు,**
4) నలుపు, 5) సునీలము.

వీటిని పంచ వన్నెలు అందురు. యిది అయిదు. యెరుకస్వరూపమే యని దేహమునందు ఒక రెంటిలోనున్నవి.

కం॥ వన్నెయలైదోకచోటను పన్ను గకలసినది హృదయ
పద్మంబనుచున్ ఎన్నుదురు. జనులు ఎరుకందున్నాది.

అనియు మరియు తోలు తొమ్మిది గల మేన్మేరికి, ఒక రెంటిలో నమస్కలు నాల్గుండి అది తెల్లది.----- అని అది యెరుకయుండే చోటు అన్నారు. (దీనినిర్ణయము గురుముఖతా నెరుగవలెను)

పంచ ముద్రల నిర్ణయం

జ॥ 1) **ఖేచరీ ముద్ర** అనగా భ్రూమధ్య స్థానమునందు దృష్టినిలుపుట.

2) **భూచరీముద్ర** అనగా ముక్కు కొన యందు దృష్టి నిలుపుట.

3) **మధ్యమముద్ర** అనగా అరమోడ్పుల కన్నులతో నుండుట.

4) **షణ్ముక ముద్ర** అనగా నవరంధ్రముల బంధించి యుండుట.

5) **శాంభవీ ముద్ర** అనగా అంతరబాహ్యేంద్రియముల నిగ్రహించుట.

ఈ అయిదింటిని పంచముద్ర లందురు.

ఇవన్నియు పంచ ముద్ర దేహాది దృశ్య ప్రపంచమువైపు పరుగిడుతున్న మనస్సును అంతర్ ముఖముగా యున్న ప్రత్యగాత్మ వైపు త్రిప్పుటకు మనస్సును నిలబెట్టుట కొరకై ఏర్పరచినవే. కాని యీ మనస్సు ముద్ర భావములో యున్నంతసేపు నిల్చుండి, మరల ముద్ర భావము వీడినతరువాత కుక్కతోక వంకరలాగ ప్రపంచ బావనవైపు వెళ్ళుచుండును. అట్లుకాక యీ మనస్సుకు ఆత్మానాత్మ విచారణ ద్వారా అనాత్మబావముల యందున్న సుఖదుఃఖ నిర్ణయములనేరుగ చేసి, ఆత్మభావనవైపు త్రిప్పవలెను. తరువాత ఆత్మ అనాత్మ లు రెండు ఒకటేనని పరిపూర్ణ బోద విచారణ యందు ఆరూఢ పరచి , మనస్సుకు ఇవిలేని ఆత్మానాత్మలుగా యున్న యెరుకను లేని దని పరిపూర్ణ పరబయలే ఉన్నదని అదే సత్యమని తనకు గుర్తెరుగ జేయవలెను. అంతేకాని కష్టతరమయిన ముద్ర బావముల యందు మనస్సును ఉంచినట్లైతే సంకల్పవికల్పములు మానక సంకల్పసహితమై జన్మకు హేతువగును.

పంచ భూతములకు నిర్ణయం

1) **పృదివి యనగా**:- చుట్టాయుండే ఎరుపు

2) **జలము యనగా**:- దాని యందుండే తెలుపు.

3) **అగ్ని యనగా**:- దానియందుండే నలుపు.

4) **ఆయువు అనగా**:- అందులోసునీలమూయుండే పాప.

5) **ఆకాశము అనగా**:- అందులో ఉండే కళ.

పంచ కర్మల నిర్ణయము

1) నిత్యకర్మ, 2) నైమిత్త కర్మ, 3) కామ్యకర్మ,

4) నిషిద్ధకర్మ, 5)ప్రాయచిత్త కర్మ, వీటిని పంచ కర్మలందురు.

పంచ మలముల నిర్ణయం

ప్రశ్న:- వంచ మలములు అనగానేమి?

జ॥. 1)అణువ మలము 2) కార్మిక మలము, 3) మాయిక మలము,

4) మాయేయ మలము, 5)తిరోదానమలము,

వీటిని పంచమలములందురు.

1) **అణు మలము అనగా** :- ఆధ్యాత్మిక విజ్ఞానము, తెరలు తెరలుగా అప్పుడపుడు, కలుగుచున్నప్పటికి పరమాత్మ తత్వమును తెలుసుకోనీయక మరుగుపరచునది.

2) **కార్మిక మలమునగా**:- జ్ఞానపూర్ణులైన గురుపుత్రులు, బ్రహ్మ జ్ఞాన సంబందమైన తాత్వ శాస్త్ర పరిజ్ఞాన బోధసలున్నప్పటికిని , వాటి యందు మనస్సు ప్రవేశింపనీయక అభ్యంతరపెట్టునది.

3) **మాయిక మలము అనగా**:- ఇది గాఢమైన అజ్ఞానమును కలుగజేయును. పరమాత్మ స్వానుభవ స్థితి తెలియుటకు అవకాశం ఇవ్వనిది.

4) **మాయేయ మలము అనగా**:- ప్రకృతి మాయ సంబంధములగు పాపకార్యములందు, ఉసిగొలిపి అందు ప్రవేశింపజేయునది.

5) **తిరోదానమలము అనగా** :- కేవల నిర్గుణ అధిష్టాన అవ్యక్త బ్రహ్మమునందు అలక్ష్యబుద్ధిని, కలిగించి, తదితరమైన దేవతలయందు, మంత్రయంత్ర, తంత్రములయందు, తత్ పూజాది క్రియలందు దృఢ భక్తిని కల్గించి, జనన మరణాది ఘోరసంసార దుఃఖములందు ముంచివేయునది. కావున ముముక్షువులు యిట్టి అంతరాయంబులు ఎన్నియో నిమిష నిమిషమునకు కల్గి కార్యమును విఘ్న పరుచును, పరమాత్మయోగభంగమును కలుగజేయును. కాన ఎల్లప్పుడు వీటిని దరిజేరనీయక గురుమూర్తి ప్రసాదించిన త్రివిధ మంత్రముల ద్వారా యీ పంచమలములను విచారించి ఖండించి, జన్మరహితమునకై ప్రయత్నము చేయవలయును.

పంచాంగములు

అనగా 1. తిధి, 2. వారం, 3. నక్షత్రం, 4) యోగం, 5) కరణం. వీటిని ప్రతి వారు తప్పక అనుసరించాలి.

పంచవివేకముల నిర్ణయం

ప్రశ్న:- వంచ వివేకములు యనగానేమి ?

జ॥. 1) దృగ్ దృశ్యవివేకము, 2) పంచకోశ వివేకము,
3) పంచభూతవివేకము, 4) నామరూపవివేకము, 5) తత్వ వివేకము.
వీటిని పంచ వివేకములందురు.

1) **దృక్ వివేకమనగా**:- ప్రపంచ పరమాత్మల విచారణ చే ప్రపంచము అనిత్యము అశాశ్వితమని, పరమాత్మశాశ్వితమని, అట్టి పరమాత్మయే తానని గ్రహించుట.

2) **వంచకోశ వివేకమనగా** :- పంచ కోశములైన అన్నమయ ప్రాణమయ మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశముల విచారణ తెలసి

పరమాత్మ, యీ పంచ కోశములకంటే వేరని, నిగ్రహించుట యీ పంచకోశములనిర్ణయం యీ గ్రంధములో (75 వపేజీలో ఉన్నది చూసుకోగలరు)

3) **పంచభూత వివేకమనగా** :- పంచ భూతములు పంచభూతముల వలన కల్గిన యింద్రియములు పంచీకరించి పంచ భూతాత్మికము కండా ఆత్మ వేరుగాయున్నదని తలంచుట.

4) **నామరూప వివేకమనగా** :- ఆత్మ సకల చరాచర రూపనామములతో కూడియున్న ప్రపంచములో లీనమై యున్న ప్పటికిని ఆ నామములకు ఆత్మ వేరుగా యున్నదని ఎరుగుట.

5) **తత్వవివేకమనగా** :- నిజమైన వస్తువే ఆత్మయని, అబద్ధము అనాత్మయని, ఎరిగి యుండుట, కావున జ్ఞానులైన వారు యీ పంచవివేకముల విచారణ గావించి, పంచవివేకముల ఆత్మమొత్తం ఒకటేనని అధ్యయ విచారణ గావించుటచేత మహాద్వయ పరిపూర్ణ బోధ సిద్ధాంత నిర్ణయము చేయుటకు వీలగును. సాధకులు జాగరూకులై జనన మరణములన నింకింప గోరువారు క్రింది నుంచి సాంఖ్య విచారణ, తారక విచారణ అమనస్కమహావాక్య విచారణ తదుపరి పరిపూర్ణ బోధ విచారణ జేసి జన్మరహితులగులందులకు యివన్నియు విచారణ చేయవలయునని చెప్పుచున్నాము.

పంచ విధక్లేశముల నిర్ణయం

ప్రశ్న:- పంచవిధ క్లేశములు అనగానేమి?

జ॥. 1) అవిద్యాక్లేశము, 2) అభినవక్లేశము,
3) అస్తిగతక్లేశము, 4) రాగక్లేశము, 5) ద్వేషక్లేశము,

వీటిని పంచవిధక్లేశములు అంటారు.

1) **అవిద్యాక్లేశము అనగా** :- నేను జీవుడనని తలంచుట. మానవుడు దేహమే తానని భ్రమించి తన స్వస్వరూపాన్ని మరచిపోవుటయే అవిద్యాక్లేశం దేహమే నేను అని విశ్వశించినవాడే మూర్ఖుడని వేదశాస్త్రములు తెలియజేస్తున్నవి.

కనుక ఇట్టి మూర్ఖత్వమును వీడి ఏనాడైతే మానవుడు తన స్వస్వరూపాన్ని గుర్తిస్తాడో ఆనాడే ఆనందానికి నోచుకోగలడు. ఈ దేహం ఉండినంతవరకు అనేక క్లేశములు మానవుని వెంటాడుతూనే ఉంటాయి. దీనినే శాస్త్రము

శ్లో॥ జన్మదుఃఖం, జరాదుఃఖం । జాయా దుఃఖం పునః పునః
అంత్యకాలే మహాదుఃఖం । తస్మాత్ జాగ్రతాః జాగ్రతాః జాగ్రతాః

దీనినే అవిద్యాక్లేశం అందురు.

2) **అభినవక్లేశము అనగా** :- సంసారమునందు రక్తిచెంది, దానిలోని మనసునుంచి విడువకుండుట. సమస్త కోరికలకు సమస్త దుఃఖమునకు కారణం మనస్సే. తనకోరికలు ఫలించకపోతే ద్వేషము, ఫలిస్తే ఒక విధమైన లోభత్వం మానవునియందు అభివృద్ధి అవుతున్నాయి. ఈ జగత్తునందు కలిగే సమస్త దుఃఖములకు మనస్సే కారణమని గుర్తించి ఆ మనస్సును చలించకుండా యుండుటయే అభినవక్లేశమందురు.

3) **అస్తిగత క్లేశమనగా** :- విషయాభిలాష గల్గి విడువడకుండుట. అదికావాలి ఇదికావాలి అనే ఆశలతో కుమిలిపోవడమే అస్తిగత క్లేశం విషయ వాసనలతో కూడిన చింతలే దీనికి మూలకారణం ఇవన్నీ అస్థిరమైనవే. అంటే అస్థిరమైన విషయములు స్థిరమైనవని విశ్వశించి వాటికోసం విచారించడమే అస్థిగత క్లేశము.

4) **రాగక్లేశమనగా** :- ధన సంపాదనపై అమితాశగల్గి యుండుట. రాగములనగా కాంక్షలు. కామ,క్రోధ, లోభ, మోహ, మదమాత్సర్యములనే ఈ రాగమునే రోగములకు మూలకారణం. ఈ రాగములచేత మానవుడు తన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాడు. ఇవి ఎంతవరకు అవసరమో అంతవరకూ ఉండవలసినదే. కానీ మితిమీరిన లోభత్వం మానవుని హింసలకు గురిచేస్తుంది. దీనివలన తనకు లభించిన పదార్ధలములను కూడా మానవుడు సరిగా అనుభవించలేకపోతున్నాడు. ఇదే రాగక్లేశము.

5) **ద్వేషక్లేశమనగా** :- పొట్టకొరకై పరులనాశ్రయించి, మరల వారిని దూషించుట, వీటిని త్యజించవలెను. మానవుడు దేనినైనా ఆశించి తాను మరొకరిని ఆశ్రయిస్తాడు. కానీ తనకోరిక తీరకపోతే ఆ వ్యక్తిపై ద్వేషాన్ని సాధిస్తాడు. దీనికి కారణం స్వార్ధ ప్రయోజనముతో కూడిన విషయవాసనలే. తనకు ఆనందాన్ని

దూరం చేస్తున్న ఈ పంచవిధ క్లేశాలను ఏనాడు నిర్మూలించుకుంటాడో ఆనాడే తమ నిజమైన స్వస్వరూపమైన ఆత్మానందాన్ని అనుభవించగలడు.

ఆత్మానాత్మ విచారణ జ్ఞానముచేత జ్ఞానమునకు అడ్డువచ్చు యీ పంచ విధక్లేశములను జ్ఞానఖడ్గముచే మొదలంట నరకవలెను. అపుడే క్లేశరహితమైన కేవలాత్మ నిర్ణయమునందు మనస్సు ,జన్మరహితము గావించుకొనవలెను.

పంచ భ్రమలయొక్క నిర్ణయం

ప్రశ్న:- పంచ భ్రమలు యనగానేమి?

జ॥. 1) బేధ భ్రమము, 2) కర్తృత్వ భ్రమము, 3) సంగభ్రమము 4) వికార భ్రమము, 5) సత్యత్వ భ్రమము.

వీటిని పంచ భ్రమలు అందురు.

1) **బేధ భ్రమము అనగా** :- ప్రపంచము వేరు ఈశ్వరుడు వేరు, అని సర్వజీవులయందున్న ఈశ్వరుని గానక, బేధభావములతో అహంకార పూరితుడై యుండుట.

2) **కర్తృత్వ భ్రమయనగా** :-అంతఃకరణ ధర్మములైన, కర్తృత్వ భోక్తృత్వములయందు ఆత్మయందు, గల్గియుండు.

3) **సంగ భ్రమమనగా** :- దేహము, దేహ సంబందములైన, గృహారామక్షేత్రాది. దనధాన్యములు భార్యబిడ్డలు, ఇవియన్నియూ నావేనని, వాటియందు ప్రీతికల్గియుండుట.

4) **వికార భ్రమమనగా** :- పాల వికారమే మజ్జిగైనట్లు పరమాత్మ వికారమే ప్రపంచమైనదని తలంచుట.

5) **సత్యత్వ భ్రమయనగా** :- బ్రహ్మముకంటే భిన్నముగాని జగత్తును భిన్నముగా తలంచుట.

అలాగే యీ పంచభ్రమలను రహితమొనర్చకోవలెను.

పంచముఖముల నిర్ణయం

ఈశాన్య ముఖమునందు	"ఆకాశము" పుట్టెను	"పరమాత్మ"
తత్పురుష ముఖమునందు	"వాయువు" పుట్టెను	"జీవాత్మ"
అఘోర ముఖమునందు	"అగ్ని" పుట్టెను	"అగ్నిదేవుడు"
వామదేవ ముఖమునందు	"జలము" పుట్టెను	"చంద్రుడు"
సద్యోజాత ముఖమునందు	"పృథ్వి" పుట్టెను	"సూర్యుడు"

పంచ విధ మానసిక, స్నానములు

ప్రశ్న:- పంచవిధమానసిక స్నానములు అనగానేమి?

జ॥. 1) **ధ్యానమయస్నానము** అనగా ధ్యానముచేయుట

2) **బోధమయ స్నానము** అనగా వేదాంతశ్రవణాదులు జరుపుట,

3) **యెగమయ స్నానము** అనగా ప్రాణాయామముచే మనస్సును నిగ్రహించుట.

4) **తపోమయస్నానం** ఉపాసనాదులచే శరీరమును తపింపజేయుట.

5) **విరక్తిస్నానం** బాహ్య విషయభోగులయందు విరక్తిచెందుట.

వీటినే పంచవిధ మానసిక స్నానములందురు. ఆత్మజ్ఞానము పొందుటకు వీటిని తప్పక ఆచరించవలెను.

పంచవిధ సిద్ధ పురుషుల నిర్ణయం

ప్రశ్న:- పంచవిధ సిద్ధ పురుషులనగానెవరు?

జ॥ 1) స్వప్న సిద్ధులు, 2) మంత్ర సిద్ధులు, 3) హఠాత్ సిద్ధులు, 4) కృపాసిద్ధులు, 5) నిత్య సిద్ధులు,

వీరిని పంచ విధ సిద్ధ పురుషులందురు.

1) <u>స్వప్న సిద్ధులనగా</u> :- కలలో ప్రబోధమునొంది ముక్తులగు వారు.

2) <u>మంత్ర సిద్ధులనగా</u> :- మంత్ర జపమున ముక్తులగువారు.

3) <u>హఠాత్ సిద్ధులనగా</u> :- ఆకస్మికముగా నిధి నిక్షేపాలను కనుగొని, ధనికుడైన, పేద వానివలె అకస్మాత్తుగా, ముక్తులగు వారు ఇట్లే పాపాత్ములు, అనేకలు ఎట్లో ఆకస్మికముగా, పునీతులై ఆత్మసామ్రాజ్యమునుబొందుదురు.

4) <u>కృపాసిద్ధులు అనగా</u> :- భగవత్ కృపచే ముక్తులగు వారు. ఒకడు అడవిని నరకుచుండగా ప్రాచీన సరస్వోభవనమో కాన్పించుననుకొనుడు. అతడికి కష్టనష్టములకోర్చి, వానిని స్మరించుకొననక్కరలేదు కదా, యిదే తీరున అత్యల్ప కృషితోడనే అదృష్టవశమున ముక్తులగువారు కొందరుందురు.

5) <u>నిత్యసిద్ధులుఅనగా</u> :- జన్మతః ముక్తులైయుండువారు. సొరగుమ్మడి మున్నగు తీగలందు ఏ మొగ్గలు విచ్చుటకు పూర్వమే పిందెలు కానవచ్చును. అటులనే నిత్య సిద్ధులు జన్మముతోడనే సిద్ధులైయుందురు. సిద్ధి పొందుటకు వారు చేయుచున్నట్లు కాన్పించు యత్నమంతయు సాధనలన్నియు, లోకమునకు, మార్గదర్శులుగా నుండుటకే.

ముప్పదిఆరు, తత్వముల, నిర్ణయము.

పద్యం:- ధరణి లోపల ఆరారు, తత్వములకు అవ్వలున్న తత్వంబుడెవ్వడెరుగు శివుడు గురురూపమున వచ్చి తెలుపకున్న నవ్యతరభోగి శ్రీ సదానందయోగి.

కామం	జ్ఞాత	మనస్సు	బుద్ధి	చిత్తము	అహంకారం
క్రోధం	సమానం	ధ్యానం	ఉదానం	ప్రాణం	అపానం
లోభం	శ్రోత్రం	త్వక్కు	చక్షువు	జింహ్వ	ఘ్రాణము
మోహం	శబ్దం	స్పర్శ	రూపం	రసం	గంధం
మదం	వాక్కు	పాణి	పాదం	గుహ్యం	గుదం
మత్సరం	వచనం	దానం	గమనం	ఆనందం	విసర్జనం

తొంబది ఆరు త్వత్వముల, నిర్ధయము.

ప్రశ్న:- తొంబది ఆరు తత్వములు అనగానేమి?

జ॥. జ్ఞానేంద్రియములు 5. కర్మేంద్రియములు 5. విషయేంద్రియములు-5, కోశములు-5, అంతఃకరణములు-4, రాగాదులు-8, నాడులు-10, వాయువులు-14, ధాతువులు-7, భూతములు-5, చక్రములు-6, మలములు-3, అవస్తలు-4, మండలములు-3, ఈషణములు-3, వ్యాధులు-3, గుణములు-3, తనువులు-3, కూడి మొత్తము 96 తత్వములతో గూడి యున్నది, యీ దేహము.

పంచ విధ క్షుద్రసిద్దుల నిర్ణయము.

ప్రశ్న :- పంచ విధ క్షుద్రసిద్ధులనగానేమి ?

జ॥. అవి. 1) త్రికాలజ్ఞము, 2) శీతోష్ణ సహేష్ణత్వము, 3) అన్యుల మనస్సు నెరుగుట, 4) అగ్ని - సూర్యుడు. జలము, విషము, మున్నగువాని ప్రభావములనాపుట -5, అపజయమునేరుగ కుండుట, యీ అయిదింటిని, క్షుద్రసిద్ధులనబడును. కాన యీ పంచ విధ క్షుద్ర శిద్ధుల వలన అహంకారపూరితుడై అధః పతనమునొందును. కాన పైనతెల్పిన క్షుద్ర శిద్ధులకొరకై ప్రాకులాడి పతనంగాకుండా ఆత్మజ్ఞాన సిద్ధిని పొందుటకై ప్రయత్నము చేయవలెను. ఆత్మజ్ఞాన శిద్ధి లభించితే సర్వసిధ్ధులు లభ్యమైనట్లే.

పంచ శీలములు

ప్రశ్న:- పంచ శీలములు అనగా నేమి?

జ॥. 1) సత్ చింతనము,2) సద్గ్రంధ పఠనము, 3) సత్ప్రవర్తనము, సత్కర్మము, 5) సత్ సాంగత్యము, యీ పంచ శీలములుగల వారు పంచభూతాత్మకమైన దేహమునందు భ్రాంతి లేకుండా ఉందురు. యీ పంచశీలములలో దేనికైన కొరత కల్గినచో, ఆత్మజ్ఞానసౌఖ్యమునకు హాని వచ్చును. దేహ భ్రాంతిని విడచిన తర్వాత బ్రహ్మము అను నిర్ణయములో తానై బ్రహ్మమై యుండవలెను. అటు తర్వాత పరిపూర్ణ బోధ సిద్ధాంత అచల గురుమూర్తి ద్వారా సర్వము తానే అయిన

బ్రహ్మమును దాటి తానే లేనను నిర్ణయములోనికి రావలెను. అపుడు మాత్రమే జనన మరణములకు, మూలమైన యీ పిండాండ అధిష్టాన చేతన అఖండమాయశబళిత బ్రహ్మమునందు భ్రాంతివదలదు. అపుడే జన్మరహిత స్థితి చేకూరును.

పంచాష్టకములు

1) అష్టకష్టాలు-8, **2) అష్టభోగాలు-8,**

3) అష్టసిద్దులు-8, **4)అష్ట పుష్పాలు-8,**

5) అష్టయోగాలు-8, వీటిని పంచ అష్టకాలు అంటారు.

త్రిమూర్తుల నిర్ణయం

ప్రశ్న:- త్రిమూర్తుల నిర్ణయమేమి?

జ॥. 1) **"బ్రహ్మ"** నాభియందు **"వైకుంఠము"**

2) **"విష్ణు"** హృదయమందు **"స్వర్గలోకము"**

3) **"శివుడు"** కంఠము నందు **"కైలాసము"**

ఈ ముగ్గురు మూర్తులు మన దేహమందే ఉన్నారు.

త్రివేణుల యొక్క నిర్ణయం

ప్రశ్న:- త్రిమూర్తుల యొక్క నిర్ణయము తెలుపుము ?

జ॥. 1) గంగా, 2) యమునా, 3) సరస్వతీ.

1)<u>గంగయనగా</u>:- దేహములోయున్న నేత్రమునందు నల్లగ్రుడ్డను గంగాయందురు.

2) <u>యమునా యనగా</u>:- ఆ నేత్రములోని సునీలమైన కుండలియే.

3) <u>సరస్వతీ యనగా</u>:- ఆ పాపే నీలతోయుద మధ్యస్తమనియు, ఆవెలుగులో

వెలుగే తానైన పరబ్రహ్మమనియు, అదియే విరాట్ స్వరూపమనియు, అదే ముక్తి కాంతాయనియు, అందురు. యిది పూర్ణబోధ నిర్ణయంలో లేనిదై పోతుంది. కాన దీనిని తెలియుట వలన జన్మరహితముకాదు.

నాడీత్రయ నిర్ణయం

ప్రశ్న:- నాడీత్రయమనగానేమి?

జ॥. 1) యిడానాడీ, 2) పింగళనాడి, 3) సుషమ్నానాడి.

1) **<u>యిడానాడియనగా</u>:-** కుడిముక్కు రంద్రము ద్వారా, శ్వాసించుట.

2) **<u>పింగళ నాడీయనగా</u>:-** ఎడమ ముక్కురంద్రము ద్వారా శ్వాసించుట.

3)**<u>సుషమ్నానాడీయనగా</u>:-** పై నాడుల రెండింటికి అంతరమున, జింహ్వాకు పైన భాగమున సన్నని వెంట్రుకవాసి రంద్రమున్నది. యిదియే సుషుమ్నానాడీయని, బ్రహ్మరంద్రమని, నడినాళమని, భ్రూమధ్యస్తానం అని అంటారు. యిది తెలుసు కొనుట మోక్షము యెక్క మార్గము. దీనివలన దేహాత్మభావము వీడి మనస్సు నిగ్రహించబడిన వాడై తదుపరి బ్రహ్మమే నేను. నేనే బ్రహ్మము అను సర్వాత్మనా దృష్టి ఏర్పడగలదు.

మండలత్రయ నిర్ణయం

ప్రశ్న :- మండల త్రయ నిర్ణయం అనగా నేమి?

జ. 1) సూర్య మండలము 'నలుపు' "కుడిభృకుటి"

2) చంద్ర మండలము 'తెలుపు' "ఎడమభృకుటి"

3) అగ్ని మండలము 'బిందువు' " భ్రూమధ్యము"

వీటినే మండలత్రయమందురు.

తాపత్రయ నిర్ణయము

ప్రశ్న:- తాపత్రయములు వాటిని నిర్ణయమును తెలుపుము ?

జ॥. 1) అధ్యాత్మిక తాపము.

2) అదిభౌతిక తాపము.

3) ఆది దైవిక తాపము.

1)**అద్యాత్మిక తావరూవమనగా:-** ఈ శరీరమునకు, వ్యాది సంబందమైన బాధలు, అంటే తలనొప్పి, జ్వరము, కడుపునొప్పి మొ॥.

2)**అదిభౌతికమనగా:-** యీ శరీరమునకు వేరొక ఉపాదుల వల్ల కలిగే కష్టములు చోర, వ్యాఘ్ర, సర్ప, వృశ్చిక, మొ॥లగు వాటివలన కలుగు దుఃఖములు.

3) **ఆదిదైవిక తావము అనగా:-** దైవసంబందములైన ఎండ, వాన, గాలి, అగ్ని, పిడుగులు, భూకంపములు, తుఫాను, మొదలగు వాటి వలన వచ్చు కష్టములు.

యీ దేహసంబందములైన, తాపత్రయములు జీవునియొక్క మోక్షమార్గమునకు, అడ్డుతగులును. కాన దేహేంద్రియములు తాను కానని దేహేంద్రియములకు విలక్షణముగా యుండబడిన ఆత్మయే తానైనచో యీ దేహతాపత్రయములు, సమసిపోవును. తాను బ్రహ్మమైయుండును. తదుపరి తానేలేని నిర్ణయము నెరుగవలెను.

వాసనత్రయ నిర్ణయం

1) లోకవాసన, 2) దేహవాసన, 3) శాస్త్ర వాసన,

1) **లోక వాసనఅనగా:-** లోకములోనా అంత పుణ్యాత్ముడులేడు గొప్ప వాడులేడు. అని విర్రవీగుట.

2) **దేహ వాసన అనగా:-** ఈ శరీరమే నేను అను అహంకార పూరితుడై శరీర సంబందములైన భ్రాంతులయందు, చిక్కుకొనుట అనగా యీషణత్రయాది, ఆశలలో చిక్కుకొనుట.

3) **శాస్త్ర వాసనయనగా:-** నేనే ఎక్కువ పాండిత్యము గలవాడను. నాకే బాగా తెలుసును. నేనే ఎక్కువ చదువుకున్నవాడను. అని విర్రవీగుట. యీ వాసనలు జన్మకు హేతువని విచారించి అచల సద్గురుమూర్తి ముఖతా తెలుసుకొనినచో, వాసనరహితుడై జన్మ రహితస్తితి కలుగును.

వ్యాదిత్రయ నిర్ణయం

ప్రశ్న:- వ్యాదిత్రయ మనగానేమి?

జ॥. 1) వాతము, 2) పైత్యము, 3) శ్లేషము,

యీ మూడింటిని వ్యాధి త్రయమందురు.

1) **వాతమునందు** :- ఎనుబది రోగములుండును.

2) **పైత్యమునందు** :- ఎనబది రెండు రోగములుచే నిండియుండును.

3) **శ్లేష్మమునందు** :- రెండు వందల యిరువది నాలుగు రోగములు పుట్టినవి. యీ పైన చెప్పబడిన రోగములుచే నిండియుండిన యీ దేహము పై భ్రాంతిని విడచి, ఆత్మభావన యందు స్తితి గల్గి యుండవలెను.

యిచ్చాత్రయ నిర్ణయం

ప్రశ్న:- యిచ్చా త్రయము అనగా నేమి?

జ॥. 1) స్వేచ్ఛ, 2) పరేశ్ఛ, 3) అనిచ్ఛ.

యీ మూడింటిని యిచ్ఛా త్రయములందురు.

1) **స్వేచ్ఛ యనగా:-** తానొక కార్యమును, మనస్పూర్తిగాచేసి, దానివలన వచ్చు సుఖదుఃఖములు, ననుభవించుట.

2) **వరేశ్ఛ యనగా:-** తాను చేయక యితరులచే ప్రేరేపింపబడిన కార్యములను చేసి, వాటి వలన వచ్చు సుఖదుఃఖములననుభవించుట.

3) **అనిచ్ఛయనగా** :- తాను ఒక కార్యమును, కోరిచేయక, యితరులు ప్రేరేపించబడిన దానిని చేయక, దైవికముగా సంభవించు సుఖదుఃఖములు

ననుభవించుతూ ఉండుట. కావున యీ యిచ్ఛాత్రయములు, జ్ఞానికి, స్వేచ్ఛ నీచమని, పరేశ్చ మధ్యమమని, అనిచ్ఛ ఉత్తమమన్ని వేదాంత సిద్ధాంత, నిర్ణయము.

మాయాత్రయము నిర్ణయం

1) **అవిద్యా**:- తన్నుతానెరుగక జీవుడనని తలంచుట.

2) **ఆవణము**:- దేహఅహంకారముచే పెద్దలనిందించుచు విఱ్ఱవీగుట.

3) **విక్షేపము** :- వెఱ్ఱి వానివలె ద్రవ్యాశక్తి కల్గియుండుట యీ మూడింటిని మాయ త్రయమందురు. యిదియే హృదయగ్రంధి.

త్రివిధ గతుల నిర్ణయము

ప్రశ్న:- త్రివిధ గతులు అనగానేమి ?

జ॥. 1)ఊర్ధ్వఃగతి, 2) మధ్యగతి, 3) అధోగతి అనిమూడు విధములైన గతులు కలవు.

1) ఊర్ధ్వః గతియనగా:- తాను పుణ్యకర్మల ఫలితమును అనుభవించుటకు స్వర్గాదిలోకములకు వెళ్ళుట.

2) మధ్యగతి యనగా:- తాను పుణ్య పాపముల రెంటినీ చేయుటచే మర్త్యలోకమునకు వచ్చుట.

3) అధోగతియనగా :- తాను చేసిన పాపముచే, నరకము బొందుటకు నరకలోకమేగుట, కావున సాధకుడు పైన దెల్పిన త్రివిధగతులయందు చిక్కి దుఃఖములనుభవించక, ఉత్తమగతియైన ఆత్మస్తితియందుండవలెను. అట్టి స్థితిలో పైమూడును లేవు.

భావత్రయ నిర్ణయము

ప్రశ్న:-భావత్రయముఅనగా నేమి?

జ॥. 1) దేహభావము, 2) మనోభావము, 3) ఆత్మభావము.

యీ మూడింటిని భావత్రయం అని అంటారు.

1) దేహ భావముఅనగా:- తన స్వస్వరూపస్తితిని వదలి పెట్టి తాను గాని దేహమును తానని దేహసంబంధములైన బాహ్యప్రాపంచకవ్యామోహములో చిక్కియుండుట. (యిది అధమం)

2) మనోభావనయనగా:- పైన తెల్పిన బాహ్య ప్రపంచ వ్యామోహములందు సంకల్ప వికల్పములతో, మనస్సును నిల్వనీయక ఖండభావముకల్గి యుండుట (యిది మధ్యమం)

3) ఆత్మభావనయనగా:- "మమత్మా సర్వభూతాత్మా" అను నిర్ణయమున తన యందున్న ఆత్మయే సర్వజీవుల యుందున్నదని, గ్రహించి ఏ ప్రాణికిని అపకారము తలపెట్టక, బేధ భావము లేక, ఆత్మే నేను. నేను ఆత్మనే అను అయిక్యాను. సంధానము చేత ఆత్మమాత్రుండై యుండుట. (యిది ఉత్తమం) యీ మూడు భావములు, జన్మసహిత భావనలే జన్మరహితస్థితియైన అజ్ఞానమునందు దేహాత్మ భావములురెండు లేనివే అగును. కావున ఈ మూడింటిని దాటి కర్తృర్వ రహిత స్తితి కర్మాచరణ కల్గి భ్రాంతిరహితుడై యుండవలెను. యిది గురుబోధ సిద్ధాంతము.

అంతర త్రిపుటల నిర్ణయం

ప్రశ్న:- అంతర త్రివుటలు అనగా నేమి?

జ॥. అంతర త్రిపుటల్లు అనగా అంతరేంద్రియములు.

1) "జ్ఞాత" తెలుసుకొనేది. 2) "మనస్సు" సంకల్పించేది.

3) "బుద్ధి" నిశ్చయించేసేది. 4) "చిత్తము" చింతనచేసేది.

5) "అహంకారము" అభిమానించేది.

మధ్యమ త్రిపుటల నిర్ణయం

ప్రశ్న:-మధ్యమ త్రిపుటలు అనగానేమి?

జ॥. మధ్యమ త్రిపుటలనగా జ్ఞానేంద్రియములు.

1) "శ్రోత్రము" వినునది. 2) "త్వక్కు" స్పృశించునది.
3) "చక్షువు" చూసేది. 4) "జింహ్వ" రుచినెరిగేది.
5) "ఘ్రాణము" వాసనెరిగేది.

బాహ్య త్రిపుటల నిర్ణయం

1) "వాక్కు" వచియంచేది. 2)"పాణి" యిచ్చిపుచ్చుకునేవి.
3) "పాదములు" గమనాగమనంచేసేవి. 4) "గుదము" విడుచునది.
5) "గుహ్యము" ఆనందించేది.

లక్షణత్రయ నిర్ణయము

ప్రశ్న:- లక్షణ త్రయములనగా నేమి?

జ॥. **అంర్లక్షణము అనగా**, అంతరేంద్రియ నిగ్రహము.

2) **మధ్యమ లక్షణము అనగా** జ్ఞానేంద్రియనిగ్రహము.

3) **బాహ్యలక్షణము** కర్మేంద్రియ నిగ్రహము.

వీటినే లక్షణ త్రయములందురు. వీటిని నిగ్రహించినవాడే లక్షణ యుతుడు. యివిగాక

1) జహర్లక్షణము 2) అజహర్ లక్షణము గారినే లక్షణ.

3) జహజహర్ అక్షణములు వీటిని లక్షణత్రయములందురు.

ఈశ్వరత్రయ నిర్ణయం

1) విరాట్టు 2) హిరణ్య గర్భుడు..
3) అవ్యాకృతుడు

ఈ మూడింటిని ఈశ్వరత్రయములందురు.

భక్తిత్రయ నిర్ణయం

ప్రశ్న :- భక్తిత్రయము అనగా నేమి?

జ॥. బాహ్యభక్తి, 2)అనన్యభక్తి, 3) ఏకాంతభక్తి

1) **బాహ్యభక్తియనగా:-** ఏదోఒకదేవుని నమ్ముకొని అదే ఆ దేవుని ప్రతిమను. మందిరము ,నిల్పి మనోవాక్కాయ కర్మలభక్తితో పూజించుచు, అందు లోనూ, అధర్మం. అన్యాయం అహింన శౌచము. అస్తేయము మొదలగు సత్‌సంకల్పములతో కూడుకొని, మంచి నడవడిక కలిగినవారై సంసారకర్మలలో గల సుఖదుఃఖాలకు తాను కర్తనని తలంచక, సర్వముసద్గురు ప్రసాదములని తలంచుచు గురువు యందు భక్తి ప్రవక్తులతో యిష్టదైవమునందే మనస్సు నుంచి కర్తృత్వ రహితముగా యుండుటయే బాహ్యభక్తుని యొక్క నడవడిక, దీని వలననే జ్ఞానము లభించును.

2) **అనన్యభక్తియనగా :-** పైన తెల్పిన నిరాడంబర బాహ్మభక్తుడు. తన మనస్సును ఊర్ధ్వముగా త్రిప్పి సర్వకాలములందు యెరుకలో యెరుకకల్గి, భ్రూమధ్యంబున. మనస్సునిల్పి నిరంతరము భగవధ్యానాతత్పరుడై యుండుట అనన్యభక్తి యనబడును. దీని వలన అపరోక్షజ్ఞానము కల్గును.

3) **ఏకాంత భక్తి యనగా :-**పైన తెల్పిన భక్తి ప్రపత్తులయందు అనన్య భక్తుడై యుండి, తాను వేరు, దైవము వేరు ,అను నిర్ణయము లేక అంతయు పరబ్రహ్మ స్వరూపమేయని యితరములేదు. అని "ఏకమేవాద్వితీయ బ్రహ్మ" "స్వర్వం ఖల్విదంబ్రహ్మ" అనే ఖండజ్ఞాన సంపన్నుడై బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము అను

అఖండజ్ఞాన సంపన్నుడై బ్రహ్మమే నేను నేనే బ్రహ్మము అను ఐక్యాను సంధానము ఏకాంతభక్తి యిట్టి అఖండాత్మ దృష్టి కల్గి త్రికరణ శుద్ధిగా ప్రపర్తించనవాడు తప్పక, కృతకృత్యు డగును. దీని వలన బ్రహ్మము యొక్క నిశ్చయజ్ఞానము కల్గును.

జ్ఞానత్రయముల నిర్ణయము

ప్రశ్న:- జ్ఞాన త్రయము అనగానేమి?

జ॥. 1) జ్ఞానము. 2) విజ్ఞానము, 3) అజ్ఞానము.

1)**జ్ఞానముఅనగా** :- ప్రపంచ విషయములనంటక, సచ్చిదానంద స్వరూపమై సర్వాంతర్యామి సర్వసాక్షియై ఏ పరమాత్మ నిర్ణయమున్నదో అట్టి పరమాత్మనెరుగుటయే, జ్ఞానమనబడును. మరియు, ప్రపంచ పరమాత్మలనిర్ణయము నెరిగి పరమాత్మయే తానని తనకంటే అన్యముగా పరమాత్మలేడని ఎప్పుడు ఆత్మస్థితి యందుండుటయే జ్ఞానము.

2) విజ్ఞానముఅనగా:- యిది యింద్రియ జన్య జ్ఞానము పరమాత్మ నెరుగటకై, ఏ సాధనలు అవసరమో, అట్టి సాధనలు చేసి ఆత్మానుభవమును పొందుట.

3) అజ్ఞాన మనగా:- యిది తెలివిలేని తనము. అనగా ప్రపంచ పరమార్ధముల తెలియని తనము. పూర్తి తమోగుణ ప్రేరితుడై యున్నవాడు.

పరిపూర్ణ బోదసిద్ధాంత శాసన రీత్యా జ్ఞాన విజ్ఞాన అజ్ఞాములు అనే జ్ఞానము. పంచ తన్మాతరహితమైన పరబయలు నెరుగలేదు. శాస్త్రముల ద్వారా, వేద వేదాంతముల ద్వారా పరమాత్మజ్ఞానమును మాత్రమే ఎరుగగలడు. జానాతీతామైన అచల పరిపూర్ణము. ఏ జ్ఞానము చేతను. తెలియబడనిది.

జీవత్రయ నిర్ణయం

ప్రశ్న:- జీవ త్రయములు అనగానేమి?

జ॥. 1) విశ్వండనియు, 2) తైజసుండనియు, 3) ప్రాజ్ఞండనియు అందురు.

స్థూల 1) విశ్వండనగా : - అంతరేంద్రియ ప్రాణేంద్రియ,జ్ఞానేంద్రియ,

విషయేంద్రియ కర్మేంద్రియ, అను 25 తత్వములతో కూడి యుండునట్టిది. (స్థూలము)+ సూక్ష్మ. 2) తేజసుండనగా జ్ఞానేంద్రియ ప్రాణేంద్రియ విషయేంద్రియములు పదిహేను బుద్ధి మనస్సు మొత్తం 17 ఇంద్రియములలో కూడియుండునట్టిది.

ప్రాజ్ఞుండనగా :- మనస్సు జ్ఞాతముతో కూడుట వలన ప్రాజ్ఞుండనబడును. (కారణ)

శరీర త్రయ నిర్ణయము

ప్రశ్న :- శరీర త్రయము అనగానేమి?

జ॥. శరీర త్రయము అనగా 1) స్తూల శరీరము, 2) సూక్ష్మశరీరము, 3)కారణ శరీరము.

1) స్థూల శరీరము:- యిది పంచభూతములచే పంచీకరణము చెంది 25 తత్వములతో కూడినది. యీ స్థూల శరీరము అవియే పంచఅంతరేంద్రియ ప్రాణేంద్రియ, జ్ఞానేంద్రియ, పంచ తన్మాతృకలు పంచ కర్మేంద్రియముల చేతచే కూడుకొనియున్నది. పంచ కొశములలోని అన్నమయ కోశముద్వారా సప్త ధాతువులచే వృద్ధి చెందుతున్నది. కర్మేచేసేది యీ స్థూల శరీరమే. దీనికి విశ్వుడని విరాట్టని పేరుయిది జాగ్రత్తావస్థ, వృద్ధి చెందినారు, యీ స్థూల దేహము నశించునది. నశించిన తర్వాత యిచ్చట దహించబడుట లేక ఖననముచేయుట జరుగుచున్నది. యిది పృద్వి జలము, అను రెండు భూతములకు చెందినది, యీ స్థూల దేహము బాహ్యమునకు గోచరించునది. దీనికిషడ్వికారములున్నవి.

2)సూక్ష్మ శరీరము :- ప్రాణేంద్రియాలు 5, జ్ఞానేంద్రియములు 5, కర్మేంద్రియములు,5 మనో బుద్దులు రెండు యీ మొత్తము 17యింద్రియముల తత్వములచేకూడియుండునది, సూక్ష్మ శరీరమనబడును. దీనికే లింగదేహము అందురు, ఇది కేవలము ప్రాణమనంబుల సమ్మేళనముచే సూక్ష్మ శరీరముగా నేర్పబడుచున్నది. యిది పంచకోశములలోని ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ కోశములు గలది. యిది స్థూల దేహము లోపల యుండి ఆస్థూల దేహమును పనిచేయించుచున్నది. దీనికే తైజసుడని స్వప్నావస్తయంని హిరణ్యగర్భుడని పేరు, యిది బయటి కనిపించదు. యిచ్చాశక్తి సాత్వికగుణము.

యిది నశించునదికాదు. జీవునకు స్వగృహమైఉన్నది. జనన మరణములకు గురియై జీవుడనంబడి, సంసార చక్రము భ్రమించుచున్నది. యిది లేకపోయిన స్థూల దేహము నశించును. యిది అగ్నిభూతము, అను రెండు భూతములు , వాయు భూతము అను రెండు భూతముల కలయిక.

3) కారణ శరీరం : చిత్తము అహంకారములనెడు రెండు తత్వములు కూడియున్నవి. ఇవి అంతరేంద్రియములలోనివి. ఇది ఈశ్వర తత్వం. అవ్యాకృత్నుడని ప్రాజ్ఞుడని సుష్యాప్య అవస్తలని పేరు. ఈ కరణ శరీరం సకలమునకు ఆధారం. ఇది ఆనందనిలయ కోశము.

కంటికి కనిపించదు . పారమార్థిక జీవుడు అజ్ఞానమే కారణ శరీరమంటారు. వాసనబీజమే కారణశరీరం ఇది తమోగుణయుతము. ఆకాశభూతం కారణం మన జన్మకారణమైనది. ఇది నశించునంతవరకు జన్మలు తప్పవు.

వాసనలకు మూలకారణం అజ్ఞానమే. ఈ అజ్ఞానమే ఆత్మకు కారణశరీరం ఈ కారణశరీరంలోనే మరుజన్మకు వాసనబీజములుండును. ఈ వాసనలు కారణశరీరం నుండి సూక్ష్మశరీరంలోనికి వ్యాపించి మనో వృత్తులగుచ్నునవి. అప్పుడు ఆయాపర్వ కర్మానుభవాలను గూర్చి ఆలోచనలు పదేపదే మనసులో తలెత్తుచుండును. వాటిని సంకల్పాలు అంటారు.

ఈ సంకల్పాలు సూక్ష్మ శరీరమునుండి స్థూల శరీరము ద్వారా కార్యరూపం పొంది శాకోపశాఖలుగా విస్తరించి సంసారమనే మహావృక్షమగుచున్నది. ఈ వాసనలు ఉన్నంతవరకు జన్మ పరంపరలు తప్పవు. కనుక వాసనలుంటే కారణ శరీరములుండును. ఈ కారణశరీరమువలన సూక్ష్మశరీరము దీనివలన స్థూలశరీరము ఉండును. అనగా వాసనలున్న సంసారముంటుంది.

ఆ వాసనలు పోతే కారణశరీరం ఉండదు. కారణ శరీరం నశిస్తే సూక్ష్మశరీరం ఉండదు. అప్పుడు స్థూలశరీరము కూడా ఉండదు. కనుక పుట్టుటకు కారణం కోరికలు. అనగా సంకల్పములు. అందువలన ఈ కారణశరీరము కూడా నశించనిదే జీవునికి ముక్తి కలుగదు. జన్మరాహిత్యము కాదు. జన్మ పరంపరలకు కారణము కనకనే దీనిని కారణశరీరము అందరు.

ప్రతిబంధత్రయ నిర్ణయము

ప్రతిబంధత్రయ నిర్ణయము.

ప్రశ్న. ప్రతిబందత్రయములనగా నేమి?

జ॥. 1) భూత ప్రతి బంధనమనియు,

2) వర్త మాన ప్రతి బంధనముమనియు

3) భావి ప్రతి బంధనముమనియు

యీ మూడింటిని ప్రతిబంధను త్రయములందురు.

1) <u>భూత ప్రతి బంధనము అనగా</u>:- పూర్వము ఒక బ్రాహ్మణునకు 10 మంది పిల్లలు.ఒక ఏనుగును. కలవు. కొంతకాలము పిమ్మట అవి నశించినవి. అంతనా బ్రాహ్మణుడు జ్ఞానసముపార్జనకొరకై ఒక గురువును ఆశ్రయించుచూ. గురువాతని కథ సాకల్యముగానెరిగి, వాని కన్నులు మూసి ఏమికనబడుచున్నది. అనెను. ఏనుగు కనబడుచున్నది అనెను. అపుడా గురువు ఆ బ్రాహ్మణుని యందు దయార్ధ్రహృదయుడై ఓయీ విప్రుడా నీవు చూచిన ఆ యొక్క ఏనుగు. అస్తి బాతి ప్రియ నామరూపములు గలది. కాన అవినేనే అని ఆలోచింపుము. గురువు యానతి శిరసావహించిన, మాననమునందు పరమాత్మను తలచి మోక్షాసక్తుడాయెను. దీనికే భూతప్రతిబంధక మందురు.

3) వర్తమాన ప్రతిబందకమనగా:- సుఖములు కోరుటయే, విషయాసక్తియన బడును. సద్గురు యొక్క బోధలు విన నిష్టము లేకుండుట. ప్రతి మాంద్యమందురు. సద్గ్రంధములను, సద్భోధనలను విమర్శించుటయే తర్క మనబడును. నేనే సర్వాధికాధికారినని అహంకార పూరితుడై ఉండుట తన దురాశ్రమనబడును. పైనాల్గింటిని కలిపి వర్తమాన ప్రతిబంధకములందురు.

3) <u>భావి ప్రతి బంధనమనగా</u> : శమ దమములచే విషయా సక్తియు భగవత్ కథలన వినుటచే ప్రలిమాంధ్యమును కుత్సిత మనన్నుచే విపర్యయు దురాగ్రహమును తటస్తించుచున్నది, మానవుడు తాను చేసిన, పుణ్యకర్మలకు, పుణ్యపలితమును, పాపకర్మక పాప ఫలితమును పాప ఫలితమును ఏదిఎపుడు

వచ్చునోయని యేరుగకుండును. దానిని భావిప్రతిబంధక మందరు. భ్రావి ప్రతిబంధము జడభరతుని కథా శ్రణరిటున పటా పంచలగును. కాన యీ మూడు ప్రతిబంధకములు, జన్మ పరంపరనుతెచ్చుచున్నది. ప్రతిబంధక రహిత మొనర్చుటయే జన్మరహిత్తమగును. సంశయత్రయము, వర్ణత్రయము, మౌనత్రయము.

సంశయత్రయ నిర్ణయం

సంశయము అనగా 1) సంశయము, 2) అసంభావము, 3)విపరీతము వీటిని సంశయత్రయములందురు.

1) సంశయమనగా తాను ఆత్మనని తెలుసుకొని మరల దేహభావములోబడి తానాత్మను కాదా అవునా అన్నదే సంశయం. తాను మూలములేని గుర్తెరిగే శరీరమేయను నిశ్చయం కలిగియుండి అవునా కాదా అనునదియే సంశయము.

2) అసంభావనయనగా ఉన్న పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలును లేదని లేని అవ్యక్త అధిష్టాన చేతన అఖండ యెరుకబ్రహ్మము అయిన గుర్తెరిగే శరీరము తాననుట.

3) విపరీతమనగా లేని మూలములేని గుర్తెరిగే శరీరమైన అఖండచేతన మాయను సత్యమని నిజమని అదే శాశ్వతమని తలంచుట.

వర్ణ త్రయ నిర్ణయం

1) ధర్మము : యజ్ఞయాగ దాన తపస్సులనే సత్కార్యములు చేయుట.

2) అర్థము : గృహారామక్షేత్రాది ధనకనక ధనధాన్య వస్తువుల కోరుట.

3)కామము : అశాశ్వితములైన భార్య పిల్లలు ధనము మొ॥ కోరిక గల్గియుండుట. వీటిని వర్ణత్రయములందురు.

మౌనత్రయ నిర్ణయం

1) వాగ్మౌనము : అనగా నోటితో శబ్దములు పలుకక ఊరక ఉండుట.

2) అక్షమౌనము : అనగా జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను నిగ్రహించుట.

3) కాష్ట మౌనము : అనగా సర్వేంద్రియ చేష్టరహితుండై బ్రహ్మానందమును పొందుట.

కర్మత్రయ నిర్ణయం

ప్ర. కర్మత్రయమనగానేమి ?

జ॥. 1) సంచిత కర్మ, 2) ప్రారబ్దకర్మ, 3) ఆగామికర్మ, అను కర్మలు మూడువిధములు....

1) సంచిత కర్మయనగా:- పూర్వ జన్మమునందు జేసిన పుణ్యపాపముల ఫలితమును అనుభవించుచు ప్రారబ్దమునకు వచ్చుట.

2) ప్రారబర్ధ కర్మయనగా:- సంచిత కర్మమునకు అనుభవించు టకొరకే టకొరకై, ప్రారబ్దమును ధరించి మరలా పుణ్య పాపముల చేసి, మరలా యాగామి యనే కర్మను తీసుకొనుపోవును.

3) ఆగామికర్మమనగా:- ప్రారబ్ధ కర్మమునందు జేసిన పుణ్య పాపములు అనుభవించుతూ , సంచితమును, తయారు చేసుకొనుచున్నాడు.

అయితే తత్వవేత్తయగు, బ్రహ్మజ్ఞాని ఆగామి సంచిత ప్రారబ్దములను, ఉదా. ఆవు తన మెడకు వేసనపూలదండ వుండినను, పోయినను గుర్తెరుగక యుండులాగున, యిత్రివిధకర్మ రూపమగుదేహము వుండిననూ పోయిననూ దానిని గూర్చి లేశమైనను చింతపడక, ఆనందరూపమగు. పరబ్రహ్మమునందే పరమానందము. బొందుచు, మనస్సును లయింపజేయును. అట్టి వానినే కర్మబందింపదు.

కాని యీ కర్మమునకు,మూలము దేహము కాదు,మనస్సేఅంటే మనస్సుకూడా జడమే, చైతన్యమైన ఆత్మే యెరుకే దీనికి కారణము. ఎందువలననగా దేహమునంశించినను చైతన్యము కారణరూపమైన ఆత్మ నశించుటలేదు, కదా! అయితే దేహముజడము ఆత్మచేతనము.

పాపపుణ్యములకు మూలమైన కర్మలకు దేహమాధారమా, ఆత్మాఆధారమా, అంటే ఆత్మే ఆధారము. యీ ఆత్మ చేతనములేకపోతే, దేహము మనస్సు, ఏ కర్మచేయలేదు. కనుక కర్మబంధమునకు ఈశ్వర చైతన్యమే (యెరుక) కారణమైయున్నది. బీజమైయున్నది.

ఇట్టి కారణరూప బీజమును వదలిపెట్టి దేహముకర్మకు బాద్యురాలని దేహభావమును వీడినంత మాత్రమున కర్మనశించు. ఎలాగంటే పుట్టలో పాముంటే వుట్టపై కొట్టినట్లున్నది, కావున మానవుడు యీ నిజమును తెలుసులుసుకోవలనంటే. నిజబోధ అయిన అచల పరిపూర్ణ బోద సిద్ధాంతమును తెలుసుకొనినచో కర్మ-జన్మ-జన్మ-కర్మ అనే కర్మ బంధమువీడును. కర్మరహితమే జన్మరహితము.

త్రివిధ తపస్సుల యొక్క నిర్ణయం

ప్ర. త్రివిధ తవన్సులనగానేమి ?

జ॥. శారీరక తపస్సు 2) వాచక తపస్సు 3) మానసిక తపస్సు వీటిని త్రివిధ తపస్సులు అంటారు.

1) శారీరక తవన్సు యనగా :-దేవతలను బ్రహ్మజ్ఞానులను సాధువులను గురువులను, పూజించి, వారు చెప్పిన దర్మనిర్ణయములందు శరీరమును ఉపయోగించుట శ్లో॥ దేవ ద్విజగురు ప్రాజ్ఞపూజనం చేత మార్జవం.

బ్రహ్మచర్య మహింసపాచ శారీరం తపవుచ్యతే"

దేవతలను బ్రహ్మజానులను సాధువులను గురువులను పూజించి వారు చెప్పిన దర్మ నిర్ణయములందు శరీరమును ఉపయోగించవలెను. ఎలాననగా షోడపోపవిచార విధులతో నవ విధ భక్తి భావములతో శమము దమము తపస్సు సైచము శాంతము ఋజుత్వము జ్ఞానము విజ్ఞానము అస్తిత్వము గల పెద్దలయిన సద్గురుమూర్తులను పూజించుటయు, చతుర్విద శుశ్రూలచే ఆరాదించుటయు అంతం సైచము బాహ్యశౌచము కల్గియుండుటయు, తన ప్రవర్తనము ను బట్టి ఒడుదొడుకులు లేక ఋజు ప్రవర్తన కలిగి యుండుటయు, బ్రహ్మజ్ఞానము

సంపన్నత గలవాడై బ్రహ్మమేనేను, నేనే బ్రహ్మము అను బ్రహ్మచర్మము కల్గి యుండుటయు. సద్గురువుల వలన ధర్మాధర్మనిర్ణయం బెరిగి ధర్మ నిర్ణయమునందు లేక లేశమాత్రంబైనను సంశయము లేకుండా, తన శరీరమును ఉపయోగించుట శారీరక తపస్సని చెప్పబడును. అంతియే కాని శరీరమును కఠినమైన నిర్ణయములచే తపింపజేయుట కాదు. యిందు మనో వాక్కాయముల పద్ధతులననుసరించి వాటి ప్రకారము భావనలో యీ శరీరముంచవలెను. దీనినే శారీంకతపస్సు అని చెప్పబడును.

2) వాచకతవన్సనగా :- పద్యము॥ ఎప్పటికెయ్యది ప్రస్తుతమప్పటి కామాటలాడి, యన్యుల మనముల్, నొప్పింపక తానొవ్వక తప్పించుకతిరుగువాడు ధన్యుడు సుమతీ అన్నారు. దైవ సంబంధములైన మాటలనే మాట్లాడుచు అతిగా మాట్లాడకుండా ఎప్పట పరిస్తతికప్పటికి ఆ మాటలనే పలుకుచు, ఎవ్వరి మనస్సును నొప్పించక ఎప్పుడును. సత్యమునే సంభాషించుచు వేదాంతగ్రంధములను విచారించుట.

శ్లో॥ "అనుద్వేగకరం వాక్యం, సత్యం ప్రియ హితంచయత్
స్వాద్యాయాభ్యాసనంచైన వాఙ్మయం తపవుచ్యతే",

శరీరేంద్రియములలో వాక్కు చాలా బలమైనది యీ వాక్కు చేతనే పాపపుణ్యములు నిర్ణయం కలుగును. ఇతరుల మనస్సును నొప్పింప కుండటయు సత్యమైనది ప్రియమైనదియు, మృదుమధురమైనదియు తనకు సర్వులకు మేలుకల్గించునదియు అగు వాక్యము నే పలుకవలెను, ఎట్లు అనగా దైవసంభంధలులైన, జ్ఞాన సంభంధములైన, భక్తి సంభంధములైన మంచి మాటలనే మాట్లాడుచు ఎవ్వరి మనస్సును కూడా నొప్పించక ఎప్పడును అబద్ధమును మాట్లాడక సత్యమునే పలుకుచు సంభాషించుచు వేదాంత గ్రంధములను ఉపనిషత్తులను భవద్గీతాదిమొదలగు వాటిని విచారించుచు సద్గురువు ద్వారా ఉపదేశించబడిన బ్రహ్మజ్ఞానసంబంధములైన దివ్యమంత్రములను జపించుచూ భావన జేయుచూ,ఎల్లప్పడు వాక్కునిరోదముగల్గియుండుట వాచక తపస్సనబడును.

3) మానసిక తవన్సనగా :-న్యాయసమ్మతముగా, దర్మసమ్మతమైయున్న వాటినే

మనస్సు ఆలోచించుట, సత్ప్రవర్తనతో కూడిన వాఙ్మాలము మనో నిగ్రహము మనశ్శుద్ధి కలిగియుండుట, మనోసంబంధమైన తపోలక్షణము.

శ్లో॥ మనఃప్రసాద సౌమ్యత్వం, మౌన మాత్మవినిగ్రహః మనస్సులో విక్షేప సంకల్పములు లేక ప్రసన్నముగా నుంచుటయు, ముఖములో ప్రశాంతకల్గి యుండుటయు, దైవ జ్ఞాన సంబందము విషయముల మననముకల్గియుండుటయు, మనస్సును ఆత్మోన్ముఖముగావించే, ప్రయత్నములో, తన స్వాధీనమునందుంచుటకు హృదయములో ఎట్టి వాసనలు లేక యుండుటయు మొదలగు వానిని మానసిక తపస్సు అందురు. .

ఈ మూడు విధములగు, తపస్సులు ఎవ్వరు చేయుదురో వారికి త్రికరణ శుద్ధి కల్గును. మూటికి ఆవలున్న పరబ్రహ్మము యొక్క నిర్ణయము కలుగవలెనన్నచో, తత్వం, పదార్ధ, విచారణ, సద్గురువుల సన్నిధిలో విచారణ చేయవలెను, అందుకు బ్రహ్మచర్యము అవసరము, బ్రహ్మచర్యమనగా, స్వస్వరూప విచారణయే, అనగానేను ఎవరు అను, విచారణమేశ్రేష్టము, యీనేననే వస్తువు దేహమా, లేక దేహేంద్రియములైన అంతరేంద్రియ, ప్రాణేంద్రియ, జ్ఞానేంద్రియ, విషయేంద్రియ, కర్మేంద్రియములు25 నేను గానని వీటికి విలక్షణముగా సాక్షిగా అధిష్టాన అవ్యక్త పరమాత్మ స్వరూపమే నేనను నిర్ణయముగల్గి యుండవలెను.

యీ శరీరమునందు శరీరము శరేంద్రియములు, నేను అను తలచునది. ఏది కలదో అదే మనస్సునబడును. ఇలా మనస్సు తన యొక్క మూలము తాను విచారించుకొని, తానెవరు, తనకు వేరైఉన్నదెవరు, అను విచారణలో యిక మనోసంకల్పము అణగిపోవును ఎట్లనగా నేను అను తలంపు వేరు తలంపునన్నింటిని చంపి శవమును కాల్చిన కట్టెరీతిగా తానును నశించును.

యీ మనస్సు కూడా జడమే యిట్టి మనస్సున చలించడానికి కారణమైన చైతన్యమును నిరోదించుటకంటే కార్యరూప మనస్సును నిగ్రహించి నిస్సంకల్పస్తితిని కల్గింపజేసినట్లైతే కారణరూప చైతన్య యెరుక బ్రహ్మము వుండియు కూడా లేనిదే యగును. సమస్త సుఖదుఃఖములకు మనస్సే కారణమగుచుయున్నది. యిట్టి మనస్సు స్వస్వరూప విచారణ యందు నిరోదించవలెను.

మనస్సునందు ఎంత దనుక విషయ వాసనలు దాగి యుండునో అంత దనుక ఆత్మానాత్మ విచారణ యందు సద్గురు ముఖతా తెలుసుకోవలెను. అన్యము నాశింపక యుండుట వైరాగ్యము రూపముగా కారణమైయున్నదేరో దానిమూలమును కారణాకారణములు గాని కేవల పరిపూర్ణ పరబ్రహ్మమునందు లేనిదైపోవును.

"ఆ పరిపూర్ణ పరబ్రహ్మమేం సత్యము" యీ సత్య పరిపూర్ణ పరబ్రహ్మస్వరూపుని గా నీవు మారాలంటే, అబద్దరూపముగా సంకల్పరూపముగా యున్న మనో యెరుకను దాని సంబంధములైన వాక్కు , కాయములను , పైన తెలుపబడిన పద్ధతి ప్రకారము నడువవలయును. యిట్లునడువుటయే త్రివిధ తపస్సులనబడును.

యీ త్రివిధ తపస్సుద్వారా త్రికరణ శుద్ధిగల్గి బ్రహ్మమేనేను , నేనే బ్రహ్మము అను నిశ్చయము గల్గి తదుపరి అట్లు బ్రహ్మమే నేను అనే అహంప్రవృత్తిని కూడ రహితపరచి అహంరహితమైన పరిపూర్ణ పరబ్రహ్మమును చెందాలి పొందాలి. అపుడు మాత్రమే యీ దేహములో యున్న జీవునకు జనన మరణ భ్రాంతి రహితమగును.

త్రివిధ ప్రసాద నిర్ణయము

ప్ర. త్రివిధ ప్రసాధములనగా నేమి ?

జ॥. **1) భుక్తి శేషము, 2) పాదతీర్ద శేషము, 3) భక్తి శేషము** అన మూడు ప్రసాదములు. ఇవి అతి రహస్యములు గనుక యిందులో బాహ్యార్థముల గ్రహించి పదార్ధముల వరకు తెలుసుకొని వ్యర్థులైపోక, లక్ష్యార్ధము అచల పరిపూర్ణ బోధసద్గురు ముఖతా లక్ష్యార్ధ నిర్ణయము గ్రహించవలెను.

1) అయింవ్యర్థః బాహ్యా కోపీన భవతి.

2) మూలాభావ, మిదుజ్ఞాతున శరీరం నఖమపీ

3) స్వప్నే ప్రతీయమానాని. శరీరం యదాతదా.

1) పరిపూర్ణ నిర్ణయం నిర్ణయం 2) యెరుక నిర్ణయము 3) యెరుకన విడిచే నిర్ణయము యీ త్రివిద ప్రసాధములు గురుముఖత, గుర్తెరిగి యెరుకను

విడువవలెను. పూర్ణ బోధ సిద్ధాంత నిర్ణయము యెరిగిన గురుముఖతా ఎరుగవలెను. యివి అతి రహస్యములు అనుభవైక వేద్యములు.

దీక్షత్రయ నిర్ణయము

ప్ర.దీక్ష త్రయములనగా నేమి?

జ॥ 1) మనో దీక్ష 2) దృక్ దీక్ష 3) స్పర్శ దీక్ష అను వీటిని త్రివిధ దీక్షలందరు.

1) మనో దీక్షయనగా :- తాబేలు పిల్లలను చేసి, తాను పిల్లలు వేరు వేరుగా ఎక్కడ సంచరించుచున్నప్పటికిని, ఆ పిల్లల యొక్క మనస్సు తల్లిపై యున్ననూ, తాబేలు యొక్క మనస్సులో పిల్లలను తలించినంత మాత్రమున వాటి యాకలి, తీరిపోవుచున్నది. అదే పద్ధతిగా శిష్యుడు తనకు జ్ఞానోపదేశం చేసిన గురువు ఏ దేశమున యుండిననూ, ఆతని మనస్సు ఎల్లప్పుడు గురువు యొక్క పాద పద్మములపై లగ్నమైయున్న యెడల ఆతడు అమృతరూపుడగుచున్నాడు. యీ పద్ధతినే మనో దీక్షయని అందురు.

2) దృక్ దీక్షయనగా :-చేపలు గ్రుడ్లను పెట్టి ఆ గ్రుడ్లను తదేక దృష్టితో చూడగ అగ్రుడ్లు పగిలి పిల్లలగుచున్నవి. అట్లే శిష్యుడు గురుని సమీపమునందుండి ఎల్లపుడు అతని స్వరూపమును వీక్షించుచు, ఏకచిత్తముతో ఉన్నట్లైతే గురువు అతని చూడగనే ఆతడు అమృత తత్వమును బొందుచున్నాడు. యిది దృక్ దీక్షయని యనబడును.

3) స్పర్శ దీక్షయనగా :- పక్షులు గ్రుడ్లను పెట్టి వాటిని పొదుగుటచే అవి పిల్లలగుచున్నవి. అట్లే శిష్యుడు ఏకాగ్ర చిత్తుడైయున్న సమయమున గురువు శిష్యుని యొక్క మస్తకమునందు తన యొక్క హస్తమునుంచి, మంత్రోపదేశముచేయగా, ఆతడు అమృత తత్వమును బొందుచున్నాడు. యిది స్పర్శ దీక్ష అనబడును.

యిది అచల పరిపూర్ణ పరుష లక్షణమునందు పైన జెప్పిన త్రివిధ దీక్షలు విషయాదులచే కూడియున్నందున ఆ మూడు మృత దృష్టి కలవియే అగును. పై పద్ధతిగా గురువు త్రివిధ దీక్షల చేత ముందుగా వాని యొక్క వాసనక్షయము

గావించి, తదుపరి అచల పరిపూర్ణ పరబ్రహ్మము విషయవాసన రహితముగనుక, అచల పరిపూర్ణ సద్గురువు యొక్క దృష్టి కరుణామృతదృష్టియని నిర్ణయము. వ్రాక్కు దీక్ష యీ పద్ధతియందు, భ్రమర కీటక కన్యాయమమున శిష్యుని వాని రూపముగాచేయును.

త్రివిధ కుంభక ప్రాణామయ నిర్ణయం

ప్ర.త్రివిధ కుంభక ప్రాణయామములనగా నేమి?

జ॥. **1) ధ్యానము, 2) ధారణ, 3) సమాధి** లేక ప్రత్యాహారము. యీ మూడింటిని, కుంభక ప్రాణాయామములందురు.

1) ద్యాన్నముఅనగా :- సగుణ నిర్గుణముగా యున్నది. ఆ పరమాత్మ స్వరూప మేనని సర్వమునందు, దానినే చింతించుట.

2) ధారణయనగా :- మూలాధారము మొదలుకొని, సహస్రారము వరకు గలస్తానములందు మనస్సు ప్రాణమును అరికట్టుట.

3) నమాది యనగా :- బాహ్యవిషయముల నుండి యింద్రియముల నిగ్రహించి , ఆత్మస్తితియుండే యుండుట. యీ మూడు అద్వైత నిర్ణయములే.

మహాద్వైత నిర్ణయ అచల బోధ శాసనరీత్యా ధ్యాన్నమనగా జీవేశ్వర జగదోపాదులుకు కారణమైన అధిష్టాన, అవ్యక్త చేతన బ్రహ్మము అచల పరిపూర్ణ పరబయలునందు, ఎండమావుల జలమురీతిగా, ఉన్నదని అచ పరిపూర్ణ గురుబోధచే నెరిగి, సర్వకాల సర్వావస్తలయందు వస్తునిశ్చయము కలిగి తాను లేనను నిశ్చయస్తితియందు స్తిరత్వము కలిగి యుండుటే ధ్యానము అనబడును.

ధారణ యనగా :- దేహాంతర్భా హృదయములందు సర్వకాల సర్వావస్థల యందు ములుగ్రుచ్చుసందులేక అచల పరిపూర్ణ పరబ్రహ్మమే నిండి యున్నాదను నిశ్చయమే ధారణ.

నమాధియనగా :- పైన తెల్పిన స్తితుల యందు ఎంతటి స్తిరత్వము కలుగునో అంత దృడముగా అచల పరిపూర్ణ స్తితి దృడపడును. అట్టి నిశ్చయమే సమాధియనబడును.

త్రివిధ అభ్యాసయోగ నిర్ణయం

<u>1) పాకృతము అనగా మంత్ర యోగము.</u>

<u>2) వైకృతము అనగా లయియోగము</u>

<u>3)కేవల కంభకము అనగా హాట యోగము</u>

వీటిని అభ్యాస యోగములందురు.

ఋణత్రయ నిర్ణయము

ప్ర. ఋణ త్రయములు ఏమి ? వాటిని ఎలా తీర్చవలెను ?

జ॥. 1) మాతా పిత్రృఋణము 2) ఋషి ఋణము, 3) దేవ ఋణము

యీ మూడు ఋణములను ఋణత్రయములందురు.

1) **<u>మాతాపిత్రృఋణము అనగా</u>** :- మన శరీరము పుట్టుటకు కారణము తల్లి దండ్రులు. వారి వలన జన్మించిన యీ శరీరమును వారు పెంచి పోషించి పెద్ద చేసినారు. అందువలన మనము వారికి ఋణపడి యున్నాము, యీఋణమునెట్లు తీర్చుకోవలెననగా మాతా పిత్రులను వృద్ధాప్యదశయందు వారికి అన్నపానాదులనిచ్చి వారియొక్క మనస్సు నొప్పించకుండగా వారికి సేవజేసి పోషించవలెను. అట్లువారికి సేవజేసి , పోషించుటవలన మాతాపిత్రుల ఋణము తీరును.

2) **<u>ఋషి ఋణమనగా</u>** :- ఋషులనగా పెద్దలు, గురువులు, వీరు మనము ఏతీరుగా నడువవలెనో , ఏతీరుగా నడిస్తే జన్మకర్మల నుండి విడువడుదురో యని సర్వోత్కృష్టమైన గ్రంధములు వ్రాసి అట్టి గ్రంధముల ద్వారా వారి వాక్కు ద్వారా, వారియొక్క అనుభవములను ఆచరించి, ఆచరణగా అందించినారు. వారి జీవితమంతయు మానవుల అజ్ఞానంధకారములను పారద్రోలి జ్ఞానానుభవమును కల్గించే విధానములకు, అంకితముగా జేసినారు. జన్మరహిత విధానమునందు, జన్మకర్మలకు మూలమైన, మూలములేని గుర్తెరిగే శరీరమేనని,

అదియేరుకయని యీ యెరుకె జన్మ కర్మలకు కారణమగుచున్నదని యెరుక యొక్క స్తాన స్వరూపము , స్వభావములను మనకు యెరుకజేసి, దాని యొక్క లేమిని. పరిపూర్ణ పరబయలులో లేదని చూపించి నారు.

జన్మకర్మలు లేని శాశ్విత పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణస్తితిని అచల గురువుల ద్వారా అచలఋషుల ద్వారా గ్రహించిన మనము ఎల్లపుడు వారు చెప్పిన రీతిగా యెరుక మరుపుల వీడి పరిపూర్ణులమైయుండడమే పెద్దలైన ఋషుల ఋణమును తీర్చిన వారి మగుదుము.

3) **<u>దేవఋణమనగా</u>**:- దేహి దేహములు రెండులేని యెరుకే అయిన యీ రెండు లేవనే నిర్ణయము తెలుసుకొనుటకు దేహోపాధికావలసి యున్నది. యిట్టి దేహము పోషించవలెనంటే ఆహారపానీయములు ఆహారముగా యున్నవి.

ఇవి దైవసంకల్పముచేతనే మనకు సిద్ధించుచున్నవి. అట్లు సిద్ధించిన ఆహార ఫలితముల ననుభవించుచూ, వారిని ఎప్పుడును మనము మరచి పోకూడదు. యిట్టి జ్ఞానా,జ్ఞానములు పొందవలెనంటే అన్నరసమైన యీస్థూల శరీరము మనకు కావలిసియున్నది. దీన్ని పోషించుటకు దైవమిచ్చిన ఆహారమును తాను భుజించుచు మహనీయులైన పెద్దలకు గురువులను, సాధువుంగవులకు, భక్తులకు, అతిధి అభ్యాగతులకు, దైవార్పణ బుద్ధిచేనొసంగపలయును.

యిట్టి ఋణత్రయముల ఋణముతీర్చుకొని మానవజన్మ యొక్క చరమస్తితియైన పరమార్థ జ్ఞానమును గ్రహించవలెను. ఆ పరమార్థజ్ఞానమును గురువులు పెద్దలుఅయిన మహానుభావులైన వారికరుణామృత దృష్టిచేత మనకు లభించును. కనుక పెద్దల వద్ద వినయవిధేయతలతో మెలిగాలి వారుచెప్పిన పద్ధతులయందు నడచి తరించపోవుటయే వారియొక్క ఋణము తీర్చిన వారమగుదుము.

త్రివిధ వైరాగ్య నిర్ణయము

వ. త్రివిధములైన వైరాగ్యములనగానేమి?

జ॥. 1) <u>ప్రసూతి వైరాగ్యము</u>, 2) <u>పురాణ వైరాగ్యము</u> 3) <u>శ్మశాన వైరాగ్యము</u>

వీటిని త్రివిధ వైరాగ్యములందురు.

1) ప్రసూతి వైరాగ్యమనగా :-ప్రసవకాలమునందు బాధకల్గును. అట్టి బాధలు భరించలేక, యీ సంసార సుఖము నాకొద్దు, యీ పిల్లలు నాకొద్దు. యీ భర్తసుఖమునాకొద్దు అనతలంచి, ప్రసవమైన తదుపరి కొన్నాళ్ళకు మరచిపోవును. మరలా ఆసుఖమునే కోరును.

2) పురాణవైరాగ్యము అనగా:-సద్గ్రంధములు చదువుచున్నపుడు. లేక పెద్దలైన వారు యీ సంసారము ప్రపంచము అశాశ్వితము అనిత్వము ఏదియును. మనవెంట రాదు. యీ బాహ్యవిషయములన్నియు అనర్దహేతువులు అన్నియు యదార్ధమే యని వాటివిరక్తి గలిగిన వాని వలెనుండి, మరలమరచిపోవును.

3) శ్మశాన వైరాగ్యము:- మనయింటిలో ఎవ్వరైనా చచ్చిపోయినపుడు శవములను కాల్చుచు పూడ్చి పెట్టునపుడు మన బ్రతుకులు కూడా యింతేగదాయని విలపించి, అనుకొని మరచిపోవును. దీనినే శ్మశానవైరాగ్యమందురు. యీ వైరాగ్యములు పనికిరావు. ఎల్లపుడు నిత్యవైరాగ్యయుతుడై యుండవలెను.

యీశణత్రయములు

ప్ర. యీషణ త్రయములు అనగా ఏమి?

జ॥. 1)ధారేషణ, 2) ధనేషణ, 3) పుత్రేషణ. యీ మూటిని యీషణ త్రయములందురు.

1) ధారేషణయనగా :- కాంతా కనకముల రెంటిలో ఏది బలవత్తర మైన బంధకారణ మగునంటే చెప్పుటకష్టమే అయిన ధారేషణయే బలవత్తర మైన ఆశ అని పిస్తుంది. వలచిన స్త్రీని వసీకరణ చేసుకొనుటకు ప్రాణములుకూడా కోల్పోయిన పురాణ దృష్టాంతములు. కోకొల్లలు దశకంఠుడగు, రావణబ్రహ్మ వంటి మహాదురంధరులు స్త్రీ సాంగత్యముకోరి ప్రాణములు కోల్పోయెను. కైకేయి మోహములోబడి ధశరధుడు ఆమెమాట కెదురాడలేక తన ప్రియకుమారుడైన శ్రీరాములను అడవులకు పంపి దుఃఖపూరితుడై ప్రాణములు విడచెను.

మోహినీ, మోహావేశుడైన రుక్మాంగదుడు తన కుమారుని కుత్తుక

నరకుటకు ప్రయత్నించినాడు కావున పుత్రేషణ ధనేషణ కంటేధారేషణ కామసంకల్పముతో, కూడి మనస్సును అధోగతి పాల్చేయుచున్నది. యీకామవాంచా చాలా బలమైనది శరీరముతో చేయకున్నను. మనస్సు ఎల్లెడల ఎపుడు దానియందే తిరుగుచుండును. (భజగోవిందశ్లోకములలో యీవిధము) యీ విధముగా చెప్పినారు.

మగువకు చుంబులు బంగరుచెండ్లని,, మరిమరి మోహము జెందకురా
తగదురఛీయవి మాంసపుముద్దని తలిచియసహ్యము. జెందుమురా॥ ॥భజగో॥

కావున స్త్రీ మోహమును విడువవలయును. మూఢుడైన మానవడు తానే దేహమని భావించును. తన దేహమును తాను ప్రేమించినట్లే తన భార్య యొక్క దేహమును కూడా మోహముతో ప్రేమించును. భార్యయొక్క రూపము తలచుకొని పరవశించునే కానీ తద్వారా లభించే పూర్వపరాలను గురించి ఆలోచించడు. భార్య రూపహీనురాలైనచో ఆవిడ వికార రూపము భర్తయొక్క చిత్తమును శోభను కల్గించును.

ఒకవేళ ఆవిడ రూపవతియే అయినచో పరపురుషులు ఆమెను వెంబడించి వెంబడించి వశపరచుకునే ప్రమాదం లేకపోలేదు. స్త్రీ విషయంలో మానవుడు బలహీనుడై ఉండును. అత్యంత అందమైన స్త్రీ గోచరించగానే ఎట్టివాడైనా కలతచెందును. అందమైన స్త్రీని మిత్రుడుగానీ, లేదా భృత్యుడుగానీ లేదా బిచ్చగాడైనను వాంఛించును.

శ్లో॥ యంకించిత్ పురుషవరం స్ఫభర్తురతి సుందరం దృష్ట్వా
మృగ యెతికిం నమృగాక్షి మనసేన పరస్త్రీయాం పురుషః

సౌందర్యవతియగు స్త్రీని పురుషుడు గాంచినచో అతనియందు కామోద్రేకములు కలుగును. అలాగే భర్త కంటే రూపవంతుడైన పురుషుడు గాంచినచో స్త్రీ యొక్క మనసుకూడా కదులును. కామము లైంగికావేశం కనుక ఆ విషయంలో లింగబేధమున్నది.

ఇంకా రూపవతియగు భార్యను పొంద నిశ్చయించునే కానీ పొంది భర్త సుఖించేదేమియున్నది యేదియునూలేదు. అందమైన ఆవిడ ముఖారవిందమును గాంచి పర పరుషులు ఆమెను పొందుటకై వెంటపడుచుండగా అది గ్రహించి. శాంతిగా జీవించలేక క్రోధమునకు గురిఅగుచు దినదినానికి క్షీణించునే కానీ సుఖించలేకపోవును. ఎట్లనగా పెక్కు కాకులు బలిని గ్రహించుటకు పెనుగులాడుచుండగా ఆ బలిని ఒంటరియగు కాకి పొందగలుగునా ?

శ్లో ॥ వనితా నితాంతమజ్ఞా సౌఖ్య - ముల్లంఘ్యనర్మతే యది
సాశత్రో రప్యధికతరా - పరాభిలాషిణ్య సౌకియుత.

అహంకారముతో నిండిన భార్య భర్త మాటను ఆలకింపదు భర్త అభీష్టమునకు అనుగుణముగా జీవించదు. భర్తయొక్క మాటలు తిరస్కరించుచుండును.

అట్టి స్త్రీవలన పురుషుడు తన బ్రతుకును గుదిబండగా మార్చుకొని దుఃఖించును. భర్త మాటలను ఉల్లంఘించు స్త్రీ కన్నను. శత్రువేనయము యింకా ఆమె పరపురుషుల పొందునువాంచించు స్వాభావముకలది యైనచో ఇక ఆబాధను చెప్పనవసరములేదు కదా ?

2) <u>ధనేషణ యనగా</u>:- యీధనం పేరుచెబితే కడుపులో పిండం కాటిలోని శవం కూడా ఆశతో ఎగిరెగిరి పడుచున్నది. “ధన మూలం మిదం జగత్” అని ఏవిధంగా అయితే ధనము సంపాదించటయే పరమపురుషర్థముగా యీ లోకములో భావించబడుతూ ఉన్నది.

కుల వృత్తులచేత ధర్మయుతంగా ధనము సంపాధించటం యీ లోకములో అసలే కానరాదు. ఎన్ని విధముల విచారించినా దీని వలన దుఃఖమే కల్గుచున్నది.

శ్లో॥ అర్జనే,యార్జనే, దుఃఖః, అర్జితానాంచ రక్షణే !
నాశేదుఃఖం, వ్యయే దుఃఖం దిగర్దం దుఖః భాజనం.

ధనమును సంపాదించటం దుఃఖము. సంపాదించిన దనమును దాచుటకొరకై దుఃఖము, ఖర్చు పెట్టుట కొరకై దుఃఖమును కలుగుచున్నది. యీ ధనము కొరకు బంధువుల తనయులు భార్యయు కూడా విరోధులగుదురు.

యీ ధనము ప్రాణముల తీయుటకైనను వెనుకాడదు. దీనికి ప్రాణ ఘాతకీ అనే పేరుకూడాయున్నది. ఎలాగనగా ఒక చిన్న కథ ద్వారా తెలుసుకుందాం.

కథ:- ఒక గ్రామములో ఒక రైతుకు యిద్దరు కుమారులుండెను. వారు వ్యవసాయ వృత్తిచే జీవించుచుండిరి. అదే ఊరిలో ఒక సర్వ సంగ పరిత్యాగియైన ఒక సాధువు ఉన్నాడు ఆ సాధువు వేకువ జాముననే లేచి స్నానసంధ్య జపతపాదుల సల్పుకొనుటకై ఆవూరి పొలిమేరలోయున్న నదీ ప్రవాహమునకు వచ్చుచుండెను. ఆయన వచ్చు దారిలో ఒక పొదచాటున కుండతో నింపబడిన బంగారము

వజ్రములు యుండుట చూచెను. చూచినతోడనే అమ్మో ప్రాణ ఘాతకి అని దానికి దూరంగా పారిపోయెను. ఆ తరువాత ఉదయముననే ఆ రైతు కుమారులు పొలము దున్నుటకై ఆ దారినే వచ్చుచుండిన ఆ ధనముతో నింపబడి ఉన్న కుండను చూచిరి. అపుడు వారెంతయో సంతోషపడి దానిని వారి పొలమునకు గొనిపోయిరి. అది పగలుకావటంచేత ఊరిలోకి తీసుకవస్తే ఎవరైనా చూస్తారేమోయని రాత్రియైన తర్వాత తీసుకపోవచ్చని నిర్ణయం చేసిరి.

అయితే ఆ యిద్దరు అన్నదమ్ములలో పెద్ద వాడు తమ్ముని పిలచి నీవు యింటికి వెళ్ళి అన్నము తీసుకొనిరా, రాత్రి అయిన తర్వాత, మనము దీనిని తీసుకొని పోదాము అని చెప్పెను. అలాగేనని అన్నము తీసుకరావడానికి తమ్ముడు ఇంటికి బయలుదేరెను. అపుడు తమ్ముడు పోతూ పోతూ, తన మనస్సులో యిట్లనుకొనెను.

నేను తెచ్చే అన్నములో విషము కలుపుకొని తెచ్చి, మా అన్నయ్యకు పెట్టితే అతని ప్రాణములు పోవును. అపుడు నేనొక్కడనే ఆ ధనమంతయు తీసుకొని సుఖముగా ఉండగలను అని అనుకొనెను. యింతలో తమ్ముని యింటికి పంపి మా తమ్ముడు వచ్చిన తర్వాత అతనిని చంపి యీ ధనమును నేనొక్కడినే ఉంచుకొనవచ్చును. అని ఊహించుకొనియుండెను.

యింటికి వెళ్ళిన తమ్ముడు అన్నమును తీసుకొని వచ్చి వంగి క్రింద పెట్టబోవుచుండెను. వెంటనే అన్న తన యొద్దనున్న ఖడ్గముతో డొక్కలో పొడిచెను. వెంటనే ప్రాణములుపోయెను. తరువాత ఆ శవమును పూడ్చిపెట్టి వచ్చి చేతులు కడుగుకొని కూర్చొని, తమ్ముడు తెచ్చిన అన్నమును తినెను. దానిలో విషముండుటచేత అతను నురగలు కక్కుచు అక్కడే ప్రాణము విడచెను.

చూచితిరా ధనమెంత ప్రాణఘాతకియో యీ కథలో మన కర్థమవుతుంది.ధనమును చూచి పారిపోయిన సాదువు యీ అన్నదమ్ములను, చూచి ఆశ్చర్యముపొందెను.

తొలజేసిన పుణ్యవంశంబున
కలిగిన ధనమే చాలునురా
అలవిగాని ఆశలలోమునిగిన
నలిచత్తు విది నమ్ముమురా ॥ భజగోవిందం॥
ధనము ధనంబని కలువరించెదవు.
ధనమునీకు బంధనముగురా
ధనముకొరకు నీచావు కోరుదురు.
తనయులటించి నమ్ముమురా ॥ భజగోవిందం॥
కనుక ధనేషణను పరిత్యజించవలెను.

పుత్రేషణ

"అపుత్రస్య గతిర్నాస్థి" అని సాధారణంగా పలుకుచుందురు ఈ విషయమున వేదము కూడా నిర్ణయించుచున్నదని అంటున్నారు. శ్రీ ఆదిశంకరాచార్యులవారు అయితే పుత్రుడు లేకపోతే నిషేధించిన లోకమయ్యేది ఆదిమోక్షమ లేక సంసారమా లేక ఇంద్రాదులుండే లోకమా అనే శంక తలెత్తుతున్నది. పుత్రులు లేనివారికి ముక్తిలేదు అనుట సంభవమైన ఆలోచన కానేరదు. ఎందుకంటే శ్రవణమననాదులద్వారా విరక్తులైన ముముక్షువులు సంసారంతో సంబంధంలేకనే ముక్తిని పొందుతున్నారు. ముక్తికి సంతానమునకు సంబంధం లేదు కనుక ముక్తి కొరకు ఉపకరించు సంతానమును తయారుచేసుకొనుటకు సంసారంలో ప్రవేశించవలెను. అనే వాదము నిరాధారమైయున్నది.

ఐతే పుత్రుడు లేని పురుషునికి గతినిరోధకము ఎందులకు ? వేదం చెప్పినది ? అంటే అది కర్మకాండకు సంబంధించిన ప్రతిపాదన పుత్రులకోసమైనను భగవంతుని నమ్మి పుత్రకామేష్టి మొదలగు యజ్ఞ కర్మలయందు వ్యక్తిని ప్రవర్తింపజేయుటయే అందులోని అంతర్భావం. అనేక దేహబాధలను అనుభవించుచూ ధనమును వ్యయమొనర్చుచు కొన్ని పుణ్యకార్యములు చేయును. తదుపరి బిడ్డలు కలిగినది మొదలు అతని జీవితం గూర్చిన ఆలోచన అధికమగును.

సంతానంకొరకు సంతాపచిత్తుడై కలత చెందును. ఆధునిక భవిష్యత్తును గూర్చి చింతించుచుండును. పిల్లవాడు సోమరుడు అగుచున్నాడని తలచి దుఃఖించుచుండును. పండితుడగునా అయితే తమను తృణీకరించునేమోనని భయం ఒకవేళ జారుడగునా ? వంశానికే అపకీర్తి తెచ్చిపెట్టునేమోనని కలతచెందును. ఒక చోరుడగునా ? తల్లీదండ్రుల పరువును మంటగలుపునా ? అని శోకించును. దుష్టుడైతే ఇంటనే కబళించునేమోనని పరితపించును.

జూదరి అగునా ధనముకూడా పాడుచేయునేమో బాధపడును. క్రూరుడగునా తల్లిదండ్రుల బ్రతుకులకే ముప్పువాటిల్లునేమోనని ఆవేదన చెందును. పెరిగి పెద్దవాడై తండ్రి ఆస్తిని చేజిక్కించుకొని తానే యజమాని కావాలనే సంకల్పంతో ఉండి తన సంకల్పమునకు వికల్పము కలిగించిన తండ్రియొక్క మృత్యువును చూచుటకు వెనుకాడకయుండును.

ఒకవేళ ఏ పుణ్యవశమున సద్గుణనందుడైన పుత్రుడు జన్మించినప్పటికీ అట్టి పుత్రాదులవల్లకూడా తండ్రికి దుఃఖం ప్రాప్తించును. ఎందుచేతనంటే సుగుణవంతుడైన బిడ్డడు అల్పాయుష్కుడై ఆవేదన చెందును. లేదా వ్యాధిగ్రస్తుడై దుఃఖించును.

ఎన్ని విధములుగా విచారించినను పుత్రుల వలన దుఃఖమేగానీ సుఖములేదు. ఇన్ని బాధలను నిర్విరామంగా అందించే బిడ్డలవలన సద్గతి ఎలా కలుగుతుంది? పుత్రులు లేనివారికి సద్గతిలేదు అనే భావము. సత్యసమ్మతియైనదికాదని ఇందువల్ల మనకు తెలియుచున్నది ఈవిధంగా మానవుడు పుత్రప్రేమలోపడి శరీరకష్టములు, దుఃఖములు అనుభవించుచున్నారు.

శ్లో ॥ ఋణానుబంధ రూపేణా పశుపత్నిసుతాలయా
ఋణక్షయే వియాసంతి కాతత్ర పరివేదనా

కనుక ఋణానుబంధం వలన భార్య పుత్రులు సుతులు ధనము తల్లిదండ్రుల బంధువులు, సోదరులు అనేకమంది దారిలో కలియు బాటసారులవలె కలియుచుండురు విడిపోవుచుండురు.

ఈ జీవనయాత్రలో బంధుమిత్రాదులందరూ బాటసారులే కలిసినంతసేపు పట్టదు విడిపోవడానికి ఎవరిగమ్యం దగ్గరకాగానే వారు బాటనుండి నిష్క్రమిస్తారు.

మన ఆటలో సభ్యులుగా తప్పుకుంటారు. సంతాన సంబందములగు కోరికలన్నియు పుత్రేషణక్రిందికే వస్తాయి. యీ సంతానాపేక్ష పురుషులకంటే స్త్రీల యందే ఎక్కువగాయుంటుంది. మాతృత్వం లేని జీవితం స్త్రీ వ్యర్థంగా భావిస్తుంది.

"ఆ పుత్రస్య గతిర్నాస్తిః" పుత్రులు లేకపోతే గతులు లేవని సంతానం లేని స్త్రీ సంతానంకోసం పరపురుషులతో పొందుతుంది. యీ పుత్రులకోసం వెనుక స్త్రీలు వ్రతములు, పూజలు, ఒక్కప్రొద్దులు, పురుషులు యజ్ఞ యాగాదులు చేసేవారు కానయిట్టి పుత్రుల పై యాశనే పుత్రషణ అంటారు.

ఎవడు నీకు నీ సతిసుతులెవ్వరు.
ఎక్కడి సంబందం బిదిరా .
భువిపై నెయ్యెడ, నుండి వచ్చితివో
పూర్ణముగా, యోచించుమురా ॥ (భజగోవిందం)

ఈ కామినీ కాంచన సంతానములు ఆది మధ్యాంతములందు దుఃఖమునే కల్గించుచున్నవి. కనుక యీ యీషణ త్రయములు జయించవలెను. వేదాంతులైన పెద్దలు చెప్పుచున్నారు.

అయితే అచల పరిపూర్ణ బోధసిద్ధాంత నిర్ణయమేమనగా, ఆశవలన కదాపైన చెప్పబడిన యీషణత్రయములు బంధింపబడుచున్నవి. అయితే యీ ఆశకు మూలమేమిటి. ఆ మూలము ఎక్కడుందో యించుక విచారించవలసి ఉన్నది.

ఆశకు మూలము విచారించి చూడగా సర్వ భ్రాంతులకు ఆశలకు "ఆత్మ వస్తుకామాయా సర్వం ప్రియంభవతి" తన యందలి ప్రేమ చేతనే తనకు ఇవి కల్గుచున్నది. తాను ఆత్మ స్వరూపమని అనాత్మ స్వరూపమంతయు తనకులేదని కులుకుచున్నాడు. ఆత్మానాత్మలు గాయున్నది ఆత్మ స్వరూపమే యిదే "మూలములేని గుర్తెరిగే శరీరము" యిదే సర్వభ్రాంతులకు ఆశలకు మూలము యిట్టి మూలము గురుముఖతా భ్రాంతి రహిత మొనర్చుకోవలెను.

లేకపోతే ఆశలు బంధకారణమౌతూనే ఉంటాయి అని నిర్ణయించారు. పెద్దలు, నీవుంటే నీకు దేహమున్నది. నీకు దేహము ఎపుడైతేవుందనుకొన్నివో దేహసంబందములైన యీ షణములన్నింటిని యేయున్నవి.

కాననేనే యీ సర్వభ్రాంతులకు ఆశలకు కారణం "నేనే" లేకుంటే యిక ఆశలెవరికి? భ్రాంతి ఎవరికి? బంధమెవరికి ? జనన మరణములెవరికి? కనుక నేను వేములుగా యున్న ఆనేనే యందు భ్రాంతిను లేకుండా చేయుమార్గమే.పూర్ణబోధ సిద్ధాంత మార్గము ఒక్కపరిపూర్ణ పరబయలు మాత్రమే సత్యము.

అచల వరిపూర్ణ పరబ్రహ్మమును నేను వేనులుగా యున్న సంకల్పయెరుకను. యెరిగి యెరుక యందు భ్రాంతి విడచుటయే పరిపూర్ణ బోధాచల ప్రబోధ సిద్ధాంత శాసనము, యీ విధముగా మేలుకొన్న పురుషుడు యెరుకను కలలోపల పనులుచేయుచున్నట్లు ప్రపంచీకులకు కానవచ్చిననూ, ఆతను కలవాడు కాదు.

కర్తృత్వం త్యాగరూపమైన కర్మ కౌశలముతో రాజయోగరీవితో భార్యా బిడ్డలుతో ధన కనక వస్తుసంపత్తితో తులతూగిచుండిననూ, అన్ని భ్రాంతులకు మూలమైన భ్రాంతికారక వస్తువు యందు భ్రాంతిని విడచిన వాడుకాన, ఆతనికి యీ యీషణత్రయది సర్వవ్యామోహములు ఉండనే ఉండవు. ఆతడు సర్వ కర్మలు చేసిననూ, చేయని వాడేయగును, యిది పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచలన ప్రభోదము యొక్క సిద్ధాంత శాసనము.

త్రివిధ విభేదముల నిర్ణయం

ప్ర. కర్మఫల త్యాగములనగానేమి?

జ॥. **1) సజాతీయ బేధము, 2) విజాతీయ బేధము, 3) స్వగతబేధము.**

1) మానవులకు మానవులు సజాతీయబేధము బ్రహ్మండమునకు సమానము.

2) మానవుకు పశువులకు విజాతాయ బేధము అంటే బ్రహ్మముకన్న భిన్నమైన జాతులు.

3) బ్రహ్మమునందు సంకల్పాదిగుఫణము స్వగతబేదము.

త్రివిధ కర్మఫల త్యాగ నిర్ణయం

ప్ర:- **కర్మఫల త్యాగములనగానేమి ?**

జ॥. **1) కామ్యకర్మత్యాగము 2) కర్మఫలత్యాగము 3) సర్వ కర్మత్యాగము** యీమూడింటిని కర్మ త్యాగత్రయములందురు. వీటిని అంటక కర్తృత్వ రహిత త్యాగరూపమైన కర్మ కౌశలముతోస్తితి పరుడైయుండవలెను.

త్రివిధ మోక్షాధికారుల నిర్ణయం

ప్ర. **త్రివిధ మోక్షారులనగా నెవరు ?**

జ॥. **1) ఉత్తమాధికారులు, 2) మధ్యమాధికారులు, 3) అధమాధికారులు** వీరే త్రివిధ మోక్షాధికారులు

1) **ఉత్తమాధికారులనగా** :-వీరు తీవ్ర వైరాగ్యవంతులై సమీపించగనే అంటుకొని పొవు హారతి కర్పూరము వలె నుండి గురుసాన్నిద్యములో పవిత్రులై గురుసందేశముతో విముక్తి తరిస్తారు.

2) **మధ్యమాధికారులనగా**:- వీరు ఓమాదిరి వైరాగ్యవంతులై ఊదగా ఊదగా రగుల్కొనుబొగ్గువలె గురుసేవ ద్వారా యోగము ద్వారా నిదానముగా తరింతురు.

3) **అధమాధికారులనగా** :- వీరు పూర్తివైరాగ్య శూన్యులైంఎంత ఊదిననురగుల్కొనని అరటిబోదెవలె ప్రాపంచక విషయ సుడిగాలిచే పరిభ్రమించుచుందురు.

త్రివిధములైన వేదనిర్ణయము

ప్ర. **త్రివిధ వేద నిర్ణయములనగానేమి?**

జ॥. **1) కర్మకాండయనియు, 2) ఉపాసనాకాండయనియు, 3) జ్ఞానాకాండయనియు**, వేదములు మూడు భాగములుగానున్నవి.

1) **కర్మకాండయనగా** :- యిహపరసుఖములకొరకు అశ్వమేధము వాజపేయము. అను యజ్ఞయాగాదులు మరియు దాన వ్రతపూజ ఉపవాసములు మొదలగు వాటి చేయుమని బోధించునవి.

2) **ఉపాసనకాండయనగా** :- పరమేశ్వరుని యందు భక్తి గలిగి ఆనన్యముతో సేవించుటవలన కలుగు ఫలితములను బోధించునవి.

3) **జ్ఞానాకాండయనగా** :- తత్వ విచారణము వలన ఆత్మానాత్మ వివేకముకల్గి ఆత్మయేసత్యము అను నిర్ణయమును తెలుసుకొని అందుకలుగు ప్రయోజనములను గూర్చి బోధించునవి.

త్రివిధములైన పాప నిర్ణయములు

ప్ర. **త్రివిధములైన పావములు అనగానేమి ?**

1) విధించబడిన కర్మలనాచరించకుండుట.

2) నిషేదించబడిన కర్మలనాచరించుకుండుట.

3) యింద్రియముల నిగ్రహింపబడి ఉండుట. అను యీ మూడు పాపములు ఆధ్యాత్మిక తత్వవేత్తకు , ఆటంకములు యీచెప్పబడిన పాపములలో మొదటి పాపమునకు,"అహమ"నియు రెండవ దానికి "అగము" అనియు మూడవదానికి "ఏనము" అనియు సంకేతనామములు.

త్రివిధ ధ్యానాంగముల నిర్ణయము

1) **విరాడ్రూపద్యాన్నము** :- ఎనుబది నాలుగు లక్షల జీవోపాదుల బ్రహ్మ ము యొక్క ఏకావతారమును ధ్యానించుట.

2) **యీశ్వరరూపధ్యానము** :- సకలజీవోపాదుల అంతఃకరణ అధిష్టానముగా యుండి జీవులకు కర్మఫలములనొసంగు నిర్ణయము తెలిసి ధ్యానించుట.

3) **బ్రహ్మారూపద్యానము** :- బ్రహ్మాండముయొక్క బాహ్యాంతరములయందు స్వయం ప్రకాశముగాయుండి సూర్యాధిష్టానముచేత లోకముల ప్రకాశింపజేయు నిర్ణయము తెలిసి ధ్యానముచేయుట.

త్రికరణముల నిర్ణయము

ప్రశ్న. త్రికరణములనగా నేమి వాటిని శుద్ధమొనర్చుట ఎట్లు ?

1) మనస్సు, 2) వాక్కు, 3) శరీరము. వీటినే త్రికరణములందురు. యీ త్రికరణములు పరిశుద్ధముగా యుండవలెను.

శ్లో॥ శరీరజైః కర్మదోషర్యాలు స్త్రావరతాం వరః
వాచకం పక్షి మృగతాం మానసైరంధ్య జాతినామ్.

అనే శృతిననునరించి, శరీరముతో చేసిన పాపముల వలన వృక్షములుగాను లతలుగాను, పర్వతములుగాను పుట్టుచుందురు. (అనగా జడములు) వాక్కుతో చేసిన పాపముల వలన పక్షులుగాను క్రిమికీటకా, మృగాదులగాను పుట్టుదురు.

మనస్సుతో చేసిన పాపముల వలన దరిద్రులుగాను దుఃఖితులుగాను అధమజాతివారుగా పుట్టుదురు. (సంకల్పసహితులు) కాన యిలాంటి పాపకార్యము చేయకుండుటయే ధర్మము.

మనస్సంబంధములైన పాపములు ఏమి అనగా

శ్లో॥ పరద్రవ్యేష్యభిద్యానం మనసా అనిష్టచింతనం వితదాటినికేశ శ్చ త్రివిధం కర్మమనసం

1) ఏరూపముతోనైనను, పరుల యొక్క ధన కనక వస్తువాహనములు తనకులభించవలెనని చింతనజేయుట.

2) యితర మానవాది జీవులకు, చావులు, కష్టములు దుఃఖములు నష్టములు రావలెనని కోరుట.

3) అనిత్యమైన దేహమేతానని అభిమానముపొందుట యీ మూడింటిలోనే మనస్సంబంధమైన పాపములన్నియు విడియున్నవి.

1) మనస్సును శుద్ధ యొనర్చుల ఎట్లనగా :- అన్నము యొక్క సూక్ష్మాంశము

మనస్సు కావున మను భుజించు అన్నము పరిశుద్ధముగా యున్నఎడల మనస్సు పరిశుద్ధముగాయుండును. అన్నము మలినమైన యెడల అది పంచభక్ష్య పరమాన్నమైనప్పటికిని దాని నుండి మనస్సు మలినత్వము, బొందును. కావున యీ మనస్సును ధర్మసంబంధములైన విషయముల గూర్చి సంకల్పించునటుల చేయవలెను.

అట్టి విచారణయందు మనస్సు యొక్క మాలిన్యము పోయి పరిశుద్ధాంతకరణమగును శుభ్రమైన వస్త్రమునకే రంగు అంటునట్లు సిద్ధాంతః కరణము గల వారికే జ్ఞాన సిద్ధి కలుగును. అట్టి జ్ఞాన సిద్ధి కలిగిన మనస్సు జనన మరణ ఘోరసంసారమనే దుఃఖ నిర్ణయముగావించి జన్మరహితస్తితి యందు నిలచియుండును. అపుడు ప్రాపంచిక విషయవాసనలను పరిత్యజించగలదు. కానయిదియే మనశ్శుద్ధి (యిక్కడ మానసిక తపస్సు గీత:17=16శ్లో)

వాక్కుపాపములెవ్వియనగా

శ్లో॥. పౌరుష్య మనృతం చైవ పైశున్యం చాపిసర్వశః॥
అసంబద్ధ ప్రలాపశ్చ-వాగ్మయంస్సా -చతుర్విదం.

1) మానవాది జీవులకు కష్టము కల్గునటుల కఠినముగా బిగ్గరగా మాట్లాడి, యితరులమనస్సును నొప్పించుచు 2) అనత్యమును చెప్పుట 3) వ్యర్థముగా అతిగా మాట్లాడుట 4) యితరులపై దోషారోపణచేసి మాటాడుట యీనాలుగు విషయములే వాక్కునంబందములైన పాపములన్నియు యిమిడియున్నవి.

2) <u>వాక్కును శుద్ధమొనర్చుట ఎట్లనగా</u> :- అన్నము యొక్క సూక్ష్మాంశము మనస్సు జలముయొక్క సూక్ష్మాంశము పరమాత్మరూపమగు ప్రాణము ఈరెంటియొక్క సంయోగము వలన వర్ణాత్మకమగు ప్రణవముకల్గుచున్నది.

కావున యీ ప్రణవోచ్చారణకు ఆధారమగు వాక్కు పరమాత్మయని, నిర్ణయించబడుచున్నది. యిట్టి పరమాత్మరూపమగు వాక్కు పైన తెల్పిన వాక్కు

దోషములను అంతమొందించి స్వార్ధరహిత సంభాషణయందే ప్రవర్తించవలయును. యిట్టి వారల యొక్క అంతఃకరణమున పరమాత్మ స్వరూపము ప్రకాశవంతముగానుండును.,

శరీర పాపములెవ్వి అనగా

శ్లో॥. అదత్తానాము పాధానం హింసా డైవ విధానతః.
పరధారోపసేవచా, శరీరం త్రివిధం స్మృతం॥.

1) దొంగతనము చేయుట, 2) మానవాదిగాగల జీవులకు భాధ కలిగించుట, 3) వ్యభిచారము చేయుట యీ మాటలోనె శరీర పాపములన్నియు యిమిడియున్నవి.

3) శరీరమును శుద్ధమొనర్చుట ఎట్లనగా ?

షడ్రసోపేతమగు భోజనపదార్ధములు, దోషరహితముగాయున్న యెడల దానిచే పోషించబడు యీ శరీరము రోగరహితముగా యుండును, మనము యితరులను మోసగించి, లంచములు గొని, అబద్ధసాక్ష్యములు ఇచ్చి, శరీర పోషణమొనర్చుకొని దాని బలముచే అమాయకులను హింసించి జార -చోర -ధీర-శూరత్వములచే ధన ధాన్యాది వస్తువాహనాముల సంపాదించి, బ్రతుకునట్టి బ్రతుకు పాపభూయిష్టమై, దోషభూయిష్టమైనది. యిట్టి బ్రతుకు బ్రతికినంతకాలము మాత్రమే సౌఖ్యమునొసంగును. అట్లయ్యి తుదకు తమజీవితములో అధిక, కష్టములు అనుభవింపజేసి, మరణానంతరము నీచ నికృష్టములయందు జన్మించునట్లు చేయును, కావున శరీరోపాధికి, మూలమగు అన్ని పానాదులు న్యాయమగు, స్వకష్టార్జితములుగా యుండవలెను, దీనినే పరిశుద్ధాహారమనియు చెప్పబడును. పైన తెల్పిన శరీరపాపములన్నియు, ఆత్మసుఖమునకు ద్రోహమేకాని, సౌఖ్యప్రదముకాదు, కావునమానవోపాది యందున్న స్త్రీ,పురుషులు, స్వకష్టార్జితంమీద, జీవనయాత్రసాగించవలెను, యిట్టి పద్ధతులు గలవారి శరీరములు పరిశుద్ధములై బ్రహ్మతేజంబుతో, అలరారుచుండును. వీరికి, త్రివిధ వ్యాధినిర్ణయములు లేవు.

1) పరులకు కీడుదలచుట-మనస్సుచేసిన పాపము

2) పరులను నిందించి పరుషవాక్యములు పలుకుట- నోరుచేసిన పాపములు

3) పరుల ధనమునపహరించుట- చేతులు చేసిన పాపములు

4) పరులశ్రమనెరుగని వారివద్దకువెళ్ళుట - కాళ్ళు చేసిన పాపములు

5)పరులనిందను వినుట -చెవులు చేసిన పాపములు

6) పరస్త్రీ అందమును చూచి కాంక్షించుట - కనులు చేసిన పాపములు

7) ప్రీతిలేని అన్నము గుడుచుట - నాలుకచేసిన పాపము

8) పరస్త్రీని ఆలింగనము చేసుకొనుట - దేహము చేసిన పాపము

ఈ విధములైన పాపములన్నియు మనస్సు వాక్కు, కాయము యీ మూటిద్వారానే జరుగును.

శ్లో॥ అంతరిక్షేన సముద్రంమద్యే నపర్వతానాం వివరం ప్రవస్యనవిద్యతే, అన్యజగత్ ప్రదేశో యత్రసిస్తితో ముచ్యతే పాపకర్మణా ॥

పైన తెల్పిన త్రికరణములద్వారా వాటిసంబందములైన పాపములు చేసినారో ఆపాపఫలితమును ఆకాశమునగాని, సముద్రమున గాని, పర్వతములయందుగాని ఎచ్చట ప్రవేశించినను. తప్పించుకొనజాలరు. తప్పించుకొను ప్రదేశము యీ జగత్తులో ఎచ్చటను లేదు. కాన త్రికరణములను పాపపంకిలమునందు యుంచక, సద్గురు ముఖతా గురుసేవ గురుభక్తి ద్వారా పరిశుద్ధ మొనర్చుకోవలెను. "తప్పుచేసి, తప్పించుకొనుటకు, ప్రయత్నము చేయుటకంటె, ఒప్పు చేయటం తెలుసుకొని అలానడుచుకోవడం చాలా శ్రేయస్కరం".

త్రిగుణముల యొక్క నిర్ణయం

ప్ర. త్రిగుణములనగానేమి ?

జ॥. **1) తమోగుణము, 2) రజోగుణము, 3) సత్వగుణము.** గుణం అంటే అంతర పరిస్తితి కర్మయంటే బహిర్, కార్యకలాపం మనగుణాన్ని బట్టిమన కర్మలు ఉంటాయి. కర్మవల్ల గుణాలు మారుతుంటాయి. గుణం కర్మరెండు పెనవేసుకున్న రెండు పాములలాంటివి. అంతర్ పరిస్తితిని బట్టి మనుష్యులను, తమోగుణ ప్రధానులుగా రజోగుణ ప్రధానులుగా, సత్యగుణ ప్రధానులుగా, శుద్ధ సాత్వికులుగా, నిర్గుణులుగా విభజించవచ్చు.

తమోగుణ ప్రధానులు, కుంభ కర్ణుడిలాగ కేవలం అవసరాలకు మాత్రమే అంటే శారీరక మానసిక సంబంధమైన విషయములకు, ప్రాముఖ్యత నిచ్చేవారు. కామమే ముఖ్యద్యేయంగా ఉన్నవారు. కష్టాలు వస్తే ఆర్తనాదాలుచేసేవాళ్ళు.

రజోగుణ ప్రధానులు , రావణాసురునిలాగా కీర్తి కాముకుడు. అంతులేని సుఖాలను వాంఛించేవారు ఎంతటి అధర్మానికైనా తెగించేవారు.

సత్యగుణ ప్రధానులు :- ధర్మాభిలాషులు విభీషణుడిలాగా, బుద్ధి జీవులు జ్ఞాన యోగజిజ్ఞసువులు ఇక శుద్ధసాత్వికులు నిర్గుణులు శ్రీరాముడు లాంటి జ్ఞానులు సిద్దులు

దేహోత్పత్తికి కారణభూతములగు యీ మూడు గుణములను దాటినచో పుట్టుక చావు, ముసలితనము, దుఃఖములు అనువానిచేత లెస్సగా విడువబడిన వాడై జనన మరణరహిత స్తితియైన మోక్షమును బొందును. యీ త్రిగుణములే జన్మకారణమైయున్నవి. గుణాములు మూడును ప్రకృతి (మాయ) జన్మములగుట వలన సత్యగుణములు కూడా అందు చేరియుండుట వలనను అదియును మాయయొక్క ఒకానొక భాగమే అయియున్నది. సత్యగుణము తక్కిన రెండు వాంచించేవారు. అందుకు ఎంతటి అధర్మానికైన తెగించేవారు.

గుణములు కంటే శ్రేష్టమయినదే కాని పూర్ణాత్మస్తితియందుంది కూడా అడ్డుగానే ఉన్నది. ఎట్లనగా దీనమునకు నల్లటి గాజు చిమ్మి తొడిగినచో ఎట్లుండునో ఎర్రదితొడిగిన ఎట్లుండునో, తెల్లది తొడిగిన ఎట్లుండునో, యీ గుణములచే నావృతమైన పరబ్రహ్మము ఆ గుణముచే నావృతమగునపుడు అట్టుండునో యీ గుణము నావృతమగునప్పుడు అట్లుండునని తెలుసుకొనవచ్చును.

తెల్లని చిమ్ని నిర్మలముగాయున్నప్పటికిని అదియును ఒకానొక ఆవరణమైయగును అట్లే సత్యగుణమున్ను సుఖాసక్తిచేతను జ్ఞానాశక్తి చేతను ఆత్మను బందించుచున్నదనియు తెలుపబడినది కావున సత్య గుణమును కూడాదాటి ఆ బంధమును కూడా వదలించుకొని త్రిగుణాతీతుడై, కేవలాత్మస్తితిని బొందవలయును.

యీ త్రిగుణముల నిర్ణయం భగవద్గీత 14వ అద్యాయం, గుణత్రయవిభాగయోగముల విపులముగా తేలియుజేయుబడినది. కాన చూడగలరు.

త్రివిధ ప్రతీతులు

ఆత్మజ్ఞానము మూడు విధములుగా అందును. మొదటిది **శాస్త్ర ప్రతీతి** రెండవది **గురుప్రతీతి** మూడవది **ఆత్మప్రతీతి** బెల్లమును అరగించి ఆనందించుట **ఆత్మప్రతీతి** అలాగే పరమాత్మ జ్ఞానమును గూర్చి వినుట **శాస్త్రప్రతీతి.** గురూపదేశము ద్వారా పరోక్షాత్మను పరోక్షజ్ఞానము పొందుట **గురుప్రతీతి.** అట్టి గురుప్రతీతి ద్వారా పరోక్షముగాయున్న పరమాత్మను ఆ పరోక్షనుభవము. అనగా స్వానుభవము పొందుట **ఆత్మ ప్రతీతి.**

చతుర్వేదముల నిర్ణయం

ప్ర. నాలుగు వేదములు అనగా నేమి ?

1) ఋగ్వేదము 2) యజుర్వేదము

3) సామవేదము 4) అధర్వణ వేదము.

వీటిలో ఉపవేదములు నాలుగు

1) ఆయుర్వేదం 2)ధనుర్వేదం

3) గాంధర్వ వేదం 4) అర్ధవేదం,

1) **ఋగ్వేదం**:- వాక్కుతో పఠించునవి. (నోరు) మంత్రములు, యోగములు ముద్రలు మొదలగునవి.

2) **యజుర్వేదం** :-జ్ఞాన చక్షువుచేత విచారించునవి. (కన్నులు) వాస్తు, గణితము, శిల్పము, మొదలుగునవి.

3) **సామవేదము** :-గాన విద్యలన్నియు, (నాశికము) గానము చేసేవి.

4) **అధర్వణ వేదము**:- చెవులతో వినేవి. (కర్ణములు) దశవిధనాదములు వీటిని

నాలుగు వేదములందురు. యీ నాలుగు వేదముల యొక్క సారాంశమే నాలుగు మహావాక్యములు అవి ఏవనగా ?

చతుర్విధ మహావాక్య నిర్ణయం

ప్ర. చతుర్విధ మహావాక్యములు అనగానేమి ?

జ॥. **1) ప్రజ్ఞానంబ్రహ్మ 2) అహంబ్రహ్మాస్మి 3) తత్వమసి బ్రహ్మ 4) అయమాత్మ బ్రహ్మ** వీటిని మహావాక్యములందురు.

1) ఋగ్వేద అంతర్గతమగు ఐతరేయోపనిషత్తు నందలిది **"ప్రజ్ఞానంబ్రహ్మ"** యిది లక్షణ వాక్యము విధి వాక్యముగానున్నది.

2) యజుర్వేద అంతర్గతమగు బృహదారణ్య కోపనిషత్తునందలిది. **"అహంబ్రహ్మాస్మి"** యిది అను ష్టానవాక్యము శిష్యసంబందమైయున్నది.

3) సామావేదాంతర్గ తమగు చాంద్యోగ్యో పనిషత్తు నందలది. **"తత్వ మసిబ్రహ్మ"** యిది గురువాక్యము ఉపదేశవాక్యము.

4) అధర్వణవేదాంతర్గతమగు మాండూక్యోపనిషత్తునందలిది. **"అయమాత్మబ్రహ్మ"** యిది సాక్షాత్కారవాక్యము సమాప్తవాక్యముగానున్నది.

ప్రజ్ఞానం అనువాక్యార్థ నిర్ణయం

1. "ప్రజ్ఞానంబ్రహ్మ" అనగా ప్రక్ ప్రకృతి. జ్ఞానం తెలివి బ్రహ్మ యీశ్వరుడు, జీవుడే యీశ్వరుడు. యీశ్వరుడే జీవుడు నేనే- నీవు. నీవే-నేను అని అనుట.

ఏదైతే చెవులుయందుండి శబ్దమునెరుగుచున్నదో ఏదైతే చర్మమునందుండి స్పర్శనెరుగుచున్నదో, ఏదైతే కన్నుల యందుండి రూపమునెరుగుచున్నదో ఏదైతే నాలుకయందుండి, రుచులనెరుగుచున్నదో, ఏదైతే ముక్కుయందుండి వాసనలెరుగుచున్నదో, ఆ తెలుసుకునే తిలివినే జ్ఞానమందురు.

యిట్టి జ్ఞానము స్తావర జంగమాత్మకమగు జీవోపాదుల యందుండి, సకలమును తెలియజేయునట్లు చేయుచున్నది. కావున తెలియజేయునట్టిదియు, తెలియునట్టిదియు, ఏకముగానే యున్నది. అందుచే దీనిని "ప్రజ్ఞానంబ్రహ్మ"యని చెప్పబడుచున్నది.

అహం బ్రహ్మాస్మియను వాక్యార్థ నిర్ణయం

2. **"అహంబ్రహ్మాస్మి"**యనగా జీవుడు బ్రహ్మము అస్మిఆయెను. జీవుడే యీశ్వరుడాయెను. యీశ్వరుడే జీవుడాయెను. అహం-నేను-బ్రహ్మ-నీవు-అస్మి అయితిమి నేనే నీవైతిని, నీవే నేనైతిని. అనుట.

శరీరము యింద్రియములకు సాక్షిరూపముగా యున్న ప్రత్యగాత్మకు, అవ్యక్త అధిష్టాన అఖండచేతన బ్రహ్మము వల్లనే నేను అను అహం వృత్తి కలుగుచున్నది. స్వతహాగా యీ దేహేంద్రియములు చేతన బ్రహ్మముయొక్క ప్రకాశములేక చలించ లేవు పలుకలేవు. అవి జడములు యిట్టి ప్రత్యగాత్మ అధోముఖ పరిణామము (అంటే దేహమే నేను అను బావము) పొందుటచేత జీవోపాదుల యందు చేరుట చేత జీవుడగుచున్నది. యీ ప్రత్యగాత్మే ఊర్ధ్వముగా పరిణమించినపుడు బ్రహ్మనిర్ణయము (అంటే తనయొక్క నిర్ణయము)తెలుసుకొని తానే బ్రహ్మ స్వరూపమగుచున్నది. కాన "అహం బ్రహ్మాస్మి" యనగా **నేనే బ్రహ్మమునైతిని. బ్రహ్మమే నేనైతిని** అను నిట్టి నిర్ణయముచేత అహంబ్రహ్మాస్మి అని చెప్పబడుచున్నది.

తత్వమసియను వాక్యార్ధ నిర్ణయము

3)**"తత్వమసిబ్రహ్మ"** యనగా తత్ యీశ్వరుడు పరమాత్మ. త్వం=జీవుడు అసీ-ఆయెను యీశ్వరుడే జీవుడాయెను. తత్ నీవు, త్వం=నేను. అసి=అయితిమి నీవే నేనైతిని. నేనే నీవైతిమి. అనుట తత్పద అక్ష్యార్ధము. త్వం పద లక్ష్యార్ధము, జీవాత్మ యీరెంటిని ఐక్యం చేయునది. అసి పదము, ప్రత్యగాత్మ రూపముగా యున్న యీశరీరము. పంచకోశములు దేహేంద్రియ భావములను. తొలగించుకొని పరమాత్మలో ఐక్యము చెందుటయే **"తత్వమసి బ్రహ్మ"** నిర్ణయము.

అయమాత్మబ్రహ్మయను వాక్యార్ధ నిర్ణయము

4)**"అయమాత్మ"** యనగా అయమాత్మా జీవుడు బ్రహ్మ=యీశ్వరుడు జీవుడే యీశ్వరుడు. యీశ్వరుడే జీవుడు నేనే నీవు, నీవే నేను అనుట.

పైన దెల్పిన ప్రజ్ఞానంబ్రహ్మ-అహంబ్రహ్మాస్మి **అయమాత్మ** బ్రహ్మఅను వాక్యత్రయములు, దేనిని ఆత్మగా నిర్ణయించబడినవో ఆ ఆత్మే బ్రహ్మమని నిర్ణయము కావున, **అయిమాత్మా బ్రహ్మ** అని చెప్పబడుచున్నది.

చతుర్వేద మహావాక్య - నిరసన-నిర్ణయం

ప్ర. వేద వేదాంతమహావాక్యనిరసన ఎలాగు?

జ॥. నాలుగు వేదముల యొక్క సారాంశము. నాలుగు మహావాక్యములు యీ నాలుగు మహావాక్యముల సారము. బ్రహ్మమేనేను. నేనే-బ్రహ్మము, అను నిర్ణయము కలిగించినది ఎట్లనగా.

1) **ఋుగ్వేద మహావాక్యసారము:-** విషయావరణమునకు విశ్వరూపమును బొందిన ప్రత్యగాత్మ విశ్వని రూపమును విడచి (దేహరూపమిడచి) అవస్థాత్రయ సాక్షిరూపమైన ప్రత్యగాత్మగా మిగిలి, నేను బ్రహ్మమును. అహంరూపముగా మిగులుచున్నది.

2) **యజుర్వేద మహావాక్యసారమైన :-** అభిమానావరణ రూపమైన తైజసరూపమున యుండి బ్రహ్మస్వరూపమున మిగిలి అహంరూపము గలిగి యున్నది.

3) **సామవేద మహావాక్యసారమైన :-**ప్రత్యగాత్మ అజ్ఞాన వరణరూపమున అగ్నిరూపమున ప్రాజ్ఞత్వరూపమును వదిలి బ్రహ్మైక్యమునొంది, బ్రహ్మము నేను అను అహంవృత్తిచే మిగులు చున్నది.

కావున వేదాంత ప్రతిపాదిత అఖండ సచ్చిదానంద చైతన్యబ్రహ్మము అహంవృత్తినే స్పురణజేయుచున్నది. ఓం ప్రజ్ఞానంబ్రహ్మ అను వాక్యము ప్రజ్ఞామయమై యున్నది. రెండవదియగు అహంబ్రహ్మన్ని యనువాక్యము.

అహమును ప్రతిపాదించుచున్నది. మూడవదగు తత్వమసి బ్రహ్మయను వాక్యమునందు తత్-త్వం, అసి అను పదములు అదే నేనైతినియని చెప్పుచున్నవి. వీనియందు కూడా అహంద్యోతకమగుచున్నది. యిక

4) **అయమాత్మబ్రహ్మాయను** దానియందుకూడా, సృష్టికి కారణమైన యీ నాలుగు మహావాక్యములు కూడా యీసృష్టి కతీతమగు అహంరహిత

పరిపూర్ణపరబ్రహ్మ పరబయలు నిరూపించుట లేదు. కనుక సృష్టికి కారణ స్వరూపము, సృష్టితో బాటు, తాను లేకుండాపోవును. "**తేజోబందోపనిషత్**" నందు.

శ్లో॥ " ప్రజ్ఞాన వాచ్యహీనాత్మా అహంబ్రహ్మాస్మి వర్జితం తత్వ మస్యాది
హీనాత్మా అయమాత్మేతి భావతః," ఆత్మేతి శబ్ద హీనోయ పషైవాత్మ
సనాతం య ఆత్మ శబ్ధ వర్జాతంః సచ్చిదానంద హీనెఓయ ఏషెవాత్మ
సనాతః" అని ప్రబోదించుచున్నది. అదియే అచల పరిపూర్ణ పరబ్రహ్మము కనుక పైన తెల్పిన నాలుగు వేదమహావాక్యముల సారము ఒక్కటేనని, యివి అహంప్రవృత్తి కల్గి ప్రపంచ పరమాత్మలుగా జీవేశ్వరులుగా, ఆత్మానాత్మలుగా తానే అయి యున్నదని తెలియుచున్నది.

అయినచో ప్రకృతి వేరు.పరమాత్మ వేరు అనుటకు ఎట్లుపోసగును. జీవుడు అవిద్యాకారణమైన శరీరమే ఉపాధిగా గలిగి యున్నాడు. ఈశ్వరుడు మాయాకారణమైన శరీరమై ఉపాధిగానున్నాడు. యిట్టి కార్యకారణ రూపమున కారణము నందు అచల పరిపూర్ణ పరబాహ్య నిర్ణయము పనికిరాదు.

పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబాహ్యము కార్యకారణములుగా యున్నకారణ ప్రత్యక్ష బ్రహ్మమునకు పరోక్షముగాయున్నది. యెరుక ప్రత్యక్షపూర్వము. యిట్టి ప్రత్యక్షపూర్ణమైన ఎరుకయందే యుండి పరోక్షపరిపూర్ణపరబయలును విచారించగా యీ ప్రత్యక్షపూర్ణమున యెరుక లేకుండా పోవుచున్నది.

(నూర్యుని గనబోయిన చీకటివలె) (ఎండమావులయందు జలమురీతిగయెరుక తనను ఎరిగి తానే లేను అను నిర్ణయమున) లేకుండాపోవుచున్నది. కావున నాలుగు వేద మహావాక్యముల సారము కార్యకారణ రూపమైన ప్రత్యక్ష పూర్ణమే (యెరుక) అని తేలినది.

యీ ప్రత్యక్ష పూర్ణమైన యెరుక సర్వావరణములు కల్పించుకొని సర్వసంకల్పములతో నిండి, జనన మరణ రూపము సంసారకడలియందు ముంచి వేయుచున్నది. ఎట్లనగా.

శ్లో॥. "బీజా దగ్ధం తదారూపం, శాఖా పల్లవ వర్జితం.
అజ్ఞాన దగ్ధం, తదా యోగీ, పునర్జన్మ విద్యతే."

అనునట్లు వేయించిన గింజ వలన వృక్షము జనించుట తద్వారా శాఖాపల్లవములు కల్గుట ఎట్లు జరుగదో, జ్ఞానాగ్నిచేత అజ్ఞాన దహనము చేత ఏ విధమైన జన్మము తటస్థించదు. యిదియే ముముక్షులోకంబంతయు బొందగోరు స్థితి కావున జనన మరణ సంసార సాగరమునింకింపజేయువారు.

పైన తెల్పిన నాలుగు వేదాంతమహావాక్యములు కార్యకారణ రూపబ్రహ్మమమేనని (యెరుకేనని) అచల పరిపూర్ణసద్గురు ముఖతా గురుభక్తి గురుసే గురుకుల వాసమునందుండి, లేని మాయకు, పరోక్షముగా యుండబడిన, పరిపూర్ణపరబ్రహ్మ నిర్వాణ అచల ప్రబోధను తెలుసుకున్న స్త్రీ పురుషులందరు జనన మరణ భ్రాంతి రహితస్థితిని పొందగలరు యిందుకు ఎలాంటి సందేహము లేదు. యిది ముమ్మాటికి నిజము-నిజము.

జై గరుదేవ్

చతుర్విధ అవాంతర వాక్య నిర్ణయం

ప్ర. అవాంతర వాక్యములనగా నేవి?

1) ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ
2) సత్యజ్ఞాన మనంత, మానందం బ్రహ్మ.
3) ఏక మేవాద్వితీయం బ్రహ్మ.
4) సర్వం ఖల్విదం బ్రహ్మ

వీటిని అవాంతర వాక్యములందురు.

చతుర్విధ అతీత వాక్య నిర్ణయము

ప్ర. అతీత వాక్యములనగానేమి ?

జ॥. 1) చైతన్యాతీతమే బ్రహ్మము. 2) స్వానుభవాతీతమే బ్రహ్మఉ.
3) ప్రకృతి ద్వయాతీతమే బ్రహ్మము.
4) భావా భావతీతమే బ్రహ్మము. వీటిని అతీతవాక్యములందురు.

చతుర్విధ యోగముల నిర్ణయము

1) మంత్రయోగము. 2) హఠయోగము 3)లయయోగము 4) రాజయోగము. వీటిని చతుర్విధ యోగములందురు.

1) **మంత్రయోగము** బ్రహ్మమమునందు నామరూపక్రియలు రహితమగుట. అంతఃకరణ ప్రతిబింబ రహిత క్రియ స్థూలశరీర రహితము.

2) హఠయోగము :- బ్రహ్మమునందు సూక్ష్మ శరీరము లయమగుచున్నది. కావున సూక్ష్మా శరీర రహితక్రియ.

3) లయయోగము :- బ్రహ్మమునందు అజ్ఞానరూపమగు ప్రకృతి కారణశరీరమై లయమగుచున్నది. కాన కారణ శరీరము లయము.

4) రాజయోగము :- బ్రహ్మమునందు పైమూడు నిర్ణయములు లయము.

చతుర్విధ భూతముల నిర్ణయము

1) **జరాయుజములు** : మావివలన పుట్టినవి. మనుష్యులు, జంతువులు మొ॥వి.
2) **అండములు** : గ్రుడ్డువలన పుట్టునవి పక్షులు మొ॥వి.
3) **స్వేదజములు** : చమట వలన పుట్లునవి. పేను నల్లి మొ॥వి.
4) **ఉద్భుజములు** : భూమిని పెకలించుక పుట్టునవి. చెట్లు, పర్వతములు

చతుర్విధ శ్రుశ్రూషలనిర్ణయము

ప్ర. చతుర్విధ శుశ్రూలనగానేమి. వాటిని చేయు విధానమెలాగు ?

జ॥. 1) స్థాన శుశ్రూష 2) అంగ శుశ్రూష 3) భావశుశ్రూష 4) ఆత్మ శుశ్రూష. వీటిని చతుర్విధ శుశ్రూషలందురు.

శ్లో ॥ జ్ఞాతస్య హిద్రువోమృత్యుః, ధృవంజన్మ మృతస్వచః॥

అను రీతిగా పుట్టిన ప్రతిప్రాణియు మరణించక తప్పదు. మరల పుట్టుక మానదు. యిప్పుడైనను లేక నూరేండ్లకైనను పుట్టినవారు చచ్చుట నిశ్చయము.

కావున **"పునరపి మరణం పునరపి జననం"** అనునట్లు పుట్టుచు చచ్చుచు నరకలోకంబున యమబాధలొందకుండుటకై జనన మరణములను దాటుటకు సద్గురు సామీప్యమును జేరి చతుర్విధ శుశ్రూలచేయుచు ఆద్యాత్మిక విషయ జ్ఞానముచేత పరిపూర్ణబోధ నిర్ణయమెరిగి జనన మరణ భ్రాంతిరహితులవుటకు, ప్రయత్నము చేయవలెను. ఆ ప్రయత్నమునకు కావలసిన సద్గురు శుశ్రూషల నిర్ణయమెట్టిదనగా.

కం॥ నాలుగు శృశ్రూషణములు ❖ లోలత గావించుకొనుచు లోకాతీతం ❖ బాలోకించీ గురునిచే ❖ ఈలోకము జోలి విడువు ఇంతే చాలన్నా ❖ నీతోకూడా ఇదిమరువకన్నా ❖ కీలూదెలియని చదువు చాలా చదివెందుకూ ❖ చాలించీ నీవిట్టి కీలూదెలిపితివేమి ❖ యింతేచాలన్నా నీతోకూడా ఇది మరువాకన్నా

1) <u>స్థాన శుశ్రూష యనగా :-</u> గురుస్థానమునకు శిష్యుడేగి గృహారామక్షేత్రాదుల రక్షణచేయుచు గురుసేవచేయుచు అందలి కష్టసుఖములయందు ఓర్పుకల్గి యుండవలెను. యీ పద్ధతి రామునకు లేనందువలననే వషిష్టుడు బ్రహ్మవిద్యను బోధించినను ఆరూఢత చెందలేక పోయెను.

అయితే శ్రీకృషుడు సాంధీపముని ఆశ్రయమునకు వెళ్ళి గురుసేవ మాత్రము ననే తరించగలిగినాడని చెప్పుచున్నది. కావున ప్రారంభమున గురుస్థానమునకు వెళ్ళి గురు ప్రబోధ వినవలెను. యిది వాచ్చార్ధము. అయితే లక్ష్యార్ధ మేమనగా గురుమూర్తి యొక్క నివాసమొక్కడ యున్నది. శిష్యుని యొక్క హృదయములోనున్నది.

ఆతని ఆరామమేది? శిష్యుని యొక్క శరీరాంతర్భాగమే అయితే గురు స్వరూపమును సర్వత్రాచూచుచు దానియందు తన యొక్క మనస్సు నిల్పి నేనే బ్రహ్మము, బ్రహ్మము నేనే అను బ్రహ్మైక్య దృష్టికలిగి పూనియుండుటే స్థానశుశ్రూష! కనుక శిష్యుడు గురువెంటైనాయుండాలి. లేక గురువు యింటనైనా ఉండాలి అని పెద్దలందురు. శిష్యుడు తన యింటనుంచుకొని బోధగ్రహించుట స్థానశుశ్రూష యనబడదు.

కావున శిష్యుడు పైన తెల్పిన విధముగా వాచ్చార్ధ లక్ష్యార్ధ నిర్ణయములనెరిగి శుశ్రూషయొనర్చుటే స్థానశుశ్రూషయనబడును.

2) <u>అంగశుశ్రూషయనగా</u> :- గురువునకు అభ్యంగన స్నాన పానసేవాదులొనర్చుటయు, అంగశుశ్రూష యనబడును. యిది వాచ్యర్ధము. అయితే దీని అక్ష్యార్ధమేమనగా అంగములనగా, భాగములు తనయందు యన్నముఖ్యమైన అంగములు, త్రికరణములే వీటి ద్వారా, గురువాజ్ఞ ప్రకారము, సేవజేయుటయే అంగశుశ్రూష,

అనగా మనస్సు వాక్కు, శరీరముల ద్వారా గురుభక్తి గురుసేవ కల్గియుండి తనయందలి త్రికరణముల పరమాత్మ యొక్క స్థూల శరీరమని నిర్ణయమము గల్గి వాటిని మహాపవిత్రముగాయుంచి త్రికరణ శుద్ధి కర్మాచరణమే అంగశుశ్రూష యనబడును.

ఇట్లుగాక గురుమూర్తి స్తూల శరీరాంగములకు సేవ జేయవలెనని శిష్యులకు చెప్పుచు త్రికరణ శుద్ధిరూపమైన ఆచరణ పద్ధతిని నేర్పి ఆచరింపక చేయకనే శిష్యవంచకులై దురాచార పరాయణులై ప్రవర్తిల్లు స్వార్ధ గురువులు కూడా ఉన్నారనుటలో అతిశయోక్తి లేదు.

3) <u>భావశుశ్రూష యనగా</u> :- పుత్ర, మిత్ర కళత్ర బాంధవాదుల సేవకు అసాధ్యంబైన పరమార్ధజ్ఞానమును బోధించు గురువును తల్లి, తండ్రి, దొర, దాత దైవం, రాజు, రక్షకుడని ధృఢముగా, నమ్మి గురుభావనాజ్ఞ నెరింగి పరిచర్యలోనర్చుటే భావశుశ్రూష యిది వాచ్యార్ధము.

(యిందు లక్ష్యార్ధ మేమనగా) గురువు ఏ భావములో యున్నాడో శిష్యుడు ఆభావమును పొందియుండుట. అయితే గురుభావమైన పరిపూర్ణ భావమునందు ఏ భావములు ప్రకాశించుటకు వీలులేదు. అన్ని భావములకు అవకాశమిచ్చు అధిష్టాన అఖండ యెరుక ఆత్మచైతన్యమే పరిపూర్ణ పరబాహ్మ నిర్ణయము నందు అభావము గావించ బడుచున్నది. లౌకిక సంబంధములైన విషయసుఖములనాసింపక, జన్మరహిత

విదానమునందే మనస్సును విచారింపచేయవలెను. అయితే విషయసుఖ యెరుక, వాంచలన్నియు క్షణికములే మరలా జన్మకు వచ్చి తీరవలినదే. బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మము అన్న బ్రహ్మజ్ఞాన రూపనిర్ణయము పొందిన వారికైనా జన్మ

తప్పదు. కావున కామ్యరూపమైన సాధనలయందు ఏ భ్రాంతియును పొందక, అన్నిభ్రాంతులకు మూలమైన అవ్యక్త అఖండ అధిష్టాన చైతన్యమైన మూలములేని గుర్తెరిగే శరీరమని, భావించి, అచల పరిపూర్ణ పరబాహ్యగురుభావమును మాత్రమే ఆరూఢపరచుకొనుటయే భావశుశ్రూష యనబడును.

4) ఆత్మ శుశ్రూష యనగా :- గురువునకు ఆత్మ సంతృప్తి కలుగునట్లుల ప్రవర్తించుట గురువునకు యిష్టమగు పదార్థములు అడగకముందే తెచ్చియిచ్చుట. యిది వాచ్యార్థము.

(లక్ష్యార్థ మేమనగా) గురువు చెప్పిన భావమును వీడక, శిష్యుడు ఆత్మయందు ప్రేమ ఆచరణమందు పాపభీతికలిగియుండి త్రివిధతపస్సుల ద్వారా అంతఃకరణ పరిశుద్ధిపొంది, ఆత్మానిశ్చయపరుడై యుండవలెను. అంతఃకరణము అపవిత్రముగా యున్న ఆత్మావతరణ జరుగదు.

ఈ త్రికరణములను, వక్రమార్గమున ప్రవర్తింపజేసిన అంతఃకరణము అపవిత్రమయి, నీచ జన్మలు ఎత్తవలసి వచ్చును. కావున, పరమాత్మ పద్ధతిగా, ఆచరణ కలిగి ప్రవర్తించుటయే ఆత్మ శుశ్రూషయనబడును.

శ్లో॥ ఆ కల్ప జన్మకోటీనాం! యజ్ఞ దానాతపంక్రియా
తాస్యర్వాసఫలాదేవి! గురుసంతోష మాత్రతః

అని గురు గీత నిర్ణయించినది. తన ఆచరణవద్ద పద్ధతిచే గురుమూర్తికి, ఆనందము కల్గించి వారిఅనుగ్రహము పొందుటకు, ఆచరణ విచారణలయందు ఏమరకుండా త్రివిధ తపస్సుల ద్వారా ఆచరణ గల్గిన శిష్యుడు నిస్పందేహముగా కడతేరగలడు.



సాధన చతుష్టయ సంపత్తి నిర్ణయం

ప్ర : సాధన చతుష్టయ సంపత్తియనగా నేమి?

జ :- (1) నిత్యానిత్య వస్తు వివేకః.
(2) యిహాముత్రార్థ. ఫలభోగవిరాగః
(3) శమాదిషట్క సంపత్తిః
(4) ముముక్షత్వం-

తా॥ (1) నిత్యనిత్య వస్తువివేక జ్ఞానము (2) యిహలోక పరలోక భోగముల యందు కర్మఫలముల యందు వైరాగ్యము కలిగియుండుట (3) శమాది షట్క సంపత్తిని కలిగియుండుట- (4) మోక్షాపేక్షా కల్గియుండుట. యీ నాలుగు విషయములను సాధన చుతుష్టయమందురు.

ప్ర :- 1. నిత్యానిత్య వస్తు వివేకమనగానేమి?

జ: శ్లో॥ నిత్యవస్త్వేకం బ్రహ్మ తద్వతిరిక్తం. సర్వమనిత్యం.
అయమేవ నిత్యానిత్య వస్తువివేకః.

జ॥ బ్రహ్మమొక్కటయే నిత్యవస్తువు, దానికి అన్యమైనది వ్యతిరేకమైనది. అంతయూ అనిత్యము. యిదియే నిత్యానిత్య వస్తువివేకము.

వాఖ్య :- రాకడ పోకడ కల్గి మారుతున్న నామరూప ప్రపంచము నందు సత్యమైనది అవ్యక్త అధిష్టాన అఖండ చేతన బ్రహ్మము. యీ బ్రహ్మమే సత్యమైనది. సనాతనమైనది. యిట్టి నిర్ణయమును సద్గురు ముఖతా విచారణ చేసి తెలుసుకోబడు ఏ వస్తువు వున్నదో ఆ వస్తువుయందే మనస్సుంచి దానినే చింతించుచు దానిరూపమునే పొందు ప్రయత్నమును నిత్యానిత్య వస్తు వివేకమందురు. (అదియే బ్రహ్మము).

2. ప్ర. యిహాము త్రార్థఫలబోగ విరాగమనగా నేమి?

జ॥. యిహలోక పరలోక భోగ్యవిషయములయందు జనించెడు ఉపేక్షను వైరాగ్యమందురు.

సాధన నంపత్తియందు వైరాగ్యమురెండవ లక్షణము విరాగమును కలిగియుండుటయే వైరాగ్యము.

శ్లో॥. బ్రహ్మం స్తావరాన్తేషు వైరాగ్యం విషయేష్యను
య దైవకాక విష్టాయాం వైరాగ్యం తద్ది నిర్మలం.

తా॥. బ్రహ్మమొదలు స్తావరజన్మము వరకు గల వస్తువులయందు విషయములయందు కాకిరెట్టవలె జిహాస బుద్ధి కలుగుచున్నదో అట్టి దానిని వైరాగ్యమందురు.

అధిక భోగములకు బ్రహ్మలోకము ప్రసిద్ధముకాగా అల్ప బోగాలను భావమునకు వృక్షాదిస్తావరములు ప్రతీకములైయున్నది. బ్రహ్మదిస్తావరపర్యంతము లభ్యమగు వస్తువులు విషయములన్నియు అనిత్యము లేకావున నిత్యానందమును ప్రసాదించలేవు.

యీ సత్యమును గ్రహించి ఆయా విషయానుభవమునందు ఆశలేకుండా జీవించుటయే వైరాగ్యమని చెప్పబడినది. కనుక యీ లోక చందనాది సుగంధముల యందును అష్టైశ్వర భోగ భాగ్యములయందును. ఆముత్రాది అనగా పరలోకసంబందమైన సాలోక్య సారూప్య సామీప్య సాయుజ్య జీవ బ్రహ్మైక్యాది పదవుల యందు బ్రహ్మాండ పర్యంతము యిచ్ఛ లేకుండుట.

3) శమాది షట్కనంవత్తి యనగా నేమి ?

జ॥. శమాదిషట్క సంపత్తి యనగా 1) శమమనగా, 2) దమము 3) ఉపరతి 4) తీతీక్ష 5) శ్రద్ధ 6) సమాధానము, వీటిని శమాది షట్కములని అందురు.

1) శమమనగా :- అంతరేంద్రియ నిగ్రహము. అంతరేంద్రియములలో మనస్సు ప్రధానమైనది. యిట్టి మనస్సును నిగ్రహించి వేదాంత విషయములందు నిలబెట్టినచో అనునన్కముగా మారును. కనుక మననంవృత్తులను పరిశీలించినపుడే నిగ్రహించే అవకాశము కల్గును. .

2) దమమనగా :-బాహెంద్రియములనిగ్రహము సాధకుడు మనస్సును నిగ్రహించుచున్నను బాహ్యవిషయములు బలవత్తరముగాలోనికి ప్రవేశించి మననన్సును కలవరపరచును. అట్టి విషయముల వెంట మనన్సు పరుగెత్తనీయకుండా చేయుట దమమనబడును.

3) ఉవరతియనగా :- శబ్దాది విషయములనుండి మనసును వెనుకకు మరల్చి ఊర్ద్వముగా ఆత్మవైపునడిపించి **ఆత్మయే నేను, నేనే ఆత్మ** అనుచు ఎల్లపుడుంచుట ఉపరతి ఉపరతిలేనివాడు. అపగతిపాలగును.

4) తితీక్షయనగా :- సర్వ దుఃఖములను సహించుటయే తీతక్షయనబడును. యీ సహించుట యనేనది సంతసముతోకూడియుండాలేగాని, సంతాప యుతము కాకూడదు తీతీక్షగల వానికి దుఃఖమును ఆనందముతో వీక్షించదగినదియేగాని బాదగా విలపించదగినదికాదు.

5) శ్రద్ధ యనగా :- వేద వేదాంత విషయములందును గురు వచనముల యందును గల దృఢవిశ్వాసమే శ్రద్ధమనబడును.

6) నమాధానమనగా :- మనస్సును జన్మరహిత విదానమునందు సమాధానపరచి యితరపద్ధతులయందు సమాధానములేక యుండుట సమాధానమనబడును.

7) ముముక్షత్వమనగా :- జనన మరణముల నుండి విడివడు ప్రయత్నమేదో అదియే ముముక్షత్వము, జన్మరహితస్తితి పొందవలెను. అభిలాష పనికిరాదు. దానిని పొందటకై తీవ్రమైన దృడ విశ్వాసము పట్టుదల కలిగి యుండాలి. ఉదా॰ వంటతయారయి సిద్ధముగా యున్నది.

కాని ఆకలి లేదు. కనుక ఆ వంట వలన ప్రయోజనము ఏమి లేనట్లుగా ముముక్షములేని సాధన ఆకలిలేని విందులాంటిది. జన్మబందమును విడిపించికొన కోరువారు. అద్దానికోర్కై తనుమనధనములనా చార్యునికి అర్పించి, సమస్తమును త్యాగమొనర్చవలెను.

1) నిత్యానిత్య వస్తువివేకము దీని వలన నిత్య పరమాత్మ తెలిసినప్పటికిని భ్రాంతి విడువదు కాన రెండవ సాధన కావలెను.

2) యిహాముా త్రార్థఫలభోగ విరగము దీని వలన వైరాగ్యము కల్గినను తాపత్రయములకు తట్టుకోలేడు. కనుక 3వసాధనకావలెను.

3) శమాధి షట్కనంవత్తి :- దీని వలన కోపతాపములు కోర్చినను ఫలములేదు. కనుక4 వసాధనకావలెను.

4) ముముక్షత్వము దీని వలన అన్ని విషయములయందు యున్నను. నిరతాభ్యాస లోపమున్నచో ఫలము లేదు. కనుక అయిదవ సాదనకావలెను. అదియే సత్‌సాంగత్యము గురుమూర్తి సన్నిధానము నందుండుట ఆద్యాత్మిక విచారణచేయుచుండవలెను.

చతుర్విధ బ్రహ్మవేత్తల నిర్ణయం

ప్ర. **1) బ్రహ్మవిదుడు, 2) బ్రహ్మవిధ్వరుడు.**
3) బ్రహ్మవిధ్వరీయుడు. 4) బ్రహ్మ విధ్వరిష్టుడు.

వీరినేచతుర్వద దైవసంపన్నులనియు చతుర్విదముక్తాతాత్మలనియు కూడా అందురు.

1) బ్రహ్మ విదుడనగా:- దేహేంద్రియాది కర్తృత్వమును యిహపరలోక వాంచారహితుడును, కోరికల విసర్జించి, సత్కర్మలాచరించుచు పుత్ర మిత్ర కళాత్రాదులయందు వైరాగ్యము కలవాడై ఆకస్మికముగ కలుగు లాభమునకు కూడ సంతసించని వాడై రాగాదులను శరీరేంద్రియముల జయించిన వాడను.

అహంకారములేని వాడును. ఎల్లపుడు దయాయుతుడును శాంతియుతుండును, జ్ఞానియు, అంతస్సుఖము అనుభవించువాడును, సంతృప్తి వహించిన ఆత్మకలవాడును, ఎల్లప్పుడు బ్రహ్మమునందే మనస్సుంచి బ్రహ్మమే తానైనవాడును, అగువానిని బ్రహ్మవిదుడని అందురు.

2) బ్రహ్మవిద్యరుడనగా:- సమస్తలౌకిక కర్మలను శాస్త్రవిదానముగా బ్రహ్మవిదుని లక్షణములు కల్గి దుఃఖమును ద్వేషించపక జరిగిపోయిన సుఖముల నాసింపక అహంకార సంబందములగు విషయ చాంచల్యములయందు సుఖదుఃఖ మోహాదులయందు మనస్సును చలింపనీయక నిశ్చలుడై ద్వంద్వములకోర్చి స్వచ్ఛ మనస్సు గల వాడును. మట్టిని బంగారమును. సమముగా జూచువాడను. నిందాస్తులయందు మానాభిమానములయందు ఓర్పుగలవాడై శత్రు మిత్ర రహితుండై, సర్వప్రయత్నముల యందు కర్తత్వరహిత బుద్ధిగలవాడై, త్రిగుణాతీతుడై యుండువానిని బ్రహ్మ విద్వరుడందురు.

3) బ్రహ్మవిధ్వరీయుడనగా :- పైన తెల్పిన గుణములన్నియు ప్రకాశించుచుండ సంతత సహజామనస్క రాజయోగనిష్టా గరిష్టుడై అపుడపుడు పరుల వలన మేల్కొన బడినవాడై, మితాహార సేవనము గల్గి విశ్వమును మరచి యుండువానిని బ్రహ్మవిధ్వరీయుడందురు.

4) బ్రహ్మ విద్వరిష్టుడనగా :- తన వలన గాని పరుల వలన గాని ప్రబోధములేక బ్రహ్మభ్యంతరములు మరచి నిరంతరం నిర్వికల్ప సమాధి నిష్టుండై అఖండమైనట్టియు పరబ్రహ్మ చైతన్య ప్రకాశమాత్రము గలవాడై వెలుగుచుండును. ఇతనినే బ్రహ్మవిధ్వరిష్టుండనియందురు.

కావున, అజ్ఞాన భూమి కలఫలము సుషుప్తి2) జ్ఞాన భూమి కాల ఫలము తురీయమున చతుర్విధ బ్రహ్మవేత్తలు వారివారి పూర్ణపుణ్యఫలానుసారముగా, నాలుగు విధములైన వృత్తులు గలవారైనప్పటికి పై నలుగురి బ్రహ్మవేత్తలకు బ్రహ్మభవము సమానమేయని వేదాంతసిద్ధాంతముగా యున్నది.

యీ బ్రహ్మను భవ మోక్షము యొక్క ఫలము వృక్షాకారమంతయు బీజమునందు చేరి తనకుపాధినశించినదని సంతోషించినట్లుగా యున్నది. కనుక పైన జెప్పిన చతుర్విధ బ్రహ్మవేత్తల యొక్క నిర్ణయము జన్మకు హేతువగును. గాని జన్మరహితము కాదని పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచల బోధ సిద్ధాంతము.

చతుర్విధ భావపదార్థ నిర్ణయం

1) ప్రాగ్ బావము, 2) ప్రధ్వంసా భావము
3) అన్యోన్యభావము 4) అంత్యంతా భావము

1)**ప్రాగ్ బావమనగా :-** పూర్వమందు లేనిది. ఉత్తరమందున్నది. పూర్వము బంగారమే మున్నది. తరువాత దానచేత తయారైన వస్తువులు కూడా యున్నట్లుగా పరమాత్మ సత్యము పరమాత్మచే కల్పింపబడిన జగత్తు అసత్యమైనట్లుగా కలుగుభావననే ప్రాగ్ భావమందురు.

(2) **ప్రధ్వంసాభావమనగా :-** కారణ కార్యములు రెండునూ కూడా ఒకటిగానే యున్నది. కారణము లేని కార్యము గాని కార్యము లేని కారణము గాని లేవు-కానకారణ కార్యములు. రెండు ఒకటే, దీనినే సత్తు-చిత్తు ఆనందము అని చెప్పబడుచున్నది. యిదియే ప్రధ్వంసాభావము.

3) అన్యోన్యభావముఅనగా :- ఆవు గుర్రము ఒకే పోలికగాయున్నంత మాత్రమున ఆవు గుర్రము కాదు.గుర్రము ఆవు కాదు, అలాగే అచల పరిపూర్ణ

పరబ్రహ్మము యొక్క పోలికగా అధిష్ఠానఅఖండచేతన బ్రహ్మమున్నప్పటికిని, అది అచల పరిపూర్ణ పరబ్రహ్మము కాజాలదు.యిదియే అన్యోన్యా భావము.

4) అత్యంతాభావమనగా :-భూతములయందు ఘటములేదు. ఆకాశ పుష్పము వంధ్యాసుతుని వలె యీ పుష్పాధులన్నియు, భ్రాంతి రూపములేకాని నిజముకాదని నిశ్చయించుట అత్యంతాభావము.

చతుర్విధ పురుషార్ధముల నిర్ణయం

ప్ర. చతుర్విధ పురుషార్ధములనగా నేమి?

జ॥. 1) ధర్మము, 2) అర్ధము, 3) కామము 4) మోక్షము

శ్లో॥ ◆ పరుషార్ధ త్రయ విష్టో : ◆ పురుషో॥ పశువో ధృవర
◆ మోక్షార్ధి పురుషః శ్రేష్టా : ◆ ఇతి వేదాంత డిండిమ

ధర్మము అర్ధము కామము మోక్షముఅనునవి చతుర్విధ పురుషార్ధములు. పైన తెలిపిన దర్మార్ధకాములనే వాటిని సాధించుటకు మాత్రమే బోధించు మానవులు పశువులతో సమానమని మోక్షముకొరకు ప్రయత్నం చేయువాడే శ్రేష్ట పురుషుడని వేదాంత డిండిమ పలుకుచున్నది.

కనుక జీవులు ఆచరించు కర్మవలన పొందెడు ప్రయోజనమును ఈ పై నాలుగింటిలో ఏదో బంధానికి సంబంధించి ఉండితీరవలెను. కామమనెడు పురుషార్ధములలో ఆహార నిద్రమైదునాలుంటాయి. ఇవి జీవులు ఆచరించెడి అనివార్య కార్యములు. ఈ విషయంలో మానవుని వలనే పశుపక్షాదులు కూడా చేయించుచున్నవి. కామపురుషార్ధములలో లభ్యమైన దానిని రేపటికొరకు భద్రపరచుకొనుటకు అర్ధం కావలెను.

ఈ విషయంలో కూడా మానవుని వలెనే పశుపక్ష్యాదులు చెలించుచున్నవి. భద్రత ఏమిటో వాటికి కూడా తెలుసు. మానవుడు బుద్ధితో చెలిస్తే పశుపక్ష్యాదులు సహజాతముతో సంచరించవచ్చు. ఇక మూడవదైన ధర్మము అంతఃకరణగా మానవుడు మాత్రమే ఆశించగలడు.

కానీ పూర్వపుణ్య వశమున పశుపక్ష్యాదులు కూడా ధర్మజీవనం సాగించినట్లు మనం అనేక గ్రంధములలో చదివియున్నాము. కనుక దర్మార్ధకామములు మానవులు ఇతర పక్ష్యాదులు కూడా ఆచరించుచున్నవి. కానీ నాలుగవ పురుషార్ధమైన మోక్షమును (లేక జన్మరాహిత్యము) కోరి జీవిత పరమార్ధములు గ్రహించిన మానవుడే మానవుడు. అతడే శ్రేష్ట పురుషుడు. కనుక పైన తెలిపిన దర్మార్ధ కామమోక్షముల ఒక్కొక్కదాని గురించి వివరణ తెలుసుకుందాం.

1) ధర్మము అనగా :- అన్యాయముగా అహింసగనడవక ధర్మాచరణ పరుడై పరులను బాదించక, పరుల సొమ్మును ఆశించక, పరస్త్రీలను తల్లిలాగా చూస్తూ పరనిందచేయక పరుల మేలుకోరుట. మొదలగు ధర్మకార్యములు చేయుచు స్వధర్మమును వీడక. పరధర్మము పాటించక యీదేహాదాదృశ్య ప్రపంచము అశాశ్వితమని, దైవ చింతనాపరుడైయుండుట ధర్మము అనబడును.

2) అర్ధమనగా :-ధర్మాచరణరుడై మానవుడు ధనము నార్జించవలయును, అన్యాయముగా , అధర్మముగా అహంకారముగా అక్రమముగా అబద్దాలతో సంపాదించిన ధనము మానవునికి పిశాచమౌతుంది. ధర్మముగా, న్యాయముగా ధనమును సంపాదించి, సంపాదించిన ధనమును పదోవంతు చొప్పున సత్కార్యములకు సద్గురువులకు వినియోగించవలెను. మిగతా ధనమును కుటుంబ నిమిత్తము ఖర్చుచేసుకోవచ్చును.

అట్లుగాక విలాసములకు దుష్టకార్యములకు ఖర్చు పెట్టిన యెడల అది నిరుపయోగమై పాపము సిద్ధించును. కావున ధర్మముగా న్యాయముగా ఆర్జించిన ధనమును పుణ్యకార్యములకు వినియోగించి, పుణ్యము సంపాదించిన పుణ్యఫలితమున జ్ఞానము లభించును. జ్ఞానమున జన్మము తరించును. యిది అర్ధమార్గము.

3) కామము అనగా:- భార్యాబిడ్డల సంరక్షణ చేసుకొనుచు వారి యొక్క యోగక్షేమములు చూచుకొనుచు, ఏకపత్నీవ్రతుడై మెలగుట ఇది కామమార్గము. బ్రతకడానికి అవసరమైన కోరికలు మాత్రమే కలిగియుండి, వాటినికూడఫలాపేక్ష రహితముగా కర్తుత్వరహిత బుద్ధితో ఆచరించవలెను.

4) మోక్షమనగా :- సర్వాధిష్టాన చైతన్య పరబ్రహ్మ స్థితికాబట్టి పైన చెప్పిన మూడుమార్గములలో మోక్షమార్గము కష్టతరముగా యుండును. ఎందుకనగా

పైన చెప్పిన దర్మార్ధ కామములు మూడున్న మానవులకు అందుబాటులో సులభముగాయుండును. అది ఎట్లనగా ? 100 గ్రాముల బెల్లంముద్దను అదే ప్రమాణం గల మసాలముద్దను అదే ప్రమాణము గల మలమును, అదేప్రమాణము గల అగ్నికణమును, ఒకచోట పెట్టినయెడల ఈగ బెల్లం,మసాల, మలములపై మాత్రమే వాలును. ఎందుకనగా వాటియందు వాసనయున్నది అగ్నికణము ఏవాసనలేనిది, గానీ ఈగ దాని దానిపైవాలదు. అలాగే మనస్సు ఈగలాంటిది.

ధర్మార్థకామములయందు, హుషారుగా ప్రయాణము చేస్తుంది. ఎందుకంటే వాటిలో అల్పసుఖము. ఫలాపేక్షయనే వాసనలున్నవి, అందులో సనాతనమునుండి యీ మనస్సు వాటినిమరిగియున్నది. కాన "మోక్షము", మోక్షాతీతమైన వాసనరహితమైనది, నామ-రూప-క్రియ-నటన వాసనలు లేనిది నిప్పులాంటిది. దీనిమీదకు మనస్సురాదు.

కాన శ్రద్ధ భక్తి వైరాగ్యముల గురుమూర్తిని చేరి గుర్తురహితమైన గుణరూపరహితమైన మోక్షాతీతము గ్రహించి తరించిపోవలయును. వీటివాచ్యార్ధ లక్ష్యార్ధములను పరిపూర్ణబోధ ఆరూఢతనొందిన అచలగురవులనాశ్రయించి దీనిలోని ధర్మము మర్మమునెరిగి, జన్మరహితస్తితి నొదవలయును.

చతుర్విధ ధ్యాసలు

ప్ర. చతుర్విధ ధ్యానలనగా నేమి?

జ॥. 1) శ్రవణము :- ఆధ్యాత్మిక భావములను శ్రద్ధగల్గి వినుట.

2) మననము :-వినినభావములను ఎల్లపుడు మననము చేయుట

3) నిధిధ్యాన :- మననము చేసిన భావములను, మరువక యుండుట

4) సమాధి :- పై మూటిడింటి నిర్ణయముల వల్ల సాక్షిరూపుడై ఆత్మయందే బ్రహ్మానందము బొందుట.

చతుర్విధ వాక్కుల నిర్ణయము

ప్ర. చతుర్విధ వాక్కులనగానేమి ?

జ॥. 1) పరావాక్కు :- రాళ్ళయందు నిశ్శబ్దముగాయుండును.

2) పశ్వంతి వాక్కు :- లతగుల్మాదులయందు, నేత్రముచే గుర్తించునది.

3) మధ్యమ వాక్కు :- పశుపక్షాదులందు చెవులచే గుర్తించునది.

4) వైఖరీ వాక్కు :- మానవునియందు ప్రత్యక్షముగా గుర్తెరుగునది.

1) పరావాక్కు :- అనగా మొదట సంకల్పించాలని సంకల్పం కలుగుతుంది. పర అంటే మాట్లాడాలనే సంకల్పం హృదయంలో గర్భీకృతమై అణిగిఉన్న స్థితి.

2) పశ్యంతి వాక్కు:- ఏది వచించాలనే భావం కలుగుతుంది. అట్టి సంకల్ప పరిణామంచెంది కంఠం వరకు వచ్చేస్తుంది. అప్పుడు కంఠంలో నాడీమండలం ప్రకంపనం చెందుతుంది. ఆ కదలికలు లోపలే జరిగినా వచించడానికి వీలుంటుంది.

3) మధ్యమ వాక్కు:- తరువాత ఆ భావములోకి వచ్చును. ఆ భావములో మాట్లాడుకున్న భావాలు పెదవులవరకు వచ్చే స్థితి.

4) వైఖరీ వాక్కు:- తరువాత ఆ భాషను వాక్కులోకి వస్తుంది. పెదవులుదాటి వాక్కు బహిర్గతమయ్యే స్థితి పరాపస్యమధ్యవైఖరి ఈ 4 దశలలోనూ వ్యక్తమయ్యే సరస్వతీ 4 ముఖాలున్న బ్రహ్మనుండి వ్యక్తమవుతుంది.

అదియే శబ్ద బ్రహ్మము. ఆ శబ్దబ్రహ్మమైన వాక్కును ప్రసన్నం చేసుకున్నవారు మహాత్ములయ్యారు. వారు వచించిన వాక్కులు సర్వకాలాలలోనూ సుప్రసిద్ధమై అలరారుతున్నాయి.

చతుర్విధ ఆశ్రమముల నిర్ణయం

ప్ర. చతుర్విధ ఆశ్రమములనగా నేమి?

జ॥. 1) బ్రహ్మచర్యము 2) గృహస్తము 3) వానప్రస్తము 4) సన్యాసము. అను వీటిని చతురాశ్రయములందురు.

1) బ్రహ్మచర్యమనగా :- సర్వేంద్రియ వ్యవహారములను కామబుద్ధి లేక, కర్తృత్వరహిత కర్మాచరణ గలవాడై బ్రహ్మనిర్ణయ పద్ధతిగా భార్య పిల్లలతో కూడి సకల కర్మలు కర్తృత్వము జరుపుటకు గృహస్తుకేసాధ్యము కావున మంచి సుగుణ సంపన్నుడై బ్రహ్మనిష్టగల్గి, గృహస్తుడయైనను. సంసారములోయుండి, సంసారముచేయుచుండినను, సదా బ్రహ్మచారియై బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మము అను నిర్ణయమందు చలించుచుండును. దీనినే బ్రహ్మచర్యమందురు.

2) గృహస్త్రాశ్రమమనగా :- అధర్మపద్ధతి వీడి ధర్మ పద్ధతియందు నడవడిక కుదుర్చుకొని సంసారమును గడుపుకొనుట అంటే అతిధి అభ్యాగతుల ఆదరించుట.

3) వాన ప్రస్తమనగా :- సంతాన ప్రాప్తి గల్గి భార్యతో కలసి నివసించుచున్నను ఆమెను మాతృవతిగా చూచుకొనుచు పోషించుట గృహస్త్రాశమ నందు ఋతుకాలమున గాక యితరకాలమునందు నిగ్రహము కలిగియుండు దొరికిన దానితో దేహపోషణ చేసుకొనుచు ఉండినచో గృహమందున్నా లేకున్నా, లేక వనమందున్నా, ఒక్కటే. అట్లుండుటయే గృహస్త్రాశ్రమ అంతర్గతమగు వానప్రస్తము. యిది గాక వనాంతరములందు వేదాచార సంపన్నుడై ఏకాంతముచేయుట రెండవ పద్ధతి.

4) సన్యాసమనగా :- ప్రపంచ విషయ భావనలు వీడి బ్రహ్మమునందుమనస్సు నిల్పి ధ్యానము చేయుట. యిది ఒక పద్ధతి. రెండవ పద్ధతి సర్వసంగములను విడనాడుట (సర్వసంగములైన యింద్రియముల) సన్యాసము అంతః కరణమునందెట్టి సంగము లేకుండా వున్నచో బాహ్య వేషాడంబరములు లేకుండాయుండి, నను బాధలేదు. యిట్టి అంతరంగ సన్యాసము కల్గియున్నపుడు గృహస్తుగాయుండిననూ, సన్యసించినట్టే కాగలదు.

పైన తెల్పిన బ్రహ్మచర్యము గృహస్తము వాన ప్రస్తము సన్యాసములు నాలుగు. వ్యష్టి ఆశ్రమములందురు.

యింకా సమిష్టి ఆశ్రమములేవనగా, 1) కుటీచక 2) బౌద్ధక 3) హంస 4) పరమహంస 5)అవధూత యీ అయిదులో సమిష్టి ఆశ్రమమే గొప్పది. శ్రేష్టమయినది. నదీ నదుయులన్నియు, సముద్రమువరకు ప్రవహించు రీతిగా యితరాశ్రమ ధర్మ పరాయణులు పవిత్రయాన గృహస్త్రాశ్రమము నాశ్రయించినచో, వారికి జీవిత కాంక్షయే యుండదు.

చతుర్విధ మోక్షమార్గముల నిర్ణయం

ప్ర. చతుర్విధ మోక్షమార్గములనగా నేమి ?

జ॥. 1) కర్మమార్గము 2) భక్తి మార్గము 3) జ్ఞాన మార్గము, 4) యోగమార్గము.

1) కర్మమార్గముయనగా :- యీ మార్గము చాలా కష్టమైనదని చెప్పక తప్పదు యీ మార్గమున ముక్తి పొందదలచిన వారు ఏయే కర్మలు విహితమైయున్నచో శాస్త్రములో జెప్పబడిన వాటిని విధి ప్రకారము చేయవలెను. శాస్త్రవిధిలో ఏకొంచెమైనను పొరబాటు జరిగినచో ప్రాయశ్చిత్తము తప్పదు. ఇంద్రియముల నన్నిటిని జయించి ఫలాపేక్షలేక నిష్కామబుద్ధితో, భగవత్ ప్రీత్యార్థముగా జేయుచు కర్మల నాచరించువారు. ముక్తిని బొందుదురు.

సర్వకర్మలకు కారణం మనలో మనస్సే యీ మనస్సు అవ్యక్త రూప చైతన్యము యొక్క శక్తిపై ఆధారపడి, సంకల్ప వికల్పములతో కర్మలనాచరిస్తుంది. నిగ్రహించి, సర్వపాపకార్యములు పూర్తి చేయకుండా సర్వపుణ్యకార్యములు చేస్తూ ప్రతిఫలం నాశించకుండా కర్తృత్వరహిత బుద్ధితో

భగవదర్పింతంగాచేసిన వారే మహానుభావులవుతారు. జనన మరణ భ్రాంతి రహిత స్తితిని పండించుకొన్న పండితులవుతారు. ఈ కర్మలో జీవితాన్ని నడిపే రధచక్రాలు, నడిపేది మనస్సు నడిచేది యీ దేహరధము, యీ నడిపే మనస్సుయొక్క కళ్లెమును మనలోవున్న ఈ పరమాత్మకు ఇచ్చినట్లైతే నీకు విజయం చేకూరును.

ఈ బ్రతుకు బండి అనంతకోటి జన్మలనుండి ప్రయాణము చేస్తూనే యీ మానవజన్మ అనే చివరి అవకాశముగా మనకులభించింది. యీ బండి ఎటువైపు ప్రయాణానికి సిద్ధమైందో ఆలోచించుకొని ఒడిదుడుకులేనిరాచబాట

యైన పరమార్ధము వైపు నడిపించుకొనుటకు యీ కర్మమార్గము చాలా శ్రేష్టమైనది. చాలా కష్టమైనదని చెప్పక తప్పదు.

కొందరు కర్మలు చేస్తేజన్మలు ప్రాప్తిస్తాయని కర్మలనుండి తప్పించుకోవాలని ఆ కర్మలై అంటే సోమరులెవ్వరు కడతేరలేరు. ఇహపరముల రెంటికి చెడిపోతారు. అయితే పూర్వజన్మలోచేసిన సంచిత కర్మ యీజన్మలో ప్రారబ్ద రూపంగా అనుభవించవలసినదే.

అయితే యీ జన్మలో కూడా కర్మచేయవలసినదే యీ కర్మను అంటి అంటిన లక్షణముతో ఫలాపేక్ష రహితుడై యీ కర్మ విషయంలో బహుజాగరూకుడవై మెలగాలి లేకపోతే నీ కర్మలే నీ పాలిటి యమపాఃశాలై జననమరణములనే ఘోరసంసార దుఃఖములోముంచి నిన్ను బయటకిరానీయక కఫంలో పడ్డ యీగలాగా, కుడితిలో పడ్డ ఎలుకలాగ కొట్టుకొని కొట్టుకొని మరీమరీ చస్తావు.

మహా మహాపండితులైన వారే యీ కర్మయోగమందు రహస్యాలను తెలుసుకోలేక ఛేదించలేక పోతున్నారు. కర్మలయొక్క రహస్యాన్ని తెలుసుకోలేక ఛేధించలేక కర్మలు అన్నియు నిరర్ధకము లేయని ఏ సాధన నీకెందుకు వీసానికి పనికిరావు. అనే నిర్ణయములో కర్మలో అ కర్మయొక్క నిర్ణయాన్ని తెలుసుకోలేక భ్రష్టులైపోతున్నారు. కర్మయోగముల యొక్క సహాయము లేకుండా కర్మ సన్యాసరూపముగు జ్ఞాననిష్టను బడయుట చాలాకష్టము కర్మయోగమును గ్రహించని కొందరు కర్మలనే త్యజించుచున్నారు.

కర్మలను త్యజించాలి. నిజమేకాని ఏ ఏ కర్మలను త్యజించాలో తెలియక ఒక వేళ కర్మను చేయదలచి వచ్చినట్లైతే అట్టి కర్మను పరమాతార్పణముగాకర్తృత్వ రహితముగా ఆచరించాలి, కర్మ ఫలాన్ని త్యజించుఅంటే ఏసాధన నీకెందుకు వీసానికి పనికి రావు అను పెద్దలను వాక్యములో అర్ధము తెలియక చేయవలసిన సాధనలు వదిలివేయటం కాదు. కర్మములను పూర్తిగా వదలివేసి దృక్ స్వరూపమగు ఆత్మయందు నిలకడ కల్గియుండుట సామాన్యమైన పనిగాదు.

ఎంతయో శ్రమను ఎంతయో విచారణను గావించి ఆత్మస్తితియందుండి అటుతర్వాత కేవలాత్మ యొక్క నిర్ణయస్తితిని బడయవలెను. కర్మయోగము ప్రాధమిక విధ్యవంటిది. జ్ఞానయోగము ఉన్నత విద్య అట్టి ఉన్నత విద్యతో నవమూలవమును నీవు విచారించుకొని నీవు కానట్టి వరివూర్ణ పరబయలుస్తితినందవలెను.

నీవు నీ జన్మమును రహితమొనర్చుకొనవలెను. అను సంకల్పము ఉన్నట్లయితే అట్టి జ్ఞానమును సముపార్జించవలెనంటే మనస్సును శుద్ధమొనర్చుకోవలెను. మనస్సు శుద్ధముగా ఉండవలెనంటే విషయవాసనారహిత స్తితిబడయవలెను.

అట్టి వాసనా క్షయము కావలెనంటే దేహాత్మభావముతో కూడియున్న మనస్సును కర్మయోగమునందు పునాధిని (ఫౌండేషన్) గట్టిగా నిర్మించి కర్మసన్యాసమునకు ఉపక్రమించవలెను.

కాబట్టి కర్మయోగమునందు దక్షత సంపాదించవలెను. యిట్లుగాక కొందరు కర్మభష్టులై వారు జ్ఞానవే కావలెనుగాని యితరముల వనిలేదని విఫలమౌచున్నారు. వారు రెంటికి చెడిన రేవడిగా ఉభయభ్రష్టులగుచున్నారు.

కర్మనుచేయాలి కాని కర్మకు బందితుడుకాకూడదు. ఎవడు తాను చేయుకర్మలను సద్గురార్పణముగా అర్పించి ఆసక్తిని విడచి ప్రతిఫలాపేక్షలేక కర్మలనాచిరించిరనచో కర్మను వానిచే బంధముదయుంచదు. కనుక బందరాహిత్య కొరకై కర్మలను అనాసక్తముగా నిష్కామముగా ఆచరించినట్లైతే తామరాకు నీటిచే అంటబడునట్లు జ్ఞానిపెక్కు కర్మలనాచరించినను వాటిచే అంటబడదు.

కనుకనే మహాత్ములైనను కర్మనుచేయక సోమరులైయుండలేదు. వారు తరించియు యితరులతరింపజేయు నిమిత్తము ఎన్నియో కార్యములు నిరంతరము చేయుచు కర్మనంటక మాయాయెరుకరహితులై కర్మబంధమున ఒకింతైనను లేకయున్నారు. యిదియే కర్మయోగమునందలిరహస్యము.

యిట్టి కర్మయోగముమందలి రహస్యమును గుర్తెరుగక వైవభవాన్ని విస్మరించి దేహాదిధృశ్యప్రపంచమాయ జాలములో మునిగిపోయి, సంచితకర్మము యీజన్మ ప్రారబ్దమున అనుభవించుచు మరలా యీజన్మమందు కర్మలంపటములో చిక్కిఅహంకారమనే కామమనే క్రూరరాక్షసికి చిక్కి దీనులవలె దుఃఖించుచున్నారు.

నేటి శోకానికి సుఖానికి నాటి కర్మలేకారణం అవే ప్రారబ్ధకర్మలు, యీ ప్రారబ్ధకర్మలు. ఎంతటి వారైనా సరే అనుభవించవలసినదే. కాని మరలారాబోవు దుఃఖమునకు, సుఖమునకు జన్మరహితమునకు మార్గము యిపుడే యిక్కడే

యీ జన్మయందే నీ చేతిలోనే ఉన్నది। కావున మముక్షువు కర్మమార్గము భక్తి మార్గము. జ్ఞానమార్గము యోగమార్గములయందు ఉత్తీర్ణతను పొందినవాడై యీనాలుగు మార్గములు కావలయున్న జనన మరణ భ్రాంతిరహితస్తితియగు పరిపూర్ణ అచల మార్గములో పయనించుటకు జన్మరాహిత్య నిర్ణయము అచల పరిపూర్ణ సద్గురుమూర్తి ముఖతా గుర్తెరుగవలెను. అపుడు అచల పరిపూర్ణ బోధన నిర్ణయములో పైన తెల్పిన నాలుగు మార్గములు నిరశించగలవు.

కనుక సర్వమానవులారా కర్మలను త్యజించక అంటే దుష్కర్మలు పూర్తిగావిసర్జించి సత్కర్మలు మాత్రమే చేయుచు। అంటే నవవిధ భక్తి మార్గముతో శ్రవణ మన విధిధ్యాసలు పరోపకార భావము నిస్వార్ధభావకర్మలు సత్యము ధర్మము స్వాద్యాయనములు అహింస మొదలగు సమస్తకర్మలను ప్రతిపలాపేక్ష రహితులై కర్తృత్వరహితమై కర్మాచరణ పద్ధతిగా ఆచరిస్తూ, పై నిర్ణయములన్నింటిని కర్మలో ఆ కర్మ అంటీ అంటనిలక్షణము కర్మలో నేర్పు, సద్గురువులను జేరి వారి సాన్నిద్యమున తేలుసుకోనవలెను.

అపుడు మాత్రమే వారు తరించెదరు. యీ కర్మయోగమార్గమును భగవద్గీత అయిదవ అధ్యాయమున కర్మసన్యాసయోగము ఎలా చేయవలెనో కృష్ణపరమాత్మ బాగా వివరించినారు. ప్రయత్నించగలరు.

శో॥భ॥3.అ.19శ్లో తస్యాదసక్తస్సతతం కార్యక్మసమాచార

ఓ అర్జునా ఫలాపేక్ష వదిలి విధ్యుక్త ధర్మముగా కర్మచేయు మానవుడు మోక్షమును బొందును.

కావున కర్మమార్గనిష్టుడు తనకు సంబందించిన నిత్యకర్మలను నిష్కామబుద్ధితో లోకసంగ్రహార్ధము చేయవలెను. జనకాదులు యిట్లు చేసిన వారే ఏ విధమైన కోరిక మనస్సులో జనించిన యెడల పతనము తప్పదు కర్మమార్గమనిష్టలో కొద్దిగా భక్తి జ్ఞానములుకూడా మిశ్రమములైయుండును. కర్మయోగమను పక్షకి భక్తి జ్ఞానములు రెక్కలు.

2) **భక్తి మార్గమనగా** :- యీ మార్గము చాలా సులభమైనది నడచువారనేకులు తోడు దొరుకుదురు। ఫతన భయము లేదు. ప్రేమమయమైనది. భగవంతుని యందే మనస్సుంచి , భగవంతునే శరణుబొంది ఆయనకంటే రక్షించు దిక్కులేరని ఆయననే పూజించవలెను.

కావున భక్తి మార్గమున ప్రయాణించువారు . వారియొక్క యింద్రియ ములలో బరచుకొని వాటిని వశడుగాక భగవంతునికే సమర్పింపవలయును జ్ఞానేంద్రియములనెల్లపుడు భగవంతునిచేరుమార్గములోనే వినియోగింపవలెను. ఎలాననగా.

1) **శ్రోతేంద్రియము** :- దీనిని భగత్కధలను వినుటకు, పెద్దలు చెప్పుఆధ్యాత్మిక విషయాలను వరమాత్మకు నంబందించిన కీర్తనలు వినుటకు ఉపయోగించవలెను. దుర్విషయములను చెడ్డ మాటలను నుపయోగించరాదు.

2) **త్వగింద్రియమును** :- పెద్దలను తాకుటయందును వారి యొక్క పాదసేవజేయుటకును, ఉపయోగించవలెను. శీతోష్ణాదిద్వంద్వములకు లోబడ రాదు. పరస్త్రీలను తాకరాని పదార్ధములను తాకకుండుట కుపయోగించవలెను.

3) **చక్షురేంద్రియమును** :- గురువులను, సాధువులను, మహత్ములను , పరమాత్మ స్వరూపముల, దర్శించుటకును, మరియు యితర సద్విషయములను దర్శించుటకు ఉపయోగించవలెను.

4) **జింహేంద్రియమును** :- సాత్వికాహారములను రుచిచూచుటకు గురుపాద, తీర్ధమును పుచ్చుకొనుటకు, ఉపయోగించవలెను. గాని జింహాకులోబడి తినరానివి తిని త్రాగరానివి త్రాగి చెడిపోరాదు.

5) **ఘ్రాణేంద్రియమును** :- గురుపాద పూజ జేసిన ఫల పత్రాదల వాసనచూచుటకుపయోగించవలెను. యిక కర్మేంద్రియములను 1)వాక్కును పరమాత్మతత్వకీర్తనలు చదువుటకును మృదుమధురవాక్కులు బల్కుటకు ఉపయోగించ వలెను.

కాని బండబూతులు బల్కుటకు పరులనిందించుటకు పనికిరాని లోకాభిరామాయణ వ్యర్ధ బాషణములకు ప్రయోగించరాదు.

2) <u>**ప్రాణేంద్రియమును**</u> :- పరమాత్మను గురువులను పెద్దలను పూజించుటకు ధాన ధర్మములు చేయుటకు మరియు యితర సత్కార్యములు చేయుటకుప ఉపయెాగించవలెను. దొంగతనము మొదలగు చెడ్డ కార్యములకు ఉపయోగించరాదు.

3) <u>**పాదేంద్రియమును**</u> :- పవిత్రమైన స్థలములకు వెళ్ళుట పెద్దలను దర్శించుటకు గురువులను ధర్శించుటకు వెళ్ళుటకుపయోగించాలి కాని పానశాలలకు వేశ్యాగృహములకు జూదమాడుటకు పనికిరాని వినోదములకు వెళ్ళరాదు.

4) <u>**పాయురేంద్రియమును**</u> :- బహిఃప్రదేశముల మలవిసర్జన మునకుపయోగించవలెను, కానీ పవిత్ర స్థలములయందు అంటే సజ్జన సాంగత్యము, దేవాదాయుల స్థలములయందు చేయరాదు.

5) <u>**ఉపస్తేంద్రియము ను**</u> :- తన భార్యయందే సంతానార్ధము మాత్రమే ఉపయోగించవలెను, వ్యభిచారాది దుష్కర్మలయందుపయోగించరాదు. ఇలాగున సర్వేంద్రియములను నియమించి, వాటిని పరమాత్మభావనయందు మెలగులాగున త్రిప్పవలయును, జీవిత భారమంతయు, పరమాత్మపైనే వేసి సర్వముఆయనేయని ఆయనలేకుండా నేను బ్రతుకలేను.

అను ఆర్తితో ఆయుననే నమ్మియుండవలెను. యిట్లు చేయుచుండిన ముక్తి కరతలామలకమగును. యీ భక్తియను పక్షికి కర్మజ్ఞానములు రెక్కలుగా యుండును. వానిసహాయమున త్వరగా గమ్యస్తానము చేరవచ్చును. యీ భక్తిమార్గము చాలా సులభమైనది. కాని యిట్లు సులభమైన భక్తి నీలోవుండవలెనంటే పునాది గట్టిగా ఉండవలెను.

ఆ పునాదిని మనము విచారించిన కర్మమార్గమే అకర్మమార్గము, వలన చిత్తముశుద్ధిపొందును ఎట్లనగా ఒక పాత్రయందు నీళ్ళు పోయదలచినచో ఆ పాత్రను ఎలామనము శుభ్రము చేయచున్నామో అలాగే యీ దేహాత్మ భావమనే పాత్రకు కర్మమార్గమనే విచారణాద్వారా శుద్ధ మొనరించినట్లైతే అందు భక్తి యనే నీరు పరిశుద్ధముగాయుండును. క్షేత్రమును శుద్ధపరచక విత్తనము వేసినచో ఏమిలాభము। పునాది గట్టిగాలేక బిల్డింగ్ కట్టినచో నిలుచునా అట్లె హృదయమ

మందలి దేహాభిమానమును దేహేంద్రియములద్వారా కర్మలాచరింపజేసి శుద్ధిజేయవలెను. అలా పరిశుద్ధ మొనర్చిన మనస్సుకే బ్రహ్మము గోచరించును.

పరమాత్మయందు భయముప్రేమనే భక్తియందురు. యీ భక్తి మార్గము కర్మయోగజ్ఞానములకంటే నధికమైనది. సర్వఫలప్రదమైనది సర్వశక్తి వంతమైనది ఆనందమునకునికి పట్టి భగవద్ సాయజ్యము లభ్యమగుచునది. రెండవ యోగసహాయము అక్కరలేదు పతన భయములేదు.

ఈ భక్తి రావలనంటే దేహాది దృశ్య ప్రపంచముపైనను భార్యాపుత్రాది, బంధువులయందును గృహరామక్షేత్రాదులయందును గల కోర్కెను ఆపేక్షను భగవంతునిపై పెట్టినచాలును. ముక్తీకరతలామలకమగును। భక్తులన్నిటిలో పరమ భక్తి చాలా ఉత్తమమైనది.

ఈ భక్తియు దేవతలపై మనస్సు నిల్పి చేయుటకంటే జ్ఞానజ్ఞానము నిర్ణయమును తేల్పి ఆత్మానాత్మావివేకము చేత పరమార్ధ జ్ఞానమునుపొందింపజేసే సమకాలక సద్గురువులచేరి వారిని గురువుగా ఎంచుకొను త్రికరణశుద్ధిగా తను మన ధనములు గురుమూర్తికర్పించి తుదకు చతుర్విదశుశ్రూల ద్వారా సేవ చేస్తు జీవిత పరమార్ధమైనను జన్మరాహిత్య విధానమందు జన్మమును తరింపజేనుకోవలెను। యిట్లుగాక ఏదైవమునో వూజించి ఏదైవము పైననో మనస్సుంచినట్లైతే నీకు జీవిత రహస్యములెరిగింపలేరు గదా। కనుకనే ప్రత్యక్ష దైవమైన గురుమూర్తి చెంత జేరి అమితానందమైన భయభక్తులతో వారిని సేవిస్తూ పరమార్ధ జ్ఞానము పొందవలెను.

జీవిత పరామార్ధము కొరకై చేయుభక్తి భక్తిగాని - యితరదేవతలపై మనస్సుంచి అనేక కొరికలతో యిహపరలోక సుఖములకై చేయుభక్తి ప్రతి బంధకమేగాని - బంధ రహితముగాదు.

శ్లో॥ **సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వేం నిర్మోహితం**
నిర్మోహత్వం నిశ్చచల తత్వం- శిశ్చల తత్వే జీవన్ముక్తిః

అన్నారు. పెద్దలయొక్క సాంగత్యముచే కాని సంగరహితము సిద్ధించును. అట్టి నిస్సంగత్విస్తితియే మోహ రహిత మగును అట్టినిర్మోహమేని శల్యమైన ఆత్మ తత్వం లభించును ఆత్మానుభవము మెమోక్షము అట్టి ఆత్మానుభవమును కూడాదాటి వేయవలెను అపుడేజీవుడు జన్మరహిత స్తితి పొందును.

యిట్టి నిర్ణయస్తితి లభించాలంటే భక్తి మార్గములో 35 నిర్ణయములను శ్రీకృష్ణపరమాత్మ 12వ అద్యాయము భక్తి యోగమునందు తెలిసినారు.

(3) జ్ఞానమార్గమనగా : యిది చాలా కష్టమైనది - సామాన్యులకు నగమ్యమైనది కాని చాలా గొప్పదే యీమార్గములన బోదలచినవారు ముందుగా కర్మ - భక్తి మార్గములను సాదించి యుండవలెను.

దేనిని తెలుసుకొంటే మరలా తెలుసుకొనుటకు మిగిలియుండదో దేనిని తెలుసుకొంటే సమస్త పాపములు భస్మమైపోవునో దేనిని తెలుసుకుంటే అశుభ రూపమగు మాయసంసారమునుండి విడివడుదువో దేనిని తెలుసుకుంటే సర్వము తెలియబడుతుందో దేనిని తెలునుకుంటే తర్వాత తెలునుకొనటకు మిగిలియుండదో; అది నీస్వస్వరూపమేననియు దేనిని విడిస్తే సర్వము విడువడి జన్మరాహిత్యము కల్గుతుందో అదియును నీస్వరూపమే। అదియే యెరుక దానిని తెలుసుకొనుటయే జ్ఞానము.

అదియే జ్ఞానము యిట్టి జ్ఞానమును "శ్రోత్రి య బ్రహ్మనిష్టుడైన సద్గురువు ద్వారా మాత్రమే లభ్యమగును - స్వప్రయత్నము పనికిరాదు యిట్టి జీవనమును పొందుటకు యీమార్గమున ప్రవేశించుటకు కొన్ని అర్హతలుండవలెను అవి ఏవన సాధన . చతుష్టయసంపత్తి కలిగినవాడై అనుభవపూర్వకము బ్రహ్మజ్ఞానమును. ప్రసాదించు సద్గురువును సమీపించి.

శ్లో॥ తద్విద్ధి ప్రణి పాతేనపరిప్రశ్నేన సేవయా :
ఉపదక్షతితే జ్ఞానం - జానినత్ తత్వ దర్శినంః భ

4-34 తనమన ధనముల నర్పించి సాష్టాంగ నమస్కారము చేతను సమయము జూచి వినయముగ ప్రశ్నజేసి గురువుద్వారా జ్ఞానము పొందవలెను।- ప్రపంచములో జ్ఞానముతో సమానమైనది. పవిత్రమైనది శ్రేష్టమైనది,

మరియొకటి లేదని కృష్ణపరమాత్మ భగవద్గీత 4-38శ్లో తెలియజేసెను పైన తెల్పిన అర్హతలున్నవాడే యీజ్ఞాన మార్గమున ప్రయాణింప అర్హుడు।- శుష్కవేదాంతములు పలికి యింద్రియ జయము లేనివాడే మార్గమున పనికిరాడు। పరమాత్మను సర్వత్ర చూడవలెను.

సర్వత్ర దర్శించు అలవాటు ధృడపడిన తరువాత తనలో గూడ చూడవలెను గురువు చెప్పిన నిర్ణయమైన వేద వేదాంత మహా వాక్యములు బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము ఆ నిర్ణయములో దేహాది దృశ్య ప్రపంచమున కతీతుడైయుండవలెను.

"**<u>నర్వం ఖిల్వదం బ్రహ్మ</u>**" అని కనబడు యీ ప్రపంచమంత యును పరబ్రహ్మ స్వరూపని అంతయు బ్రహ్మయేనని జూడవలయును. ప్రపంచములో అనేక జ్ఞాననము లున్న ప్పటికిని ఏ జ్ఞానము తెలుసుకుంటే నీవు జన్మ బందము నుండి విడివడతావో అదియే నిజమైన జ్ఞానము, యిట్టి జ్ఞానమును.

భక్తి శ్రద్దలచేత, సజ్జన సాంగత్యము చేత పెద్దలయిన గురుపుంగవులచేత తెలుసుకొని జన్మను తరింపచేసుకోవలెను జనక, శుక సాందీప యాజ్ఞ వల్కి మహా మునులను మరియు కలియుగములో శంకరాచార్యులు - బ్రహ్మంగారు శ్రీరామకృష్ణపరమహంస - వివేకానందస్వామి రామతీర్థ స్వామి వేమనయోగి రమణమహర్షి ఎందరో మహానుభావులు అందరును సుగుణో పాసనతో బాటు నిర్గుణోపాసన కూడ జేసినారు.

కాబట్టి జ్ఞానవమార్గమున, తరింప దలచిన వారు వీరి మార్గముననుసరించవచ్చును. జ్ఞానమార్గమున నుండు సాధకుడు సగుణోపాసన సాధించి యుండకున్నచో జ్ఞానమార్గమునందు బ్రష్టుడగును. కనుక సర్వ మానవులు కర్మ - భక్తిమార్గములతో బాటు పవిత్రమైన జ్ఞానమార్గమున వలంబించి తరించిపోగలరు.

(4) <u>యోగమార్గమనగా</u> : యిది చాలా అపాయకరము చాలా కష్టమైనది - దీనిలో అనేక సాధనలు కలవు ముఖ్యముగా ఆహార నియమము కావలెను నియ మాదులను బాటింప వలెను, ఆసన జయ ముండవలెను. ప్రాణాయామాదులు చేయవలెను, పుస్తకములు చూచి యోగమభ్యసించరాదు.

సరియైన గురువుండవలెను, అతడను భవముగలవాడుగా యుండవలెను. భక్తి - జ్ఞానముల లేక యోగమభ్యసించిన అది గారడి యగునే కాని వేరుకాదు దొమ్మరి వానికి, వాన యోగమెంత ముక్తిని బొందించునో - భక్తి జ్ఞానముల లేని సాధకుని యోగమంత ముక్తిని బొందించును.

కావున యోగియైన వాడు సరిగా అభ్యాసము చేసి భక్తి జ్ఞానములతో నుండిన వాడు గమ్యస్థానమును వీరందరికంటే చాలా త్వరగా జేరుట సత్యము కావున నాలుగు యోగములందు సాధకుడు జాగ్రత్తగల్గి ప్రవర్తించవలెను.

చతుర్విధ మోక్షమార్గముల నిరసన

ప్ర. పైన తెల్పిన చతుర్విధ మోక్షమార్గములద్వారా. భ్రాంతి రహితమౌతుందా?
జ. వాటి వలన భ్రాంతి రహితము కాదు అయిన పైన తెల్పిన నాలుగు మార్గములను సాధకుడు సాధించితెలుసుకోవలెను. వాటి ద్వారా అఖండ చేతన పరమాత్మనిర్ణయమును పొందుటకొరకై కావలసిన సాధనలు - యిది భ్రాంతి జన్యములే అయినప్పటికిని, మానవుడు తప్పక వీటిని సాధించవలెను ఎట్లనగా జనన మరణ - భ్రాంతి రహితము కొరకు.

పొందవలసిన అర్హతలవి. యిట్టి అర్హతలున్న వారే పరిపూర్ణ బోధ సిద్ధాంతము నిర్ణయమునందు జన్మరహితము గావించుకొనుటకు అధికారియై యుండును। ఎలాగనగా ఉ:- ఒక ఉద్యోగమును సంపాదించవలెననచో దానికి సంబందించిన అర్హతలు గల సర్టిపికెట్లన్ని తీసుకొని ఇంటర్వ్యూకి వెళ్ళినట్లైతే అధికారి వీటిని పరిశీలించి ఉద్యోగము జారీ చేయులాగున జన్మ రహితస్తితి పొందుట కొరకై సాధ కుడు సాదన సంపత్తి సాధన చతుష్టయ సంపత్తియనే అర్హతలు సంపాదించుకొని. పరిపూర్ణ బోధ సిద్దాంత - పూర్ణగురువును సమీపించితే - నీ అర్హతను గమనించి సాధానారహితమైన జన్మరహిత స్తితిని తెలియ జేయును

ఇదియే మానవునియొక్క విశిష్టత సాధన లయందు ఆరితేరి సాధన సంపత్తి బడసిన వానికి మాత్రమే (కం॥ ఏ సాధన నీకెందుకు వీసానికి పనికిరావు వినుమాయయ్యా। నే సాధులచే విన్నది. ఏసాధన లేని బోధ, ఎరిగింతు. పోకూ. సాధనలందు మరిగీతే రాకూ ఏ సాధనల జోలీ - నేనొల్లా నని నీవు బాసాజేస్తితి వేనీ పరిపూర్ణ బోధా - నీ కెరిగింతూ బోకూ , సాధనలందు మరిగతే రామ) - అన్నారు. ఏ సాధనలు, అవసరము లేదని - అన్ని సాధనలు భ్రాంతి జన్యము లేయని మరలా సాధనల జోలి నేను వెళ్ళనని నాతో ప్రమాణము చేస్తేనే సాధనా రహిత మైన పరిపూర్ణ బోధను నీకెరిగించి, భ్రాంతి రహితము గావించెదనని చెప్పెను.

కాన పైన తెల్పిన సాధనలయందు ఉత్తీర్ణత బొంది జన్మరహితమును బొందుట కొరకై పూర్ణ గురువును చేరుటయె మానవుని విశిష్టత. జ్ఞానేంద్రియములచే విషయ పంచకము తెలుసుకొని అంతఃకరణమునకు చేర్చి బుద్ధి నిశ్చయ జ్ఞానము ద్వారా కర్మేంద్రియముల చేత కర్మచేయుచు ఆత్మానాత్మ వివేకము ద్వారా తనను తాను తెలుసుకో

గల్గినందున - తానే అఖండ అనంత సచ్చిదానంద పరమాత్మయను జ్ఞానము ఒక్కమానవోపాధియందు మాత్రమే సాధ్యమగును యిట్టి సత్యా సత్య వివేక, మోక్ష నిశ్చయ జ్ఞానము యితరోపాదుల యందు- లేదు, పైన తెల్పిన నాలుగు మార్గములు ఎంత శ్రేష్టమో, అంత భ్రాంతి మార్గములైయున్నవి.

కర్మ భ్రాంతి - భక్తి భ్రాంతి - జ్ఞాన భ్రాంతి యోగ భ్రాంతి మరియు బ్రహ్మవే నేనను అభిమానమును భ్రాంతియే యివియన్నియు పుణ్య పాపఫలములనే కల్గించి జన్మకు హేతువగుచున్నవి.

అద్వైత సాంప్రదాయ నిర్ణయ ప్రకారము నదీ నదములన్నియు సముద్రములో ఐక్యము పొంది తిరిగి ఎటుల రాజాలవో - అటులనే బ్రహ్మైక్య మునొందినవారు తిరిపుట్టరని చెప్పినది కాని యిది సరికాదు బ్రహ్మమునుండియే సృష్టియున్నపుడు, బ్రహ్మమునందు తిరో భావము చెందిన సృష్టి.

ఆవిర్భావము చెందుచున్నది బ్రహ్మమనగా మాయా శబళిత బ్రహ్మము). కాన స్వరూప నాశనముమొందుట లేదు. కనుక కర్మ - భక్తి - జ్ఞాన - యోగ - మంత్ర - లయ హఠ - సాంఖ్య - తారక - అమనస్కములు గాని మహావాక్యా విచారణ యోగపద్ధతుల ద్వారా. జన్మ రహితము సాధించజాలము ఎందుకనగా జన్మ కారణమును తొలిగించిన గాని జన్మరహితము సిద్ధించనేరదు. ఎవని సంకల్పముచేత యీ సమస్త బ్రహ్మాండము. నిర్మాణమయ్యెనో.

ఆసంకల్పపురుషుడు. మిగిలియుండుటచే మరలా సంకల్పించుచునే యుండును. పైన తెల్పినపద్ధతుల ద్వారా అధిష్టాన అఖండ చేతన పరమాత్మను. నిల్పి ఉపాసించుట చేత అఖండ పరమాత్మలో కలిసి మరలసృష్టికాలమున పుట్టు చున్నాడు.

రాకడ పోకడ లేక సర్వకాలములయందు ఒక్కతీరుగయుండి సంకల్పరహితస్తితియైన పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలునందు మాత్రమే సర్వ సంకల్పములు సమసిపోయి జన్మరహిత్తి చేకూరును. అఖండ అధిష్టాన చేతన బ్రహ్మము యొక్కస్తాన స్వరూప స్వభావములను పూర్ణ బోధ సిద్దాంత ఆరూడత పొందిన పూర్ణ గురువు ద్వారా తెలియవలెను. ఆపిమ్మట సాధన పరుడైనసాధకుడు.

పైన తెల్పిన సాధలన్నియు సాధించి సాధనచే బొందిన సంకల్పరూప మాయా బ్రహ్మమును (యెరుక) విడచి ఆగామిరహిత విధానమునంధు. శేష జీవితమున కర్తృత్వ రహిత కార్మా చరణ ద్వార తనను తనువును విడచిననాడే వేయించిన విత్తనము మొలకెత్తి లేనట్లు నిర్భయ నిర్వాణ పరిపూర్ణ పరబయలై - భ్రాంతి రహితము కాగలదు.

చతుర్విధ జీవ అవస్థల నిర్ణయం

ప్ర. చతుర్విధ అవస్తలు యనగానేమి?

జ. **(1) జాగ్రతావస్తు (2) స్వప్నావస్త (3) సుషుప్త్యావస్త (4) తుర్యావస్త:**

జాగ్రత్తావస్తయొక్క వివరము : జీవుడు అదిదేవతల యొక్క ప్రేరేపణచే అంతరేంద్రియ రూపుడై శరీరమందుండే ప్రాణేంద్రియములతో కూడుకొని జ్ఞానేంద్రియములద్వారా విషయములనెరిగి కర్మేంద్రియముల ద్వారా సకల కర్మలాచరించుచున్నాడు.

యీ మొత్తము కలిసి జరుపునట్టు వ్యవహారమునకు జాగ్రతావస్తయని చెప్పబడును. యీ అవస్తాభిమానియగు ప్రత్యగాత్మ విశ్వుడని వ్యవహరించ బడుచున్నాడు. అతనికి చిదాబాసుడనియు పేరు కలదు యీ అవస్త కర్మనిర్మితమై - స్థూల పద్దతితో పిండాండ లక్షణ మగుచున్నది. దీనికి స్తానము (తికూటము).

చతుర్విధ శారీరక అవస్థల నిర్ణయం

(1) **బాల్యము (2) యవ్వనము (3) కౌమారము (4) వార్ధక్యము** యీనాలుగు శారీరక అవస్తలు జీవుడు అనుభవించుతూ, దేహమును విడచును. అదే మరణ నొందును తదుపరి కర్మ ననుభవించుటకై జన్మము నేత్తుచుండును యా విధముగా జీవుడు శారీరక - మానసిక - అవస్తలు జీవుడు బొందుచుండును . కావున జాగారుకులై ఉండవలెను.

చతుర్విధ మానవ జాతుల వర్ణముల నిర్ణయం

ప్ర. చతుర్విధ వర్ణములనగానెవరు ?

జ. (1) బ్రాహ్మణులు (2) క్షత్రియులు (3) వైశ్యులు (4) శూద్రులు అను వారు

(1) బ్రాహ్మణులు కర్మ:- వీరు యజ్ఞముచేయుట, వేదములు చదువుట చదివించుట, దానము యిచ్చుట పుచ్చుకొనుట.

(2) క్షత్రియులుకర్మ :- యజ్ఞముచేయుట, వేదములు చదువుట, దానములు చేయుట, ప్రజలను పాలించుట, శతృదేశమునుండి - దేశమును కాపాడుట.

(3) వైశ్యులు కర్మ :- యజ్ఞము చేయుట, వేదములు చదువుట, దానము చేయుట, పంటలు పండించుట, గోరక్షణ వ్యాపారము చేయుట.

(4) శూద్రులు :- పైమూడు వర్ణములకు చెందనివాడు కళాకారుడు సేవ చేయువాడు.

చతుర్విధ సంబంధాల నిర్ణయం

ప్ర. చతుర్విధ బంధనములనగానెవ్వి?

జ. (1) ప్రాణీద్వారా బంధనము (2) ఉపస్తద్వారబంధనము (3) ఉదర ద్వారబంధనము (4) వాణీ ద్వార బంధనము.

(1) పాణీబంధనమనగా :- ఎంత బంగారమును - ముందర బెట్టినను ముట్టకుండుట (దొంగిలించకుండుట)

(2) ఉపస్తద్వార బందనమనగా :- ఎట్టి అందమైన స్త్రీని చూచినప్పటికిని కోరిక లేనివాడై నిజభార్యావ్రతుడైయుండుట.

(3) ఉదర ద్వార బంధనమనగా :- యితరులను యాచింపక అక్రమ అన్యాయార్జితముగాక తనకు లభించిన దానిని ఏ భుజించుట.

(4) వాణి ద్వార బంధనమనగా :- అసత్య అబద్ధ కఠిన పల్కులచే యితరుల మనస్సు నొప్పించకుండుట.

చతుర్విధ భక్తుల నిర్ణయము

ప్ర. చతుర్విధ భక్తులనగానెవరు ?

జ. (1) ఆర్తుడు (2) అర్థార్థి (3) జిజ్ఞాసువు (4) జ్ఞాని యీనలుగురు భక్తులు.

(1) ఆర్తభక్తి ఎటువంటిది అనగా :- ఆర్తుడనగా దుఃఖాక్రాంతమగు చిత్తము కలవాడు ఆర్తియని భాధ కష్టములో నున్నపుడు మాత్రమే భగవంతుని ధ్యానించుచు తనని వారణకై మ్రొక్కులు, మ్రొక్కుట, ఆ మ్రొక్కులు ఫలించునపుడు సంతోషపడటము లేక, దుఃఖము కల్గియుండుట యివి యన్ని ఆర్తభక్తి లోనికి వచ్చును ఆపద మ్రొక్కులు సంపద అన్నీ ఆర్త భక్తిలోనికి వచ్చును. ఆపధ మ్రొక్కులు సంపద మరుపులు అన్ని సామ్యముగా కష్టములు గట్టేక్కుటతో డనే ఆ భక్తి నశించును వీరుతమో గుణసంపన్నులు.

(2) అర్థార్థి భక్తి ఎటువంటిదనగా :- ఒకానొక అర్థమును లేక వస్తువును లేక శిద్ధులను ధన కనక వస్తువాహనాది వస్తువులను ప్రాప్తింప చేసుకొనుటకై చేయువు పాసనాధికమంతము యీతరగతి భక్తిలోనికి వచ్చును ఆకోరిన కోరికలు తీరుటతోడనే ఈ భక్తి అంతరించును, లేదా వేరే కోరిక సంసిద్దికి దారి తీయుచుండును. "వీరురజోగుణ సంపన్నులు".

(3) జిజ్ఞానభక్తి ఎటువంటి దనగా :- దేవుడనే వాడు ఒకడున్నాడని ఆదేవుని ఏదో అవతార రూపముగా పోల్చుకొని దేవుని ధ్యానించేవాడు జిజ్ఞాసువు యిట్టి దైవాభి జ్ఞానాభిలాషయే కాని ఇతనికి ముముక్షత్వము లేదు జ్ఞాన మార్జించుటకు మాత్రమే శాస్త్రమునందును గురువు నందును భక్తినిలుపును కాని ఆచరణ మేమియు యుండదు, భగవంతుని గూర్చి చక్కని ఉపన్యాసములు మాత్ర మీయ గలడు, కనుక ధనకీర్తి ప్రతిష్టలకే ఆతని జ్ఞానము ఉపయోగపడును,

గాని జన్మరహిత విధానమునకు ఏ మాత్రము వీసమంత ఉపయోగపడదు, ఇతడు బోధకుడు కాగలడు సాధకుడు కాజాలడు, బాధ గురువుగా మాత్రమే యుండి - శిష్యవిత్తాపహరుడై - బహ్మజ్ఞానాను ష్టాన పరుడు కాజాలడు ఈ జిజ్ఞాసభక్తి - తనకు గాని - యితరులకు గాని ఉపయోగపడదు.

వీరు సత్వగుణ సంపన్నులు.

(4) జ్ఞాని భక్తి ఎటువంటిదనగా : పైన తెల్పిన జిజ్ఞాసువు వంటి వాచా భక్తితో తృప్తి పడక లక్ష్యార్థమైన గురూపదిష్ట మార్గమునందు కృషి చేసి గుకృపచే లేక దైవ కృపచే అనుభవ జ్ఞానము వలన ఆత్మానాత్మల విచారణ చేసి ప్రత్యక్షముగా బ్రహ్మమే నేను నేనే బ్రహ్మము అను ధృడ సంకల్పము గల్గి ధ్యానించడమే జ్ఞాని యొక్క భక్తి, పైనలుగురు భక్తుల లోకెల్ల ప్రత్యక్ష పూర్ణమైన అధిష్టాన అఖండ అనంత బ్రహ్మమునెరుగుట చేత బ్రహ్మమే తానయియుండును. కనుక అతనే శ్రేష్టుడు.

- వీరు విశుద్ధ సత్వగుణ సంపన్నులు:-

ఆర్త భక్తివలన :- ద్రౌపది- ప్రహ్లాద సక్కుబాయి మొ॥

అర్థార్థి భక్తివలన : ధృవుడు అర్జునుడు మొదలగునారు జజ్ఞాసు భక్తి వలన ఉద్ధవుడు రాధ మొ॥ జ్ఞాన భక్తివలన జనక, శుక, శౌనక సనకసనాది మహామహులు మొ॥.

అనుబంధ చతుష్టయ నిర్ణయం

ప్ర. అనుబంద చతుష్టయములనగానేవి ?

జ. (1) విషయము (2) సంబందము (3) అధికారి (4) ప్రయోజనము.

(1) విషయమనగా :- సర్వశ్రేష్టమయినది జన్మరహిత మొనర్చునది, పరిపూర్ణ స్తితి కలుగునది. అయిన బ్రహ్మవిధ్యయే విషయముగానుండవలెను.

(2) సంబందమనగా :- జన్మరహిత మొనర్చి అచల పరిపూర్ణ స్తితి కల్గింపచేయును గనుగ సంబందముగా నుండవలెను.

(3) అధికారియనగా : ప్రాపంచిక విషయాదుల వెంటపడి వెంపర్లాడె బిక్షవాని వలెగాన దేహాధి దృశ్య ప్రపంచము అనిత్యమని ఆత్మయొక్కటియే సత్యమని - సాధన చతుష్టయ సంపత్తి గలవాడై అచల పరిపూర్ణ పరబాహ్య నిశ్చయమును పూర్ణగురువు ద్వారా తెలుసుకో నిశ్చయము గల రాజై యుండువలెననూ.

(4) ప్రయోజనము :- సర్వ ప్రపంచమునకు ప్రయోజనమును యితరులు కూడా దీని పొందు కొరకై ఆచరించు బుద్ధి గలవాడు అయి అనేక జన్మల నుండి అంటి వచ్చుచున్న జన్మబంధము వీడిపోవుటయే ప్రయోజనము.

చతుర్విధ ఆహారముల నిర్ణయం

ప్ర. చతుర్విధ ఆహారములనగా నేవి?

జ. (1) భక్ష్యము (2) భోజ్యము (3) లేహ్యము (4) చోష్యము.

(1) భక్ష్యమనగా :- దంతములచే కొరికితినబడు కఠిన పదార్థములు. పిండ వంటలు కూరగాయలు మొ॥.

(2) భోజ్యమనగా :- నాలుకచే చప్పరించి మ్రింగబడు మెత్తటి వస్తువులు పండ్లు 'అన్నము మొ॥ పటిక బెల్లం, పిప్పరమెంట్లు మొ॥.

(3) లేహ్యమనగా :- నాలుకచే రుచి చూడ బడు పచ్చళ్ళు మొ॥

(4) చోష్యమనగా :- నోటిచే జుర్రబడునవి పాయసము చారు మజ్జిగ మొ॥.

యీనాలుగు విధములైన ఆహారములు మనుష్యులనే ఆహారములలో వున్నవి. యీ ఆహార పదార్థములు మనకు ఆరు రకాలైన రసాలను సృష్టిచేస్తున్నవి. అవియే షడ్ రుచులు అంటారు.

చతుర్విధ కర్మల నిర్ణయం

ప్ర. చతుర్విధ కర్మలు అనగానేమి?

జ. (1) నిత్యకర్మ (2) నైమిత్తిక కర్మ (3) కామ్య కర్మ (4) నిషిద్ద కర్మ.

(1) నిత్య నైమిత్తిక కర్మలు :- లౌకిక విధుల ననుసరించి ప్రతిఫలపేక్ష రహితుడై ఆత్మార్పణబుద్ధితో సర్వము ఆ పరమాత్మ స్వరూపమేనని త్రికరణ శుద్ధితో భక్తి భావముతో, సత్కర్మలనే చేయుచు, ప్రతికూల కర్మలచేయక జ్ఞానాసక్తుడైయుండుట.

(2) కామ్యకర్మయనగా :- యివి జన్మ బంధములో బడ తోయును అనగా ప్రతి ఫలమునాసించి సాలోక్య - సారూప్య - సామీప్య - సాయుజ్య విదేహ కైవల్యము లనే లోకములను పొందవలెననే ఇచ్ఛకల్గి పుణ్యము అయిపోయిన వెంటనే మరలాజన్మకు వచ్చును.

(3) నిషిద్ధమనగా :- వేదము నిషేధించిన కర్మలనాచరించుట మధు మాంస దొంగతనము వ్యభిచార అబద్ధములాడుట మొదలగునవి.

(1) నిత్యకర్మ : 2) నైమిత్తికర్మ కాలమును తప్పక సంచరించుట రాగద్వేషములు పూర్తిగా తొలగించుకొని అభిప్రాయ బేధమునందు సహనము కల్గి యుండవలెను, సోమరితనము పనికిరాదు దైవార్చనాదులయందు అభిమానపడరాదు నిరాడంబరముగా యుండవలెను.

రోజు పెద్దల యొక్క సమక్షమున ఆత్మానాత్మా విచారణ ద్వారా ఆత్మయొక్క స్థితిగతులను తెలుసుకొని స్థితి గల్గియుండవలెను ప్రతి పౌర్ణమికి గురుపూజ తప్పక చేసుకోవలెను - మనస్సు వలదన్న దానిని చేయకుండ కావాలన్న దాన్ని విచారించి చేయవలెను, అది ధర్మ బద్ధమై యుండవలెను.

దేహపోషణ, సంసార పోషణకొరకు వ్యాపార వ్యవహారములుకూడా ధర్మముక్తముగా యుండవలెను, యెరుక భ్రాంతిని రహిత మొనర్చె, ఏ గ్రంధములనైనను చదువుము, స్నానము అనుష్టానము బ్రహ్మయజ్ఞ దేవాతా అతిదిపూజ జపధ్యాన్నములు ప్రతి నిత్యముచేయవలెను.

(3) కామ్యకర్మ :- ఫలాపేక్ష సహితుడై యీలోకసంబంధములైన ధనకనక వస్తు వాహన ఉద్యోగ, గృహ ఆరామ క్షేత్ర పత్ని, పుత్రయశస్సానాదులు.

కోరి అవి సంప్రాప్తించుటకు చేయు దానయజ్ఞ జప-తప - వ్రతాదుల మొదలగునవి, మరియు పరలోక సంబందవిషయ సుఖములకొరకై బ్రహ్మానంద సుఖప్రాప్తి దాయకంబులగు రంభా సంభోగ సాలోక్య సామీప్య - సారూప్య సాయుజ్య మరియూ స్వర్గ, వైకుంట కైలాసాదుల పదవుల యందు ఆశగల్గి చేయు కర్మలను కామ్యకర్మలందురు.

(4) నిషిద్ధ కర్మ :- వేదనిషేధములగు కర్మల నాచరించుట కాలాను గుణముగా, ఆయా కాలములందు ఆయా పెద్దలు మహాత్ములు ఏయేకర్మలు చేయరాదని శాసింతురో అట్టి కర్మను నిషిద్ధ కర్మయందురు అట్టి కర్మనాచరించువారు, దుర్మార్గులుగను రాక్షస తుల్యులుగను పాపులుగను సంఘ ద్రోహులగును, దేశ ద్రోహులగును, పరిగణింపబడుదురు. ఉ:- సురాపానము, మాంసాహారము, దొంగతనము, నరవధ, అసత్య ప్రలాపము వ్యభిచారము, మొదలగు నిషిద్ధ కర్మల నొనరించువారు పాపులగుదురనియు యీజన్మ యందు బహుక్లేశసభరితులై నీచులుగా సంఘముచేచూడబడి అగౌరవ పాత్రులై జన్మాంతరమందు అనేక నీచ జన్మములెత్తి ఘోరదుఖః నరకములననుభవించుచు చివరకు. జన్మరాహిత్య విధానమునకు దూరమై పోవుదురు.

షడ్ భావ పదార్థ నిర్ణయము

ప్ర. షడ్ అభావములు అనగానేవి?

జ. (1) ప్రాగ్ భావము (2) ప్రత్యగ్భావము (3) అత్యంతాభావము
(4) అన్యోన్యాభావము (5) వ్యాహృదా భావము (6) ప్రాహృదాభావము.

(1) ప్రాగ్ భావము :- పూర్వమును అది లేదనుట **ఉదా :-** కుండ తయారగుటకు ముందు కుండ లేదనుట అనగా యిపుడు గాని యికముందుగాని వుంటుంది. వున్నది అని చెప్పినట్లే.

(2) ప్రత్యగ్ భావము :- పూర్వమునందుండి యిపుడు మాత్రమే లేకపోవుట యెరుక యిపుడు మాత్రమే గాక త్రికాలముల యందు లేదు.

(3) అత్యంతా భావము :- యెరుకను పరమసత్యత్వములేక పోయినా వ్యవహారిక సత్యత్వ మున్నది, వున్నానని తోచబడుతూనే వున్నది.

(4) అన్యోన్యాభావము :- ఆకాశము సర్వత్రావ్యాపకము గాన దాని గుణమైన శబ్దమున్ను అంతటా యున్ననూ ఒక చేతితో మరొక దానిని కొట్టెననే శబ్దము కలుగుచున్నది. ఏ చేతిలోను శబ్దము కానరాదు - యిదే అన్యోన్యాభావమునకు దృష్టాంతము యెరుకయిట్టి అభావము కాదు.

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

(5) వ్యాహృదా భావము :- సూర్యోదయానంతరము ఎవరి కర్మలు వారు చేసుకొనుచున్నారు. మీమీ కర్మలు చేసుకొండని సూర్యుడెవరికి చెప్పలేదు అయినను అతడున్నపుడే సర్వకర్మలు జరుగుచున్నవి. కనుక అవి సూర్యుని వలన జరుగుతున్నవిగా భావించవచ్చును.

క్షణ మాత్రమే యుండి అపుడే పోయి. మళ్ళీ వచ్చునది వ్యాహృదా భావము మెరుపువలె జలబుద్బు మువలె క్షణికమైనది - ఎరుక అట్టిది కాదు స్వయంచు: యింద్రియగోచరముగానిది కనుక వ్యాహృదా భావము కాదు.

(6) ప్రాహృదా భావము :- వాయువు వలె రూపములేనప్పటికిని కార్యత్వేనా తోచబడేది. ప్రాహృదా భావము యెరుక అట్టిది కాదు కార్య కారణములు చెప్పరానిది తనకు తానే కారణం తనకు తానే కార్యం - కనుక ప్రాహృదాబావముకాదు.

షడంగముల నిర్ణయము

ప్ర. షడంగములనగానేవి?

జ. (1) ఆసనము (2) ప్రాణనిరోధము (3) ప్రత్యాహారము 4) ధారణము (5) ధ్యానము (6) సమాధి - అనునవి షడంగములనబడును - యివిగాక షడ్విధవేదాంగములు కూడావున్నవి.

అరిషడ్ వర్గముల నిర్ణయము

ప్ర. అరిషడ్, వర్గములనగా నేవి?

జ. (1) కామము (2) క్రోధము (3) లోభము (4) మోహము (5) మదము (6) మాత్సర్యము.

(1) కామమనగా :- గృహారామ క్షేత్ర ధన కనక, వస్తువులను సంపాదించవలెననెడి చిత్త వృత్తియే యిది మనస్సు యొక్క సంకల్పము చేత పుట్టుచున్నది. అంతయు నాకే కావలెనను కోరికయే కామము యీకామమును పరమాత్మ సన్నిదియందు నిరంతరము స్తోత్రము చేయుటచే యిది నశించును (యిది నరకాసురుని ప్రేరేపించెను).

(2) క్రోధమనగా :-కోరికచేత తాను సంపాదించిన వస్తువులకు ఎవడు హాని కల్గించునో వాటిని రక్షించుకొనుటకై కల్గు అవేశమే క్రోధము : (యిది బకాసురుని ప్రేరేపించెను).

(3) లోభమనగా :- కోరికచే సంపాదించిన ధన కనక వస్తువాహనములను సత్కార్యములకొరకై సద్వినియోగము చేయక యుండుచిత్తవృత్తియే లోభము.(యిది దుర్యోధనుని ప్రేరేపించెను)

(4) మోహమనగా :- తాను సంపాదించిన వస్తువులయందు చిక్కుకొని ఆనందపడుచు కృత్యాకృత్యములనెరుంగకయుండు చిత్తవృత్తి యిది అజ్ఞానమునలన పుట్టును.(యిది ధశరధుని ప్రేరేపించెను)

(5) మదమనగా :- సకల సంపదులు నాకే వున్నవని నేనేమిచేసినను చెల్లుతుందను చిత్తవృత్తి. (యిది కార్త విర్వార్జునిని ప్రేరేపించెను.

(6) మాత్సర్యమనగా :- ఒకడు తనకంటే అదికుడై యుండెనేని హాని ఉన్నతమును చూచి సహించలేక చిత్త వృత్తి.

(యిది శిశుపాలదంత వక్తులను ప్రేరేపించెను.)

శ్లో॥ కామక్రోదశ్చ - లోభశ్చ - దేహోతిష్టంతితస్కరా

జ్ఞాన రత్నాప హరాయ తస్మాత్ జాగ్రతః జాగ్రతః

అని వున్నది. కామ క్రోధమొలనే దొంగలు జీవుని యొక్క హృదయమునందు తిష్టవేసికొని తనలోయున్న జ్ఞానరత్నమున దొంగిలించుటకై వేచియున్నారు.

కావున సంత్సాంగత్యమున - ఆద్యాత్మి విచారణ యందుండి. ఎల్లప్పుడు బ్రహ్మమే నేను, నేను బ్రహ్మము, అను శబ్దము చేత జాగ్రత్తగాయుండవలెను. లేకపోతే తనలో యున్న జ్ఞాన రత్నము అపహరణకు గురియై పతనమై పోదురు. కాన జ్ఞాన మెలుకవనొంది. జాగ్రత్తపరులైయుండగలరు.

షడ్భావ వికార నిర్ణయం

ప్ర. షడ్ భావవికారములనగానేమి?

జ. (1) **ఆస్తితే**	అనగా	పుట్టుట
(2) **జాయతే**	అనగా	పెరుగుట
(3) **వర్ధతే**	అనగా	బలయుట
(4) **పరిణయతే**	అనగా	చిక్కుట
(5) **ఆపక్షియ్యతే**	అనగా	ముదియుట
(6) **వినశ్యతే**	అనగా	మరణము

ఇవి నామ రూపములతో కూడిన దేహలక్షణములు జీవుడు తాను దేహమనుకున్నపుడు పైనచెప్పిన షడ్ భావ వికారములు ఆతనిని బాదించును. దేహమునకు సాక్షియైయున్న ఆత్మకు నామరూపములు లేవు.

గాన ఆత్మను యివి బాదించలేవు - జీవుడు దేహబావమును. వీడి ఆత్మయే నేను, నేనే ఆత్మ అను నిర్ణయములో యుండినట్లైతే యిట్టి వికారములు లేవు.

షడ్ ఉర్మ్మల నిర్ణయం

ప్ర. షడూర్మ్మలనగానేవి?

జ. **(1) ఆకలి (2) దప్పిక యివి ప్రాణ ధర్మములు (3) శోకము (4) మోహము యివి మనోధర్మములు (5) జననము (6) మరణము** యివి. దేహధర్మములు యీ. ఆరును షడూర్మలనబడును.

యివి మనో వాక కాయములననుసరించుకొని - పరమాత్మను తెలుసుకోనీయకుండా - (చింతపండు బొప్పికప్పియునట్లుగా) ఆత్మను కప్పి అధోముఖముగా పడవేయుచున్నవి. వీటిని నుండి విడివడవలెనంటే, దేహ బావమును వీడి ఆత్మ భావమును. ఆత్మ భావమును కూడా దాటి, కేవలాత్మ నిర్ణయమైన పరిపూర్ణ పరబాహ్యము నందు మాత్రమే యివి నశించిపోయి జన్మరహితస్తితి కల్గును.

షడ్విధవేగ నిర్ణయము

ప్ర. షడ్ విధ వేగ నిరోధమనగానేమి?

జ. శ్లో॥ వాచా వేగ మనసః । క్రోధ వేగం । జింహ్వా వేగ । ముదరోపస్థ వేగ ఏతాన్ । వేగాన్ । యోవిషయే త ధీర। సర్వామపియాం । పృధివీం । సశిష్యాత్ ॥

(1) వాక్కువేగము (2) మనోవేగము (3) క్రోధ వేగము (4) నాలుక వేగము (5) ఉదర వేగము (6) జననేంద్రియ వేగము.

ఈ అరువేగములను అరికట్టు గల్గువాడు సమస్త ప్రపంచమును శాసింపగల్గును. వాటిని ఎట్లు నిరోధించవలెననగా.

(1) వాక్కువేగనిరోధము :- కఠిన వాక్యములు కపట వాక్యములు వదరుబోతు తనము, వ్యర్ధ ప్రసంగములు మాని, అవసరమయినపుడు మాత్రమే మాట్లాడుట, అతిగా మాట్లాడకుండుట, మాట్లాడే మాట కూడ మితముగాను, మృదువుగాను, పరులను నొప్పించక, ఉద్వేగము కలుగుకుండులాగున ఉండుట. వీటి వలన వాక్కును నిరోధించవచ్చును.

(2) మనోవేగనిరోధము :- (మనసంయమము) మనస్సు నందు ఏవిధమైన దుష్ట సంకల్పములు లేక దేహాది దృశ్యప్రపంచవిషయములపై మనస్సును పరుగిడనీయక ప్రాణాయామనిర్ణయమున - ప్రణవ మంత్ర నిర్ణయము చేత ఊర్ధ్వముగా యున్న పరమాత్మ వైపు నడిపించి అందేస్థిర పరచుట - మనోవేగనిరోధము.

(3) క్రోధ వేగనిరోధము :- ఎట్టి పరిస్థితులలోను కోపము రానీయకుండుట కోపమునకు కారణమైన వస్తుపదార్థములయందు నిరసన గల్గియుండి - సర్వము పరమాత్మయేనను నిశ్చయము గల్గియుండినచో క్రోధము నిరోధింపబడును.

(4) నాలుక వేగనిరోధము :- జింహ్వా చాపల్యము వలన పెక్కురుచుల కొరక - (యాదృచ్చాలాభసంతుంష్టి) దొరకిన దానితో తృప్తిపడుట - నాలుక వేగనిరోధము.

(5) ఉదర వేగనిరోధము :- ఎక్కువగా తినవలెనను అపేక్షలేక, ఆకలి తీర్చుకొనుటకు మాత్రమే స్వల్పాహారము భుజించుచు, తన స్తితిలో తానుండుట ఎలాగంటే. బ్రతుకుట కొరకు తినవలెనుగాని, తినుట కొరకు బ్రతుక కూడదు, యిలాగు ఉదర వేగనిరోధము.

(6) జననేంద్రియ వేగ, నిరోధము :- వివేకముచే దేహమోహవికారములనిగ్రహించి నేననుభవించు యీ కామసుఖము, క్షణికమైనదని తుచ్చమైనదని హేయమైనదని భావించి, దాని రోతను మనస్సుకు తెలయజేసి నిరోదించుట. జననేంద్రియ నిరోధము.

యీవిధముగా షడ్ విధ వేగనిరోధములను ఆధ్యాత్మికా బ్రహ్మ విద్యాను పాసించదలచిన వారు, పై వాటి వలన ముప్పు కలుగును, కాన వాటిని నిగ్రహింప గల్గువాడు. మహత్తర అద్యాత్మిక శక్తి సంపన్నుడై - మహిమాన్వితుడుగా మానవశిరోమణియై విరాజల్లును.

యీశ్వరుని యొక్క షడ్గుణై శ్వర్యములు

ప్ర.యీశ్వరుని యొక్క షడ్గుణైశ్వరములేవి ?

జ. (1) **నర్వ కర్తృత్వము :-** సర్వానికధిష్టానమై చేయుపని.

(2) **నర్వభోక్తృత్వము :-** సర్వమునందుండి అనుభవించుట.

(3) **నర్వ పాలకత్వము :-** సర్వమును పోషించుట.

(4) **నర్వ నియంతృత్వము :-** సర్వమునకు ఆయనయే ఆధారము.

(5) **నర్వ నంహార కత్వము :-** దుష్టసంహారము చేయగల్గుట.

(6) **నర్వేశ్వరత్వము :-** సర్వాధికారము కల్గియుండుట.

మానవుడెంతటి మహత్తులను సాధించినప్పటికిని యీశ్వరునితో పోటీ చేయలేడు కాన మానవుడు స్వల్పశక్తులు సాధించి తానే సర్వానికి కర్తననుట అపచారము.

-: జీవుని యొక్క షట్ గుణైశ్వర్య నిర్ణయము :-

ప్ర. **జీవుని యొక్క ఐశ్వర్యములేవి?**

జ. (1) క్షేమ (2) స్థైర్య (3) విజయ (4) ఆయుష (5) ఆరోగ్యము (6) ఐశ్వర్యము. యీ ఆరున్ను జీవునికి కల్గినేని అతడాసించదగినది మరేమియు యుండదు.

-: షట్ కోశముల నిర్ణయము :-

ప్ర. **షట్ కోశములనగానేమి?**

జ. (1) చర్మము. (2) రక్తము (3) మాంసము (4) ఎముకలు (5) గుజ్జు (6) నరములు వీటిని షట్ కోశములనబడును.

-: షట్ శాస్త్రముల నిర్ణయము :-

వీటిని షడంగములు అని కూడా అందురు

ప్ర. **షట్ శాస్త్రములనగానేవి ?**

వీటిని అపరవిద్యలు అందుకు జ్ఞాన సంబంధమైన విపరవిద్య అందురు.

జ. (1) తర్కము (2) వ్యాకరణం (3) ధర్మశాస్త్రం (4) మీమాంస (5) వైద్యశాస్త్రం (6) జ్యోతిషం వీటిని షట్ శాస్త్రములందురు.

-: షణ్మతముల నిర్ణయము :-

ప్ర. **షణ్మతములనగానేవి?**

జ. (1) వైష్ణవము (2) శైవము (3) శాక్తేయము (4) గాణాపత్యము (5) సౌరము (6) కాపాలము. వీటిని షణ్మతములందురు.

-: షడ్, విధవేదాంగ, నిర్ణయము :-

ప్ర. **షడ్ విధ వేదాంగ నిర్ణయమేమి ?**

జ. (1) ఆగమములు (2) వ్యాకరణము (3) చందము (4) నిరుక్తము (5) జోతిషము (6) కల్పము. వీటిని షడ్ విధవేదాంగములందురు.

-: షడ్ విధసమాదుల, నిర్ణయము :-

ప్ర. **షడ్ విధసమాదులనగానేమి?**

జ. (1) **బాహ్య దృశ్యాను విద్ధ** : సవికల్పసమాధి

(2) బాహ్య శబ్దాను విద్ధ : సవికల్ప సమాధి

(3) బాహ్య నిర్వికల్ప సమాధి

(4) అంతర్ ద్వాద్యాశువిద్ధ సవికల్ప సమాధి

(5) అంతర్ శబ్దాను విద్ధ సవికల్పం సమాధి

(6) అంతర నిర్వికల్ప - సమాధి

షట్ విధ శిష్య నిర్ణయము

ప్ర. **షడ్ విధశిష్యులు అనగా నెవరు?**

జ. (1) చర్మపాక శిష్యుడు (2) శిలాపాక శిష్యుడు (3) శశినపాకశిష్యుడు (4) దారుపాక శిష్యుడు (5) మహిష పాకశిష్యుడు (6) మేషపాకశిష్యుడు

1) **చర్మపాకశిష్యుడు** :- చర్మమునకు సూది గ్రుచ్చినంతసేపు బెజ్జముండు అది తీయగానే లేకుండా పోవును, అదేరీతిగా శిష్యునకు గురువు బోధ చేయగా చేసినంతసేపు తెలిసినట్లుగా యుండును, తరువాత ఎంత మాత్రము తెలియని వాడుగా యుండేవాడు.

2) **శిలాపాక శిష్యుడు** :- రాతిని శిల్పాచార్యుడు ఎంత వరకు చెక్కునో అది అంతవరకే ఆగియుండును, అలాగే గురువు చెప్పిన బోధను విన్నంత వరకే వినియుండును, పెంపుచేసుకోలేడు.

3) **శశిన పాకశిష్యుడు** :- గురువు చెప్పిన జ్ఞానమును మొదట వినినను తరువాత అపార్ధము చేసుకొనును, తాను వినడు యితరులను విననీయడు ఉభయ భ్రష్టుడు.

4) **దారుపాక శిష్యుడు** :- బారుగ యున్న కొయ్యను వడ్రంగి నాలుగు చోట్ల గాట్లుపెట్టి దాని పైభాగమున బాడిసతో ఒక దెబ్బ కొట్టిన బారుగాయున్న నాలుగుగాట్లు భాగమంతయు పేడు వచ్చును అలాగే గురువు చెప్పినది విని తన స్వంత ప్రజ్ఞచే విద్యను పెంచుకొనును.

5) **మహిషపాక శిష్యుడు :-** దున్నపోతు మడుగు యందు నీళ్ళు త్రాగి ఆ మడుగులోనే దిగి బురదచేయును, ఆకారణమున, ఆ నీటిని తాను త్రాగుటకు కాని, యితరులు త్రాగుటకు కాని ఉపయోగపడవు. అలాగే యీభావము కల్గిన శిష్యుడు, తానుబోధనువిని మరల దానిని ఆచరించడు. ఇతరులను అనుసరించనీయడు.

6. **మేషపాక శిష్యుడు :-** మేకమడుగు యందున నీరు, చెడకుండా కాళ్ళతో వంగి త్రాగును. ఇతర జంతువులు త్రాగుటకు అవకాశమిచ్చును. యీ భావము కల్గినవాడు తాను బోధనువిని యితరులు వినుటకు అవకాశమిచ్చును.

షట్ విధ ధర్మపత్ని లక్షణములు

ప్ర. షడ్ విధధర్మపత్నితక్షణములు ఏవి?

జ. **శ్లో॥ కార్వేషుదాసి కరణేషమంత్రి.**

(1) కార్యచరణమునందు దాసి వలెను (2) ఆలోచనయందు మంత్రి వలె సలహా చెప్పుట (3) భర్తను సుఖము పెట్టుట యందు, భూమివోలె ఓర్పుకల్గి యుండుట (4) భోజనము పెట్టుటయందు తల్లి వలె నాదరించి పెట్టుట (5) భర్తను రంభ వలే ఆనంద పరచుట (6) రూపమునందు మంగళప్రదమైన వేషము ధరించి లక్ష్మీదేవి వలే నుండుట యీ ఆరులక్షణములున్న భార్యవలన, భర్తకు ధర్మ ప్రవర్తన ,న్యాయ పద్ధతిగా ద్రవ్యప్రాప్తి కలుగును యిట్టి నిర్ణయములు కల్గిన భార్య దొరకడం పురుషుని యొక్క పుణ్యఫలము.

షడ్ విధ నిషేధ ఆచారములు

ప్ర. షడ్ విధనిషేదాచారములు ఏవి?

జ. (1) కామ్యబుద్ధితోకర్మలాచరించుట (2) అకర్మణత్వము (3) చార్వకమతము (4) బౌతిక వాదము (5) శరీర క్లేశదాయకమగు డాంబిక తపస్సు (6) మిద్యాచారము యివి నిషేదాచారములు.

షట్ విదోపాదాన కారణము

ప్ర. షడ్ విదోపాధకారణములనగా నేవి?

జ. (1) విపర్తోపాదకారణము (2) సంవర్తో పాదకారణము
(3) అణూపాదానకారణము (4) సన్యస్తోపాదకారణము
(5) అణుపాదోపకారణము (6) అజాతో పాదకారణము

(1) **విపర్తోపాదాన కారణము :-** వృక్షములందు వృక్షములకన్యముగ బదనిక ఉత్పత్తియైన విధంగా (యెరుక) మాయ ఉత్పత్తి అయినది.

(2) **నంవర్తోపాదానకారణము :-** మొదలు లేకుండా తోచడమే, పాచితీగలాగా , అంతరతామరల రీతిగా, మొదలు లేకుండానే తోచుట.

(3) **అణూపాదానకారణము :-** అణుక, ధ్వణుక, (త్యణుక పరమాణువులు స్వతంత్రముగానే తోచి ఎట్లు లేకుండా పోవుచున్నవో,అట్లే యెరుక కూడా మూలము లేకుండానే పుట్టి మూలములేకుండానే ప్రవర్తించి, మూలము లేకుండా పోవుచున్నట్లు గుర్తించుట.

ప్ర. అణుద్వ్యణుక త్ర్యణకములనగానేమి?

జ. ఒకటి, రెండు, మూడు పరమాణువులు చేరిన వస్తువని గ్రహించవలెను.

(4). **నన్న్యస్తోపాదాన కారణము :-** అపుడే తోచి, అపుడే వృద్ధి బొంది, అప్పటికపుడే లేకపోవుట, ఇందుకు స్వప్నమే దృష్టాంతము. గజ, తురగ, నర, పశు పక్ష్యాదులు స్వప్నంలో అప్పటికప్పుడే తోచి, వృద్ధి బొంది మేలు కొనగా ఏమీా లేనట్లున్న ,మేఘమునందు నీలాది వర్ణములు అప్పటికప్పుడే కానవచ్చు అప్పుడే లేనట్లు.

(5). **అణుపాదోపాదాన కారణము :-** అది తప్ప రెండవది లేదు కనుక యింకో విధంగా ఉపాధిలేకుండా సర్వము తానే అయినదని భావము. ఇందుకు దృష్టాంతము! కనకము భూషణములైనట్లు, తంతువులు పటమైనట్లు ,సర్వము యెరుకే అయివున్నదన్నారు.

6. <u>అజాతోపాదాన కారణము :-</u> అసలు యెరుక పుట్టనే లేదనే వాదన ఎలాగననగా, దృష్టాంతము ఖపుష్పవత్ - వంద్యాపుత్రవత్, శశిశృంగవత్ (అనగా ఆకాశమునందు పుష్పము, గొడ్రాలికి బిడ్డ కుందేటికి కొమ్ము ,లేకపోయినను ఆ మాటలు మాత్రము వున్నట్లుగా) యెరుక అనే మాట మాత్రమే యున్నది గాని, వస్తువు లేదనుట. అంటే తెలిసేది తెలియబడేది రెండూకూడా ఏమీ లేవన్నమాట.

షట్ భ్రమల నిర్ణయం

ప్ర. షట్ భ్రమలనగానేవి ?

జ. (1) <u>కులము</u> (2) <u>గోత్రము</u> (3) <u>జాతి</u> (4) <u>వర్ణము</u> (5) <u>ఆశ్రమము</u> (6) <u>రూపము</u> యీ ఆరును షట్ భ్రమలనబడును. షట్ కోశ - షడ్ భ్రమ అంషడ్ వర్గ, షడ్ భావ, షడ్ ఊర్మ్మలు మొదలగు లక్షణములతో పరబ్రహ్మమగు ఆత్మ తనయందారోపించుకొని తాను జీవరూపుడయ్యెను - అట్టి జీవరూపము బొందిన జీవుడు ఆత్మను విచారణచేత వేరుచేయవలెను.

షట్ చక్ర నిర్ణయం

ప్ర. షట్ చక్రములనగానేవి ?

జ. (1) <u>ఆధార చక్రము</u> (2) <u>స్వాధిష్టచక్రము</u> (3) <u>మణి పూరక చక్రము</u> (4) <u>అనాహత చక్రము</u> (5) <u>విశుద్ధ చక్రము</u> (6) <u>అగ్నేయ చక్రము</u> (7) <u>సహస్రార చక్రము</u> - యీ సహస్రారచక్రముతో సప్త చక్రములందురు.

యింకా విశుద్ధ చక్రములో ఒకటి సహస్రార చక్రములో ఒకటి వీటికి 8 దళములు కలవు. యీ రెండు చక్రములు కలిపిన నవ చక్రములనబడును.

హంస నిర్ణయము

ఈదేహమనేడి దేవాలయములో దేహి రూపముగా యున్న జీవాత్మయే "హంస" అనే నామము కల్గియున్నది. యీ హంస అంటే ప్రాణము వెన్ను ముఖనానుకొని గుదస్తానము మొదలు, సహస్రారము వరకు నిత్యము సంచారము

చేయుచుండును. గుదస్తానమే, మూలాధారమని, శిరస్తానమే సహస్రారమని, తత్సంబందములే యీదేహములోని చక్రములు. మనము ముక్క రంధ్రముల ద్వారా, విడచు గాలియే "**శ్వాస**" లేక "**హంస**" అనబడును.

పీల్చి వదులుటయే - ఉచ్ఛ్వాస నిశ్వాసలందురు. దీనినే రేచక పూరకమని కూడా అందురు. యీదేహములో వెనుక వీపు వెన్నెముకకు ఆరు కేంద్రములు యున్నవి.

ఒక్కో కేంద్రము దగ్గర శ్వాస కొంత సమయము వరకు జరుగుచుండును. వీటినే సప్తకమలములందురు - యీ సప్తకమలములకు, శ్వాసకు, దగ్గరి సంబందమున్నది - యీ ప్రాణహంస నిమిషమునకు 15 సార్లు చొప్పున రోజుకు 24 గం॥కు 21600 సార్లు ప్రాణాయామము జరుగుచున్నది.

యీ ప్రాణాయామ పద్ధతిని సద్గురు ముఖతా,యిడా, పింగళ, సుషమ్న యనే త్రివిధనాడులద్వారా సహస్రారచక్రమునందున్న పరమాత్మను దర్శించి అందునిలుపుచు తిరుగుచుండుటయే, యోగమనబడును.

యిట్టి జీవహింస పరమాత్మల యొక్క, బ్రహ్మైక్య యోగ సంధానము పొందినవారే, పరమ హంసలన బడును. యిదిపరమరహస్యమైన, జీవ బ్రహ్మైక్య యోగసాధన రహస్యము కనుక గురువును చేరి గురుకృపకు పాత్రుడై, గురుముఖాతా సాధించనవారికి సర్వమును. సాధ్యమగును.

తారకా మంత్రయోగ నిర్ణయం

తారకమనగా తన యొక్క స్వరూపానుభవమును పొంది తానీ దేహేంద్రియములు కాననియు, దేహేంద్రియములకు విలక్షణముగా యున్న బ్రహ్మమే తాననియెరుంగవలెను." **బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మము**," అను ఐక్యాను సంధానము చేత జీవుడిని బ్రహ్మముగా మార్చి వేయగల శక్తి యీతారకా యోగమున మాత్రమే కలదు.

ఈతారకా మంత్రమును వాచక, ఉపాంసిక, మానసికముల ద్వారా, జపముచేయుట కంటే, తారకామంత్రమైన, "**సోహం**" అను మంత్రము మన

దేహములో నడచుచున్న ప్రాణ నిర్ణయ స్వరూపమై ఉన్నది. అందు దీనిని ప్రాణముతో జపించుట వలన, ప్రణవ మంత్రము అని కూడా అందురు.

శ్లో॥ "దేహోదేవాలయ ప్రోక్తో , జీవోదేవో సనాతన
త్యజేదజ్ఞాన నిర్మాల్యం - సోహం భావేన పూజయేత్"

ఈ దేహమనెడు దేవాలయంలో దేవుడున్నాడు. అట్టి దేవునికి యీ జీవుడు పూజారియైయున్నాడు. జీవుడు దేవుడు ఒకడే అయ్యినప్పటికిని తన స్వస్వరూప నిర్ణయము వొదలిపెట్టి దేహాత్మ భావముతో కూడియుండుట చేత జీవుడైనాడు. అట్టి భావమును గురుముఖతావిచారించి జీవ భావము. నడిపించితే, జీవుడే దేవుడగును. దీనిని సోహమంత్రముద్వారా పొందవచ్చును.

"**సో**"యనగాబ్రహ్మము "**హం**" యనగా నేనని నిర్ణయం. బ్రహ్మమే నేనను నిర్ణయ భావనను మన శరీరములోనడుచుచు నాల్గవస్తల యందు కూడా ఎల్లపుడు నడిచేటటువంటి ప్రాణమునందు సంకల్ప వికల్పములతోనున్న మనస్సును **సోహం** అనే భావ బీజాక్షర నిర్ణయమున జతజేర్చి అధోముఖముగా నడుచుచున్న యీ ప్రాణమును యిడా, - పింగళ , సుషుమ్నాయనే, బ్రహ్మరంధ్రము ద్వారా ఊర్ధ్వగామియై చరించవలెను. ఎందువలనంటే ఊర్ధ్వమున భృకుటి స్తానమునందు చైతన్య స్వరూపమైన ఆత్మ స్వరూపమున్నది.

అట్టి భృకుటిని కూడా దాటి సహస్రారమందున్న పరమాత్మతో చరించవలెను. యీ తారకాసూత్రమును, మంత్రమును, సంప్రదాయక సద్గురువు ద్వారానే తెలుసుకోవలెను. అట్లుగాకపోతే తెలియబడదు.

అట్లుగాక కొందరు గురువును చేరక యోగాక్లాసులని పెట్టి **యన్.యన్.వై.** అని **యం.యం.వై.** అని గురుసంప్రదాయకులు కాని వారు కొందరు గురువులుగా చెలామణి అవుతూ, ఉచితంగా యోగా నేర్పుతామని చెపుతూ, నేర్పుతున్నారు. కానీ వీరు చెప్పే యోగనిర్ణయము. పరమార్ధమునకు సంబందించినదికాదు.

"నిర్భయ నిర్వాణ పరమార్ధ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

వీరు లౌకిక సంబందమైన దేహారోగ్యము కొరకై కొన్ని ఆహార విహార నియమములు పెట్టి, అందరిని యోగులుగా మార్చుతన్నామని సంతోష పడుచున్నారు.

అదే సంప్రదాయక సద్గురువుని జేరి, వారిద్వారా యీ తారాకాయోగ నిర్ణయమును తెలుసుకొని ఆచరించినట్లైతే, మీకు యిహపరలోక సంబంధవాంచలన్నీ తీరి, తుదకు పరమార్ధ జ్ఞానమైన, **బ్రహ్మమే నేను నేనే బ్రహ్మము** అను బ్రహ్మాను భూతిని పొందించి, బ్రహ్మస్వరూపునిగా మార్చి వేయగలరు. కనుక జాగరూపులై, సంప్రదాయ సద్గురువుల చేరి, వారి కృపకు పాత్రులై జీవిత పరమార్ధము తెలుసుకొని, తరించిపోవటానికి ప్రయత్నముచేయవలెను.

ఈ తారకము మంత్ర జపము గాదు. జపము అనగా జపించితే జరిగేది, జపము. జపించకుండగనే మనము గురుముఖతా యీ కీలు తెలుసుకొని జీవునికి నేర్పినట్లైతే, మన ప్రయత్నము లేకుండగనే, జపము జరుగును. అందుకే దీనిని **అజపము** అని అన్నారు. యింకా **గాయత్రీ మంత్ర**మని కూడా అందురు. **గాయత్రి** యనగా మన శరీరములో 72 వేల నాడులున్నవి.

వాటిలో ముఖ్యమైనవి మూడు నాడులున్నవి - 1) **యిడా నాడి** 2) **పింగళనాడి** 3) **సుషుమ్నా నాడి** యీ త్రివిధనాడుల ద్వారా జీవుడు అంటే ప్రాణము భ్రూమధ్యస్తాన మందున్న ,ఆత్మ చేతన శక్తిని, పొంది తదుపరి సహస్రార మందున్న పరమాత్మతో, అనుసంధానముచేయుచు నడిపేదిగాన **గాయత్రి** యని అందురు.

పైన తెల్పిన **వాచక, ఉపాంసిన, మానసిక,** జపములు మూగ జీవుడు జాగ్రతావస్త యందున్నపుడు మాత్రమే, జపించవీలు కలుగును. కానీ యీ తారకామంత్ర జపము, నాల్గవస్తలయందు కూడా, చేయవీలగును . ఎందుచేత నంటే మన దేహములో యున్న ప్రాణము, నాల్గవస్తలయందు కూడా, ఆగక నడుచుచున్నది కదా! అట్లు నడచు ప్రాణముతో మనసును చేర్చి, జపించుట చేత నాల్గవస్తలయందు, జపముచేయవచ్చు.

అయితే యిది ఎలాచేయవలెనంటే, " **సో** " అంటే' **బ్రహ్మమ**'ని పైకి వెళ్ళు ప్రాణవాయువును **రేచక** మందురు. అట్టి రేచక మునందు **సో** అను సంకల్పముతోను, మరల క్రిందికి వచ్చు ప్రాణవాయువును, '**పూరకమ**'నియు అందురు. అలా క్రిందికి వచ్చు ప్రాణవాయువును, '**హం** ' అను సంకల్పముతోను మనన్సును ప్రాణాపానములందు జతజేర్చి **సోహం సోహం** అనే తారకమంత్రమును జపించినట్లైతే దేహాత్మ భావముతోనున్న జీవుడు **నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను** అనుదృఢ సంకల్పములో బ్రహ్మము గామారిపోవును.

యిది గురుకీలకము. యీనడకను నడిపించే సద్గురువును చేరి తెలుసుకోవలెను. ఎందువలనంటే జీవుడు తల్లిగర్భము నుండి బయట పడినది మొదలు అధోముఖంగా నడచుచున్నాడు. అధోముఖంగా నడుచుటచేత పైనున్న పరమాత్మను చేరుకోలేక దేహాత్మ భావమునం దుమునిగి నేను, నాది, అను అహంకారమమకారములతో కూడి సుఖ దుఃఖ ములనుభవించుచూ,తుదకు జనన మరణములనే ఘోరసంసార సాగరమున మునిగిపోవుచున్నాడు.

పరమాత్మ పైనున్నాడు అంటే, క్రింద లేడని కాదు. దేహము నందంతటను వ్యాపించి, దేహభావమునకు వేరై యుండుట చేత, పైన ఉన్నాడు అంటున్నాము. యిక్కడ భావము సక్రమముగా యుండవలెను. నీభావములౌకిక సంబంధవ్యవహారముతో కూడియుంటే,అది అధోముఖము అదే భావము అలౌకికమైన పరమార్ధధర్మమునందు, కూడియుంటే, ఊర్ధ్వమునందుయున్నట్లు, కాన మానవోపాదికొచ్చిన మానవులారా ! యీ తారకమంత్రముచేతనే మనము తరించిపోవలెను. కాని మరియొక మార్గములేదు.

కావున ఈ తారక మంత్రమును సదా ధ్యాన్నముచేయవలెను . యిట్టి తారకాయెాగమంత్రము వల్ల మనన్సు శుద్ధియగును. తరువాత బ్రహ్మోపదేశమునకర్హుడగును. తారకమంత్ర శిద్ధిలేనిదే ఎన్ని వేదాంతము లు చెప్పినను, దొంగ వేదాంతములేకాని, నిజమైన బ్రహ్మజ్ఞాన శిద్ధి కాజాలదు. అందుకే జన్మరాహిత్యము కోరువారు వేదాంత నిర్ణయ ప్రకారం సాంఖ్యము తారకము,

అమనస్కము, అచలము, అను నాలుగు సబ్జెక్టులను తప్పని సరిగా తెలుసుకోవలెను. కాని, కొందరు అచల పరిపూర్ణ అబద్ధశుష్క వేదాంతులు, సాఖ్యమక్కర లేదు, తారకమక్కర లేదు, అమనస్కమక్కర్లేదు అని ,ఇవన్నియు యెరుకమార్గములేయని చెప్పి, వారు చెడినదే గాక వారికి అనభవవం లేనిదేగాక, యితరులను మోసపుచ్చుచున్నారు. కావున , "**తారకంమనశ్శుద్ధి తారకం**" దీని కన్న హెచ్చయిన మంత్రము ఈ పదునాలుగు లోకములలో లేదు సుమా! ఇదే గురు మంత్రము. "**నవ్తకోటి మహామంత్రః చిత్తవిభ్రమకారకః ఏకమేవవరం మంత్రం, గురురిత్యక్షర ద్వయం.**

ఇంకా ఈ తారకమంత్ర నిర్ణయ రహస్యములు శ్రీ రామచంద్రులు ఆంజనేయునకు ఈ విధముగా బోధించినారు.

శ్లో॥ హంస హంసేతియో బ్రూయాత్ - హంసోనామ హరిశ్శివం
గురువక్రాత్ లభంతే - ప్రత్యక్ష సర్వతోముఖం
(బ్రహ్మ విదోపనిషత్తు)

ఆంజనేయా యీబ్రహ్మైక్య కారణమగు యీహంస సంచారరహస్యమును తెలిసి ధ్యానించు,జ్ఞానులు హరిహర బ్రహ్మేంద్రాది దేవతలతో సమానులగుచున్నారు. యీ పరమపావనమైన, తారకహంస మార్గము సద్గురుకటాక్షము పొందిన వారికే తెలియును. తక్కిన వారు ఎంత కష్టపడినను తెలియజాలదు. జనక, శుక, సాందీప, సనకసనందన నారదాది, మహా మునీంద్రులు మొదలగువారు, దీనిని తెలియుట చేతనే బ్రహ్మ జ్ఞాన స్వరూపులైరి.

దీనినే **బ్రహ్మోపదేశమందురు**. దీని ద్వారానే బ్రహ్మానంద కైవల్యము శిద్ధించును. యీ తారకమునే **సోహ**మనియు, **ప్రణవ** మనియు, **గాయత్రీ** యనియు, **అజప**మనియు, **ఓం** కారమనియు, అందురు. యిట్టి ఓంకారస్వరూపమైన తారకమే, బ్రహ్మమైయున్నది. యిట్టి తారకము. మనదేహములో, ప్రాణరూపముగా సంచరించుటచేత, **హంస**యని అందురు. యీ హంస దేహములోయున్న సప్తస్థానములయందు సంచరించుచు, యీదేహమునిలుచుటకు, మరియు, పరమాత్మను చేరుటకు ఉపయోగపడుచున్నది.

అయితే యీహంస మన శరీరములోయున్న సప్తచక్రములయందు ఎలా సంచరించుచున్నదో తెలుసుకుందాము. వాటినే షట్చక్రములందురు. **(యిక్కడ షట్ చక్రముల పటము వేయవలెను. బుక్‌లో 167 పేజీలో కలదు.)**

ఆధార చక్రమునందు హంస నిర్ణయం

శో॥ ఆధారే బ్రహ్మ చక్రం- త్రిదావర్తం భగమండలాకారం.
తత్రమూల కందః తత్రశక్తిః- భావణాకారం ధ్యాయేత్-
తత్రైవ సర్వకామేశ్వరీ పఠ సర్వకామ ఫల ప్రదం భవతి॥.

1) ఆధార చక్రం :-న, అక్షర ముండును యిది గుదస్తానం వద్దనున్నది. దీనికి మూలాధారమని పేరు. పృద్వీ భూతము - **4** దళములు, **4** అక్షరములు చతుష్కోణాకారము"**లం**" భీజము పసుపు వర్ణము క్రియాశక్తి - కింకిణీనాధము - అధిదేవత గణపతియుండును యిట్టి గణపతికి, **600**ల హంస జపము జరుగును. ఇతడు కార్యములను విఘ్నము కాకుండా చేయువాడు కావున, ఇతనికి విఘ్నేశ్వరుడను నామము కల్గినది. యిట్టి విఘ్నములు రాకుండుటకై, ముందుగా ఆధారమైన గణపతిని పూజచేయవలెను, అని పెద్దలు నిశ్చయించినారు.

ఇతనికి ఉదయం **6** గం॥ నుండి **6-40** ని॥ల వరకు **40** నిమిషాలు.

స్వాధిష్ట చక్రమునందు హంస నిర్ణయం

శో॥ శో॥ ద్వితీయం, స్వాధిష్టాన చక్రం తన్మద్యే పశ్చిమాభి
ముఖలింగం-ప్రవాళాంకురసదృశ్యంద్యాయేత్-
తత్రైవ ఉధ్యాన పీఠనిలయం జగదాకర్షణం భవతి.

రెండవది స్వాధిష్ట చక్రము యిది లింగస్తానమందున్నది. **6** దళములు, **6** అక్షరములు, అర్ధ చంద్రాకారము, జలభూతము రక్తవర్ణము యిచ్చాశక్తి వీణా నాదము, ఆదిదేవత, బ్రహ్మయుండును.

ఇతనికి **6000** ల హంస జపము జరుగును. యితడు లింగముద్వారా సర్వమును సృష్టి చేయుచున్నాడు కాన, యితనిని సృష్టికర్తయన్నారు.

ఇతనికి ఉదయం **6-40** ని॥ల మొదలుకొని పగలు **1** గం॥ **20** ని॥ల నిముషముల వరకు, **6000** ల హంస జపము జరుగును. "**వ**" అక్షరముండును.

మణిపూరక చక్రమందు హంసనిర్ణయం

శో॥ తృతీయం నాభి చక్రం- పంచవర్తం సర్పవత్-కుటిలాకారం
తన్మధ్యే కుండలీ శక్తిం బాలార్క కోటి సదృశం
ద్యాయేత్-సామర్ధ్యశక్తిః సర్వసిద్దదాభవతి.

మూడవది మణిపూరక చక్రం :యిది నాభిస్తానమునందుండును దీనికి **10** దళములు, **10** అక్షరములు, అగ్నిభూతం, త్రికోణాకారం, "**రం**" బీజము ధూమ్ర వర్ణము, జ్ఞానాశక్తి, వేణునాదము, దీనికి అధిపతి విష్ణువు అన్నారు. యీతను సర్వజీవులను పోషించువాడు. యీతనికి **600**ల హంస జపములు జరుగును. యీ చక్రమునందు "**శి**" యను అక్షరముండును.

యీతనికి, పగలు **1-20** ని॥ల నుండి రాత్రి **8** గం॥ల వరకు **6000** హంస జపములు జరుగును.


అనహాత చక్రమునందు హంస నిర్ణయము

శో॥ చదుర్ధ హృదయాదారం- అష్ట దళకమలం అధోముఖమ్
తన్మద్యే కర్ణికాయాం । లింగాకారం । జ్యోతి ర్ధాయేత్ ।
శైవాహసకళా సర్వేంద్రియవశ్యాభవతి.

నాల్గవది అనహత చక్రము. 12 దళములు, 12 అక్షరములు, వాయుభూతం, షట్కోణాకారం, యం బీజము, ఆకుపచ్చ వర్ణము, ఆదిశక్తి ,శంఖానాదము, దీనికి అధిపతి "**రుద్రుడు**" ఇచ్చట అగ్ని యుండుట వలన సకలము భస్మము చేయుచు, హృదయస్తానములందు తిన్నపదార్ధముల జీర్ణముచేయుచుండును. యీ చక్రమున "**వా**" యను అక్షరముండును యీరుద్రునకు రాత్రి 8 గం॥ల నుండి రాత్రి 2-40 వరకు మొత్తం 6 గం॥ 40 ని॥ల వరకు 6000ల హంస జపములు జరుగును.

సప్త చక్ర నిరూపణ







చక్రం	స్థానములు / దళములు	అక్షరములు / దళములు	భూతములు / బీజములు	ముఖములు / వర్ణములు	కారణాలు / శక్తులు	దేవతలు / హంసలు	నాదములు / లోకములు	భక్తులు / ముహూర్త కాలము
సహస్రార చక్రం	మూర్ధ్ని	ఓం	సర్వధీసాక్షీ భూతం	సహస్రముఖ	జ్ఞానంకారణం	గురుడు	ఝుంకారనాధం	పరమ భక్తి
	1000 దళములు	సహస్ర ముఖ వర్తులాకారం	"రాం" బిజము	చిత్రవర్ణము	సహజాత్మశక్తి	1000 వెయ్యి హంసలు	సత్యలోకం	గం. ని. పె. కాలం మొద 1-6-40-ని. ఉదయం 4-55-20 "6" గం॥ వరకు
ఆజ్ఞేయ చక్రం	త్రినేత్రము	హాం, క్షం	మహాభూతం తత్వ	అంతర్‌ముఖం	మనస్సు కారణం	సదాశివుడు	అబ్ధినాదము	సమరస భక్తి
	2 దళములు	బిందు త్రికోణాకారం	వం బీజం	మాణిక్యవర్ణం	చిచ్ఛక్తి	1000 హంసలు	తపఃలోకం	గం. ని. సె. 1-6-40 కాలం, 3-46-40 మొదలు, 4-53-20 వరకు
విశుద్ధ చక్రం	కంఠము	అ.ఆ.లు పదహారు	ఆకాశ భూతం	ఈశానముఖం	శ్రోత్రం కారణం	ఈశ్వరుడు	మేఘనాదం	స్వానంద భక్తి
	16 దళములు	వర్తులాకారం	హం బీజం	స్ఫటిక వర్ణం	పరాశక్తి	1000 హంసలు	జనః లోకం	గం. ని. సె. 1-6-40 కాలం, రాత్రి 2గం॥ 40ని॥ మొదలు 3గం.46ని. నుండి వరకు
అనాహత చక్రం	హృదయము	క.ఖ.లు పన్నెండు	వాయు భూతం	తత్పురుష ముఖం	త్వక్కు కారణం	రుద్రుడు	శంఖ నాదం	భవ భక్తి
	12 దళములు	షట్కోణా కారము	యం బీజం	బంగారు వర్ణం	ఆదిశక్తి	6000 హంసలు	మహః లోకము	గం. ని. 6-40 గం॥ని. రాత్రి 2 గం. మొ॥ రాత్రి 3-40 వరకు
మణిపూరక చక్రం	నాభి	డ.ఢ.ణా లు పది	అగ్ని భూతం	అఘోర ముఖం	చక్షు కారణం	విష్ణువు	వేణు నాదం	అవధాన భక్తి
	10 దళములు	త్రికోణాకారం	రం బీజం	శ్యామల వర్ణం	జ్ఞానశక్తి	6000 హంసలు	స్వాహః లోకం	గం.ని. 6-40 కాలం మధ్యాహ్నం గం. 2 ని. మొ. రాత్రి గం॥ 8-00 వరకు
స్వాధిష్ఠాన చక్రం	గుంహ్యము	బ.భ.మ.య.ర.ల. లు ఆరు	జల భూతం	వామదేవ ముఖం	జింహ్వ కారణం	బ్రహ్మ	వీణానాదం	నైష్ఠిక భక్తి
	6 దళములు	అర్ధచంద్రాకారం	వం బీజం	విద్యుత్ వర్ణం	ఇచ్ఛాశక్తి	6000 హంసలు	భువః లోకం	ఉదయము 6గం. 40ని. మొ. మధ్యాహ్నం 2గం. 20ని. ల వరకు
ఆధార చక్రం	గుదము	వ.శ.ష.లు నాలుగు	పృథ్వీ భూతం	సద్యోజాత ముఖం	ఘ్రాణం కారణం	గణపతి	కింకిణీ నాదం	సత్ భక్తి
	4 దళములు	చతురస్రాకారం	లం బీజం	కుంకుమ వర్ణం	క్రియాశక్తి	600 హంసలు	భూః లోకం	40 ని. కాలం గం॥6 మొదలు గం. 6 40ని.ల వరకు

విశుద్ధ చక్రమునందు హంస నిర్ణయం

శ్లో॥ పంచమం కంఠచక్రం- చతురంగళమ్ । తత్రహమే చంద్రనాడీ
యిడా పింగళా సూర్యనాడి తన్మద్యేసుషుమ్నా ద్యాయేత్ శైవ
అనహేత కళా, అనహేత సిద్దిర్భవతీ

అయిదవది విశుద్ధచక్రము కంఠస్తానము - **16** దళములు, **16** అక్షరములు ,ఆకాశభూతము, వర్తులాకారము, '**అం**'' బీజము, శ్వేత వర్ణము, పరాశక్తి మేఘనాదము, ఈశ్వరుడు అధిపతి. **1000** హంసల జపములు జరుగును. - యీ చక్రమునందు "**యం**" అను అక్షరముండును.

ఈ జీవేశ్వరుడు ఉదానవాయువుతో కూడి అన్నపానీయములను లోనికి పోవునట్లు చేయును. యీ జీవేశ్వరునకు రాత్రి **2** గం॥ **41** నిమిషముల నుండి **3** గం॥ల **46** ని॥ల వరకు **1000** హంసల జపము జరుగును.

అగ్నేయ చక్రమునందు హంస నిర్ణయం

శ్లో॥ షష్టం భూమధ్యచక్రం । తత్ర అంగుష్ట మాత్రం జ్ఞాననేత్రం
దీపశిఖాకారంధ్యాయేత్ । వాంచాశిద్ధిర్భవతీ ॥.

అరవది అగ్నేయ చక్రముత్రికూటస్తానము **2** దళములు, **2** అక్షరములు , మహతత్వం, బిందుత్రికోణాకారం మాణిక్యవర్ణము - చిచ్ఛక్తి - అభినాధము - మహేశ్వరుడు, **1000** ల హంసలు - యీచక్రమునందు "**ఓం**'' అను అక్షరముండును యీతడు వారి వారి కర్మలను బట్టి భక్తి - యోగ, జ్ఞాన మార్గములను యిచ్చుచున్నాడు.

ఇతడు భ్రూమధ్యమందున్నాడని పెద్దలు చెప్పుదురు. - యీతనికి రాత్రి **3** గం॥ల **40** ని॥ **40** సెకన్ల నుండి **4** గం॥ల **53** నిమిషముల **20** సెకన్ల వరకు, 1000 హంసల జపము జరుగును. మొత్తం **1** గం॥ **6** ని॥ **40** సెకన్లు.

సహస్రార చక్రమునందు హంస నిర్ణయము

శ్లో॥ సప్తమం బ్రహ్మరంధ్రం నిర్వాణ చక్రం సూచికాగ్రబేధ్యం దూమశిఖా
కారంద్యాయేత్ తత్ర జాలందర పీఠమ్. మోక్ష ప్రదం భవతిః.

ఏడవది సహస్రార చక్రం మాడు దగ్గర యుండును. దీనినే **లలాటస్తాన మందురు.** 1000 దళములు, ఓం అను 1000 అక్షరములు సాక్షిభూతం "**ఓం**" బీజము, చిత్రవర్ణము, సహజాత్మనా శక్తి - ఝుంకారనాధము, అదిపతి సద్గురువు. 1000 హంసలు జపము జరుగును. యిస్తానాధిపతియగు. పరమాత్మ (సద్గురువు) జ్ఞాన శిద్దులైన జీవులందరినీ, తన యందునైక్యము చేసుకొను వాడుగాయున్నాడు. యీ చక్రమునందు. '**రా**'' అను అక్షరముండును.

ఈ ఏడుచక్రముల యందు రోజుకు 21600ల హంసజపము జరుగును. దీనినే **అజవగాయిత్రి** యని యందు , **ప్రణవ**మని, **గాయత్రి,** అని **సోహం** అని **తారకము** అని కూడా అందురు. తారకము అనగా లోనికెళ్ళే శ్వాస అనియు, **సో** అనియు, బయటికి వచ్చునది "**హం**" అనియు పలుకుచుండును. **సో** అంటె బ్రహ్మమని, **హం** అంటి నేను -అని అనుచుండును.

- అనగా బ్రహ్మమే నేనని అర్థము - యీ ఏడుచక్రములే , ఏడుకొండలు గాను, అందుండు ఆత్మచైతన్యమే **వేంకటేశ్వరు**ని గాను, పెద్దలు చెప్పుదురు. యిట్టి పరమరహస్యమైన యీ షట్చక్ర నిర్ణయమును వాచ్చార్థముగా గాక లక్ష్యార్థముగా అనుభవజ్ఞుడైన సద్గురు ముకతా ఎరుగవలెను.

	చక్ర	దేవతలు	గం॥	ని॥	సె॥	మొత్తం సమయం
1.	ఆదార	గణపతి	6 నుండి	40		40 ని॥లు
2.	స్వాధిష్ట	బ్రహ్మ	6-40 నుండి	1-20గం॥ వరకు		6-40 ని॥లు
3.	మణిపూరక	విష్ణు	1-20 నుండి	8 గం॥ వరకు		6-40 ని॥లు
4.	అనహత	రుద్రుడు	8 గం॥ నుండి	2-40 వరకు		6-40 ని॥లు
5.	విశుద్ద	ఈశ్వరుడు	2-40 నుండి	3-46-40 సెకన్ల		1 గం॥ 6-40 సె॥
6.	ఆగ్నేయ	సదాశివుడు	3-46ని॥ 40 సెం॥	4-53ని॥20సె॥		1-06ని॥40 సె॥
7.	సహస్రార	గురువనకు	4-53 ని॥	20 సె 6 గం॥		1 గం॥ 6ని॥40సె॥

నిమిషమునకు **15** సార్లు చొ॥న గంటకు **900** సార్లు రోజుకి **24** గంటలకు **21600** సార్లు ప్రాణాయామము జరుగును.

షట్ ధర్మములు దర్శనములు - నిర్ణయం

(1) గౌతమముని న్యాయ శాస్త్రము (2) కణాది మహర్షి వైశేషికము (3) కపిల మహర్షి సాంఖ్యము (4) పతంజలి యోగదర్శనము (5) జైమినీమహార్షి - పూర్వమీమాంస (6) వ్యాస మహర్షి ఉత్తర మీమాంస
వీటిని షట్ దర్మములనియు షట్ దర్శనములనియు అందురు.

(1) న్యాయదర్మము (దర్శనము) అనగా :- యీ జగత్తుకు యీశ్వరుడు నిమిత్త కారణము, జగత్తు ఉపాదాన కారణము. యిట్టి ఉపాదాన కారణమైన జగత్ పరమాణువులు లేనిచో సృష్టికలుగదు గాన యిట్టి జగత్ పరమాణు స్వరూపమైన జగత్తే నిత్యమని అంటారు.

(2) వైశేషిక లేక నైవేష్టిక ధర్మము - (దర్శనము) నగా :- యిది కులములను వాదములంగీకరించును యీ కులవ్యవస్తా జగత్తు యొక్క పరిణామ సంకల్పము లేయని అందురు.

(3) సాంఖ్య ధర్మము (దర్శనము) అనగా :- సాంఖ్యము అనగా సంఖ్య , అనగా లెక్క. యీ పిండ బ్రహ్మాండములు ఏ ఏ వస్తువుల చేత నిర్మాణమయ్యేనో వాటిని వివరించు శాస్త్రము.

(4) **యోగధర్మము దర్శనము** :- యోగము లేక మనస్సు నిస్సంకల్ప స్తతి పొందనేరదని, అట్టి నిస్సంకల్పస్తితిలో మాత్రమే, **బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మము** అను నిర్ణయము కుదురును అని యీ యోగము వలన సర్వము సిద్ధించును. అని అంటారు.

(5) **పూర్వమీమాన ధర్మము దర్శనము** :- సర్వము కర్మయేయని యిట్టి కర్మ వలననే సృష్టి స్తితిలయములు కలుగుచున్నవని, యిదియే యదార్ధమంటారు.

(6) **ఉత్తర మీమాంస ధర్మము, దర్శనము** :- సర్వకర్మలకు కారణస్వరూపమైన కర్తలేనిచో, కార్యము జరుగదు. కాన కారణమైన, కర్తయైన ఆత్మచేతనము చేతనే సర్వము జరుగుచున్నది, గాన ఆత్మయే సత్యమంటారు.

పై విధము ఎవరికి తోచిన విధముగా వారు నిర్ణయించినారు. యీ నిర్ణయములన్నియు కార్యకారణ రూపములుగా యున్న, అవ్యక్త చేత బ్రహ్మము వల్లనే కల్గును గాన యీ అవ్యక్తచేతన బ్రహ్మమే మూలమాయ .

యిట్టి మూలమాయను స్వరూప స్వభావ,.వస్తునిర్ణయ జ్ఞానమును అచల పరిపూర్ణ సద్గురు ముఖతా విచారించినట్లైతే,పైన తెల్పిన షడ్ దర్శనములకు మూలకారణమైన సమస్తము ఎండమావుల యందు జలమువలే, లేకనే తోచున్నవని రూడికాగలదు. కనుక యివియన్ని సంకల్పరూప యెరుక యొక్క భ్రాంతి మార్గములే. యీ భ్రాంతియే జన్మకు కారణమగుచున్నది. యిట్టి భ్రాంతిని నిరసన జేయడమే మానవ జన్మకొచ్చిన ధర్మకర్తవ్యము.

షడ్ రుచులు (రసముల నిర్ణయము)

శ్లో ॥ షడ్వైరసామధు, రామ్ల - లవణ, (గర్భోపవిషత్తు)
కటు, కషాయ,తిక్తాస్త్రా నా్శ్రయతేతైరప్యాశితః

(1) మధురము = తీపి (2) ఆమ్లము = పులుపు (3) లవణం = ఉప్పు (4) కటు = కారం (5) కషాయం = వగరు (6) తిక్తాస్త్రా = చేదు.

అనే ఆరు రసములు మానవులు భుజించే చతుర్విధ ఆహారములందున్నవి, శరీరము ఈ ఆరు రసముల నాశ్రయించుకొని ఉన్నది. యీ రసాలు శరీరాన్ని ఆశ్రయించి ఉన్నవి యివి అన్నియు జింహ్వాచాపల్యములు తన శరీర పోషణ కొరకు మాత్రమే ఆహారమును భుజించుము వలయును. యీ రసరుచుల కొరకై ప్రాకులాడక జీవితపరమార్ధమునెరిగి, జన్మనుతరింపచేసుకొనుటయే జీవిత లక్ష్యము.

సప్త వ్యసనముల నిర్ణయము

(1) దేహవ్యననము : దేహమును చూచి గర్వించుట

(2) మనోవ్యననము : దుర్మార్గ కార్యములందుండుట, దొంగతనము మొ॥లు

(3) రాజనవ్యననము : విలాస వంతమైన వస్త్ర-అభరణము చూచి ఆనందించుట.

(4) **విశ్వాస వ్యసనము** : మోక్షము కొరకు యాత్రలు చేయుట.

(5) **ఉత్సాహవ్యసనము** : పుత్రులు-మిత్రులను చూచి కోరుట.

(6) **ధనవ్యసనము** : ధనము సంపాదించవలెనని కోరిక.

(7) **సేవ కావ్యసనము :** భృత్యుని మాదిరిగా సేవకుడైయుండుట.

యింకాయివిగాక ఏడువ్యసనములున్నవి.

ఒకడు, పాపకర్మగాని చెడ్డ కర్మగాని - చేసి, ప్రతి రోజు, మరల మరల అదే చేస్తుంటే - అది ఆతని మనస్సులో ఒక సంస్కారముగా ఏర్పడుతుంది - ఆ సంస్కారము బలపడితే అలవాటుగా మారుతుంది. ఆ అలవాటే బలపడితే వ్యసనంగా మారుతుంది. అవి ఏవనగా.

(1) **వేటాడుట** (2) **కల్లు త్రాగుట** (3) **జూదమాడుట** (4) **వ్యభిచరించుట** (5) **పరుషంగా మాట్లాడుట** (6) **దొంగతనముచేయుట** (7) **ఇతరులను దూషించుట**

(1) **వేటాడుట** : పూర్వము రాజులు వేటకు బానిసలై, నోరు లేని మూగ జీవాలను తమ బాణముల కొట్టి చంపేవారు. వాటి వలన ఇతర ప్రాణుల హింసించిన పాపమొస్తుంది.

(2) **కల్లు త్రాగుట** :- ఇది కడు వ్యసనం. యీ మత్తుపానీయం సేవించుటచే రాక్షసులు పాపాత్ములైరి. మంచివారు సైతము దీని కలవాటు బడినచో, వ్యాదులు సంభవించును. శక్రాచార్యుడు కల్లుత్రాగు అలవాటు చేత తన ప్రియ శిష్యుడైన కచునిని చంపి బూడిద చేసి ఆబూడిదను ఈర్ష్యగల శిష్యులు శుక్లాచార్యునకు కల్లులో కలిపియిచ్చిరి.

3. **జూదం :** పూర్వం ధర్మరాజు లాంటి వారు కూడా యీ జూదానికి బానిసలై తన రాజ్యమంతయు పోగొట్టుకొనెను. అలా మిగతా వ్యసనముల వలన ఒక్కొక్కరు ఒక్కో విదంగా పతనం చెందుదురు.

విరాట్ విశ్వుని సప్తాంగ నిర్ణయం

సర్వ విషయాతీతుండును బ్రహ్మాండ శరీరుండనైన, యీశ్వరుడు సప్తాగములు కలవాడుగా, చెప్పుదురు. యీ వైశ్యానరాత్మ కుండగు పురుషునకు.

(1) మహాతేజస్సు గల స్వర్గలోకము - శిరస్సు

(2) నానావిధ శ్వేత పీతాది కిరణాత్మకుడగు సూర్య,చంద్రులు. - నేత్రములు

(3) వీస్తీర్ణ గుణము కల ఆకాశము - హృదయము

(4) నానాసంచలనములు గల వాయువు - ప్రాణము

(5) పుట్టుటకు కారణమైన జలము - మూత్రస్తానము

(6) సకలమునకు ఆధారమగు పృధ్వి - పాదములు

(7) తేజో అంశముగల అగ్ని - ముఖము

యిట్టి సప్తాంగములు గల ఈశ్వరుడే అక్షరుడు పురుషుడు (యిదియె అధిష్టాన అఖండ యెరుక)

సప్త ఊర్ధ్వః లోక నిర్ణయం

1. భూలోకము - అగ్నిమయగు - పృధ్వి - పీతవర్ణము - గుదమునందు
2. భువర్లోకము - సోముడగు, చంద్రుడు - శ్వేత వర్ణము - గుహ్యమునందు
3. సువర్లోకము - యింద్రుడును సూర్యుడు - రక్త వర్ణము - నాభియందు
4. మహర్లోకము - బ్రాహ్మణస్పతి - భృగువు - నీలవర్ణము - హృదయమునందు
5. జనలోకము - కరణుతోటి పంమేష్టి - - దూమ్ర వర్ణము - కంఠము నందు
6. తపోలోకము - విధ్వన్మయుడగుయింద్రుడు - స్వర్ణవర్ణము, భ్రూమధ్యమందు
7. సత్యలోకము : వేదమయ, స్వయంబుః : శుద్ధ శ్వేత వర్ణము - సహస్రారమునందు.

సప్త అధోలోక నిర్ణయం

1.	అతల	యిది పాదముల అరికాళ్ళ యందుండును.
2.	వితల	యిది మేగాళ్ళందు గోళ్ళయందుండును.
3.	సుతల	యిది మడిమల యందుండును.
4.	తలాతల	యిది జానువుల(పిక్కల) యందుండును.
5.	మహాతల	యిది తొడలయందుండును.
6.	రసాతల	యిది గుహ్యము నందుండును.
7.	పాతాళము.	యిది కటిప్రదేశము తొంటిభాగమునయుండును.

సప్త ద్వీపముల నిర్ణయం

(1) జంబుద్వీపము.	తలయందుండును
(2) ప్లక్షద్వీపము	అస్తులయందుండును
(3) శఖద్వీపము	శిరస్సునందుండును
(4) శాల్మలీద్వీపము	చర్మమునందుండును
(5) పుష్కరద్వీపము	గోళ్ళయందుండును
(6) కుశద్వీపము	మాంసముయందుండును
(7) క్రౌంచద్వీపము	వెంట్రుకుల యందుండును

సప్త సముద్రముల నిర్ణయం

(1) లవణసముద్రం అనగా మూత్రము (ఇది ఉప్పు సముద్రం)
(2) ఇక్షు సముద్రం - అనగా చెమట
(3) సుర సముద్రం - అనగా శుక్లము, (యింద్రియము) ఇది కల్లు సమయం
(4) సర్పి సముద్రం - శోణీతము (స్త్రీపురుషుల కలయిక వలన వచ్చే ద్రవము)
(5) దధి సముద్రం - శ్లేష్మము (కళ్ళె కపము)
(6) క్షీర సముద్రం - చొల్లు
(7) శుద్ధోదకసముద్రం - కన్నీరు (ఆనందబాష్పములు)

కనుక యీశరీరమందు ఊర్ధ్వలోకములు, అధోలోకములు ద్వీపములు

సప్త సముద్రములు యీశరీర అంతర్భాగములే. యివి యన్నియు ఆత్మయొక్క పరిణామములే. యిట్టి ఆత్మను సత్యమైనదని శాశ్వితమని దేహాదిదృశ్య ప్రపంచము అనిత్యమని సత్యాసత్యములు ఆత్మయంధారోపించుకొని భ్రాంతి సహితుడగుచున్నాడు. దేహమునకు నాశనము కల్గినపుడు ఆత్మకు ఉపాదిలేక, ఉండికూడ లేని దగుచున్నది ఎందువలనయనగా యీ రెండు ఒకదానినివిడచి ఒకటి విడిగాలేదు (తీపి బెల్లము ఒక్కటైనట్లుగా) కాన యీరెండొకటే.

కం॥ **మేనెరుకలు, రెంట్లో నొక- దానిని యెడ బాసి చేయతరమా పనులన్,**

అన్నారు కనుక యీ రెండు దోష స్వరూపములే. యీరెంటిని నమ్మరాదు. అచల పరిపూర్ణ పరబాహ్యమొక్కటియే శాశ్వితము యిదియే జన్మరహిత భ్రాంతి రహిత మార్గము. యిట్టి పరిపూర్ణమును యెరుకను గురుముఖతా విచారించి లేని యెరుక చేతనే, యెరుకను లేనిదని, నిశ్చయము కల్గిన సంశయరహితమగును.

సప్తావరణముల నిర్ణయము

(1) అవిధ్య (2) శరీర పరిగ్రహము (జన్మము) (3) కర్మము (4) దుఃఖము (5) అభిమానము (6) అవివేకము (7) రాగద్వేషములు.

1. **అవిధ్య :** అనే అంధకారమున ధర్మాధర్మములెరుగక పుణ్యపాపములు చేయుట వలన
2. **జన్మము :-** కల్గినది యీజన్మ వలన కర్మానుసారముననుసరించి మరణాంతరము తర్వాత
3. **కర్మము :-** కల్గినది - యీకర్మ అవిద్యా పూరితమై దుష్కర్మ అయినపుడు.
4. **దుఃఖము :-** కల్గినది దీని కారణమేమని ఆలోచించిన నేను - నాది అను కర్తృత్వము వలన
5. **అభిమానము :** కల్గినది యీ అభిమానము కారణమై యుంటుందా అని విచారిస్తే.
6. **అవివేకము :** కారణమని తేలినది అవివేకమనగా ధర్మాధర్మ పరిజ్ఞానహీనమే.

7. **రాగద్వేషములు** : ఇచ్ఛ, ఈర్ష్య, అసూయ, పట్టుదల, మిత్రు,శత్రువులను కూడిన ఈ ఏడవ ఆవరణము కల్గినది.

యీలాగున ఒకదానిననుసరించి ఒకటి సంభవించుచున్నది. అన్నిటికి మూలము అజ్ఞానమే కారణము మాటిమాటికి, నేను నేను అను తెలివియేజ్ఞానము యీ తెలివి యొక్క నిలయమే హృదయ గ్రంధి - యిది అజ్ఞానులను, ప్రజ్ఞానులను, పండితులను, పామరులను, ఆవరించి జనన మరణ ప్రవాహమున బడవేయుచున్నది.

కనుక యిట్టి సప్తావరణరూపమైన యెరుకను నిరసించి, సప్తావరణ బంధితము గానట్టి అచల పరిపూర్ణ పరబ్రహ్మనిర్ణయమందు తాను లేను అను నిర్ణయము కల్గి జన్మ రహితుడగుచున్నాడు. యిట్టి నిర్ణయమెరుగుటయే సప్తావరణ నివృత్తి.

సప్తసంతానముల నిర్ణయం

(1) తటాక నిర్మాణము (2) కూపఖననము (మయ్యిభ్రవుట) (3) నిధినిక్షేపించుట (4) దేవాలయ నిర్మాణము (5) బ్రాహ్మణులకు జీవనము కల్పించుట (6) వనము వేయించుట (7) కావ్య రచనము.

అను యీసప్త సంతానముల వలన భావితరముల వారికి ఎంతో ఉపయుక్తములై చిరకాలము ఆ పురుషుని యొక్క కీర్తి భూమియందు నిలువగలదు. వీటి వలన యిహలోకములో మాత్రమే కీర్తి ప్రతిష్టలు, పుణ్యలోక ప్రాప్తికల్గును. కాని జన్మ కడతేరుట దుర్లభము. వీటిని ఆశ్రయించి నప్పటికైనను జనన మరణ భ్రాంతి రహితమునకు పాటు పడవలయును.

సప్తవిధ మేధాసంపత్తి నిర్ణయం

(1) పండ :- తత్వమును తెలుసుకోవలెనను మేధా.
(2) మేధ :- వినిన వాటిని మరువకుండునట్టి మేధ
(3) చార్వి :- ఊహాపోహలయందు నేర్పుకలిగియుండు మేధా.
(4) చత్వ :- విషయముల అడిగి తెలుసుకునే మేధా.
(5) గ్రహిత :- చెప్పిన వాటిని గ్రహించు శక్తి కలుగ మేధా.
(6) శ్రేత్రి :- శుశ్రూషయందుగాని యితరవిషయములయందు సమనముకల్గు మేధా.

(7) ప్రతిభ : శృతి,శృతి యితిహాసానుభవములను గురించి చమత్కారముగా సమయోచితముగా మాట్లాడు మేధావిపైన తెల్పిన స్థితులు గల్గి యున్న వారిని సప్తవిధ మేధా సంపన్నులు అని అందురు.

సప్తాన్నముల నిర్ణయం

1) పశువులకు ఆకులు, యితరతృణాదులు ఆహారముగా యున్నవి.
2) మానవులకు పక్షులకు పండ్లు, గింజలు, ఆహారముగా యున్నవి.
3) పితృదేవతలకు శ్రద్ధాతర్పణాదులే అన్నమైయున్నది.
4) దేవతలకు : యజ్ఞ యాగాది క్రతువులలో అగ్నియందు పేల్చబడిన హోమద్రవ్యములు క్షుద్రదేవతలకు బలలే అన్నము.

5, 6, 7 : మనస్సు వాక్కు శరీరములు ఆత్మకు :- అన్న స్వరూపము లైయున్నవి - యీత్రికరణముల యొక్క సంయమనమే - కాయక - వాచక మానసిక,తపస్సులు యిట్టి తపస్సు వలన అంతఃకరణము పరిశుద్ధమై ఆత్మతేజోవంతముగా ప్రకాశించును కనుక త్రికరణ శుద్ధితో కూడిన కర్మాచరణమే ఆత్మకు అన్నముగా చెప్పబడియున్నది.

సప్తావస్తల నిర్ణయం

(1) అజ్ఞానము (2) ఆవరణము (3) విక్షేపము (4) పరోక్షము (5) అసరోక్షము (6) దుఃఖనివృత్తి (7) తృప్తి

వీటిని సప్తా వస్తలందురు. వీటిని త్యజించడమే జ్ఞానియొక్క లక్షణము.

సప్తధాతువుల నిర్ణయం

(1) చర్మము (2) రక్తము (3) మాంసము (4) అస్తులు (5) మజ్జ (6) మేదస్సు (7) శుక్లము

వీటిని సప్త ధాతువులందురు.

సప్తవిధ చైతన్యభ్రాంతి నిర్ణయం

(1) **శుద్ధ చైతన్యము :** మాయోపాధిరహితమైనది

(2) **ఈశ్వర చైతన్యము :** మాయోపాదితో కూడియుండునది.

(3) **జీవ చైతన్యము** : అవిధ్యోపాధితో కూడియుండునది.

(4) **ప్రమాతచైతన్యము :-** అంతఃకరణముతోకూడి యుండునది.

(5) **ప్రమాణ చైతన్యము** :- అంతరికరణ వృత్తితో కూడి యుండునది.

(6) **ప్రమేయ చైతన్యము :** - మరుపు రూపము అనగా యెరుగబడనిది

(7) **ఫలచైతన్యము** :- ఎరుగబడునది.

ఈ విధముగా అధిష్టాన అఖండ చైతన్య బ్రహ్మము ఆత్మోపాధిచేత అనేక విధముల చెప్పబడుచున్నారు. యీ ఉపాధిని త్రోసివేసి ఆత్మయేనేను నేనే యాత్మ అను నిశ్చయము ఎవడు ఎరుగుచున్నాడో వాడే ముక్తుడనబడును.

ఈ వేదాంత సిద్ధాంత మైన ఆత్మోపాది రూపములైన యీనప్త విధచైతన్యములను రెండు ఒకటేనని యివి మిధ్యేనని అచల గురు ముఖతా - యీరెండూ కాని కేవలం ఆచల పరిపూర్ణ పరబ్రహ్మము ఏ చైతన్యములేనిదని, బృహద్వాశిష్ట సిద్ధాంతమైన జన్మరాహిత్య నిర్ణయము - మొదటిది జన్మకు మూలము, రెండవది బృహద్వాశిష్ట అచల పరిపూర్ణము - యిదే జన్మరహితరమును కలుగజేయును.

సప్తవిధ జ్ఞాన భూమికల నిర్ణయం

(1) శుభేశ్ఛ (2) విచారణ (3) తను మానస (4) సత్వాపత్రి (5) సంసక్తినామిక (6) పదార్ధభావన (7) తురీయము.

(1) **శుభేశ్ఛయనగా** :- పూర్వజన్మ విశేషము చేత జ్ఞానము గలవాడై సంసారం నెట్లుదాటవలెనాయని సజ్జనుల చేరి సత్కర్మాచరణ వేదాంత శాస్త్ర పరిజ్ఞానము కల్గి మోక్షమునుపేక్షించుట.

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

(2) **విచారణయనగా** :- అద్వైత శాస్త్ర పరిజ్ఞాన సత్సంగ వైరాగ్యము కల్గి బ్రహ్మమెయ్యదియని విచారించుట.

(3) **తను మాననయనగా** :- పైరెంటిని పూర్ణముగా గల్గి విషయములోలత లేక, మనస్సును క్షీణింప జేయుట.

(4) **నత్వాపత్తియనగా** :- పై మూడింటిని అభ్యసించి యింద్రియముల యందు ఆశమాని సంకల్పములు లేక బ్రహ్మనిష్టుడై యుండుట.

(5) **నంనక్తినామిక** :- పైనాలుగింటిని అభ్యసించి బ్రహ్మనిష్టుడైయుండుట.

(6) **వదార్ధ బావనయనగా** :- యీ అయిదును అభ్యసించి బాహ్యాభ్యంతర దృశ్యములు లేక ఆత్మారాముడై బ్రహ్మమే నేను అను నిశ్చయము బొందుట.

(7) **తురీయమనగా** :- సర్వమును మాని పరబ్రహ్మమాత్రుడై యుండుట పై మూడు భూమికలు జాగ్రత్తావస్తయని - నాల్గవభూమిక స్వప్నావస్త యనియు, అయిదవ భూమిక సుషుప్త్యావస్త యనియు, ఆరవ భూమిక తురీయవస్త (బ్రహ్మమైయుండుట), ఏడవ భూమిక తురీయమునందు తన నిర్ణయము తెలియదు కనుక అవగాహనసగోచరం.

సప్తవిధ అజ్ఞాన జ్ఞాన భూమికల నిర్ణయం

(1) భీజాగ్రము (2) జాగ్రము (3) మహాజాగ్రము (4) జాగ్రత్త (5) స్వప్నము (6) స్వప్న జాగ్రత (7) సుషుప్తి.

(1) **బీజా గ్రమనగా** :- సచ్చిదానంద బ్రహ్మమునందు జగత్ సృష్టికి కారణము కల్గిన తెలివియే (వృక్షమునందు అంకుర మేర్పడినట్లు)

(2) **జాగ్రమనగా** :- అవిభక్తమగు ఆ తెలివికి ముందు లేని బేధము సూక్ష్మముగా కల్గి ప్రపంచాభిముఖుడగుట (అనగా ధనధాన్యగృహారామ క్షేత్రాదులు నావి అని అభిమానపడుట.

(3) **మహా జాగ్రమనగా** :- తన పూర్వజన్మ సంస్కార జ్ఞానము వలన తాను గొప్పవాడనగుచున్నాను అను జ్ఞానము.

(4) **జాగ్రత స్వప్నమనగా** :- తాను జాగ్రతయందు జేయు కార్యముల వలన కల్గిన ఫలములను మనస్సునందు దలచి మనోరాజ్యమేలుట.

(5) **స్వప్న మనగా** :- శుభాశుభముల గాంచి ఆనంద భయముల నొంది మరచియుండుట.

(6) **స్వప్న జాగ్రతయనగా** :- స్వప్నమునందు గాంచిన విషయములను అంతః కరణమునందుంచి వాని ఫలములకు వేచియుండుట.

(7) **సుషుప్తియనగా** :- ఆత్మ ప్రతి బింబముగా తోచు జగద్విషయములు సుఖమని, దానియందు మునిగి, జఢరూపన్తితిపొందుటయే.

అష్టవిధ సిద్ధులు, వాటి నిర్ణయం

(1) అణియ (2) మహిమ (3) గరిమ (4) లఘిమ (5) ప్రాప్తి (6) ప్రాకామ్యము (7) యీశ్వరత్వము (8) వశిత్వము యీ ఎనిమిదింటిని అష్టసిద్ధులందురు.

(1) **అణియ** :- మిక్కిలి సూక్ష్మరూపమును బొందుట, అణువులో పరమాణువై యుండుట. పంచభూతముల కాధారమైన, తన్మాత్రలనెడి, సూక్ష్మ భూతములయందు ఎవడు చిత్తమునుంచునో, వాడు అణిమసిద్ధిని పొందును.

(2) **మహిమ** : మిక్కిలి స్థూలరూపమును బొందుట బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుల కంటే గొప్పవాడై యుండుట. సమిష్టి బుద్ధినుపాదిగా గలిగియున్న యీశ్వరుని యందు మనస్సును స్థిరముగా యుంచి ఉపాసించువాడు యీ మహిమ సిద్ధిని బొందును.

(3) **గరిమ**:- సమస్త బ్రహ్మాండమునకు భారమై బరువు గల్గియుండుట.

(4) **లఘిమ** :- మిక్కిలి తేలిక రూపమును బొందుట వాయువుమున్నగు భూతముల పరమాణువులను ఉపాదిగా పొందియున్న యీశ్వరుని యందు చిత్తము నుంచిన యోగి లఘిమ సిద్ధి పొందును.

(5) **ప్రాప్తి** : తమ యిష్టార్థములను లభింపజేసుకొనుట ఇంద్రియములతో యింద్రియాధిష్టాన దేవతలను దర్శించుట, అనగా నేత్రేంద్రియము ద్వారా దాని

అధిష్టాన దేవతయగు, ఆదిత్యుని దర్శించగలుగుట సాత్వికాహాంకారమును ఉపాధిగా గల యీశ్వరుని యందు స్థిరముగా చిత్తము నుంచిన యోగి, ప్రాప్తి సిద్ధిని పొందును.

(6) **ప్రాకామ్యము** :- గగనమున, గమనము చేయుసిద్ధి యిది క్రియాశక్తి ప్రదానమగు మహాతత్వమును ఉపాధిగా గల యీశ్వరుని యందు బుద్ధినుంచిన యోగి ప్రాకామ్య సిద్ధిని పొందును.

(7) **యీశ్వరత్వము** :- సర్వదేవతలను తన వశము నందుంచుకొనుట. మాయను నియమించు యీశ్వరుని యందు మనస్సును నిలిపిన యోగి, అంతః కరణాదులను ప్రేరేపించు ఈశ్వరత్వసిద్ధిని పొందును.

(8) **వశిత్వము** :- సకల జీవరాసులను తన వశమునందుంచుకొనుట షడ్గుణైశ్వర్య సంపన్నుడగు నారాయణుని యందు మనస్సునిల్పనయోగి వశిత్వసిద్ధిని పొందును.

యీ సిద్ధుల వలన పారమార్థిక జీవితమున వృద్ధిగాంచ లేదు. మహిమలు, మహత్తులు, ఖ్యాతి లాభ పూజార్థమే ధన కనక వస్తు వాహనాది కీర్తి ప్రతిష్టలకేగాని మరెందుకూ పనికిరావు.

ఇవి జనన మరణ భ్రాంతి నివారకములు గావు. యీ సృష్టిలో చిత్రాది చిత్రములగు శక్తులు మహత్తులు. క్షుద్ర ప్రాణులయందు కూడా యున్నవి. త్రాచుపాము యొక్క శిరోభాగమున కోటి రూపాయల విలువగల మాణిక్యము మదపుటేనుగు కుంభస్థలమున అణిముత్యములు కల్గించినాడే, కోడికి కాలజ్ఞానము. చీమకు దివ్యజ్ఞానము, కుక్కకు బ్రహ్మ జ్ఞానము యిచ్చినాడే చేపయొక్క చూపు తాబేటితలపు ,పక్షి స్పర్శల కెంత ప్రభావము ,అప్రాకృతమైన శక్తులు కల్పించినాడో,

ఇట్టి అనంతానంత అద్భుత శక్తులు గల పరమాత్మయే తానైయున్నానని రాజయోగి గుర్తెరిగి అటు పిమ్మట ఎట్టి భ్రాంతికి లోనుకాకుండా గురుపాదము లాశ్రయించి గురు కృపాపాత్రుడై, జన్మ తరుణోపాయము సాధించుటే మానవుని కర్తవ్యమని తెలియవలెను.

యీ అష్టసిద్ధుల ప్రయోగములలో, కల్గిన పుణ్యపాపములను అనుభవించుట కొర్కై జన్మఎత్త వలసివచ్చును. కనుక పైన తెల్పిన అష్టసిద్ధులు భ్రాంతి సహితములే యీఅష్టసిద్ధులను పొందవలయునన్న భ్రాంతిగలవారు జాగ్రత్తగా యుండవలెను. యీ అష్టమహాసిద్ధులు అష్టమహాసర్పములు.

అష్ట పాశముల నిర్ణయం

(1) తల్లి (2) తండ్రి (3) భార్య (4) పుత్రులు (5) మిత్రులు (6) ధనము (7) సహోదరులు (8) దేహము.

వీటిని అష్టాపాశములందురు యివి మానవులను ప్రేమయను భ్రాంతిలో పడవైచి, అందుండి తేలనివ్వక, గురకరుణా పాత్రులు గానివ్వక నిజము తెలుసుకోనివ్వక, బంధించుచుండును. యిలాంటి భ్రాంతులలో చిక్కి ఆత్మ జ్ఞానము కొంచెమైనా లేక అహంకార మమకారపూరితులై యుండక, ఆత్మ జ్ఞానము పొందుటే ముముక్షువు యొక్క పరమావధి.

అష్ట మదముల నిర్ణయం

(1) కులమదము (2) బలమదము (3)ధనమదము
(4) రూపమదము (5) యౌవ్వనమదము (6) విద్యామదము
(7) రాజ్యమదము (8) తపోమదము.

వీటిని అష్టమదములందురు. యీ అష్టమదముల నణచివేసి సత్య జ్ఞానానంద స్వరూపమైన పరబ్రహ్మమును తానని తెలిసి యుండవలెను.

అంతరంగాష్ట మదముల నిర్ణయం

(1) **వృధ్వీ మదము** :- స్రక్షందనాదులను కోరుట.
(2) **జలమదము** :- ధారా పుత్రాది జీవన మైన ధనము కోరుట
(3) **అగ్ని మదము** :- స్త్రీ సంపర్కము కోరుట

సూక్తి :- "ఎక్కడనుండి వచ్చామో మనమక్కడికే చేరుకోవాలి"

(4) **వాయుమదము** :- ప్రయాణము చేయువలెనను కోరిక
(5) **ఆకాశమదము** :- వస్తు వాహనాదులను కోరుట.
(6) **ఆత్మమదము** :- శరీరసౌఖ్యమును కోరుకొనుట
(7) **సూర్య మదము** :- శత్రు సంహారమును కోరుట.
(8) **చంద్రమదము** :- సంశయపన్నుడగుట.

పైన తెల్పిన బాహ్యాంతర మదములన్నియు జ్ఞానమునకు ప్రతిబందకములు కావున వీటిని రాకుండా ఎల్లపుడు సత్యాంగత్సము గురుసన్నిధానమున, ఆత్మానాత్మ విచారణ చేయవలెను.

అష్టదళపద్మమునందు హంస నిర్ణయం

(1) **పూర్ణ దళమందు** :- పుణ్యకర్మలు చేయుతలంపు కల్గించుట.
(2) **ఆగ్నేయదళమందు** :- నిద్ర ఆలస్యము కోపము సోమరితనము కల్గించుట.
(3) **దక్షిణ దళమందు** :- క్రూర కర్మలు చేయు తలంపు కల్గించుట.
(4) **నైరుతి దళమందు** :- పాపకార్యములు చేయు తలంపు కల్గించుట.
(5) **పశ్చిమదళమందు** :- ధనము సంపాదించవలెనను ఇచ్ఛ జనించును.
(6) **వాయువ్యదళమందు** :- నడచుట పరుగుట దుముకుట అనే సంచారా సక్తి కల్గించును.
(7) **ఉత్తర దళమందు** :- జ్ఞానవైరాగ్య పరమార్ధ చింతన కల్గించును.
(8) **ఈశాన్య దళమందు** :- శమదమాది సహనములు కల్గించును.

యీ విచారణకు ఫలితము పరమార్ధ తత్వమును గూర్చి విచారించటమే.

సూక్తి :- "మన్ను పురుగంటునట్లు సూర్యుని చీకటంటనట్లు పరిపూర్ణునిక కర్మలు అంటవు"

అష్టవిధగురువుల నిర్ణయం

(1) బోధ గురువు (2) వేద గురువు (3)నిషిద్ధ గురువు
(4) కామ్యగురువు (5) సూచన గురువు (6)వాచక గురువు
(7) కారణ గురువు (8) విహిత గురువు.

(1) బోద గురువనగా :- వేద శాస్త్రపురాణముల ద్వారా బోధ చేయువాడు వీరిలో (6) విధములైన వారు కలరు - వారెవరనగా.

(1) నాదగురువు (2) ఛాయానిధి గురువు
(3) పరుసవేది గురువు (4) విచారణ గురువు
(5) చందన గురువు (6) క్రౌంచగురువు.

(1) నాదగురువనగా :- నాద నిధియనే రాయి ఒకటున్నదట. ఆ రాయి శక్తి ఏదనగా ఏలోహము యొక్క శబ్దము ఆరాయిని చేరిన వెంటనే ఆలోహములను బంగారముగా మార్చునట. అలాగే శిష్యునియొక్క ఆర్తనాదము గురుదేవుని శ్రోతము చేరగనే శిష్యుడు జ్ఞానమంతుడుగా మారుతాడు వీరిని నాధనిధిగురువులంటారు.

(2) చాయానిధి గురువనగా :- చాయానిధియనే పక్షియొకటున్నదట దాని నీడ ఎవ్వరి పైన పడుతుందో వారు చక్రవర్తులౌతారట. అలాంటి శక్తి యీగురువునకున్నది. ఎట్లనగా గురుదేవుని అనుగ్రహఛాయ నెవరిమీద ప్రవర్తిస్తుందో వారు ఆధ్యాత్మికంగా చింతనా పరులై పరమాత్మ దర్శనంలభిస్తుంది - వీరిని చాయనిధి గురువు అంటారు.

(3) వరున వేది గురువనగా :- పరుస వేది ఇనుమును బంగారముగా మార్చుతుంది, అలాగే గురుమూర్తి దివ్యస్పర్శచేత భక్తులు జ్ఞానవంతులుగా మారుతారు వీరినే పరుసవేది గురువంటారు.

(4) విచారణా గురువనగా :- వీరు వేదాంత గ్రంధములు చదివి భక్తి జ్ఞాన వైరాగ్యముల కలుగజేస్తారు వీరినే విచారణా గురువులంటారు.

(5) చందన గురువనగా :- చందన వృక్షము తన సమీపములోయున్న వృక్షములకు తన వాసననిస్తుంది, కాని ఎదురు చెట్టుకు అరటి చెట్టుకు మాత్రము యీ చందన వాసన అంటదు - అలాగే గురువు ఒక చోట వున్నచో ఆ ప్రాంతముల వారికి కర్మ భర్త జ్ఞాన వైరాగ్యముల కలుగజేతురు కాని ఎదురు తిరిగే వారికి తప్ప ఇతరులకు చందన వృక్షంలాంటివారు వీరిని చందన గురువంటారు.

(6) క్రౌంచగురువనగా :- క్రౌంచ పక్షి గ్రుడ్లు పెట్టి మేతకై దూరముగా వెళ్ళిరాను ఆలస్యమైనపుడు, తనలో తాను నాగ్రుడ్లు పిల్లలుగా మారితే బాగుండునని తలంచిన మాత్రమున ఆగ్రుడ్లు పిల్లలుగా మారుతాయట అలాగే క్రీంచగురువు శిష్యులకు ఉపదేశమిచ్చి తాను దూరమున నుండి రాను ఆలస్యమైనపుడు తాను నాశిష్యులు జ్ఞానులుగా మారవలయును అని సంకల్పించిన మాత్రమున ఆశిష్యులు జ్ఞానులుగా మారుతారట, వీరినే క్రౌంచగురు వంటారు. గురుబోధ గురువులోని వారు.

(2) వేద గురువనగా :- వేదోక్త ధర్మములను బోధించువారు.

(3) నిషిద్ధ గురువు :- మంత్రతంత్రముల బోదించువాడు.

(4) కామ్యగురువు :- గుళ్ళుగోపురములు కట్టమని ఉపవాస వ్రతములు చేయుమని చెప్పేవారు.

(5) సూచన గురువు :- కర్మ భక్తి జ్ఞానో వైరాగ్యపద్ధతుల ద్వారా ఆత్మానాత్మావిచారణ ద్వారా పరమాత్మ సత్యమని ప్రపంచము అనుసత్యమను సాధన సంపత్తి గల అధికారులుగా భక్తులను తయారు చేయును.

(6) వాచక గురువు :- వీరు సాంఖ్య తారక అమనస్కభావముల ఉపదేశించి పరమాత్మేసత్యమని ఆత్మయందు ధృడ పరచువారు.

(7) కారణ గురువు :- వీరు ప్రాణాయామములు చేయించి, ఆసనములు వేయించి, చివరకు జీవ బ్రహ్మైక్య సంధానము బోధించి అద్వైత స్తితిని పొందింప చేస్తారు.

(8) విహిత గురువు :- సకల సందేహములు పోగొట్టి అద్వైతమును బోదించి జీవన సూక్తిని బొందునట్లు చేయువారు.

పైన తెల్పిన అష్టవిధగురువులు - ఏ పద్ధతిలో బోధించినప్పటికిని కారణరూపమైన ఆత్మను నిలబెట్టుదురు. అట్టి కారణమే జన్మ మహేతు వగుచున్నది.

కాని పరిపూర్ణ పరమసద్గురువు మాత్రము యదార్థమైన పరిపూర్ణ భావమును తెలియజేసి లేని మాయను లేకుండా జేసి, జన్మ రహితునిగా చేస్తారు. పైన తెలిపిన అష్టవిధగురువులలో వేద గురువు నిషిద్ధ గురువు కామ్యగురువులలో పద్ధతి తప్ప ఒక్క అయిదుగురు గురువుల చెప్పే బోధ యీ పరిపూర్ణ సద్గురువు చెప్పుతాడు యీ అయిదుగురి దీక్షే ప్రభావముకూడా వీరిదగ్గర వుంటుంది. కాన అందరిలోకి యీ పరిపూర్ణ పరమ గురువే ఉత్తమోత్తమగురువుగా గ్రహించ దగినవాడు.

అష్టవిధ పుష్పముల నిర్ణయము

శ్లో॥ అహింసాప్రథమంపుష్పం క్షమాపుష్పం విశేషితః
సర్వభూత, దయాపుష్పం తపః పుష్పం విష్ణోప్రీతికరంభ వేత్.

(1) అహింస (2) యింద్రియనిగ్రహం (3) భూతదయ
(4) క్షయ (5) శాంతి (6)తపస్సు (త్రికరణశుద్ధి)
(7) ధ్యాన్నము (8) సత్య ప్రవర్తనము

అను అష్టవిధములైన దైవగుణ మణి కుసుమములు, పరమాత్మ రూపముగా యున్న సద్గురుమూర్తికివి, ముదాహములైనవిగా, పరిగణించబడినవి. పత్రపుష్ప ఫలాధ్యాపహారములు అష్టోత్తర శతనామాని వస్త్రగంధ ముల్యాలంకార భూషితముగావించి, దీపదూపనైవేధ్యములతో, స్తుతి పాఠములతో, జేయు పూజ ప్రారంభదశకు చెందినది.

ఈ విధమైన పూజ కాలక్రమేణ పరిపక్వమై సూక్ష్మ రూపమును దాల్చి, మానసిక పూజగా రూపొందవలయును. ప్రారంభదశలో నభ్యసించు పూజ సింహ ద్వారము వంటిదని, పర్యవసాన దశలో నభ్యసించు మానసికపూజ గర్భ గృహద్వారము వంటిదని, విజ్ఞులు, గమనించగలరు.

కావున భక్తుడైనవాడు యావజ్జీవితము, మూర్తి పూజలోనే కాలక్షేపము జేయక, మనస్సంయమనము సాదించుకొని మానసిక పూజ జేయ పూనుకోవలయును. భక్తి శ్రద్ధా సంపన్నమగు యీ మానసిక పూజయే పరాభక్తి ప్రియుడగు సద్గురు మూర్తికి అత్యంత ప్రీతికరమైన పూర్ణ పూజయగును.

అష్టవిధ ఆనందముల నిర్ణయం

(1) **బ్రహ్మానందము** :- బ్రహ్మముతానై యానందించుట
(2) **వాసనానందము** :- వాసనత్రయమందు, అభిరుచికల్గి, ఆనందించుట
(3) **విషయానందము** :- వనితాది, సుఖభోగములచే ఆనందించుట.
(4) **ముక్త్యానందము** :- సుఖ దుఃఖముల యందు సమబుద్ధి గల్గి ఆనందించుట.
(5) **ఆత్మానందము** :- విషయరహితుడై ఆత్మస్తితి యందుండి ఆనందించుట.
(6) **అధ్వయానందము** :- ఆత్మానాత్మ వివేకముచే అద్వయ ఆత్మానందమును పొందుట.
(7) **నిజానందము** :- యోగము చేయుమనస్సును నిగ్రహించియుండు ఆనందము.
(8) **విద్యానందము** :- మహా వాక్యాది విచారణనిర్ణయంద్వారా వాచ్యార్థపరుడై ఆనందించుట.

అష్టాంగయోగ నిర్ణయం

(1) యమము (2) నియమము (3) ఆసనము
(4) ప్రాణాయామము (5) ప్రత్యాహారము (6) ధ్యాన్నము
(7) ధారణము (8)సమాధి

వీటిని అష్టాంగయోగములందురు.

(1) యమమనగా:- శ్లో॥ అహింసాసత్యమస్తేయం - బ్రహ్మచర్యం క్షమాదృతిః
దయార్జవం మితాహారం- శౌచం చైవ యమాదశః

(1) అహింస (2) సత్యము (3) అస్తేయము
(4) బ్రహ్మచర్యము (5) క్షమ (6) ధృతి
(7) దయా (8) ఆర్జవము (9) మితాహారము
(10) శౌచము అను పదింటిని కలిగియుండుట.

(1) **అహింస :-** మనోవాక్కాయ కర్మలచే, ఏ ప్రాణిని హింసింపకుండుట.

(2) **సత్యము :-** జ్ఞానేంద్రియములచే ఏది గ్రహించినామో, దానిని దాచక యదార్థము చెప్పుట.

(3) **అస్తేయము :-** దొంగతనము చేయుకుండుట.

(4) **బ్రహ్మచర్యము :-** సర్వేంద్రియములకామబుద్ధి లేక, కర్తృత్వ కర్మాచరణుడైయుండుట.

(5) **క్షమ :-** తనకు అపకారము చేయువారి యందుకూడ ఓర్పు కల్గియుండుట.

(6) **ధృతి :-** జ్ఞానము చేతనే సంసార నివృత్తి యగునని, యితరము వలన కాదని, గ్రహించుట.

(7) **దయ :-** "మమాత్మ సర్వభూతాత్మ" సకల జీవరాసులయందు దయకల్గి యుండుట.

(8) **ఆర్జవము :-** తన వారి యుందును ఇతరుల యందును సమబుద్ధి కల్గియుండుట.

(9) **మితాహారము :-** బ్రతుకుటకు మాత్రమే తినుట. లభించిన దానినే స్వీకరించుట.

(10) **శౌచము :-** దేహేంద్రియములను, పరిశుద్ధముగా యుంచుకొనుట.

శ్లో॥ యంద్రియార్దేషు - వైరాగ్యం, యమ ఇత్యుచ్యతే బుధైః॥

(త్రిశిఖి బ్రాహ్మణోపనిషత్తు)

అనగా దేహేంద్రియములందు వైరాగ్యము కల్గి, యింద్రియముల వాటి యిష్ట ప్రకారము విడచిపెట్టక, జాగ్రత్తగాయుండుటయు మనబడును.

(యిదినిన్ను మనిషిని చేస్తుంది.)

(2) **నియమమనగా :-** "శ్లో॥ అనురక్తిపరేతత్త్వే సతతం నియమ స్మృతంః" (త్రిశిఖ బ్రాహ్మణోపనిషత్)

సూక్తి :- "రసగుణ విషయ సుఖమువల్ల చేప నశించినది"

అనగా పరబ్రహ్మమునందు ఎడతెగని ప్రేమ కలిగియుండుట నియమము. ఎలాగనగా, బ్రహ్మలోక పర్యంతము కలుగు సుఖములయందు ఆశను నిగ్రహించి, గురువాక్యమునందు నమ్మికకల్గి తాను తెలుసుకున్న,జ్ఞానమును సర్వులకు తెలిపి, రాగాది రహితుడై బ్రహ్మజ్ఞాన శ్రవణమును మరువక పరమాత్మ తత్వము నెరిగి, జీవ భ్రాంతిని విడచిన వాడై, నిషిద్ధ కర్మల యందు తగుల్కోనక వైదాంత సిద్ధాంతమునందు ప్రవర్తించినవాడై, బ్రహ్మజ్ఞానసంపన్నుడై, **బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము** అను అజపధ్యానపరుడై, గురువాజ్ఞ యందుండి నడచుకొనుట నియమము.**(యిది మంచి మనిషిగా తీర్చి దిద్దుతుంది)**

(3) **ఆసనమనగా :-** స్థిరముగాను, సుఖముగాను, శరీరమును ఉంచి, బ్రహ్మజ్ఞానయోగమునదిష్టించుటకు, ఆసీనుడైయుండుట.

శ్లో॥ **ఆసనం తద్విజానీయా ! దితరసుఖనాశనమ్**
చిత్తాది సర్వభావేషు ! బ్రహ్మదెవ్వే దైవ భావనాత్ -

తా॥ అనగా చిత్తము వెుదలైన సమస్త భావముల యందును, బ్రహ్మస్వరూపమేయని భావించుటయే, యాసనమనబడును. తక్కినవి దుఃఖమును కలిగించును గాన సుఖరూపములుకానేరవు.

3 **(యిది నిన్ను ఆరోగ్యవంతునిగా చేస్తుంది)**

(4) **ప్రాణాయామమనగా :-** "**బ్రహ్మ సత్యం జగత్ మిద్యా**" అను నిర్ణయమున దేహాదిదృశ్యమునందు మనః ప్రాణములను నిగ్రహించి **బ్రహ్మమే నేను నేనే బ్రహ్మము** అను జీవ బ్రహ్మైక్య సంధాన యోగమే ప్రాణాయామమనబడును

"శ్లో॥ **నిరోధ సర్వ వృత్తానాం-ప్రాణాయామన్యఉచ్యతే)** త్రి. బ్రా.

4 **(యిది నిన్ను శక్తి మంతునిగాచేస్తుంది)**

(5) **ప్రత్యా హారమనగా :-**

"శ్లో॥ చిత్త స్యం తర్ముఖేభావః । ప్రత్యాహారస్తు సత్యమః"

అనగా చిత్తమును బాహ్య వ్యాపారములందు పోనీయక ఎపుడు అంతర్ముఖముగా నుండునట్లు త్రిప్పుట ప్రత్యాహారమనబడును.

5 **(యిది నిన్ను తేజోవంతునిగా చేస్తుంది)**

సూక్తి :- "పరమార్థ తత్వమెరిగిన వానికి లౌకిక సుఖాలు గడ్డిపరకతో సమానం"

(6) ధ్యాన్నమనగా :- "శ్లో॥ సోహంచిన్మాత్రమేవేతి । చింతనంద్యాన ముచ్ఛ్యతే" సచ్చిదానంద స్వరూపుడగు. పరమాత్మయే నేను - నేనే యీ పరమాత్మయను అర్ధముగల "**సోహం**" భావమునందు మనస్సు నుంచుటయే ధ్యాన్నము.

6(**యిదినిన్ను నిర్మలునిగా చేస్తుంది**)

(7) ధారణయనగా :- "శ్లో॥ చిత్త శ్యనిశ్చలీభావో, ధారణాధారణం విదురః" అనగా చిత్తమును చలింపనీయక, నిలకడగా నిలుపుటయే ధారణ.

7 (**యిది నిన్ను ధీరునిగా మార్చుతుంది**)

(8) సమాధియనగా :- శరీరేంద్రియమనంబులతోడి సకల వికారములను విడచి తద్వృత్తిని కూడ మరచియుండుట.

శ్లో॥ "జీవాత్మ పరమాత్మైక్యా- వస్త్రా త్రిపుటి రహితా॥"

పరమానంద స్వరూపాత్మలకైక్య సంధాన మొనరించి కేవల తురీయావస్తయందు జ్ఞాతృ - జ్ఞాన - జ్ఞేయములను నొకటిగా చేసి తన్మయుడై, ఆనందుడైయుంటే సమాధియనబడును. ఎలాగంటే మనిషి తన నుండి తీసిన నఖరోమములు గాలికి ఎగిరిపోయినను, వానకు తడిసినను, అగ్నికి కాలినను, వాటియందెట్లు అభిమానముండదో, ఆరీతి బ్రహ్మానందమయుడైయుండు స్తితియే, సమాధియనబడును. అదియే,

స్తితప్రజ్ఞ లక్షణము. 8. (**యిదినిన్ను నిరంజనునిగా మారున్తుంది.**)

(1) మొదటిది నిన్ను మనిషినిగా చేస్తుంది.
(2) రెండవది మంచిమనిషిగా తీర్చి దిద్దుతుంది.
(3) మూడవది ఆరోగ్యవంతునిగా చేస్తుంది.
(4) నాల్గవది నిన్ను శక్తిమంతునిగా చేస్తుంది.
(5) అయిదవది తేజోవంతుడ్ని చేస్తుంది.
(6) ఆరవది నిర్మలునిగా చేస్తుంది.
(7) ఏడవది ధీరునిగా మార్చుతుంది
(8) ఎనిమిదవది నిరంజననునిగా మార్చుతుంది.

అష్టదిక్పాలకుల నిర్ణయం

(1) తూర్పునకు :	యింద్రుడధిపతి	ఐరావతము
(2) ఆగ్నేయమునకు :	అగ్నిఅధిపతి	తగరు
(3) దక్షణమునకు :	యముడధిపతి	మహిషము
(4) నైరుతికి :	నైఋతి అధిపతి	నరుడు
(5) పడమరకు :	వరణుడధిపతి	మొసలి
(6) వాయవ్యమునకు :	వాయువధిపతి	లేడి
(7) ఉత్తరమునకు :	కుబేరుడధిపతి	గుర్రము
(8) ఈశాన్యమునకు :	ఈశ్వరుడధిపతి	వృషభము

అష్టవిధ భోగముల నిర్ణయం

(1) ధ్యానము చేయువారు (2) సేవకులు (3) కుమారులు
(4) బంధువులు (5) వస్తు వాహనములు
(6) సుగణశీలవతియగు భార్య (7) ధనసంపద (8) ధాన్య సమృద్ధి

వీటిని అష్ట బోగములందురు. యివి యన్నియు ఆశాశ్వితములే కాన శాశ్వితానంద ఆత్మాను భవమును పొందవలెను.

అష్టకష్టముల నిర్ణయము

(1) ఋణము (2) యాచన (3) వృద్ధత్వము (4) జారత్వము (5) చోరత్వము (6) దరిద్రము (7) రోగము (8)ఎంగిలి తినుట - వీటిని అష్ట కష్టములందురు.

పుర్యష్టకముల నిర్ణయం

(1) జ్ఞానేంద్రియములు -(2) అంతరేంద్రియములు
(3) ప్రాణేంద్రియములు (4)విషయేంద్రియములు (5) కర్మేంద్రియములు
(6) కామము (7) కర్మము (8) తమస్సు

- యీ ఎనిమిదింటిని పుర్యష్టకములందురు.

అష్టతనువుల నిర్ణయం

(1) స్థూలము (2) సూక్ష్మము

(3) కారణము (4) నిర్మల (మహాకారణము)-

మనెడి కార్య తనువులు, నాలుగు జీవతనువులు -

(1) ఆనంద (2) చిన్మయ

(3) చిద్రూప (4) శుద్ధము

అనెడి నాలుగు యీశ్వర తనువులు . యివి అష్ట విధ తనువులందురు. యీ అష్టతనువుల నిరసనయే దీనికి, నివృత్తి.

అష్టవిధ స్త్రీ పురుషజాతుల నిర్ణయం

(1) పద్మిని (2) హస్తిని (3) శంఖిణి (4) చిత్రణి

అనుస్త్రీ జాతులు నాలుగున్నూ

(1) భద్రుడు (2) దత్తుడు

(3) కూచికుమారుడు (4) పాంచాలుడు

అనుపురుష జాతులు నాలుగును - చెప్పబడినవి - సంకరలక్షణములేయని గమనించవలెను.

అష్టవిధ ప్రమాణ నిర్ణయం

(1) ప్రత్యక్ష (2) అనుమాన (3) ఉపమాన (4) శబ్ద

(5) అనులబ్ది (6) అర్ధాపత్తి (7) ఐతిహ్య (8) అసంబవము

అను యీనిమిదింటిని అష్ట విధ ప్రమాణములందురు.

(1) ప్రత్యక్ష ప్రమాణమనగా :- ఏవస్తువునైనను యింద్రియములతో ప్రత్యక్షముగ గ్రహించుట.

(2) అనుమాన ప్రమాణమనగా :- ఏదైన వస్తువును బట్టి ,గమనించుట. ఉ:- పొగను చూచి అగ్నియున్నదనుట.

(3) ఉపమానప్రమాణమనగా :- తానుచూచిన వస్తువునుబట్టి దానిని పోలిన

వేరొక వస్తువును గమనించుట.

(4) శబ్ద ప్రమాణ :- ఆప్తులు, సర్వజ్ఞులు చెప్పిన దానిని బట్టి ,తత్వమును నిర్ణయించుకొనుట.

(5) అనులబ్దియనగా :- యీవస్తువు లేదు కనుక కానరాలేదు. దానిని బట్టి దానినిర్ణయమును నిర్ణయించుట.

(6) అర్ధావత్తి :- కారణ విరుద్ధము కార్యమును చూచి, ఊహించుట.

ఉ : దేవదత్తుడు బలిసియున్నాడు కాని, పగలు భోంచేయడు.

(7) ఐతిహ్యాము :- అతడట్లు చేసెను, ఇతడిట్లు చేసెను అను నిశ్చయమే ఐతిహ్యాము.

(8) అనంబవము :- సృష్టి స్థితిలేని కార్యకారణములు లేని, వస్తువుకు అట్టి కార్యములంట గట్టుట.

అష్ట ప్రకృతుల నిర్ణయం

1)ఆకాశము 2) వాయువు 3) అగ్ని 4) జలము

5) పృధ్వి 6) మనస్సు 7) బుద్ధి 8) అహంకారము

వీటిని అష్ట ప్రకృతులందురు.

నవవిధ జ్ఞాన సంబంధ కర్మ నిర్ణయం

శ్లో॥ శమొమస్తపః శౌచం- క్షాంతి రార్జవమేవచ,

జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం- బ్రహ్మకర్మ స్వభావజమ్.

(1) **శమము** అంతరేంద్రియ నిగ్రహము

(2)**దమము** బాహేంద్రియ నిగ్రహము

(3) **తవన్సు** అనగా మానసిక వాచక కాయక తపస్సులు

(4) **శుచిత్వము** బాహ్యాభ్యంతరములయందు శుచి

(5) **క్షాంతి** (క్షమాగుణం) అనగా ఇతరుల అపరాధములు క్షమించుట (6) **అర్జవమ్** అనగా ఋజుమార్గ జీవనము.

(7) **శాస్త్రజ్ఞానము** అనగా బ్రహ్మజ్ఞాన సంబంధములైన శాస్త్ర పఠన నిర్ణయము.

(8) **అనుభవ జ్ఞానము** శాస్త్రములు గురువుల ద్వారా తెలుసుకున్న జ్ఞానమునందు అరూఢుడైయుండుట.

(9) **ఆస్తిక భావము** అంటే దైవమునందు పరబ్రహ్మము నందు గురువులయందు వేదాంత శాస్త్రములయందు, నమ్మకము కల్గియుండుట. యీ తొమ్మిది కర్మనిర్ణయములుతో, నడవడిక కలవాడే బ్రహ్మజ్ఞాని యెక్క స్వభావము.

నవవిధ భక్తి నిర్ణయం

శ్లో॥ శ్రవణం కీర్తనం విష్ణో- స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం- సఖ్య మాత్మనివేదనం.

(1) శ్రవణ భక్తి :- ఏవిధమైన జ్ఞానమును సంపాదించుకొనవలయుననిన శ్రవణము చేయవలెను. శ్రవణము లేక శాస్త్రజ్ఞానము, మహాత్ముల, గురుజ్ఞానము లేదు. శ్రవణము చేసిన సర్వ సందేహములు సమయమును. మనసుకు దారుఢ్యము కలుగును. శ్రవణము చేసిననే, జ్ఞానియై ముక్తికధికారి యగును. శ్రవణ మహిమ నెవ్వరు చెప్పగలరూ? కర్మిష్టుల, భక్తులు, జ్ఞానులు విజ్ఞానులందరును, శ్రవణము చేయుట వలననే, పైకి వచ్చిరి. యీ నవవిధ భక్తి మార్గాలలో, శ్రవణం చాలా శ్రేష్టమైనది.

(2) కీర్తన భక్తి :- భగవంతుని యొక్క గుణ లీలాదుల నుగ్గడించుటకే కీర్తనమని పేరు. కృతయుగమున ధ్యాన్నము చేతను, త్రేతాయుగమున యజ్ఞము చేతను, ద్వాపరయుగమున అర్చన చేతను, కలియుగమున కీర్తన చేత పరమాత్మను కీర్తించి, తరింపవచ్చును.

యిట్టి కీర్తన భక్తి వలన తుకారాం, రామదాసు, జ్ఞానదేవుడు, నామదేవుడు, మీరాబాయి ,సూరదాసు, త్యాగరాజు మొదలగు వారందరూ నామ సంకీర్తనము

వలన మహా పురుషులైనారు. సంకీర్తనము త్రివిధ తాపములను అవిద్యను తొలగించి, రాగద్వేషాదుల నశింపజేయును. జన్మ - మృత్యుజరా-వ్యాధి దుఃఖముల పోగొట్టును. సంచిత ఆగామి ప్రారబ్దములకర్మల నశింప జేయును.

ధ్వనిచేత మనస్సు లయించును దేహబావము మరుపునకువచ్చి, జ్ఞాన శక్తి దివ్యదృష్టి దానంతటనదియే కలుగును.

(3) స్మరణ భక్తి :- కీర్తన భక్తి తర్వాత స్మరణ భక్తి, కీర్తించిన తరువాత పరమాత్మను ఎల్లపుడు మనస్సులో యుంచుకొని మరపురాకుండ భగవంతుని నామ రూపములయందు, లగ్నముచేయవలయును. మనస్సు ఎల్లప్పుడు నిరంతరస్మరణ యందే, లగ్న మొనర్చవలయును. మనస్సు నిలుచుటలేదని అధైర్యపడి నిరుత్సాహము చెంది, నామము విడువరాదు. మనస్సును గురించి యిట్లు చెప్పినారు.

శ్లో॥ కపిరపిచ కాపిశాయన - మదమత్తో వృశ్చికేన సందష్టః॥
అపిచపిశాచ గ్రస్తః-కిం బ్రూయోవైకృతం తస్య-

(మనసు) అసలే కోతి. అది కల్లు త్రావి మత్తెక్కినది. ఇంతలో తేలుకుట్టినది. అదియునుగాక, దయ్యము పట్టినది. యికదాని వికృతస్తితి ఏమని చెప్పవలయును. యిట్టి చంచలమైన మనసు, నిలిచినను నిలువకున్నను, నిరంతర నామస్మరణమే, దీనికి మందు.

కృత త్రేత ద్వాపారములలో వలె , మనము తపోధాన యజ్ఞాదులు చేయలేము. కావున కలియుగమునకు మహాపురుషులు **"కలేస్మరణానుముక్తి"** కలియుగములో నామస్మరణమే ముక్తియని, సులభ మార్గమును సూచించిరి.

ఎల్లపుడు నామస్మరణ చేయుచుండిన, అంత్యకాలమున కూడ జ్ఞప్తికి వచ్చును. అంత్య కాలమున దేనిని స్మరించుచు, ప్రాణములు విడచునో వాడాగతిని చెందును. జడ భరతుడు లేడిని దలచి ప్రాణము విడువగా, లేడి జన్మమెత్తెను గదా.

శ్లో॥ అంతకాలేచ మామేవ - స్మరన్‌ముక్త్వా కళేబరమ్ (గీత) అంత్యకాలమున నన్నేస్మరించుచూ, ఎవడు శరీరమును విడచుచున్నాడో, వాడు నన్నే బొందుచున్నాడు అని శ్రీకృష్ణ భగవానుడు తెలిపెను.

(4) పాద సేవన భక్తి :- పైన తెల్పిన మూడు భక్తుల తరువాత, యీ పాదసేవన భక్తిచేయ వలయును. అయితే పరమాత్మ నిర్గుణ నిరాకారుడు కాన ఆయన పాదపూజ చేయలేము. పరమాత్మ స్తితి పొందిన గురువులను, సాధువులను సేవించుటయే, వీరిలో ముఖ్యముగా ప్రత్యక్ష భగవంతుడగు గురుమూర్తి యొక్క, పాదసేవ సేవచేయవలయును. గురువు లేకున్న జ్ఞానములేదు. గురువు సేవజేయక ప్రపంచమున, గణతికెక్కిన వారు లేరు.

ఆచార్యుడు జ్ఞానమను తెప్పచే,ఒడ్డుకు జేర్చునావికుడు. కావున ఆచార్యునకు సేవ చేయవలయును. పరమాత్మను తెలుసుకోవలెననిన, గురు ముఖమున తెలుసుకొనవలయును. కనులకు కనపడు గురుమూర్తి నొదలిపెట్టి. శాస్త్రముల, తీర్ధ యాత్రలు తిరుగుట, చేతిలో జలములను త్రోసి వేసి, మేఘములోని జలమును కోరువంటిది.

కావున గురువును ఆశ్రయించవలయును. గురుపాద సేవచేయుట, తప్ప సాధకునికి - గత్యంతరములేదు. సంసారమునుండి, తరింపవలెనన్న గురుపాదసేవ ముఖ్యము. అజ్ఞానమును అణచి, జ్ఞానజ్యోతిని వెలిగించి, పరమాత్మను దర్శింప జేయువాడు గురవే భగవంతుని జేరుటకు, ఎన్ని అర్హతలు సంపాదించినను, గురూపదేశము లేకున్న, పరమాత్మ దర్శనమగుట చాలా కష్టము. ఆయన కృపాలేశము చాలును. వెంటనే పరమాత్మ దర్శనమగును.

యిన్ని చెప్పనేల సద్గురుమూర్తి సన్నిధానమున అన్ని సందేహములు నశించును. సంపూర్ణ విశ్వాసము గురువుపైయుండిన ఛాలును. నానావిధ సాధనలు, గురుమహిమచే మనస్సుకే స్పురించును. గురువు ఒక్కసారియే గమ్యస్తానము జేరునట్లు, కాలిబంతిని (పుట్ బాల్) తన్నినట్లు భగవంతుని వైపునకు, ఉపదేశ మూలమున పైకిజేర్చును. కాని గమ్యస్తానమునకు చేరుదారిలో, వచ్చునాటకములను, శిష్యుడే నిర్మూలము చేసుకోవలయును. దానికి గురువు బాధ్యుడుకాడు.

కాన అన్నిటికంటే గురువు గొప్పవాడు. తప్పని సరిగా గురువును చేరవలయును. గురూపదేశము పొందవలెను. లేకుంటే జన్మ రహితముకాదు.

(5) అర్చన భక్తి :- పాదసేవన భక్తితరువాత, అర్చన భక్తి చేయవలెను. పరమాత్మ స్వరూపముగాయున్న గురుమూర్తికి, యీఅర్చన చేయవలెను. పాదసేవనము, వస్త్రము - ఫలోపహార నైవేద్యము, అధపత్ర - అధాంగ పూజ, అష్టోత్తర శతనామాని, క్రియల ద్వారా స్వామిని పూజించి తరించవలెను.

(6) వందన భక్తి :- వందనమనగా నమస్కరించుట ముఖ్యముగా దేవునకు గురువులకు, తల్లిదండ్రులకు, సాధు సత్పురుషులకు, చేయవలయును యీ నమస్కారము వలననే, గురువు యొక్క అను గ్రహము కల్గును. త్రికరణశుద్ధిగా, నిజమైన భక్తి శ్రద్దలతో, నమస్కరించిన జనన మరణ రూపమైన సంసారసాగరము నుండి తరింపవచ్చును. దీని వలన ఎటువంటి దేవునినైనను, సాధు సత్పురుషులనైనను, వెంటనే వశపరచుకొనవచ్చును.

(7) దాన్యభక్తి :- దాస్యమనగా భగవంతునకు సేవా కైంకర్యములు చేయుట. సర్వకర్మలు భగవధర్పణముచేయుటకును, కైంకర్యమును జేయుటకు, దాస్యమని పేరు. జ్ఞానులకు గురువులకు, మహాత్ములకు, దాసానదాసుడైయుంటే నిస్సందేహఫలము, జన్మరాహిత్యము కల్గును.

(8) నఖ్యభక్తి :- సఖ్యమనగా స్నేహము. యీ స్నేహము సజ్జనునితో చేస్తే జ్ఞానములభించును. కాన సత్సాంగత్యము చేయవలెను. సజ్జన సాంగత్యము వలన, నిస్సంగము, నిస్సంగము వలన మోహనాశము, మోహనాశము వలన, నిశ్చలత ఏర్పడి, దానివలన జీవన్ముక్తి లభించును.

(9) ఆత్మ నివేదన భక్తి :- అనగా తనమన ధనములు తమసర్వస్వమును పరమాత్మకు అర్పించుట. నీవే తప్ప వితఃపరంబెరుగ అని అర్ధించవలెను. (గజేంద్రునివలె).

నవవిధ సంస్కార నిర్ణయం

(1) జ్ఞాతృ	(2) జ్ఞాన	(3) జ్ఞేయము	(4) కర్మ
(5) కర్త	(6) క్రియ	(7) భోక్త	(8) భోగ్యము

(9) భోగములు అను వీటిని నవవిధ సంస్కారములందురు.

(1) తెలివిని	(1) **జ్ఞాత** మనియు
(2) తెలిసుకొనుటయు	(2) **జ్ఞాన**మనియు
(3) తెలియబడునది	(3) **జ్ఞేయ**మనియు
(4) కార్యము అనగా పనికి	(4) **కర్మ**యనియు
(5) చేయు వానిని	(5) **కర్త**యనియు
(6) చేసినదానికి	(6) **క్రియ**యనియు
(7) అనుభవించుదానికి	(7) **భోక్త** యనియు
(8) అనుభవమువచ్చునది	(8) **భోగ్య**మనియు
(9) అనుభవించుట	(9) **భోగ**మనియు

నవవిధ ధర్మ నిర్ణయం

(1) పుణ్యము (2) న్యాయము (3)సామ్యము
(4) స్వభావము (5) ఆచారము (6) అహింస
(7) వేదోక్తవిధి (8) ఉపనిషత్తుల విధి (9) జ్ఞానము -

వీటిని నవధర్మములందురు.

నవ ఖండముల నిర్ణయం

(1) భరతఖండము	కపాలము
(2) యింద్రఖండము	కన్నులు
(3) చెరుఖండము	కర్ణములు
(4) గభస్తిఖండము	నాసికము
(5) నాగఖండము	నోరు
(6) తామ్రఖండము	కంఠము
(7) వారుణీ ఖండము	హృదయము
(8) సౌమ్యఖండము	నాభి
(9) గంధర్వఖండము	గుదగుహ్యము

యివి యన్నియు ఈదేహమునందేయున్నవని తెలుసుకొని యివి యున్న ఆత్మస్వరూపముగా భావించి పరమాత్మ భావనయందుండి బ్రహ్మమేనేనను నిశ్చయములోయుండవలెను.

నవ ద్వారముల నిర్ణయం

ముక్కులు-2, చెవులు-2, కన్నులు-2, నోరు-1 మలద్వారము-1 మూత్రద్వారము-1, మొత్తం తొమ్మిది యివియెనవద్వారములు. యివిగాక -సుషుమ్నా మార్గమని, సూక్ష్మమగు సన్నని రంధ్రమొకటి కలదు. - దీనినే బ్రహ్మ రంధ్రమంటారు. యిదియే దశమద్వారము. యిదే మోక్ష మార్గము.

దశవిధ సాంప్రదాయ నిర్ణయం

(1) పురి (2) భారతి (3) సరస్వతి (4) గిరి (5) పర్వత
(6) సాగర (7) తీర్థ (8) ఆశ్రమ (9) వన (10) అరణ్య.

(ఆదిశంకరుల వారు స్థాపించిన పీఠములు - నాలుగు దిక్కులకు, నాలుగు మహాపీఠములు -)

(1) <u>దక్షణదిక్కున :-</u> **శృంగేరీ పఠం** - మైసూరులో యున్నది **'పురి' భారతి, సరస్వతి''** **అహంబ్రహ్మాస్మి,** మహావాక్యం శుక్ల యజుర్వేదం బృహదారణ్యకోపనిషత్ అనుభవవాక్యం.

(2) <u>పశ్చిమదిక్కున :-</u> **శారదా పీఠము** ద్వారకలోయున్నది. **తత్వమసి** మహా వాక్యం, సామవేదం, చాందోగ్యోపనిషత్ - ఉపదేశవాక్యం.

(3) <u>ఉత్తర దిక్కున :-</u> **జ్యోతిర్మయపీఠం** - బదరీనాద్‌లోయున్నది. **అయమాత్మా బ్రహ్మ** మహావాక్యం - అధ్వర్వణ వేదం, మాండుక్యోపనిషత్ సాక్షాత్కార వాక్యం.

(4) <u>తూర్పుదిక్కున :-</u> **గోవర్ధనపీఠం**, పూరీజగన్నాద్‌లో యున్నది - **ప్రజ్ఞాన బ్రహ్మం** మహావాక్యము ఋగ్వేదము ఐతరీయోపనిషత్ లక్షణ విధివాక్యం.

దశవిధ నాడుల నిర్ణయం

(1) యిడానాడి (2) పింగళనాడి (3) సుషుమ్నానాడి
(4) గంధారినాడి (5) హస్తి నాడి (6) జింహ్వాపుషనాడి
(7) యశ్వననాడి (8) అలంబననాడి (9) కుహునానాడి
(10) శంఖినినాడి - అని దశవిధనాడులు.

దశవిధ నాదముల నిర్ణయం

(1) జలధినాదం (2) భేరీనాథం (3) చిణీనాదం
(4) మృదంగనాదం (5) ఘంటానాదం (6) కోయీనాదం
(7) కింకిణీనాదం (8)వేణునాదం (9) భ్రమరనాదం
(10) ప్రణవనాదము. యివి దశవిధనాదములు.

వివిధ సిద్ధుల నిర్ణయం

జ. (1) చిరంజీవము (2) వాయువేగము (3) అదృశ్యము
(4) వస్తు నిర్మాణము (5) పరభావజ్ఞత (6) దూరదృష్టి
(7) నిరాహారము (8) వాక్యసిద్ధి (9) దూర శ్రవణము
(10) కామరూపము వీటిని దశవిధ సిద్దులందురు.

దశవిధ వాయువుల నిర్ణయం

(1) **సమాన వాయువు :-** **"నీల వర్ణము"** నాభిస్థానమునందుండి. ఆపాద మస్తకము వ్యాపించి అన్నము మొదలగు పదార్థముల యొక్క సారమును సమస్తనాడులకు పంచిపెట్టుట.

(2) **వ్యాన వాయువు :-** **"గోక్షీర వర్ణము"** సర్వాంగమునందుండి - స్పర్శ నెరుగుచుండును.

(3) **ఉదాన వాయువు :-** **"సౌదామినీ వర్ణము"** కంఠమునందుండి - కఫమును, దగ్గును కల్గించుచు శబ్దమును పలికించుచుండును.

(4) **ప్రాణవాయువు :-** **"యింద్రనీల వర్ణము"** హృదయమునందుండి అంగుష్టము మొదలు, వీణాగ్రపర్యంతము వ్యాపించి ఉచ్ఛ్వాస నిశ్వాసలు జరుపును.

(5) **అపానవాయువు :-** **"హరిత వర్ణము"** గుదస్థానము నందుండి మలమూత్రముల విడిపించుచు, అన్నరసమును సకల రోమనాడుల ద్వారా వ్యాపింపజేయును.

(6) **నాగ వాయువు :-** **"పీతవర్ణము"** చలనములేక - గీతరాగాదులను జేయించును. రోమనాడుల యందుండును.

(7) **కూర్మవాయువు :-** **"శ్వేత వర్ణము"** పాదముల యందుండి - శుష్కమైన దేహమును, పుష్టి చేయించును. కనులు - నోరు - మూయించి తెరపించుచుండును, కర్తయైయుండును.

(8) **కృకర వాయువు :-** **"రక్త వర్ణము"** నాశికాగ్రమునందుండి - క్షుద్రాది ధర్మములను పుట్టించును - తుమ్ములువచ్చును.

(9) **దేవదత్తవాయువు :-** **"నృటికవర్ణము"** గుహ్యానేత్రములయందుండి కూర్చుండు చోటనే పరుండ బెట్టును. లేపి నిలబెట్టుచు వ్యక్తముగా మాట్లాడించును. - ఆవిలింతలు పుట్టించును.

(10) **ధనుంజయ వాయువు :-** **"నీలవర్ణము"** బ్రహ్మస్థానమునందుండి కర్ణరంధ్రములలో ప్రవేశించి, సముద్రము పొంగి చిత్ర విచిత్రములుగా ఘోషించును. మరణ కాలమునకు ముందుగా నిర్ఘోషమైపోవును.

దశోపనిషత్తుల నిర్ణయం

(1) యీశావాశ్యోపనిషత్తు (2) కేనోపనిసత్తు (3) కఠోపనిషత్తు
(4) ముండకోపనిషత్తు (5) మాండూక్యోపనిషత్తు (6) బృహదారణ్యకోపనిషత్తు

(7) చాంధ్యోగ్యోపనిషత్తు (8) ప్రశ్నోపనిషత్తు

(9) తైత్తరీయో పనిషత్తు (10) ఐత రయోపనిషత్తు :

అను యీదశోపనిషత్తులు ద్వైతా ద్వైత విశిష్టాద్వైత మతస్తుల వారికి ప్రచారములో యున్నందున యీ 10 ఉపనిషత్తులు - చాలా ముఖ్యమైనవి - మొత్తం 1180 ఉపనిషత్తులు కలవు.

షోడశోపచార పూజా నిర్ణయం

ఉదాహరణకు : ఒక వ్యక్తి ఏమీ "తెలియకుండా" ఒక పూజ చేస్తే 10 యూనిట్లు పుణ్యం వస్తే, అదే పూజ ఇంకొకరు అన్నీ తెలుసుకొని అర్ధవంతంగా చేస్తే 100 యూనిట్ల పుణ్యం వస్తుంది. అలాగే ఒక "తెలియని" వాడు చిన్న పొరపాటు చేస్తే దానికి 10 యూనిట్ల పాపం వస్తే, అదేపని "తెలిసిన" వాడు చేస్తే 100 యూనిట్ల పాపం వస్తుంది - కాబట్టి ఎంతో జాగ్రత్తగా చేయాలి.

లోకంలో చాలామంది గొప్పల కోసం పూజలు చేస్తారు. ఫలానా వారు బాగా పూజలు చేశారని పేరు కోసం కొందరు చేస్తారు. పూజలు బాగా చేయాలి. భక్తివిశ్వాసాలు ఉండాలి? లోకం కోసం కాదు చేసేది దైవం కోసం అనే భావన స్థిరం కావలి. లోకంలో కొన్ని సంప్రాప్తమైనప్పుడు అహంకారం వచ్చే అవకాశం ఉంటుంది. కావున జాగ్రత్త వహించి, దైవంపట్ల గురువులపట్ల పెద్దల పట్ల పూజ్యభావాన్ని వీడరాదు.

శ్లోకం : పత్రం పుష్పం ఫలం తోయం । యోమే భక్త్యా ప్రయచ్ఛతి

తదహం భక్త్యుప హృత మశ్నామి ప్రయతాత్మనః ॥ (గీత 9-26)

ఎవరైతే నాకు భక్తితో, ఆకుగాని, పుష్పంగాని, పండుగాని, జలంగాని, అర్పించుచున్నారో, అట్టివారి యొక్క పవిత్ర భావంతో ఇవ్వబడ్డ వాటిని నేను ప్రీతితో స్వీకరిస్తున్నాను. అని గీతలో పరమాత్మ చెప్పాడు.

పూజ కోసం వినియోగించే ప్రతి వస్తువును పవిత్రంగా చూడాలి. మంత్రోచ్చారణ ద్వారా పూజాద్రవ్యాలు అన్నీ జలంతో శుభ్రపరచాలి. విభూతి, కుంకుమ ధారణచేసి, మనస్సును పవిత్రం చేసుకొని సకల్పం చేయాలి.

సంకల్పం ప్రధానం. ఎందుకంటే ఏ ఉద్దేశంతో చేస్తున్నామో మనస్సులో నిల్పుకొని ప్రారంభించడం. ఇప్పుడు పరమాత్మను ధ్యానించి ఆహ్వానించాలి.

తాను పూజించే దైవాన్ని మనస్సులో నిల్పుకొని దైవంతో అనుసంధానం కావాలి. తన ఎదుట గోచరించే విగ్రహాలూ, చిత్రపటాలకు క్రియల ద్వారా అర్పించడం మాత్రమే పూజకాదు. వాటిని దైవంగా భావించి, పూజించి, యదార్ధమైన దైవాన్ని దర్శించాలి.

గురుపూజ చేసేవారు కూడా, గురువును సామాన్య మానవుడిగా భావించక దైవంగా భావించి చేయాలి. విగ్రహం, చిత్రపటం, గురువు ఇత్యాదుల్లో కాంచడం అంత సులభం కాదు. హృదయశుద్ధి, అచంచలమైన విశ్వాసం ఉన్నవారు మాత్రమే అట్టి మహోన్నత భావాన్ని ఏర్పరచుకోగలరు.

ఏ లక్ష్యంతో, ఏ దైవాన్ని పొందాలని మనస్సులో నిల్పుకొని, పూజ చేస్తున్నారో, అట్టి దైవత్వాన్ని పొందగలిగినప్పుడే పూజలవల్ల సార్థకత చేకూరుతుంది. భగవంతుణ్ణి చేర్చలేని పూజలవల్ల, ప్రార్ధనల వల్ల, ప్రయోజనం ఏ మాత్రం లేదు.

హృదయం పీఠంపై ఆసీనమై ఉన్న, ఇష్టదైవం శ్వాసద్వారా బయటకు వచ్చి చేతిలోవున్న అక్షతల్ని చేరినట్లుగా భావించి విగ్రహం మీద అక్షతల్ని ఉంచాలి. దివ్యస్వరూపంగా దిగి వచ్చిన అట్టి దైవానికి అర్ఘ్య, పాద్యాదులను ఇచ్చి, పంచామృతంతోనూ, శుద్ధోదకంతోనూ, స్నానం చేయించి, వస్త్రయుగ్మం, యజ్ఞోపవీతం అర్పించి, సర్వాంగ పూజ అధపత్ర పూజచేసి, ఆనందంతో అష్టోత్తర శతనామావళి ద్వారా ఆరాధించాలి.

తదుపరి, ధూపదీప నైవేద్యాలు అర్పించి, ఫలోపహార, తాంబూల, దక్షిణలు సమర్పించి, చివరగా మంత్ర పుష్పాన్ని అర్పించి, ఆత్మ ప్రదక్షిణ నమస్కారం చేయాలి. సర్వోపచారాలతో పూర్ణభక్తితో చేసిన పూజ ముగిశాక మంగళహారతి ఇవ్వాలి. పూజలో నివేదించిన పదారాధలు ప్రసాదంగా వచ్చిన భక్తులందరికి పంచిపెట్టడం పూజలో చివరిభాగం.

ఈ విధంగా లోకంలో అందరూ పూజ చేయటం గమనార్హం - సాకారంలో నిరాకారాన్ని భావించి చేయడం చాలా కష్టం. ఇప్పటి వరకూ విగ్రహాలకూ, చిత్రపటాలకు, చేసే పూజల గూర్చి తెలుసుకున్నాం. ఇప్పుడు మండల

బ్రాహ్మణోపనిషత్తులో జ్ఞాని ఎలా పూజిస్తాడు ? ఎలా పూజించాలి. అనేది తెలుసుకుందాం.

శ్లోకం : తస్య నిశ్చింతాధ్యానం । సర్వకర్మ నిరాకణ మావాహనం నిశ్చయ జ్ఞానమాసనం। ఉన్మానీ భావఃపాద్యం । సదామనస్క మర్ఘ్యం। సదాదీప్తి రసానామృత వృత్తిః స్నానం । సర్వాత్మభావనా గంధః । దృక్స్వ రూపావస్థాన మక్షతాః ।చిదాప్తి పుష్పః చిదగ్ని స్వరూపం ధూపః చిదాదిత్యరూపం దీపః పరిపూర్ణ చంద్రామృతస్యైకీకరణం నైవేద్యం నిశ్చలత్వం ప్రదక్షిణం సోహం భావో నమస్కారః మౌనం స్తుతిః సర్వసంతో షో విసర్జనమితి॥ (మండల బ్రాహ్మణోపనిషత్)

1. మనసులో చింతనలు లేకుండా నిశ్చితంగా ఉండుటే **ధ్యానము,**
2. సర్వకర్మలను విడచిపెట్టుటయే **అవాహనము,**
3. బ్రహ్మ సత్యం జగత్ మిధ్యయను నిశ్చయ జ్ఞానమే **అనసం,**
4. ఉన్మినీ భావం అనగా తాదాత్యమొందుటయే **పాద్యము,**
5. సదా అమనస్క భావమందుండుటే **అర్ఘ్యం**
6. సదా జ్ఞానాకారముగా ఉండుటే **స్నానం,**
7. సర్వం బ్రహ్మమని భావించుటే **గంధం,**
8. దృష్టి బ్రహ్మమునందు ఎల్లప్పుడూ చెదరకుండుటే **అక్షతలు**
9. ఆత్మదర్శనం చేయాలనే తలంపే జ్ఞానాప్తియనబడు **పుష్పము**
10. ఆత్మనిష్టయందు నిశ్చలంగా నుండుటే **ధూపము**
11. దేహేంద్రియములు నేను కాదుఅని ఎరుగుటే **దీపము,**
12. నేనే బ్రహ్మము, బ్రహ్మమే నేను యను ఐక్యభావమే **నైవేద్యము**
13. చపలము లేక అచలముగానుండుటే **ప్రదక్షిణము,**
14. సోహం భావమే **నమస్కారము.**
15. నిర్వాసనా మౌనమే **స్తుతి,**
16. సర్వసంతోషమే **విసర్జనము.**

ఇదియే జ్ఞానము కల్గిన గురు భక్తులు, గురునకు చేసే నిరాకార షోడశోపచార పూజ. భావము నందు నిరాకార, నిర్గుణ తత్త్వమును

జ్ఞప్తియందుంచుకొని, చేసే పూజయె గురుపూజ అనబడును. ఇదియే అంతరంగిక మానసపూజ. బాహ్య పూజ వేరు. భక్తిలో ఉన్న సాధనకు బాహ్యపూజ అవసరమే. పరాకాష్టకు చేరినవారు, భావనారూపంగా పూజ చేయాలి. గురువును దైవంగా భావించి, గురుపూజ చేసేవారే గురుభక్తులు.

శ్లోకం : యస్యం తర్నాది మధ్యం । నహికరచరణం, నామ గోత్రం
నసూత్రం నో జాతిర్నైవ వర్ణా । నభవతి పురుషో, నా నపుంసం ।
నచస్త్రీ నాకారం నోవికారం । నహి జనన మరణం । నాస్తి పుణ్యం
నపాపం నోతత్వం తత్వమేకం సహజ నమరసం సద్గురుంతం నమామి ॥

ఆది, మధ్యము, అంత్యములేని వాడును, శిరస్సు, కళ్ళు, ముక్కు, నోరు, చేతులు, కాళ్ళు మొదలైన అవయవాలు లేనివాడును, గోత్రము, జాతి, రంగులు, స్త్రీ, పురుష నపుంసకుడను, సజాతీయ, విజాతీయ, స్వగత భేధములు లేనివాడును, చావు, పుట్టుకలు, పాపపుణ్యములు లేనివాడును, సమస్త వస్తువుల యందును, సమరసముగా వున్న పరబ్రహ్మమే నిర్గుణ స్వరూపము.

అట్టి స్వరూపమునే, గురుభక్తులు పూజించాలి. ధ్యానించాలి. దీనిని భావనారూపంగా చేయాలి. దీనినే నిజపూజయని, నిర్గుణ పూజయని, పరాపూజయని, అఖండ పూజయని చెప్తారు. దీనిని ఎలా చేయాలి? భావనలో ఎలా ఉండాలి?

శ్లోకం : పూర్ణస్యా వాహనం కుత్రసర్వధార స్యసాసనం ।
స్వచ్ఛస్యపాద్య మర్ఘ్యంచ శుద్ధ స్యాచమనం కుతః ।
నిర్మలస్య కుత స్నానం । వస్త్రం విశ్వోదరస్యచ ।
నిరాలంబస్యోపలీతం । రమస్యా భరణం కుతః ।
నిర్లేపస్య కుతో గంధః । శబ్దాతీతస్య సాక్షతాః ।
సాక్షాత్ జ్ఞాన స్వరూపస్య । కుతోదీప ప్రభాభవేత్ ।
నిత్యతృప్తస్య నైవేద్యం । తాంబూలంచ కుతోహరేః ।
ప్రదక్షిణ మనంతస్యాది తీయస్య కుతోనతి ।
వేదవాచమ వేద్యస్య కుతోస్తోత్రం విధేయత ।
స్వయం ప్రకాశమానస్య । కుతో నారాజనం విభో ।

అంతర్భహిశ్చపూర్ణస్య । కత ముద్వాసనం భవేత్ ।
ఇయమేవ పరాపూజా । సర్వాస్థాసు సర్వదా ।
ఐక్య బుద్ధ్యాతు దేవేవే । మనోదేవో నివేశయేత్ ।
నాహం దేహో నచప్రాణాః నేంద్రియాణి తథైవచ ॥
అని చెప్పినట్లుగా -

సర్వమునకు ఆధారమై పూర్ణమైయున్న నీకు తగిన ఆసనమును ఏవిధంగా ఇవ్వగలను? స్వయం ప్రకాశమైయున్న నీకు అర్ఘ్య పాద్యములను ఎలా ఇవ్వగలను? సర్వమును పరిశుభ్రంగా చేయునట్టి నీకు అరచేతిలోని తీర్థముతో ఎట్లు ఆచమనము చేయుదును? యే మలినము లేక పరిశుభ్రంగా ప్రకాశించు నీకు స్నానమెట్లు చేయించేది?

ప్రపంచముకంటే గొప్పగా నున్న నీకు తగిన వస్త్రమును ఎచ్చట తెచ్చి అలంకరించేది? జాతి, కుల, మత, గోత్రములు, జన్మించిన వానికేగాని, జన్మమే లేని నీకు ఏ జాతి వాడవని, యజ్ఞోపవీత ధారణ చేయగలను? రూపమే లేని నీకు ఆభరణములను ఎట్లు కావలసిన, పూజను, ఎట్లు ఆరాధింతును? ఎవరికీ కనిపించక అవ్యక్తముగా నున్న నీకు ధూపమెట్లు వేయగలను? సూర్య, చంద్ర, నక్షత్రాదులను ప్రకాశింపజేయగల నీకు నేతితో దీపారాధనను ఎలా వెలిగించేది?

శరీరమే లేని, అర్చన యెట్లు చేయగలను? సర్వత్రా పూర్ణమైయుండి, నిత్య తృప్తుడవైయున్న నీకు, స్వల్ప ప్రసాదములను నైవేద్యముగా ఎట్లు అర్పించగలను? నీకు నీవే స్వయం జ్యోతివై స్వయంగా ప్రకాశించుచున్న నీకు నీరాజనము నేవిధముగా విడువగలను?

విశ్వమునే శరీరంగా ధరించిన నీకు ప్రదక్షిణమెట్లు చేయగలను? నీవు, నేనను భేదమే లేని అద్వయ స్వరూపుడవైన నీకు నమస్కారమెట్లు చేయగలను? సరస్వతీదేవి మొదలైన వారి వాక్కులకై వాక్శక్తి ఉండగా నిన్ను ఏ వాక్కులతో స్తుతింతును? ఏవిధంగా పూజింతును? ఏవిధంగా, సేవింతును? యనగా, నిర్గుణ, నిరాకార, నామ రూపజాతి వర్ణరహితమైన, సద్గురు స్వరూపమును ఎలా ధ్యానించాలి? అనగా!

మానసిక పూజనమే మార్గదర్శకం - భావసరూపంగా గ్రహించి, అట్టి స్థితిని పొందుటయే. అదియె నిర్గుణ పరబ్రహ్మ నిజపూజ అవుతుంది. గురుభక్తులు భావనారూపంగా చేయాలి. అట్లు చేసినవారే స్థితిమంతులై ఎరుకను విడిచి రహిత స్థితిని పొందాలి. అట్టి పరమాత్మను పూజించి అంద్యైక్యమై భవసాగరాన్ని దాటేందుకు ప్రయత్నించుదాం.

షోడశ మహాదాన నిర్ణయం

(1) గోదానము	(2) భూదానము	(3) తిలదానము
(4)హిరణ్యదానము	(5) రత్న దానము	(6) విద్యాదానము
(7) కన్యాదానము	(8) దాసీదానము	(9) శయ్యాదానము
(10) గృహదానము	(11) అగ్రహారదానము	(12) రథధానము
(13) గజదానము	(14) అశ్వదానము	(15) చాగదానము
(16) మహిషదానము.		

ద్వాదశాక్షరి మంత్ర భావ నిరూపణ

(అయం వ్యర్థ ః బాహ్య కోపీనభవతి)

ఉపదేశసూత్రము మొదటిది ద్వాదశిమంత్రము అనగా **అయం వ్యర్థఃబాహ్య కోపన భవతిః** ఉత్తీదీ బట్ట బయలు ఏమీ లేదు అనే నేతి నేతి మహావాక్య నిర్ణయముచే విచారించుతూరాగా ఏది పంచదేవతల పంచ బీజముల, పంచశక్తుల పంచతన్మాతృకల పంచ మహా భూతములుకానిది ఏదియేదియో అదియెద్వాదశి అచలం అయం అనగా యిది అచల పరిపూర్ణము ఆదిమధ్యాంతములు లేక సత్యాసత్యములు గాక సుఖ దుఃఖములు లేక జననమరణములు అనే ఘోసంసార మాయా ప్రకృతులు గాకయున్నది.

యతోవాచా నివర్తంతే అప్రాప్యా మనసాసహాః పంచతన్మాతృక రహితమై మనోవాక్కా యములచు అందక అంత నిండి నిబిడీకృతమైయున్నది.

ఎట్లనగా

శ్లో॥ అంతం: పర్ణో బహి:పూర్ణో పూర్ణ కుంభ యివాంబరే
అంతశూన్య బహి: శూన్య శూన్య కుంభ యివాంబసే

అంతటి నిండియున్నదియు అంతటా ఏమి లేని దియును నేదియో? అది బట్ట బయలు అది పరిపూర్ణము ఓ కుండను సముద్రములో ముంచిన ఆకుండలోపలను వెలుపలనూ నెట్లు నీళ్ళు నిండి ఆవరించి యున్నవో ఆలాగున యీ సమస్త బ్రహ్మాండము తనలోనే వున్నప్పటికి వాటినంటక వాటికి వేరే నిండియున్నది పరిపూర్ణ పరబ్రహ్మము.

శ్లో॥ బ్రహ్మాండ వ్యాపితం బాహ్యం బాహ్యం సర్వత్రవ్యా మృతం
అంతర్ బహిశ్చయో విద్వాన్ అచలయేవ సనాతనమ్

ఎలా పరిపూర్ణ పరబాహ్యము బ్రహ్మాండ అంతర్ బాహ్యము లందు లోపల వెలుపల అనే నియమములేక సర్వత్రా వ్యాపించి యున్నది.

శ్లో॥ నిత్యం నిరంజనం, పూర్ణం నిరుమానం పరాత్పరం
నిరాశ్రయం నిరాధరం వస్తుమ గ్రహితం నమః

వస్తురహితమైనటువంటిదియును నిత్యమైనటువంటి దియును అంతటా నిండుటచే వూర్ణవైనదియును ఏ ఉవవూన ఉవవేంయువులచే నిరూపించరానిదియు సర్వమతనలోనే ఉన్నప్పటికిని దేనిని ఆశ్రయంగా కను సర్వము తనలోనే ఉన్నప్పటికి దేనికి ఆధారము గాక అన్ని నశించినప్పటికిని తాను నశించక అహంపదార్థ రహితలైయున్న పరాతురమైయున్న పరిపూర్ణ పరబ్రహ్మమునకు నమస్కారము

॥ఎతన్నిద్యాశుద్ధ వియతో కించిన్నాస్తి॥

ఏతత్ మిధ్యా ఏది ఉత్తదో అదే సుద్ధువియత్ అనగా పరిపూర్ణ బట్ట బయలు కించిన్నాస్తి అదితప్ప ఏమియులేదు అదియు కూడా ఏమీ లేడనేయ్నుది.

శ్లో॥ వాచాతీతం మనోతీతం భావీతీతం నిరంజనం
జ్ఞానాతీతం స్తిరం సోస్త్యే పర్వాతం సదారచాలి

అనగా వాక్కుచేత వచింపరానిదియు మనస్సు చేత విచారించరానిదియు బావమునకందనిదియు నెట్టి దోషములు లేనిదియు జ్ఞానాతీతం అనగా తెలుసుకొనే తెలివికి ఆధారమై జ్ఞాతకు యెరకకు అతీతమైనదియు నలకడగా ఉండునదియు చలనరహితమై అచలముగాయుండునదియు సర్వానికి అతీతమైనదియు ఎల్లపుడు నిలకడగాఉండునది ఏదియో అదే అచలపరిపూర్ణ పరబాహ్యము అయ్యది ఆవాజ్మానస గోచర మగుట వలన యెరుకయని గాని బయలని గాని బ్రహ్మమని గాని అచలమనిగాని నిర్దేశించుటకు వీలు కలిగియున్నది గాని దాని అయ్యం వ్యర్థం : కోపినభతిరీ బట్టబయలు ఏమీ లేదు దానియందు సంకల్ప వికల్పములతో తోచు యీ విశ్వము అసలు పుట్టనే లేదు పట్టినది అంటే అబద్దమే.

శ్లో॥ ఆత్మా నాత్మాద్వయం నాస్తి అవకాసం సదా నహి:
సర్వపూర్ణం సబాహ్యేతి సయేన పరమప్రభు

సర్వమునకు సత్తా రూపముగా చైతన్య రూపముగాయుండి ఏది నిర్ణయించ బడి యున్నదో అదే ఆత్మా ఆత్మా నత్తా లేక జడరూపవులుగా స్తూలరూపములుగాయున్న సమస్త చరాచర జగత్తునె ఆనాత్మ అనే రెండు ద్వయములు లేక అవకాశాంశమైన ఆకాశరూపముగాక అంతటానిండి యుండుటచే పూర్ణమని పరమనియని అచలమనియ ప్రభువనియు సనాతనమనియు చెప్పబడినది యవే

శ్లో॥ ఆత్మేతిశబ్ద, హీనోయ, ఆత్మ శబ్దార్థ వర్జితః
సచ్చిదానందహీనోయ ఏ షైవాత్మా సనాతనః

ఆత్మయనుశబ్దలేనిదియును ఆత్మయనే శబ్దమునకు అర్థమేమిచెప్పబడినచో అదికానిదియు సత్తు చిత్తు ఆనంద రహితమైనదియు జీవాత్మ పరమాత్మా అని చెప్పుటకు వీలు లేనిదియు శబ్దాతీతమైనదనియును దానిని మాత్రమే అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణము అని చెప్పబడును.

యింకా ॥సూక్మాత్ సూక్ష్మ కారణమహాపకారణ శరీరనాస్తి మహిత వర్జితం (ఆనందోపనిషత్) పైన తెల్పిన నిర్ణయములులేక ఏ నిర్ణయములు చేయక ఏమియు గాక యున్నంటిది ఏదో అదియే అచలపరిపూర్ణ పరబయలు యిదియే ద్వాదశి మంత్రము నిర్ణయమొందే భాగవత వృష్ణ భ్రువుల వారి కందపద్యములలో

పరిపూర్ణ పరబయలుయనే ద్వాదశమంత్ర నిర్ణయమును ద్వాదశ సూత్రముల ద్వారా వచియించినారు. బయలనగా ?

యీవిధముగా ద్వాదశి మంత్ర నిర్ణయమును ద్వాదశియను పన్నెండు సూత్రముల ద్వారా నిర్ణయించి నిరూపించినాడు. కనుక యిదియే ద్వాదశియనే అచలపరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలు నిర్ణయము.

ఓం

షోడశాక్షరి మంత్ర భావ నిరూపణ

మూలాభావ మిదంజ్ఞాతు నశరీరం నఖముపి

షోడషియనగా 16 అక్షరములలో కూడియుండి ఉపదేశ సూత్రమైన రెండవ మంత్రము దీనినే "మూలములేని గుర్తేరిగేశరీరం ఏమీలేదు" అని అంటారు.

యీషోడషియనే సంకల్పరూప యెరుక అంటే అధిష్టాన అఖండచేతన అవ్యక్త బ్రహ్మము బ్రహ్మండమునందు ఎనిమిది విషయములుగా పిండాండమునందు ఎనిమిది విషయములుగా వ్యవహారవ్యాపార నిర్ణయంచేస్తూ సర్వముతానే అయిన యీ సర్వానికి తానే గొప్పని తనకంటే గొప్పది ఏదీలేదని సమస్తమును తానే సృష్టి జేసుకొని తాను దానిలో తాను తీపి బెల్లము లాగా విడరాని సంబంధము కల్గియున్నది.

యిది ఎలా వచ్చినదో మాత్రము హరిబ్రహ్మేంద్రాదులకైనను తెలియరాకున్నది. అందుకే దీనిని మూలమాయయని॥ మూలములేని గుర్తెరిగేశరీరం ఏమిలేదు అని నిరసించినారు యీలేని యెరుక ఎలా తోచుచున్నదనగా

కందా॥ లే నెరుక బయలులోపల తానెట్లు జనించెననిన తగవిను వంద్యాసూ
నునిగతి వియదబ్జవి దానంబున యక్షరాజ ధానీ విధమునన్ రజ్జువు
సర్పామైనా విధమునన్ స్థాణుపురుషుని చందాన మృగజల
శశివిషాణము స్వప్నానందముగా రాజధాని విధమునన్
రజ్జువు సర్పమైన విధమునన్

(ఎరుకోద్భవ నిర్ణయ కందర్ధములలో చూచుకోగలరు)

అనురీతిగా యీ పరిపూర్ణ పరబయలులో గొడ్రాలు బిడ్డరీతిగా ఆకాశపుష్పము రీతుగా యక్షరాజదాని విధముగ రజ్జు సర్పము రీతిగ స్థాణుపురుషుని రీతిగా ఎండమావుల జలము రీతిగా కుందేటి కొమ్ము రీతిగా మానవుల స్వప్నముయందు ఆ ఆనందము నిజముగా పుట్టకపోయినను కలలో అంతానిజమేనని ఆనందము బొందులాగున బట్టబయలునందు యీ మూలములు నెరుక. వాస్తవముగ పుట్టక పోయినను లేకనే ఉన్నట్లుగా తోచుచున్నది.

అయితే యీ మూలము లేని గుర్తెరిగే శరీరం ఏమీ లేదు. పొడషి మంత్ర నిర్ణయమును పదహారు విధములుగ ఎలా ఉన్నది విచారించుదాము 16 పదహారు అనగా బ్రహ్మండయీశ్వర తనువులు నాలుగు వాటి అవస్తలు నాలుగు పిండాండ జీవేశ్వర తనువులు నాలుగు వాటి అవస్తలు నాలుగు మొత్తం 16 ఏమనగా విరాట్ తనువు హిరణ్యా గర్భుతనువు 3, అవ్యాకవతనువు 4 పరమాత్మ తనువు అనే నాలుగు శరీరాలుగా ఉండి ఉత్పత్తి స్తితి లయ విస్తీర్ణాకర్షణ అనే నాల్గు అవస్తలతో బ్రహ్మండమునందు వ్యవహరించు తున్నది.

అట్టి బ్రహ్మండ అఖండచేతన బ్రహ్మమే పిండాండమునందు జీతరూపుడై నాల్గు శరీరాలుగా అటే స్తుల శరీరము సూక్ష్మ శరీము 3 కారణశరీరము 4. మహాపకారణశరీరములుగామారి 1 జాగ్రతావస్తు 2. స్వప్నావస్త సుసుప్త్యావస్థ, తుర్యావస్థ అనే అవస్తలతో బ్రహ్మండ పిండాంమునందు సర్వము సంకల్పించుకొని సృష్టిచేసుకొని అనేక రూపములతో అనేక నామములతో తానే సత్యము తనచే కల్పించబడిన జగత్తు అసత్యము అనే అజ్ఞాన అజాగ్రత్త మరుపులోబడి తన మూలమును తాను విచారించుకోలేక కఫములోపడ్డ ఈగలాగ అరణ్యమున దారి తప్పిన కుక్కలాగ యీ పిండాండ అధిష్టాన జీవుడు చస్తూ పుడుచూదారిగానక అలమటించుచున్నాడు. అహంప్రవృత్తి గల్గి విఱ్ఱవీగుచన్నాడు.

యిట్టి పిండాండ అధిష్టాన జీవునకు భావజాగ్రత కల్గించి జాగ్రత్తలోని జాగ్రత్తయందు జాగ్రత్త గల్గించి తనమూలమును తానే విచారింపజేసినచో తానే లేనను నిర్ణయము తనకే కల్గును. అపుడు అధిష్టా చేతన అఖండ గురు స్వరూపమైన తాను సర్వకాల సర్వావస్తలయందు అంతటా నిండియున్న అచాలపరిపూర్ణ పరమగురువైపోతుంది.

ఇదే ఉపదేశసూత్రమైన రెండవ మంత్రవిచారణ నిర్ణయం యిట్టి మూలములేని గుర్తెరిగె శరీరం ఏమీలేదు అనే షోడషి భావనిర్ణయమును అర్ధ వివరణలతో గుర్తెరుగ నంతకాలము జన్మరాహిత్య స్తితియైన అచలపరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణస్తితిని పొందలేదు చెందలేదు.

పైన తెలిపిన యిశ్వర తనువులు నాలుగు వాటి అవస్తలు నాలుగు, జీవతనువులు నాలుగు వాటి అవస్తలు నాలుగు మొత్తం 16 తో కూడి యున్నదే షోడషియనే యెరుక నిర్ణయము.

ఈ పదహారు నిర్ణయములతో కూడిన వ్యవహార వ్యాపారముల చేయునదే యెరుక యీపదహారు నిర్ణయమున పంచదశ 15 స్వప్నేప్రతీయ మానానిశరీరం యదా తధా అనే కల దృష్టాంతము చేత ఎగురుకొట్టవలెను అపుడు కేవలం శుద్ధ నిర్గుణ పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణ నిర్భయలేమౌతుంది.

ఇట్టి పరిపూర్ణ పరబయలులో యీ పదహారుతో కూడిన యెరుకను తనమూలమును తానువిచారించుకొని పైనతెల్పిన పదహారు భావములు లేవని సంకల్పరూప యెరుక ఎరుక కానంతవరకు తాను మిద్యయని తానులేనను నిర్ణయం ఎరుగదు యిట్టి షోడషియైన పదహారును నివసించే యెరుకలేనిదని పరిపూర్ణపరబ్రహ్మమె వున్నది. అను భావనకు కల్గించేదే యీ సిద్ధాంత సాంప్రదాయ నిర్ణయం.

కనుక ముందుగ పిండాండ అధిష్టాన అవ్యక్త చేతన సంకల్ప రూపమును మనము విచారించి తదుపరి బ్రహ్మాండ అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మమును విచారించి మొత్తం అఖండ అధిష్టాన చేతన బ్రహ్మమేనని అదే మూలమాయని తానేమిలేదని మేల్కొని మాయాభ్రాంతి రూపముగాయున్న సంకల్పరూప యెరుకబ్రహ్మము పరిపూర్ణ పరబ్రహ్మమై పోవాలి. అపుడు మాత్రమే భ్రమరూప బ్రహ్మమునుండి భ్రమరహిత పరిపూర్ణ పరబ్రహ్మమైపోతుంది. అనగా బయలులో నిర్భయలైపోతుంది.

ఇదే శ్రీ శ్రీధరశివరామ దీక్షిత సంప్రదాయక పరిపూర్ణ పరబ్రహ్మ అచల గురుపీఠ గురు బోధ సిద్ధాంతమైన రెండవ ఉపదేశమంత్రమైన షోడషి అనగా మూలము లేని, గుర్తెరిగే శరీరం ఏమీ లేదు అనే ఎరుక నిర్ణయం-నిరసన.

పదహారుతో కూడి వ్యవహరించేదే ఎరుక - షోడశి. 16

ఓం

పంచదశి యనే స్వప్న దుష్టాంత నిరూపణ

స్వప్నే ప్రతీయమానాని శరీరం యధాతధా

పరిపూర్ణ భోధ సిద్ధాంత సంప్రదాయ నిర్ణయప్రకారము ఉపదేశ సూత్రమై న మూడవ వాక్యనిర్ణయము తెలుసుకుందాము. దానినే పంచదశి అని అంటారు. స్వప్నేప్రతీయ మానానిశరీరం యధాతదా॥ అనగా కలలోతోచిన శరీరాలు ఎలాగో అలాగే.

యీపంచదశి దృష్ఠాంత వాక్యానిర్ణయం చేత మూలములేని గుర్తెరిగే శరీరం ఏమిలేదు ఆ షోడశి భావనును నిరసించారు అందుకే ఏరుకాలేకా సేవించాలి అని అన్నారు.

ఎట్లనగా యెరుక తన యొక్క మూలమును తానే పూర్తిగా సద్గురువులను విచారించుకొని తన మూలము అచలపరిపూర్ణ పరబయలు నిర్ణయములో ఎక్కడా లేకపోవుట చేత మి ద్యయైపోవుచున్నది. యీ యెరుక గొడ్రాలు బిడ్డవతుగా శశివిశాషణమువతుగా రజ్జువునందు సర్వభ్రాంతి రీతిగా లేకనే ఉన్నట్లుగాతోచుచున్నది.

తాను మాయోపాధి. అజ్ఞాన అవిధోపాది రూపముగనుక తాను లేని అవ్యక్తిచేతన అఖండ మాయా యెరుకయైయున్నాడు. అట్టి యెరుక అయిన తనతోనే యీ సర్వ ప్రపంచము వచ్చినది. తను రహితమైపోతే సర్వ ప్రపంచము తనతోటే రహితమై పోవుచున్నది.

కనుక నీవులేక పోతే నీకు జన్మ రాహిత్యము కలుగును. యీ యెరుక అయినా తాను కలరూపముగా వచ్చినాడు. కల అనగా లేనిది ఉన్నట్లుగా గోచరమగును. యీకలకు మూలములేదు. యీక కల్పటునుండి వచ్చినది. ఎట్లు వచ్చినది. ఇది ఎవ్వరును ఎరుగారు. కనుక మూలము లేని నీ అవిద్యామాయోపాది రూపముగా యున్న షోడషిని. యీ స్వప్న దుష్ఠాంతము చేత ఎగర గొట్టవలెను.

అవిద్యామాయోపాధి రూపమైన నీన్వరూపము (యెరుక) పట్టుపురుగులాంటిది. పట్టు పురుగు తానల్లుకున్న కాయలో తానే బంధీ అయినశించునట్లు ఎరుక తాను సృష్టించిన ప్రపంచంలో తానే చిక్కుకొని దారితప్పిన బాటసారిలాగా చరించుతు తిరిగి తిరిగి దరిగానక సమసిపోవుచున్నది.

తనతో వచ్చిన ప్రపంచము, తానే ఏర్పరచు కొన్న ప్రపంచమున తన మూలమును తానెపుడు విచారణచేయు చున్నదో, యెండమావుల జలమువలే తనతోటే లేకపోవుచున్నది. యిది రహస్యములలో కెల్ల పరమరహస్యము, యిది ఎవ్వరికితెలియదు. దీనిని గురుముఖదా మాత్రమే ఎరుగవలెను.

యిది వద్దనే ఉన్నది. గుద్దుకున్నా తెలియదు కనుక యీ యెరుకను ఉన్న దన్నా పాపమే లేదన్నాపాపమే ఏమీ లేదన్నా పాపమే.

కనుక యీ యెరుకను పంచదశి వాక్యముచే ఎగురకొట్టవలెను. అటు పిమ్మట గుణరూపరహితమైన పరమగురు స్వరూపమైన పరిపూర్ణ పరబయలు మాత్రమే వుండును. "గురుస్వరూపమనగా పరమగురు పరిపూర్ణ పరబయలు" ఎట్టిదనగా శరీరం లేనిది చావుపుట్టుకలులేనిది. రాకడపోవడలేనిది. ఎల్లపుడు ఉండునది గురుస్వరూపము యెరుక అన్ని దొంగ త్రోవలు చేసిపెట్టినది. త్రోవలన్నిటిని తగులపెట్టే గురువులభించెనా అన్నీ తగుల బెట్టి రాజబాట చేస్తాడు. అపుడే సర్వభ్రాంతులు నశించును.

ఈ ఉత్తబట్టబయలును ఉండజూచి మూలము లేని గుర్తెరిగె శరీరం ఏమిలేదు అని ఒక్కక్షణమైన మరువక అబద్ధమైన స్వప్నము రీతిగా ఉన్నదానిని ఎరిగికాలము గడుపువాడు భ్రాంతిలేనివాడు. వారే పరిపూర్ణులు వారే భ్రాంతిలేని అశీరర గురుసంప్రదాయకులు ఏమిలేని పరిపూర్ణ పరబయలులో ఏమీలేకున్నవారే అచలపరిపూర్ణులు.

యీ మూలములేని గుర్తెరిగె శరీరములోనే ఉన్నవారు. కలలోని వారు జాగ్రత్తయనే మెలుకవనొందినవారు కారు. కలలోని వారే వారు జాగ్రత్త యనే మెలుకనొందినవారు కారు.

యీ శరీరం ఉన్నంతసేపు కలయే గాని మరొకటిలేదు. అందరూ స్వప్నావస్థలో నే ఉన్నారు. యీమూలములేని అధిష్టాన అవ్యక్త చేతన స్వరూపమైన గుర్తెరిగి శరీరం అనే స్వప్నావస్థను. గురుకాటాక్షముచేత మేల్కొనినవారే జన్మరాహిత్యులు తక్కినవారుకారు.

"భ్రాంతిరహితం మిదంమోక్షం" మన్నారు. మొట్టమొదటి భ్రాంతి నేనున్నాను. అంతానాదే అనే అహంకారమమకారమే యెరుకన తొలి భ్రాంతి

దేనిని తెలుసుకుంటే సర్వముతెలియబడుతుందో అదేనీవు దేనిని తెలుసుకుంటే ఇంకా తెలుసుకొనుటకు మిగిలియున్నదో ఆ వస్తువే నీవైయున్నావు. అంటే నిన్ను నీవే మొట్టమొదటగా తెలుసుకోవాలి తదుపరి దేనిని విడిస్తే సర్వ ద్వంద్వములు సర్వానర్ధములు సుఖదుఃఖములు పాపపుణ్యములు జననమరణములు, తొలగిపోతాయి.

అదియును కూడా నీవై అయి యున్నావు. అనగా నిన్ను నీవు మొట్టమొదట నీమీద భ్రాంతిని ప్రేమను తొలగించుకొన్నట్లయితే సర్వము త్యజించిన వాడవగుదువు. నిన్ను నీవు విడుచుటయే త్యాగమనబడును.

యిది యెరుకను విడుచుట ఎగురగొట్టబడె విచారణా నిర్ణయము కనుకనె ఉపదేశ సూత్రములలో మూడవదియైన స్వప్నేప్రతీయ మానాని శరీరం యదాతదా కలలోదోచిన శరీరాలు ఎలాగో అలాగే అనగా కలలో అనేక రూపములు అనేక వ్యవహారములు జరుగుచుండును. తదుపరి మేల్కొనిన తరువాత అవి ఎలాగు లేవో అలాగే యీ జాగ్రతావస్తయందున్న నీవు త్రివిధావస్తలలోకూడా కల భ్రాంతిలాగ నిర్ణయించుకొవలెను.

కల మేలుకున్న తరువాత కలలోదోచినవన్ని ఎట్లు అబద్ధమే అలాగే యీ పిండాండ బ్రహ్మాండ వ్యవహారమంతయు అచలపరిపూర్ణ గురుగురుబోధ సిద్ధాంతనిర్ణయం ప్రకారం విచారణచేస్తే నీకునీవే గొడ్రాలిబిడ్డవు. నీవు పుట్టనేలేదు. గిట్టనేలేదు.

నీవు కల శరీరము నీవు కలనుండి మేల్కొంటే అంతా అబద్ధమని నీవే ఎలా తెలుస్తున్నదో గురుభోధ విచారణ చేత మేల్కొంటే నేను ఏమిలేదు అను నిర్ణయం తెలుస్తుంది. యీలాగు కలదృష్టాంతము చేత పంచదశియైన మూడవ ఉపదేశ సూత్రనిర్ణయము తెలుపుచున్నది.

ఓం

ఓం :- ద్వాదశి : 12 :

-: అచలబోధ సిద్ధాంత, సూత్రములు :-

అయంవ్యర్థః బాహ్యకోపీనభవతి

1 తొలుతనీవెవరివో, నీ వెక్కడ యున్నావో తెలుసుకొనుము - పిమ్మట దేవుడెవరో, ఎక్కడ వున్నాడో తెలియగలదు.

2 "నేను" అను తలంపు లేచుటయే, జన్మము నేను లేను అనితలంచుటయే జన్మరాహిత్యము :

3 బహిర్ముఖ అంతర్ముఖుడైయున్న అధిష్టాన అఖండ చేతన పరమాత్మను. (యెరుకను) : నమ్మియున్నంతకాలము. యెరుక రహితము కాదు.

4 నేను అను అహంకారము యొక్క పుట్టుకను తెలుసుకొనుటయే నిజమైన పరిపూర్ణ బోధ సిద్ధాంత నిర్ణయం.

5 నేను అను అహంకారము, ఎక్కడ పుట్టుచుఉన్నడో, చూడుము - అక్కడే సర్వసంకల్పములు లయముకాగలవు - అదియే పూర్ణస్తితి.

6 జడ్జీ పదవిలో యున్నవాడు. దర్జీ పనికి ఆశించనట్లు - చక్రవర్తి పదవిలో యున్నవాడు. చాకలి పనికి ఆశించనట్లు - అచల పరిపూర్ణ బోధ ఆరూడస్తితి. (దృడము) కల్గినవాడు. ఇల్లా చిల్లర బోధల కాసించడు.

7 అచల పరిపూర్ణబోధ అంత త్వరగా చెప్ప వలసినది కాదు. చెప్పితే చెడతాడు - చెప్పక పోతేపుడతాడు.

8 అందరూ పరిపూర్ణులే కాని "మూలములేని గుర్తెరిగే శరీరరమును," నేను" అని నమ్మియున్నారు కాని వారికంటే నీఘులు లేరు, వారి కంటే పాపాత్ములు లేరు.

9 పరిపూర్ణము ఉన్నదికాని, అందరూ తెలియలేరు. గ్రుడ్డివాడు సూర్యుని చూడలేనట్లు.

10 ఆత్మనాత్మ అడవిలో యున్నవారికి కేవలాత్మయైన పరిపూర్ణ పరబాహ్య నిర్వాణస్తితినెరుగలేరు.

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

11 యెరుకయే బ్రాంతి భ్రాంతియెరుక - "భ్రాంతి రహితం మీద మోక్షం"

12 ఏమిలేని పరిపూర్ణ పరబాహ్య నిర్వాణ పరబయలులో ఏమిలేకున్నవారే భ్రాంతి లేనివారు.

13 "ఉత్తదీ బట్టబయలు. ఏ మిలేదు" మూలములేని యెరుక, అసలుపుట్టనే లేదనె నిర్ణయం ఉన్నవారే. ఏమిలేకున్న వారే నిర్భయులు.

14 తన ఎదురుగా యున్న బహిః ప్రదేశమును. చూచి. అదే పరిపూర్ణ పరబయలని అనుకున్నవారు - వెర్రివారు.

15 మూలములేని గుర్తెరిగే శరీరము ఏమిలేదు. అని ధృడమైతే అచల పరిపూర్ణ పరబయలు - స్వత సిద్ధమయ్యే యున్నది.

16 "అయఃవ్యర్థః బాహ్యకోపీనభవతి" ఏమిలేని అచల పరిపూర్ణ పరబాహ్యమే యున్నది.

17 శరీరానికి మూలములేదు - మూలముకలదనే వారు మూర్ఖులు.

18 మూలములేని గుర్తెరిగే శరీరము ఏమిలేదని నిదుర వచ్చినదాక, తాను చచ్చినదాక ఎపుడు మరువరాదు.

19 తాను, నేను అనే తెరను గురుకృపచేత తీసిచూస్తే అంతా పరిపూర్ణమే.

20 కామెర్ల నేత్రము వానికి, జగత్తంతయు పచ్చగా కాన వచ్చినట్లు అచల పరిపూర్ణ నిర్ణయమెరుగని వారికి - యెరుకే పరిపూర్ణముగా తోచబడును.

21 అహంకారము వదలిన వారికి, జనన మరణములు లేవని సిద్ధాంతము.

22 మూలములేని యెరుకే, తన మూలమును తాను విచారించుకొని - తాను లేనని - మృషయని మూలములేకుండా పోవుటయే పరిపూర్ణ నిర్ణయం.

23 పరిపూర్ణమును శూన్యమని యనరాదు ప్రత్యక్షముగా సర్వకాల సర్వావస్తల యందు సర్వదేశములయందు సర్వము నిండి ముల్లు పెట్టటానికైనా సందులేక నిండి నిబిడీ కృతమై యున్నపరిపూర్ణము శూన్యము ఎలాగు ?

24 అచలముయనగా చలించనిది చలాచలములు కల్గిన సంకల్ప యెరుక నిర్ణయమును తెలియజేసి, నిరసన జేయునది గాన దీనిని అచల పరిపూర్ణ బోధ అన్నారు, యిది వేద వేదాంత సిద్ధాంత పరమ రహస్యము.

25 తానే నేను - నేనే తాను అనే నిన్ను నీవు విడచి చూస్తే పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణ, నిశ్చయస్తితి తెలుసును.

26 వేదమహాక్య నిర్ణయమైన ప్రజ్ఞానం - అహంబ్రహ్మ - తత్వమసి అయమాత్ర అనే బ్రహ్మము నేను, నేనే బ్రహ్మము అనేదే అజ్ఞానము అజ్ఞానమే జ్ఞానమునకు మూలము జ్ఞానమునకు అజ్ఞానమే మూలము యిట్టి జ్ఞానాజ్ఞాన నిరసనయే నిర్భయ నిర్వాణ అచల పరిపూర్ణ బోధ నిర్ణయము.

27 అనుపమానమై అప్రమాణమైన అచల పరిపూర్ణ పరబ్రహ్మమునందు సగుణ నిర్గుణములు చెప్పకూడదు చెప్పితే దోషమే.

28 పరిపూర్ణమును లేదన్నవాడు యెరుకను నిజమన్నవాడు, ఇంకా వున్న దన్నవాడు యీముగ్గురు గాడిదతో సమానము - కలనైనా వీరి యొక్క స్నేహము, చేయరాదు.

29 అహంకారమును వదలినవారు త్రిమూర్తులకన్న అతిశయులు.

30 మూడునాల్గులు పన్నెండు లేనిదే బట్ట బయలు - ఎలాగనగా ?

విశ్వ - తైజస - ప్రాజ్ఞ - ప్రత్యగాత్మ -

స్థూల - సూక్ష్మ - కారణ - మహాకారణ -

జాగ్రత్త - స్వప్న - సుషుప్తి - తుర్యము.

31 పరిశుద్దమైన శుద్ధ నిర్గుణమైన పరిపూర్ణ బోధలో మాత్రమే అపరిశుద్దమైన బురద దిగిన యెరుక - తన్ను తాను గుర్తెరిగి తాను లేకుండా పోయి జన్మ రహితమౌతుంది.

32 అజ్ఞాన అవిధ్య ఆవరణ మరుపుచేత యీచేతనము, జీవుడుగాను ఆత్మానాత్మ వివేకముచేత బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మము - అనుజ్ఞానము చేత, యీచేతనము యెరుకగాను - యీశ్వరుడగుచున్నాడు. యీ యెరుక, మరుపులుగా జ్ఞానాజ్ఞానములుగా యున్న అధిష్టాన చేతన బ్రహ్మమే జన్మకు మూలమగుచున్నది.

33 గురువును విడచితేదోషము, గురువును విడువకపోతే దోషము ఎట్లనగా ? అనంత అధిష్టాన అవ్యక్త అఖండ చేతన గురు స్వరూపము. (అఖండ యెరుక) ను విడువక పోతే దోషము అధిష్టాన అవ్యక్త అఖండ సచ్చిదానంద రహితమైయున్న అచల పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణమైన పరమ"గురు"వును వదలితే ఘోర నరకము.

34 ఏసాధనలు లేంది, పరిపూర్ణ బోధ ఏసాధనలచేత యెరుక రహిత మౌతుందో యెరుకకు యెరుకైతే, ఏసాధనలు లేవు, కాన సాధనల యందు మునిగిన వారు అరణ్యములో దారి తప్పిన కుక్క దారిదొరకక తిరిగి తిరిగి ఎలా చస్తుందో, అలాగే సాధనలనే భ్రాంతి అరణ్యములో పడి జాగ్రత్త పొందక సాధన యొక్క మూలము తెలియక పోతె అరణ్యములో దారి తప్పిన కుక్కలాగ చస్తాడు.

35 యిది "గురు" బోధ సిద్ధాంతం అఖిలానికి, ఆత్మగురువు ఆత్మకు "అచలం" గురువు అఖండమై అధిష్టానమై సత్తు చిత్తానందమై యున్న చైతన్య గురు పరమాత్మ అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణమైన గురు పరమును చెందాలి, ఇట్టి పరమే పరమ గురువు, కాన యిట్టి గురు పరముకంటే ఎక్కువైనది లేదు యిదే గురు గురు బోధ సిద్ధాంతము.

36 స్వప్నము అబద్ధమని జాగ్రత్త వలన తెలిసినట్లు। యిట్టి జాగ్రత్తను కూడా జాగ్రత్తగా పరిశీలించి జాగ్రత్తలో జాగ్రత్తనొంది, అట్టి జాగ్రత్తగా కూడా స్వప్నము వలెనే లేకుండా పోవును అపుడు అంతా పరిపూర్ణ పరబయలేతప్ప ఏమీలేదు.

37 "ఉన్నది బయలు" లేనిది యెరుకయని యెరుకకు యెరుకవాలి అలాకానంత కాలము ఎన్నియో జన్మలు ఎత్తవలసి యుండును కాబట్టి యెరుక సంగతి యెరుకకే ఎరుక జేసితే తన లేమిని తానే గుర్తెరిగి తానే లేకుండా భస్మాసురుని భంగి భస్మమైపోవును.

38 పరిపూర్ణము (గురువు) యెరుక (శిష్యుడు) యివి రెండు వేరు వేరుగా యున్నవి గురువనె అగ్నిని, శిష్యుడనే కర్పూరము. ఎపుడు తగులుతుందో అపుడు ఏకముగా వెల్గి మలిగిపోయి ఏమీలేకుండా పోవును యిదే గురుశిష్యరహతం యిట్టి స్వరూప రహితమే పరమపద నిర్వాణము.

39 అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణస్తితిని పొంది ధృడ నిశ్చయము కలిగినవాడు మహావాక్యాది వ్యవహారములకు భ్రమజెందడు ఎలాగంటే కుక్కలు మొరిగితే ఏనుగులు భయపడినట్లు విసనకర్ర గాలికి, పర్వతము ఊగనట్లు చలించడు.

40 పరిపూర్ణ పరబయలనగాఅవకాశంశమైన ఆకాశ బయలుకాదు అకాశము దానికతీతమై సూర్య దహర, నిరవయా మహాకాశములును కాదు వీటి అన్నింటికంటే అతీతమై తేజోంధకార రహితమై రాకడుపోకడలేనిదై, రాకడ పోకడ కల్గిన దానికి అవకాశమును గాని, యునికిని గాని, గుర్తెరుగనిదై సర్వకాల సర్వావస్తలయందు అచలమై పరిపూర్ణమై బట్టబయలై యున్నదేదో అదే పరిపూర్ణ పరబయలు.

41 అనంతమై ఆదిమద్యాంత రహితమై అంతటా యున్న అచల పరిపూర్ణ పరబ్రహ్మమును గురించి ఎంత చెప్పినా అసంపూర్ణమేనని మాటలాడ జాలక మౌనమువహించారు పెద్దలు, అది ఆవాఙ్మానస గోచరం అందుచేత తుదకు మాటరహితమైన మౌనముచే పరిపూర్ణ బ్రహ్మమును ప్రకటించిరి.

42 అవిద్యా ఆవరణ విక్షేపమనే, హృదయ గ్రంధియే మూలములేని గుర్తెరిగే శరీర మని, అది యేసర్వభ్రాంతులకు మూలమని, జాగ్రత్తలో జాగ్రత్తయందు నిలచి, విచారించి, పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణమై, సత్యమై నిత్యమైయున్న అచల పరిపూర్ణ స్తితి నొందవలయును.

43 నేను అనే అహంకారము నాదియనే మమకారము, యీ అహంకార మమకారములతో కూడియున్న మాయాయెరుక భ్రాంతితొలగి పోయినపుడు నీవే పరిపూర్ణడవౌతావు అదే నిర్వాణస్తితి.

44 మనిషి తన యొక్క నామ రూపమును విచారించి తాను రూప నామములేని వాడనని తెలుసుకొనేనంతవరకు, రూపనామ క్రియారహితమైన పరిపూర్ణ పర బాహ్యస్తితిని పొందలేడు.

45 దేహమున్నంత వరకు తాపత్రయాది దుఃఖములు తప్పవు, ప్రాణమున్నంత వరకు ఆకలి దప్పులు తప్పవు మనస్సున్నంత వరకు సంకల్ప వికల్పములు తప్పవు, కానసర్వ అనర్ధములకు మనస్సేకారణము, మనస్సును విచారణ ద్వారా పరిశుద్ధమొనర్చిఅధిష్టానమైన అఖండ పరమాత్మయేతానని తానే పరమాత్మయని, తలచి తాను లేని నిర్ణయమును పరిపూర్ణ బోధయందు విచారించగా, లేనిదాయెను. అట్టి విచారణ ద్వారా సర్వము తానైన నీవు లేకుండా జేసుకొనుటయే జన్మకొచ్చిన ఫలము.

46 దేనిని తెలుసుకుంటే సర్వము తెలియబడి యిక తెలుసుకొనుటకు మిగిలియుండదో, అదేనిన్ను నీవు తెలుసుకోవడం, దేనిని విడిస్తే అన్నీ విడువబడతాయో అదే నిన్ను నీవు తెలుసుకొని నిన్ను విడువడం, మొదట నీపై నీకు భ్రాంతి రహితమైతే సర్వము నందు భ్రాంతి రహితమౌతుంది. భ్రాంతి రహితమే - జన్మ రహితము, జన్మ రహితస్తితి యెరుగుటయే మానవ జన్మ యొక్క సాఫల్యత (భ॥గీ॥ 9-1)

ఓం :- షోడశి : 16 :

అచల సిద్ధాంత యెరుక నిర్ణయ సూత్రములు

నిర్మూలమే తదజ్ఞాన శరీరం నాస్తి కేవలం

1 సర్వము నందుండి, సర్వమును గుర్తెరుగుచున్నదేదో, అదే యెరుక.

2 రూపనామక్రియలు లేక జనన మరణములేనిది పరిపూర్ణ పర బాహ్యము రూపనామ క్రియలు కల్గి జనన మరణములతో కూడి యుండునది, యెరుక.

3 "మూలములేని గుర్తెరిగే శరీరమేమీలేదు" యిదే అఖండపుటెరుక.

4 యెరుకను నమ్మిన వారికి ముప్పు తప్పదు ఎలాగంటే పాముతో చెలిమి పులితో సహవాసము చేసినట్లే.

5 చావు పుట్టుకలు కల్గిన యీ ఖండా ఖండ యెరుకను విడిపించు కొనుటకు యీ మానవ జన్మయే తగియున్నది.

6 యీ యెరుక బ్రహ్మరాక్షసి వంటిది హరి హర బ్రహ్మాదులే యీ యెరుక దెబ్బలకు ఝడిసిరి ఒక్క అచల గురుకృ పాలబ్డునికి తప్ప తాను మృషయని హుళ్ళక్కయని ఎంతటి వారికిని గూడా తెలియనివ్వదు.

7 అద్వైత అఖండ యెరుక(మాయ) భ్రాంతి లోయున్న వారు అచల పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణస్తితి నెరుగలేరు.

8 దేహాదిదృశ్య ప్రపంచమును నేననుట యినువ సంకెళ్ళు। జీవ బ్రహ్మైక్యజ్ఞాన పరమాత్మయే నేననుట బంగారపు సంకెళ్ళు యీ రెండునూ జన్మ ప్రతి బంధకములే.

9 నేనే బ్రహ్మము, బ్రహ్మమేనేను అను అహంకారమే మహదాహంకారము యిట్టి అహంకారమే జనన మరణ ఘోరసంసార, నరకము.

10 విత్తె చెట్టై, చెట్టే, విత్తైయినట్లు పాపమునందు పుణ్యము పుణ్యమునందు పాపము జన్మయందు మరణము మరణమునందు జన్మము ఏలాగున నధిష్టించి యున్నదో, యెరుక దేహములకు ఎంత మాత్రము బేధములేదు.

11 అహంకారము వదలిన వారు త్రిమూర్తులకన్న అతిశయులు.

12 అహంకారము లేని వారికి జనన మరణములు లేవని సిద్దాంతము.

13 సర్వభ్రాంతులకు మూలము, మూలములేని గుర్తెరిగే శరీరమే.

14 తానే బ్రహ్మమని ఆశించినవాడు. కుడితిలోపడ్డ ఎలుక చందమున తన్ను కొనిచుస్తాడు.

15 నీరుల్లి పాయను వలిచిన కొలది పలుకే మియులేనట్లు యీ నేనను. అహంకారమును విచారించితే ఏమిలేదు.

16 ఆవరణ సహితులకు ఆవరణ రహిత మందలి - వాక్యార్థముల యందు సత్యముగోచరింపదు.

17 అహమను (యెరుక లేకమాయ) క్రూరరాక్షసిని మీరు త్యజించియున్న ఎడల యీ బాహ్య ప్రపంచమున మీకు శత్రువే పొడగట్టడు.

18 జన్మ జన్మల నుండి, మాయయనే, బ్రహ్మరాక్షసిని అచల గురుకృపా కటాక్షమనే ఖడ్గముచేత, మొదలంట నరకవలెను.

19 వుండి లేక యున్నవాడు, తెలిసీ తెలియని వాడు, విడువక విడచిన వాడు వీరే యెరుకలేనివారు, ఎలాగంటే పట్టువిడచిన మండ, మబ్బు విడచిన యెండ మొగుడు విడచిన ముండ! యిటువంటి వారే యెరుకలేని వారు.

20 గురూపదేశము లేకపోతే గురుతు రహితముకాదు గుర్తురహితము కాకపోతే భ్రాంతి రహితము కాదు! భ్రాంతి రహితము కాకపోతే జన్మ రహితముకాదు తెలియని వాడు గురుసాంప్రదాయకుడు కాడు.

21 ఎంతటి వేడి నీటి చేతనైనను యింటి కప్పు తగలబడనట్లు సామాన్యాది, అల్పబోధల వల్ల యెరుక, (మాయ) నశించదు.

22 పెరుగును కవ్వముచే మదించిన వెన్న తనంతట తానే పైకి వచ్చు విధముగా తత్వ పరిశోధనము వలన తన స్వరూపమైన జ్ఞానము బయల్పడును.

23 కాలికి ముల్లు గ్రుచ్చుకొనినచో యింకొక ముల్లుచే తీసి, రెంటిని పార వేయునట్లు యెరుకను యెరుక చేతనే తెలుసుకొని యెరుకను రహిత మొనర్చవలెను.

24 పరమాత్మస్వరూపమే యైనను అజ్ఞానముతో కూడి త్రిగుణములకు బద్ధుడై దేహాదిదృశ్య ప్రపంచమున తగుల్కొని నేను జీవుడను, అనుకించజ్ఞత్వము నాపాదించుకొని తన నిజరూపమును మరచి యుండుట.

25 అధిష్టాన అఖండ సచ్చిదానంద, స్వరూప అశ్వత్థమహావృక్షమునకు పాప పుణ్యములు అనే రెండు బీజములు గలదై అసంఖ్యాక వాసనా సమూహమే మూలముగలదై! త్రిగుణములు కాండములై! పంచభూతములే కొమ్మలై ! యింద్రియములే ఆకులు రెమ్మలై! యీషణ త్రయములనే మూడు బెరళ్ళు కలదియై! తాప త్రయాదివాత పిత్తశ్లేషమనే రోగములు గలదియై, సుఖ దుఃఖములనే ఫలములు గలదియై! పిండాండ బ్రహ్మాండోపాదులుగా సప్తఅధోలోక సప్త ఊర్ధ్వః లోకముల వరకు వ్యాపించి యున్నది. యిట్టి అఖండ అనంత అధిష్టాన చేతన మహా అశ్వత్థ వృక్షమును పరిపూర్ణ అచల గురుబోధయనే ఖడ్గముతో చేధించవలెను.

26 బీజము క్షేత్రమున బడి వివిధములైన శాఖోపశాఖలుగా పత్ర పుష్ప ఫలశోభితమై అనేక విధముల గోచరించునట్లు సర్వబ్రహ్మాండమునకు ఆధారమైన అఖండ యెరుక (మాండ) బీజమువలె అవ్యక్త - ముహాత్రా - మహా దాంకారపంచతన్మాత్ర పంచభూత సృష్టిరూపముగా పరిణమించుచున్నది.

27 ఇల్లు తగల బడునపుడు నీవు తక్షణము దానిని ఆర్పుటకు ప్రయత్నించెదవు నిప్పు ఎలా అంటుకొనినది ఎలా పుట్టినది అని తర్కము చేయము గదా! అలాగే మూలము లేకనే వచ్చిన మాయను ఎలావచ్చినది ఎందుకు వచ్చినది. అనివాదించక దానినంతము చేయుటకై ప్రయత్నము చేయుము.

28 మూలములేనట్టి దేహాది దృశ్య ప్రపంచమును, దానికారణమును అంటే మనస్సును, మనమే సృష్టిజేసుకొన్నాము తాను సృష్టించుకొన్న వాటిని చూచి తానే భయపడుచున్నాడు కర్మ-జన్మ-జన్మ-కర్మ యనులంపటముతానే తయారు జేసుకొనినాడు కానయింతకంటే మాయ ఏముంది.

ఓం :- పంచదశి : 15 :

భూమసిద్ధాంత యెరుక రహిత సూత్రములు

స్వప్నే ప్రతీయమానాని శరీరం యధాతదా

1 గురూపదేశము లేకపోతే గురుతు రహితము కాదు గురుతు రహితముకాకపోతే భ్రాంతి రహితముకాదు భ్రాంతి రహితము కాక పోతే జన్మ రహితము కాదు!

2 "స్వప్నే ప్రతీయమానాని శరీరం యదాతదా" కలలో దోచిన శరీరాలు ఏలాగో అలాగే.

3 "యమూసామాయ" ఏది లేనిదో అదే మాయ ఎలాగంటే వంద్యా పుత్రుడు రాజ్యపరిపాలనచేసినట్లు.

4 పుండు ఒకచోట వుంటే ఔషధము ఒక చోట పెడితే మానునా దాని మూలము దానికి తెలిస్తేనే కాని అది పోదు.

5 ఔషధము చేత వ్యాధి పోయినట్లు అన్నముచేత ఆకలి తీరునట్లు నీటిపానముచే దప్పిక తీరునట్లు గురుము ఖతా గురు వాక్యము చేతనే యీ యెరుక పోవును.

6 యీ యెరుక యెండ మావుల రీతిగా కుందేటి కొమ్ము వతుగా గొడ్రాలి బిడ్డ వతుగా రజ్జు సర్పరీతిగా శశివిషాణ వతుగా లేని దేవున్నట్లు తోచబడుతూయున్నది.

7 అహంకారము, శాశ్వితముకాదు నీటి బుగ్గ వంటిది నిప్పు మీద పొగ వంటిది మేఘము వంటిది. తామరాకుపై నీటి ముత్యము వంటిది ఉరుము మెరుపు వంటిది కనుక అహంకారమును నమ్మితే బుడ్డను నమ్మి ఏరుదాటుట లాంటిది.

8 గురూపదేశానంతరం అహంకార ముండదు ఉ:- సింహోమును జూచిన ఏనుగుచందమున గరుత్మంతుని చూచిన పాము చందమున అగ్నిముట్టిన కర్పూర చందమున సూర్యునిగన్న నల్ల కలువ చందమున పులిని గన్న మేక చందమున గురూపదేశానంతరము యెరుక యుండదు,.

9 యీ యెరుక ఎక్కడ రహిత మౌననగా నిస్సంకల్ప స్తితి చలన రహితమైన అచల పరిపూర్ణమునందు మాత్రమే అనేక సంకల్పములతో కూడియుండిన తాను పరిపూర్ణమై పోవును అట్టి యెరుక అచలమైనపుడు మాత్రమే కోరలు పీకిన పామువలె చచ్చినట్లు పడియుండును.

10 యీ యెరుక తన మూలము తానే విచారించి, అంతా తానే అయి అహంకారముతో భస్మాసురుని భంగి భయరహితమైన నిర్భయ నిర్వాణ పరబయలులో లేకుండా పోవును.

11 శ్లో॥ అసతకి శశి శృంగాదేః మృగతృ ష్టాంభ సోయదా
ఆలోక నాథలభ్యస్యవేదృక్ స్వాత్కల కారణం. (ని.ఉ : అ : 22 8 మం)
కుందేటి కొమ్ము - ఎండమావుల యందు నీళ్ళు - ఎప్పుడైన పుట్టినవా అలాగే యీజగత్తు పుట్టుక పోతే ఇకదాని కారణంకోసం శాస్త్రాల్లో వెదుకుతారు పండితులనే మూఢులు.

12 అవిధ్యా ఆవరణములచే యున్న యెరుక - తనకు తానే విచారించుకొని ఆవిచారించిన జ్ఞానము చేతనే దగ్ధమై పోవును, ఎలాగంటే కట్టె నుండి పుట్టిన అగ్ని కట్టెను దహించు విధమున పురుషుని యొక్క అవిధ్యనశించి పోవును. (భాగ : తృతీ : 64 పే).

13 రజ్జువు వలే పూర్వము బ్రహ్మమొక్కటియే యుండెను రజ్జువునందు సర్పము గోచరించినట్లు బ్రహ్మమునందు మాయతెలియుచున్నది. సర్పము రజ్జువును కలుషితము చేయలేదు. మాయ బ్రహ్మమునంటలేదు సర్పము ద్రష్ట యొక్క మనసులోనే యున్నదికాని రజ్జువు నందులేదు. అలాగే మాయకూడ జీవుని అంతఃకరణమునకు సంబంధించినదే ఆది బ్రహ్మమునందు లేదు. (భాగ : తృతీ : 25 పే)

14 తాడు పాముగా మారగ పోయినప్పటికి తాడుగానే యున్నప్పటికిని పాముగా చూడ్డం. భయకంపాదులను భావించడం. ద్రష్టయైన వాని బుద్ధి వలన అజ్ఞానం సంభవించుచున్నది.

15 సర్వ సంకల్పములకు కారణం మనస్సు దీనికి కారణం బుద్ధి దీనికి కారణం జ్ఞాత దీనికి కారణం ఆత్మ దీనికి కారణం సర్వాధిష్టానమైన పరమాత్మయే కాన దీనిని అచల పరిపూర్ణ గురుముఖతా గుర్తెరిగి కార్యకారణ రహితస్తితి యైన అచల పరిపూర్ణ పరబాహ్యమునందు మాత్రమే కార్య కారణ రూపమగు మాయా భ్రాంతి సమూలముగా నాశన మగును.

16 మాయ యెరుక భ్రాంతిలో చిక్కి నానదేవతలకు మ్రొక్కుచు కామ బుద్ధిని పెంచుకొన్నవాడు సాలెగూటిలో చిక్కుకున్న పురుగువలె కఫంలో పడ్డ యీగవలె, పట్టు కాయలో పట్టుదారాల మధ్య పట్టుబడ్డ పట్టు పురుగు వలె జనన మరణ ప్రవాహరూప - ఘోర సంసార పారా వారంలో మునిగిపోదురు.

17 సర్పముగా తెలియునది వాస్తవానికి రజ్జువే సర్పమునకు రజ్జువు అధిస్టాముగాయున్నది నామరపాత్మక మగు జగత్తునందు నిజానికి అధిష్టాన అఖండ చైతన్య బ్రహ్మమే యున్నది కార్యరూపముగా తెలియవచ్చు జగత్తునందు బ్రహ్మయే పరివాప్తమై యున్నది.

18 పొలములో ధాన్యమును పండించినట్లు మానవ దేహమనెడి క్షేత్రములో జ్ఞానమనెడి పంట పండించి, అట్లు పండిన పంట మరలా పంటకు ఆధారమైనట్లు దేహి దేహమునందు సర్వ కర్మలు జేసి అట్టి కర్మలు అనుభవించుటకై మరలా జన్మనెత్తుచున్నది. కాన సద్గురు ముఖతా కర్మ జన్మ అనే పంటకు ఆధారమైన బీజమును దహించివేయవలెను.

19 భ్రాంతి మూలం మిదంజగత్ భ్రాంతి రహితం మిదం మోక్షం. భ్రాంతి యనగా ఉన్న వస్తువును యదార్ధముగా గ్రహించ లేక వేరొక విధముగా బావించుట ఎలాగంటే ఎండ మావుల జలము రీతిగా - కాన భ్రాంతియే సర్వఅనర్ధములకు మూలం అట్టి భ్రాంతి రహితమే జన్మరహితము.

పూర్ణబోధ సిద్ధాంత గురువు యొక్క ధర్మ నిర్ణయం

1 అహంకారము లేని గురువే అచల పరిపూర్ణ గురువనబడును.

2 త్రివిధ మంత్రార్ధముల నిజమును బయలు వరచి బయలులో బయలై బయలనే భ్రాంతి లేక నిర్భయులై యుండు వారే నిజ గురువులు.

3 పరిపూర్ణమును యెరుకను యెరుకోద్భవమును యెరుక జనుచోటును యెరుకను విడచే పద్ధతిని ఎరిగించువారే పరమగురువులు.

4 సప్తావరణ భ్రమసహిత హృదయ గ్రంధితో గూడిన యెరుకను రహిత పరచుటకై ఎల్లపుడు శిష్యునకు పరిపూర్ణ బోదచేయువారే నిజగురువులు

శ్లో॥ అవిద్యా హృదయ గ్రందిం. బంద మోక్షభ వేద్యతః
త్వమేవ గురురిత్యాగ హుర్గురు. శబ్దార్ద వేదితః

5 పరుశవేది యినుమును బంగారముగా మార్చునట్లు పరిపూర్ణ పరబ్రహ్మవేత్తయగు అచల సద్గురువు తమ్మా శ్రయించిన శిష్యులకు యెరుక రహిత మొనర్చి పరిపూర్ణ బ్రహ్మ స్వరూపులుగా చేయువారే పూర్ణ గురువులు.

6 "శిష్య విత్తాపహారకః" "శిష్య వృత్తాపహారకః" శిష్యుల యొక్క ధనమున హరించక శిష్యుల యొక్క హృదయ పరితాపమైన జన్మ బంధమును బాపువారే అచల గురువులు.

7 ఆచరణ రూపమైన ప్రబోధతో యెరుకను నిరసించువారే నిజగురువులు.

8 కండ్లు, ముక్కులు, చెవులు మూసుకొని చూడ మని చూపించి అహంకారమును నిలిపేవారు గురువులు కారు.

9 నడి నెత్తిన చెయ్యిబెట్టి నీవే నేను నేనే నీవు అను వేదాంతసారమహ వాక్యములను చెప్పి తనను తాను నిల్పి తానును రహిత పరచలేనటువంటి వారు గురువులుకారు.

10 నడినెత్తిన చెయ్యి బెట్టి, బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము అను అహం బ్రహ్మయగు మహదాంకారమును నిలిపి, జనన మరణ భ్రాంతి సహితములో పడద్రోయువారు గురువులు కారు.

11 పది రెంటి భావమును పదహారు భావమును తెలియజేసి పదహారుభావమును పదియైదుతో తీసివేయువారే సద్గురువులు.

12 గురువు అహంకార, మమకారములు లేనివాడై యుండవలెను.

13 శిష్యుడు ఏమైనా తొందర పడునీగాక గురువు ఓర్పు సహనము కల్గియుండవలెను.

14 గురువు సాంఖ్య తారక అమనస్క అచల పరిపూర్ణ నిర్ణయములు తెలిసిన వాడైయుండవలెను.

15 మొదట సాంఖ్య తారక అమనస్క మహావాక్య నిర్ణయములు తెలిపి ఆచరణకుదిరి బ్రహ్మమే తానై యున్నపుడు మాత్రమే నేనే బ్రహ్మనను నేనును తీసివేయుటకు అచల పరిపూర్ణ బోధ చేయాలి.

16 శిష్యునకు శాస్త్రదృష్టాంతము లేని ఉపదేశ మెన్నడు చేయరాదు. ఎందుచేతనంటే అనేక ప్రమాణములచే పాప పుణ్యములనే భ్రాంతిచే మాయ ఒప్పుచున్నది. అట్టి మాయను అ ప్రమాణమైన అచల పరిపూర్ణ బోధ సౌజ్ఞచేత ఎగుర గొట్టవలెను.

17 యీ మాయ యెరుక నేను నాది యను అహంకార మమకారములచే యున్నది నేను నాది యనే మమకారము పోవలెనంటే నేను నాది యనే మమకారములేని గురువు కావలెను.

18 తన దగ్గరకు చేరిన శిష్యులపై కరుణామృత దృష్టిచే త్రివిధ ప్రసాదముల ప్రసాదించి జన్మ రహితస్తితిని తెలుపు వారే నిజగురువులు.

19 "గుకారంచ గుణాతీతం రుకారంచ రూప వర్జితం" గుణ రూపములు లేని పరమ గురుస్వరూపమైన పరిపూర్ణ పరమగురువును బయలు వరచలేక ప్రతిమ గురువుల బెట్టి పూజ చేయించే వారు పరమగురువులుకారు.

20 అచలుల మని అచల గురు సాంప్రదాయకులమని సచలమైన ఆత్మ నాత్మలు గాయుండబడిన సచల బ్రహ్మము యొక్క నిర్ణయమే తెలియలేనివారు. దానినెలా తీసి వేయగలరు. వారు సచలులే గాని అచల గురువులుకారు.

21 యెరుక భ్రమకల్గు శిష్యుని పరితాపము మాన్పునట్టి పండిడెతడో గురువాతడుగాని పొట్టకొరకు వేష బాషలు గలవారై గురుబోధ జేసేవారు గురువంచెకులేగాని గురువులుగారు.

22 జనన మరణములనే భవ భయమును తీర్చువారే గురువులు.

23 మూలము లేని గుర్తెరిగే శరీరమును ఏమీ లేదని తెలుపు వారే ఏమీలేనివారు.

24 శిష్యుని యొక్క ఆశయమునకు తగినట్లు బోధ జేసి ఆతని యొక్క సంశయమును తీర్చువారే సద్గురువులు.

25 ప్రపంచాతీతుడై స్వార్ధరహితుడై పరమార్ద విచారణా మగ్నుడై జలజ పత్రము సలిలమంటనీరీతిగా యుండి బోధ చేయు వారే బోధగురువులు.

26 అచల పరిపూర్ణ పరమగురువుయైన సద్గురువు భ్రమర కీటక న్యాయమున కీటకమును మాటుబెట్టి నోటదెచ్చి గూట బందించి నోట బోధించి పురుగు యొక్క రూపమును మాపు చేసినట్లుగా తన రూపు జేయువారే బోధగురువులు.

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

27 సత్వగుణ ప్రదానియై బ్రహ్మత్వంబున జ్ఞాన బీజంబునాటి రజోగుణ ప్రధానియై విష్ణుత్వంబున జ్ఞాన బీజమును పోషింపుచు తమోగుణ ప్రదానియై రుద్రత్వంబున పెంచిన జ్ఞానంబును త్రుంచి యెరుకను నశింపజేయువారే నిజగురువులు.

28 యెరుక పరిపూర్ణంబులు యెరుకతో నెరుగజేసి యెరుకను లేనిదని తెలుపు వారే నిజగురువులు.

29 బాధ రూపకమైన ఘోర సంసారంబును అచల పరిపూర్ణ ప్రభోధచే బాధను బాపిన వారే బోధ గురువులు.

30 తెలివిగల గురువైతే తెలివితో గూడిన బాష్యములనే త్రాళ్ళతో బంధించి మాయలో బడద్రోసి భ్రాంతులలో ముంచి తుదకు తేలనివ్వక జనన మరణ ఘోర సంసార ప్రవాహములో బడ ద్రోయుదురేకాని దాటించలేరు.

31 తెలివిలేని గురువైతే, తెలివితో గూడిన మాయ భ్రాంతుల యందు పడద్రోయక, ఘోర సంసార ప్రవాహమును దాటించగలరు.

32 తనను అవమాన పరచిన శిష్యుని గూడ ఆశీర్వదించే అమృత హృదయుడు సద్గురువు తనను గాయపరచిన శిష్యుని గళము నుండి కూడ అమృత నాదమును ఆలకించవలెనను ఆశయముగల వాడే ఆచార్యుడు.

33 పెద్దల సేవ గురుసేవ జేసి వారి అనుగ్రహమును పొంది శ్రోత్రియం బ్రహ్మనిష్టుడై యుండి. తన్ను చేరిన శిష్యునకు గురుబోధ యొక్క మర్మధర్మములను ఉపదేశించి జన్మరహితస్తితి యైన పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణులంజేయు వారే దేశికులు.

34 అచల పరిపూర్ణ నిర్వాణస్తితి కల్గిన సద్గురువు తన యొక్క కరుణామృత దృష్టిచేత శిష్యుని యొక్క శారీరక, మానసిక, నైతిక ఆధ్యాత్మిక తాపత్రయాది హృదయ పరితాపములన్నియు దగ్దమొనరింపజేసి పరిపూర్ణ స్తితి కలుగజేయువారే పూర్ణ గురువులు.

35 పవిత్రమైన **"గురు"** స్థానమునలంకరించిన వారు అరిషడ్ వర్గాది రాగద్వేషములకు వశపడకూడదు ఏ ప్రాణికిని మనో వాక్కాయముల హని చేయకూడదు పరుల ధనమును కొరకు బ్రహ్మ చర్యమును పాటించుచు "మమాత్మ సర్వ భూతాత్మ" అనుపద్ధతిగా సర్వ భూతముల యందు దయకలవాడై తనకపకారము చేసిన వారియందు కూడ అనుగ్రహబుద్ధి కల్గి పరిపూర్ణ గురుసాంప్రదాయక పద్ధతిగా నడచి నడిపించగల సమర్థుడే సాంప్రదాయక సద్గురు వనబడును.

36 పుక్కిట పురాణములతో బోధలు చేయుచు అక్కడక్కడ గురువులు చెప్పే కొన్ని మాటలు విని నానా గ్రంధములు చదివిన మిడిమిడి జ్ఞానములో వచనములను గ్రామపోను లాగ వాగుచు శిష్యుల చిత్తాను సారము నడచుచు దేబెవలె వానికణిగి మణిగి యుండి యెరుక పరిపూర్ణముల నిర్ణయ మెరుగక గురువై తిరుగువాడు గ్రుడ్డివాడే.

37 గురువు వలన ఆజ్ఞపొందకనే గురువై లోకములో గౌరవమర్యాదలు సంపాదించు కొరకై ఉపచారాది పాదపూజలు చేయించుకొనుటకు మాయ మాటల చేత పామర జనులను కొంతమందిని శిష్యులుగా జేసుకొని మంత్రమును చెవిలో ఊదువాడు నాలుకపై వ్రాయువాడు సద్గురువు కాడు వాడు భూమికి బరువు.

38 తన గురువు వలన సర్వ వేద వేదాంత గ్రంధముల పరిశీలన జేసి అనుభవము కల్గినవాడై సాధన చతుష్ట సంపత్తి గలవాడై సాధనలన్నియు దాటి ఏసాధనలేని పరిపూర్ణ గురు త్రివిధప్రసాదముల నిర్ణయమెరిగిన వాడై గురువు గురుస్వరూపము అనుభవము ఒక్కటియే యనిగ్రహించి నిష్కామ బుద్ధితో బోధ జేయువాడే బోధగురువు.

39 గురువగు వాడు ఒకే అభిప్రాయము కల్గియుండరాదు. మహాద్వైత నిర్ణయము కల్గి నిరాకార నిరుణ పరిపూర్ణ పరమ పద గురుగోప్యమును తెలియజేయు వాడైనప్పటికిని అవాఙ్మానస గోచర అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్ణయమును గురించి, ముందు బోధించక ద్వైతా ద్వైత విశిష్టాద్వైత పద్ధతులను

సాంప్రదాయ సిద్ధాంతముల నెరిగిన వాడైయుండి సాంఖ్య తారక అమనస్క మహా వాక్య పద్ధతుల ద్వారా ముందు కర్మ భక్తి ధ్యానము జ్ఞానము వైరాగ్యములను అనుష్టానముల ద్వారా నడిపించుచు తుదకు బ్రహ్మమే నేను నేనే బ్రహ్మమను అఖండ పరబ్రహ్మ స్వరూపమునే పొందింపజేసి తదుపరి సచ్చిదానంద రహిత పరిపూర్ణ పరబయలు నిర్ణయమును తెలియజేసి మాయ యెరుక భ్రాంతి యందు భ్రాంతిని రహిత మొనర్చవలెను యిట్టి సర్వావిధ అర్హతలు గలవాడే అచల పరిపూర్ణ పరబ్రహ్మనిర్వాణ పరమగురువనబడును.

40 సద్గురువెపుడును సాధన చేయువాడుగా యుండవలెను సాధనల యందుత్తీర్ణుడ నైతిని యను అహంకారముతో సాధనలను మానరాదు "ఏసాధనలు లేంది పరిపూర్ణ బోధ" కాని ఏసాధనలు లేని సాధనలలో కర్తృత్వ రహిత కర్మాచరణ ద్వారా నిష్కామ బుద్ధితో ఎపుడు సాధనచేస్తూ వుంటేనే ఏసాధన లేని స్థితి, తనకు కుదురుతుంది కనుక నిజమైన గురువు అట్లు మానడు "పరిశుద్ధాచారముల కలిగి శిష్యులతో బెట్టుగా యుండక చనువుగా మెలగి బ్రహ్మజ్ఞానమునకు ఏసాధనలు అవసరమో అట్టి సాధనల నెరిగించుచు శిష్యులయొక్క యోగక్షేమముల రయుచు పెడత్రోవల పడనీయక కంటికి రెప్పవలె కాపాడుచు తన కరుణామృత దృష్టిచేత భ్రాంతి రహిత మొనర్చి శిష్యుని పరిపూర్ణునిగా చేయువాడే పూర్ణ గురువనబడును.

41 శ్రేష్టులు పెద్దలు గురువులు ఏవి ఆచరించెదరో అదియే జను లాచరించెదరు కాన గురువు యైనవాడు జాగ్రత్తగా వేదాంతశాస్త్రాచారముల సాధనలు, వదలక జ్ఞాన మార్గమున నడచుచుండవలెను చెప్పునదొకటి చేయున దొకటిగా యుండ కూడదు తనకు ఏసాధనతో అవసరములేనప్పటికిని లోకము కొరకై చేయవలెను కొందరు గురువులు నేను చేసినట్లు చేయవలదు చెప్పినట్లుచేయు మందురు యిది తప్పు వీరు బూటకపు గురువులు.

42 శిష్యుని గుణలక్షణములు మాత్రమే చూడవలెను కాని ఆస్తిపాస్తులను అధికార గౌరవములను ఏ మాత్రము యోచించ గూడదు అట్టి హృదయ పాత్రను తెలుసుకొనునట్టి శక్తిగల ఉత్తమ గురువు లేగురువులనబడును.

43 గంధపు చెక్క కొవ్వత్తి తాను అరిగిపోతూ సుగంధాన్ని లోకమున కందించునట్లుగా మంచివారు సద్గురువులు ఎన్నికష్టములొచ్చినను నిష్టూరములొచ్చినను దయ కరుణ క్షమ అనేటటువంటి పరిమాళాన్ని లోకానికందించగలరు.

44 గురువులు లక్షమంది లభిస్తారు కాని సచ్ఛిష్యుడొకొక్కడయినా దొరుకునో దొరకరో చెప్పలేము ఎందులకనగా గురువు ఉపదేశించిన దానిని ఆచరణలో పెట్ట గలవారు చాలా అరుదుగా యుంటారు.

45 గురువు గంగా భవాని వంటి వాడుగా యుండవలెను గంగానదిలో పెంట కుప్పలను చెత్త,చెదారమును ఎంత పడ వేసినను దాని పవిత్రతకు ఏలో లోపమును రాదు అట్లే గురువు కూడా దూషణ భూషణములకు అతీతుడుగా యుండును.

46 గురువు అంటే (1) మొదట తనలో సంశయము లేకుండా చేసుకోనువాడు కావాలి (2) యితరుల సంశయాలను నేర్పుతో సత్యకథనంతో పోగట్ట గల మేధాశక్తి సంపత్తి గలవాడు కావాలి (3) ఎంతటి కఠిన విహీనమైన వాక్య విషయాన్ని శిష్యుని హృదయంలో హత్తుకొనేట్లు చేయగల వ్యాఖ్యాన కుశలుడు కావాలి అనిత్యం ఏదో నిత్యం ఏదో తన భావనాబలంతో నిరూపించ గల వివేక వంతుడు కావాలి యీ నాలుగు లక్షణాలు ఏమాత్రం హీనత లేకుండా ఉన్న వ్యక్తినే గురువుగా గుర్తించవలెను.



పూర్ణ గురుబోధ సిద్ధాంత శిష్య నిర్ణయం

1 గురువును ఏర్పరచుకొనుట గురువుకు నమస్కారము చేయుట గురువాజ్ఞ ప్రకారము నడచుకొనుట లోకములో అమర్యాదకాదు దేవతాఋషువులందరికి గురువు కలడు యిది అనాదిగా వస్తున్న గురుసాంప్రదాయము.

2 "నగురోరధికం" "నగురోరధికం" గురువు కన్న అధికమైనదిలేదు కాన గురు భక్తి గురుసేవ మనసా వాచ, కర్మణా వుపాసించవలయును అప్పుడే జనన మరణములు లేని పరిపూర్ణ పరమగురు స్వరూపమైన పరబయలై పోతావు కాన అదే గురువనబడును.

3 గురువు కన్న వేరే దైవము లేడని తనువు మనస్సు ధనము, ఆచార్యునకు అప్పగించి వానికి బద్ధులై యుండు వారికి జన్మము లేదు.

4 గురువు దగ్గరకు శిష్యుడు వెళ్ళి పది రెండు సంవత్సరములు సేవ జేస్తు వారిదయకు పాత్రుడై జన్మరహిత స్థితిని బడయవలయును.

5 శిష్యుడు గురువు దగ్గరకు వెళ్ళినపుడు సాష్టాంగ నమస్కారము జేసి చేతులు కట్టుకొని నిలబడి సమయము జూచి వినయముగా ప్రశ్నజేసి బోధ బడయ వలయును. (భగ : 46 : 34 శ్లో)

6 గురువు కన్న దైవము హెచ్చని పలుక కూడదు. బ్రహ్మ విష్ణుమహేశ్వరాది దేవతలకైనను అహంకారము కలదు కాని గురువుకు అహంకారము లేదు.

7 గురువు యందు పూర్తి విశ్వాసము కల్గి తల్లి తండ్రి దొర దాత సర్వము గురుడే యని తన బ్రతుకు నప్పచెప్పవలెను.

8 గురుడు ప్రసాదించిన త్రివిధ ప్రసాదములను మరచిపోయి వర్తించిన వాడే గురుద్రోహి.

9 మూలములేని గుర్తెరిగే శరీరము నేను అని తలంచిన వారికంటే నీచులు లేరు వారికంటే నా పాపాత్ములు లేరు.

10 గురుకృపా కటాక్షము చేత మూలము లేని గుర్తెరిగే శరీరము నేను అను తెరను చేధించిన వాని కంటే సాటి ఎవ్వరు లేరు యీ భువిలో.

11 గురువు యొక్క అనుగ్రహము పొంది దూషించు వానికంటే గాడిదమేలు.

12 గురునింద గురుదూషణ గురుద్రోహము వినరాదు అనరాదు చేయరాదు.

13 సోహంబ్రహ్మము బ్రహ్మమే నేననుట గురుద్రోహము.

14 గురుసేవ గొప్ప పవిత్ర తను చేకూర్చును గురుభక్తి వలన నీకు స్తితి కుదురును గురుకృపా కటాక్షము వలన నీజన్మ తరించును కానగురుసేవ గురు భక్తి గురుకటాక్షమును నిదుర వచ్చేదాక తాను చచ్చేదాక మరువరాదు.

15 లోకములో అనేక మంది గురువులున్నారు. తన యొక్క హృదయ పరితాపవైన ఘోరసంసార మహారోగమును నయముచేయగల సమర్దుడెవరాయని శిష్యుడు గురువులను పరీక్షచేసి, అటు పిమ్మట సాంప్రదాయక సద్గురువు యొద్ద ఉపదేశము పొందవలెను.

16 సృష్టి స్తితి లయకారకుడై సర్వమునకు కారణమైన పరమాత్మను గురుదయ లేకుండా తెలియలేడు. మరి అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ నిర్ణయము హరి హర బ్రహ్మదేవేం దాది దేవతలకైనను సరే గురువును చేరకుండా తెలియలేరు.

17 మాయ తనకు తానుగా విడిపోదు మాయను ఎవ్వరును విడి పించలేరు అచల పరిపూర్ణ పరమసద్గురువే దానిని విడిపించగల సమర్దుడు.

18 పరిపూర్ణ పరమగురువుల ప్రభోధమును వారిని చేరివారి సేవ చేసి తరించిపోవలయును.

19 శిష్యుడు ఎంతటి మేధా సంపత్తి గల్గి పైకి వెళ్ళినప్పటికిని గురువాజ్ఞన మీరరాదు మీరితే నరకమే.

20 శిష్యుడు తాను గురువైనప్పటికిని తన గురువు తాను సమానమైనప్పటికిని తనగురువు దగ్గర తాను తప్పక శిష్యధర్మము పాటించవలెను.

21 గురువు వెంటైనా గురువు యింటైనా యుండి గురు గురు బోధ సిద్ధాంత నిర్ణయాన్ని గుర్తెరుగవలెను.

22 భ్రాంతి రహితాసక్తుడైన శిష్యుడు సదాకాలము గురుపదయు గళమును మరువక చిత్తమున దలచవలెను.

23 గురువు ధనమునకాశించ గూడదు (ఆశించడు) కాని శిష్యుడు మాత్రము లోభికాకూడదు ఎట్లనగా సర్వ సంపదలన్ని గురు పాదముల ముందు దారబోసినప్పటికి గురు ఋణమును తీర్చలేవు యిట్టి స్తితిని గమనించి యిద్దరు నడువవలయును.

24 "గురోన్ముఖేన జ్ఞాతవ్యం నాన్య ధాగ్రంధ కోటిభిః" గురుముఖతా మాయ నిడిపించుకోవలెను అట్లు గాక కోటి గ్రంధములు చదివినప్పటికిని మాయ యెరుక వీడిపోదు. (వెలుతురుతో చీకటి పోయినట్లు)

25 సాంఖ్య తారక అమనస్క మహావాక్య అచల పరిపూర్ణ నిర్ణయం అను బోధ పద్ధతులను తన గురు ముఖతా తాను క్షుణ్ణంగా అనుభవ పూర్వకముగా నెరిగి, గురువాజ్ఞ ప్రకారము గురువై గురుబోధచేయవలెను అట్లుగాక పోతే నరకము తప్పదు.

26 తన గురువు తనకు గురు బోదాధి కారము యివ్వకనే పరిపూర్ణ పరబయలు యొక్క సౌజ్ఞపొందకనే పుస్తకములు చదివి పెద్దలయిన గురువులు చెప్పే బోధలు అక్కడక్కడ విని గురువై బోధ జేసేవారికి అచల పరిపూర్ణ సాంప్రదాయ పరిపూర్ణ బోధ సిద్దాంతము తెలియనే తెలియదు తెలియక పోగా అటువంటి గురువంచకునికి ఘోరనరకము తప్పదు.

27 సర్వ శాస్త్రముల సారము సంపూర్ణముగా నెరిగిన వాడై సాంప్రదాయక సిద్ధాంతము ననుసరించి బోధ చేయవలెను.

28 పుట్టిన దాదిగా నైష్టిక బ్రహ్మ చర్యములో నున్నప్పటికిని గూడ జనకశువ, సాందీప సనకసనాధి, యోగీశ్వరులు కూడా మహా ప్రజ్ఞానవంతులైయుండి సర్వ సంకల్ప భ్రాంతి రూపముగా యుండబడిన యీ జీవ బ్రహ్మైక్య పరమాత్మ విషయమునందు సంశయ గ్రస్తులై పరమగురువైన దక్షణా మూర్తిని శరణు బొంది వారిదయకు పాత్రులై సర్వ సంశయ సంకల్ప రహితులై పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణస్తితి పరులైనారు కాన మానవుడుగురువు ద్వారానే తప్ప జనన మరణ భ్రాంతి రూపముగా యుండబడిన యీ మాయయెరుక రహితము గాదు!

29 గురువే బ్రహ్మయని గురువే విష్ణువని గురువే మహేశ్వరుడని గురువే సాక్షాత్, పరబ్రహ్మ స్వరూపమని గురుమంత్రమే మహా పాపక్షయమని గురువుండు స్తానమే సమస్త పుణ్యక్షేత్రములని గురుపాద జలమే సమస్త పుణ్యనదుల తీర్ధమని గురుచరణమే భవ భయహరణం అని గురువాక్యమే మాయ యెరుక రహితముని గురుపాదసేవయె జనన మరణ ఘోర సంసార రహితమని తలంచి ఏ మానవుడైతే గురువును చేరి గురుసేవ జేయునో వారి యొక్క పాదములకు.నేను నమస్కరించుచున్నానని యీశ్వరుడు-పార్వతితోచెప్పెను అప్పుడు పార్వతి కూడా చేసెనెపుడైతే పార్వతి పరమేశ్వరులు ఆశిష్యునికి నమస్కారము చేశారో వెంటనే బ్రహ్మ విష్ణువు యింద్రాదిదేవతలు మరియు పదునాల్గు భువనంబులలో యున్న దేవతలు కూడా చేసిరి అందుచేత గురుమూర్తిని చేరి గురు పాదసేవ జేసి జనన మరణ భ్రాంతి రహితమైన పరిపూర్ణుడైన సశ్చిష్యునికి, బ్రహ్మండమున సాటి ఎవ్వరు లేరు లేరు లేరు.

30 అచల పరిపూర్ణ పరబాహ్యమును వేదవేదాంత తత్వజ్ఞానమును స్వయముగా గ్రంధముల ద్వారా గ్రహించలేరు. సంశయములు నశించవు కావున అనుభవజ్ఞాన భరితుండగు, అచలపరిపూర్ణ శ్రోత్రియం బ్రహ్మవిష్టుని ద్వారా బ్రహ్మవిధ్యనుగ్రహించవలెను.

31 గురువును సామాన్య మానవునిగా తలంచగూడదు పరబ్రహ్మ స్వరూపము గానెంచవలయును అన్ని సేవలకంటే గురుసేవజేయుట వలన పరమాత్మ జ్ఞానము లభించును దాని వలన కర్మ జన్మలు రహితమై అచలస్తితి పొందును.

32 సాధన చతుష్టయ సంపత్తి గల్గిన వారే పరిపూర్ణ పరబ్రహ్మ విద్యను గ్రహించుటకు అర్హులు అవి ఏవనగా (1) నిత్యా నిత్య వస్తువివేకము (2) యిహమూత్రార్ధ ఫలభోగ విరాగము (3) శమాది షట్క సంపత్తి (4) ముముక్షత్వము.

33 గురువు దగ్గర శిష్యుడు సేవ జేస్తూ పన్నెండు సంవత్సరములు బోధ వినవలెను ఎందుకనగా యిది గురుతు లేని గురు బోధ అయినందున అవగాహన అయ్యేందు కొరకు పన్నెండు (12) సంవత్సరములు పడుతుంది.

34 గురువు దగ్గర శిష్యుడు "చెప్పినట్లు వినాలి చచ్చినట్లు పడివుండాలి" చెప్పినట్లు వింటే చచ్చినట్లు పడివుంటాడు. అప్పుడే మాయ యెరుక చచ్చిన వాడై ఏమియూ లేనివాడై నిర్భయ నిర్వాణ పరబయలై పోతాడు.

35 అతనికి దయదలిస్తే అర నిముషములో అన్న సామెత ప్రకారం యీ గురు బోధ సూచన అర నిముష బోధె ? కానీ ఆరు యుగములకు కూడా అర్ధముకాదు గురుమూర్తి సమక్షమున శిష్యుడు కూర్చొని వారు చెపుతున్న ప్రతి అక్షరమును గమనింపు చేసుకున్నవాడై మాటలేనట్టి బయలున మాట్లాడి మాట్లాడి మాట రహితమై పోయేవరకు గురుభోధ వినవలసినదే.

36 నిదుర వచ్చిన దాకా తాను వచ్చిన దాక ప్రతిక్షణం గురుసన్నిధిలో నిస్సంకల్ప జాగ్రత్తయందు జాగ్రత్త గల్గి జాగ్రత్తతీతమైన పంబయలందవలయును అట్లుగాక అవసాన కాలముల ఏక్షణములో నైనా తుది శ్వాసలో సచలసంకల్ప మాయాయెరుక భ్రాంతిలో యున్న యెడల సచలుడుగామారి జన్మ సహితుడై బంధములో పడిపోతాడు.

37 యీ గురు బోధకు ఏ బోధలు సాటిరావు సర్వకర్మానుష్టాన రహితమైన ప్రతిలేని గురుబోధను చెంది అచల మందిన గురుపుత్రుడు ఏకర్మాను ష్టానము చేయ నవసరము లేదు అందుకే " ఏ సాధననీ కెందుకు అన్నారు పెద్దలు సాధనల వసరములేని కర్మ సాధనలు చేసేవారు. కక్కిన యన్న మునుతిని నినట్లుయగును ఉ॥- దాత దానము చేసిన వస్తువు తిరిగి తీసుకొనడు యతి తన సంస్కృతిని విడచి దిగజారనట్లు, సత్యము పలికే వాడు అసత్యము పలుక నట్లు అలా దిగజారితే కక్కిన అన్నము నాశించినట్లే.

38 శిష్యులు మూడు విధములగా యున్నారు. (1) అధముడు (2) మధ్య ములడు (3) ఉత్తముడు. (1) అధముడునగా :- గురువు చెప్పిన పనిని గాని బోధనుగాని విని చే యువీలుకాదని లేక ఆచరించ వీలుకాదని అడ్డు చెప్పుచు తాను నిరుత్సాహపడి గురువును నిరుత్సాహ పరచువాడు అధముడు వీరు పూర్తిగా తమోగుణ ప్రేరితులు ఎంత వూదినా అరగులోకి నని అరటిబోదె లాంటి వారు.

39 (2) మధ్య ముడనగా :- చెప్పిన బోధనుగాని, పనినిగాని మాత్రమే చేసి దురాలోచన చేత కష్టనష్టముల గూర్చి దీని వలన లాభము లేద నువాడుడు మధ్యముడు : వీరురజోగుణ (3) ఉత్తముడు అనగా :- చెప్పిన పనిని చేస్తూ ముందునాటికి యిలా చేస్తున్నందువల్ల ఏదైనా యిబ్బంది కలుగ బోతుందని అనిపిస్తే దానికి ప్రతి క్రియను ఆలోచించి చేసేవాడు. మరియు చెప్పిన పనిని అను కూలపరచడానికి మరింత అవకాశాన్ని కలిగిస్తు చెప్పని వాటిని కూడా చేసి గురుమాటకై వేచి యుండువాడు ఉత్తముడు. (4) యింత జేసినది కూడా అదంతయు తన గురుదేవుని శక్తియే గాని తనదేమి యులేదనేవాడు ఉత్తమోత్తముడు. యితడు సత్యగుణప్రదానుడు సమాపించగనే వెలుగు హారతి కర్పూరము లాంటివారు.

40 గురువు లభించినపుడు అహంకారముతో దూరులగు వారు దూరమైన గురువును మరలా సమీపించలేరు ఆచార్యుని మనస్సు నుండి జారి పోయినవాడు వాస్తవానికి, జీవించియున్నను మరణించిన వాడే యగును గురుద్రోహికి, మిగిలేది దారిద్రమే దుఃఖమే. (భాగ: షష్ట స్కందం 22 పే).

41 తన గురువును అహంకారులైన వారు నిందించినచో శిష్యుడు వాటిని వినకూడదు నిందించిన వానిని చేతనైతే చంపవలెను లేదా తానైనా చావలెను యీ రెండును చేయు సమర్ధత లేకున్నచో రెండు చెవులు మూసుకొని అచ్చట నుండి వెడలిపోవలెను కొద్దిగా సమర్థుడైనచో అతని నాలుకను ఖండించవలెను. యిది సశ్ఛిష్యుడైన దాసుడు చేయదగిన పని. (బాగ : చతుర్ధ : స్కంద. 11 పే 10).

42 **"గురు శుశ్రూషయావిధ్య"** అన్నారు మహాత్ములు గురువుకు చతుర్వధ శుశ్రూలు చేసి వాచ్యార్ధ లక్ష్యార్ధముల నిర్ణయమెరిగి బ్రహ్మ విధ్యను పొందవలయును గురువు తన్నుద్దరించుటకై అవతరించిన పరమేశ్వరునిగా భావించవలెను యిందుకు విపరీతముగా గ్రహించువాడు గురు భార్యను పొందిన మహా పాపాత్ముడగుచున్నాడు.

43 ముముక్షువనెడి పాందుడు జిజ్ఞాసి సద్గురు వనెడి ఓడను చేరి భక్తి శ్రద్ధలతో ఆతని ఉవదేశములను బడసి తద్వార నంసార సాగరమనే మహాసముద్రమును దాటి జన్మ రహిత స్తితి యనే పరమనిర్వాణమును చేరవలెను.

44 భగవద్గీత 13వ అధ్యాయములో 8 నుండి, 12 వ శ్లోకము వరకు జ్ఞాని లక్షణములన్నియు శిష్యునకుండ వలయును అవి ఏమనగా :

1. మనోవాక్యముల పరప్రాణులహింసింపక అహింసా పరుడై యుండలెను.
2. తన్ను తాను పొగడుకోకుండా వినయ విధేయతలు కల్గి యుండవలెను.

3. ఆడంబరము లేక యుండవలెను.

4. ఓర్పు సహనము కల్గినవాడై యుండవలెను.

5. ఋజుత్వము అనగా పరిశుద్ధ హృదయము గలవాడై యుండవలెను.

6. "శ్రోత్రియం బ్రహ్మ నిష్టుని చేరి చతుర్విధ శుశ్రూల నొనర్చవలెను.

7. బాహ్యా భ్యంతర శుద్ధి అంతరేంద్రియ బాహ్యేంద్రియ నిగ్రహము కల్గియుండవలెను.

8. జ్ఞానమును గ్రహించుకొరకు స్థిర చిత్తుడై యుండవలెను.

9. మనస్సుని నిగ్రహించి, అహంకారము లేనివాడై యుండవలెను.

10. యింద్రియ విషయ భోగములందు విరక్తుడై యుండవలెను.

11. పుట్టు, చావు, ముసలితనము, రోగము అను వీటిని వలన కలుగు దుఃఖములను మాటి మాటికి జ్ఞప్తికి తెచ్చుకోవలయును.

12. యీ షణత్రయముల యందు ఆసక్తి లేనివాడై యుండవలెను.

13. మరియు వారికి కల్గిన దుఃఖములు తనవిగా భావించి వాటిని చిక్కకుండ వలెను.

14. సుఖ దుఃఖములయందు సమబుద్ధి కల్గి స్థిత ప్రజ్ఞుడై యుండవలెను.

15. గురువు యందు అచంచలమైన విశ్వాసము కల్గియుండవలెను.

16. ఏకాంత ప్రదేశమునందు అంటే బ్రహ్మ మేనేనే బ్రహ్మమనునిశ్చయమును కలిగియుండవలెను.

17. దుర్జన సాంగత్యమువదలి సత్పురుషుల సాహవాసమును ఆశ్రయించవలెను.

18. అన్ని జ్ఞానములలో బ్రహ్మజ్ఞానమే గొప్పది కనుక ధృడత్వము కల్గియుండవలెను.

19. గురువులు, సాధుసత్పురుషుల యందు భయభక్తులు గల్గియుండవలెను.

20. శిష్యుడు పైన దెల్పిన 20 లక్షణములను ప్రారంభదశలో కుదుర్చుకొని స్థితి పరుడై యుండవలెను.

45 వేద వేదాంత, సిద్ధాంత పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ స్థితిని పొందుటకై జిజ్ఞాసువు సాధకుడు పత్ర పుష్ప, ఫలాదులు చేత బూని "శ్రోత్రియం బ్రహ్మ అచల పరిపూర్ణ బోధనిర్ణయ మెరిగిన సద్గురువును ఆశ్రయించి నిష్ఠుడైన" వారికి సర్వోపచారములు చేసి వారి కృపకు పాత్రుడవైనచో వారే యీసంసార జనన మరణములనడిపించ సమర్థులు.

46 ఏ పరిపూర్ణ బ్రహ్మ జ్ఞాని వలన జన్మరాహిత్య పరిపూర్ణోపదేశము పొందితివో అట్టివారిని మరువక నీజీవిత కాలమంతయు సగర్వముగా పూజించి సేవించుచుండవలెను.

47 గురువు గురుస్వరూపమును గుణ రూపములు లేని పరిపూర్ణ పరమ పదమని భావించితివా నీవు గుణ పరహితమైన పరిపూర్ణ పరబాహ్య పరమగురు స్వరూపమును చెందగలవు లేక గురు అంటే అధిష్ఠాన అఖండ చేతన గుణరూపములు గల పరమాత్మయని అదేమాయయని అదియే యెరుకయని అదేలేనిదని జనన మరణములకు మూలమని జన్మ బంధములోనే పడుదువు. "యద్భావం తద్భవతి".

48 శిష్యుడు గురువునెన్నడును అధిక్షేపించరాదు గురువర్తనమును ఖండింపరాదు అతని యాజ్ఞను జవదాటక అత్యంత విధేయుడవై వర్తింప వలయును. నా గురువు కల్లుపాకకు పోవుగాక, నాగురువు త్రాగుబోతుల వంచననుండుగాక పాపాత్ముల కూటములో కలియుగాక నాకతడు పూజ్యనీయుడే, నాకతడు పావన మూర్తియే యను ధృడమైన నిశ్చయము కల్గియుండవలెను. (శ్రీరామకృష్ణ ప్రబోధ 249 పేజిలో).

49 (తన గురువు నడవడికను గూర్చి నిరర్థకమగు చర్చలతో ఎందుకు కాలయాపన జేసెదవు ముత్యమును గైకొని చిప్పను ఆవలపారవేయుము) గురువుయెద్ద మానవ సహజగుణముల నెంచబోక అతడు నీకుపదేశంచిన మంత్రమునుజపించుము. (శ్రీరామకృష్ణ ప్రబోధ).

50 గురు నిందాలాపము వినబోకుము నీ తల్లిదండ్రులకుంటెను గురువు అధికుడు నీయెదుట నీ తల్లిదండ్రులను ఎవ్వడైనను తిట్టిన నీవు ఊరకుందువా ? అవశ్యమైనచో దెబ్బలాడియైనను నీ గురువు యొక్క గౌరవ మర్యాదలు కాపాడుము. (శ్రీరామకృష్ణ భోధము).

51 పరులను చంపవలెనన్నచో కత్తులు కటారులు కావలెను నిన్ను నీవు చంపుకొనుటకు సూదియే చాలును కాన నీవుగురువుగా యుండి యితరులకు బోధింపవలయునని అనేక వేదశాస్త్ర పురాణములు చదువ వలసి యుండును. కాని నిన్ను నీవు రహిత పరచుట కొరకే ప్రయత్నము చేయుము గురువుగా యుండాలని అనుకోవద్దు అది పెద్దల ఆజ్ఞయై యున్నది.

52 శిష్యుడు మొదటగా నవవిధ భక్తి లక్షణములు కల్గియుండవలెను అవి ఏవనగా (1) శ్రవణము (2) కీర్తనము (3) స్మరణము (4) పాదసేవనము (5) అర్చనము (6) వందనము (7) దాస్యము, (8) సఖ్యము (9) ఆత్మనివేధనం : యీ విధముగా గురువు చెప్పిన వాక్యములు శ్రణము గావించి వారిని పరమాత్మ స్వరూపముగానెంచి ప్రార్దన తత్వ కీర్తనలచే కీర్తించి వారి నామ స్వరూపములను స్మరణ చేయుచు తరువాత గురుపాదముల పూజించి ఆ మీద వారిని సేవించుచు త్రికరణ శుద్ధితో నమస్కారము చేయుచు సర్వము నర్పించి దాసుడై వారితో సఖ్యము నొనరించుచు చివరకు ఆత్మను గురుమూర్తి యందు చేర్చవలయును యీ విధముగా నవవిధభక్తి మార్గముల యందు ఉత్తీర్ణుడై యుండవలెను.

53 కీర్తి కాంక్షకై దొంగ భక్తి చేయరాదు వేషములు వేయరాదు నటనలు చేయరాదు దంబాసూయ రాగద్వేషముల దరిచేరనీయక స్థిర చిత్తము కల్గి మనో వాక్కాయముల నీకే పద్దతిగా యుండి తను మన ధనముల గురుమూర్తి కర్పించినవాడు. నిర్మలాకాశమువలె నిర్భయుడై యుండి నిర్భయనిర్వాణ పరిపూర్ణ పరమపదస్తితి పొందగలడు.

54 గురువు తన యింటికి వచ్చినచో ఎదురేగి తోడ్కొని వచ్చి పాదాభిషేకముచేసి ఆసనమున కూర్చుండ బెట్టి సాష్టాంగ నమస్కారము చేసి తదుపరి భోజనాది క్రియలనొనర్చి శక్తి కొలది లోభిగాక తాంబూలాది దక్షణలతో సంతోషపరచి వెంటనిడుకొని పంపించవలెను.

55 గురువు రాకకై ఎదురు చూడవలెను వచ్చినచో విసుగు చెందక పన్నులన్నియు మానుకొని వారు చెప్పే బోధను విని సంశయ రహితుడు కావలెను అట్లుగాక గురువు వచ్చినపుడు ఏవో పనులున్నవని వెళ్ళి పోకూడదు ఒక వేళ అట్టి పరిస్థితి ఎదురైనచో గురువు యొక్క ఆజ్ఞానుగైకొని నడువవలయును.

56 సజ్జన సాంగత్యమును మించినది లేదు "త్రిజగతి సజ్జన సంగతి రేఖా"భవతి భవహర్నవతరుణౌ నేకా" అనిరి మహాత్ములు, కావున, బ్రహ్మ విద్యా సాంప్రదాయక, పెద్దలను గురువులను గురుపుత్రులను వదలిపెట్టక, వారి యొక్క సాంగత్యము చేసినచో, సర్వము సిద్దించును కావున సత్పురుషులైన పెద్దలయొక్క సాంగత్యము అరక్షణము లభించిన అదిమానవులకు దాచుకున్న ధనములాంటిది.

57 గురు పుత్రుడైనవాడు భక్తి శ్రద్దలతో అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ గురుసాంప్రదాయకులైన గురువులు పెద్దలు ఎవరైనా తన యింటికి వస్తే తన గురువుకు చేసినట్లు పాదనమస్కారము చేయవలెను శక్తి కొలది సత్కరించవలెను ఇతరులకు వారి వారి అర్హతను బట్టి, నమస్కారము చేయవలెను యిది సాంప్రదాయక, సశ్చిష్యునిలక్షణము.

58 "గురోర్ముఖేన జ్ఞాతవ్యం" జనన మరణములు లేని జన్మ రహిత స్తితి నొందుటకు ఎన్ని అర్హతలు సంపాదించినప్పటికిని లాభములేదు పరిపూర్ణ బోధ ఆరూడత పొందిన సద్గురు ముఖతా గురూపదేశము పొందిన వానికి మాత్రమే జన్మ రహితము కాగలదు.

59 శిష్యుడుగా చేరువాడు ముందుగా గురువును పరీక్షింపవలెను, యీతని సాంప్రదాయమేమిటి, యీతని బోధ శిద్ధాంతమేమిటి, తాపత్రయ, యీషణత్రయ, వాసనత్రయ, గుణత్రయములను దాటినాడా, జనన మరణ భ్రాంతి రహిత పరిష్కారము చూపగలడాయని ఆలోచించి యీ గ్రంధము నందు వ్రాయబడిన "పూర్ణబోధ సిద్దాంత గురు నిర్ణయం" అనే సద్గురు లక్షణములు చదివి తెలుసుకొని జనన మరణ ఘోరసంసార మహాకడలిని దాటింప సమర్ధుడైయున్న సద్గురువును చేరవలయును.

60 గురుమూర్తిని నరునిగా తలంచినను గురుమంత్రమును మరచినను గురుపుత్రుల ఆదరణ మొనర్చకుండినను, గురువును విడిచి మరొక గురువును చేరినను నరకము తప్పదు!

61 ప్రపంచ దృష్టిలో తాను గొప్పవాడు అయి యుండుగాక అధికారము కల్గి యుండుగాక రాజాధిరాజు అయి యుండుగాక కాని దేవుని దగ్గర గురువుల దగ్గర మహనీయులగు తత్వవేత్తల దగ్గర ఆ అధికారము చెల్లదు. భౌతిబల సంపత్తులు గలవారు ఆధ్యాత్మిక సంపద నొందిన తత్వ వేత్తయగు గురువు దగ్గర తలవంచ వలసినదే. (భ : 4 : 34)

62 గురు గీతలో, చెప్పిన విధముగా భక్తి శ్రద్ధ వినయ విధేయతలతో, తాను గురు పాద దూళిలో ఒక రేణువుగా భావించుకొని స్తూల దేహశుద్ధికై గురోర్చిష్ట భోజనమున్ను సూక్ష్మదేహ శుద్ధికై గురు పాదోదకమును, కారణ దేహ శుద్ధికై గురు మంత్రోపదేశమును, అను మూడు ఉచ్చిష్ట ప్రసాదములు తీసుకోవలెను యివి వాచ్యాదర్ధములు, లక్ష్యార్ధము : గురుప్రసాదించే త్రివిధ ప్రసాధములను గురు ముఖతా గ్రహించవలెను.

63 మందలో మరిగిన మాతకై లేగదూడ అంబా అంబాయని అరచినట్లు భర్తను బాసిన కాంత విరహ వేధన సొక్కి మూల మూలల దాగి మూలిగినట్లు నీటిని విడచిన చేప రీతిగా! గురువును ఎడబాసిన శిష్యుడు గురుమూర్తి రాక కొరకై జన్మ రహిత స్తితిని పొందుకొరకై హృదయ పరితాపముతో త్రికరణ శుద్ధిగా గురురాకను గోరి, సచ్చిష్యుడు ప్రార్ధించవలెను - గురుదర్శనము కొరకై ఎదురు చూడవలెను ఆతడే సశ్చిష్యుడనబడును.

64 గురువుల, సాన్నిధ్యములో అధిక ప్రసంగం చేయడం గురువుకన్నా ముందుండి తోచినదంతా మాట్లాడటం గురువుకు పరమాత్మకు వెన్నుదిప్పినడవడం గొప్పలు చెప్పుకోవడం దైవ కార్యాలు చేసి తమ వల్లనే జరిగిందని విర్రవీగడం గురుసేవ జేసి తన వల్లనే గురువు శోభించాడని ఆడంబరంగా వాగడం యివన్ని అవినయాలే.

65 గురువచనం నీకు నచ్చలేదంటే, ప్రారబ్దం బ్రతుకుతో ఆడుకుంటున్నదని అర్దం। గురువును అపార్దం జేసుకోవడమంటే జీవితం అన్యాయం చేసుకోవడమే.

66 చతుర్విధ శుశ్రూషలచే గురువును సేవించాలి గురుసేవ యనేది గురువుకు అవసరమని కాదు, మనల్ని మనము ఉద్ధరించుకోవటానికే గురుసేవ చేశామనే అహంకారాన్ని పెంచుకొనేందుకు కాదు అనేది శిష్యులైన ముముక్షువులు గుర్తించాలి.

67 గురువు గోవిందుడు ఇద్దరు ఎదురుగా వచ్చి నిలిస్తే మొట్ట మొదటి గురువునకే నమస్కారము చేయవలయును ఎందుకనగా గోవిందుని పొందుటకు గురువే దారిచూపును. (సచ్చిదానంద స్వాములు)

68 గురువుకు తనను తాను ఆత్మార్పణము చేసుకోవడము మార్జాలకిశోరన్యాయము, గురువు యందు ఆత్మ విశ్వాసము మర్కటకిశోరన్యాయమని గుర్తించవలయును.

69 సర్వ వేదశాస్త్ర సారమును పరిపూర్ణముగా నెరిగి జనన మరణ భ్రాంతి రహిత మొనర్చి అచల పరిపూర్ణ సాంప్రదాయక సద్గురువును వదలిపెట్టి సంకల్ప సహిత మతసాంప్రదాయ పద్ధతులలో యున్న స్వాములను, బాబాలను, గురువులను, భగవాన్లను, చేరినట్లయితే రౌరవాది ఘోరనరకము తప్పదు.

70 గురువును విడచితే దోషం గురువును విడువక పోతే దోషం, ఎలాగనగా మాయా యెరుక భ్రాంతి యందు నిలిపి జనన మరణ భ్రాంతిని రహితమొనర్చలేని గురువును విడువక పోతే దోషము సర్వ దుఃఖములను బాపి జనన మరణ భ్రాంతిని రహిత మొనర్చె సాంప్రదాయక పూర్ణ గురువును వదలితే దోషం, యిది వాచ్చార్ధ లక్ష్యార్ధ మేమనగా :- మూలము లేని గుర్తెరిగే శరీరమె తానని సర్వ సంకల్ప మాయాచైతన్య అధిష్టాన అవ్యక్త అఖండ గురుస్వరూపమును విడువక పోతే దోషము, ఉత్తబట్ట బయలు ఏమీ లేనిది యనే అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలైన పరమ గురువును వదిలితే దోషము.

71 ఎందరి గురువుల వద్దనైనా బోధ వినవచ్చును కాని తన పూర్ణ గురువు చెప్పిన స్తితిని మరువరాదూ ఆకలి గొన్న తుమ్మెద తన ఆకలి పూర్తిగా తీరేవరకు మకరందమును గ్రోలుటకై ఒక పుష్పము నుండి మరొక పుష్పము కడకుచేరుచున్నట్లే, ఆకలి తీరిన తరువాత అవసరములేనట్లుగా, తన సంశయములన్ని తీర్చి, జనన మరణ భ్రాంత రహిత మొనర్చు సద్గురువులభించిన తరువాత, వేరొక గురువుతో పనిలేదు అట్లు చేరితే మహా పాపము, - ఒక వేళ తను చేరిన గురువు లేకపోతే సమర్దుడు కాకపోతే వారికంటే పైవారిని తన సాంప్రదాయకులను మాత్రమే చేరవలయును అయినను మొదటి గురువును మరువకూడదు.

72 గురువు ఆదేశించిన బాద్యతా నిర్వహణలో ఏవిధమైన మినహాయింపులు ఉండకూడదు। ప్రపంచం తనను ఏమి చేసినా లెక్కచేయకుండా గురువు చెప్పింది విధేయతతో అనుసరించాలి. (అద్వైతామృతసూక్తులలో 268)

73 గురువు అను గ్రహము పొందని సాధనకుడు ఎన్ని చేసినా వ్యర్థం అతడికి బ్రహ్మజ్ఞానం సిద్ధించదు.

74 ధనంలో విధ్యలో అధికారంలో ఎంత గొప్పవాడు అయిన పరమ గురువు వద్ద బాలుని వలె సంచరించి నపుడే। గురు బోధ సార్ధకమవుతుంది । (అద్వైతా 284)

75 ద్యానానికి మూలం గురుస్వరూపం పూజకు మూలం గురుపాదం మంత్రానికి మూలం గురు వాక్యం మొకానికి మూలం గురుకృప కావున గురుకృప బడయనివానికి జనన మరణములు లేని మోక్షము లభించదు.

76 గురువును వరించగానే సరిపోదు, గురుడు ప్రసాదించిన త్రివిధ ప్రసాదముల యొక్క నిర్ణయ స్తితిని విచారణ చేసి తెలిసి మరువకుండా వుండ వలయును ఎలాగంటే రోగాన్ని బట్టి వైద్యుడు నిర్ణయించిన ఔషధాన్ని సరిగా వాడకపోతే వైద్యుడి తప్పేముంది.

77 ఘోర సంసారమనే రోగానికి మందువేసే వైద్యుడు నిర్భయ నిర్వాణ అచల పరిపూర్ణ సద్గురువు మాత్రమే (తులసీదాసు).

78 గురువు వద్ద దీక్ష పొందనివాడు ఎన్ని జపతప యాగయోగములు చేసినను ఫలములేదు రాళ్ళమీద వేసిన విత్తనాల వంటివే అవుతాయి (అద్వైదా : వెవాక్యం) ఆద్యాత్మిక.

79 ఘోరసంసారమనే మహాకడలిలో మునిగి పోకుండా తీరము చేరవలెనంటే నిర్భయనిర్వాణ పరమగురువు పాదసేవయ నే నౌక లోనీవు కూర్చుండ వలెను (శంకరాచార్యులు)

80 మృత్యువును చూచి భయపడితే మాత్రం అది నిన్ను వదిలి పెడుతుందా కనుక మృత్యువు దేనికున్నదో దానినుండి నీవు విడిపోవటమే అదే జన్మ రాహిత్యము దానినే లక్ష్యంగా పెట్టుకో. (శంకరా)

81 గురువు ప్రేమను పంచుతాడు కాని గురుప్రేమలోని పరమార్థాన్ని శిష్యుడు గుర్తించ లేకపోతే అది అపాత్రదానమే అవుతుంది బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. సేద దీరుస్తు చేయూతనిస్తూ పరమ పదానికి శిష్యుని నడిపించడమే గురుదేవుని యొక్క పరమావధి అయివుంది. విషయ వాసనా వడగాడ్పులనుండి, గురువు అనే ప్రేమ తరువు క్రింద సేద దీరి జన్మ రాహిత్య, మోక్షమనే పరమ పురుషార్ధం వైపుకు శిష్యుడు సాగిపోవాలి.

82 గురువాక్యం నీకు నచ్చలేదంటే ప్రారబ్ధం నీ బ్రతుకును తృంచివేస్తుందని అర్ధం. గురువాక్యంపై మనస్సులో ఏ క్షణం సందేహం కల్గినదో ఆ క్షణములోనే నీ జీవిత నౌకకు తూటుపడిందని తెలుసుకో. గురువును అపార్ధం చేసుకోవడం అంటే బ్రతుకును బాగ్యహీనం చేసుకోవడమే. వేద వేదాంత సిద్ధాంత పరిపూర్ణ పరమగురువాక్యం అచల పరిపూర్ణ నిర్ణయస్థితిని తెలియజేస్తుందని తెలుసుకుంటే చాలు. ఈ జీవితం పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలైపోతుంది.

శిష్య విజ్ఞాపన

శ్లో॥ శ్రీమత్పరంబ్రహ్మ గురుంస్మరామి
శ్రీమత్పరం బ్రహ్మ గురంపదామి
శ్రీమత్పరం బ్రహ్మ గురుంభజామి
శ్రీమత్పరం బ్రహ్మ గురునమంభజామి

శ్లో॥ గురుబ్రహ్మ। గురుర్విష్ణు । గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ। తస్మే శ్రీగురువేనమః

అని సాధన చతుష్టయ సంపత్తి పరుడైన సశ్చిష్యుడు సమకాలిక పరిపూర్ణ గురుసాంప్రదాయక సద్గురువు చెంతకుచేరి అంజలి బద్ధుండై శిరఃసాష్టాంగ దండ ప్రణామములాచరించి పైవిధముగా ప్రార్దించి హేగురువరేణ్య సద్గురుచంద్రమా అశరీర సాంప్రదాయక సద్గురమూర్తి కర్మత్రయ తాపత్రయ యీషణత్రయ అవస్త్రాత్రయుములనే వాటిలో చిక్కతప్త హృదయుడనై అనేకవిధముల వాటిలో చిక్కి అనేక విధముల విచారించి చూచినను ఎటు దరిగానక మిధ్యాజ్ఞానము చేత విజృభితమై మాయమై యీ నామరూపత్మికమగు కర్మత్రయ యీ ప్రపంచము లేని యెరుకతో కూడిన యీ చరా చరసృష్టి యంతయు సత్యమని శాశ్వితమని నమ్మి సర్వ అనర్ధములతో కూడియున్న నేను మేనులు

దీనికి కారణమైన అధిష్టాన అవ్యక్త చేతన మాయయే శాశ్వితమని నమ్మియుండుట చేత జనన మరణములనే ఘోరసంసార సాగరములో బడి దరిగానక యీదులాడుచుంటిని కావున ఓసద్గురు చంద్రమానాయందు దయయుంచి నాప్రార్ధనలాలకించి నన్ను యీఘోరవిపత్కర పరిస్థితి నుంచి కాపాడి జననమరణములు లేని జన్మరహిత స్థితిని నాకు కలగజేయుడు.

గురువుచెప్పెదనని వాగ్దానము చేయుట

కం॥ శరణాగతుడనుశిష్యుని। కరుణామృత దృష్టిచేత। గని మోదమునన్। ముప్పిరిగొన మృదువాక్యములను। పరమదయాళుండుగురుడు! భక్తావినుమనెను। సంశయమింకా బాదింపదనెను। పరిపూర్ణమొకటి। లేనెరుకానే దొకటుండు। పరిపూర్ణ యెరుకాల విరిగీఎరుకను మాను। భక్తా వినుమనెను। సంశయమింకా భాదింపదనెను॥

అని దయార్ధ హృదయముగల గురువు కరుణామృత దృష్టిచేత మోదముతో తనను ఆశ్రయించిన శిష్యునియొక్కహృదయపరితాపమునుమాన్పుట కొరకై। తన మనస్సులో ఆలోచించుకొని। "శృతి॥ పరప్రాణ పరిత్రాణపరం కారుణ్యానాన్,భవేత్॥" అనుశృతి రీతిగా మానవుడు పరప్రాణ రక్షణ కొరకు దయచూపడం ఉత్తమోత్తము ధర్మం। యితరుల దుఃఖమును బాధలను చూచినపుడు హృదయములో కరుణారసం పొంగిరావడం మానవుని స్వాభావిక ధర్మమైయున్నది అలాకరుణార్ధ హృదయుడుకాని వాని హృదయము హృదయమే కాదు। వాడు మానవుడేకాడు పశువుతో సమానము.

అయితే యీ దయాకరుణ కేవలము మాటలతో ఆగిపోకూడదు। క్రియాత్మకమైన సహాయము చేయవలయును. అవసరమైతే ప్రాణములైనను ఎదురొడ్డి అన్యుల ప్రాణ రక్షణ చేయటం మానవధర్మం। యిదే నిజమైన గురుధర్మం యిదిచేసినవాడే నిజమైన అచల సద్గురువు। అతడే నిజమైన అచల సాంప్రదాయకుడు। అని తన మనస్సులో అనుకొని ఆ గురువు శిష్యుని యొక్క హృదయ పరితాపము మాన్పగల సమర్ధుడై కంకణము కట్టుకొని యీవిధముగా పలికెను.

ఓయీ శిష్యుడా నీ యొక్క హృదయ పరితాపమును మాన్ప గలవాడను నీకుండు సంశయములన్నియు తీర్చివేయగలను। నిన్ను ఏ ఏ సంశయములు బాధించుచున్నవో ఆ సంశయములు నాకు చెప్పుము। వాటిని సమూలగ్రముగా, నీకు వివరించి అట్టి సంకల్ప బంధమునుండి విడిపించగలను। అని గట్టిగా నీకు. అభయమిచ్చుచున్నాను. అని అనగానే అంజలీబద్ధుడైన ఆ శిష్యుడు తన సంశయములన్నియు ఒక్కొక్కటిగా యీ క్రింది విధముగా వక్కాణించెను.

ఘోర సంసారము అనగా నేమి

నాయనా, సంసారములు నాలుగు విధములు **1. భాహ్యా సంసారము 2. మద్యమసంసారము 3. అంతర్ సంసారము 4. ఘోరసంసారము** 1 మొదటిగా 1) బాహ్యసంసారమనగా కర్మేంద్రియములైన। వాక్కుపాణి పాదము పాయువు ఉపస్త అనే కర్మేంద్రియులతో। జీవుడు అంతరేంద్రియ జ్ఞానేంద్రియముల ప్రేరేపణచేత యీదేహాది దృశ్య ప్రపంచమును అనగా నాది భార్య నాయిల్లు నా ధనము నా పిల్లలు నాబంధువులు, నా దేహము అను నాది నేను అనే అహంకార మమకారములలో చిక్కి బంధితుడౌతున్నాడు.

అట్టి బంధము నుండి విడుదల పొందవలెనంటే యీ దేహాది దృశ్య ప్రపంచము తాను కానని తాను అధిష్టాన అవ్యక్త చేతన బ్రహ్మమని భావించి కర్మేంద్రియ నిగ్రహుడై యుండవలెను. యిదియే బాహ్య సంసార పరిత్యాగము.

2) రెండవది మద్యమ సంసారమనగా జ్ఞానేంద్రియులైన శ్రోత్రము త్వక్కు చక్షువు జింహ్వ ఘ్రూణములు యివి అంతరేంద్రియములైన జ్ఞాత మనస్సు బుద్ధి చిత్తము అహంకారములుచే ప్రేరేపింపబడి। అవ్యక్త చేతన ఈ మాయా ప్రపంచ విషయములను గ్రహించి వాటి ప్రకారము లోబడి కర్మేంద్రియముల ద్వారా కర్మనాచరించి కర్మబంధములో చిక్కిజన్మకు కారణమగుచున్నాడు.

కాన యీ మద్యమసంసార యింద్రియములైన జ్ఞానేంద్రియములను నిగ్రహించవలెను. యివి చాలా బలమైనవి. చాల గట్టిప్రయత్నము చేతగాని యివి నిగ్రహింపబడవు। కావున మానవులు చాలా జాగరూకలై యుండవలెను.

3) "మూడవది అంతర్ సంసారము" అనగా అంతరేంద్రియములైన జ్ఞాన మనస్సు బుద్ధిచిత్తము అహంకారము యివి జీవుని శరీర అంతరమునందుండి జ్ఞానేంద్రియముల ద్వారా విషయములనెరగి కర్మేంద్రియముల ద్వారా కర్మనాచరించుచు కర్మబందితులై జన్మకు కారణమగుచున్నది.

యీ అంతరేంద్రియములు సూత్రాత్మయైన అధిష్టాన అ వ్యక్త చేతన మాయా బ్రహ్మము యొక్క సత్తా చేత కర్మకు బద్దులౌచున్నవి. యివి మాయా అధిష్టాన అవ్యక్త చేతన బ్రహ్మమును తానేయని తానై బ్రహ్మమైయున్నవి.

4) యిక నాలుగవది "ఘోర సంసారమనగా" పైన తెల్పిన మూడు విధముల సంసార మార్గములలో జీవుడు పాప పుణ్య కార్యములు చేయుచు పాప ఫలితము నరకమును అంటే దుఃఖములో బడుచుండును.

"శ్లో॥ జన్మ దుఃఖ జరా దుఃఖః జాయ దుఃఖః పునః పునః
సంసార సాగరం దుఃఖః తస్మాత్ జాగ్రతః" జాగ్రతః

అని పెద్దలు సద్గురువులు హెచ్చరించియున్నారు. కావున జీవుడు యీ శరీరమును విడచి కర్మలననుభవించుట కొరకై వేరోక శరీరమును ధరించుచుండును. యిదియే ఘోరసంసార మనబడును. యిట్టి ఘోరసంసార జనస మరణములనే సంసార సముద్రమును సాంప్రదాయక సద్గురువుల ద్వారా మాత్రమే యీ ఘోర సంసార బంధము వీడిపోవును.

ఘోరసంసార కారణ నిర్ణయం

శ్లో॥ యిదం ప్రపంచం। నా స్త్యేవనోత్పన్నం।
నోస్తితం కృచికచిత్తం। ప్రపంచ మిత్యాహున్నాస్తి।
నాస్తి వస్సర్వదా న ప్రపంచమున నచిత్తా। దనహంకారో।
నజీవకం - మాయా కార్యధిక నాస్తి। మాయానాస్సి భయం నహిః॥

విమర్శించి చూచిన యెడల యీప్రపంచమనునది వాస్తవము గాలేనేలేదు। దీనికి పుట్టుకగాని స్తితిగానిలేదు మనస్సు ప్రపంచమని చెప్పబడుచున్నది. యీప్రపంచము మనస్సుకు వున్నట్లుగా భ్రాంతి కల్గినది.

ఎట్లనగా ముత్యపుచిప్పలో వెండి యున్నట్లు యెండమావుల యందు కుండ నిండినట్లు గొ్రాలకి బిడ్డవున్నట్లు మాయాచైతన్య మనస్సుకు భ్రాంతి వలన సర్వము కలుగుచున్నది.

కనుక ప్రపంచమును నది ఎప్పటికినిలేదు. ప్రపంచము గాని దాని అధిష్టానముగాని మనస్సు గాని అహంకారము గాని జీవుడు గాని మరియు మాయ గాని తత్కార్యముగాని లేనే లేదు.

ఈ మాయేలేనపుడు అందు ఉత్పన్నమగు భయము కూడా లేదు కాని కొందరు యీ ప్రపంచమునకు వేరై పరోక్షమై, ఏకమై శుద్ధమై అలక్షితమై సూక్ష్మాతి సూక్ష్మమై పంచభూతములకు విలక్షణమై యుండునట్టి చిన్మాత్ర రూపమగు ఆత్మచైతన్యమే యీప్రపంచమున కలదు అని కొందరు ప్రపంచముతానై యున్న ఆత్మను సత్యమని శాశ్వితమని నమ్మియున్నారు.

అలాగైతే కార్యరూపములేని కారణరూపమగు ఆత్మలేదు గదా! కాబట్టి కార్యము జీవుడు అంటే ప్రకృతి ప్రపంచము కారణము ఆత్మచేతనము కాని కార్యముగాని కారణమును విడచి కార్యము గానిలేదు కాని కార్య కారణములకు కారణమే ఆధారము ఎట్లనగా

ఉదా:- బీజము కారణము అది సూక్ష్మము వృక్షము కార్యము అదిస్థూలము స్థూలమైన వృక్షము కారణమైన బీజమునందెట్లు యిమిడి యున్నదో యీప్రపంచము అలాగననే కారణరూపమైన మాయా చైతన్యమునంది మిడయున్నది.

కాని ద్వైత బావము కల్గిన కొందరు కారణము వేరు, కారణము కార్యము వేరు అని సత్యమైనది. మార్పులేనిది దానిని పొందవలెను. అని మిద్యా జ్ఞానముచేత విఱ్రవీగుచున్నారు. యింకో ఉపమానము బెల్లము స్థూలము కార్యము తీపి సూక్ష్మము, కారణము మిగిలియుండును గదా! బెల్లము ఎపుడైతే లేదో కారణరూప సూక్షమైన తీపికూడా లేకుండాపోవుచున్నది.

అందుకే అది శంకరులవారు **"బ్రహ్మసత్యం "జగత్‌మిద్య** అన్నారు. అంటే జగత్తె ఎపుడైతే మిద్యైపోతుందో దానితో పాటు కారణరూపమైన అదిష్టాన అవ్యక్తచేతనమాయా లేకుండపోవును. బెల్లము తీపిలాగా బెల్లముపోతే

తీపిపోయినట్లుగా కానీ మన అచలగురు సంప్రదాయకులు జగత్తు లేనప్పటికిని నశించినప్పటికి కారణరూపమైన అధిష్టాన మాయా చైతన్యము మిగిలేవుంటుంది. అని అంటారు అదితప్ప అసలు జగత్ భ్రాంతి నీకు తొలగినట్లయితే జగత్తులో కూడియున్న మాయా కూడా లేకుండా పోతుంది.

మిగిలేది బ్రహ్మమే "అదే పరిపూర్ణ పరబ్రహ్మము" కనుక జగత్తుకంటే వేరుగా మాయా చైతన్యములేదు యీరెండూ ఒక్కటే యివి రెండు రాకడ పోకడకలవి. యిట్టి రాకడాపోకడవల్ల జనన మరణములతో కూడియున్న జగత్‌భ్రాంతి (అంటే ఆత్మయందు) లో నీవు కూడియుండుట వలన జన్మబందములో చిక్కుకున్నావు. ప్రపంచపరమాత్మలే సత్యమని శాశ్వితమని నీవు నమ్మియుండుట చేత ఘోరసంసారమనే జననమరణములలో చిక్కియున్నావు.

మాయా స్వరూప స్వభావ నిర్ణయం

మాయయనగా ఒకప్పుడు ఉండి ఒకపుడు లేకుండా పోయేది లేక ఒక విధముగా ఒకసారి యింకో విధము వేరొకసారి మార్పులు చెందుతు వుండేది. ఎట్లనగా యీ అధిష్టాన అ వ్యక్త చేతనమే మూలమాయ యిదియే అన్ని రూపములుగా యుండి అన్నియు తానేయై యీ బ్రహ్మాండమంతటికి నేనే మూలము కావున, నేనే లేకపోతే ఈ పిండాండమేమి ఏమిచేయలేదు. అని నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను అనే అహంప్రవృత్తి గలిగి యున్నది.

ఎలాగననగా అసలుమాయి ఎట్లా యెననగా అది స్వయంభవు దానినెవరు సృష్టిజేయలేదు. తనకై వచ్చినది. ఎలాగంటే ఎండమావులయందు నీళ్ళవలే ధారు పురుషుని రీతిగా వచ్చి సర్వవేదములను తానే సృష్టిజేసికొని ఆటాడుచున్నది. ఎలా ఆడుచున్నదనగా వేదములు నాలుగు 1 ఋగ్వేదము 2. యజుర్వేదము 3. సామవేదము 4. అధర్వణవేదము యీ వేదముల యొక్కసారము నాలుగు మహావాక్యములు అవి ప్రజ్ఞానం బ్రహ్మ 2. అహంబ్రహ్మశ్మి 3. తత్వమసీ బ్రహ్మ 4. అ యమాత్మ బ్రహ్మ యీ నాలుగు మహావాక్యముల సారమొక్కటే జగత్తు కధిష్టానమైన మాయా బ్రహ్మము బ్రహ్మండ మందుండి సర్వము నేనే అని పలుకుచున్నది. పిండాండమందుండి కూడా నేనే బ్రహ్మము బ్రహ్మమేనేను మరియు నీవే నేనైతిని నేనే నీవైతివి.

యీ పిండాండము నందు అంతటా నుండి సర్వమును గుర్తెరుగుచున్నది. కనుక పిండాండమందున్న జీవుడు బ్రహ్మాండమునందున్న యీశ్వరుడు ఒకటేనని తెలియుచున్నది.

కం॥ పిండ బ్రహ్మాండములు రెండును। రెంటిలోని రెండ హిములు। ఖండములు నాల్గుగూడి అఖండంబగు యెరుక రూపు। గనరా మా తండ్రీ। యిది తెల్పిన ఘనుడే తల్లిదండ్రీ। ఖండా ఖండములుగ గనుపించే యెరుకను। దండీదనెటి ఉద్ధండులు కలనైనా। గనరా మాతండ్రీ। యిదితెల్పిన ఘనుడే తల్లిదండ్రి।

అని అన్నారు.భాగవత కృష్ణ ప్రభుదేశికేంద్రుల వారు యిట్టి ఖండాఖండములుగయున్న అఖండమాయ యొక్క నిర్ణయమును తెల్పినవారే అచలగురుసంప్రదాయక సద్గురువులు అని అన్నారు.

కనుక యీ మూలములేని గుర్తెరిగే శరీరవే మూలమాయ యిది మహాబలవంతమైనది. ఎంతటివారినైనను తన భ్రాంతి యందు ముంచి వేయుగలదు. యీ మాయను గురించి శ్రీ కృష్ణపరమాత్మ భగవద్గీతలో బలవంతులను మేధావులను రాజులను పడగొట్టి అజ్ఞానమున బడత్రోయును యింకా 15 1-2.3 శ్లో॥ యీ సంసారమనెడు మాయా సంసార మహావృక్షము. మొదలుపైకిని చివరక్రిందికిని కలిగి బాగుగ వేళ్ళూనుకొని చేదించటానికి అలవిగాక ఆదియు అంతము మధ్యముగాని లేక వున్నది. యీ అశ్వత్థ మాయా సంసార వృక్షము దీనిని దృడమగు అచలగురు సాంప్రదాయ సిద్ధాంతపరులైన పరిపూర్ణ గురువుల చెంత మాత్రమే యిది చేదించబడును.

ఎందుకనగా యితరమతముల వారు యితర గురువులు యీ బ్రహ్మాండ అధిష్టాన మాయా బ్రహ్మమునే బ్రహ్మమని నమ్మి యున్నారు. గాన వారు దీనిని చేదించలేరు. యిది పిలికాది బ్రహ్మ పర్యంతము వ్యాపించి సమస్త జీవ దేవ శరీరాదులను ఆడించుచున్నది. తాను మాత్రము ఆటాడక యుండునట్లు నటించుచున్నది. ఎలాగనగా.

కం॥ ఆటాడి ఆడకుండును। ఆటాడిన మేను బొమ్మ అటాడకనే। ఆటాడు యెరుక యిదియని। యాటాడించేటి వాడు అతడే రాకర్తా। అన్నిటికీ యీ అచలామకర్తా। చేటు పాటుల చేంత చేవచ్చు ఫలము। ముమ్మాటికిని భావించా। అతడే రాకర్తా। అన్నిటికీ యీ అచలామకర్తా॥

యీలగున యీ మాయా అవ్యక్త చేతనము సూక్ష్మాతి సూక్ష్మమై అణువుకంటే పరమాణువై మహత్తై మహదహంకారమై పంచతాన్మాత్రకలై పంచభూతములై ప్రణవమై ప్రణవ పాదచతష్టయమై అనగా అకారఉకార మకార అర్ధమాత్రకలై విశ్వతైజన ప్రాజ్ఞ ప్రత్యగాత్మలనే ఆత్మపాద చతుష్టయమై విరాట్టు హిరణ్యగర్భుడు అవ్యాకృతుడు పరమాత్మయనే బ్రహ్మపాద చతుష్టయమై జాగ్రత స్వప్న సుషప్తి తుర్య అను అవస్తలు గలదియై స్థూల సూక్ష్మ కారణ మహాకారణమనే నాల్గు జీవతనువులు గలదియై

ఆనంద చిన్మయ చిద్రూప శుద్ధము అనెడి యీ జీవ తనువులతో అనేక రూపములతో "సోకామమయుత బహుశ్యాం ప్రజామేయ" అనే సంకల్పముతో తానొక్కడిగా యుండలేక అన్నియుతానే అయి యీ బ్రహ్మండవిశ్వమంతటిని తన యందుంచుకొని విశ్వకారముగా తోచబడుచున్నదేకాని విశ్వమునకు అంటే బ్రహ్మండమునకు వేరై తోచడంలేదు. అవ్యక్తచేతన అధిష్టాన బ్రహ్మమువల్ల కల్గినది కనుక, దీనిని బ్రహ్మండమన్నారు. కనుక బ్రహ్మమువేరు బ్రహ్మండము వేరని అనకూడదు.

యీమాయ కం॥ అన్నియు తానై తనకవి। పన్నుగవేరనుచు నోట బలుకుచు। మరితా నన్నిటి నెరిగే యెరుకై। యున్నాననియెరుకే యెరుకను। ఊహింపూచుండు। తనలోతాను మోహింపూచుండు। ఎన్నో విచిత్రాలీ యెరుకా చేష్టలు వింటే। వున్నాదిలేదు. లేకున్నా దేకలదాని। ఊహింపూచుండు। తనలో తానే మోహింపూచుండూ॥ మోహింపూచుండూ॥

మాయ యీలాగున వున్నది యింకా "విశ్వం నారాయణవరః" అన్నారు. విశ్వేశ్వరుడులేని విశ్వములేదుకదా.

శ్లో॥ సర్వత్మనాస్తితో బ్రహ్మం సర్వం బ్రహ్మత్మనాస్తితః
మక్తిస్తదైక విజ్ఞానం యితివేదాంతడిండిమ

సర్వాత్మలు అనగా చరాచరజీవకోటి చేతన అచేతనములు జడా జఢములు ఆత్మనాత్మాలు మొదలుగాగల బ్రహ్మాజ్ఞండమునందు ఏ చేతన శక్తి కలదో అదియే బ్రహ్మము ఆ బ్రహ్మమే సర్వకారములై సృష్టి స్థితి లయములు పుట్టుట పెరుగుట చచ్చుట అంటేమార్పుచెందుట అను లక్ష్యములు కల్గియున్నదని పై శ్లోకము చెప్పుచున్నది.

యింకా త్రిశక బ్రాహ్మణోపనిషత్తు పైన తెల్పిన విధముగా బ్రాహ్మణోర వ్యక్త మహాత్ అని తెలియజేసినది. కనుక వేదములో యిట్లు తెలుపుచుండగా ప్రపంచము అసత్యము పరమాత్మ సత్యమనుట ఎట్లు పొసగును. కాబట్టి ఆయీశ్వరుడే అశుద్ధ అధిష్టాన చేతన మాయశబళిత బ్రహ్మమే అశుద్ధ జ్యోతి స్వరూపమే ఆస్వయం బుఃవే ఆపరమాత్మ ధృశ్య స్వరూపమే మాయైయున్నది. మూలమైయున్నది దీనినే మహానుభావులు "మూలములేని గుర్రైరిగేశరీరం ఏమీ లేదు" అన్నారు. యీదే మూలమాయ అన్నారు. కనుక నాయనా ఈ మాయ యొక్క నిర్ణయము తెలిసినది కదా. యీ మాయ యెరుకను రహితమొనర్చు కోనలెను.

మాయ అనగా లేనిదే గనుక అది మిద్యారూపమై ఉన్నది. మిద్యయైన దానికి మనుగడలేనందున అది అదృశ్యము అయితే అదృశ్యమైన మాయనుండి యీదృశ్య ప్రపంచము ఎలా ఆవిర్భవించినది. శూన్యము నుండి ఏదియు రాలేదుకద లేని తంతువుల నుండి వస్త్రము ఎలా ఆవిర్భవించును.

ఎట్లనగా మనుష్యుడు పక్కపై పరుండి నిద్రపోవుచున్నాడు ఆ నిద్రలో అతనికి కలవచ్చినది ఆకలలో తనొక నవ ఖండ లాధిపతియైన చక్రవర్తి యైనట్లు ఆరాజ్యమునుతానే పరిపాలిస్తున్నట్లు తన మీద ఎందరెందరో మంత్రలు సామంతులు గుర్రములు రథములు ఏనుగులు అనేక మంది సైన్యము సైన్యాధికులు వున్నట్లుగా కలగనుచు మేల్గొనినాడు వెంటనే ఆ కలలో రాజ్యము మూలములేకనే వచ్చి అదృశ్యమై పోయినది. అలాగే యీ ప్రపంచమిపుడు పుట్టిందీ అంటే నిర్ణయంలేదు. ఉన్నది అనంతమైనది ఒక్కటయే యీ దేశకాలదులు సాపేక్షములు పరమార్ధ దృష్టిలో కాలమేలేదు కాని కాలములో జనించిన ప్రపంచము కూడా లేనిదియే యీ ప్రపంచము మిద్యయేగాని సత్యము కానేరదు.

మాయ యనగా ఒకపుడు ఉండి ఒక దానిపై ఆధారపడి మిథ్యారూపముగా లేకనే ఉన్నట్లుగా తోచబడునది. ఏదో అదే మాయ ఎట్లనగా సృష్టికి పూర్వము అద్వితీయువై అవాగ్మానస గోచరవై సర్వకాల సర్వావస్తలయందు సర్వదేశములందు నిండి నిబిడీకృతమై కేవల నిర్గుణ నివృతి యోగికరమై అచలపరిపూర్ణ పరబ్రహ్మమునందు లేని త్రిగుణాత్మకమగు అవ్యక్తమగు మాయా శబళిత బ్రహ్మము అనుజ్యోతిర్మయబిందు స్వరూపమైన గుర్తు తెలివి సంకల్పము యెరుక తనకు తానుగా తోచి యీ సర్వజగత్తును సృష్టించెను. యిదే మూలము లేని గుర్తెరిగే శరీరము ఏమీలేదు అనే ఉపదేశవాక్యనిర్ణయమైన షోడషిమంత్రము

యట్టిమూలములేని గుర్తెరిగే మూలమాయకు యింతట శక్తి ఎలాకల్గినది ఎట్లు కల్గినది దీనికి ఆధారమేమైనా ఉన్నదా అంటే ఉన్నదనే చెప్పాలి మాయక స్వతహాగా సంకల్పించే అవకాశము లేదు. పోనీ సంకల్పించడానికి ఆధారమైన కారణమైన వస్తువు. దీని వికారములకు లాభనష్టములకు సుఖదుఃఖముల కారణమై అనుభవిస్తు ఉండా అంటే అలాలేదు మాయమని లక్షణమై ఏవికారములు లేక వున్నది.

ఎట్లనగా కారు కదిలేందుకు పెట్రోలు అవసరము కారు ప్రమాదానికి గురియైనచో దానిని బాద్యుడు నడుపు డ్రైవరేకాని (అంటే జీవుడేకాని) పెట్రోలు కాదు అలాగు జీవులు కర్మలాచరించుటకు పరబ్రహ్మము ఆధారము అయితే కావచ్చు నేమోకాని జీవుని సంకల్ప వికల్పము వల్ల జరుపుకర్మకు జీవుడే బాద్యుడు కనుక మనమా చరించే మంచి చెడులకు సంకల్పరూపుయెరుకే కారణము చేసేది అహంకారము చేయించేది ప్రారబ్దము ఆలోచించు వాసనలు జీవరూపయెరుకరూపుడైన వ్యక్తిలో కదుల్తాయే గాని పరబ్రహ్మనందు స్ఫురించవు.

కనుక మాయ అనాదియైయున్నది కాకపోతే దీని స్వభావము రాకడపోకడ కల్గినదైయున్నది. యిట్టి మాయయందు భ్రాంతిలేకుండా చేసుకోగలందులకు స్వప్నదృష్టాంతము నిన్ను నీ మూలమును రహిత పరచుకోశలందులకు మాత్రమే చెప్పబడినది. కలలో రాజ్యము మూలములేవనేవచ్చి మేలుకొనగానే లేకుండా పోతున్నది. అయితే కలగన్నది ఏదిగి ఆదినీవే అయివున్నావు. నీవు వుంటేకదా కలరావడాని, మెల్గొనగానే పోవడం జరిగింది. అంతేకాని కల నీవు లేకపోతే రావడానికి ఆవకాశములేదు ఆస్కారములేదు.

అందుకని నీవు నీ స్వరూపము ఏదియో యదార్ధముగా విచారణ చేసుకోవాలి. అపుడు నీయదార్ధరూపమేదీ అబద్ధరూపమెదో నీకు తెలుస్తుంది. అయితే యిట్టి విచారణచే విచారించగా నీవు అచలపరిపూర్ణ పరబ్రహ్మ స్వరూపుడవే సంకల్ప మనోరూపమైన యెరుకరహితుడవే కాని సచల సంకల్పతిక్క భ్రాంతియనే త్రిగుణాత్మకమగు అజ్ఞాన అజాగ్రత్త వలన మిద్య యైనటువంటి మాయ యెరుకను నీయందారోపించుకొని ఆవరణ మాత్రుడవై సర్వమును నీయందు సంవల్పించుకొని నేననని అచల పరిపూర్ణ పరబాహ్యమునకు దూరమై నే ననే సచల సంకల్పరూపుడై జననమరణము ఘోర దుఃఖముననుభవించుచున్నావు.

ఎట్లనగా కం॥ బ్రహ్మందులేక కల్గిన బ్రహ్మము నేననేటి మాయ ప్రబలెజగంబై బ్రహ్మను గని తానేగుటే బ్రహ్మననే మాయ నేనని అచల పరిపూర్ణబ్రహ్మమునందు నేననే మూలములేనటువంటి ఆ వ్యక్తిచేతన అఖండ మాయయెరుకబ్రహ్మ శరీరప్రపంచములుగా పరిమించెను. యిది ఎండమావులవలెవున్నది. యిట్టి మాయను నేరుకని అచలపరిపూర్ణ పరబ్రహ్మ ఒక్కటియె సత్సమని తెలుసుకొని వారు జనన మరణానికి సంసార దుఃఖమును పొందెను.

ఎండమావులవలె ఆద్యాంతమలు యందు గాన మద్యలో సంకల్ప మాత్రము చేవున్న యీ మాయ యెరుక ఉన్నట్లుగా లోచబడిన తెలివిదేహములు ఆ తెలివిదేహాలకు ఉన్నట్లుగా గోచరించే యీ బ్రహ్మండము దానిలోవుండి వ్యవహారములు చేసే అఖండ చేతన మాయా అవ్యక్త శబళితబ్రహ్మము ఎపుడు ఏకాలములో కూడ డాలేనిదియే ఉన్నపరిపూర్ణ పరబ్రహ్మమును లేనట్లుగా ఒకవేళదోబూచులాడిన సదా ఎల్లపుడు అది ఉన్నదియే యీలాంటి సంకల్ప మాయయెరుక యొక్క ఉనికి తెలియాలంటే సంకల్ప రూప మనస్సుకి పట్టిన అజ్ఞాన అజాగ్రత్తయనే హృదయగ్రంధికి పడ్డ ముడి మురికి తొలింగించుకోవాలి.

లేని మనోరూప సంకల్ప మాయ యెరుక ఎపుడు ఉండేది లేదు గాని అచల పరిపూర్ణ పరబ్రహ్మము ఎపుడూ ఏకాలమందు లేకపోయేది లేదు యిది అందరికీ తెలిసిన సత్యమే కాని అందరికీ తెలిసినట్లె ఉంటుంది గానీ ఎవ్వరికిని తెలియనే తెలియదు యీరెంటి నిర్ణయాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్నవారే పరిపూర్ణులు వారే సంకల్పరూప యెరుక భ్రాంతి రహితులు .

యిక్కడ మనకు గోచరించేదంతా ఒక కాలములో ఉండి మరొక కాలములో కనుమరుగయ్యేదే ఉన్న వస్తువు ఎపుడు ఉంటుంది. ఒకపుడు కనిపించి మరొకపుడు కనిపించకుండా పోయేదేదైనా అది ఎల్లపుడు లేనిదే మరి ఉన్నట్లు కనిపిస్తుంది కదా అని భావించవచ్చు కనుపించినంతమాత్రాన అది యదార్ధమని బావించక్కర్లేదు. ఎలాగనగా రజ్జువులో సర్పం గోచరించినంత మాత్రాన సర్పం సత్తం కానేరదు లేని సర్పానికి మనుగడ రాదు ఉన్న రజ్జువుకు ఉనికిపోదు సర్పదర్శనం జరుగుతూ ఉన్నంత వరకు రజ్జువు గోచరించదు రజ్జువును దర్శించగనే సర్పభ్రాంతి శ్రమిస్తుంది. యికపై సర్పభ్రాంతి కలిగే అవకాశమే లేదు అసత్త రూపజగత్తు దానికారణరూప సంకల్పమాయకు యెరుక బ్రహ్మమునకు అస్తిత్వము కల్పించటానికి అవకాశములేదు.

కనుక యీ మాయ యొక్క చిత్రవిచిత్రములు ఎన్నోరకాలుగా ఉండి నిన్ను ప్రలోభపెట్టును తెలయకదారితప్పిన పులిపిల్ల గొర్రెలు మందలో కలసినట్లుగా తన పూర్తిస్థితినివదలిపెట్టి మాయా అనే అజ్ఞానాందకారముతో ఘోరారణ్యములో బడి దరిగానక తిరుగుచున్నాము.

తెలియక దారితప్పిన పిల్లవాడ్ని బాబూ నీతల్లిదండ్రులెవరూ నీవెక్కడ నుండి వచ్చావు. నీవు వెళ్లవలసిందెక్కడికి అనిఎంత ప్రశ్నించినా ఆ పిల్లవాడు నాన్నా - అమ్మా - అని ఏడవడం తప్ప మరేమి తెలుపలేడు.

మన పరిస్తితికూడా అంతే మనమెక్కడి నుండి వచ్చామో యీ సంకల్ప రూపమాయలో ఎపుడు బడ్డామో తెలియడంలేదు తెలియవలసినది పొందవలసినని. గమ్యానికిచేర్చే మార్గమేదో అర్ధంకాక పరితపిస్తున్నాము. యిట్టి పరిస్తితులలో మనకు సరియైన అవగాహన కల్పించి. నీవు చేరవలసిన గమ్యానికి చేర్చుతాడు. అచల పరిపూర్ణ సద్గురును సన్నిదిలో మాత్రమేనని తెలుసుకోవాలి. యిదియె సదసద్వివేకము.

అయితే యీమాయ యొక్క పుట్టుక నిర్ణయం ఎలా ఆవిర్భవించినదో విచారించుదాం సృష్టికిపూర్వము పరిపూర్ణ పరబయలు అయిన పరబ్రహ్మమునందు వ్యక్తము గానట్టి అవ్యక్త ఆవరణ సంకల్పరూపమున మహత్తు అనుప్రకాశము కల్గినది. (ప్రకాశంఅంటే వెలుతురుకాదు) అట్టి ప్రకాశ రూపమహత్తు యొక్క సంకల్ప కలదలిన వలన త్రిగుణములతో త్రిమూర్తులతో అర్ధమాత్రకలతో మహదాహంకారమనే 'ఓం' కార మాయశబళిత శబ్ద బ్రహ్మము కలిగనది దీనియందు పంచతన్మాతృకలు వాటి వలన పంచ మహాభూతములు వాటి వలన సర్వసృష్టి జరిగినది.

అయితే జీవుడు పాపపుణ్యములు కర్మలచేయుచు అవసానకాలమున శరీరమును విడచివెళ్ళును. అట్లువెళ్ళిన జీవుని కర్మ సంస్కారములు సూక్ష్మ శరీరమున పంచతన్మాతృకల రూపమున సూర్యచంద్రాది నవగ్రహ నక్షత్రములు పృద్వి జల ధాన్య రూపములుగా మారి వాటి ద్వారా పురుషుని యొక్క సహస్రారమున నేత్రస్తానమునజేరి అందుండి రేతస్సుగా మారి స్త్రీ గర్భమున ప్రవేశించిగా ఆమె యొక్క రజస్సు రక్తమే మొదట పిండమగుచున్నది.

అది స్త్రీగర్భమునందు మొదటి దినమున నాభీకములము నందు వాసము చేయును అయిదు దినములకు బుద్బుదమగును. ఏడు దినములకు అండమగును అట్లు నవమాసములుండిన పిదప భూమిపై పడగానే తల్లినుండి విడవడి శ్వాసమాత్రముతోనే ప్రారంభమై పుట్టుక జరుగును మరలా తుది శ్వాస విడచు నంతకాలములో కొంత పుణ్య పాప కర్మల చేస్తూ జీవుడు శరీరమును విడచి వెళ్ళును.

మరలా కర్మలననుభవించుటకై మరలాపుట్టుచు మరలాకర్మచేస్తూ జన్మకు కారణ మగుచున్నది యిట్టి పుట్టుక జరుగును. మరలా తుదిశ్వాస విడచు నంతకాలములో కొంత పాపపుణ్య కర్మల చేతజీవుడు శరీరమును విడిచి వెళ్ళును. మరల కర్మల ననుభవించుటకై మరలాపుట్టుచు పునరపిజనం అనేకజన్మలెత్తుతూ వున్నాడు. ఈ విధముగా జీవుడు అవిర్భావ తిరోభావములచే ఒకదానితో ఒకటి చేరి అబీజమై అవ్యయమై మరలబీజరూపం వహించుచున్నది. యిట్లు జనన మరణములనే ఘోర సంసారమున ఉన్న జీవుడు పూర్వజన్మ సుకృతమున యీ జన్మప్రయత్నముచే యీమాయ రూప పిండాండ అఖండ యెరుక అయిన నేను మేనులు యొక్క మూలమును విచారింపజేసి, మాయను రూపుమాపగల్గె సద్గురువుల సన్నిదిలో విచారించి బయటపడవలయును.

మాయ యోరుక రహిత నిర్ణయం

నాయనా శిష్యా యీ అఖండ చేతన మాయయెరుక రహితమవదు. ఎట్లనగా "భ్రాంతిమూలం మిదం జగత్ భ్రాంతి రహితం మిదం మోక్షం" అన్నారు. ఎట్లనగా బ్రహ్మ రహితమూలేక భ్రమరహితమా అంటే బ్రహ్మమునందలి భ్రాంతి రహితమే అన్నారు. గాని బ్రహ్మము రహిత మనలేదు మహానుభావులు.

శ్లో॥ భ్రమేణాహం - భ్రమేణత్వం - భ్రమేనోపాపక జనః
భ్రమేనేశ్వర భావత్వం - భ్రమమూలం - మిదంజగత్

భ్రమయేనేను భ్రమయే జీవుడు ఉపాదికూడు భ్రాంతియే యీశ్వరుడును భ్రమయే కాన సర్వము భ్రాంతి స్వరూపమే యిదియే మాయ యిదియే లేనిది యీలేనిదే ఉన్నట్లుగా తోచుచుండడమే భ్రాంతి యీ భ్రమయే విశ్వమంతటికి

కారణముగా యున్నవని లక్షార్ధము యింకా ప్రపంచ పరమాత్మలు జీవేశ్వరులు అత్మనాత్మలు దేహిదేహములు పిండబ్రహ్మాండములు యెరుకరువులు జ్ఞానజ్ఞానములు శుక్ల శ్లోణితములు అత్మానాత్మలు ఎన్ని అననేల పీలికాది బ్రహ్మ పర్వంతము వరకు భ్రాంతిచేతేనే కప్పబడియున్నది.

కనుక యీ స్పష్ట యావత్తును సృష్టికారణ చేతన పరమాత్మ నశించదు ఎట్లనగా యీ సృష్టి అంతయు మూడు పదార్ధములుగా విభజించబడినది. 1. ప్రకృతి 2. జీవుడు 3. యీశ్వరుడు యీ మూడు పదార్ధములే సృష్టికి కారణము ప్రకృతి ఉపదానకారణము జీవుడు భోక్త అనుభవించువాడు చైతన్య బ్రహ్మము నిమిత్తకారణము భోగ్యమునిచ్చునవాడు ప్రకృతి జీవుడు యీశ్వరుడుగా యుండుబడిన అధిష్టాన చేతన బ్రహ్మము ఎప్పటికి రహితముకాదు ఎట్లనగా.

ప్రకృతి రెండు పరిణామములు చెందుచున్నది. ఒకటి సృష్టిగా పరిణామము చెందుట రెండవది ప్రళయముగా పరిణామము చెందుట సృష్టి ప్రళయ పరిణామనపుడు జీవుడు దేహేంద్రియాది నంఘాతమును వదలిపెట్టి బ్రహ్మాండధిష్టాన చేతనమునందు లయము చెందుచున్నాడు. మరలా ఆచేతనము సృష్టిగా ప్రకృతిగా పరిణామము చెందునపుడు తిరిగి మరలా పుట్టుచున్నాడు. అయితే జీవుడు దేహము చేతనము యీ మూడును నశించుట లేదు కనుక ప్రకృతి నశించుటలేదు అనగా మార్పు చెందుచున్నది. జీవుడు నశించువాడు కాదు. ఆ వ్యక్త చేతనము అసలే నశించుటలేదు.

ఒక వేళ ప్రకృతికి రూపనామములున్నది. గనుక నశించుచున్నది. అనవచ్చును. మరి జీవుడు ఆ శరీరి శరీరము లేనివాడు కనుక నశించడు. ఎలా విచారించినప్పుటికిని జీవుడు ప్రకృతి నశించుటలేదు ఇక చేతన బ్రహ్మము అసలే నశించదు "మమైనాంశో జీవలోకే" అనుశృతి ననుసరించి నాయొక్క అంశమే జీవులన్నియు కూడా ప్రకృతి జీవుడు ఆత్మ యీ మూడు చర్వితాచరణముగా తిరోభావ అవిర్భావములుగా మార్పు చెందుచున్న వేకాని నశించుటలేదు. బ్రహ్మాండమందున్న అఖండ మాయాచైతన్యవేం బ్రహ్మాండము పిండాండములుగాయున్నది. సృష్టి స్తితి లయములు దాని స్వాబావికమే కాని ఎపుడూ కూడా నశించుట లేదు.

బ్రహ్మాండమందున్న ఆ పరమాత్మే పిండాండ మందు హృదయమాయెను. యిదియే ఆకాశము యీ హృదయాకాశమునందే ఆత్మరూపుడుగా యున్నాడు బ్రహ్మాండమందున్న వాయువే పిండాండమందు ప్రాణవాయెను. బ్రహ్మాండమందున్న అగ్నియే పిండాండమందు వాక్కు అయెను. బ్రహ్మాండమందున్న జలము పిండాండమందు జింహ్వేంద్రియముగాను పృధ్వి ఘ్రాణేంద్రియముగాను. అగ్నేయే చక్షురేంద్రియమాయేను. వాయువే త్వగింద్రియమాయెను. ఆకాశమే శ్రోత్రేంద్రియముగాను మరియు బ్రహ్మాండమందున్న సూర్యుడే పిండాండ మందు నేత్రమాయేను చంద్రుడే మనస్సాయెను యీలాగున బ్రహ్మాండమందున్న పంచభూతములు బ్రహ్మము అనేక రూపములై మార్పు చెందినవి.

తదుపరి జీవుడు వెళ్ళిన తరువాత యీపిండ పదార్థములన్నియు బ్రహ్మాండములో చేరిపోవుచున్నవి. మరలా ఆవిర్భావమగునపుడు తిరిగిపుట్టుచున్నది. మరల సృష్టి ప్రళయకాలమపుడు పంచభూతములైన పృధ్వి జలమందు జలము అగ్నియందు అగ్ని వాయువందు వాయువు ఆకాశమనందు ఆకాశము శబ్దాది తన్మాత్రుకాల యందు తన్మాత్రుకలు మహదహంకారమునందు మహదహంకారము మహత్తునందు మహత్తు అవ్యక్త బ్రహ్మమునందు లయము ందుచున్నవి.

యీ బ్రహ్మము దేని యందును లయము చెందదు. అందుకే దీనిని స్వయం భుః అన్నారు. దీనినే మాయశబళిత బ్రహ్మమన్నారు. దీనినే అంఖండపుఎెరుక అన్నారు. దీనినె అధిష్టా చేతన బ్రహ్మమన్నారు. దీనినే మూలములేని గుర్తు అన్నారు. అన్నిటికి అదే మూలము దాని మూలము ఏమీలేదు దేని చేతను పుట్టలేదు యితరులెవరు దానిని పుట్టించలేరు అన్ని మూలములకు అదే మూలకారణము దానినే శివరామి దీక్షితులవారు "మూలములేని గుర్తెరిగే శరీరం ఏమిలేదు"

యిట్టిమూలము లేని మాయ యెరుక యందు భ్రాంతిలేకుండటే నివృత్తి అది అచలపరిపూర్ణ బోధ ఆరూఢత పొందిన సాంప్రదాయక సద్గురువుల ద్వారా దాని యందు భ్రాంతిరహితము చేసుకోవలెను. ఎపుడైతే దాని యందు భ్రాంతిరహితము జేసుకున్నాడో. అధిష్టాన అవ్యక్తచేతన మాయ యెరుక ఉండికూడా లెనిదౌను కోరలుపీకిన పామువలె చచ్చినట్లు పడివుండును. అంతేకాని యెరుక బ్రహ్మము రహితముకాదు కాదు కాదు యిట్టి అఖండ యెరుక చేతన మాయా బ్రహ్మము నందు జీవుడు భ్రాంతిని ఏర్పరచుకొని అనేక జన్మలకు లోనయ్యెను.

సూక్తి :- "నేనున్నాననే భావనతో చేస్తే కర్మ నేను లేననే భావనతో చేస్తే అకర్మ"

పరిపూర్ణము యెరుక ఒకటేనా ?

రెండు ఒకటికాదు అత్యంత భిన్నములు అది యిది కాదు యిది అదికాదు పరిపూర్ణమనగా రాకడపోకడగల్గి సర్వ సంకల్పములతో అన్నిటియందుతానే యుండి అన్నిటికితానే మూలమైయున్న భ్రాంతి రహితస్థితియే "పరిపూర్ణము" అది అచలమై నిరంజనమై నిర్వాణమై నిసంకల్పమై గుణాతీతమై సకలదేశములందు ఒక్క తీరుగా ఉన్న స్తితి ఏదో అదే "అచలపరిపూర్ణ పరబాహ్యమనబడును"

యెరుకనగా సంకల్ప సహితమై సగుణ నిర్గుణమై ఆత్మనాత్మలై దేహిదేహములై పిండ బ్రహ్మాండములై రాకడపోకడ కలదియై అనేక తీరులుగా యుండి అనేక వ్యవహారములతో అనేక విధముల లేనిదై యున్నదే యెరుకనబడును.

పరిపూర్ణ పరబయలును యెరుక ఏకాలమందును గుర్తెరుగలేదు. యెరుక తన మూలమును తానే విచారించుకొని తనస్తితిగతులను తానే ఆలోచించుకొని యివియన్నియున్న నేను లేని దాననే, అనే ఆలోచనతో తానే లేకుండా పోవును. ఎలాగంటే భస్మాసురునివతుగా

అంతేకాని పరిపూర్ణమును గని యెరుక పారిపోయినది. అని కొందరి వాదము అది సరికాదు పరిపూర్ణమున్నది. అదిములు గ్రుచ్చు సందులేక అంతటా నిండియున్న దంటారు. దేనిచేత గ్రహించి తెలుసుకొని నిర్ణయించినారు. యెరుకచేతనే అంటే యెరుక పరబయలును గుర్తెరుగలేదు. పంచతన్మాత్ర సహితమైన యెరుక పంచనాత్మత రహితమైన అచల పరిపూర్ణను గుర్తెరిగినదంటే దోషమేకదా.

కం॥ ద్వని మొదలగు తన్మాత్రలు గనుగొనగా లేశమైనగాన్పించని చోటున్।
బట్టబయలుగాగని। ద్వని మొదలగు తస్మత్రలున్న దాన్నే యెరుకగను।
అన్నారు.

సూక్తి :- "ఏసాధనలు లేనిది పరిపూర్ణబోధ సాధనలనే అడవిలో పడితివా కుక్కలాగ చస్తావు"

కం॥ మరువుకు తన్మాత్రలుగల వెరుకకు తన్మాత్రలున్న నీ రెండొకటే పరి
పూర్ణమునకు లేవవి పరిపూర్ణము యెరుకగాదు మరుపగా దోయీ।

కనుక యిలాంటి తన్మాత్ర రహితమైన పరిపూర్ణమును తన్మాత్ర సహితమైన యెరుక యెరుగలేదు యెరిగినందటే అబద్ధమేకదా పరిపూర్ణ మనగా అధిష్టాన అవ్యక్తచేతన మాయా అఖండయెరుక యందు భ్రాంతిరహితస్తితియే పరిపూర్ణం కాని వేరొక పూర్ణముకలదా

మానవులు మితము గల్గిన యీ అఖండ చేతన సచలమాయా యెరుకను పూర్తి మూలము విచారించుదామంటే దాని మూలము దొరకలేదు. అందుకే "మూలములేని గుర్రెరిగే శరీరము ఏమీలేదు" అనికొట్టి వేసినారు. అటువంటపుడు అమితముగా నిరావరణముగా యెరుక చేత గ్రహించబడలేక యున్న వరిపూర్ణపరమ గురుగోవ్యమును ఏమని నిర్ణయించగలరూ నిర్ణయించలేర దానిని నిర్ణయించలేక దానిన **అయఃవ్యర్థ బాహ్యాకోనభవతీ** యని అనగా ఉత్తదీ బట్టబయలు ఏమీలేదు అని అన్నారు.

అంటే సచలమాయయెరుక భ్రాంతి రహితము కొరకు యెరుక యందు భ్రాంతి విడిపంచగలందులకు దానిని వున్నదనవలసివచ్చెను ఎలాగనగా

ఉదా :- మనము మన చిన్న పిల్ల వానిని నిదురపుచ్చుట కొరకై వానికి భయముకల్గినిదు రపుచ్చుటకు గోడ అవతల చీకట్లో పెద్ద బూచోడు వున్నాడు.

నీవు నిదురపోక పోతేవాడు వచ్చి నిన్ను ఎత్తుకెళ్ళిపోతాడని అనగానే పిల్లవాడు భయపడి ఎలాగ నిద్రపోవునో అలాగే అహంకార, మమకారములతో విర్రవీగుచున్న నీ యెరుక భ్రాంతి విడిపించగలందులకై అహంకార మమకారములులేని గొప్పదైనటువంటిది పరిపూర్ణ మనే దొకటుంది. దానిలో నీ యొక్క అహంకార మమకారములు ఏ మాత్రము పని చేయవు అని నిన్ను నీ స్వరూపమును నిర్వీర్య చేయుట కొరకై పరిపూర్ణ మున్నదనవలసి వచ్చెను.

"ఉత్తదీ బట్ట బయలు ఏమీలేదు" అని ఎలా అన్నారు. అన్ని వున్న యెరుక తొలగిపోతే ఏమిలేనిదే కదా మిగిలేది ఆఏమిలేనిదానికి ఏపేరు పెట్టి పిలిచినాదోషమే అన్నిటితో కలిసి అన్నీతానైయున్న యెరుకభ్రాంతి రహిత స్థితే పరిపూర్ణముగాని నీముందు నీ వెనుక నీక్రింద నీ ప్రక్కన అంతా పరిపూర్ణమే

అని అంటారు. అదే ఉత్తదీబట్టబయలు ఏమీలేదు అంటారు. దీని అర్థం అదికాదు దీని అర్థం ఒక చిన్నపిల్లవాడైనా చెప్పగలడు ఎలాగంటే

ఉ॥ ఒక సామానులతో నిండియున్న గది దగ్గరకు తీసుకుపోయి గదిలో ఏమున్నాయిరా అంటే గదిలో అన్ని వున్నాయి. అంటారు. తరువాత ఆతనిచేత గదిలో వున్న సామానులనన్నిటిని ఒక్కొక్కటిగా తీసివేయించి గదిని ఖాళీ చేయించి తరువాత తీసుకవెళ్ళి గదిలో ఏమున్నాయిరా అంటే ఏమీలేవని చెప్పగలడు.

అట్లాగే అన్నిటికి మూలమై అన్నితానేయై సర్వసం కల్పములతో నిండియున్న అధిష్టాన అవ్యక్త చేతన మాయసచల యెరుకభ్రాంతి రహితము కలిగితే మిగిలేది ఏమి లేని బయలుమాత్రమే ఉంటుంది. అలాగని గదిలో వున్న సామాన్ల లాగ యీ మాయయెరుక భ్రాంతిని తొలగించటం సాధ్యమగునా తీసివేయటానికి, తానెవరు? దేని సంబంధము వాడు? దేని నుండి వచ్చినవాడు అనటానికి వీలువడదు కాని మన అచలగురు సాంప్రదాయకులు కొందరు ఖండఖండములుగా యున్న అఖండ యెరుకను రహిత మొనర్చాలి అని వాగుచుంటారు. అది సరికాదు అఖండ మాయ యెరుక బ్రహ్మమునందు భ్రాంతిని వదలడమేకాని తీసివేయటానికి వీలుపడదు.

ఎవరికి వారే వారియందున్న మాయయెరుక భ్రాంతిని రహితమొనర్చుకొనవలెను. అట్టి యెరుక భ్రాంతిని కూడా వదలడము సామాన్యముగా వదలలేదు. ఎంతో తీవ్రమైన సాధన అనగా ఏసాధనలేని సాధన ద్వారా అచలపరిపూర్ణ బోధ ఆరూఢతపొందిన సమకాలిక సద్గురు ద్వారా దాని సూత్రమునెరగి పట్టుదలతో గురుభావమునందు గురిగల్గియున్న వాడు మాత్రమే ఏమైన ఆ యెరుక భ్రాంతిని వదలగలడేమో.

అలాగున యెరుక భ్రాంతిని విడచి విడపించగల సద్గురువు విడువగల్గిన శిష్యుడు మాత్రమే అచలగరు బోధ సిద్ధాంత సాంప్రదాయకులనబడును. వారినే అచల పరిపూర్ణులనబడును. వారినే నిజమైన గురు శిష్యులనబడును.

పరిపూర్ణమును గురువు ఎలా తెలుపగలడు

అచల పరిపూర్ణ పరబ్రహ్మనిర్ణయము బోధ ఆరూఢతగల్గిన గురువు మాత్రమే నిర్ణయముచేయగలడు పరిపూర్ణ నిర్ణయమనగా యెరుకయొుక్క స్తాన స్వరూప స్వభావ నిర్ణయములను సమూలగ్రముగా తెలియజేసి యెరుక భ్రాంతినివదిలించడమే పరిపూర్ణ నిర్ణయం పరిపూర్ణము యొక్క నిర్ణయము అనే మాటేలేదు.

కం॥ పరిపూర్ణ మనగనెట్టిది పరిపూర్ణము ఎక్కడుంది పలుకుటకగునా

అన్నారు. మహాత్ములు ఎందుకన్నారంటే యెరుక పరిపూర్ణములలో దేనిని గ్రహించి దేనిని విడువవలెను. దానికొరకై ఒకటున్నది ఒకటిలేనిది. యీలేని మూలములేని గుర్తెరిగే శరీరము సర్వభ్రాంతదులు కల్పించుకొని బంధము తెచ్చిపెట్టుతుంది. కావున దీనిని లేదని అది వున్నదని అనవలసి వచ్చెను. యీ చైతన్యమే నీవు అట్టి దీని యందు భ్రాంతి లెకుంటేనే తప్ప భ్రాంతిరహితముకాదు నేను మేనులుగాయన్నయీలేని సచలమాయ భ్రాంతిరహిత స్థితికే పరిపూర్ణ పరబయలునిర్ణయము సరిపోతుంది.

కం॥ నేనిల్ల్యజగములేకను. నేనేగిన జగములేదు నిజమీ జగము నేనును
లేన పుడుగల। దానినే పరిపూర్ణమనుచు తలపోయ దగున్.

నేనే లేనపుడు ఏమిస్తితి వున్నదో దానినే పరిపూర్ణమని నిర్ణయస్థితియని తెలిపినారు పెద్దలు కాని కొందరు సచల మాయాయెరుక భ్రాంతిపరులు మా గురువుగారు మాకు పరిపూర్ణమును వస్తునిశ్చయముగా నీముందు నీవెనుక నీమీద నీక్రింద నీప్రక్కన ఏ బహిఃప్రదేశమున్నదో అదే పరిపూర్ణమని చూపినారు. మేముచూచినాము. అది అంతటావున్నది. ఏమిలేకనే ఉన్నదని మాయమాటలచే విపరీతముగా పల్కుచుందురు.

గురువు చూపించిన ఆభూతబయలును ఎందుకంటే పరిపూర్ణ పరబయలును చూపటానికి వీలుపడదు గనుక గురువు యుక్తి చేత సౌజ్ఞారూపముగా యీ యెరుకనే బయలుకు పోల్చి చూపించినారు కాని యెరుక పరిపూర్ణ నిర్ణయమెరుగలేదు.

యింకా కొందరు గురువులు రెండు వస్తువుల మధ్యవున్న బహిఃప్రదేశము పరిపూర్ణ బయలని చూపించినారు. అయితే ఆరెండు వస్తువుల మద్యనున్న బహిః ప్రదేశము పరబయలా? కాదు యిది శిష్యుడు గుర్తెరుగేటందును తేల్పిన ఉపమానమే అసలు

కం॥ రెండు వస్తువులనడుమ
ఖండంబదె కానుపించుగద దీనినినీ
వుండికనుగొచనందగు
మండిత సత్కర్తి సాంద్ర మానవ చంద్రా

క్షరాక్షరములనే యెరుక ఆత్మ - పరమాత్మలు పిండబ్రహ్మండబులు, యీరెంటి మద్యన అంటే యీరెండు లేకపోతే ఉన్నస్తితి ఏదో అదిపరిపూర్ణ పరబయలు గాని ఆకాశభూత బయలును చూపించి-పరిపూర్ణ పరబయలనుట సరికాదు అది యెరుకే

అట్టి స్తితికి పరిపూర్ణమనిగాని బయలనిగాని భూమయని గాని అచలమనిగాని పేరులేదు ఏపేరుతో పలికినాదోషమే అనలు మాటేలేదు శబ్దమేలేదు. నిశ్శబ్దోబ్రహ్మవుచ్యతే శబ్దమయమైన వాక్కుగాని వాచ్చార్ధముచే గాని గోచరించేది కాదు సర్వద్వంద్వ రహితస్తితి ఏదికలదో అదియే పరిపూర్ణస్తితి ద్వంద్వములలో ఏపేరుచేతను పిలువరాదని అచలపరిపూర్ణ సాంప్రదాయగురు గురుబోధ సిద్ధాంతము.

కం॥ప॥. పేరచలమనుచు బయలని
పేరెపుడు లేని మనము బెట్టుటచేతన్
పేరాయెబయలుకిపుడు
పోరానివునేను మృషనిపోతే జాలున్॥

కనుక ఏపదము చేతను ఏశబ్దము చేతను దానిని పలికితే దోషమే పలికితే అది కేవలత్వముకాదు। కనుకనే కేవల అనే విశేషమును జతజేర్చి కేవలాత్మ కేవలాచము కేవల పరిపూర్ణము అని వ్యవహరించుట మంచిదే లేకపోతే యీ యెరుక పరిపూర్ణము ఏది గ్రహించవలెనో తికమకపడుట తటస్తించును.

అయితే అచలపగిపూర్ణ పరబ్రహ్మము ఆవాజ్ఞ్మనసగోచరం అన్నారుకదా మనోవాక్యములకందని భూమను ఏ రీతిగా గురువేరిగించగలడు? అంటే వాక్కు చేతనే వాక్కులేదులేకాని గురుశిష్యు గుర్తురహితము కొరకు అనవలసివచ్చినది. "గురుజొన్ముఖేన జ్ఞాతవ్యం" అని చెప్పబడుచున్నది. గదా మాటలేదు మాటిమాయయే కాని ఆలేని మాయమాట చేతనే ఆ లేని వాక్కుచేతనే మాట్లాడి వాచ్చార్థముతోగాన లక్ష్యార్ధముచేత గురుముఖతా తెలుసుకోవలనెను. గురుముఖతా మాత్రమే యీ యెరుక భ్రమ రహితమౌతుంది. అన్నారు. శ్రీ దేశికేంద్రులవారు.

కం॥ప॥ మాటలేనట్టి బయలున
మాటకలిగిననుట వినుట మాయగదయ్యా
మాటమాయైతెమానెను
మాటను మాట్లాడి మనము మానుదమవలన్

యీ అవ్యక్త సచలమాయ యెరుక భ్రాంతి రహితస్తితి ఏద్దైతేవున్నదో అదే పరిపూర్ణ స్తితి అచలస్తితి కాని వేరే పరిపూర్ణము లేదు లేదు లేదు.

పరిపూర్ణము యెరుక కాధారమా ?

పరిపూర్ణ పరబ్రహ్మము యెరుక ఆదారముకానేకాదు యీపరిపూర్ణములో అసలు అదిలేదు కాని లేనిదే ఉన్నట్లుగా తోచబడుతూ ఉన్నది. పరిపూర్ణ పరబయలు ప్రమేయము లేకుండగనే దానంతట అది స్వయముగా ఉన్నట్లు తోచుచున్నది.అయితే కొందరు సముద్రము నందు జలచరములు పుట్టినను చచ్చినను. సముద్రము గుర్తెరుగనుట్ల అచలపరిపూర్ణము అలావున్నది అన్నారు. అది ఎలాగు సరిపోతుంది.

సముద్రములాంటిదా పరిపూర్ణము అసలు సముద్రమే లేకపోతే అందుజలచరములు పుట్టెటందుకు అవకాశమే లేదుకదా జలచరముల చావు పుట్టుకలు సముద్రము గుర్తెరుగనంతమాత్రమున సముద్రమును ఆధారమనకుండ వుండలేము. కనుక జలచరముల పుట్టుచావులకు సముద్రము ఆధారమే అలాగే యెరుకకు పరిపూర్ణ పరబయలు ఆధారమనటానికి వీలులేదు పరిపూర్ణము యెరుకకు ఆధారముకాని

ఆదేయముగానిగాదు యీ ఉపమానము అఖండచేతన అధిష్టాన బ్రహ్మమునకు మాత్రమే సరిపోతుంది. అచలపరిపూర్ణ పరబయలకు సరిపోదు.

ఇంకాకొందరు అసలు యెరుక పట్టునేలేదు అంటారు అలాంటపుడు జన్మరహితముకావాలని ఎందుకు అనుకుంటున్నారు. అదిపుట్టనే లేదన్న నీకుపుట్టక భయము చావు భయము నీకెందుకు కల్గుచున్నది దేని నుండి విడుదల పొందగలందులకై వేదములను ఉపనిషత్తులను గురువులను అనుసరిస్తున్నారు. కనుక యెరుక పుట్టలేదనటానికి వీలులేదు పుట్టుట, పెరుగుట, చచ్చుట యీవిధానానికి సహజమే

(కం॥ 92) చచ్చుట పుట్టుట మేలుకవచ్చుట నాల్గచ్చముగ సహజమెరుకకు
పొచ్చము యీ యెరుక నిల్వబోదు మాయప్పా అచలముకిట్లు
లేదుగదప్పా మచ్చికతో రెంటి మర్మమునీకిపు డెచ్చూగ
దెల్పితినెరుగు యెరుకా నిల్వ। బోద మాయప్ప అచలము
కిట్లు లేదు గదప్పా॥

పైన తెల్పిన విధముగా నాల్గు లక్షణములు యెరుకకు సహజ లక్షణములని చెప్పవచ్చును. యిట్టి సహజ లక్షణములు గల యెరుక స్తిరముగా యుండుజాలదు. పుట్టి పెరిగె చచ్చె యెరుకనిర్ణయము పుట్టిపెరుగకచావని అచల పరిపూర్ణ నిర్ణయము రెంటిని నీకు చెప్పినాను.

కనుక పరిపూర్ణపరబయలునెరుగుట యనగా యెరుక భ్రాంతిని రహితమొనర్చుకొనుటయని అర్ధము అట్టి మార్పుచేర్పులు కలదియైన యెరుకకు పరిపూర్ణము ఆధారము కాదు.

భ్రాంతి ఎవరికి కలుగుచున్నది ఎలా విడిపోవును

గు॥ నాయనాకుమారా. భ్రాంతి అవ్యక్తచేతన బ్రహ్మమునకే కల్గుచున్నది ఏలయనగా "ఏకమేవా ద్వితీయబ్రహ్మ" అనికొని యాడబడిన వస్తువుకు అంటే అధిష్టానచేతన బ్రహ్మమునకు సోకామయత బహుస్యాం "ప్రజాయేయ" అనే సంకల్పము కలుగుటయే తొలిభ్రాంతి ఆ భ్రాంతి చేతనే అన్ని యుతానైననది.

కాన యీ అధిష్టాన చేతన సచలమాయయెరుక బ్రహ్మమును సత్యమని శాశ్వితమని ఆది మద్యాంత రహితమని తానే అయియున్న జగత్తును మాత్రము అసత్యమని అబద్ధమని అశాశ్వితమని తోచిన వారికి మాత్రమే భ్రాంతి కలుగుచున్నది.

అజ్ఞానమువలన వున్నది వున్నట్లుగా గోచరించకపోవుట వలన అనగా తాడు తాడుగా గాక పాముగా గోచరించుటవలన విక్షేపము యీ వేక్షేపమే భ్రాంతి యీ విక్షేప రహితమే భ్రాంతి రహితము కనుక అనేకానేకములుగా తోచబడితోనే అయినవున్న తానును తానని నమ్మియున్న వారికి భ్రాంతి కల్గుచున్నది.

ఏలాగనగా పాయసముతిననవానికి దానియందు భ్రాంతి కలుగుచున్నది. అది రుచి చూచి తినిన వారికి దాని యందు భ్రాంతి లేదు. ఎర్రను వేసి గాలముతో పేపనుపట్టునట్లు యెరుక మార్గములందే ప్రవేశించి యెరుక యొక్క నిర్ణయమును సమూలాగ్రముగ యెరుకభ్రాంతి రహిత సద్గురుముఖతా త్రివిధప్రసాద్ముల నిర్ణయముగు అచలగురువాక్యము చేత ఆ యెరుకభ్రాంతిని విడువ వచ్చును.

కం॥ యెరుక తనకు తావిడిపోదెరుకను విడిపించలేరు. ఎవ్వరు ధాత్రిన్
గురుడొకడుతప్పా గురునకు పరిచర్యయొనర్చి బోధ పద్ధాతివినినన్
తిరిగీరానీ పద్ధతిగనినన్ పరిపూర్ణముననెరుకా ఏర్పరచనెరుగాక హరినీ
స్వప్నముగన్న కరిమ్రగ్గినట్లే యీ పద్దాతి విసినన్ తిరిగీరాని పద్ధాతిగనికన్

పరిపూర్ణ యెరుకల నిర్ణయమును గురుమూర్తి ద్వారా నెరిగిన చో కలయందు సింహమును గాంచిన ఏనుగువలె యీ అధిష్టాన అవ్యక్త చేతన మాయాయెరుకభ్రాంతి నశించిపోవును.

యిక అపుడు సంశయమే కలుగనేరదు. సంశయమే జన్మహేతువు యిట్టి సంశయము కలిగిన సంశయాత్మనకు మాత్రమే భ్రాంతి కల్గుచున్నది. యిక్కడ సంశయమనగా వేద నిర్ణయములైన కర్మ సాధనలు అనే అడవిలో బడి ఎటూ దారి తెలియలేక వాటినేనమ్ముకొని వాటినే గొప్పవని తలంచి వాటిని నమ్మియుండువానికి మాత్రమే భ్రాంతి కలుగుచున్నది. యిట్టివాడు అరణ్యముమ దారితప్పిన కుక్కలాగ తిరిగి తిరిగి బయటకురాలేక చస్తువుంటాడు.

భ్రాంతిరహిత నిర్ణయం అనగానేమి

భ్రాంతి రహితాభ్యాస పరుడవగు శిష్యుడా నాయనా భ్రాంతియనన్నను భ్రమయన్నను యీరెండు పర్యాయపదములే భ్రమ అనగా భ్రమణము లేక తిరుగుట అని అర్ధము అంతేకాదు భ్రం అనగా చలనే చలించునది యీచలించు దానికే "సోకామయుత బహుస్యాం ప్రజాయేయ" అను సృష్టి సంకల్పము కలుగుటయే ప్రధమ సంకల్పము ప్రధమచలనము యీ చలనము లేనిదే ఏ సృష్టియు జరుగుట సాధ్యముకాదు.

కనుక యీ చలనము చలనము పొందిన వస్తువు (ఆత్మ) చలన కార్యమగు జీవేశ్వరజగత్తు యిదియంతయు చలనమే. యిదియే భ్రాంతి యీచలనముకల్గిన వస్తువుకే భ్రాంతి రహితము కావలసియున్నది. యీ పిండాండమునందు ఆత్మ మనోరూపుడై సంకల్పవికల్పములు చేయుచున్నాడు.

అట్టి జ్ఞాన మనో బుద్ధి చిత్త అహంకార రూపుడైయున్న ఆత్మచైతన్యమునకే, తానే ఆత్మ ఆత్మే తానుగాన తానుకేయీ భ్రాంతి రహితము కావలిసియున్నది. కావున పిండాండ అధిష్టాన అవ్యక్త చేతనమామ యెరుక సర్వభ్రాంతులకు కారణమగుచున్నది. అట్టి మూలకారణమైనది. "మూలములేని గుర్తెరిగె శరీరం ఏమీ లేదు అన్నారు"
శివరామ దీక్షితులవారు దీనినే ఎన్నిసారులో పదే పదే నొక్కి చెప్పియున్నారు. కావున మూలములేని గుర్తెరిగే శరీరమే నేననుట అహంకారము యీ అహంకారమునకే నేను నాది అనే మమకారము కల్గి నేనేవున్నాను.

నావల్లనే సర్వము జరుగుచున్నది. నేనే పిండాండ జగత్తుకి బ్రహ్మాండ జగత్తుకు మూలకారణమైన బ్రహ్మమే నేనే, నేనే బ్రహ్మమును అని సర్వము తన యందుంచుకొని భ్రాంతికిలోనయ్యెను. కావున మూలకారణమైన పిండాండ అధిష్టాన మాయా యెరుకను మూలములేనిదని వాచ్యార్ధ లక్ష్యార్ధములచే గురుముఖతా తెలుసుకొని అహంరహితము చేసుకోవలెను. యీ అహంకారహితమే భ్రాంతిరహితము భ్రాంతిరహితమే జన్మరహితము.

భ్రాంతి నిర్ణయం

భ్రాంతి యనగా లేని వస్తువే ఉన్నట్లుగా తోచబడుట అదిఎట్లనగా రజ్జువు నందు సర్పభ్రాంతి, శక్తియందు రజిత భ్రాంతి యెండమావుల యందు జలము భ్రాంతి మానవులకు ఎలాకలుగుచున్నదో అలాగే యీ మూలములేని గుర్తెరిగే శరీరము ఏమిలేదను నిశ్చయము తెలియక దానియందే మరిగి, అదే తానని సత్యమని శాశ్వితమని నమ్మి జననమరణములనే మహాప్రవాహము నందు మునిగిపోవుచున్నారు. జనన మరణభ్రాంతి రహితస్తితియైన అచల పరిపూర్ణమును తెలుసుకోలేక మూలము లేనిదాని యందే మరిగి యుండుట భ్రాంతియనబడును

యెరుక నిర్ణయం

కుమారా యెరుకయనగా ఎరిగేటిది ఏలాగనగా ఏచేతన పదార్థము చేత దేహేంద్రియాదులు సర్వమును గుర్తెరుగుచున్నదో ఏదిసర్వమును గుర్తెరుగుటకు ఆధారమైయున్నదో ఆ ఆదారమే ఆత్మచేతనము దానినే యెరుక అనబడును. యీ యెరుకే అంతరేంద్రియములుగా అంటే జ్ఞాత, మనస్సు బుద్ధి చిత్తము అహంకారములుగా మారి జ్ఞానేంద్రియములైన శ్రోత్రము త్వక్కు చక్షువు జింహ్వ ఘ్రాణములు శబ్ద స్పర్శ రూప రస గ్రంధము అనే విషయములను గ్రహించి కర్మేంద్రియముల ద్వారా కర్మ ఆచరించుచున్న ఏ గుర్తెరిగె అవ్యక్తచేతనమున్నదో అదియే యెరుక యనబడును. ఇంకా సర్వమునందుండి సర్వమునకు నేను వేరుగా ఉన్న పరమాత్మను నేనే అయియున్నాను అని అనుటయే యెరుక లక్షణము.

మరుపు నిర్ణయం

అయ్యా మరుపనగా తాను అవ్యక్త చేతన పరమాత్మ స్వరూపమే అయినను అజ్ఞానముతో దేహేంద్రియాది దృశ్య ప్రపంచముతో కూడుకొని నేను జీవుడను అను కించజ్ఞత్వమునుపొంది. నేను యీశ్వరునిగా ఎప్పటికి కాజాలననే తలంపుతో ఉండడమే మరుపనబడును.

ఖండ యెరుక నిర్ణయం

శిష్యా యీ యెరుక ఖండస్వరూపమైన పిండాండము నందంతటను వ్యాపించి సర్వమును గుర్తెరుగుచున్నది. కాన దీనిని ఖండ యెరుకనబడును (ఖండమనగా ఆ పాదమస్తకము వరయుడు శరీరము) దీనినేఖండమని చెప్పబడినది ఉపాధులన్నియు ఖండ ఖండములుగా యున్నవి. అన్ని ఉపాధులయందు అవ్యక్త చేతనమాయయెరుక, వ్యాపించి ఉన్నదికాన ఖండ యెరుక.

అఖండ యెరుక నిర్ణయం

పిపీలికాది బ్రహ్మపర్వంతము వరకు సర్వజీవదేవ శరీరాదుల యందును ఏడేడు పద్నాలుగు లోకాలవరకుగల చేతన అచేతనములు యందు ఉండి సర్వమునకు సత్తా మాత్రమై సర్వము దానియందును దాని యందు సర్వము ఉండి సృష్టి యావత్తుకు ఆధారభూతమై అఖండ అవ్యక్త చేతన బ్రహ్మ స్వరూపమై ఏ పదార్థమున్నదో అదియే అఖండపు యెరుక అనబడును.

అచల పరిపూర్ణ పరబాహ్య నిర్ణయం

అయ్యా అచలమనగా చలనములేనిదియని అర్ధము చలనముకల్గి యెరుక సంకల్ప వికల్పములతో చలించుచున్నప్పటికినీ తాను చలించక చలించే యెరుకను గుర్తెరుగనిదై సర్వత్రానిండి కదలటానికి వెలితిలేని కారణము చేత సచలమాయ యెరుకకు వేరైయుండుటచేత అచలమనబడుచ్నుది.

పరబాహ్యమనగా పైన తెల్పిన యేరుక లక్షణములకు వేరై యుండుట చేత పరబాహ్యమనబడును. మూలములేని గుర్తెరిగే శరీరము ఏమీలేదు అనుదృఢమైన నిర్ణయముతో ఉండు స్తితినే అచలపరిపూర్ణ పరబాహ్యమనబడును.

అజ్ఞాన నిర్ణయం

బిడ్డా నేను మేనులు యీరెండూ ఒక్కటిగా యుండబడిన ఏనేనైతె ఉన్నదో ఏది వేదవాఙ్మయ సారమైన మహావాక్య నిర్ణయము బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము అని అనుకొని అట్టిమాయ యెరుక బ్రహ్మమే శాశ్వితమని సత్యమని బావించుచు మరలా దానికి మూలమైన శరీరమును మాత్రము అశాశ్వితమని అనిత్యమని నశించేది అని శరీరబావము పాపమని భావించడమే అజ్ఞానము.

కాని నేను మేనులు రెండు ఒక్కటేకదా శరీరములేని నేనుగాని నేనులేని శరీరముగాని నిష్ప్రయోజనము ఒకవేళ శరీరము దానికిభిన్నముగా యున్నదంటే ఆత్మలేని శరీరము జడముకదా అది సకలమును గుర్తెరుగగా లేదుకదా దానికి సంకల్పమే లేదు దానికి ఏమియు తెలియనే తెలియదు అట్టి శరీరమును నేననుట అజ్ఞానముకాదు శరీరమందుండే లేని తనను తానని బావించడమే అదేసత్యమనడమేఅదే బ్రహ్మము అనడమే అదే నేను అనడమే అజ్ఞానమనబడును.

జ్ఞాన నిర్ణయం

నాయనా బిన్నమైన పిండాండ శరీరమునందు అభిన్నముగా యుండి సర్వమును దేహేంద్రియముల ద్వారా గ్రహించునట్టి ఏ అవ్యక్తమాయా చేతనమున్నదో అదియే లేనిదని అదియే షోడషియైన మూలములేని గుర్తెరిగె శరీరము ఏమీలేదు అదియె సర్వ అనర్ధములకు సుఖ దుఃఖములకు జనన మరణములకు మూలమాయెనను విషయమును మూలములేని గుర్తెరిగేశరీరము ఏమీ లేదు అనే ఆ శిరర గురుసాంప్రదాయక అచలగురువుల ద్వారా యెరుక యొక్క మూలము విచారంచి అది భ్రాంతియేనని తెలుసుకోవడమే జ్ఞానమనబడును.

భ్రాంతి రహితమెట్లగును

నాయనా మూలములేని గుర్తెరిగేశరీరము ఏమిలేదు అను నిశ్చయమును గురువాక్యముచేత యెరుగవలెను ఎలాగనగా స్థూల శరీరమునకు సూక్ష్మశరీరము కారణము సూక్ష్మ శరీరమునకు కారణ శరీరము కారణము కారణ శరీరమునకు

మహాకారణ శరీరము కారణము అయినది. యీ మహాకారణశరీరమే నాల్గవశరీరము.

యీ నాల్గవ శరీరమే పంచ అధిష్టాన దైవతలైన బ్రహ్మ విష్ణురుద్రుడు యీశ్వరుడు సదాశివుల సమూహమే ఆ వ్యక్తము యీ అవ్యక్తమే మాయాశబళిత బ్రహ్మము యిది పరిపూర్ణ పరాకాశమునందు తనంతట తానుగా ఉద్భవించినది. యిదియే సమస్తమున మూలము దీనినే అవ్యక్త అధిష్టాన అఖండమాయ యెరుక అన్నారు.

కనుక దీనిని శివరామ దీక్షింతులవారు మూలములేని గుర్తు అన్నారు. యీలాగున విచారించి చూడగా యీ యెరుకకు మూలములేదనితేలిసినది యీ మూలములేని గుర్తుయందు భ్రాంతిలేకుండుటే భ్రాంతిరహితమగును. అట్టి భ్రాంతిరహితముచేత జన్మరహితమగును.

యీలేనెరుకెట్లున్నది

గారడివాడొక పిల్లవానిని ఒకపెట్టెలో కూర్చుండపెట్టి ఆపెట్టెకు మూతవేసి చెట్టుపై చూడుమనును అట్లు చూచుచుండగా పెట్టెలోని పిల్లవాడు చెట్టుపై కనుపించును మరలా ఆగారడివాడు గట్టుపై చూడుమనును. అచ్చటమాయమై గట్టుపై కనపడులాగున యీ యెరుక ఒకడువుండి ఒకపుడు లేక, ఒకచోట యుండి వేరోకచోట లేకయుండును.

మరియు తొలకరి మెరుపువలే. నీటిలోని బుడగలవలే ఎండమావుల జలమువలె నున్నది. మరియు సహజముగా కట్టెయందునిప్పు కన్పించదు. ఆకట్టెపైన మరియు యొక కట్టెనుంచి మదించినచో నిప్పు పుట్టును. ఆనిప్పుపెద్దగా మండి ఆ కట్టెలను కాల్చివేసి తాను కూడా లేకుండాపోవునట్లు యీలేనెరుక. తనకు తానేవచ్చి తనకుతానే వృద్ధిపొంది తుదకు తానే లేకుండా నశించిపోవుచున్నది.

యెరుకను విడిచే నిర్ణయం

యెరుక మరువులగా యుండబడిన యెరుకను యెరుకచేతనే సర్వమును విచారించి చూచిన యెడల యిదే సర్వానికి ఆధారమైనది అని తేలినది యిదియే జన్మకర్మలకు మూలమాయెనని యెరుకచేతనే యెరుకనుగ్రహించివిడువలెను.

ఎట్లనగా చీకటిలో పడియున్న వస్తువును. వెతుకులాడుట కొరకు దీపముగైకొని పోయిన వస్తువు దొరికిన పిదప ఆదీపముతో ఎటుల అవసరములేదో అటులనే జ్ఞానాజ్ఞా వివరముల గురుముఖతావిచారించ ఎరిగినచో యీ ఎరిగిన జ్ఞానమే లేనిదని తెలిసినచో యెరుక తానంతట అదే వీడిపోవును.

యింకా యీయెరుక పోవు విధానమెట్లనగా ఏనుగు మ్రింగిన వెలగపండులోని గుజ్జుపోవునట్లు పోవుచున్నది. ఎపుడైతే తనమూలము తానువిచారించుకొనినదో తాను ఎచ్చాటా లేదనియు తనకు తానే తెలిసివెంటనే భస్మాసురునివలే నాశన మందుచున్నది. యీ విధముగా ఎరుకను విడిచే విధానమును గుర్తెరుగవలెను యిదియే అచల గురుబోధ సిద్ధాంతస్తితి నిర్ణయం

శుద్ధమాయ శుద్ధయెరుక నిర్ణయం

మాయయే యెరుక యెరుకయే మాయ యిట్టిమాయా శుద్ధయెరుకయె భ్రాంతి యిట్టిమాయ మూలము లేకనే పుట్టి భ్రాంతివలన తోచుచున్నది. యిది అసలు పుట్టనే లేదుగాని రజ్జుసర్పన్యాయంబునా ధారుపురుషుని రీతి వున్నట్లుగా వున్నది.

యిట్టి మాయ యెరుక సర్వము తానే అయి యున్నప్పటికిని సర్వము నశించినను నేను మాత్రము ఎపుడు అలాగే ఉంటాను. నేనే అంతా నేనుతప్ప ఏమిలేదు అనుచు సర్వానికి మూలమై సర్వముతో బాటు తాను లేకుండా ఉన్నప్పటికిని అంటే నశించకపోయినప్పటికి అనగా ప్రకృతి లేకపోతే అదివుండి కూడాలేని దగును. కోరలు పీకిన పామువలె నిర్వీర్యమై యుండును.

కనుక ప్రపంచము తాను ఎపుడు కలిసేవుంటూ ప్రపంచానికి తానే ఆధారమై మూలమై వినుచు చూచుచు గ్రహించుచు బాషించుచు ప్రవర్తించుటమొదలై సర్వవృత్తులు గల్గి పిపీలికాది బ్రహ్మ పర్వంతముతానె అయి అంతటా వ్యాపించి యుండి ఆట లాడించే ఏ చైతన్యమున్నదో అదే శుద్ధమాయయెరు కనుబడును.

జీవబ్రహ్మైక్యము జన్మరహితమా ?

అయ్యా శిష్యా అసలు జీవునకు బ్రహ్మమునందైక్యముచేప్పుటసరికాదు దాని వలన జన్మరహితముకాదు ఎందువలన అంటే ఎవని సంకల్పము మాత్రముచే యీజీవ జగత్తులు పుట్టి చచ్చుచున్నవో, ఆ సంకల్ప పురుషుడు మిగిలియుండుట చేత మరలా, మరలా సంకల్పించుచుండును.

కనుక సంకల్పరూపుడైన అవ్యక్త అధిష్టాన చేతనమాయ యెరుక బ్రహ్మము తాను ఉండి ఎవరి పాప పుణ్య కర్మల ననుసరించి వారికి జన్మలనిచ్చుచున్నాడు. "యిచ్చామాత్ర ప్రభుసృష్టి" అన్నారు. ఆ ప్రభువు "అహంబహు స్యాం" అనే సంకల్పము దాని స్వభావమైయున్నది. అయినను యీ సంకల్పరూపుడైన బ్రహ్మము యొక్క నిర్ణయానుసారమే మానవులు కర్తృత్వ రహితముగా కర్మలు చేయవలెను. కాని అట్లు చేయుటలేదు.

అసలు బ్రహ్మమునందు ఉద్భవించిన జీవుడు బ్రహ్మంశమైయ్యేయున్నాడు. "మమైవాంశో జీవలోకె" అన్నటుల జీవుడు బ్రహ్మము ఐక్యము యివి బ్రహ్మమునకు స్వతసిద్ధమయ్యే యున్నది. యీజీవబ్రహ్మైక్యము ఏ యోగము చేతను సిద్ధించుటలేదు.

యీ బ్రహ్మము (యెరుక) నిత్య నిర్మల నిర్గుణ నిర్వాణ అచలపరిపూర్ణత్వము కల్గియున్నయెడల అది జీకేశ్వర జగత్తులుగా పరిణమించక సృష్టిస్తితి లయములు పొందక శాశ్వితముగానే యుండవలయునుగదా అట్లుండుట లేదు యిది ఏకా అనేకములుగా ద్వంద్వరూపములుగా యున్నది.

కానీ అచల పరిపూర్ణ పరబ్రహ్మము ఏ నిర్ణయమును లేక ఏ నిర్ణయము చేయక ఒక్క తీరుగానేయున్నది. అన్ని నిర్ణయములు యీ ఆ వ్యక్తచేతన మాయాబ్రహ్మమే చేస్తు ఆవరణములో యుండి మితము గల్గి అమితములోనే ప్రకాశిస్తూ వున్నది. కానీ అచలపరిపూర్ణ పరబ్రహ్మమట్లులేదు.

కనుక బ్రహ్మమునుండియే సృష్టి యున్నపుడు యీ బ్రహ్మము ఆవిర్భావ తిరోభావములు సృష్టిస్తితి లయ విస్తీర్ణములు చెందుచున్నట్లుగా మనకు తెలియచున్నది. అందువలన జన్మకు మూలమైన అఖండ చేతన మాయా యెరుక

బ్రహ్మము నశించుటలేదు కాన యిట్టి జీవ బ్రహ్మైక్యమనే స్తితియందు జన్మరహితము కానేరదు యిట్టిబీజరూపమైన సచలమాయ బ్రహ్మము సర్వోపాదుల జన్మకర్మలకు కారణమగుచున్నది.

అయితే అచలపరిపూర్న పరబ్రహ్మము ఎట్టి సంకల్పములు చేయుటకు తనయందు ఎరుకయే లేనిది అట్టి పరిపూర్ణమందు యీ సంకల్పరూపమగు యెరుక స్థానము గాని, మూలముగాని కారణముగాని లేదని పరిపూర్ణ బ్రహ్మ విధ్యా సాంప్రదాయకులైన అచల సద్గురువుల ద్వారా అచలపరిపూర్ణబోధ నిరూపణ ద్వారా తెలుసుకొనిన మాత్రమే యీ యెరుకభ్రాంతి రహితముకాదు వేయించినను విత్తనము మొలకెత్తిలేనట్లు బీజరూపమైన యెరుక పరిపూర్ణ పరబ్రహ్మములో సమసిపోగలదు.

కనుక జనన మరణ ప్రవాహమును యింకింప గోరువారు యీ జీవబ్రహ్మైక్య విధానమునందు జన్మరహితముకానేరదని గ్రహించి బహు జాగరూకులై జాగ్రత్తలో జాగ్రత యందునిలచి జాగ్రతాతీతమైన పరిపూర్ణ భావనయందు నేను మేనుల లేకపోయే కర్తృత్వరహిత కర్మాచరణ గల్గి అచలపరిపూర్ణనిర్ణయము అచల సద్గురువుల ద్వారా తేలుసుకొని యోరుకలేక చేసుకొనిన గాని అట్టి ఆరూఢత కల్గను అట్టి అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్ణయములో యెరుకలేక జన్మరహితమగునుగాని జీవ బ్రహ్మైక్య విధానమునందు ఏ మాత్రము జన్మ రహితము అంగీకరింపబడదు.

పునఃర్జన్మ నిర్ణయం

"జాతశ్యమరణం ధ్రువః" పుట్టిన ప్రతిప్రాణికి మరణం శాశించబడినది. మరల మరణించిన ప్రతిప్రాణి జన్మించవలసినదే ఏలయనగా చావు పుట్టుకలు రెండు ఒకదానిననుసరించి ఒకటి కలుగుచునే యుండును. స్తూల శరీరము విడుచుట మరణము అనిచెప్పబడుచున్నది. అంటే స్తూల శరీరముతోపాటు జీవుడు శరీరమును విడచివెళ్ళుచున్నాడే కాని మరణించుటలేదు.

మరాల జీవుడు స్తూల శరీరమును ధరించి జన్మకు వచ్చినపుడు శరీరేంద్రియముల ద్వారా కర్మలనాచరించుచున్నాడు. యిట్లాచరించిన కర్మఫలితమును సూక్ష్మ శరీరము ద్వారా అంటే స్తూల శరీరము పోయినప్పటికిని

జీవుడు శరీరము ద్వారా ఆచరించిన కర్మఫలితములన్నియు అణిగియుండును. బీజమునందు వృక్షమువలె మరాల యీ సూక్ష్మ శరీరమే జన్మనుకొని తెచ్చుకొను చున్నది.

కాబట్టి జీవుడు జన్మకు వచ్చినపుడు టేపు రికార్డురు లాగా మాటలన్నీయు టేపు చేసినట్లు కర్మఫలితములన్నియు సూక్ష్మశరీరముపై తీసుకొని వెళ్లి మరలా జన్మకు మూలమాయెను.

కనుక యిక్కడ పునర్జన్మ వున్నదా లేదా అంటే వున్నదనే చెప్పవలసి వస్తూవున్నది. పునర్జన్మకు మూలమైన కారణమైన సూక్ష్మమైన లింగశీరరము భంగము కానంత వరకు అనగా బీజనాశనము చేత వృక్షములేనట్లుగా పునర్జన్మ వుంటూనే ఉన్నది. యీ సూక్ష్మ శరీరమే సకలసంకల్ప సహితమై వాటితో కూడుకొని యుండుట చేత దీనినే యెరుక అన్నారు. యీ యెరుక యొక్క కూకుడువేరును గురుమూర్తి ద్వారా ఎరిగి త్రవ్వమన్నారు. శ్రీ కృష్ణదేశిక ప్రభువుల వారు.

కనుక యిక్కడ మనము గ్రహించవలసిన విషయమేమంటే జన్మనుండి కర్మ కర్మనుండి జన్మ చర్వితా చరణముగా తిరుగుచునే యున్నది. అయితే యీ జన్మ కర్మలకు మూలము స్తూల - సూక్ష్మ కారణ శరీరములుకాదు నాల్గవ శరీరమైన మహాకారణ శరీరము అంటే అధిష్టాన ఆ వ్యక్తచేతన బ్రహ్మము యీ బ్రహ్మము పిండాండమునందుండి అనేక రూపముగా మారి అనేక యింద్రియములుగా మారి వాటి ద్వారా సర్వ విషయములనను గ్రహించుచున్నది.

పంచభూతములతో సహా మొత్తము లయమై పోయినప్పటికి, పిండాండ తర్గతమగు యెరుక మహాకారణ శరీరం మిగిలియే యుండును. అది దేని యందు లయింపదు ఒక్క అచల పరిపూర్ణ బోధ సిద్ధాంత ఆ రూఢతయందు తప్ప కనుక యీ సమస్త కార్యరూపములన్నీయు దాని యందిమిడియే యున్నవి. యిదియే సృష్టియావత్తుకు నాకును బీజమైన యున్నది.

ముందుగా పిండాండమునందున్న బీజరూపమైన అవ్యక్తచేతన మాయను రహితమొనర్చుకోవలెను. అపుడు బ్రహ్మాండమందున్న అధిష్టాన బ్రహ్మము ఉండిననూ పోయినను నీకు సంబందము లేదు దానినెవరునూ రహితమొనర్చలేరు. ఎవరికి వారు తమ యందున్న సంకల్పరూప నిర్ణయమును రహిత మొనర్చవలెను. అట్టివారిక మాత్రమే పునర్జన్మలేదు తతిమావారు మరలా జన్మించవలసిందే.

శాశ్వత జన్మ రాహిత్య నిర్ణయం

అచల పరిపూర్ణ బోధ సిద్ధాంత సాంప్రదాయకులైన అచల గురువుల ద్వారానే శాశ్విత జన్మరాహిత్యము కల్గను. కాని కొందరు త్రివిధకర్మలు త్రిగుణములను యీషణత్రయములను అరిషడ్ వర్గములను నిర్మూలించాలి యనియు సర్వము ఆ పరబ్రహ్మ స్వరూపమేనని తెలియాలి. అని నినాదములిచ్చినంత మాత్రమున ప్రయోజనములేదు.

వస్తు నిశ్చయజ్ఞానముచే ఆత్మానాత్మ విచారణచే పైన తెల్పిన వన్నియు గురుకృపకు పాత్రుడగుట చేతగాని ఆరూఢత కలిగి సిద్ధించనేరవు. యీ ఆచరణ పద్ధతులన్నియూ యీ పరిపూర్ణ బోధ సాంప్రదాయక సిద్ధాంతము నందిమిడియే వున్నవి. నిర్ణయించబడినవి.

యీ గురుసాంప్రదాయములో సాంఖ్యము తారకము అమనస్కము మహావాక్య నిర్ణయము అచల పరిపూర్ణ నిర్ణయం అనే నాలుగు మార్గముల ద్వారా సర్వము శిష్యునికి తెలియజేప్పి అయిదవదైన అచలపరిపూర్ణ మార్గములో అతని సర్వ సంకల్పములు నశింపజేయుదురు మిగతా గురువు గురుసాంప్రదాయములు పైవాటిని పూర్తిగా తెలుపలేక ఏదో కర్మమార్గములోనే ఉపాకసామార్గములోనో లేక భక్తి మార్గములోనే ఎన్నో కొన్ని విషయాలు తెలియజెప్పి పంచాక్షరనో ద్వాదశాక్షరనో అష్టాక్షరనో ఏకాక్షంనో ఎవో కొన్ని మంత్రములలో ఒకటి మంత్రోపదేశము చేయుదురు.

కావున పైన తెల్పిన గురువుల వలన గాని గురుసాంప్రదాయము వలన గాని మంత్రముల వలన గాని శాశ్విత జన్మరహితము కానేరదు జన్మము కారణమైన అఖండ సచ్చిదానంద స్వరూప నిర్ణయము వారుచేయలేరు. వారికి తెలియదు అట్టి వారిని చేరినట్లైతే జన్మ బంధములోనె పడిపోవుదురు.

కాబట్టి తన జన్మ కర్మలకు తన స్వరూపమైన అఖండసచ్చిదానంద స్వరూపమే కారణమని దానిని "శ్రోత్రియంబ్రహ్మనిష్టుడైన" పరిపూర్ణ బోధ ఆరూడత పొందిన గురువు ద్వారా విచారణ చేసి రహితపరచుకొనుటకు కర్మ త్యాగము కర్మఫలత్యాగము గాక సర్వకర్తయగు పిండాండ అధిష్ఠాన చేతనమును గురూపదిష్ట మార్గముచే

త్యాగము చేసి కర్తృత్వరహిత కర్మాచరణ చేయు కర్మకౌశలమును నేర్చి కుమ్మరి పురుగులాగ తామరాకుకు నీరంటనట్లు అంటి అంటని పద్ధతిలో అశరీర పద్ధతిన వలింబించి జన్మ కర్మలనుండి మానవుడు శాశ్వత జన్మరాహిత్యమును పొందగలడు

యిట్టి రహస్యములలో కెల్ల పరమ రహస్యమైన యెరుకరహితసత్థి వియైన పరిపూర్ణ నిర్ణయమును గురుముఖతా మాత్రమే ఆరూడు పరచుకొనవలసియ్యునది. "గురోన్ముఖేన జ్ఞాతవ్య నాన్యథాగ్రంధకోశభిః" గురు ముఖతాతప్ప కోటి గ్రంధములు చదివినప్పటికిని యిట్టి స్తితిని పొందలేడు అట్టి నిర్ణయమేసరైనది "గురూపదిష్టమార్గేణ మనస్సుద్ధింతుకారయేత్" అని చెప్పబడుచున్నది.

కావున యిట్టి శాశ్విత జన్మరాహిత్యముకొర్కై వివేకవంతులమైన మానవోపాధి లభించినందులకు చేతులారావృధాకాని వ్యక - గురుపాదములాశ్రయించి జన్మచరితార్థము గావించుకొనుటయే మానవుని కర్తవ్యమై యున్నది. యిదియే శాశ్విత జన్మరాహిత్యము.

దేవుడనగా ఎవరు ?

నాయనా దేవుడనగా కొందరు బ్రహ్మ అని, విష్ణువని వైష్ణవులు, శివుడని, శైవులు, శక్తియే దేవుడని శాక్తైయులు అల్లాయే దేవుడని మహ్మదీయులు, క్రీస్తే దేవుడని, క్రైస్తవులు రామకృష్ణలే దేవుడని కొందరూ యింకా ఎవరికి తోచిన విధముగా వారు చెప్పుచున్నారు.

వీరందరూ కూడా మహోత్రృష్టమైన ఆ పరమదైవమును తెలుసుకోలేని వారే పైన చెప్పబడిన దేవుళ్ళందరు శరీరావవణమునందు నామ రూపములతో కూడిన శరీరములు ధరించి బహువిధకష్ఠములననుభవించి తుదకు శరీరావణమును విడిచి వెళ్ళినవారే.

వీరందరూ కూడా పరమోత్కృష్ణమైన దేవుని తెలుసుకొన జాలలేవనే మేమే దేవుళ్లమని చెప్పినారు.

గాన దేవుడనగా

॥శ్లో॥ యశ్యంతార్నాధి మధ్యం నహికరచరణం ననామగోత్రం న సూత్రం
నోజాతిర్నైవవర్ణం నభవతి పురుషో ననపుంసో, నచస్త్రీ నకారం నైవికారం
నహిజనన మరణం నాస్తి పుణ్యం నపాపం నోతత్వం తత్వమేకం సహజ
సమరసం తత్పరమ్నమామి

అని చెప్పబడియున్నది కానపైన తెల్పిన లక్షణములున్న వారే దేవుడనబడును. నామరూపాత్మకములు కలిగిన. వారుదేవుళ్ళుకారు పైన తెల్పిన వారందరికి నామ రూపములుండబట్టే వారు శరీరావరణములు చాలించినారని తెలుసుకొనుము.

నిజమైన దైవము ఏదనగా ఆ పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచలపరబ్రహ్మమే। ఎట్లనగా!

కం॥ జనులనిరి, దేవుడెవరికి కనరాడని నామరూపకర్మ జననముల్ గనన
తినికి లేవని యాజన వాక్యము బయలుకెపుడు సహజామౌవినరా
అనుమానము చాలించి కనరా కనినామ రూపాధికములున్న యెరుకను
వినబోక కనబోక విడచిపెట్టరపోనీ సహజామౌవినరా, అనుమానము
చాలించికనరా॥

అన్నారు. యింకాదేవుడనగా తెలుపుతాను. విను.

కం॥ దేవుణ్ణి నిన్ను ఎరుగవు నీవిప్పటికెట్టి వారోనే తెల్పెద నీ కావెరి
బోధలెందుకు కావున దేవుణ్ణిది గోకనుగోన వోయీ నామరూపా
కర్మాలేవోయీ నీవాదేవుని లోననిను లెస్సావెదకీనన్నావాలి ముచ్చాట
అడుగోయి తెల్పేద కనుగోనవోయీ నామరూపా కార్మలేవోయీ.

నాయన నీవింతవరకు నీ విషయముగాని దేవుని నిర్ణయముగాని నీ వెరుంగవు మరినేను నీకు నీ విషయమును దేవుని నిర్ణయమును తెలిపెదను నీకు యితరములగు బోధలతోపనిలేదు. దేవుడు అంతటా సంపూర్ణముగా నిండి నిబిడీకృతమై స్వతఃసిద్ధముగా ఉన్నాడు అతనికి నామముగాని రూపముగాని జన్మదుఃఖములుగాని స్పష్టస్తితిలయ విస్తర్ణములుగాని ఏమియులేవు అతడు పంచతన్మాత్రరహితుడు అట్టి పరిపూర్ణ పరమ పరబయలైన దేవుడే దేవుడుకాని యితరములుకావు.

అట్టి దేవునిలో నీవుగాని నీ నిర్ణయముగాని బాగుగవెదకి చూచినచో అందునీవు నీమూలము ఎచ్చటను కనపడదు తదుపరి నన్నడుగుము ఆవలవిషయము చెప్పెదము యింకా ఆ దేవుని నిర్ణయము చెప్పెదను వినుము

కం॥ **32** పుట్టుట గిట్టుట లేకను **34**కం॥ పలుకన పలుకగ రాకను **37** కం॥యింతింతని యనరానిది **144** కం॥ దేహోకారముకానిది యాహంభాములేని సఖలజనులు కనుక పైవిధముగా దేవుని యొక్క నిర్ణయమును అచాలబోధ సాంప్రదాయకులైన భాగవత శ్రీకృష్ణదేశిక ప్రభువులవారు పరిపూర్ణ నిర్ణయ కందార్ధములలో సెలవిచ్చియున్నారు.

లక్షణయుతుడనగా ఎవరు

లక్షణయుతులనగా త్రికరణములను పాప పంకిలమున ముంచక వరిశుద్ధ మొనర్చుకొని అంతర్గక్షణము మధ్యమ లక్షణము భాహ్యలక్షణములయందు నిగ్రహము కల్గియున్నవాడే లక్షణ యుతుడనబడును.

అంతర్లక్షణ మనగా అంతరేంద్రియములైన జ్ఞాత మనస్సు బుద్ధి చిత్తము అహంకారము మరియు మధ్యమలక్షణమనగా జ్ఞానేంద్రియములైన శ్రోత్రము త్వక్కు చక్షువు జింహ్వా ఘ్రాణము మరియు బాహ్యలక్షణమనగా కర్మేంద్రియములైన వాక్కు పాణి పాదము పాయువు ఉపస్తఅనే మూడు లక్షణములు గల యింద్రియములను వాటి వ్యవహార నిర్ణయమునందు తగుల్కోనక నిగ్రహించుటమే.

యింకా జహర్లక్షణము అజహర్లక్షణము జహజహర్లక్షణము అను మూడు నిర్ణయములు అనగా విడిచేలక్షణము విడువని లక్షణము విడచీ విడువని లక్షణము అను మాట నిర్ణయమును గురుముఖతా విచారణచేసి తెలుసుకొని జన్మరాహిత్యము నందుటకొరకై సాధనసంపద సాధన చతుష్టయ సంపత్తి యందు ఆరూఢత పొందినవారై పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణమనే జనన మరణములేని పరిపూర్ణ బోధ నిర్ణయస్తితికొరకై పూర్ణబోధను పూర్ణముగా నెరిగిన పూర్ణగురువు దగ్గరచేరి తనమన ధనములు ధారబోసి చతుర్విధ శుశ్రూల నొనర్చుచు గురుకరుణకు పాత్రుడై జనన మరణములనే ఘోరసంసార మహా సముద్రమును దాట ప్రయత్నము చేయు వారినే లక్షణములందరు వారే లక్షణయుతులు.

పరిపూర్ణమును కేవలాత్మా అని అనకూడదంటారు. అది ఎలాగు ?

అచల పరిపూర్ణ పరబయలును కేవలాత్మాయని అనవచ్చును. ఎలాగనగా కేవల ఆత్మ అనగా యిక్కడ యీ ఆత్మను యెరుకబ్రహ్మమునకు పోల్చుకోకూడదు యీయెరుక కేవలమైలేదు గనుక సర్వసంకల్ప వికల్పములతో నిండియున్నది. గనుక యీ అవ్యక్త చేతన మాయయెరుకను కేవలాత్మ అనటానికి వీలులేదు దీనికి కేవల అనే పదమును కూడా చేర్చకూడదు కేవలముగా లేక అన్నీతానైయుంది గనుక.

కం॥ అన్నియుతానై తనకవి పన్నుగవేరనుచు నోటపల్కుచు మరితా
నన్నిటిని ఎరిగే యెరుకై యున్నావని ఊహింపూచుండూ తనలో
తాను మోహింపుచుండును. అన్నారు.

యిలాంటి లక్షణమున్న యెరుకను కేవలాత్మ అని అనటానికి ఎలా సరిపోతుంది. ఖండా ఖండములుగా తోచబడుతూ అనేక రూపములతో అనే క నాముములతో అనేక సుఖఃదుఖములతో కూడియు అధిష్టాన అవ్యక్త చేతన మాయా యెరుకను కేవలమని ఎలా అనాలి ఎలా అనగలము.

అయితే కొందరు గురువులు పరిపూర్ణమను కేవలాత్మాఅని అనకూడదు అని అంటున్నారు. వీరు యెరుక పరిపూర్ణముల నిర్ణయమెరుగక, యెరుక లక్షణమేదో పరిపూర్ణ నిర్ణయమేదో ఎరుగలేక వాగుచున్నారు. వీరు పరిపూర్ణ బోధస్తితి నిర్ణయమెరుగని వారేనని తెలియగలరు ఏది ఎపుడు ఏపేరును ఏ సందర్భములో వాడినారో తెలియని సచల మాయాభ్రాంతి కపటగురువులే వీరు.

యిక్కడ కేవల అనగా ఏమీలేక, ఏమీగాక ఏ నామరూపములు గాని స్వతహాగ కేవలంగా ఒక్కటిగా ఉన్నది. ఒక అచల పరిపూర్ణ పరబ్రహ్మమేకాని వేరేదిలేదు. యెరుకకు యీపేరు సరిపోదు సర్వకాలములందు సర్వదేశములందు ఆది మాధ్యంత రహితమై ముల్లుగ్రుచ్చు సందులేక అంతటా నిండియున్న పరిపూర్ణ పర బాహ్యమును కేవలాత్మా కేవలఅంచలం కేవల పరిపూర్ణం అని అనటం జరిగినది. యిక్కడ కేవల అనే పదముకుటాన్ని యిచ్చుట చేత కేవలం ఒక్క పరిపూర్ణ పరబయలేనని తేలిపోయినది.

యెరుకను కేవలమనే పదమునిచ్చుటకు అర్హతలేదు. ఎందుచేతనంటే అది కేవలంగా లేదు గనుక కాబట్టి సచలమాయ భ్రాంతిపరులైన కొందరు గురువులు మిడిమిడి జ్ఞానము చేత, పదవిచ్ఛేదన చేయలేక పరిపూర్ణమునే మనలో యెరుకనే మానాలో తెలియని మూర్ఖులు వారికిష్టము వచ్చినట్లుగా వాగుచు యీ బ్రహ్మ విద్యను భ్రష్టుపరుచుచు వారు భ్రష్టులై వారిని చేరిన వారికి మాయమాటలు చెప్పి మాదే యదార్ధము మాదే యదార్ధపూర్ణము మాదే యాదార్ధపీఠము మేమే యదార్ధ పూర్ణమును యదార్ధముగా తెలియజేప్పే పూర్ణ గురువులమని వారి తెలియని తనమును కప్పిపుచ్చుకొనుట కొరకై డాంభిక గంభీరముతో పలుకుచు యితర పీఠములను యితర గురువులను యితర సాంప్రదాయకులను నెంచుచు తాము చెడినదేకాక సర్వలోకము చేరచున్నారు.

ఏ వాక్యమైనను అక్కడ సందర్భమును బట్టి కొందరు పెద్దలు వాడినారు. ఒకచోట బయలును పరమాత్మ అనినారు. ఒకచోట బయలును పరమపురుషుడు అని వాడినారు. ఒకచోట కేవలాత్మ అనివాడినారు వారు వాడిన సంధర్భమును గుర్తెరుగలేక వారిని వారు చెప్పిన వాక్యములను అల్పబోధసచల గురువులు మిడిమిడిజ్ఞానముచే వారు చెప్పిన వాక్యములు కాదని పల్కుచున్నారు. నేనని పరిపూర్ణమును కేవలాత్మా అని నిస్సంశయముగా అనవచ్చును.

ఆనందరహిత సిద్ధాంతములో ఆనంద నిర్ణయం

నాయనా శిష్యా పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలు ఆనందరహితము ఏ ఆనందములేనిది అచలము ఆనందరహితమయనప్పటికిని ఇక్కడ గురువుల కివ్వబడిన దీక్షానామములో ఆనందలు వుండీలేని ఆనందమేకాని ఆనందముకాదు అది ఆనందరహితమైన ఆనందము.

సర్వానందములు గల్గిన యెరుక రహితమై ఏ ఆనందములేని అచలపరిపూర్ణ పరబయలులో వుండిలేని ఆనందములే యిక్కడ గురువుల కిచ్చిన ఆనంద దీక్షానామములు వ్యవహారిక కోసము శిష్యుని యొక్క దుఃఖము పోగొట్టు కొరకై పెట్టినవేకాని యీ ఆనందలు మన సిద్ధాంతానికి సరిపోవు.

సర్వ అనర్ధములతో కూడి సుఖ దుఃఖములతో నిండియున్న యీనేను యీ అధిష్టాన అవ్యక్త చేతన బ్రహ్మమును నిరసించితే లేనిదని తెలుసుకొంటే ఏ

అనర్ధములు లేని ఒక్క పరిపూర్ణ పరబయలు మాత్రమే మిగిలియున్నది. అంటే దుఃఖముతో కల్గియున్న యెరుక లేకపోతే దుఃఖరహితమే కదా అట్టి దుఃఖ రహితము అయిన అచలమును ఆనందము అన కూడదు అనకపోయినప్పటికి ఏ దుఃఖము ఏసుఖము లేనిది గనుక అదిలేని ఆనందము సర్వానందములతో కూడిన పిండాండ అఖండ యెరుకను లేనిదని గుర్తెరిగితిమి ఆ ఏమిలేకుండా పోవు నిర్ణయమే ఆనందరహిత ఆనందమని తెలియవలెను. యిక్కడస్తితిని బట్టి సందర్భాన్ని బట్టి అవకాశాన్ని బట్టి వాడిన పదము లేనని. అసలు ఆనందమే లేదు ఆనందముంటే దుఃఖమున్నట్లే.

గురువును దేశికః అను నిర్ణయం

యీ సందర్భములో దర్శకః దేశికః అను పదములను అర్ధము గ్రహించవలెను. దేశికః అనగా సద్గురువు దర్శనంః అనగా దర్శింపచేయువాడు చూపించువాడు దేనిని దర్శింపచేయును అనగా మూలములేని గుర్తెరిగే శరీరమున్న అఖండ సచ్చిదానందాత్మ స్వరూపమై తన రూపమును స్థాన స్వరూప స్వభావ నిర్ణయమును గురువు వస్తు నిశ్చయముగా శిష్యునికి దర్శింపచేయవలెను. అట్లు వస్తు నిశ్చయమును దర్శింపజేయు గల్గువాడే గురువనబడును.

గురువనే బిరుదు వహించినందుకు యెరుక నిర్ణయమును సంపూర్ణముగా తెలియచెప్పవలెను. అందుకే పెద్దలు తత్వములో యిలాచెప్పినారు.

గురుడానే పేరుముందూ గురుతూవహించినందుకు
గురుతూ చూపవలెను. గుణవంతులాను జేరి॥

యెరుకా మరుపూలు లేక అంతా నిండున్నదాన్నీ .
మరుగూ జూపవలెను. మహనీయుడైతే భూవినీ గు॥

బ్రహ్మ మార్గామునీకు బాగూగ తెలిసియుంఏట
బ్రహ్మమనగానెట్టిదో బాగూగ తెలుపవలెను ॥గురుడాని॥

జీవుడే యాధారమూచే దేహమందూనయుండే
జీవూడెందుకు యీ దేహోమూ విడచిపోవుట॥

అని ఖాదరుమస్తాను గారు పై విధముగా గురువులైనందుకు గుర్తు తెలపాలి యని చెప్పినారు. యింకా భాగవతకృష్ణ ప్రభువులవారు.

కం॥ **పిండ బ్రహ్మాండంబులు రెండును రెంటిలోని రెండహములుయీ**
ఖండములు నాల్గు గూడి అఖండంబగు యెరుకరూపు గనరా
మా తండ్రీ యిది తెల్పిన ఘనుడే తల్లిదండ్రి

అని అన్నారు. పిండాండ బ్రహ్మాండమందున్న ఏ అవ్యక్తచేతన యెరుకున్నదో అట్టి యేరుక నిర్ణయమును సంపూర్ణముగా తెలియజేసి యెరుక యందు భ్రాంతిని రహిత మొనర్చినవారే గురువులు గాని వేరేవారు గురువులు కారు అని గట్టిగా ఖండించి చెప్పినారు. యిక్కడ పరిపూర్ణమును తెలిపిన వారిని గురువనలా యెరుక నిర్ణయమును తెల్పిన యెరుకను లేకుండా జేయగలవారిని మాత్రమే గురువన్నారు.

కనుక తన స్వరూప నిర్ణయమును గురువు ఉపదేశించుట ద్వారా అనగా తెలియుట ద్వారా దేశికః అను నామము గురువునకు సార్ధకమయ్యెను

కారణస్వరూపమైన తన నిర్ణయమును యెరుకను తనలోనే వస్తు నిశ్చియముగా ప్రత్యక్షాను భూతిచేత దర్శింపజేయువాడగాన దర్శకః అను బిరుదు సార్ధకమయ్యెను. యీరెంటి నిర్ణయమును కొందరు గురువులు త్రివిధ మంత్రములని త్రివిధ ప్రసాద నిర్ణయము స్వానుభవపరచలేక వీటిని మంత్రములుగా భావించి ఉపదేశకాలమందు ముసుగువేసి చెవిలో వీటిని చెప్పుచుందురు.

మరియు వాటిని అనుష్టానము చేయవలెను అంగన్యాస కన్యాసములు ద్వారా రోజుకు యిన్నిసార్లు జపము చేయండి అని చేపుతారు. అందుకే గురువైన వారికి సాంఖ్యము, తారకము మహావాక్యముల నిర్ణయము, అమనస్కనిర్ణయము, కర్మ, నిర్ణయం, భక్తి నిర్ణయం, జ్ఞాన నిర్ణయం, యోగనిర్ణయం మొదలగు వాటియందు అనుభవము కలవాడై, ఉపనిషత్ బ్రహ్మసూత్రాది భగవద్గీతలయొక్క నిర్ణయము మరియు యితర మత గ్రందముల నిర్ణయము కూడా బాగాతెలిసిన వాడై యుంటేనేతప్ప ఉపయోగములేదు.

ఎందుచేతనంటే ఉదా:- తన్నుతాను చంపుకోవలెనంటే యింత చిన్న బ్లేడుముక్కయినా చాలును. యితరులను చంపవలెనన్నచో ఎన్నియో ఆయుధములు ఎంతయోయుక్తి నేర్పు కల్గియుండవలెను. యీలాగును శిష్యులను కడతేర్చువాడు గురువు కనుక సర్వ విషయములు సంపూర్ణముగా తెలిసియుండవలెను. అట్టి వారికే గురువులు గురుబోధాధికారమివ్వవలెను.

పైన తెల్పిన విధముగా ఉపదేశమనగా సర్వ వేద వాఙ్మయ సారమైన మహావాక్యాల నిర్ణయము ఆత్మానాత్మావిచారణచేత తత్-త్వం అసి, అనే జీవ బ్రహ్మైక్యనుసంధానము చేత, బ్రహ్మముతానే తానే బ్రహ్మము అను నిర్ణయము చేత జీవబ్రాంతిని తొలగించి బ్రహ్మమే నని బ్రహ్మముతానుగా చేయవలెను. తదుపరి బ్రహ్మమునేను నేనే బ్రహ్మము అను మాయ చేతన బ్రహ్మము పరిపూర్ణ పరబ్రహ్మములో లేనిదని తేలియజేసి యెరుక బ్రహ్మమును రహిత మొనర్చవలెను.

కాబట్టి ముందు ఆత్మ బ్రహ్మనిర్ణయము తెలిపి అదే మాయ నాయనా అదే నేననుట అజ్ఞానము, నాయనా అని బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము అనుకున్న శిష్యుని అజ్ఞాన పరం పరను తొలగింపజేసి, భవ్యారణ్యము నుండి తన లేని మా యా స్వరూపము కడకు ఆత్మ వస్తువును అంతఃకరణములోనికి తీసుకోవలెను. లేదా వానిని ఆత్మ స్వరూప కడకు తన అంతః కరణమును చేర్చవలెను. అట్లు చేయుటయే ఉపదేశమనబడును.

అలాగున గురువు అయినవాడు. ఉపదేశించి దర్శింపజేయువాడు కనుక అచల సద్గురువును దేశికః దర్శకః అనుట తటస్తించినది. యిట్టి వారే నిజగురువులు యిదే నిజగురు సాంప్రదాయము.

"నిర్భయ నిర్వాణ పరమార్ధ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

వేదమునందు పరిపూర్ణ పరబాహ్యమునకు ప్రమాణికము కలదా ?

వేదములు శబ్దగుణికంబగు ఆకాశం బగుటం బట్టియు ఉపనిషత్తులు శబ్దమగు వాయువగుటం గుటం బట్టియు యీరెండు పరిపూర్ణ పరబాహ్య నిర్ణయమునకు ప్రమాణికములుగావు యివి రెండును అవిద్య విద్య అపర విద్యా అనాత్మ ఆత్మ పరమాత్మ స్వరూపములే మిద్యాస్వరూపములే వేదచతుష్టయము దేనికి ప్రమాణికములంటే దేనిచేత వేదములు లిఖించబడినవో ఆలిఖించివి వస్తువుకు మాత్రమే ప్రమాణికములు.

వేదముల సారమైన తత్వ మస్యాది వాక్యములు నీవే బ్రహ్మము బ్రహ్మమూ నీవేయని చెప్పినవి అట్టి బ్రహ్మమునే పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచలబుుషులైన బ్రహ్మవేత్తలు దానిని లేని మాయా యెరుకయని నిర్ణయించినారు. ఎలాగంటే యీ యెరుక బ్రహ్మమే బ్రహ్మపాద చతుష్టయమైన విరాట్టు హిరణ్య గర్భుడు అవ్యాకృతుడు పరమాత్మ బుుగ్ యజుర్ సామ అధర్యణవేధ చతుష్టయములుగా పరిణమించి సాలోక్య సారూప్య సారూప్య సామీప్య సాయుజ్య సాక్షిత్య మోక్షములనబడు పదవులు కల్పించుకొని మాయమయులైన జీవేశ్వరులకు అనుభవముగా యున్న కర్మజేసి మోక్షమనే బంగారు సంకెళ్లలో ప్రాకులాడించుచున్నది.

యిలా మోక్షప్రాప్తికే మానవులందరు ప్రాకులాడుచుందురు కాని పరిపూర్ణ బ్రహ్మవేత్తలు యీ పదవులకు ఆశించరు విశ్వసించరు యీ పదవులన్నియు రాకపోకడలవియేయని క్షణికములని యీ క్షణిక వినాశకమైన పదవులకు కారణమైన మాయా యెరుక బ్రహ్మమునకే ప్రమాణములు గాని అచల పరిపూర్ణ పరబాహ్యమునకు ఏ ప్రమాణము లేదు ఏ ప్రమాణము చేతను నిర్ణయించబడలేదు.

ఒక వస్తువు వున్నదంటే ఆ వస్తువును పోలిన వేరొక వస్తువును ప్రమాణముగ చూపవచ్చును. పరిపూర్ణ పరబాహ్యము వస్తువకాదు వస్తు రహితము గనుక దీనికి ఏ ప్రమాణములేదు అది అ''ప్రమాణము ప్రమాణమచలంచ నిర్మలా నిశ్చయమైనది యీపరము అన్నారు".

కనుక ॥శ్లో॥ శాస్త్ర జ్ఞానం బహుక్లేశం - బుద్ధిశ్చలనకారణం

అని శాస్త్రమే వక్కాణించుచున్నది చతుష్టయ వేదశాస్త్ర ప్రమాణికమైనది. మాయా చేతన యెరుక బ్రహ్మము యీమాయ చేతన బ్రహ్మమునే యెరుక లేనెరుక అన్నారు. యీక్షణికమైన, రాకడపోకడకల్గిన మాయా చేతన బ్రహ్మము సత్యమని నమ్మి ఆశించువారు. కలలోనివారే.

కాన పవిత్రములైన పరిశుద్ధములైన వేద చతుష్టయములు కూడా పరిపూర్ణ పరబ్రహ్మమును కీర్తింపజాలక జోహోరు లర్పించు చున్నవి,

కనుక అచల వరిపూర్ణ బ్రహ్మవేత్తల యెుక్క వాక్యములు శాస్త్రసమ్మతములుగా యుండవు. అచల పరిపూర్ణ పరబ్రహ్మము ఒక్కటితప్ప అణుస్వరూపము మొదలుకొని బ్రహ్మపర్యంతము వరకు ఉండెండి చిత్రవిచిత్ర జీవకోటితో సహా చరాచరా సృష్టియంతయు నశించెడి మార్పుచెందే మాయ యెరుక యొక్క లీలయేనని నమ్ముము.

అందుచేత వేదశాస్త్ర పండిత జ్ఞానము మెండుగా యుండినవానికి దానినే నమ్ముకొని దానినే ఆశ్రయించువానికి శాస్త్ర ప్రమాణములేని అప్రమాణమైన అచల పరిపూర్ణ పరబ్రహ్మము యొక్క స్థితి తెలియనే తెలియదు.

యోగ మనగానేమి ?

నాయనా యెగమనగా కలయిక ఒక పదార్థమును వేరోక పదార్థమునందు కలపటం ఉ:- పాలలో నీళ్ళు కలిపినట్లుగా అలాగే ఆత్మను (జివిని) పరమాత్మలో ఐక్యముచేయుట యోగమని అద్వైత సిద్ధాంతము యీ ఆత్మ చాలా సూక్ష్మమైనది పరమాత్మ యింకా సూక్ష్మాతిసూక్ష్మమైనది యిలా సూక్ష్మాతి సూక్ష్ములైన జీవ పరమాత్మల యొక్క ఐక్యము శరీరము ద్వారా కాకుండా మనస్సు ద్వారా సంభవిస్తుంది.

కొందరు జీవాత్మ పరమాత్మల ఐక్యమేమిటి యిది అసంభవమంటారు. పరమాత్మ అంశమే జీవాత్మ అయినప్పటికిని దేహాది దృశ్య ప్రపంచముతో సంబంధము ఏర్పరచుకొనుట చేత, పరమాత్మ అంశమైన జీవాత్మ జీవుడుగా (బద్ధుడుగా) మారిపోయినాడు. కనుక అట్టి జీవ భ్రాంతివీడదీయటమే ఐక్యము.

ఆత్మ (జీవుడు) ధరించబడిన స్థూల సూక్ష్మ కారణ శరీరములనే వస్త్రాన్ని (కవచాన్ని) ఆత్మానాత్మ విచారణ ద్వారా మనస్సు ద్వారా తొలగింపచేసుకొని మహాకారణమనే అవ్యక్త చేతన అధిష్టాన పిండాండ ప్రత్యగాత్మయందు తన సంబందమును జోడించి త్రివిధకర్మలను ధృవీకరించుకొని ఆత్మగా ఉంటే జీవుడుగా యున్నతాను ప్రత్యగాత్మగా లేక పర్మమాత్మగా మారి ప్రత్యగాత్మై యుండుటే యోగ మనబడును అని అద్వైత నిర్ణయం.

కానీ పూర్ణ బోధ సిద్ధాంతరిత్యా జీవుడుగా (అత్మగా) వున్నతాను ప్రత్యగాత్మై యుండి కొన్నాళ్ళకు అంటే సృష్టికాలమపుడు తిరిగి మరలావచ్చే అవకాశమున్నది. ఎందుచేతనంటే తాను చేరి కలిసియున్న మహాకరాణశరీరమైన ప్రత్యగాత్మన బడిన అధిష్టాన చేతన బ్రహ్మము ఆవిర్భావతిరోభావములు కలిగియున్నది.

కావున యీ ప్రత్యగాత్మే యీ అవ్యక్తమే పంచఅధిష్టాన దేవతలై ధహరాకాశముగా మారి పంచభీజములై తత్వాకాశ రూపమైన మహదాహంకారమనే పంచశక్తులుగా మారి నిరవయానాశమనే పంచతన్మాత్రుకలై యీ తన్మాతృకలే భూతాకాశమున పంచభూతములై సృష్టియావత్తుగా మారి సృష్టియే తానై పోవుచు మరలాతిరోభావమపుడు ప్రళయకాలమపుడు ఒకదానిలో ఒకడు కలసి తిరిగి సూక్ష్మమైన అవ్యక్త బ్రహ్మమై పోయి బ్రహ్మముగా మిగులుచున్నది.

యీ బ్రహ్మము దేనియందును లయము చెందనికారణము చేత తనలో లయము చెందిన నాటితో సహా మరలా సృష్టిపరిణామముగా మారుచున్నది. అపుడు దానిలో కలిసిన జీవుడు (ఆత్మ) కూడా మరలా జన్మలెత్త వలసినదే.

కనుక ఆవిర్భావ తిరోభావములుగా చర్విత చరణముగా తిరుగుచుండే యీ అవ్యక్త చేతన బ్రహ్మమునందు జీవుని చేరనీయక పిండాండ అధిష్టాన చేతనముతో సహా దాని మూలమును విచారించి దాని కూకటివేరుతో సహా దగ్ధమొ వరించవలెను.

యిది అచలవరిపూర్ణ బోధ నిర్ణయస్తితి గల్గిన అచల సద్గురువు యొక్కముఖతా మాత్రమే యీ పిండాండ అధిష్టా చేతనమైన ఆత్మ జీవుడు భ్రాతిరహితమౌతాడు తరువాత బ్రహ్మాండ అధిష్టాన చేతన బ్రహ్మమున్నను లేకుండినను నీకు దానితో పనిలేదు ఎందుచేతనంటే నీవు బ్రహ్మాండమనే

వృక్షమునందు ఒకగింజ మాత్రమే అయివున్నావు అట్టి నీవు నీ గింజరూపమును కాల్చివేసినచో నీవు మరల మెలకెత్తలేవు (జన్మించవు) తదుపరి ఆ మహావృక్షము వున్ననుపోయినను నీకు సంబందములేనట్లుగా ఆ బ్రహ్మాండ మహా వృక్షమును ఎవ్వరును దగ్ధ మొనర్చలేరు.

ఎవరికివారే వారియందున్న బీజరూపమును రహిత మొనర్చుకోవలెను. కనుక నీకు నీవుగా నీరూపమైన జీవుడు (ఆత్మను) నేనును లేకుండా చేయుటయే అసలైన యోగమనబడును. అనగా మరలా తిరిగి రానట్టి స్తితి ఏదికలదో దాని యందుండుటే యోగమనబడును అదియే యోగములలో కెల్ల యోగము రాజయోగం.

ఓం కార నిర్ణయము

యీఓం అనే పదానికి అనేక గ్రంధాలలో అనేక విధములుగా చెప్పబడి యున్నది. అసలు ఓం అనగా (అహం) నేను అని నేనే బ్రహ్మనని బ్రహ్మమేనేనని యిట్టి నేననే బ్రహ్మమునకు నాది అనే మమకారము కల్గినది.

ఎట్లనగా పంచభూతములు పంచతన్మాతృకలు పంచశక్తులు పంచభీజములు పంచ అధిష్టాన దేవతలు యింకా అకార ఉకారమకార అర్ధ మాతృకలనే ప్రణపాదచతుష్టయముతో తమోగుణ రజోగుణ సత్వగుణములతో బ్రహ్మ విష్ణ మహేశ్వరులుగా మారి సర్వబ్రహ్మాండమును తానుగా మారిపోయినది.

మరలా ఆ బ్రహ్మాండమంతయు నశించినప్పటికి శబ్ద నిశ్సబ్దరూపముగా ఉండి అన్నిటిని తనలోయిమిడ్చుకొని సూక్ష్మాతి సూక్ష్మరూపముగా నిర్గుణముగా నిరాకారముగా యున్నట్లు తోచబడుచున్నది. మరలా సృష్టికాలమపుడు యీ అవ్యక్త రూపముగాయున్న యీ ఓంకార పరమాత్మయే సృష్టిగామారిపోవుచున్నది. దీనినేకొందరు ప్రణవస్వరూపమని గాయత్రీయని సోహంయని అజపమని అందురు.

యిట్టి ప్రణవ స్వరూప ఓంకారమే అవ్యక్త చేతన అధిష్టాన మాయ యెరుక అనబడుచున్నది. దీనినే మూలములేని గుర్తెరిగే శరీరమన్నారు. యెనెరుక అన్నారు.

యిదే ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ యిదే సర్వం ఖల్విదం బ్రహ్మ యిట్టి బ్రహ్మమే ఓంకారము యీఓంకారమే సంకల్పమాయ యిట్టి సంకల్ప జన్మహేతువు జనన మరణములకు మూలమాయెను. కనుక దీని యందు భ్రాంతి లేకుండుటే జన్మరాహిత్యము.

అయితే యీ ఓంకారము చాలా గొప్పదను మాటకూడ యదార్ధమే ఎలాగంటే ఓంకార స్వరూపమైన పరమాత్మ బ్రహ్మాండమును సృష్టిజేసి అందనేక జీవరాసుల పుట్టించి వాటికి ఆహారవిహారములు గూడా ఏర్పరచినది. అందులో మానవజాతి చాలాగొప్పది. ఏప్రాణికిలేని విశేషమైన విశిష్టమైన జ్ఞానముతో సర్వేంద్రియములతో సకలబ్రహ్మాండమునందు గొప్పవానిగా పుట్టించెను.

యిట్టివిశేషమైన మానవ జీవితమునిచ్చ ఆహార విహారములు కల్పించి శరీరము భార్యా బిడ్డలు బంధువులు ధనము మొ॥ సమస్తమును యిచ్చివాటిని మరియు నీవు సరియైన మార్గములో ఉపయోగించుకొని నీ జీవితమును సార్ధక మొనరించుకొని తిరిగి తను యిచ్చిన వస్తువులను తనకు (పరమాత్మకు) అప్పచెప్పవలెను. యిన్నిటిని యిచ్చి జన్మతరుణోపాయమును కూడ తెలియజేప్పిన ఆ ఓంకార స్వరూపుడైన పరమాత్మను మనము స్తుతించవలసినదే ధ్యానించవలసినదే పూజించవలసినదే యిదేకృతజ్ఞత కాని మానవుడు కృతఘ్నుడై తనకిచ్చిన వాటియందు మమకారము గలవాడై అవియన్ని నావే అంతయునాదేనని పరమాత్మయిచ్చిన దేహేంద్రియాది సర్వప్రపంచములో మునిగి వదలిపెట్టలేక వాటిని సరియైన మార్గములో ఉంచుకోలేక వాటి వెంటబడి భ్రాంతికిలోనై భ్రాంతిచేతనే తుదకు దేహేంద్రియాది సర్వప్రపంచమును సంకల్పరూపముగా తనవెంట తీసుకొని జీవుడు వెళ్ళిపోవుచున్నాడు.

మరలా ఆ సంకల్ప బంధముచే మరలా పుట్టుచున్నాడు. చూచితిరా మానవుడు ఎంత కృతఘ్నుడో ఉ. మనము ఏదో వ్రాసుకోవటానికి మన దగ్గర పెన్ను లేకపోతే ఎదుటి వారి దగ్గరున్న పెన్నునడిగి ఆ పనిని పూర్తి చేసుకొని వారి పెన్నును వారికిచ్చేస్తూ కూడ కృతజ్ఞత తెలుపుతాము కదా అపుడు మనకు ఎలాంటి బాధలేదుకదా ఎంతో సంతోషముతో వ్రాయటానికి యిచ్చిన వస్తువును వారికిచ్చేస్తాము యిందులో ఎంతమాత్రము దుఃఖపడము. కారణము పెన్ను వారిది కనుక అలాగే పరమాత్మ మనకిచ్చిన వాటిని తిరిగియివ్వలేక వదలలేక

బాధపడుచున్నాడు జీవుడు. కాబట్టి మానవుడు జాగ్రత్త పరుడై పరమాత్మ యిచ్చిన వస్తువులను (పరమాత్మవే కాబట్టి) వాడుకొని తదుపరివాటిని వస్తువులతో సహ పరమాత్మనుకూడా ఆయనకే వదలేసి (యిచ్చివేసే ఏమి లేనివాడై ఏమిగాని పరిపూర్ణస్థితి పరుడై యుండుటే మానవకర్తవ్యము.

యీ విధముగా పూర్ణస్తితి యందున్నపుడు పరమాత్మలో గాని పరమాత్మ నీకిచ్చిన వస్తువులతో గాని (అంటే దేహింద్రియములు) పనిలేదు గాబట్టి అపుడు ఓంకార రహితమన్నారు. మన పెద్దలు మనలాగా యెరుకలేదు. పరిపూర్ణమున్నది. అనివారు అనలా ఎప్పుడన్నారు.

అంటే అట్టి స్తితికి వెళ్ళిన తరువాత పరమాత్మయిచ్చిన వస్తువులను జాగ్రత్తగా ధర్మా - ధర్మని నిర్ణయ మెరిగి, వాటిని సరియైన పద్ధతిలో వాడుకొని వాటి ద్వారానే అంటే ఎరిగే తెలివి ఏదైతే వున్నదో అట్టి తెలివి ద్వారానే ఆ తెలివినిర్ణయ మెరిగి ఆ తెలివి నిర్ణయ సమూలముగా విచారించి యిదే సర్వ భ్రాంతులకు మూలమాయెనని ఓంకార స్వరూపమైన మాయయెరుక యొక్క కూకుడ వేరుతో సహా ఊడబెరికినపుడు మాత్రమే యెరుకలేదు.

యెరుకే అబద్ధము యీ యెరుకేమాయా యీ యెరుకే మూలమని ఓంకార రూపమైన యీలేని యెరుకుయందు భ్రాంతి లేకుండా పోవుచున్నారు.

కాబట్టి మానవుడు బుద్ధిహీనుడై కనీసం పరమాత్మ తనకిచ్చినందుకైన పరమాత్మను గుర్తించలేక అంటే పరమాత్మను కూడా తానెరుగక కృతఘ్నుడై మరచి అన్నినావే అంతా నాదే నను అహంకార మమకారములతోనే కర్మకు పాత్రుడై కర్మననుభవించుచు తుదకు జన్మకు కారణమై పోయినాడు.

పరమాత్మనే ఎరుగలేని తాను మూర్ఖుడు అజ్ఞాని కేవలాత్మయైన పరపూర్ణ పరబ్రహ్మమునెలాఎరుగగలడూ యిదే పరిపూర్ణ బోధ సిద్ధాంత ఓంకార రహితనిర్ణయము.

యింకా ఈశబ్దరూపమై ఓంకారమే 50 అక్షరములకు మూలమాయెను అందుకనే మన భారతీయ సాంప్రదాయప్రకారము మన పిల్లవాడి అక్షరాభ్యాసం చేయించేటపుడు అక్షరస్వరూపమైన యీ ఓంకారమనే మొదలు దిద్దపెడతారు తదుపరి ఏబది అక్షరములుగా వేదములు ఉపనిషత్తు బ్రహ్మ సూత్రము భగవగ్గీతాది గ్రంధములుగా తయారై వాటిచేత కీర్తించబడుతూ అహం ప్రవృత్తి కలియున్నదిగాన యిదిమాయే యిదే ఎరుక యిట్టి మాయా ఎరుక అహం స్వరూపమైన ఓంకారములు మన పెద్దలు లేనిదని రహితమని భ్రాంతియని దీనిని రహిత మొనర్చిరి.

పరిపూర్ణబోధ సిద్ధాంత సింబల్ ఓం నిర్ణయం

నాయనా ఏబది అక్షరాలకు మూలమైన అక్షరమును "ఓం" అని పలుకవచ్చును. మరిదీనికి రెండు వైపులా సున్నాలు పెడితే ంఓం దీనిని ఓం అని పలుకటానికి వీలుపడదు. అపుడు పైనతెల్పిన ఓంకారము ఉండికూడా లేనిదైపోతుంది. ఎండమావులవలె వేయించిన గింజరూపముగా కాలినత్రాడు పాముమాదిరిగా వున్నది. అపుడు దీనికి విలువలేదు.

యీ ఓంకు మాత్రమే విలువఉన్నది. యిదే సమస్త బ్రహ్మండమునకు ఆధారమైనది. యిట్టి ఆధార ఆదేయములుగా యున్న శబ్ద నిశ్శబ్ద రూపములుగా ఉన్న అఖండచేతన అవ్యక్త బ్రహ్మమైన ఓం కార ప్రత్యగాత్మను నిరసించవలెను.

దీనిని ఓంకారమును నిరసించకపోతే పెరుగుతు పెరుగుతు పోతూ వుంటుంది. ఎలాగనగా ఒకటి ప్రక్కన 10 సున్నాపెట్టి మరలా సున్నాలు పెట్టుకుంటూ పోతే విలువ పెరుగుతూ పోతుంది. ఒకట్లు, పదులు, నూర్లు, వేలు, పదివేలు, నూరువేలు (ఒకలక్ష) పదిలక్షలు, నూరులక్షలు, (కోటి) పదికోట్లు, నూరుకోట్లు, అధ్భుతము, ఖర్వము, మహాకర్వము పద్మము మహాపద్మము క్షోణి మహాక్షోణి శంఖము, మహాశంఖము, క్షితి, మహాక్షితి, క్షోభము, మహాక్షోభము, నిధి, మహానిధి నిరతము పరమార్ధము అనందము సాగరము, అవ్యము, అమృతము, అచింత్యము, అమేయము, బూరి, మహాబూరి, అక్షోయము, మహా అక్షోయము, నిబ్భి, మహానిభ్భి అనంతములో కలసిపోతుంది.

గాన యింతలెక్కకూడ ఒకటి ప్రక్కన సున్నాలు పెట్టూకుంటూ పోతూనేవుంటే లెక్కపెరుగూతూనే ఉంటుంది. అట్టి ఒకటికి 01 కుడివైపుసున్నా పెట్టడంతో ఆ అనంతకోట్లు విలువపడిపోతుంది. ప్రయోజనములేదు ఉండిలేని దౌతుంది. విలువను కోల్పోతుంది. యీవిషయాన్నే భాగవతకృష్ణ ప్రభువులవారు తమ కదార్ధములలో యిలాచెప్పారు.

కం॥ ఒంటుకు దాపల బిందొ్వక టంటించిన కొలది లెక్క అధికంబగు
ఆవొంటుకు వలపల బిందొకటంటంచిన లెక్కహుళ్ళక్కే గదనోయీ వొంటుండీ
లేందౌనూ గదనోయీ తంటాదీరును చూడు దానీవలెనే యెరుక కంటే
బయలును తాను గల నుండి తన కుళ్ళక్కొ గదనోయీ
వొంటూండీ లేందౌనూగదనౌయీ॥

యీ విధముగా అంకెలలో మొదలు అంకె అయిన ఒకటికి 10 దాపలసున్నాలు పెడితే లెక్క పెరిగినట్లుగా అదే ఒకటికి 01 ఒలపలసున్నాపెడితే దాపలఎన్ని పెరిగినా అవి విలువలేనివే అయినట్లుగా? అక్షరాలలో ప్రధానాక్షం ఓంకారము యిట్టి ఓం శబ్దము ద్వారానే సమస్త విషయములతో కూడి బ్రహ్మాండమాయెను యిట్టి ఓంకార బ్రహ్మమును నిరసించాలంటే ఓంకారమునకు వెలుపల సున్నా పెడితే నిరసించినట్లౌతుంది. ఉండి లేనిదౌతుంది.

కనుక అట్టి పలుకు రహితమైనది పరిపూర్ణము యిట్టి అచల పరిపూర్ణ పరబ్రహ్మమును "ఓం" యీ సింబల్ ద్వారా తెలియ పరచడమైనది. అందుకే అచలపరిపూర్ణ బోద సిద్ధాంతనిర్ణయం ప్రకారం ఓం కారమును రహితమొనర్చు (యెరుకను రహితమొనర్చుటకొరకై) యిట్టి "ఓం" సింబల్ ను సూచించడమైనది. యింకా కృష్ణ ప్రభువులవారు క్రింది కందార్థము ద్వారా ఓంకారమును ఓం కారతీతమును "ఓం" సెలవిచ్చినారు.

కం॥ పలుకనిదే పరిపూర్ణము, పలికినదే యెరుకయనుచు పలుకబడెనుయీ
పలుకే ఓంకారంబగు పలుకని ఓంకారతీత పరిపూర్ణ మదిరా దాపలి
బిందు బయలైయున్నది రా సురచిర వలపలా సున్నానీడిన యెరుక
గురు తూగయుండి ఆ గుర్తువిడచీ యుండు పరిపూర్ణ మందిరా దాపల
బిందు బయలైయునదిరా॥



దేహ నిర్ణయం



గత జన్మలలో ఆచరించినకర్మల యొక్క ఫలితము యీజన్మలో మనకు యీదేహము ప్రాప్తించినది. దేహము ప్రారబ్దాదీనమైనందున ఆశరీరము అనుభవించెడు సుఖ దుఃఖానుభవములన్నియు ప్రారబ్దమునకు సంబందించినవియే అయినవి. ప్రారబ్దమువలన దేహము లభించినది గనుక అజ్ఞాని ప్రారబ్దము ననుభవించలేక బాధ పడుచుండును. కాని జ్ఞానికి ప్రారబ్దములేనిదియేం అయియున్నది. జ్ఞాని వరమాత్మస్వరూపమే అయియున్నందున, జ్ఞానిని ప్రారబ్దము అంటలేదు.

అయితే యీదేహమేమిటి? అను ప్రశ్నవేసుకొని విచారించినచో యిది స్త్రీపురుషుల యొక్క సంయోగమువలన శుక్రక్షోణితము ఏర్పడగా అందుమెల్లగా

ప్రవేశించి జీవుడు గత జన్మ కర్మననుభవించుటకై దేహమును ధరించినాడు

గూటిలోనికి చిలుక ప్రవేశించినట్లు జీవుడు శుక్రశోణిత సంఘాతమునందు ప్రేశించి దేహమును ధరించినాడు. చిలుక గూడుకానట్లు జీవుడు దేహము కానేరడు. గూటిలోని చిలుక గూడుపాడైపోగానే ఎగిరిపోవునట్లు జీవుడు దేహమునశించగానే పోవుచున్నాడు.

పై విధముగా దేహమును ధరించిన జీవుడు తల్లిగర్భమునందు నవమాసములుండును. అట్టి గర్భ గోళమునందు కపముతో కప్పబడి మల మూత్రములచే మూయబడి, పురీషముచే పూరించబడియున్న ఆ దుర్గంధ పూరితగర్భగోళమునందు జీవుడు అనేక ఘోరనరక యాతనలుబొందును. ఆహో యీజన్మను సార్ధక మొనరించుకొననిచో మరలా యీ నరక కూపమున ప్రవేశించక తప్పదుగదా.

యీ విధముగా గర్భగోళములో నరకాయాతనతో బలవత్తరమైన ప్రశూతివాయువులు. శిశువును బలవంతముగా నెట్టుచు బయటకి త్రోయుచుండగా భరించలేని బాధతో ఆ బిడ్డ యోనిమార్గము గుండా బయట పడును. అది సామాన్యమైన బాధ కాదు నరకయాతన.

పోని యింతటితో ఆబాధలు సమసిపోవుచున్నవా అంటే పోవుటలేదు రోగములు - కృంగదీయుచు వియోగబాధలు మానసిక రుగ్మతలు జరామరణములు దీర్ఘదారిద్ర్యములో దుఃఖ జరా దుఃఖములు అనుభవించుతూ గతములో అనేక జన్మలలో పశుప్రాయుడుగా జీవించి పశుజీవితములో జీవితము సాగించియున్నను సమర్ధవంతమైన యీ మానవజన్మ వచ్చిన శుభతరుణమున కూడా పశుత్తులు విస్మరించకపోవుట శోచనీయముకాదా.

దేహము జడమనియు, క్షరమనియు ఆత్మచేతనమనియు అవినాశనియు ఆత్మానాత్మా జ్ఞానము లోపించుట వలన పండితులుకూడా మాయకు వశపడినవారై మిధ్యా జీవనము గడుపుచున్నారు. మోహమునకు అలవాటు పడిన బ్రతుకు తల్లకిందులుగా మారి భ్రాంతిలో చిక్కి జననమరణములకు లోనగుచున్నాడు. "బహునాంజన్మానామంటే" అనేక జన్మలు ఎత్తి - ఎత్తి - యిపుడు యీమానవదేహము ధరించినాము.

యిందులో మాత్రము ఏమున్నది? సప్తదాతువులతో నిండియున్నది. చర్మము, రక్తము, మాంసము, అస్తులు, మజ్జ, మేదస్సు, శుక్లము, యింకా మలము, మూత్రము, చొల్లు, చెమట వీటన్నిటి మద్యలో కదలకుండా ఉన్న ఎముకలు యివేకదా? యిట్టి దేహము దుర్గంధ మలిన కూపము యిది ఒక నాటికి మృత్యు వాతబడి కుక్కలచేత నక్కల చేత నమలబడుతుంది.

యినాడు అనగా బ్రతికియున్నపుడు కూడాకాకులు పొడిచితినుట లేదేమి అని అడిగినచో యీదేహముపై చర్మమనే పొర కప్పియుండుటయో కారణము అని శ్రీ ఆదిశంకరులవారంటున్నారు.

యిక నోటిలో చొల్లుకారును. ముక్కు నుండి చీముడు కారుచు గుదమునుండి కంపుకొట్టె మలము వెలువడును. వీటిని గాంచి మానవుడు అసహ్యపడుచుండును. యిది యిట్లుండగా దారిన పడియున్న ఎముకనుచూచి భయపడి తొలగిపోవును తనదేహము కూడా ఒక ఎముకల ప్రొగేయనెడి సత్యమును గ్రహించలేకున్నాడు.

బాహ్యమున పడియున్న మలమునుచూచి ఛీ-ఛీ-ఛీ అని అసహ్యాయించుకొను అట్టి చీము తన దేహములో మలము ఎన్ని కిలోలు వున్నదో గ్రహించలేదు.

జీవించినంతకాలము యీ దేహమును అపురూపముగా చూచుకుంటూ మానవుడు ఆనందించుచున్నాడు. అనేక జంతుమాంసములను సంతృప్తిగా భుజిస్తాడే గాని తన దేహము కాష్టములో కుక్కలు నక్కలు - కాకులు పీక్కుతింటాయనే సత్యాన్నీ గ్రహించటంలేదు. అందముగా మనోహరముగా అలవరించబడిన యీదేహమునుంచి హాయిగానిద్రిస్తాడు అలా నిద్రించిన యీదేహము రేపు కొయ్యపాడె పై నుంచి త్రాళ్ళతో కట్టి మోసుకుపోయి. శ్మశానంలో బూడిద చేస్తారు కదా యిట్టి జడరూప మలిన రూపదేహమునుచూచి భ్రాంతిచెందక దీనిలో వున్న చైతన్యమును గ్రహించి ఆ చైతన్యమే తాననితెలియవలెను.

అట్లు మూఢులు తెలుసుకోలేక దేహమునే నమ్మి స్మరించును. ఆత్మను విస్మరించుచున్నారు. కనుక మానవోపాదియందున్న జీవుడు. ఆలోచించుకొని రక్తమాంసాదులతో నిండియున్న యీ దేహము అనిత్యమని అశాశ్వతమని, తెలుసుకొని ఆత్మ నాత్మ జ్ఞానవిచారణను పెద్దల యొక్క సాంగత్యములో తెలుసుకొని యీదేహోత్మబావమును వీడి పరమాత్మభావములో ఆత్మానందమైన బ్రహ్మనందమునొందవలెను.

"నిర్భయ నిర్వాణ పరమార్థ ప్రదీపిక" ఓం అ॥ప॥ "నిర్భయానంద" రాజయోగి షేక్ మస్తాన్

యిక ఈ దేహమెట్టిదనిన

లుకలుకలాడుచుండెటి పురుగుల తట్ట
కఫనాతపైత్యపలు రోగములు పుట్ట
కరచరణ దేహయింద్రియనరముల కట్ట
చీమునెత్తురు మాంసమురోగ గల పచ్చి రొట్ట
మలమూత్రపురీష కంపు వాసనతో నిండిన - పొట్ట
ఆగామి సంచిత ప్రారబ్దకర్మాలకు - చిట్టా
సర్వజీవుల యెడపరోపకారమెరుగని - మట్ట
జనన మరణాలతో కూడియుండిన పెద్ద - చెట్ట
మహాసంకల్ప రూప సర్వ భ్రాంతులకు పెద్ద - గుట్ట
ప్రాణమెడలిన చేయదొక పైసైన దేహపు లొట్ట

యిట్టి దేహముపై మోహమొదలము
చిత్తమా గురుపదములనాశ్రయించిముక్తిని బొందుమా

మనస్సు యొక్క నిర్ణయం

మనస్సు మర్కటము లాంటిది. మనస్సు కుక్కలాంటిది, సందేహము లేదు యీ మనసు మహాచపలము కల్గి వున్నా దానిని మరుగుపరచి లేనివానిపై అనిత్య అశాశ్విత తదేహసంబంద బౌతిక ప్రపంచము నందు మోహములో పడి నిలకడలేక తిరుగాడు చుండును. **"మనః ఏవమనుష్యాణం కారణం బందమోక్షం"** సర్వానర్థ దుఃఖములకు ఆనందమైన మోక్షమునకు మనస్సేకారణమైయున్నది. యిది దేవుని జీవునకి మద్యనున్నది యీ మనస్సుల యిస్తే మరణిస్తె జగత్తులయిస్తుంది.

వికారములకు విడ్డూరములకు ప్రతిరూపమైన మనస్సు ఒకవిధముగా చరించదు. అది ఒకపుడు సంతాపములు మరిఒకపుడు సంతోషముతో ఉండను. దేహాది దృశ్య ప్రపంచమును తన యందరో రిపించుకొని భ్రాంతికిలోనై పిచ్చివానివలె పరిభ్రమిస్తు ఉంటుంది. అంతియేకాదు సజ్జనుని దూషించి

దుర్జనుని స్తుతించగలిగే అయోమయదోరణి మనస్సుకేకలదు. యీమనస్సే కామక్రోధలోన మోహ అరిషడ్ వర్గాలుగా త్రిగుణములుగా మారి సర్వేంద్రియములకు రాజై యీదేహమనే రాజ్యములో సంచరిస్తు వుంటుంది.

యిట్టి సంకల్పవికల్పములతో అధికార అనధికార ధర్పముతో విర్రవీగుచున్న దీనిని కఠినముగా నిగ్రహించుటకు ప్రయత్నం చేయకూడదు. నెమ్మదిగా వస్తువు తాదాత్యము చెందిన దీనికి ఆవస్తువు యొక్క కష్టనష్టముల గురించి లాభనష్టముల గురించి శాశ్వత అశాశ్వతముల గురించి తెలియజెప్పి పరమాత్మ నిర్ణయస్థితివైపు మరలించవలెను.

"చిత్త సత్తా పరం దుఃఖః చిత్తాత్యాగః పరంసుఖమ్॥" మనస్సుయుండుటయే దుఃఖము మనోత్యాగమే పరమసుఖమని అన్నపూర్ణో వరిషత్ పల్కినది. యీమనస్సు స్వతహాగ జడమైనది. తనకుతానుగా సంకల్పించలేదు. ఆత్మసత్తాచేతమాత్రమే యిది ప్రకాశించుచున్నది. ఆత్మసత్తా చేత ప్రకాశింపబడుచున్న చైతన్యరూప ఆత్మస్థితిని మరిచిపోయి అంతానేనే అంతానాదే అను అహంకారము లోబడి జన్మజరా దుఃఖములకు మూలమగుచున్నది.

మనస్సు పరిమితమైనది. ఆత్మఅపరిమితమైనది. యీ సర్వప్రపంచమును మనస్సే సృష్టించుకొన్నది. దుఃఖమునకు అనర్థమును కష్టమును జన్మమును మనస్సే తయారుచేసుకొనుచున్నది.

కానజీవుడు జాగ్రత్తగా మెలగి యీమనస్సు యీదేహేంద్రయములు నేనుకానని , పరబ్రహ్మస్వరూపమెతానని నిర్వీర్యమొనర్చి నిర్వాపారస్థితి వైపున నడిపించాలి. కనుకసాధకులు యిట్టి మనస్సు విషయమై కడుజాగ్రత్తతో మెలగాలని ఆదిశంకరులవారు హెచ్చరించుచున్నారు.

మనస్సు బహుచంచలమైనది. చపలమైనది. పులవిస్తరివలె పరిభ్రమమించుచుండును. పని సాగనపుడు పులివలె గాండ్రించును. గాడిదయై ఓండ్రపెట్టును అది. కొండపైకెక్కును. గుట్టపై నిలబడును. నగరములో చరించును. దుర్గములను దాటును. నదులచుట్టూ తిరుగును. యిలా మనస్సు ఎందుకు తిరుగుచున్నది? కోర్కెలను యీడేర్చుకొనేందుకు కనుక మానవోపాదియందున్న మానవులారా! యీమనస్సును నిగ్రహించవలేనంటే తన మనుగడకు కారణమైన చైతన్య పరమాత్మయందును నిల్పగల్గినచో అది

నిత్యానంధము అనుభవించును. దీనిని గ్రహించుట బహుకష్టమే అయినప్పటికి భక్త శ్రద్ధలతో ఆద్యాత్మిక సాధనద్వారా , నిరోదించాలి. మనస్సు అదుపు తప్పిన పశువులాంటిది అదొక దొంగ పశువు దొంగ పశువు యితరుల చేలలోబడి యజమానికి అపకీర్తిని దుఃఖమును తెచ్చిపెట్టును.

అలాగే మనస్సు కూడా నిర్మలముగా నిశ్చలముగానుండక యింద్రియ విషయములవెంటపరుగెత్తి యజమానియైన జీవున్ని దుఃఖమునకు గురిచేయుచున్నది. దొంగపశువువని గ్రహించుటకు దానిమెడలో గుది బండను ఎలాకడతారో అలాగే యీమనస్సనే పశువును నిగ్రహించటానికి. వైరాగ్యమనె గుది బండను కట్టాలి.

యింకా భయంకరమైన పులిని బలమైన గోడల మద్య ద్వారములు మూయబడిన ఇంటిలో బంధించితిమేని అది బయటకి వచ్చుటకు నానావిధముల ప్రయత్నము చేయుచు తీవ్రముగా కృషిచేయును. యీ తీవ్ర ప్రయత్న ఫలితముగా బాగా అలసిపోవును.

నిరాశతోనిట్టూర్పు విడుచును. మరోక మార్గము లేక ఊరకుండును. అలాగే మనస్సనే పులిని హృదయగృహములోబంధించి ఇంద్రియద్వారములను మూతవేసి ఉంచినచో ఆ మనస్సు బహిర్ముఖమగుటకు ప్రయత్నించి ఇంద్రియద్వారములు మూసియున్నందున వేలుపలికిరాలేక అలసిపోయి ఆంతర్యముతోనె కదలకుండా ఉండును.

కనుక యిట్టి మానసిక ఆవేశమును గ్రహించుటకు పెద్దలు నాల్గు మార్గములు తెల్పినారు. 1. ప్రాణనిరోధము వలన అనగా "తారకాయోగము" నేనే బ్రహ్మము బ్రహ్మమేనేను అనుకొను సంధానముచేత 2. సత్‌సాంగత్య ప్రభావముచేత 3. విషయవాసనాత్యాగము చేత 4. గురుభక్తి భగవత్ భక్తి ద్వారా నిగ్రహించవచ్చును. కనుక సాధకులు యీప్రయత్నముల ద్వారా మనస్సును నిగ్రహించి ఆత్మానందమును పొందగలరు.

విషయసుఖములకు అభిలషించి మనస్సు బాహ్యేంద్రియముల ద్వారా విషయ ప్రపంచములుతో కూడును. విషయముల వెంట పరుగలిడి అలసిపోవును ఆశించినది అందలేదని బాధపడును. ఆ తరువాత తన ఆస్తి పోయినట్లు దుఃఖించుచుండును . మానవుడు అనుభవించే దుఃఖములన్నియు ఎక్కువ శాతము మనోకల్పితములే ఊహలపల్లకిలో కూర్చొని మోహగగనమున విహరించి నిస్పృహను అపోహను ఫలముగా పొంది సదా దుఃఖించుచుండును. యిది మనస్సు యొక్క దురావస్థ.

ద్వైతాద్వైత నిర్ణయం

భగవంతున్ని భక్తుడు ఉపాసించును. అయితే దాను వేరు తానువు ఉపాసించెడు దైవము వేరు అనెడు భావమును కల్గియుండును. తాను ఏ పరమాత్మ స్వరూపమును ఆరాధించుచున్నాడో లేక ఉపాశించుచున్నాడో ఆ భగవంతుని స్వరూపము తన యుందుండి తానే అయియున్న ఆత్మలేక చైతన్యమును తానే అయియున్న నిర్ణయ జ్ఞానము లేకయున్నాడు. వాడు అవివేకి యిది ద్వైతభావము బేధభావము,

వ్యష్టి భావము కాన అలా ఉపాసించువారు పశుతుల్యులు అని శృతులు స్మృతులు తెలిపియున్నవి ద్వైత భావము అధ్వేత భావమేమనగా జ్ఞానికి భగవంతునకు బేధములేదు "జ్ఞానీత్వాత్మైవమే మతమ్" అని శ్రీకృష్ణ పరమాత్మ సృతియైన భగవద్గీత యందలి విజ్ఞాన యోగములో తెలిపినాడు.

ప్రపంచము భిన్న స్వభావములు కల్గియున్నది. భిన్న ఆకారములు కల్గియున్నది. బిన్నవృత్తులు కల్గియున్నది. అయినను అధి అభిన్నమైన అఖండపరమాత్మ శక్తిచే నడుపబడుచున్నది.

శ్లో హృత్ప్రుండమేకం బహుభాండరూపం సువర్ణమేకం బహుభూషణాని
గోక్షీర మేకం బహుదేను జాతిః ఏకః పరమాత్మ బహుదేహవర్తి

పాత్రలు అనేకములుగా ఉన్నప్పటికి మట్టిఒక్కటే ఆభరణములు వేరుగా ఉన్నప్పటికి బంగారం ఒక్కటే ఆవులువేరుగా అనేకము ఉన్నప్పటికి పాలు ఒక్కతీరుగా ఉన్నట్లు పరమాత్మకూడా ఉపాదులువేరుగా వున్నను. బ్రహ్మపర్యంతము అవ్యక్తచేతన పరబ్రహ్మ మొక్కటియే.

కాన మనము పాత్రరూపముగాయున్న దేహముకాము పరబ్రహ్మస్వరూపులమే బాటసారి అన్నపుమాటను భుజాన తగిలించుకొని నడుచుచుండును. దానిని ఎవరైన చోరులు అపహరింతురేమోయని భ్రమించి బాధపడును అలాగే ఆకలిని కూడా అనుభవించుచుండెను. అదే ఆహారమును తాను తర్వాత ఆకలితీరును బరువుతగ్గును. భయము భయముతరుగును బలము పెరుగును యిదియ్యే అద్వైతమహిమ.

ఆత్మ యొక్క సాక్షిత్వ నిర్ణయం

కర్తృత్వ భోక్తృత్వత్సములు ఆత్మకులేవు ఆత్మసాక్షిమాత్రమై చైతన్య రూపమైయున్నది. కర్తృత్వసహిత కర్మాచరణ పద్ధతులన్నియు మనోబుద్ధుల యొక్క నిర్ణయమేకాని ఆత్మకులేవు ఎలాగనగా దేహమనెడు వృక్షముపై జీవాత్మ పరమాత్మ అనురెండు పక్షులున్నవి. జీవుడుభోక్తకాగా పరమాత్మ అభోక్తయై సాక్షిగాయున్నది.

ఉదా:- కారునడువటానికి, పెట్రోలు కారణమందామా డ్రైవరులోపమందామా అంటే నడిపే డ్రైవరు యొక్క లోపముచే తాను నష్టపోయినాడు కాని పెట్రోలు తప్పుకాదు. అలాగే నీలోవున్న నీవైయున్న ఆత్మ స్వరూపము పెట్రోలులాగా నీదేహమునే కారునడవడానికి ఉపయోగపడుతుంది.

కాని నీ మనస్సును కంట్రోలులో వుంచుకోలేక నష్టపోయి ఆత్మను నిందించితే లాభం లేదు. ఆత్మ సాక్షిరూపముగా యుండి నీకు సర్వవిధాలుగా ఉపయోగపడుతుంది. దాన్ని ఉపయోగించుకొనే నేర్పుతెలుసుకోవాలి.

ఉదా :- ఒకయింటిలో టూబులైటు వెలుగుతూ ఆయింటిలోవున్న వారందరికీ తనవెలుతురును ప్రసాదించుచున్నది. ఆవెలుతురులో ఒకరు చదువుకొనుచున్నారు. ఒకరు వ్యవహారం చేయుచున్నాడు. ఇంకొకరు వంట చేస్తూవున్నారు. యింకొకరు పాపము చేయుచున్నారు.

యింకొకరు భగవంతుని ప్రార్థిస్తు పూజలుజేస్తూవున్నారు. ఆయింటిలో ఒక బిడ్డ పుట్టవచ్చును. లేక ఒక బిడ్డ చావవచ్చును. బిడ్డ పుట్టినపుడు ఆనందమును చచ్చినపుడు దుఃఖమునకు ఆ యింటిలో వెలుగుటూబులైటు వెలుతురు కారణమా అంటే కాదు ఆ వెలుతురుకు తెలుసునా ఆలాగుననే సుఖ దుఃఖాలు మనస్సునకు సంబంధించినవేకాని ఆత్మకు సంబంధించినవికావు. కనుక పరమాత్మ సాక్షిరూపుడై అందరియందున్నాడు.

పరమాత్మ స్వప్రకాశ నిర్ణయం

పరమాత్మస్వరూపము స్వప్రకాశము పరమాత్మయొక్క ప్రకాశముచేతనే యీ ఏడేడు పద్నాలుగు భువనంబులు వాటి యందుండే సకలచరాచరములు ప్రకాశింపబడి మనగుల్లుచున్నవి. బ్రహ్మాండములో వున్న సర్వవస్తువులు పరమాత్మచేతనే ప్రకాశంచున్నవి. సూర్యుడు, చంద్రుడు అగ్ని దీపములు ప్రకాశించి మనకువెలు గునిస్తూ వస్తువులను ప్రకాశింపజేస్తాయి వస్తువులను ప్రకాశింపజేయు యీ వెలుగులన్నియు. వస్తు రహిత ఆ వ్యక్త అఖండ చైతన్యమగు పరమాత్మను ప్రకాశింపజేయలేవు.

బాహ్యములో సూర్యుడు వెలుగుచున్నను గ్రుడ్డివాడు ఆ ప్రకాశము గాని తద్వారా ప్రకాశింపబడు వస్తువులను ఎలాగాంచలేడో ఆత్మప్రకాశములేనిదే పదార్థజ్ఞానము కలుగనేరదు.

ఆత్మచైతన్యమున్నచో ఒక యింద్రియము లేకపోయినను వేరొకయింద్రియము ద్వారా తత్సంబందిత జ్ఞానము కలుగును. ఎలాగనగా కన్నులులేని గ్రుడ్డిరాడు స్పృశించి ఏ వస్తువైనది తెలుసుకొనగలుగుచున్నాడు కాని ఆత్మ చైతన్యప్రకాశము లేనిచో యింద్రియములు తెలుసుకొనగలవా.

కనుక ఏ పరమాత్మ వలన యీసమస్త ప్రపంచము ప్రకాశించుచున్నదో అట్టి పరమాత్మను దేనిచేత తెలియగలదని అని ఉపనిషత్తులు తెలుపుచున్నందున గురువును చేరి గురుకృపా విశేషమును పొంది తద్వారా నీలోవున్న నీవైయున్న పరమాత్మను నీ ఆత్మచేతనే గ్రహింపజేయగలరు.

కాన మనలోవున్నా పరమాత్మ ఎంత గొప్పదో ఒకింత విచారించి ఆ పరమాత్మ నిర్ణయ స్థితి పొందుచు మానవ జన్మకొచ్చి జీవిత పరమార్థము గ్రహించవలెను.

వైరాగ్య నిర్ణయం

శ్లో॥ పురాణాంతే శ్మశానాంతే శృంగారాంతే చ యా మతి :
సా మతిః సర్వదా స్యాచ్చేత్ కోవ ముచ్యేత బంధనాత్ ॥

పురాణ శ్రవణానంతరం, వల్లకాటికి వెళ్ళినపుడు శృంగారవిలాసం అంతమొందినపుడు తాత్కాలికంగా కలిగే వైరాగ్యబుద్ధి తదనంతరం కూడా సుస్థిరంగా ఉంటే ఎవరూ సంసారబంధం నుండి విముక్తి పొందకుండా ఉంటాడు ? ఇది పై శ్లోక తాత్పర్యము.

ఆహార నిద్రాభయాదులు సర్వమానవులకు ఏవిధంగా స్వభావ సిద్ధాలో - అట్లాగే ఆలోచించగల బుద్ధి కూడా అందరికి సహజసిద్ధమైనవే. ఇదే ప్రాణకోటిలో మానవుని విశిష్టత అంటారు పెద్దలు. ఈ "మతి" - "మేధ" మానవుని సమస్త సృష్టికి మకుటాయమానుని చేసినది. ఈ ఆలోచన పరాకాష్ట చెందినది వేదాంత విద్యగా. అయితే - మానవులందరూ వేదాంతులు కాకపోవచ్చు. మేధావులు కాకపోవచ్చు. కానీ ఆలోచన కొంతయైనా లేని మానవుడు ఉండడు.

శ్లో॥ జాయమానాంశ్చ సంప్రేక్ష్య మ్రియమానాం స్తథైవచ
స సంవేగోస్తి చేత్ పునః కాష్ఠలోష్ఠ సమం హి స :

ఈ ప్రపంచంలో - జనులు పుట్టడం చూస్తూ - చచ్చిపోవడం గమనిస్తూ ఏ మానవుడైనా ఎట్టి మానసిక సంవేదనం పొందకపోతే - ఇక అట్టివాడు కట్టెతో మట్టిముద్దతో సమానం. - అని పై శ్లోకం చెప్పుచున్నది.

అందుచేత - ప్రతి మానవుని మెదడులో - ఇంతో ఎంతో - కొంత వేదాంతం ఎప్పుడో ఒకప్పుడు చోటుచేసుకుంటుంది. వేదాంత పరిణామములో వైరాగ్యం ఓ ముఖ్యాంగం. వైరాగ్యం అంటే భోగవాంఛలను విసర్జించే విరక్తి.

వైరాగ్యం యేటికి ఎదురీత. ఎంతో వేదాంతం అనుభవసిద్ధంగా జీర్ణించిన వారికిగానీ సులువుగా వైరాగ్యం సంక్రమించదు. అందుచేత సాధారణంగా వయస్సుమళ్లిన వారిలో వైరాగ్యధోరణి ఎక్కువగా కనిపిస్తుంది. అనుభవంచేత - జ్ఞానంవల్ల వైరాగ్యం ఏ వయస్సులో ఉన్నవారికైనా కలుగవచ్చు అయితే వైరాగ్యం సుస్థిరంగా నిలవడం కష్టం.

తాత్కాలిక వైరాగ్యాన్ని పెద్దలు 3 విధాలుగా వింగడించారు.

1) పురాణ వైరాగ్యం 2) స్మశాన వైరాగ్యం 3) ప్రసూతివైరాగ్యం.

పురాణ ప్రవచనాలు విన్నపుడు - ఆదర్శప్రేరితులై సత్యహరిశ్చంద్రుని కథ, పరోపకార్థం తన శరీరం కోసియిచ్చిన శిబిచక్రవర్తి గాథ, ఆడినమాట తప్పకుండా వామనునికి దానంచేసిన బలిచక్రవర్తి చరిత్రవిన్నపుడు - అందరికి ఏదో అతిలోకమైన ఆదర్శపారాయణత్వం లేశమాత్రంగా అయినా అలుముకుంటుంది. దగ్గర బంధువులో ఆప్తులో, మిత్రులో మరణించినపుడు స్మసానంలో అంత్యక్రియలు దర్శించినపుడు "మనముకూడా ఇంతేగదా ?" అనే అనుభూతి ఆవహిస్తుంది. గర్భవతి ప్రసవేదన పడేటపుడు - వైరాగ్యం ఆమెకు కల్గుతుంది. అయితే పురాణ ప్రవచనం విన్నతరువాత - ఆప్తుల అంత్యక్రియలు ముగిసిన పిమ్మట - బిడ్డనెత్తుకున్న పిమ్మట "ఇంటికి" తిరిగిరాగానే వైరాగ్యం అంతర్థానమై పోతుంది.

మానవ జీవితయాత్ర మళ్ళీ మామూలు మార్గంలోనే కొనసాగుతుంది. అట్లాగే శృంగారలాలసత్వంలో ఉన్న ఉత్సాహాతిరేకం - తదనంతరం ఉండదు. ఒక్కొక్కపుడు నాయికానాయకులు విడిపోవచ్చు. విడివడి వేరొక పొందు కోరవచ్చునుకూడా. అప్పుడు తొలి వారలకు ఆశాభంగమేగతి. వైరాగ్యమే శరణ్యం.

"లోక వృత్తాంత దర్శనం నాటకం" - అన్నారు. అలంకారికులు ఇట్టి సన్నివేశాలను కావ్యరచనలో రంగస్థలంపై ప్రదర్శించి సహృదయులకు "భావితాంతఃకరణ ప్రవృత్తి" ని కల్పించవలెనని సాహితీస్రష్టల కృషి హరిశ్చంద్ర నాటకంలో

"మాయామేయ జగంబే నిశ్చయమని సంభావించి మోహంబునన్
నాయిల్లాలని నాదు పుత్రుడని జన్మంబుండు నందాక ఎం
తో యారాటము చెందు ఈ శరీరమిపుడే యీ కట్టెలంగాలుచో
ఆ యిల్లాలును రాదు పుత్రుడును తోడై రాడు రక్షింపగన్"

అని, నటుడు అభినయించేటపుడు - సామాజికులకు తాత్కాలికంగా అయినా స్మశాన వైరాగ్యం దాపరిస్తుంది.

అయితే వైరాగ్యానుభూతి - మెరుపుతీగల వంటిదని గృహస్తులకు అనుభవసిద్ధం. యోగీంద్రులకు వైరాగ్యానుభూతి స్థిర, సౌధామినివలె వెల్లివిరిసి వారిని దివ్యులను చేస్తుంది. కొందరు ఋషీశ్వరులు కూడా - తపోభంగం పొంది కథలు తామరతంపరలు దీనినిబట్టి స్థిర వైరాగ్యయోగం ఎంత కష్టసాధ్యమో తెలుస్తుంది. ప్రాయికంగా వైరాగ్యం అభినివేశం గాక అభినయ విశేషంగా భాసించే ప్రమాదముంది. అట్టివారిని గూడి వేమన....

" తలలు బోడులైన తలపులు బోడులా ? విశ్వదాభిరామ వినురవేమ" అని అన్నాడు ఈ పదంలో ఎన్ని మిట్టపల్లాలు ఉన్నా-వైరాగ్య సంపన్నుడే జీవనముక్తుడు కాగలడు.

"దేహోహం సంకల్పో మహాపాపమితి స్మృటం" అనగా తాను గాని దేహమును తనయం దారోపించుకొని దేహోత్మ సంబంధములైన మనో సంకల్పములచే సుఖః దుఖములనుభవించుచున్నాడు.

జీవుడు అట్టి దుఃఖ బాజమైన దేహోత్మనో సంకల్పములను నిర్మూలించుకొని మనస్సును పరిశుద్ధ మొనర్చి పరమాత్మ భావములో ఉంచవలెను అట్లుంచుకోవాలంటే యీ దేహాది దృశ్యప్రపంచము యొక్క విషయ సుఖముల నిర్ణయమును మనస్సు కెరిగించాలి.

ఎలాగనగా ఓమనసా లేక జీవమా నీకు యీదేహది దృశ్య ప్రపంచము స్వస్తలముకాదు. యీభార్య పిల్లలు యిల్లు వాకిలతో వున్నయీ సంసార గృహము నిజగృహముకాదని నీవు ఒక అతిథివి మాత్రమే ఏల్లననగా ఒకఅతిథి ఒక యింటికివచ్చును. కొంతకాలమే ఉండును. ఆ తరువాత తన దారిన తాను వెళ్ళేపో అను అతిథి తానుండే గృహముతో గాని యజమానితో గాని ఆ యింటిలో భార్యాపిల్లతోకాని వారి ఆచాం ్వ్యవహారములుతోగాని లేక వారి లాభనష్టములతోగాని ఏ విధమైన సంబందము లేకయుండును. ఆలాగుననే నీవు కూడా యీ ప్రపంచములో అతిథివి మాత్రమే ననిమరచిపోకు.

దుఃఖము కలిగించేది వస్తువుకాదు ఆ వస్తువుపై యున్న మమకారసంబందము ఎలాగనగా ఎవరో ఒక పిల్లవాడ్ని అందరు చూచి ఎవరో పిల్లవాడు పాపం యాక్సిడెంటులో చనిపోయినాడు అంటారేకాని దుఃఖించలేదు

అయితే అ చనిపోయినది మనపిల్లవాడేనని అనుకోవడమేచాలు వెళ్ళి ఆ పిల్లవాడి మృతకళేభరముపైపడి ఎంతగానో దుఃఖించుతాము. చూసితిరా ఎవరో పిల్లవాడు అన్నపుడు దుఃఖించనామా! నాదికాదు అనుకొనుట చేత దుఃఖమ్ము లేదు నాది నాది అనుకొనుటచే దుఃఖము కల్గినది.

కనుక యివి యంతము ఒక కలయేనని గుర్తెరుగవలెను. మనస్సు కలయను ప్రపంచములో చంచలమైన లేడిలాగా తిరుగుచుండును.

అనిత్యమైన బ్రహ్మానందమును మరచి. ఘోరసంసార రణ్యమున పరిభ్రమించుచుండును తిరిగి తిరిగి తాపత్రయములనెడు దావాగ్నిజ్వాలలో చిక్కుపడి దుఃఖించును నిరాశానిస్ప్రహలతో తిరిగి తిరిగి అశాయనెడు వలలో చిక్కుకుపోవును.

యింతలో విషయములనెడు పెద్ద పులి వచ్చి దానిని కబళించి వేయును కావునయిది యంతయూ మిద్యయే, నిద్రించువాడు అంతర్యములో అనుభవించునది. స్వప్నమే మేల్గొనగానే స్వప్నము, మిధ్య, జ్ఞానము అనే మెలుకువ కలగగానె మనస్సు అది కల్పించిన మాయా ప్రపంచము సర్వము మిద్యమైపోతున్నది.

పరమాత్మ స్వరూపలైన మానవులరా, కాలము అనంతమైనది అట్టి అనంతమైన కాలములో మనకాలమెంత? అంటే కొంతకాలమేకదా, కొంతకాలమే ఉంటే మన జీవితము కాలంలో కలిసేలోగా మనం తెలుసుకొని సాదించాల్సిన కార్యాలెన్నే ఉన్నాయి. మనము పుట్టింది. గిట్టడం కోసంకాదు. మళ్ళీ పుట్టకుండా ఉండేందుకే మనజీవితంలో జన్మరాహిత్య నిర్ణయాన్ని ప్రక్కనపెట్టి భౌతిక లౌకికసంబంధమైన మనకోసం మనసుఖాలకోసం ప్రాకులాడుచున్నాము.

దేహాది ధృశ్య జగత్తును చక్కగా విచారించి అనిత్స అశాశ్విత సంబంధమైన పదార్ధముల పైన మోహాన్ని విడిచి పరిపూర్ణ వైరాగ్యపరులమై పరమానందమైన శాశ్విత పరబ్రహ్మతత్వాన్ని పెద్దల సమక్షమున పరిశీలనముచేసి బ్రహ్మానందమును పొందవలయును. అట్టి శాశ్విత బ్రహ్మానందములోనే మన జీవితాన్నిపునీత మొనర్చుకోవలెను.

అట్లు గాక వైరాగ్యహీనులమై సాధించవలసిన పరమార్ధమును ప్రక్కకునెట్టి అనిత్య అశాశ్విత సంసార సుఖముల కొరకై ప్రాకులాడుచు మనసు స్వరూపము ఏమిటో మనగమ్యమెక్కడో మన ప్రయాణమెటు సాగుచున్నదోనని ఒకయించుకైనను క్షణమైనను విచారించకుండా జన్మజన్మాలకు సరిపోవు కర్మసంచితాన్ని పెంచుకుంటూ అనేక జన్మలకు బాధ్యులౌతూ. యీజన్మను వృధా చేసుకొనుచున్నాము. కనుక మనము వివేక వైరాగ్యాదులచేత జ్ఞానము ప్రార్ధన చేసి జన్మరహిత మోక్షమున చెందుటకు ప్రయత్నము చేయవలెను. దీనికి వైరాగ్యమెంతయో అవసరము.

అయితే వైరాగ్యమనగా దేహము దేహసం బంధ విషయము సుఖముపై నిరాశ లాభనష్టాలతో రాజీలేకుండా దారా సుత ధనకనక వస్తు వాహనములు మరియు యిహపర సౌక్యాలపై జీవితము పై విరక్తి బావమే వైరాగ్యమనబడును. భౌతికసంబందమైన వస్తువులుండుట వలన నష్ఠములేదు వాటికై మన మమకారాన్ని తృంచివేసుకోవడమే వైరాగ్యమనుడు.

"విగతఃరాగః విరాగః విరాగ స్వభావః" వైరాగ్యం వస్తూ ప్రపంచమునుండి ఎడవిడి విరక్తితభావము కలిగియుండుటమే వైరాగ్యమనబడుతుంది. దేహాది జగత్తు పైన ప్రేమను విడచుటయే వైరాగ్యము. మోక్షప్రాప్తికై ప్రత్యేక అనురాగము కలిగియుంటుట కూడా వైరాగ్యమనబడుతుంది. అనగా వివేకముతో నిత్యా నిత్యా వస్తూ విచారము చేత పరమాత్మయందే మనస్సును లగ్నము చేసి పరమాత్మను పొందుటకు ఉపయోగించు ఆచరించు భావము కూడా వైరాగ్య మనబడును.

లోకములో ప్రతివారికి నాలుగు సంధర్భాలలో మాత్రము వైరాగ్యము కలుగుతుంది. అట్టి వైరాగ్యము ఎల్లపుడు వున్నట్లైతె వారు తప్పక మోక్షమును పొందెదరు. ఎవరైనను ప్రతి వస్తువుయందు మమకారము విరాగము కల్గియుండవలెను. ఆఖరికి తనయందు కూడా అంటే నేనే సర్వము నేనే ఆత్మా నేనే బ్రహ్మము అను మమకారము కూడా విరాగము చేయవలెను. నాలుగు సందర్భాలలో వైరాగ్యము కలుగు విషయము లెవ్వియనగా

శ్లో॥ గర్భేవ్యాధీస్మశానేచ పురాణే మామతిర్భవేత్ సాయతిస్తి రతాం
యతికీ నముచ్చేత బంన్దనాట్

తల్లిగర్భమునందున్నపుడు భయంకరమైన వ్యాధి ఆచరించినపుడు యితరులు మరణించి నపుడు స్మశానమునకు తీసుకవెళ్ళునపుడు దైవ సంబంధములైన పురాణగాధలు వినుచున్నపుడు ఎట్టి వివేక వైరాగ్య జ్ఞానము కలుగుతుందో అట్టి జ్ఞానము ఎల్లపుడు ఉన్నట్లయితే యిక బంధము నుండి ఎవ్వడు విడివడడు? కాని అట్టివివేక వైరాగ్య జ్ఞానము జనులకు స్థిరముగా నిలుచుటలేదు.

ఆత్మసిద్ధి నిర్ణయం

ఆత్మను సిద్ధింప జేసుకోవాలి. ఆత్మను సిద్ధింపజేసుకోవడమంటే తాను ఆత్మే అయియున్నాడు. ఆత్మతానైయున్నపుడు సిద్ధింపజేనుకోవడమంటేనే యిక్కడపోసగదు. తాను ఆత్మయున్న మాట సత్యమేకాని తాను ఆస్తితిని విడనాడి ఆత్మకు వ్యతిరేకముగా యున్న దేహాత్మ భావమును తనయందు ఇముడ్చుకొని తన అసలు స్వరూపనిర్ణయ జ్ఞానమును తెలుసుకోలేక దేహమేతానను కొనటచేత తన స్వరూపమునకు దూరమయి ఆత్మదైవమునకు దూరమై జీవుడుగా పిలువబడుచున్నాడు.

దేవుడు జీవుడు యిద్దరు ఒకటే అయినచో దేవుడని జీవుడని ఎందుకు పిలువ వలసివచ్చినది. అంటే పైన తెల్పిన విధముగా తన స్థితిని తాను మరచి అభావ అజ్ఞాన అనిత్య అశాశ్విత దేహాత్మభావములో మునిగి యుండుటచేత జీవుడని పిలువవలసివచ్చినది.

కనుక గురుముఖతా నిత్యా నిత్యవస్తు వివేక జ్ఞానము ద్వారా అనిత్య అశాశ్విత దేహభావమును విడిపించాలి. వెంటనే మరచిపోయిన తన స్వరూప జ్ఞానము వల్ల తాను ఆత్మేననే నిర్ణయము కల్గును. నిప్పుపై కప్పబడ్డ బూడిదను ఊదితే నిప్పుబైట పడినట్లుగా దేహాత్మభావమనే బూడిదను ఊదిదే నిప్పులాంటి నిజ రూపము బైట పడుతుంది.

యిట్టి నిజరూప ఆత్మనిర్ణయమును సిద్ధింపజేసుకోవాలంటే కర్మభక్తి ధ్యాన జ్ఞాన వైరాగ్యాదుల చేత ప్రయత్నముచేయాలి. వైరాగ్యమనగా యిహపరలోక

భోగములందు వాంఛలేకుండవుండటమే వైరాగ్యమన బడుతుంది. నీ నిజరూప చైతన్య ఆత్మను పొందుటకు వైరాగ్యమవసరము. అంతేకాని వైరాగ్యము జ్ఞానముకానేరదు తనచుట్టూ వున్న దేహాది దృశ్య ప్రపంచ పరిస్తితులను పరిశీలించుట వలనను తన జీవిత గమ్యము గూర్చి ఆలోచించుట వలనను వైరాగ్యమేర్పడుతుంది. కాని యిట్టి వైరాగ్యము తత్వజ్ఞానము లభించనిచో నిష్ప్రయోజనము తత్వజ్ఞాన ఆత్మశిద్ధి గురుబోధలోనే అందుతుంది. మముక్షులైనవాడు మొట్టమొదటగా సద్గురువును ఆశ్రయించవలెను.

ఆత్మశిద్ధి, ఆత్మజ్ఞానము స్వస్వరూపానుభూతి మూడు విధములుగా మనకు అందుతుంది. వీటిని త్రివిధ ప్రతీతులుగా ఆదిశంకరుల వారు వర్ణించారు. మొదటిది శాస్త్ర ప్రతీతి రెండవది గురుప్రతీతి మూడవది ఆత్మప్రతీతి

బెల్లము మధురముగా యుండును. అని తెలియుట శాస్త్ర ప్రతీతి అదిగో అదియే బెల్లము అని చూపుట గురుప్రతీతి బెల్లమును ఆరగించి ఆనందించుట ఆత్మప్రతీతి అలాగే ఆత్మను గూర్చివినుట శాస్త్రప్రతీతి గురూప దేశముద్వారా పరోక్ష జ్ఞానమును పొందుట గురుప్రతీతి స్వానుభవము ద్వారా అపరోక్షానుభూతి పొందుట ఆత్మ ప్రతీతి.

దేహమును దేహసంబంధములైన సమస్త యింద్రియములు మొత్తము జడములే. యివి ఏమియుగూడ దేహేంద్రియములను ప్రకాశింపజేయలేవు ఎలాగనగా చీకటితో నిండియున్న ఒక గృహములో ఒక దీపమును ఉంచి దానిపై పంచరంధ్రములు గల ఒకకుండను మూసివుంచినాము. అయితే ఆకుండచుట్టు కొన్ని వస్తువులు వున్నవి. ఏమనగా ఒక కుండ ఉసిరిక ఒకవీణ ఒక కుమ్మరి ఒక జాతిరత్నమును ఒక వింజామర అను అయిదు వస్తువులు వున్నవి. యివిఅన్నీ అంధకారములోనే ఉన్నను, ఆ ఘటరంధ్రముద్వారా విరజిమ్మ బడువెలుతురులో యీ వస్తువులన్నియు తేలియుచునే ఉన్నవి కదా.

మరి యిది ఉసిరికయని యిదివీణయాని యిది వస్తువని యిది జాతి రత్నమని యిది వింజామరయని యెరిగెడు యీజ్ఞానము ఎలాకల్గుచున్నది? యీ జ్ఞానమునకు.

జ్ఞానము యొక్క శ్రేష్ఠత్వ నిర్ణయం

నహిజ్ఞానేన సదృశం పవిత్ర మిహవిద్యతే భ॥గీ॥ 4-38 యీ ప్రపంచములో జ్ఞానముతో సమానమైనది పవిత్రమైనది. ఏదియును లేదు ఎందుచేత పరిపూర్ణ జ్ఞానముతో సమానమైనది పవిత్రమైనది. ఏదియును లేదు ఎందుచేత నంటే ప్రపంచ పరమార్ధములుగా ఆత్మనాత్మలుగా జ్ఞానాజ్ఞానములుగా యెరుక మరువులుగా ద్వయదోషములు గాయున్నా అఖండ చేతన సంకల్పరూప అవ్యక్త చేతన బ్రహ్మము సద్గురు ముఖతావిచారణచేసి, తానే కారణముగా యున్న సంకల్ప రూప మాయోపాదితో కూడియున్న జననమరణములకు మూలమైయున్న తన అహంస్వరూప జ్ఞానమును నిరసించి అహంరహిత జ్ఞానమైన జన్మరాహిత్యమును కలుగజేసే ఏ జ్ఞానమైతేయున్నదో, అదే శ్రేష్టమైన పరిపూర్ణ జ్ఞానము .

దేనిని తెలుసుకుంటే అశుభరూప సంసారమునుండి విడివడతాడో దేనిని పొందితే యికపొంద దగినదిలేదో దేని వలన సర్వసంకల్పకర్మబంధములన్నియు తొలగిపోతాయో అదియే అచల పరిపూర్ణ పరబ్రహ్మజ్ఞానము

ఈ పరిపూర్ణ జ్ఞానము జ్ఞానాజ్ఞానములకు అతీతమైనది. యీజ్ఞానము మహోవాక్య నిర్ణయసారమైన బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము అనుతన స్వస్వరూప అహంరూప జ్ఞానమును రహిత మొనర్చి కేవలాత్మ స్వరూప పరిపూర్ణ అచలునిగా చేయును.

ప్రపంచములో అనేక జ్ఞానములున్నపటికి, ఏజ్ఞానవిచారణ చేత జీవునికి అజ్ఞాన రూపుమాలిన అంటుకొని వచ్చిన జనన మరణములు అనే ఘోర సంసార సాగరము నుండి బయటపడు వేయునో అదియే శ్రేష్టమైన పవిత్రమైన పరిపూర్ణ పరిశుద్ధ జ్ఞానమనబడును. నేను దేహము కాదు ఆత్మయేనని,బ్రహ్మమేనని అనుకొనుట కూడ జ్ఞానమే అనబడును.

నేను విలక్షణుడైన ఆత్మబ్రహ్మమే నేననుట వలన సంకల్పరూప కారణవస్తువు నాశన మొదుట లేదు. ఎందుచేతనంటే సృష్టికి కారణమైన వస్తువు. ఆత్మ చైతన్యమే యిట్టి కారణ రూప చైతన్య బ్రహ్మము ప్రపంచమే తాను తానే ప్రపంచముగా మారి విడదీయరాని సంబంధము గల్గియున్నది. అట్టినీ దేహాది దృశ్య ప్రపంచము

నేను కాదు అవ్యక్త చేతన బ్రహ్మమే నేననుట అసంభవము యిది భ్రాంతి జన్యక జ్ఞానమే అని అనబడుతుంది.

శ్లో॥ జ్ఞాన మానందగ్ం బ్రహ్మ ఇత్యుక్తం మూడమానసై
భ్రాంతి మూలం మిదం జ్ఞానం జ్ఞానం భ్రాంతేస్తునిశ్చయం.
(అనంత వనిషత్తు)

తా॥ జ్ఞానానందములు బ్రహ్మమేనని అజ్ఞానులు చేప్పుదురు
భ్రాంతికిమూలం చైతన్య అవ్యక్త బ్రహ్మము కారణమైనది.

అట్టి కారణరూప బ్రహ్మ జ్ఞానము భ్రాంతియేనని నిశ్చయం అజ్ఞానరూపముగా జ్ఞానరూపముగాయున్నది. చైతన్య కారణబ్రహ్మమే జ్ఞానాజ్ఞానములు గాక. కేవల పరిపూర్ణమైన యున్న అచల బ్రహ్మము జ్ఞానాతీతము యిట్టి జ్ఞానా తీతమైన పరిపూర్ణ పరబ్రహ్మమును జ్ఞానాజ్ఞానములుగా యున్న యీచేతన యెరుక బ్రహ్మము ద్వారానే విచారణ చేసి యీ విచారణచేసిన తన అవాస్తవ రూప కారణ వస్తువును. అంటే తన్నుతానెరిగి, తానే లేకుండాపోవు జన్మరహిత పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణస్థితి నొందవలెను. అట్టి పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణస్తులు పరిపూర్ణ జ్ఞానము, యిట్టి జ్ఞానమే శ్రేష్టమైన గొప్పదైనది, పవిత్రమైనది.

శ్లో॥ (శృతి) కార్యకర్తృత్వగ్ం నాస్తి నాస్తి జ్ఞప్తి స్సదానహి:
యితివిజేయ యద్భావం తద్భావంతత్పరిత్యజః

తా॥ కతృత్వ కార్యములను జ్ఞప్తి ఎప్పుడూ లేనిదేయని ఏ జ్ఞానముచేత తెలునుకొనుచున్నావో ఆ జ్ఞానము కూడా త్యజించవలెను అని శృతి బోధించుచున్నది అనగా కర్త కార్యములను, కారణమైన జ్ఞప్తి ఏ భావమునందు తోచినదో దానిని వదలిపెట్టు అని అర్ధము. ఈ రహస్యమును గురువు ద్వారానే తెలుసుకోవలెను. లేనిచో భ్రాంతి వదలదు. అందుకే గురువు కావలెను.

అయితే యిట్టి భావమును గూర్చి భగవద్గీతాది వేదాంత ఉపనిషత్తులయందు చాలాగొప్పగా చెప్పబడినది. అయిన యీ అచలపరిపూర్ణ గురు సంప్రదాయకులు భగవద్గీతాది వేదాంత ఉపనిషత్తుల యందు చేప్పబడిన జ్ఞానము చేతన బ్రహ్మమైన యెరుక బ్రహ్మమునకే చెప్పబడినదని మిడి మిడి జ్ఞానముతో

యదార్థము నెరుగక, యెరుకేదో, పరిపూర్ణ మెదో తెలియని అజ్ఞాన దశలోఉండి, జగద్గురు శ్రీ కృష్ణపరమాత్మ చెప్పిన జ్ఞాన నిర్ణయము కారణరూప అజ్ఞాన చేతన బ్రహ్మమనకే చెప్పినాడని వాగుచున్నారు.

అచలుడు అచలకల్తి బ్రహ్మచారి, పరిపూర్ణుడు, అయ్యిజగద్గురు శ్రీకృష్ణపరమాత్మ చావుపుట్టుకలకు మూలమైన బ్రహ్మమునే సత్యమని యదార్ధమని చెప్పినాడా, అలా చెప్పి యీమానవలోకమంతటిని జననమరణము ఘోరసంసార సాగరమున ముంచి పాప పంకిలము లోపడవేసినాడా ? అబద్ధరూప చైతన్య యెరుకను బ్రహ్మమునే సత్యమని జన్మకుమూలమై యెరునకు అదే జన్మ రాహిత్యమని ఎలా చెప్పినాడు చేతన్య యెరుక బ్రహ్మమేదో అచలపరిపూర్ణ పరబ్రహ్మమేదో తనకు తెలియక చెప్పినాడా అట్టిచే యీ పరిపూర్ణ గురుసంప్రదాయకులు గురు పరంపరలో యాజవల్కంచ జనక సుఖ సాంధీపమీశ్వరం కృష్ణార్జున సహితం ఉద్ధవాంచ సద్గురుభ్యోనమో నమః అని సంప్రదాయనికి ఎందుకు ముడిపెట్టుకున్నారు.

కనుక భగవద్గీతలో కృష్ణ పరమాత్మ జన్మరాహిత్య విదానపరిపూర్ణ జ్ఞానమునే ఆపాదించినాడు. అందు ఎక్కువగా పరిపూర్ణ పరబ్రహ్మమును ఆత్మ అనివాడినాడు అంతమాత్రముచేత భగవద్గీతాది ఉపనిషత్తులు మొత్తము యెరుకేనని మాయేనని వాగటం ఎంత జ్ఞానమనవచ్చును. 18వ అభ్యాయం మోక్షసన్యాసయోగము 66వ శ్లోకమునందం.

శ్లో॥ సర్వధర్మాన పరిత్యజన మామేకం శరణం వ్రజః
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మానుచః

ఈ అద్యాయము యొక్క పేరులోనే వుంది. యీ పరిపూర్ణ జ్ఞానము యొక్క గొప్పతనము మోక్షమును కూడా సన్యసించి మోక్షరహితమైన జన్మ రాహిత్యము కొరకు ధర్మా ధర్మములు, సత్యా సత్యములు ఆత్మానాత్మలు దేహిదేహములు క్షేత్ర క్షేత్రజ్ఞులు, ప్రపంచ పరమాత్మలుగా యున్న ద్వయదోష అఖండ చేతన మాయాశబళిత అవ్యక్త చేతన బ్రహ్మమున పరిత్యజించి నన్నొక్కడిని మాత్రమే అంటే అచలపరిపూర్ణ పరబాహ్య పరబయలైయున్న శారీర అచలస్వరూపస్థితినే మాత్రమే అచలపరిపూర్ణ సద్గురువుల ద్వారా ఎరిగి శరణుపొందుము అప్పుడు

సర్వ పాప పుణ్యములకు మూలమైన కారణరూపగుర్తెరిగే శరీరము నుండి విడదీసి పరిపూర్ణ అచలునిగా జన్మరాహిత్యనిగా చేసివైచెదను అని ఘంటాపదముగా చెప్పినాడు యిలాగున యీ పరిపూర్ణ పరబ్రహ్మజ్ఞానము యొక్క గొప్పతనమును ఉపనిషత్ ప్రమాణముగా అప్రమాణమైన పరిపూర్ణ పరబ్రహ్మము నిరూపించినాడు.

యింకా వేదాంతాది ఉపనిషత్తులు సత్తు చిత్తు ఆనందములు, మహావాక్య నిర్ణయమును నిరసించి చెప్పినవి.

జ్ఞానమానందగం నాస్తి॥ జ్ఞానానందముగా పిండాండమందున్న జ్ఞాత జ్ఞానేంద్రియుల ద్వారా విషయముల నెరిగి అనందంటే లక్షణమున్నది. గాన. యీవిషయజన్య జ్ఞానమునే నాస్తి అని చెప్పినది. యిది భ్రాంతి లక్షణము కాని పరిపూర్ణ పరబ్రహ్మ జ్ఞానము అనగా తనను తాను గుర్తెరిగి తాను లేననే నిర్ణయ జ్ఞానమే గొప్పది, యిలా తెలుసు కోవటానికి కూడా జ్ఞానము కావలెను కదా.

శ్లో॥ జ్ఞానాత్సంజాయతేనందో ఆనందో భ్రాంతి లక్షణం సత్యం
జ్ఞానమనంతంచ మాయగుణ మిదం శృణం జ్ఞానమానందగ్
నాస్తి యితివేదాంత నిశ్చయం (అనంతోపనిషత్)

తా॥ జ్ఞానము వలన పుట్టినది ఆనందము గనుక ఆనందము భ్రాంతి లక్షణమే సత్య జ్ఞాన మనంత లక్షణములు మాయగుణములని వేదాంత నిశ్చయం.

ఈ విధముగా సచ్చిదానందముల నిరసన జ్ఞానజ్ఞానములనిరసన, మహా వాక్యాది నిరసన అవ్యక్తి చేతన బ్రహ్మమైన క్షరాక్షర ద్వయదోషనిరసనతో పరిపూర్ణ పరబ్రహ్మ జ్ఞానమును భగవద్గీతయందు పెక్కుచోట్ల నిరూపించినారు కనక పరిపూర్ణ యొక్క గొప్పతనమును పరిపూర్ణ పరబ్రహ్మము యొక్కస్థితిని భగద్గీతలో చాలా చోట్ల చెప్పి నిరూపించినారు.

పరిపూర్ణ పరబ్రహ్మమును గురించి చాలాచోట్ల గొప్పగాచెప్పినారు. కనుక ఆత్మీయ సహోదరులారా యీవిధముగా జ్ఞాన జ్ఞానములుగాని పరిపూర్ణ పరబ్రహ్మ జ్ఞానముల యొక్క గొప్ప తనము సద్గురుముఖతా విచారించి జననమరణ భ్రాంతి రహితులై తరించిపోగలరని ఆశిస్తున్నాము.

సత్యజ్ఞానమనంతచ మాయగుణమితిశృణు అనే శృతి ప్రమాణముచే సత్తు చిత్తు ఆనందరూపముగా వున్నది. అఖండచే తన యెరుక బ్రహ్మమేనని నిర్ణయించినది. అయితే **సత్యజ్ఞానమనంతం బ్రహ్మము** అనికూడ శృతి పల్కుచున్నది గదా అట్టిచో యెరుక బ్రహ్మము సత్యయమైనదని జ్ఞానస్వరూపమైనదని అనంతమైనది బ్రహ్మము అని ఎందుకు ఎక్కడ శృతి పల్కినదంటే యీ అవ్యక్త చేతన అఖండ యెరుకబ్రహ్మము కూడా అనంతముగానే యున్నట్లుగా సత్యమైనదిగా జ్ఞానస్వరూపముగా వున్నది.

ఎలాగున్నదంటే సృష్టి ప్రళయకాలమునందు అన్నియు తనయందే చేర్చుకొని తానొక్కటిగానే మిగులుచున్నది. అయితే ఇట్టి నిర్ణయములో వృక్షమంతయు బీజమునందిమిడుయున్నట్లుగా ఉండుట చేత నిర్గుణముగా సంకల్పములేనట్లుగా జ్ఞానముగా అనంతముగా అంతయు తానై తోచబడుతూ ఉండటంచేత శృతి వాక్యము అలాపల్కినది కనుక పరిపూర్ణ పరబ్రహ్మజ్ఞానము సత్తు చిత్తు ఆనందరహితము యిదియే అచల పరిపూర్ణము.

యిట్టి అచల పరిపూర్ణ పరబ్రహ్మములో సచ్చిదానందములు గల సత్యజ్ఞానమనంతం బ్రహ్మమనే అవ్యక్త చేతన యెరుక ఎండమావులలో జలమువలె భ్రాంతివలన లేకనే తోచుచున్నది యిట్టి పరిపూర్ణ జ్ఞానమును గురుముఖంగా మేల్కొని గుర్తు విడచి యున్నవారే ఆశరీరులు అచలులు పరిపూర్ణులు పూర్ణభోధనిర్ణయంలో ఉపదేశ సూత్రమైన షోడషి **"నిర్మూలమే తదజ్ఞాన శరీరం నాస్తి కేవలం"** 4 పరమాత్మతత్వమును ఏజ్ఞానము ఎరుగుచున్నదో.

అట్టి జ్ఞానము ఏరిగేది లేనిదే అని ఆ ఎరిగేజ్ఞానము తనమూలమును తానే విచారణచేసికొనినపుడు తానులేనను నిశ్చయ మేదో అదే పరిపూర్ణ జ్ఞానము అట్టి జ్ఞానమే శ్రేష్టమైనది. పరిపూర్ణమైనది. సమస్తమును తనను తాను గుర్తిరిగే జ్ఞానమెద్దైతో వున్నదో అట్టి జ్ఞానమేనాస్తి అంటే లేనిది.

పరిపూర్ణ పరబ్రహ్మజ్ఞాని యొక్క నిర్ణయం

ఆత్మానాత్మా వివేకము చేత ఆత్మనాత్మలుగా వున్నది. ఆత్మేనని అదే కారణమని యిది సచలమాయా యేరుకయనే యిట్టి యెరుక భ్రాంతి రహిత స్తితి యందున్న అచల పరిపూర్ణ బ్రహ్మ జ్ఞాని యొక్క గొప్పతనమును వాక్కుతో వర్ణింపవలన అవి కానట్టి అద్వితీయ అపరోక్షానుభవస్తితి అది ఆకాశముకంటే విశాలమైనది. పర్వతముకంటే దృడమైనది. దానిని పరిపూర్ణ బ్రహ్మజ్ఞాని మాత్రమే తెలుసుకోగలడు.

నీకు అట్టి స్తితి కలుగవలెనంటే దేహాత్మభావమును త్యజించి సర్వాధారమైన అవ్యక్త చేతన బ్రహ్మమైన మహావాక్య నిర్ణయ బ్రహ్మము యొక్క స్థానస్వస్వరూప స్వభావ నిర్ణయములను గురు ముఖాతా నెరిగి అట్టి సంకల్ప రూప యెరుక భ్రాంతిని నీవు త్యజించాలి.

శ్రోత్రియం బ్రహ్మవిష్ణుడైన అచలపరిపూర్ణుని యొక్కస్తితి అహంపదార్ధ రహితస్తితి. అహంతా నాశనాంత రుద్రమాననిష్ఠ పూర్ణదశ అహం నిర్మూల మొనర్చి బయలుబయలైయుండె నిత్య జాగ్రత్తతో జాగ్రత్త గల్గి జాగ్రతాతీతమైన పరమపురుషునికి సాధించవలసింది మరే ముంది మిగిలి?

దేహాది దృశ్య ప్రపంచ భావనయందు మునిగి సుఖదుఃఖములకు లోనయి దాని నుండి విడి వడలేక కొట్టుమిట్టాడుతున్న మానవులకు పరిపూర్ణ బావజ్ఞుడైన జ్ఞాని నోట వెలువడిన ఒక్కమాట చాలు ఆమాట వెంబడి ప్రయాణిస్తే ఘోరసంసార దుఃఖ సాగరమునుండి బయట పడగలడు. కావున అహం రహితమైన వారి వాక్కే నీకు ఊతకర్ర. అదే నీకు సాధన ఆ సాధన ద్వారా సాధన రహితమైన సాద్యం పొందేందుకు సాద్యం అవుతుంది.

వారు యదృచ్ఛాలాభ సంతుష్టులు విమత్సరులు ద్వంద్వాతీతులు జ్ఞానాజ్ఞానములు మీరియున్నవారు. జయాపజయములందు సమ దృష్టి కల్గినవారు. ఒక వేళ వారు కర్మలొనర్చినట్లు తోచినా కర్మబద్దులు కారు వారిది కర్మత్వరహిత కర్మా చరణ వారు పొందవలసినది. అనుభవించవలసినది ఏది లేదు శాశ్వితముగా సమూలముగా సమస్త వాసనలకు మూలమైన అహం స్వరూప యెరుకను నిర్మూలించి అనహంకారుడు.

అట్టి పరిపూర్ణ అచల స్వరూపుని యొక్క జీవితమే నిజమైన మానవ జీవితం వాసనలు నశించి ఏ వాసనలులేక యున్న జ్ఞాని మహాకార్యములు చేపట్టి సాధించునట్లు కన్పించవచ్చును. కాని నిజానికి అతడేమియు చేయడు.

కర్తృత్వ భావన నశించినప్పటికి పరిపూర్ణ బ్రహ్మజ్ఞానిని అశరీర అని భ్రాంతి రహిత అచలుడని ఎలా పరిగణించగలం? అతడు తింటూ తిరుగుతూ పనులు చేస్తు రక్త మాంసమయ శరీరధారియై ప్రారబ్ధాన్ని అనుభవిస్తు దుఃఖించటం చూస్తు ఉన్నాము. కదా? అని మీరు ప్రశ్నించవచ్చు. నిజమే నీ దృష్టికి దుఃఖింతునిగా కన్పిస్తున్నాడు. అతడు దుఃఖించటం నీవు చూస్తున్నావు.

అయితే తాను దుఃఖిస్తున్నానని నీతో ఎప్పుడైనాచెప్పాడా? వారి శరీరం యింద్రియాలు ఒక రేడియోలాంటివి. మాట్లడుతున్నట్లు పాడుతున్నట్లుతోస్తుంది. పరిపూర్ణ పరబ్రహ్మస్వరూపాను భవంగా యున్న అశరీర అచల పరిపూర్ణుడైన జ్ఞానిని అజ్ఞానులు దుఃఖిస్తున్న ఒక దేహంగా చూస్తారు అది వారి దోషం.

కర్తృత్వ రహిత శూన్యుడై నేను నాది అనే అహంకారమమకారము లేక పుణ్యపాపములు రెంటిని అధిగమించి దూషణభూషణములకు లొంగక పరిపూర్ణుడై నిష్కళంమడై నిహంకారుడై నిండుకుండ లాగ ఉండును.

అతనికి త్రివిధ కర్మలంటవు. ఎట్లనగా ఒకరాజుకి ముగ్గురు భార్యలున్నారు. ఆరాజు మరణిస్తే (నశించితే) ముగ్గురూ ముండమోసినట్లుగా అహంకారమమకారములతో కూడియున్న మాయెరుకయందు భ్రాంతి నశించినవాడే అంటే కర్తృత్వం నశిస్తే కర్మ కూడా నశిస్తాడు. అపుడు ముగ్గురు భార్యలు అనగా త్రివిధ కర్మలు వీటికి కారణరూపవస్తువు నశించి యీ కర్మలు మూడునిర్వీర్యమై నిస్సహాయములై అనాధలైపోవును.

పరిపూర్ణ పరబయలు స్వరూపుడైన జ్ఞానికి పొందవలసినది లేదు సహస్రాధిక కర్మలొనర్చినువారు ఆ కర్తలే కర్మలకు తామే కర్తలమని వారెన్నడు భ్రమించారు. ఎందుచేతనంటే కర్మలకు మూలము జన్మ జన్మకు మూలకర్మ యీకర్మ జన్మలకు మూలకారణమైన సంకల్పరూప అధిష్ఠాన మాయా యెరుక యందు భ్రాంతి రహితమెనర్చుకొనిన ధీరులు వారు.

ఈ ప్రపంచములో బాహ్యమునందు సాధన నియమములను పాటించవచ్చు పాటించకపోవచ్చు ఏమి చేసిన వారు వారినడవడిలో అచలపరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణస్తితియే తొణకిసలాడుతుంది. యిట్టి పరిపూర్ణజ్ఞాని యొక్క స్తితి. భ॥ గీ॥ రెండవ అధ్యాయములో ॥స్తిత ప్రజ్ఞునిలక్షణము అనుదానిని గురించి 54 శ్లోకమునుండి 72 శ్లోకము వరకు చెప్పబడియున్నది. చూచుకొగలరు. యింకా భ॥ గీ॥, 3అ, 17-18-19 శ్లో॥, 8అ॥ 15-11-28, 86 : 28

జీవుని యొక్క నిర్ణయం

అవిద్యాఆవరణము విక్షేప ఉపాధిలో కూడి చరించువాడే జీవుడు యీశ్వరుని యొక్క ప్రతి బింబమే జీవుడు యితడు వ్యష్టి స్వరూపుడు వ్యక్తి స్వరూపుడు జీవుడుయీశ్వరుడు యిద్దరు ఒకటియేకాని యీశ్వరుని నుండి విడివడి దేహాది దృశ్య ప్రపంచమును తనయందారోపించుకొని వాటికి కల్గిన లాభనష్టములు సుఖదుఃఖములు పొందుచుండుటచేత జీవుడని పిలువబడినాడు జీవుడు ఒక్కశరీరానికి మాత్రమే పరిమితుడు అవిద్యోపాధి కల్గియున్నాడు మాయకు లొంగియున్నాడు. సూక్ష్మ శరీరమునందు చైతన్యము ప్రతిబింబించుట చేత జీవత్యమేర్పడినది.

జీవుని యందు దేహాది దృశ్యవాసనలు కల్గుచున్నది. యిట్టి మాయోపాధితో కూడిన యీశ్వరత్వము యొక్క వాసనలు సర్వపాలకత్వము. సర్వబోకృత్వములు నశించినచో బ్రహ్మత్వమేర్పడును. అంతఃకరణము అంతఃకరణ ప్రతిబింబ చైతన్యము అంతకరణ అధిష్టాన అవ్యక్త బ్రహ్మము యీ మూడింటితోకూడి జీవుడని పిలువబడుచున్నాడు. మూడు అవస్తలను పొందుచున్నాడు.

జీవుడు అంతఃకరణముతో కూడియున్నపుడు ప్రపంచాభిమానియై స్తూలదేహమునుపొంది సత్యగుణ ప్రధానుడై జాగ్రతా వస్తయందుండి సర్వవిషయముల నెరుగుచు చంచల చిత్తుడై యుండును. అంతః కరణ ప్రతిబింబముతో కూడినపుడు తేజోరూపమున సూక్ష్మ దేహమును పొంది రజోగుణయుకుడై స్వప్నా వస్తనుపొంది మనోకల్పిత సుఖ దుఃఖముల పొందుచు యెరుకమరుపులు కల్గియున్నాడు.

జీవుడు అంతఃకరణ అధిష్టాన అవ్యక్త చైతన్యముతో కూడినపుడు ప్రాజ్ఞరూపమున కారణదేహమును పొందితమెా గుణ ప్రవృద్ధడై సుషుప్త్యావస్తయందు సర్వమును మరచి జడ రూపముగా యుండును.

జీవుడు పంచదేవతల సమిష్టి రూపమైన ప్రత్యగాత్మతో కూడి మనోకారణరూపుడై తుర్యావస్తయందుండి నిర్గుణుడై అంటే బీజాంతర్గతమైన వృక్షమువలే ఏపని చేయక బ్రహ్మమే తాను తానే బ్రహ్మము అను అహంప్రవృత్తి కల్గియున్నాడు.

కనుక యిట్టి జీవుని లక్షణం బెట్టిదంటే పంచకోశములతో పంచ ప్రాణములతో దేహచతుష్టయముతో చతుర్విధ అవస్తలతో త్రిగుణాత్మకుడై కర్మత్రయ తాపత్రయ యీషణ త్రయాది విషయ వాసకుల జిక్క కర్మత్వ భోకృత్వంబులు పూని తనయదార్ధ స్వరూపమునెరుగక అవిద్యతో కూడి అజ్ఞానియై యింద్రియలోలుడై దేహాత్మభావముతో బంధించబడి నేను నాదియను అహంకార మమకారముల జిక్కి యీదేహాది దృశ్య ప్రపంచమే నేనని సర్వము శాశ్వితమని అజ్ఞానముచేతాడును జూచి పాముని భ్రాంతిచెందునట్లు మూర్ఖుడు జననమరణములనే సంసార చక్రమున పరిభ్రమించుచున్నాడు.

ఈశ్వరుని యొక్క నిర్ణయం

అవిద్యోహాదితో కూడి చరించువాడు జీవుడైతే మాయోపాధితాకూడి చరించువాడు యీశ్వరుడు అతడే సమిష్టిగా తెలియబడుచున్నాడు. యీ అవిద్యోపాది మాయోపాధులను తొలగించి చూచినచో అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మమొక్కటియే గోచరించును. యిదియే దీనినే మూలము లేని గుర్తెరిగే శరీరం ఏమీలేదు అన్నారు. మనపెద్దలు.

దీనియొక్క ప్రత్యేగాత్మ స్వరూపుడైన చైతన్య సత్తా చేతనే మాయోపాదితో కూడిన యీశ్వరుడు విశ్వరూపుడై విశ్వకర్తయై విశ్వభోక్తయై యుండి కర్తత్వ భోక్తుత్వము పొందకయున్నాడు. యీశ్వరుడు మాయ మాయ ప్రతిబింబచైతన్యము అధిష్టానము యీమూడుకూడి యీశ్వరుడని పిలువబడుచున్నాడు. యీశ్వరుడు మాయకు వశీభూతుడు గాక మాయను

తన యాధీనమునందుంచుకొని మాయాతీతుడై బ్రహ్మండమును సృజించి జగదుత్పాదాన కారణుండయ్యెను. యితడు విశ్వతైజస ప్రాజ్ఞుడుగా విరాట్టు హిరణ్య గర్భుడు అవ్యాకృతుడుగా పిలువబడుచున్నాడు. ఎట్లనగా సమిష్టి స్థూల లింగ శరీరాభిమానియై యుండుట చేత విరాట్టునియు సమిష్టి సూక్ష్మలింగ శరీరాని మానియై యుండుట చేత హిరణ్య గర్భుడు కారణ శరీరాభిమానియై యుండుట చేత అంతర్యామియనే ప్రాజ్ఞ అవ్యాకృతుడుగా పిలువబడుచున్నాడు. యీ యీశ్వరుని అవతలయున్న అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మమునందు అవ్యాకృత హిరణ్య గర్భుడు విరాట్టును పేర్లు కూడా భ్రాంతి కల్పితమే యీ భ్రాంతికి కారణము త్రిగుణాత్మకమైన మాయ యీ మాయయే మూలప్రకృతి యీమూల ప్రకృతి రెండు విధములైనది. ఒకటి విద్య రెండవది అవిద్య అనిపిలువబడుచున్నది. విద్యయను ప్రకృతి యీశ్వరుని ఉపాధి అయి ఉన్నది. అవిద్య అనే ప్రకృతి జీవునికి ఉపాధియైయున్నది. అందుకే

ఆ విద్యోపాధికో జీవః మాయో పాధికయీశ్వరః అనిశృతి తెలియజేయబడినది. మాయెాపాధులను తొలగించి చూచినచో అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మమొక్కటియే గోచరించును. యిదియే దీనినే మూలము లేని గుర్తెరిగే శరీరం ఏమీలేదు అన్నారు. మనపెద్దలు దీనియొక్క ప్రత్యగాత్మ స్వరూపుడైన చైతన్య సత్తా చేతనే మాయోపాదితో కూడిన యీశ్వరుడు విశ్వరూపుడై విశ్వకర్తయై విశ్వభోక్తయై యుండి కర్తత్వ భోక్తుత్వము పొందకయున్నాడు.

ఈశ్వరుడు మాయ మాయ ప్రతిబింబచైతన్యము అధిష్టానము యీమూడుకూడి యీశ్వరుడని పిలువబడుచున్నాడు. యీశ్వరుడు మాయకు వశీభూతుడు గాక మాయను తన యాధీనమునందుంచుకొని మాయాతీతుడై బ్రహ్మండమును సృజించి జగదుత్పాదాన కారణుండయ్యెను.

యితడు విశ్వతైజస ప్రాజ్ఞుడుగా విరాట్టు హిరణ్య గర్భుడు అవ్యాకృతుడుగా పిలువబడుచున్నాడు. ఎట్లనగా సమిష్టి స్థూల లింగ శరీరాభిమానియై యుండుట చేత విరాట్టునియు సమిష్టి సూక్ష్మలింగ శరీరాన్ని మానియై యుండుట చేత హిరణ్య గర్భుడు కారణ శరీరాభిమానియై యుండుట చేత అంతర్యామియనే ప్రాజ్ఞ అవ్యాకృతుడుగా పిలువబడుచున్నాడు.

యీ యీశ్వరుని అవతలయున్న అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మమునందు అవ్యాకృత హిరణ్య గర్భుడు విరాట్టును పేర్లు కూడా భ్రాంతి కల్పితమే యీ భ్రాంతికి కారణము త్రిగుణాత్మకమైన మాయ యీమాయయే మూలప్రకృతి యీమూల ప్రకృతి రెండు విధములైనది. ఒకటి విద్య రెండవది అవిద్య అనిపిలువబడుచున్నది. విద్యయను ప్రకృతి యీశ్వరుని ఉపాధి అయ ఉన్నది. అవిద్య అనే ప్రకృతి జీవునికి ఉపాధియైయున్నది. అందుకే

ఆ విద్యోపాధికో జీవః మాయో పాధికయీశ్వరః అనిశృతి తెలియజేయబడినది.

బ్రహ్మము యొక్క నిర్ణయం

ఈ చరాచర ప్రపంచమంతయు సద్రూపమై దేనియందు నిండుకొనియున్నదో దేనిని వాక్కుచేత చెప్ప శక్యముగాక, మనస్సునకు తెలియబడక ఉత్పత్తి స్తితి నాశనము నొందక ఆకాశమువలె అంతటానిండినదై స్వయం ప్రకాశమై పంచకోశములను అవ్యక్తయని త్రియములకు సాక్షియై అఖండమై యున్నదో అదియే బ్రహ్మము దీనికే అవ్యక్తయని అదిష్టానమని ప్రత్యేగాత్మయని చైతన్యమని పరమాత్మయని అఖండసచ్చిదానంద స్వరూపమని చతుర్వేదమూల మహావాక్య నిర్ణయమైన బ్రహ్మమే నేను నేనే బ్రహ్మము అను తన స్వరూపము దీని నేరుగక మాయ సంబంధమైన యీశ్వర సృష్టియైన దేహేంద్రియాది ప్రపంచమే తానని అజ్ఞానంధ కారుడై అస్తిరమైన దేహమునందు స్తిరమైన ఆత్మబుద్ధిని పెంపొందించుకొని వాయువు చేత చలించబడుచున్న అలలతో కూడియున్న సముద్రము వలె క్షోభిస్తూ అశాశ్వితమగు భార్యా బిడ్డలు, ధనధాన్యపశుబృత్యాది మొదలగునవాని యందు అభిమానముచే బంధించబడి నిత్యానిత్యవస్తువు వివేకములేని పురుషుని యందున్న అజ్ఞానమే యీ సంసారము.

యీ మాయా సంసారము బ్రహ్మమునందు ఎట్లు తోచినదంటే భ్రాంతి చేత యీ భ్రాంతికి కారణము అవివేకము ఎట్లనగా శక్తి యందు రజితమువలే దారుపునందు పురుషుని రీతిగా శని విశేషణమువలే యీ బ్రహ్మము నందు జీవునికి భ్రాంతితోచినది. జీవోబ్రహ్మేవనాపరః జీవుడు వాస్తవముగా బ్రహ్మమేనని వేదములు ఉపనిషత్తులు భగవద్గీతాది గ్రంధరాజములన్ని తెలిపియున్నవి.

బ్రహ్మమే తానైయున్న జీవునికి నీవు బ్రహ్మమేకాని జీవుడవుకాదు. అని తనయొక్క లేమిస్తితిని సుఖదుఃఖముల స్తితిని,వెలిసి నేను చస్తున్నాను.

అనుజననమరణ మూలభయమును లేకుండా జేయు బ్రహ్మజ్ఞానస్తితిని అంటే తన స్వరూప జ్ఞానమును తనకు యెరుక జేసి, నీవు జీవుడవు కావు నీకున్న యీ దేహేంద్రియాది ప్రపంచమునీవుకావు. నీకు సుఖదుఃఖములు చావుపుట్టుకలులేవు అని తెలియజెప్పి మహాత్ములైన గురువులు పెద్దల సన్నిదిన పరబ్రహ్మస్వరూపునిగా మార్చివేయవలయును.

అపుడు అవిద్య మాయోపాధులుగా జీవేశ్వరులుగా యున్నతాను బ్రహ్మమే నేను నేనే బ్రహ్మము అను నిశ్చయములో తనతో పాటు సర్వఖల్విదంబ్రహ్మ అంతయు బ్రహ్మమేనేను ధృడ సంకల్పముచే తానే బ్రహ్మమై నిలచిపోవును అదియే బ్రహ్మము.

అందువలన **బ్రహ్మసత్యం జగన్మిద్యా జీవోబ్రహ్మైవనావరః** అని వేదాంతడిండిమ చెప్పుచున్నది. ప్రపంచంలో గోచరించుచున్న దానినెవరు గాంచుచున్నారు? అని ప్రశ్నించినచో నేను అని సమాధానిమిచ్చుచున్నావు. యీ నేను నే ఎదుటివారి యందు నీవు గా పలుకుచున్నావు. యీనీవు ఏమిటి? తత్వమసి వాక్యమునందు యిది త్వరగా తెలియుచున్నది.

యిది త్రికాలా బాధితమగు సత్యము మార్పులేనిది దేహము యింద్రియములు మనస్సు బుద్ధి వాని నుండి జనించిన వికారములు సర్వము మారుచున్నవి. యీ ॥త్వం॥ మార్పులేనిదియై యున్నది. యిక "తత్" అనగా శుద్ధచైతన్యము దాని లక్షణములను పరిశీలించి చూడగా అవి అన్నియు ॥త్వం॥ నందు గోచరించుచుండును. యీ ఐక్యమును.

అబేధస్తితిని గ్రహించగానే అసి పదార్థము అనుభవమునకు అందును కనుక యీ స్తితిలో జీవుడు బ్రహ్మముకన్నా అన్యమైన వాడుకాదని తెలియును యిదియె శుద్ధచైతన్య స్థితి యిదియే బ్రహ్మేస్థితి సత్యస్వరూపస్తితి స్వస్వరూపస్తితి యిదియే బ్రహ్మము యీ బ్రహ్మముకన్నా అన్యమైనది మరియొకటున్నదని ఎవరైనా భావించినచో అది వారి యొక్క అజ్ఞానమని నిర్ణయించుకోవాలి.

పరిపూర్ణ పరబ్రహ్మా నిర్ణయం

మట్టి కుండలలో మట్టియే నిండియుండునట్లు అదిష్టాన అవ్యక్త చేతన అఖండ బ్రహ్మము యీ విశ్వమంతయు నిండియున్నది. అది సత్తా చైతన్య రూపమై యున్నందున దేశకాలాదులలో చిక్కక సత్ అని పిలువబడుచున్నది. సద్రూపమైన తన యొక్క ఉనికిని గ్రహించుటకు ప్రత్యేకముగా మరియొకదానిపై ఆధారపడనందున అది ॥చిత్॥ అని కీర్తించబడినది.

అలాగే తనలోని ఆనందము మరియొకవస్తువు ద్వారా పొందబడనిది బ్రహ్మము సచ్చిదానంద స్వరూపమనియు సమస్తము బ్రహ్మ స్వరూపమని చెప్పవలసియున్నది.

యిక్కడ ఒక విషయమును జాగ్రత్తగా పరిశీలించవలెను. పరిపూర్ణమైన అచల బ్రహ్మము నందు యీ సచ్చిదానంద లక్షణములు కూడా ఆరోపితములే ఆత్మా అనాత్మలుగా యున్న చైతన్య బ్రహ్మమునుండి అచల పరిపూర్ణ పరబ్రహ్మమును పొందుటకు యీ అవగాహనా సాధకునికి సహకరించును.

సత్ చిత్ ఆనంద స్వరూపమైన బ్రహ్మమే తానని దృక్ దృశ్య వివేకము చేత విచారించి స్వస్వరూప జ్ఞానము కల్గును. ఇట్టి జ్ఞానము సప్తావరణ సంసిద్ధిలేక అచలపరిపూర్ణ పరబ్రహ్మ నిర్ణయము సంప్రాప్తముకాదు.

జ్ఞాన సప్తావరణమనగా సాధన సంపత్తి మొదటి ఆవరణము సర్వంఖల్విదంబ్రహ్మ సర్వము బ్రహ్మమే అను బుద్ధి రెండవ ఆవరణము బోధో పరతి వైరాగ్యము మూడవ ఆవరణము మహావాక్యవిచారణ తారకనిర్ణయం నాల్గవ ఆవరణము, చతుర్విత యోగాభ్యాసములు ఐదవ ఆవరణము చిట్ స్వరూప ఆత్మీసాక్షాత్ కారము ఆరవ ఆవరణము.

అంధునివలె దృశ్యమై శూన్యమై తూష్ణీ భావముతో ఉండుము. ఏడవ ఆవరణము యివి అన్నియు అవ్యక్తి చేతన బ్రహ్మము యొక్క సచ్చిదానంద స్వరూపముల వాచ్యార్ధ లక్ష్యార్ధములచే చెప్పినదేకాని అచలపరిపూర్ణ పరబ్రహ్మమును గురించి చెప్పినదికాదు.

యివి అని యన్నియు మాయమే వీటిని గురించివేదములు ఉపనిషత్తులు బ్రహ్మసూత్రములు భగవద్గీతాది గ్రంధరాజములు ఎందుకు చెప్పినవి యంటే అక్షరాభ్యాసము చేసే క్రమముగా విద్యనభ్యసింపజేసే వేదములు ఉపనిషత్తులు ఎట్లు చదువుకొందురో అలాగే తనను అచలపరిపూర్ణ పరబ్రహ్మ స్వరూపునిగా జన్మరాహిత్యస్తితిని పొందింపజేయుటకొరకై జీవుడుని యీశ్వరుడిని బ్రహ్మమని తెలుపవలసివచ్చినది యింతకు ముందు అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మమే సత్యమని అదే శాశ్వితమని చెప్పుకున్నాము.

యిట్టి బ్రహ్మము అచలపరిపూర్ణ పరబ్రహ్మము నందు నిలచి విచారించి చూడగా మూలములేనిదై మిద్యయై పోయినది. ఎందుచేతనంటే యిసమస్త ప్రపంచము కారణ బ్రహ్మమైన అవ్యక్తచేతన బ్రహ్మము లేకుండా కలుగలేదు. ఎలాగంటే ఒక వస్తువు తయారైనది అంటే అది కార్యరూపము ధరించుచున్నది. కార్యమంటువుంటే దాని వెనుక కారణముండాలి.

పరమాత్మ అంటే బ్రహ్మము యీతడు కారణము, యీశ్వరుడు .అంటే జగత్సృష్ణకర్త యీతడు నిమిత్తకారణము. పంచభూతములు ఉపాదానకారణము జగత్తు కార్యము యీనాలుగు వ్యవహారములు వెనుక కారణరూపమైన బ్రహ్మమే కారణమైయున్నది. నిమిత్తకారణమై కుమ్మరి ఉపాదానకారణమైన మన్ను కుండలు అనేకములుండవచ్చును.

కాని వాటిలో ఉన్న దంతము మట్టియే అలాగే మనకు గోచరించు యీ సమస్త ప్రపంచమునకు బ్రహ్మమే కారణమైనందున బ్రహ్మము ఈ జగత్తుకు ఉపాదానకారణమై ఉండాలి. నిమిత్తకారణమూ అయి ఉండాలి. బ్రహ్మమే జగత్తుకు నిమిత్త కారణమైనచో మట్టి నుండి జగత్తును వేరు చేయలేని విధంగా జగత్తు నుండి బ్రహ్మమును వేరు చేయలేము కనుక యీ విశ్వమంతయు బ్రహ్మమే నిండియున్నది.

అందుకే విశ్వం నారాయణంపరః అన్నారు. తీపిబెల్లము ఒకటైనట్లుగా ఒకదాన్ని విడచి ఒకటి లేనట్లుగా యీ బ్రహ్మము బ్రహ్మండము రెండూ ఒకటే ఒకటిపోతే రెండవది లేనట్లే అలాగే దేహమును విడచి దేహిగాని దేహినివిడచి దేహము గాని నిల్వదు ఆలాగున అవ్యక్తి చేతన బ్రహ్మము పరిపూర్ణ పరబ్రహ్మమునందు లేకుండా పోవుచున్నది. దీనిని మూలము లేని గుర్రెరిగె శరీరం ఏమిలేదు అన్నారు.

తాను యీ గుర్తెరిగె శరీరమైయున్నాడు. తానుగాక తానైయున్న అచలపరిపూర్ణ పరబ్రహ్మము కారణకార్యములుగాక ఉపాదాననిమిత్త కారణములుగాక ఆత్మనాత్మలు గాక ద్వయదోషములేక యెరుకమరుపులు నేను మేములు ఏమిాలేనిదై సర్వకాల సర్వావస్తల యందు ఏమియుగాక నిరావరణమై అచలమై సంపూర్ణమై పరబయలైములు గ్రుచ్చసందులేన నిండి నిబిడీకృతమైయున్నది.

యిదియే పరిపూర్ణ పరబ్రహ్మము యిట్టి పరిపూర్ణ పరబ్రహ్మమునందు అధిష్టాన అవ్యక్త చేతన అఖండ యెరుక బ్రహ్మము పుట్టలేదనె నిర్ణయమును పరిపూర్ణ గురుకృపచే యెరిగిమేలుకుంటే ఏమిాలేదు. మొదలు లేకుంటే కొమ్మలు లేనట్లు యీగుర్తెరిగే శరీరమనే కల మేలుకుంటే కలలో వచ్చిన శరీరం సగం ఉండి సగం లేక పోతుందా కాబట్టి ప్రారబ్దం, శరీరం జీవుడు జగత్తు యీశ్వరుడు బ్రహ్మము అనేదే లేదు.

బ్రహ్మముతోనే బ్రహ్మాండమంతాపోయే? తానే లేడుగనుక తనతో వచ్చిన ప్రపంచములేదు యీమూలములేని గుర్తెరిగే బ్రహ్మమే మాయ అంతా దీని సత్తాచేతనే ప్రకాశించుచున్నది. యీయెరుక బ్రహ్మమే అణువుకన్నా అణువై మహత్తు కన్నామహత్తై ఎంతకంతగా పరిమితమై ఆవరణముకల్గియున్నది.

ఒక్క పరిపూర్ణ పరబ్రహ్మము తప్ప యెరుకబ్రహ్మముగాని పదార్థమే లేదను నిర్ణయవాస్తవ జ్ఞానమును అచలపరిపూర్ణ సద్గురు కృపచేత యెరుకచేతనే యెరుకను విచారించి యెరిగి గుర్తువిడచినట్లైతే పట్టు విడుపులులేని పరిపూర్ణ పరబ్రహ్మమనే బట్టబయలే స్వత్వః శిద్ధమైయుండును.

కర్మ నిరసన మార్గం

ఈ కర్మమార్గములన్నియు అజ్ఞాన జనితములే. అవి జన్మ రాహిత్యమును చెందించలేవు. ఆచారములు అంతఃకరణ శుద్ధికేగాని పరమార్థ జ్ఞానమునవి అందించలేవు. కర్మలన్నియు అవిద్యా జనితములు. ఉపాసనలన్నియు సమకార్యము కొరకేగాని సమదర్శనముకొరకు గాదు. ఆచార వ్యవహారాది కర్మలు, నిత్య నైవిత్యికాదీ కర్మలు. సర్వోపాసనాలు. కాలమునందే ఆచరించబడుచున్నవి. యీ కాల గతకర్మలు లేదా యీవుపాసనాలు కాలాతీత పరిపూర్ణ పరబ్రహ్మమును.

అందించలేవు. కాలములో ఆచరించబడియుండు కర్మల ద్వారా బ్రహ్మజ్ఞానము కాలము లభ్యమైనచో అట్టి జ్ఞానము కాలములో అందుకునేదియేకాగలదు. కర్మలు కూడా నిష్కల్మషంగా ప్రతిఫలాపేక్షరహితంగా ఉండి కర్మరహిత బుద్ధితో జన్మరహిత విధానం కొరకు యేయే కర్మలు ప్రతిపాదించబడ్డవో వాటిని మాత్రమే ఆచరించు. జన్మరహితమును గావించుకోవలెను.

జన్మ బంధములలో మంచిచేయు కర్మలు పుణ్యకర్మలు జపతపవ్రత పూజా యాత్రతీర్థ మొదలగు వ్యర్థకర్మలు వ్యర్థ ప్రసంగములు శుష్క వాదములు వీటినన్నింటిని పరిత్యజించి పరిపూర్ణ పరబ్రహ్మ పరబయలును మాత్రమే తెలుసుకోవలెను. కనుక మానవుడు అర్ధరహితమైన కర్మ వ్యాసాంగములను అనర్థ కార్య భారంతో మునిగిపోవుచూ అయోమయ జన్మబంధములోంచి కర్మలంపటజీవనానికి లోనవుతున్నాడు. కనుక అట్టి అయోమయ జన్మబంధములలోంచి కర్మలు జీవనానికి సాధకుడు స్వస్త ముగింపు పలకాలని వేదాంత డిండిమ తెలియజేస్తుంది.

శ్లో ॥ వృథాక్రియ వృథాలాపన్ వృథావాదక మనోరాథాన్ -
త్వక్త్వైతం బ్రహ్మవిధేయం యతి వేదాంత డిండిమ.

కనుక సాధకుడు కర్మమార్గానికి స్వస్తి చెప్పి కర్మరహితమైన "నిర్వికల్ప **"పదంగత్య స్వస్థోభవ"** అనగా నిరామయ నిర్వికల్ప పరిపూర్ణ పరంధామునిచేరి స్వస్తతనొందుము అని మహోపనిషత్తులు పలుకుచున్నవి.

నేననగానెవరు - నా యీ దేహేంద్రియములేమిటి ?

దేహేంద్రియములలో నేను అనగా వస్తువేదో ఒకింత విచారించుదుము. దేహము తానా? లేక ప్రాణము తానా? లేక మనస్సు తానా?

లేక బుద్ధితానా ? లేక అజ్ఞానఆనందములు తానా? మొదటగా దేహము తానని అనుకుందామా అంటే అది అనాత్మరూపం. అన్నపానీయములచే జీవిస్తుంది. అన్నపానీయములు లేకపోతే దేహం మరణిస్తుంది. పరిణామం చెందుతూ కొనసాగుతుంది. దేహములో కొన్ని అవయవాలు లోపించినను అది మామూలుగా కొనసాగగలదు.

ఐతే ఈ దేహమే తానై ఉన్నట్టే దేహ వియోగముతోపాటు తానుకూడా నశించవలెనుగదా. దేహము నశించినను తాను దేహములో ఉన్నంతకాలం దేహము ఊతగాచేసుకొని ప్రారబ్ధం అనుభవించుచూ మరల కర్మలు ఆచరించుచు కర్మకు పాత్రుడై దేహ వియోగమనంతరం కర్మ అనుభవించుటకొరకై మరల జన్మమెత్తుచున్నాడని శాస్త్రములు , ఉపనిషత్తులు, పెద్దలు తెలుపుచున్నారు.

దేహములో తానున్నాడు కానీ దేహము తానుకాదని తేలిపోయింది. ఎలాగంటే ఇంటిలో తానుండి ఈ ఇల్లు ఎవరిదంటే నాదే అంటాడు. కానీ ఇల్లు తానుకాదుకదా. ఇల్లు వేరుగానే ఉన్నది. తానూ వేరుగానే ఉన్నది. అలాగే ఈ దేహమందు తానుండి నాదేహము అని అంటున్నాడు. ఈ కుక్క ఎవరిది అంటే కుక్క నాదే అంటాడు. అంటే కుక్క తానుకాదుగదా. అలాగే ఈ దేహము తానుకానని దేహం నశించినను ఉండినను తాను దేహముగానుగాదు. కనుక నశించుటలేదని తాను దేహమునకు వేరే అని తెలియుచున్నది.

దేహము పరిమితమైనది. పరిమితమైన దేహమునందు తానుండి సర్వ కర్మములను సర్వ క్రియలను తెలుసుకొనుచున్నాడు. అలా తెలుసుకొను "నేను" తెలియబడే వస్తువు కానందున నేను దేహినే కానీ దేహమును కాదు దేహచైతన్య స్వరూపుడు కనుక ప్రకాశరహితమైన దేహముకన్నా విలక్షణమైనవాడు అయితే దేహమునకు కష్టములు కల్గితే దేహమునకు దెబ్బతగిలితే తానెందుకు దుఃఖించుచున్నాడు ? అనగా **"దేహోహంమితి సంకల్పో మహాపాపమితి స్ఫూటం"** తానుగాని దేహంను తానని భ్రమించుట చేత తాకు దేహాత్మ భావంతో మిళితమై దేహమునకు సంబంధించి సుఖ దుఃఖములు తనయందు ఆరోపించుకొని సుఖదుఃఖములు అనుభవించుచున్నాడు. కనుక ప్రకాశరహితమైనందున దేహముకన్నా విలక్షణమైనవాడు.

దేహములో జరుగు సమస్త క్రియలను దేహమైన తాను ధరించుచున్నాడు. తాను సాక్షియని పిలవబడినాడు. సాక్షియైన తాను దేహమునందున్నను నేను దేహమును కాదు. నేను దేహిని సాక్షిమాత్రుడను. అని నిత్యజ్ఞానముచే తన స్వరూప నిర్ణయము నెరుంగుచున్నాడు. దేహముతో తదాత్వము చెంది యున్నంతకాలం స్వస్థిని శాంతి లభించదు. ఇచట వదలవలసినది దేహమును కాదు దేహాత్మ భావనను. ఈ విషయమున సాధకులు అతి జాగ్రత్తతో వ్యవహరించవలెను. నీ

ఛాయతో నీకెంత సంబంధమున్నదో నీ దేహముతోగూడా అదే సంబంధమున్నది. కనుక దేహీ దేహములయొక్క నిర్ణయమును సమగ్రంగా విచారించి దేహముతాను కానని దేహమునకు విలక్షణమైయున్న దేహినే చైతన్యమునేనని గుర్తుఎరిగి నేను అనే స్వరూపంనందు నువ్వై ఉండవలెను.

దీనినే అన్నమయకోశమందురు.

ప్రాణము తానుకాదు

ఈ ప్రాణం తానేమో విచారించుదాము. వాయువుయొక్క పరిణామమే ప్రాణము ఈ ప్రాణము జలముయొక్క సూక్ష్మాంశమైయున్నది. ప్రాణము చలనస్వభావంకలది. అది దేహమునందు చరించుచూ ఉండినచో దేహము నిలబడి కొనసాగగలదు. దేహములో చరించనిచో శరీర క్రియలన్నీ ఆగిపోవును. ఈ ప్రాణంకూడా జడం. ఆత్మ చైతన్యంయొక్క సత్తాచేత మాత్రమే చరించగలదు .అట్టి ప్రాణం దేహమునందు ఉండుటచేత జీవికి ఆకలిదప్పికలు కలుగుచున్నవి.

ఆత్మ చైతన్యంగనుక చలించే ప్రాణము తానుకాదు జడమైన ప్రాణమునకు తెలుసుకునే జ్ఞానంలేదు. కానీ స్వస్వరూప చైతన్యఆత్మజ్ఞాన రూపమై సమస్తము తెలుసుకొనుచున్నది. అందుచేత నీ స్వరూపము ఆత్మయేకానీ ప్రాణము కాదు. అట్టి చైతన్యవంతమైన నీవు అజ్ఞాన భ్రమచేత దేహేంద్రియములు నీయందు ఆరోపించుకొని సుఖదుఃఖములు, పాపపుణ్యములు అనుభవించుచున్నావు.

కనుక ఈ ఆత్మచైతన్యము ప్రాణానికి ప్రాణమైయున్నదని కేనోపనిషత్తులు తెలుపుచున్నది. కనుక ఈ విషయానికి సంబంధించిన సంపూర్ణ జ్ఞానము ఎవరికైతే కలుగుతుందో అట్టివారు తాము ప్రాణం కాదని ఈ ప్రాణానికి ఆధారమైన ఆత్మచైతన్యమే తానని గ్రహించుటచేత ప్రాణసంబంధమైన క్షుత్పిపాసలు వారిని బాధించవు. **"దీనినే ప్రాణామయ కోశం అందురు. "**

మనసుతానుకాదు

ఇక మనసు తానేమో విచారించుదుము. ఆకాశభూతముయొక్క శూన్యత్వము వాయుభూతము యొక్క చలనత్వముచేత మనసు

తయారగుచున్నది. అన్నము సూక్ష్మాంశము. మనస్సన్నారు. అన్నరసముచేతనే ఈ మనసు సంకల్పవికల్పములనే వ్యవహారము నలువుచున్నది. పోషింపబడుతున్నది.

ఈ మనసు అతి విచిత్రమైనది. సంకల్పవికల్పతరంగవేగముతో నడయాడే ఈ మనసు ప్రపంచం సృష్టించింది. **మనః ఏవ మనుష్యాణాం కరణం బంధమోక్షః** అన్నారు. సర్వానర్థ సుఖదుఃఖములకు ఆనందమునకు జిక్కి రావచ్చు. నిర్ణయమునకు ఈ మనసే కారణమైనది. ఇది దేహికి జీవునికి మధ్య ఉన్నది. స్థూలరూపం మనసైయున్నది.

సూక్ష్మరూపం ఆత్మయైయ్యునది. స్థూల రూపం మనస్సును లయింపజేస్తే యిక సూక్ష్మరూప ఆత్మచైతన్యంయొక్క వ్యవహారము రద్దయిపోవును. అప్పుడు అధిష్టానచైతన్యఎరుకఉండియూ లేనిదే అగును. కనుక ఈ మనసే ద్వైతమును తయారుచేసింది. ఈ మనసే శోకమును సృష్టించింది. మనసు అంతరించిన దశలో ద్వైత ప్రపంచం అదృశ్యమగుచున్నది. మనసు ఇంద్రియములన్నింటిలో రాజై యున్నది.

ఇది ఇంద్రియములద్వారా వస్తు ప్రపంచము గ్రహించుచున్నది. ఇలా గ్రహించే మనస్సుకు సత్తాన్నిచ్చేదే ఆత్మ ఆత్మచేతనంలేక ఇది సంకల్పించలేదు. మనసుకూడా జడమే మనసు ఉండినపుడు అలా ఉన్నదనియు లేనపుడు అలా లేదనియూ గ్రహించుచున్నది ఆత్మైయున్నది. మనస్సుకు కొన్నియే తెలుసు అన్నీ తెలియవు మనసుకు తెలిసినవి తెలియనివి రెండూ ఆత్మనకు తెలుసు. మనసు పరిమితమైనది.

అవ్యక్తచేతన ఎరుక అపరిమితమైనది. మనసు మస్తిష్కంలో గోచరించదు. ఆ విషయమునుకూడా ఆత్మ తెలుసుకొనుచున్నది. కనుక తాను మనస్సని భావించుచున్నాడు. బద్ధుడై కాంతివిహీనుడవుతున్నాడు. తాను మనసు కాదని యు మనోచేష్టలను సాక్షిగా వీక్షించు చైతన్య బ్రహ్మమే తానని గురుముఖతా విచారించువాడు సదా ముక్తుడై యున్నాడు. కనుక సర్వసత్తా చైతన్యబ్రహ్మమైన నీవు బంధయుతమై కాంతిహీనమై సంకల్పరూపమై పరమైయున్న మనస్సు నీవుకావు. కాలేవు. **"దీనినే మనోమయకోశమందురు."**

బుద్ధి తానుకదు

ఇక బుద్ధి తానేమో విచారించుదుము. సంకల్ప వికల్పములను సృష్టించి సాగించునది మనసైతే అట్టి మనోజనిత సంకల్పాలను నిశ్చయించునది బుద్ధి. ఇదియే విజ్ఞానమయకోశము అని పిలువబడుతున్నది. నేను కర్తను నేను భోక్తను అనెడి అహంవృత్తి ఇచటనుండే మొదలగుచున్నది.

ఇదియే సత్యమును ఈ స్వరూప యదార్థస్థితిని మరుగునపడుచున్నది. అడ్డుతెరయై యున్నది. దీనివలనే జీవునికి బంధం ప్రాప్తించుచున్నది. తాను పిండాండ అవ్యక్తచేతనయెరుక బ్రహ్మము అనెడి జ్ఞానం లోపించుట వలన దేహములో తాదాత్మమునొంది దేహమని భావించు ఇంద్రియములతో తాదాత్యమునొంది ఇంద్రియములన్నీ కలతచెందెను. ప్రాణముతో దాతత్వమునొందిన ప్రాణము భ్రమించును. మనసుతో కలసి మనసును భ్రమించును. సుఖదుఃఖముల మధ్య తిరుగాడుచూ దుఃఖము అనుభవించును. ఈ విధములైన కలతలన్నింటికి "నేను కర్మను" అనేది బుద్ధియే కారణమై తిరుగుచున్నది. సంకల్పయుత నిర్దేశితమైన బుద్ధి ఆత్మ కానేరదు. ఆత్మచేతనమునందు వృత్తిరాహిత్యమేకానీ వృత్తి చలనముండదు. కనుక నేను బుద్ధినికాను. దేహేంద్రియ మనోబుద్ధులకు సత్తాచైతన్య బ్రహ్మమునకే నేను అనే జ్ఞానం ఎవరికి కలుగునో వారికి సర్వానర్థములు తీరిపోయి బ్రహ్మానందపరుడై యుండును. **దీనినే విజ్ఞానమయకోశమందురు.**

తాను అజ్ఞానానంద స్వరూపము కాదు

అజ్ఞాన స్వరూపము నీయొక్క స్వరూపం కాదు. అది ఆనందమయ కోశమునకు సంబంధించినది. ఇదే సుషుప్తి దేహేంద్రియ మనోబుద్ధులు ఈ అవస్తయందు లయించిపోవుటచేత ఏమియూ తెలిసిరాదు. ఇదేయే అజ్ఞానదశ. ఇదియేం సత్యావలోకనము లేని అగ్రహణదశ అంటారు. **దీనిని ఆనందమయకోశము అంటారు.** అంటే ఆనందంతో నిండిన అవస్థఅని భావించరాదు. ఇక్కడ ఏమాత్రం జీవునికి ఆనందం లేదు. జాగ్రత్త స్వప్నము యందు అనుభవించెడు సుఖదుఃఖములను తెలియనిదశ అంటే అర్థము గాని

దశ అందుచేతనే ఆనందమయకోశమని పలికాం. ఈ దశకూడా పరిణామశీలమైనందున అట్టిది తానైన అద్వయ అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మం కానే కారాదు. అజ్ఞానం ఉపాధియుక్తం బ్రహ్మము నిరూపాధికం.

అందుచేత అజ్ఞానము ఆనందం ఆత్మస్వరూపం కానే కాదు. అజ్ఞాన స్వరూపమై సుసుప్తి మిగిలిన రెండు అవస్థలనుండి విడివడినదై పరిమితమగు చున్నది. మరి పరిమితమైన సంతృప్తి (అంటే అజ్ఞానము) అపరిమితానందమైన శాశ్వత ఆనందమైన చేతనబ్రహ్మం ఎలా కాగలదు ? అజ్ఞాన దశలో సుషుప్తిలో వాసనలు అణిగిమణిగి అవ్యక్తముగా ఉండును. ఈ స్వరూప చైతన్య బ్రహ్మమునందు సర్వ వాసనలు రహితమై వాసనాక్షయమై జరిగియుండును. అందుచేత అజ్ఞానందరూపమైన ఆనందకోశం ఆత్మకానే కారాదు. **దీనినే ఆనందమయకోశం అందురు.**

ఇప్పటివరకు పైన తెలిపిన విచారణ ప్రకారం అనాత్మయొక్క స్వరూపం చక్కగా తెలియపరచినది. పరిణామశీలమై క్షీణించి నసించే జగత్ శరీరేంద్రియములు నీవుకాదు. ప్రాణమునుకావు. మార్పు చెందే మనస్సు నీవుకావు పరిమితమైన బుద్ధివీకావు.

ఇవి ఉపాధిసంయుక్తమైన అజ్ఞానానివి ఇవి అన్నియు''ఇదం'' గాతేలియబడుచున్నది. ''ఇదం''ను తెలుసుకొని అహం స్వరూపమే నీవు సమస్తము నిరాకరించిన పిదప నిరోధించుటకు వీలులేని విధంగా ఏవైతే నిలచియున్నదో అదియే నీవు అదియే అవ్యక్తచేతన అధిష్టాన బ్రహ్మము.

ఈవిధముగా పిండాండదేహమునందుండి నా దేహము నాకళ్ళు నాచెవులు, నాచేతులు, అన్నింటిని అన్నప్పటికినీ తాను ఈ దేహేంద్రియములకు విలక్షణముగాయుండి అన్నింటిని గుర్తెరిగే చైతన్యమేదైతే యున్నదో అదియే నీ స్వరూపమని నిరూపించినాము. యీ గుర్తెయెరిగి తెలివియుండుటచేత దేహ భ్రాంతి, భావభ్రాంతి జీవభ్రాంతి ఈషణత్రయాది సర్వభ్రాంతులలో మునిగి జననమరణములకు లోనవుచున్నాడు జీవుడు.

ముందుగా ఈ శరీరేంద్రియాలలో యేదినీ స్వరూపమో యదార్థముగాతెలియజేయు గలందులకు చెప్పవలసివచ్చినది. మీ స్వరూపమును

తెలియజేసి దానినుండి విడిపించుటయే ఈ **అచలపరిపూర్ణబోధ సిద్ధాంతం.** అయితే ఈ నీ స్వరూపము అచలపరిపూర్ణ పరబ్రహ్మ స్వరూపమా లేక జననమరణ భ్రాంతికి లోనైనఅధిష్టాన అవ్యక్తచేతన యెరుక బ్రహ్మమా నీవు తెలుసుకోవాలి. అయితే యీ దేహేంద్రియములు నీవు కావని అవి మాయస్వరూప చైతన్య బ్రహ్మముయొక్క స్తూలభాగములే. యుని: సచల స్వరూపమేనని నిరూపించి నిర్ణయం చేయగలందులకు, ముందుగా **నీవే బ్రహ్మము బ్రహ్మమే నీవు** అని తెలిపి తదుపరి ఆ బ్రహ్మనే నేనన్న నీ స్వరూపము అబద్ధమేనని మాయేనని అచలపరిపూర్ణబోధ సిద్ధాంతం తెలియజేస్తుంది.

కనుకనే దేహాదిదృశ్యప్రపంచమంతా నిండియున్న నీ స్వరూపమును ద్వైత అద్వైత విశిష్టాద్వైత సిద్ధాంత నిర్ణయము తెలియజేయవలసి వచ్చినది. ద్వైత భావమునందు అజ్ఞాన జనిత పురుషుడుగా అంటే జీవుడుగానూ విశిష్టాద్వైత సిద్ధాంత భావమునందు ఈశ్వరుడుగానూ అద్వైత సిద్ధాంత భావనమందు బ్రహ్మమే నేను నేనే బ్రహ్మం గానూ నిర్ణయించడమైనది.

ఈ మూడు పద్ధతులద్వారా ఉన్న స్థితిని తెలియజేసి నీ మాయా స్వరూపంలో నిన్ను నిలువబెట్టి తదుపరి నిన్నే లేకుండాజేయు మార్గం అచల పరిపూర్ణబోధ సిద్ధాంతమునందు నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను అనుకున్న నీ స్వరూపమునకు నిరసింపజేసి అదేమాయ యెరుక బ్రహ్మము అని నిర్ణయించి అదిలేనిదని దానికే మూలము లేకనే వచ్చినది. నీ మూలమును నీకు తెలియజేసి నిన్ను లేకుండా చేయవలసివచ్చినది.

ఎందుచేతనంటే నేనుంటే నాకు నా దేహమున్నదని నేనుంటే నాకు ప్రాణమున్నదని నేనుంటే నాకు ఈ దేహాదిదృశ్య ప్రపంచమున్నదని దానియొక్క భ్రాంతిలోపడి జననమరణమునకు లోనయ్యెదవు. కావున నిన్ను లేకుండా జేయుటకై ముందు నిన్ను నీకు తెలియజేసి దానిలో నిన్ను నిలువబెట్టవలసివచ్చినది.

యిదే బ్రహ్మ జ్ఞానోపదేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఈ బ్రహ్మోపదేశ నిర్ణయము ద్వారానే జీవుడు దేహభావననుండి ప్రాణ భావనకు ప్రాణభావమునుండి మనోభావమును మనోభావమునుండి బుద్ధిభావములోకి బుద్ధిభావములోనుండి నీ స్వస్వరూప ఆత్మ నిర్ణయములోనికి మారును. ఇట్లు

బ్రహ్మోపదేశ నిర్ణయమెరుగని కొందరు గురువులు ఉపదేశ క్రమం తెలియక అచలపూర్ణ గురు సాంప్రదాయకులమని నీ ఆత్మ సాక్షత్కర బ్రహ్మమును నిరూపించ చేతకాక అదిఅంతయు ఎరుకేనని మాయేనని ఉన్నది. పూర్ణములేనిది యెరుకయని ఉపదేశసూత్ర నిర్ణయ విచారణ జరుపక వాటిని మంత్రములుగా భావించి ఆ త్రివిధ వాక్యములనుఉపదేశకాలమునందు మునుగు వేసి చెవిలోచెప్పి వాటినిరోజు అనుష్టాన పద్ధతిలో అంగన్యాస కరన్యాసములుగా జపము చేసుకోమని చెప్పుచున్నారు. ఇంకొందరు ఈ బ్రహ్మోపదేశ నిర్ణయమును గుర్తెరగక బ్రహ్మోపదేశమంటే మంత్రము కాదు.

(బ్రహ్మమును గూర్చిన విచారణ) అంటే అధిష్టాన అవ్యక్తచేతన బ్రహ్మమును నిరూపించలేక పరిపూర్ణ సాంప్రదాయకులమని మంత్రముగాని మంత్రమును పంచాక్షరి అనో లేక అష్టాక్షరి అని లేక షడాక్షరి అని ఏదో ఒక ఇష్టదైవ సంబంధములగు మంత్రములను చెవిలోచెప్పి ఇదే బ్రహ్మోపదేశమని ఆమంత్రసారమును కూడా విచారించక వాటిని జపము చేసుకోండని చెప్పుచున్నారు.

తనస్వరూప నిర్ణయమునకు నిర్ణయించే ద్వైత అద్వైత విశిష్టాది ప్రభోధము అద్వైత బోధ యెరుకబోధని, మాయబోధని మనది అచల పరిపూర్ణ బోధని మభ్యపెట్టి దేనిని తెలుసుకొని విడువాలో ఆ ఎరుక బ్రహ్మమునను స్థాన స్వరూప స్వభావములను నిర్ణయించలేక నిరూపించలేక వారు భ్రష్టులైపోయినదే కాక వారిని చేరినవారిని కూడా భ్రష్టులను చేయుచున్నారు ఇంకా మన అచల పరిపూర్ణ శివరామ దీక్షిత సాంప్రదాయములు కొందరు సాంఖ్యము, తారకము, అమనస్కము, మహావాక్య విచారణ ఇవి యేమియు అక్కరలేదు.వాటివల్ల ప్రయోజనంలేదు.

ఎందుచేతనంటే ఈ సాంఖ్యాతారక యమనస్క మహావాక్య విచారణ వారికి తెలియదుకనుక అవన్నియు ఎరుక మార్గములేయని విషయం దాటవేయుచున్నారు. ఎరుక బ్రహ్మము అంటే అవ్యక్త చేతన బ్రహ్మము యొక్క నిరూపణ జరగనంతవరకు జనన మరణాలకు మూలకరణమై ఈ మాయాశ భశిత ఎరుక బ్రహ్మమును ఎలా రహితమొనర్చుకోగలరు.

ఇంకా కొందరు " **బ్రహ్మా సత్యం జగత్ మిధ్య**" అన్న ఆదిశంకరాచార్యులవారి వాక్యాన్ని సంపూర్ణ అర్ధాన్ని వీరు గ్రహించలేక వారు దేహిదేహములుగా ఆత్మానాత్మలుగా యెరుకమరవులుగా యున్న ఎరుక బ్రహ్మమునే సత్యమని అన్నారని వారి శాస్త్రాలు, వారి మాటలు వట్టి బొంకులు మాయమాటలని వదరుచున్నారు. ఎందుచేతనంటే వీరికి తెలిసినంత జ్ఞానము ఆదిశంకరాచార్యులవారికి తెలియదు గనుక.

ఇంకా భగవద్గీతాది ఉపనిషత్తులు అన్ని వేదాంత గ్రంధములన్నియు పనికిరావని ఈలేని యెరుకే అన్ని రాసిపెట్టుకొన్నదని అవన్నీ ఎరుక గ్రంధాలని వాటిలోఉన్న యదార్ధ జ్ఞానాన్ని వీరు తెలుసుకోలేక తెలుసుకోవడానికి కూడా ప్రయత్నం చేయక చేతకాక వాటిని కళ్ళతోనైనా చూశారోలేదో కానీ వాటిని నిందించుచూ ఈ పరిపూర్ణ పరబ్రహ్మ విద్యా సాంప్రదాయమును భ్రష్టు పరుస్తున్నారు. అందుకే లోకములో అచలపరిపూర్ణ గురువులు. గురువులు అంటే విలువ లేదు.

భాగవత కృష్ణదేశికుల వారుకూడా చూశారా ఖండఖండములుగా అఖండముగా యున్న అఖండ ఎరుక యొక్క స్థానస్వరూపము నిరూపించినవారే గురువులని వారే తల్లితండ్రియని చెప్పినారు. అదే పరిపూర్ణ బోధిశిద్ధాంతమని చెప్పినారు.

కం॥ పిండ బ్రహ్మాండంబులు రెండును - రెంటిలోని రెండహములు
ఖండములు నాలుగు కూడి - అఖండంబగు ఎరుకరూపు గనరా మాతండ్రి
ఇది తెలిపిన ఘనుడే తల్లితండ్రి

అన్నారు. ఇలాగునా పెద్దలెందరో తన స్వరూప ఎరుక నిర్ణయమును తనకు గుర్తెరగజేసి తనకు మూలం తానేనని తన మూలమును తనకు తెలియజేసి తానేలేని ఎరుకయనే నిర్ణయములో మాత్రమే జననమరణములు రహితనిర్ణయమును తెలియజెప్పినారు.

అట్లుగాక ఉన్నది పూర్ణము లేనిది ఎరుకయు లేనిది యెరుకను లేకుండాజేయు సమర్ధత లేక నిరూపించ చేతకాకయేయే సందర్భములో యేయే మాటలు పెద్దలు వాడినారో వాటి నిర్ణయం తెలియక పెద్దలయొక్క వాక్యములను

అడ్డం పెట్టుకొని మొరుగుచున్నారే కానీ వారి ఎరుక యొక్క స్థాన స్వరూప స్వభావ నిర్ణయమెరుగని వారే నేనైన ఎరుక బ్రహ్మమునందు నిలుప నిరూపించి అట్టి ఎరుకను నిరూపించువారే తల్లి తండ్రి గురువు అన్నారు.

తానులేని మాట వాస్తవమేకానీ తానెలా లేడో ఎలా ఉన్నాడో నిరూపించాలి. అలా నిరూపించాలంటే తానెవరో ముందుగా తనకు తెలియాలి. తానెవరో తెలియాలంటే నేననగానెవరో అనేది విచారణకు సంబంధించిన సాంఖ్యాతారక అమనస్కమహావాక్య నిర్ణయము ద్వైత అద్వైత విశిష్టాద్వైత నిర్ణయ విచారణ చేయవలసినదే.

అందు ఏది తెలిస్తే సర్వం తెలియబడుతుందో దేనిని తెలుసుకుంటే ఇంకా తెలుసుకొనుటకు మిగిలియుండదో అదే నీవు. నీ స్వరూపము నీవు వెతుకుచున్నది తెలుసుకోమన్నది నిన్నే ఇంకా దేనిని విడిస్తే సర్వ బంధములు విడువబడతాయో అవికూడా నీవే నిన్ను నువ్వు విడిస్తే సర్వము నీతోటే లయిస్తుండి విడిచిపోతుంది.

కనుక ఈ నేను అనగా ఎవరు ? అనే విచారణను **శోత్రియం బ్రహ్మనిష్ఠుడైనటువంటి** అచల పరిపూర్ణ సద్గురు ద్వారా సాంఖ్యము, తారకము అమనుష్కము మహావాక్య నిర్ణయ విచారణను మరియు కర్మభక్తి ధ్యాన వైరాగ్య నిర్ణయములను మరియు ద్వైత అద్వైత విశిష్టాద్వైత నిర్ణయములను తెలుసుకొని తదుపరి అచల పరిపూర్ణ బోధ విచారణను సంపూర్ణముగా తెలుసుకొనవలెను. ఇది సంపూర్ణంగా తెలిసీతెలియజేయు నిరూపించగల్గినవాడే అచల పరిపూర్ణ సద్గురువు అనబడును.

ఇంకా సచ్చిదానంద వెంకటేశ్వర అవధూత స్వామివారు కూడా ఈ నేను అను ఇలా నిరూపించి మరల నేనుగాకయున్న తానెవరో తెలియజేసినవారు

కం ॥ నేన సర్వము సాక్షియు నేనన్న ప్రజ్ఞాన బ్రహ్మనే బ్రహ్మన్మిన్ నేను
తత్వమనియును నేనన ఆయమాత్మ బ్రహ్మ - నేనే ఓంకారం - లక్ష్యార్థం
నేనే అహంకారం - నేనే గురుశిష్యులు నేనే పీఠంపాఠం - నేనే
కూటములను నేనే కూటస్థుడ నేనే ఓంకారం - లక్ష్యార్థం
నేనే అహంకారం -

ఈ తానుకాని నేనును అన్ని తానే అయివున్నప్పటికిని ఈ నేనును నేనుగా నిరూపించ గలందులకై దేహము నేనుకాదని ప్రాణము నేనుకాదని మనస్సు నేనుకాదని బుద్ధి నేనుకాదని అజ్ఞానానందవనేనుకాదని తెలుపవలసివచ్చినది.

కనుక ఈ నేను మేనులుగా దేహిదేహములుగా ఆత్మనాత్మలుగా ఎరుక మరుపులుగా ఉన్నది. ఈ నేననే అహంకారమే ఇదే సమూలస్వరూపం ఇదే నా లేనిస్వరూపం ఇదే నా అబద్ధ స్వరూపం ఇట్టి మూలములేని గుర్తెరిగి శరీర రూపమైయున్న నిన్ను నీవు రహితపరచుకొన్నట్లయితే అసలైన సత్యమైన పరిపూర్ణమైన అచలమైయున్న నీ యదార్థ రూపమును అచలపరిపూర్ణ సద్గురువు మాత్రమే బయలుపర్చగలరు.

ఎలాగంటే ఈ నిజరూప పరిపూర్ణ అచలమునందు నీ అబద్ధరూపం పైన తెలిపిన విధముగా ఏదైతే నేను అనుకున్నావో అది మిధ్యపోవును. ఈ అధ్యా రూపముగా తోచబడే నేనే మూలములేని గుర్తెరిగి శరీరం యీ సకల జగత్తును సృష్టించుకొని అహంకారపూరితుడై విర్రవీగుచున్నది.

ఎప్పుడైతే ఈ నేననే అహంరహితమైపోతుందో నీ యదార్థ అచలపరిపూర్ణ స్థితిలో నీవుందువు. కనుక నీ యదార్థ రూపము అచలపూర్ణ పరబయలేనని అవధూత వేంకటేశ్వరస్వామి వారు ఘంటాపథంగా చెప్పివేసినారు. (ఇక్కడ సందర్భమును బట్టి మాటలాడిన మాటను గమనించగలరు. . నేను అనినపుడు మూలములేని గుర్తెరిగే శరీరమని తాను అనినపుడు పరిపూర్ణ పరబయలని తెలుసుకోగలను.)

కందార్థం :- తానే అచలమనినను తనే పరిపూర్ణమనిన తానే బయలౌ తానే
దేవుడు యనినన్ తానే పరతత్వమన్న తానే తావనౌను సర్వము
తనకు తానే తానౌను జ్ఞాన అజ్ఞాన ప్రజ్ఞాన సత్యజ్ఞాననంద
ములైనను తానేతానౌను సర్వము తనకుతానేతానౌను.

తా॥ జ్ఞానము అజ్ఞానము ప్రజ్ఞాన బ్రహ్మము సత్యజ్ఞాన మనంతము బ్రహ్మము ధ్యానము జ్ఞానము విధానము ఆనందములుగానీ మొదలగు ఎరుక రూపములుగా యున్ననేనను నీవు నీ మూలము అచలపూర్ణ పరబైలందు లేవు. ఎప్పుడైతే నీ మూలమును నీవు విచారించలేకపోతావో అప్పుడే నీవుగాని (యెరుక గాని) తానైన నీ నిజరూప అచల పరిపూర్ణ పరబయలు అయిపోతావు

ఇంకా వేరొక కందార్థములో నిజ రూపము అచల పరిపూర్ణ పరబయలేనని చెప్పినారు.

కం॥ నీ నిజరూపం అచలం. నీ నిజరూపమే బయలు నిజముగనెపుడున్. నీ
నిజరూపమె పూర్ణము - నీ నిజరూపమె బ్రహ్మ నీవెరుగవాయ్యా నీ
నిజరూపము నీవుగాదయ్యా నువ్వే విశ్వారూపం నీవే బ్రహ్మారూపం నీవే
మాయారూపం వేరుగావయ్యా నీ నిజరూపం నీవు గాదయ్యా.

తా॥ నీ నిజరూపము అచలమని బయలనియు పరిపూర్ణ బ్రహ్మమని తెలుపుచు అట్టి నీ నిజరూపమును నేనైయున్న నీవైయున్న యెరుక యెరుగలేదు ఎందుచేత? యెరుక పంచతన్మాతృకలతో కూడినది. పంచతన్మాత్రరహితమైన పరిపూర్ణమును ఎలా ఎరుగగలదు ? అందుకే యెరుకాలేక సేవింపదగును అన్నారు పెద్దలు.

అందుకే లేని యెరుకను లేకుండా చేస్తే తానైయున్న పరిపూర్ణ పరబయలనే నీ యదార్థ స్వరూపమెప్పటికీ ఉండునని తెలిపినారు.

కందార్థం : తానే పరిపూర్ణుండై లేనిది ఈ యెరుక మరుపు.

లేకను ఎపుడున్ స్వానుభవాతీతుండై తాననకనుయుండవలయు ఏ తలపులూలేక నిలకడయయ్యి చలనముగాక ఫలము ఇట్లెరిగితే పరిపూర్ణమౌదువు. తెలిసి విడచితేచాలు తెలివీలేకుండును తలపులులేక నిలకడయయ్యి ఛలనమూగాక

ఎప్పటికీ సర్వకాలసర్వావస్థలయందు పరిపూర్ణమైయుండు పరబయలే సత్యమని నమ్మియుండవలెను. తాననకను అనగా నేనే బ్రహ్మము అను అహంకార సంకల్పము లేక నిలకడగల్గి యుండవలెను. అలా ఉంటే యెరుకరహితమయ్యి పరిపూర్ణుడౌదవు.

తాననే పరిపూర్ణ నిర్ణయం తెలుసుకోగలందులకు నేననగా నెవరు ? అనే విచారణ చేయవలసి వచ్చినది. ఎలాగంటే దేహిదేహములకు అబేధమే. నేను మేనులు ఒకటే. ఉదా : కాష్టము అగ్ని ఒకటైనట్లు తీపి, బెల్లము ఒకటైనట్లు ఈ దేహిదేహేంద్రియములుగా యున్న యెరుక బ్రహ్మమే.

కానీ ఈ దేహాత్మలుగా యున్న నిన్నునీవు విచారించుకొని విడగొట్టుకొని యే ఉపాయముచేతనైనను ఈ నేననే అహంకారమును నిరసించవలెను. ఈ నేననే అహంకార నిర్ణయం నీకు తెలియాలి. అప్పుడు మాత్రమే ఇంతకుముందు

నీవు విచారించుకున్న.

నేనే బ్రహ్మము బ్రహ్మమే నేను అను మహావాక్య నిర్ణయ అబద్ధరూప, సంకల్పరూపమైన నీ రూపము కోల్పోయి అసలైన అచలపరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ వరబయలుగా మారిపోగలవు. అప్పుడు మాత్రమే నీకం జననమరణములని ఘోరసంసారం తొలగిపోవును. ఇదే పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ అచల పీఠము యొక్క బోధ సిద్ధాంతము. ఇదే నేననగా నెవరు ? తాననగా నెవరు ? అనే శివరామదీక్షిత సంప్రదాయ పరిపూర్ణబోధ సిద్ధాంత నిర్ణయము.

జై! అచల సద్గురు ప్రభు మహరాజ్‌కీ జై!!

జై గురుదేవ్ !!

బంధ ముక్తుల నిర్ణయం

1. శ్లో॥ అనాద్యవిధాన వాసనయాజాతోహమితి సంకల్పో బంధః

తా॥ సచ్చిదానందరహిత పరిపూర్ణ పరబ్రహ్మే తానని తెలియక అనాదియగు అజ్ఞానమయుడగు యెరక మరువులుగా యున్న సంకల్ప రూపకారణ బ్రహ్మమగు మాయాచైతన్యమును తానను సంకల్పమిా బంధము.

2. శ్లో॥ "పితృమాతృ సహోదర ధారాపత్య గృహారామక్షేత్రాది మమతా
సంసారావణ సంకల్పో బంధః

తా॥ నేను అను అహంకారంయుండుటచేత నాదియను మమకారం కల్గినది యీనేనను అహంకారమే సర్వభ్రాంతుల సృష్టించుకొని అశాశ్వతమైన దేహాది దృశ్యబంధమైన నాతండ్రియని నా తల్లియని నా సహోదరులని నా భార్యయని నా గృహముయని సమస్తము నాదేనని సంసార బంధములో బడి సుఖదుఃఖములవలననుభవించుచు జననమరణములనే ఘోరసంసారసాగరములో బడుటకు కారణమైన నేను మేనులుగాయున్న నేనే అహంకారవలె తానని తలంచుట బంధము.

3. శ్లో॥ కర్తృత్వేద్వహంకార సంకల్పో బంధః ॥

తా॥ శుద్ధ నిర్గుణ కర్తృత్వ భ్రాంతి రహిత అచలపరిపూర్ణమే తానని తెలియక నేను నాదియను మమకారముకల్గి కర్తృత్వ సహితుడై ప్రతిఫలాపేక్షను కోరి కారణ కర్త్రుత్వ త్వాదులకు మూలమైన భ్రాంతి రూపక బ్రహ్మమునందుమునిగి నేనే సర్వమును నేనే పోషింపుచున్నాను. అంతయూ నావలనే జరుగుతుంది అను సంకల్పమే బంధము.

4. శ్లో॥ అణిమాద్యష్టైశ్వర్య ఆశాశిద్ధి సంకల్పోబంధః

తా॥ చావు పుట్టుకలు లేని పరిపూర్ణ పరబయలుయే తానని నిర్ణయమెరుగలేక తనకు మరణం కలదని భయపడి దానినుండి తప్పించుకోవలెనని అణిమాది అష్టసిద్ధులు అష్టాంగయోగములు అష్టైశ్వర్యములు పొందవలెనను సంకల్పమే బంధము.

5. శ్లో॥ దేవమనుష్యాది ఉపాసనాకామ సంకల్పమే బంధః

తా॥ నిర్మాణ నిర్యాణములు అంటే జననమరణ రాహిత్యమైన నిర్వాణస్థితిని కల్గింపజేసే పరిపూర్ణ పరబాహ్యమును పొందలేక పరిపూర్ణ పరమదైవమును వదిలిపెట్టి మహిమలుగల మనుష్యులను ఇతర దేవతలను ఆరాధించి వారి ఇష్టములను పొందవలయునను సంకల్పమే బంధము.

6. శ్లో॥ యమాది అష్టాంగయోగాభ్యాసాది సంకల్పో బంధః

తా॥ యే సాధనలు, యే కర్మలు లేనిది పరిపూర్ణ బోధస్థితి. అట్టి స్థితిని వదిలిపెట్టి యమాది అష్టాంగయోగాభ్యాసముల ద్వారా మోక్షము అంటే జన్మరాహిత్యమును పొందవలెనను సంకల్పమే బంధము.

7. శ్లో॥ వర్ణాశ్రమధర్మ కర్మ సంకల్పోబంధః

తా. రూపనామ క్రియారహితమై వర్ణము ఆశ్రమము ధర్మము కర్మములు లేని ఆదిమధ్యాంతరహితమై శాశ్వతజన్మరాహిత్య పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ స్థితియే తానని తెలియలేక కలరూపమైనటువంటి స్వస్వరూప నిర్ణయములో తనకు రూపము నామము గోత్రము వర్ణాశ్రమ కర్మధర్మ ఆచారములు కలధను సంకల్పమే బంధము.

8. శ్లో॥ లజ్జాభయ సంశయాత్మ గుణసంకల్పో బంధః

తా॥ భవరోగ రహితమైన నిర్భయనిర్వాణ పరిపూర్ణ పరమపదమే తాననితెలియక దేహిదేహములనే మోహములోబడి తనకు సిగ్గులజ్జా భయసంశయములు కలదను సంకల్పమే బంధము.

9. శ్లో॥ యజ్ఞావ్రతా దాన తపోధ్యాన జ్ఞాన సంకల్పో బంధః

తా॥ కర్మరహితమే జన్మరహితము అట్టి కర్మరాహిత్యమొనరించే ఏ కర్మాలేని గురువుకు గురువైన పరిపూర్ణ పరమ గురవు తానని తెలియక యజ్ఞ యాగ యోగ దాన వ్రత, తపములు అనే కర్మలంపటములో చిక్కి మోహితుడై కర్మలు తప్పక చేయవలెనను సంకల్పమే బంధము.

10. శ్లో॥ కేవల మోక్షాపేక్ష సంకల్పబంధః

తా॥ పంచవిధ మోక్షరూపమైన మోక్షమునుకూడ త్యజించి శరీర రహిత అశరీర అచలపరిపూర్ణ పరబ్రహ్మమే తానని తెలియక తానూ శరీరము ఒకటేనని ఈరెండూ భ్రాంతియేనను నిర్ణయము తెలియక శరీరమును వదలిన తరువాత మోక్షమును పొందవలయునను సంకల్పమే బంధము.

11. శ్లో॥ సంకల్పమాత్ర సంభవోబంధః నిత్యానిత్య వస్తు విచారాది నిత్యం సంసారసుఖదుఃఖ విషయ సమస్తక్షేత్రామమతాది సమస్త బంధ సంకల్పక్షయో మోక్షః

తా॥ సంకల్పరహితమైన నిస్సంకల్ప కేవల అమల నిర్గుణ పరిపూర్ణ పరమాత్మయే తానని తెలియక దేహాది దృశ్య ప్రపంచంలోబడి సర్వము తానే అను సంకల్పమే బంధము. ఇంకా సమస్త క్షేత్రాది మమతాది సంకల్పములే బంధము.

"కనుక బ్రహ్మసత్యం జగత్మిధ్యా" అనే నిత్యానిత్య వస్తు వివేకజ్ఞానము కల్గి జనన మరణ ఘోరసంసార దుఃఖరహితం గావించుకొని రాకడపోకడ కలిగిన అవ్యక్త మాయాచైతన్య యెరుకయందు భ్రాంతిని వదలి సర్వసంకల్పములు మాని నశింపజేసుకొని అంతయు పరిపూర్ణ పరబ్రహ్మమే అన్యమేమిలేదు అను భావములో ఎప్పుడూ ఉండవలయును. ఇదే సర్వబంధ రాహిత్యము.

ద్వాదశ సూత్ర బయలు నిర్ణయం

కం॥ప॥ బయలెపుడు పుట్టిగిట్టదు
బయలెపుడ ముట్టుకోదు బ్రహ్మాండములన్
బయలెపుడు నన్నేరుంగదు. బయలెపుడు
చేయబోదు పనులెవ్వైనన్

కం॥ప॥ బయలనిన నిత్య వస్తువు
బయలనిన నొకరీతినుండు బ్రహ్మాండములో
బయలనినను కండ్లబడనిది
బయలనిన బ్రహ్మాండమను వల పరగెడిదిసుమా

కం॥ప॥ బయలనిన నేను లేనిది
బయలనిన నుపాదిగానబడని ఎపుడున్
బయలనిన పలుకులేనిది
బయలిట్టిది యనుచు తెలియబడదెవ్వరికిన్

1) బయలెపుడు పుట్టిగిట్టదు : "జాతస్య మరణం ధృవః"

పుట్టిన ప్రతి వస్తువుకు మరణము మార్పు సహజమైయున్నది. అయితే బయలు స్వతసిద్ధమై సర్వకాల సర్వావస్థలయందు ఏకరీతిగా పుట్టుచావులు లేక అంతనిండినిబిడీకృతమైయున్నది. అట్టి పరిపూర్ణ పరమపదమే దైవము అయి ఉన్నది. పిపీలికాది బ్రహ్మపర్యంతము మొత్తాము పుట్టుచు గిట్టుచూ నుండేదే. రామకృష్ణ యీశ్వరు బ్రహ్మాది దేవతలందరికీ శరీరమున్నది యిట్టి శరీరావరణలో నున్నవారందరు రాకడ పోకడ గలిగినవారే.

ఆవరణరహితమై నిరావరణమైన పరబయలు పుట్టనూలేదు గనుక దానికి చావులేదు. నామరూపగుణ క్రియారహితము సర్వప్రపంచం పుట్టడానికి కారణమైన స్వయంభువి అనగా అవ్యక్తచేతన మాయాశబళిత బ్రహ్మము "సర్వగుణ" సంకల్పముచేత "సోకామమత బహుశ్యాం. ప్రజాయేయ" అని అన్నియుతానే అయినది యిదే సూర్యప్రపంచముగా సర్వదేవతలుగా మార్పుచెందినది.

తదుపరి మార్పుచెందుచున్నది కాన పరిపూర్ణ పరబయలు ఏమిగాక ఏమిలేక యున్నదిగాన యిది పుట్టిగిట్టెది కాదు.

కం॥ పుట్టుట గిట్టుటలేకను పుట్టేగిట్టేటి యెరుకపోయెరుగకన్ అన్నారు.

2. **వాక్యము బయలెపుడముట్టుకోదు బ్రహ్మాండములన్ :** అనగా అవ్యక్త అధిష్టాన చేతన బ్రహ్మము మహత్ మహదహంకార పంచనాత్మక పంచభూతములుగా తానే అయి అష్ట ప్రక్రియలతో కూడి సర్వమును తనయందుంచుకొని తాను సర్వమునందుండి యీ బ్రహ్మాండమును నడిపించుతూవుంది. యీ అఖండచేతన యెరుక ఎలాగనగా

కం॥ అన్నియుతానై తనకవి పన్నుగ వేరనుచు నోటబల్కుచు మరితానన్నిటి యెరిగే యెరుక యెరుకై యున్నానని తనలోతనూ ఊహింపుచుండూ. తనలోతాను మోహింపూచుండు ఎన్నో విచిత్రాలు లేరుకాచేష్టలురింటే ఉన్నదిలేదు లేకున్నా దేనిజమాని ఊహింపుచుండూ తనలోతాను మోహింపుచుండూ.

2. కానీ పరిపూర్ణ పరబయలు ఎపుడు యీ బ్రహ్మాండమును ఉన్నది అనిగాని లేదనిగాని యెరుక యొక్క రాకడపోకడ లక్షణములకు వాటి క్షణమైయున్నది.

కందా ॥ సామర్థవేమిచూపదు కామక్రోధములు కలయదనిశయేం బాములెరుంగదు యతరులు ఏమనను మారుబల్కదీబట్టా బయలూ దీని మ్రొక్కేరితరాజేజేలు నామరూపా క్రియానటనాలన్నియు మీరు యేమాని యనకరాక ఏకాయైయున్నదీ యీ బయలూ దీనికి మ్రొక్కేరితరా జేజేలు.

3. బయలెపుడు నన్నేరుంగదు :- అనగా పిండాండమునందు జీవుడు బ్రహ్మాండమునందు యీశ్వరుడు నేనని యీ జీవేశ్వరులుగా దేహీదేహములు ఆత్మ అనాత్మలుగా క్షర అక్షరములుగా ప్రపంచ పరమాత్మలుగా వున్నది. నేనేని సమస్తము నాయందే యున్నవి. సమస్తానికి నేను ప్రభువునని యీ యెరుక. తన్ను తానెరిగి తానే గొప్పని తనకంటే గొప్పవారులేరని తనమూలమును తానే విచారించుకొనిన పిదప తనకు మూలములేక వచ్చినానని తెలసి అహంకార మమకారముతో ఉన్న యీయెరుక భస్మాసురునివత్తుగా యండమావులవలె లేవనే తలంచుచూనే నేను అని అహంకరించుచున్నది.

కాని పరిపూర్ణ పరబయలు సంకల్పవికల్పాలతో నేనే అయిఉన్న నన్ను గుర్తెరుంగుక తనకుతానుగా శాశ్వతముగా ఎప్పటివలె నన్నెరుంగకయున్నది. నేను సుఖ దుఃఖాలకు జనన మరణాలకు కారణం కనుక నేనున్నసంగతిగాని నేను లేని సంగతిగాని రెంటిని గుర్తెరుంగయండునదే పరిపూర్ణ పరబయలు.

4. బయలెపుడు చేయబోదు పనులెవ్వైనన్ :- ఎలాగనగా పిండాండ అధిష్టానమైన జీవుడు (మణ్యు) జ్ఞానేంద్రియములచే విషయములను గ్రహించి వాటిని తన అంతఃకరణమునందుంచి బుద్ధినిశ్చయజ్ఞానముచేత గాని చిత్తఅహంకార అభిమానముచే యుక్త యుక్తములెరుగక ధర్మాధర్మములు తెలియక కర్మేంద్రియములద్వారా కర్మలంపటములో చిక్కి విషయసంపూర్తి చేయజాలక ఎనుబదినాలుగు లక్షల జీవోపాదులయందు పుట్టివచ్చుచుండెను.

అలాగే బ్రహ్మాండ అధిష్టానమగు యీశ్వరుడు గుణసహితుడై విష్ణు మహేశ్వర రూపమున్న జీవుల యొక్క కర్మఫలానుసారం ఫలితములనిచ్చును. రాత్రింబగళ్ళు యీ బ్రహ్మాండమునందుండి కర్మకు బద్ధుడై పనిచేయుచున్నాడు.

పరిపూర్ణ పరబయలు పైనతెలిపిన జీవేశ్వరుల మాదిరిగ కర్మచేయక చేయుదానికి కారణమును గూడా కాకయున్నది. అందుకే పరిపూర్ణ పరబయలు ఏపనులు చేయబోదు. అని నిర్ణయించడమైనది.

5. బయలనిన నిత్యవస్తువు :- యీ అధిష్టాన అవ్యక్త చేతనయొరుక ఒకపుడు అవ్యక్తముగా ఒకపుడు వ్యక్తముగా ఒకపుడు నిర్గుణముగా ఒకపుడు సుగుణముగా కాలత్రయమును నిర్ణయంములేక రాత్రింబవళ్ళు నిత్యనిలకడ (ఏనుగుతొండమువలె) మార్పుచెందుచున్నది. కాని పరిపూర్ణ పరబయలు ఉపాధిలేక శుద్ధనిర్గుణమై అచలమై అనిత్య మాయెరుకతో సంబంధములేక అంతటా నిండి పరిపూర్ణమై ఎల్లపుడు ఒకేరీతిగా సత్యమై నిత్యమైయున్నది కాన బయలనిన నిత్యవస్తువు అన్నారు.

6. బయలననొక రీతినుండు బ్రహ్మాండములో :- పిండ బ్రహ్మాండమునందంతటా నన్ను అధిష్టానసత్తారూప చైతన యెరుగక విశ్వతైజస ప్రాజ్ఞ ప్రత్యగాత్మలుగా విరాట్టు హిరణ్య గర్భుడు అవ్యాకృత సర్వసాక్షిగా అకార ఉకారమకార అర్థమాత్రవయైఓంకారములుగా జాగ్రత్త స్వప్న సుషుప్తి తుర్యావస్తులుగా నాలుగు శరీరముగా పంచకోశములుగా పరిణయముచెంది

అనేక రీతులుగా సకలవ్యవహారములు సల్పుచు అనేక రీతులుగా వ్యవహారము సల్పుచున్నది. ఎట్లనగా ఆటాడి ఆడకుంటును

పైన తెల్పినవిధముగా యెరుక అనేకరకములుగా ఉన్నప్పటికిని పరిపూర్ణ పరబయలు ఏ రీతిలేక మార్పుచెందక ఒక్కరీతిగానే యున్నది.

7. బయలనిన కండ్లబడనిది : సంకల్పరూప అవ్యక్త చేతన యెరుక పంచతన్మాత్రృక సహితమైనది. యిట్టిది పంచతన్మాత్రృక రహితమైన పరిపూర్ణ పరబయలును ఎలా చూడగలను కనుక పరిపూర్ణ పరబయలు కండ్ల కగుపడునదిగాదె అని నిర్ణయము.

8. బయలనిన బ్రహ్మాండమవలబరగెడిది :- అనగా ఆవరణముతో కూడి అవకాశంశ రూపమగు ఆకాశము బయలైయున్నది. యీ బయలు బయలుకాదు. యిది బ్రహ్మాండావరణమువరకే పరిమితికల్గియున్నది. యిది అనేక విషయములకు కారణమగుతుంది. కాని పరిపూర్ణ పరబయలు బ్రహ్మాండమున్న మాయిన ఆవల యీవల అనే తేడాలేక ముల్లుగుచ్చ సందులేక అంతటా నిండి నిబిడీకృతమైయున్నది. యిట్టి పరిపూర్ణ పరబయలునే అచలగురువు సూచన ద్వారా తెలుసుకోవాలి. కనుక బ్రహ్మాండమువరకే ఆవరణగల్గియున్నది యీ సూత్రాత్మయనే అవకాశాంశ ఆకాశరూపబయలు.

కాని పరిపూర్ణ పరబయలులోపల బయట అనే తేడాలేని బ్రహ్మాండమంతా పోయిన ఉన్న ఉండునది గాన. బ్రహ్మములే బరగెడెదిసుమా అన్నారు.

9. బయలనిన నేను లేనిది :- నేనుండుటచేత నాకు దేహమున్నది. నేనుండుటచేత యింద్రియములు నేనుండుటచే నాకు భార్యబిడ్డలు బంధువులు ధనము అన్నియు ఉన్నది. నేనుండుటచేతనే యీ సమస్త దుఃఖభాజమైన జగత్తున్నది. నేనే జగత్మజశాత్తే నేనే నేను. బ్రహ్మము నేయీశ్వరు నేనే విష్ణువు నేనే ప్రస్తుత దేవతలు యీ లాగున సర్వ నేనుండి నాయందు సర్వమునారోపించుకొని జననమరణములనే ఘోరసంసార నరకములో బడుటకారణంగా మేతిని కాననే ను లేకుంటే యివన్నియు లేవుగదా నేను దాన్ని నేనే లేనిది ఏదెటో వుందో అని నేనుగావాలి. అదే పరిపూర్ణబయలు, ఆ పరిపూర్ణబయలే నేనులేనిది.

10. బయలనిన ఉపాధిగానబడినది :- యీ యెరుకే సర్వోపాలు పొందుచున్నది పిండాండమును ఉపాధిగా చేసుకొని జూపుచుకొనీ (మాయోపాధి)యీశ్వ రూపాధి యీశ్వరుపాధితో సృష్టి స్థితి లయ విస్తీరాణకర్ధములు అనే కర్మలు చేస్తున్నాడు. జీవుడు ఉపాధిలో స్వేంద్రియములలో మారి ఏపరిస్థితులలోను ఉపాధి పొందలేదని నిర్ణయము.

11. బయలనిన పలుకులేనిది :- పరా పశ్యంతి మధ్యను వైఖరీ అనునాలుగు విధములుగాయున్నది యీ యెరుక. పరిపూర్ణ పరబయలపేపలు మాలేనిది.

కం॥ పలుకనరులు కగరాకను

12. బయలిట్టిదియనుచు దెలియబడ దెవ్వరికైనన్ :- యతోనాచనివర్తంచే అప్రాహ్య మనసా సః॥ అవ్యానుగోచరమైన పరిపూర్ణ పరబయలును గుర్తెరగటం ఎవరివల్లాకాదు. ఎందువలనంటే పంచతన్మాత్ర సహితుడై చేతన బ్రహ్మాండ పంచతన్మోత్రరహిత పరిపూర్ణమునెరుగ నేడు పంచబొలుక నింబదమైనచాలు. పంచభూతాతీతమగన వస్తువును మాత్రమే చూసి యిట్టదని అట్టిదని తెలుసుకోగలను అందుకే యెరుక మానవులచే పరిపూర్ణ బట్టబయలు అయినట్టిది దెలయబడదని నిర్ణయము.

భ్రాంతి మూలమిదం జగత్ భ్రాంతి రహితమిదం మోక్షం

(వ్యాసం)

శ్లో॥ భ్రమేణా హం॥భ్రమేణత్వం। భ్రమేణోపాసకజనః
భ్రమేణేశ్వర భావత్వం భ్రమ మూలం మిదజగత్

తా॥ భ్రమయే నేను, భ్రమయే జీవుడు, ఉపాసన కూడ భ్రమయే, యీశ్వరుడును భ్రమయే, కాన సర్వమును భ్రాంతి స్వరూపమే, యిదియే మాయ యిదియే లేనిది, యీలేనిదే ఉన్నట్లుగా తోచబడుటయే భ్రాంతి.,

అయితే యీలేని వస్తువును చూచి భ్రాంతి చెందడానికి కారణము మేమిటి? యీ భ్రాంతి జ్ఞాతకు కల్గినదా లేక మనస్సుకు కల్గినదా అంటే మనస్సుకే కల్గినది కాని యీ భ్రాంతికి మనస్సే కారణమనాలి మనస్సు తనంత తాను సంకల్పించ లేనప్పటికిని అది జడపదార్ధమే అయినప్పటికి ఆత్మయొక్క సత్తాను తనయం దారోపించుకొని చలించుచున్నది అయితే చలించడానికి కారణం ఆత్మ

యందామా అంటే అది సాక్షి రూపముగా యుండి సర్వేంద్రియములకు సత్తానిచ్చుచున్నది దేహధిష్టాన మైన ఆత్మ చైతన్యము (యెరుక) నకు యీదేహేంద్రియములన్నియు పనిముట్లగా యున్నవి యింద్రియములన్నిటిలో మనస్సు రాజైయున్నది. యీదేహేంద్రియములకు సత్తారూపమైన కారణరూపమైన ఆత్మయెక్క చైతన్యమును, (యెరుకను) రహిత పరచినట్లైతే యీ సర్వసంకల్ప ములన్నియు రహితమై పోతాయి। అని అంటారు కాని యీ అధిష్టాన చైతన్య సత్తా రూపమైన ఆత్మ స్వతః సిద్ధమై రహిత మొనర్చటానికి తీసివేయటానికి వీలులేక యున్నది.

దేహములో చైతన్యమున్నప్పటికిని దాని సత్తా చేత యీ దేహేంద్రియములు వ్యవహారములు సలుపుచున్నప్పటికి దానియందు కలిగే సుఖ దుఃఖములు లాభ నష్టములు యీ దేహేంద్రియములే అనుభవించుచున్నవి ఆత్మచైతన్యమునకు యీ సుఖదుఃఖములు కలుగుట లేదు। ముందుగా సాక్షిరూపుముగా చైతన్య రూపముగా యున్న ఆత్మను రహితపరచాలి.

అనుకోవడం కంటే ఆత్మసత్తా చేత చలించే యింద్రియములను నిగ్రహించితే ఆత్మ చైతన్యయుండియు కూడ లేని దగును ఉ:- సూర్యుని సత్తా చేత యీజగత్తంతయు ప్రకాశించున్నాడు. సూర్యుడు. తాను ప్రకాశించుచు సర్వమును ప్రకాశింపజేయుచున్నడు. అట్టి సూర్య ప్రకాశమును (వెలుతురును) లోకములో యున్న సర్వజీవులు ఉపయోగించుకొనుచున్నవి.

అట్టి సూర్య ప్రకాశము లేకపోతే జీవులు, ప్రకాశింప లేవు అయితే సర్వజీవుల యొక్క సుఖదుఃఖములకు లాభనష్టములకు సూర్యున్ని భాగస్వామిని చేద్దామా అంటే, అదితప్పు సూర్యుడు నీకు వెలుగునిస్తూ నిన్ను ప్రకాశింపజేయడం తప్పా ? యింకో ఉదాహరణ :- కారు నడవడానికి పెట్రోలు అవసరం పెట్రోలు లేకపోతే కారునడవదు అయితే డ్రైవరు కారునడుపుతూ ఒక చెట్టుకు గుద్ది నాడు కారుడ్రైవరు యొక్క అజాగ్రత్త చేత ప్రమాదము కల్గినది.

ఆ ప్రమాదములో తాను తనకారుకూడ నష్టపడిపోయినది, అపుడు కారు నడవడానికి ఉపయోగపడే పెట్రోలు తప్పా। కారునడిపే డ్రైవరుది తప్పా। తలకాయ పగిలి కాళ్ళు చేతులు విరిగిపోయి దుఃఖతుడైనది కారు డ్రైవరేకదా అట్లు గాక సత్తా నిచ్చి కారు నడవడానికి ఉపయోగపడే పెట్రోలును నిందించితే సరిపోతుందా - (అడ ఎరుగక మద్దెల ఓడన్నట్లున్నది)

కనుక పిండాండ అధిష్టాన చైతన్యమును లేనిదని మాయ యని అబద్ధమని జన్మ కర్మలకు కారణమని యెరుకయని మూలము లేనిదియని నిందించితే సరిపోతుందా ? కారణ కార్యములుగా యున్నది, ఆత్మేయన్న। ముందు కార్యమును రద్దుపరచితే కారణం వుండికూడ ఏమి చేయలేదు। ఎలాగంటే పాము వేరే విషము వేరే లేదు ।

కార్యరూపమైన పామును చంపితే కారణరూపమైన కషఉండి కూడా ఏమి చేయలేదు కార్యము స్థూలమైయున్నది కారణము సూక్ష్మమైయున్నది కార్యకారణములు, రెండు ఒకదానికొకటి కలసి వున్నవి బెల్లము తీపి ఒకటైనట్లుగా తీపిని తీస్తే వేయవలయు ననుట వెర్రితనమే తీపి నీకు దొరకదు కాన కార్యరూపమైన బెల్లమును తీసివేస్తె దాని నంటు కొన్ని సూక్ష్మ రూపముగా యున్న తీపి రహితమై పోతుంది.

కాబట్టి అవ్యక్త పిండాండ అధిష్టాన చైతన్యము నుండి దాని యొక్క సత్తాను గొని దేహేంద్రియ మనోబుద్దులు దాని నుండి విడివడి తమ స్వంత నిర్ణయముల చేత కర్మలను చేయుచు వాటి యందువల్లె సుఖ దుఃఖము తామే అనుభవించు చున్నవి యిక్కడ పిండాండ అధిష్టాన ఆత్మ చైతన్యమును కారణమనరాదు కాన యీ మనస్సె లేనిది యిదే మాయ యిదే లేనిపోని వన్ని కల్పించు కొనుచున్నది యీమనస్సె దొంగ, యీ మనస్సె అబద్ధము.

యీ। మనస్సంకల్పములే మూలములేక నేవచ్చి మూలము కానటువంటి సర్వ సంకల్పములు తన యందారోపించుకొని సుఖదుఃఖములనుభవించుచు దేహపతన కాలమునందు, తన వాసనల నంటి పెట్టుకొని వెళ్ళుచు మరలా జన్మకు కారణమగుచున్నది.

"సోకాయుత, బహూస్వాం, ప్రజాయేయ" అవ్యక్తము గాయం బడి జగత్తుకు అధిష్టానమై కారణరూపుడైన జగదీశ్వరుడు తాను ఒకటిగా యుండుటకు యిష్టము లేక అంతాతానే అయినాడు అంతా తానే అయినాడు కాబట్టి అంతటికి తానే కర్త అలాగే దేహాధిష్టానమైన, జీవేశ్వరుడు (ఆత్మ) యీదేహేంద్రియములకు అవిచేయు కర్మలకు తానే కారణము కర్త అయినప్పటికిని కార్యరూపమైన మనస్సును మనము లేకుండ రహితమొనర్చుకొనినట్లైతే కారణ రూపమైన ఆత్మ చైతన్యము నిర్వీర్యమై పోవును మనస్సువేరే ఆత్మ వేరే లేదు ఆత్మే మనోరూపుడై

సర్వమును సంకల్పించుచున్నాడు. అట్టి సంకల్ప రూపమైన మనస్సును నిస్సంకల్పిస్థితియందు నిర్వీర్యమై పోవును. కాన అన్ని భ్రాంతులకు కారణం మనస్సె యిట్టి మనస్సును శుద్ధ మొనర్చుకొని నిస్సంకల్ప జాగ్రత్త యందు ప్రవేశపెట్ట వలయును అపుడు కారణకార్యరూపములుగా యున్న కారణము ఆత్మ చైతన్యము లేనిదే యగును.

। ఉ :- ఎలాగంటే వృక్షమునకు బీజము కారణమే అయితే కారణరూపమైన బీజము వృక్ష రూపముగా కార్యరూపము దాల్చవలెనంటే పృధ్వి కావలెను కదా అట్టి ఫృధ్వి యందు మాత్రమే బీజము మొలకెత్తుటకు అవకాశము లేదు అపుడు బీజమున్న లేని దేయగును అలాగే కారణరూపమైన ఆత్మ కార్యరూపమైన మనో దేహేంద్రియాదులు లేకపోతే కారణ **రూవధికమైన ఆత్మ ఖండ యెరుక నిర్వీర్యమై రహితమై పోవును.**

అంతేకాని వ్యవహార నిర్ణయము చేయు దేహేంద్రియ మనస్సును రహిత పరచుకొన లేక కారణ రూపముగా సూక్ష్మరూపముగా సత్తా రూపముగా యున్న ఆత్మను రహితపరచుకోవాలను కోవడం ఎంత వెర్రి తనమో యీవిధముగా కార్యకారణరూపములు.

తన రూపమేనని తాను పరబ్రహ్మ స్వరూపమేనని బ్రహ్మతానై తానే లేని వాడై పోతాడు యిక్కడ తాను యనగా దేహేంద్రియములతో కూడిన సర్వ వ్యవహారములు చేయు సత్తా సంకల్ప రూపమైన ఏ వస్తువైతే యున్నదో ఆ వస్తువే తానే అయియున్నాడు అపుడు తానే లేకపోతే సర్వము లేదుకదా తనకు సుఖ దుఃఖములు లేవుకదా లాభనష్టములు లేవు కదా అభిమాన అహంకారములు లేవు కదా తానే లేడు కనుక తనకు జనన మరణములు లేవు కదా కాబట్టి తన్ను తాను రహిత మొనర్చుకోనుటయే మానవజన్మకు వచ్చి నందులకు ఫలము అపుడే సర్వభ్రాంతి రహితుడవై జనన మరణములు లేని పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలై పోతాడు ।

కనుక యీ భ్రాంతికి మూలం యీ జనన మరణములకు మూలం తానే అయినాడు యీ జగత్తు యింద్రజాలము వంటిది గారడి వాని వస్తువులు గారడి వానికెట్లు, నిజము కావో కార్య కారణరూపములుగా యుండుబడిన

మాయ యెరుకను అచల పరిపూర్ణ సద్గురు మూర్తి ద్వారా తెలుసుకున్న గురు పుత్రునికి యీదోచే జగత్తంతయు అట్లు నిజము కాదు అసలు భ్రాంతి యనగానేమి ? ఉన్న వస్తువును యదార్ధముగా గ్రహించ లేక వేరొక విధముగా భావించుటయే ఎలాగంటే ఎండమావులను జూచి నీరని భ్రాంతిచేత మృగములు దప్పిక తీర్చుకొనుటకై వెళ్ళి నిరాశ చెందునట్లు అట్లే అజాగ్రత్త గలిగిన మానవుడు గురుమూర్తి చేత మేల్కొనని వాడు యీ తోచే జగత్తును నిజమనుకొంటాడు

(యిక్కడ జగత్తనగా కార్యకారణరూపముల రెంటిని అని గ్రహించారా) జాగ్రత్త గల్గి అచల గురుమూర్తిచే మేల్కొనిన వానికి కలలో దోచిన ప్రపంచము ఎలాగో అలాగే నని జాగ్రత్తలో జాగ్రత్త గలిగి జాగ్రతా తీతమై యుంటాడు। సద్గురుముఖతా విచారించని వానికి యీ మూలములేని గుర్తెరిగే శరీరమే నిజమని భ్రాంతిలోపడి జనన మరణములకు లోనవుతాడు.

అయితే యీ భ్రాంతి కలుగడానికి కారణం జన్మకు రావడమే యీ జన్మకు కారణం కర్మ యీ కర్మజన్మలకు కారణం సంకల్పమే అట్టి సంకల్పము చేతనే భ్రాంతికి లోనై లేని దానిని ఉన్న దానిగా ఉన్న దానిని లేని దానిగా ఎరుగుచు మాయలో పడిపోయినాడు తన యొక్క సంకల్ప తిక్క భ్రమ చేతనే చీకటిలో పడి యున్న తాడును చూచి పాము అని భయపడినాడు సంకల్ప తిక్క భ్రాంతి చేతనే చీకటిలో యున్న కోయ్య దయ్యముగా గోచరించినది..

సంకల్పతిక్క భ్రమచేతనే, కుందేటి చెవులను చూచి కొమ్ములని తోచినది సంకల్ప తిక్క భ్రమచేతనే ఎండమావులు నీళ్ళుగా తోచినవి ఆలాగే సంకల్ప తక్క భ్రాంతిచేత యీ లేని, మూలము లేని గుర్తెరిగే శరీరము అనే జగత్తు ఉన్నట్లుగా తోచినది కనుక సంకల్ప సచల భ్రాంతి యున్నంత వరకు అజ్ఞాన అజాగ్రత్త యనే చీకటి పోనేరదు। కాన సంకల్పము రహితము కానంత వరకు జన్మ రహితముకాదు.

యిట్లు సంకల్పమును రహిత పరచుకొనలేక యీ సంకల్పములకు కారణమైన మనస్సు నొదలి పెట్టి పరోక్షముగా యున్న వస్తువును వెదకడం వాడి యొక్క వెర్రితనమే.

ఎపుడైతే సంకల్ప సచల మాయా రహితుడై పోతాడో అపుడే అతని యొక్క జనన మరణములనే బంధము వీడిపోతుంది అపుడు మనో సంకల్పమునకు ఆధారముగాయుండ బడిన దేహధిస్టాన అవ్యక్త చేతన బ్రహ్మము (ఖండ పెరుక) ఉండి కూడా లేనిదే అవుతుంది కోరలు పీకిన పామువలె నిర్వీర్యమైపోతుంది అపుడు అది యుండినను పోయినను నీకు భయములేదు.

కాన సర్వము సంకల్ప సచల భ్రాంతి అట్టి భ్రాంతియే మాయ అట్టి మాయయే యెరుక అట్టి యెరుకయే మూలములేని గుర్తెరిగే శరీరము అట్టి మూలము లేని గుర్తెరిగే శరీరము జగదధిష్టానమై అవ్యక్త అఖండ చేతనే బ్రహ్మమై, అఖండ యెరుకయై యున్నది అట్టి యెరుకయే విష్ణు ఎరుకయే.

ఈశ్వరుడు యెరుకయే బ్రహ్మ అదే " **అ**"కార "**ఉ**"కార "**మ**"కార అర్ధ మాతృకలు తమోగుణ, రజోగుణ సత్వగుణములు యెరుకయే త్రైలోక్యము లెరుకయే విరాట్టు హిరణ్య, అవ్యాకృతుడు పరమాత్మ యెరుకయే విశ్వ త్రైజస ప్రాజ్ఞు ప్రత్యగాత్మలు యెరుకయే స్థూల సూక్ష్మ కారణ మహా కారణములెరుకయే జాగ్రత్త స్వప్న సుషుప్తి తుర్యావస్తలు యెరుకయే స్తావరములు మొదలుకొని బ్రహ్మలోక పర్యంతము ఏడేడు పదునాల్గు భువనంబులు యెరుకే నాలుగు వేదములు యెరుకయే సమస్త శాస్త్ర పూరాణము యెరుకయే.

(యిక్కడ యెరుకనగా సచల సంకల్ప రూపమాయగా గుర్తించవలెను.) యిట్టి సర్వ సచల సంకల్పములకు సర్వ భ్రాంతులకు మూలం అధిష్టాన అఖండ అవ్యక్త బ్రహ్మము యిట్టి అవ్యక్త అఖండ బ్రహ్మము సర్వముతానే అయి జీవేశ్వర జగత్తులుగా ఉద్భవించి, సర్వమునందు తానుండి తాను సర్వమునకు వేరుగా యున్నట్లు యుండి నాటక మాడుచున్నాడు.

కం॥ అన్నియు తానై తనకవి పన్నుగ లేవనుచు నోట బలుకుచు మరితా నన్నిటి
నెరిగే ఎరుకై యున్నానని యెరుకే యెరుకా ఊహింపు చుండూ తనలో
తాను మోమింపూ చుండూ ఎన్నో విచిత్రాము ఎరుకా చేతలు వించే వున్నాది
లేదు లేకున్నాదే కలదాని వూహింపూచుండూ తనలో తాను మోహంపు
చుండు.

బ్రహ్మాండమే తానయ్యి సమస్త పదార్థములయందు తాను సత్తా సామాన్య రూపముగా యుండి సమస్త బ్రహ్మాండమునకు తాను వేరైనానని బ్రహ్మాండ మంతయు నశించేది అశాశ్వతము నేను మాత్రమే సత్యమని శాశ్వతమని వీర్ర వీగుచున్నది దీని యొక్క పనులు చిత్ర విచిత్రములుగా ఉండును ఏది యదార్థమో ఏది సత్యమో అట్టి నిజరూప బయలునుగా నక నేనే యదార్థముగా యున్నానని తనలో తాను ఊహించు కొనుచు మోహమును. చెందుచున్నది.

కాన సంకల్ప వికల్ప రూపముగా యున్న యెరుక, (మాయ సంకల్పము) (మనపై దృష్టా దృగ్ దృష్యములుగాఉండి) తన్ను తానే చూచుకొని మోహముచేత అహంకార, మమకారములు తనయందు దిడుకొని సర్వశాస్త్రపాండిత్యగర్వము చేత నిజరూపమైన పరబయలు మరుగుపరచుకొని కరకట్టలు తెగిన నదివలే హద్దులు మీరి ప్రవర్తించుచు ప్రవహించుచున్నది .

కాన యీ అహంకార మమకారములతో కూడిన సంకల్ప రూపమగుమాయను నిజమని శాశ్వితమని నమ్మితివా అగర్తలో పడ్డ కుక్కవలే కఫములో పడ్డ యీగవలె ఎల్లకాలము భ్రాంతి లోనే పడి జనన మరణములనే ఘోర సంసారములో పరిభ్రమిస్తావు.

సర్వ భ్రాంతులకు మూలము ఈ లేని గుర్తెరిగే సంకల్పరూపయెరుకయే యిట్టి సంకల్ప రూపమును రూపు మాపుకోలేక దీని మూలమూలమును, దీని కారణమును వెదకుతారు మూర్ఖులు. భ్రాంతి సహితులు. శ్లో॥ అసతరి శశుశృంగాదేం మృగతృంష్ణాంభ సోయధా ఆలోక నాధలభ్యస్య కీదృక్ స్యాత్కిల కారణం.

తా॥ కుందేటి కొమ్ము ఎండ మావులయందు నీళ్ళు ఎపుడైనా పుట్టినావా ?

అలాగే సంకల్ప రూపమైన జగత్తు ఎప్పుడూ పుట్టకనే పోతే యిక దాని కారణం కోసం వేద శాస్త్రాల యందు వెదుకుతారు పండితులమనే గురువులమనే అనుకునే మూర్ఖులు.

యీ యెరుక (మాయ) సంకల్ప రూపమాత్రమే అయియున్నది యిది అసలు పుట్టనే లేదు రజ్జువు వలే పూర్వము ఎప్పుడూ పరిపూర్ణ పరబ్రహ్మ మొక్కటియే యున్నది రజ్జువు నందు సర్పము గోచరించినట్లుగా బ్రహ్మమునందు అవ్యక్త రూపమగు మాయ తెలియుచున్నది.

సర్పము రజ్జువును కలుషితము చేయలేదు అలాగే యా మాయ బ్రహ్మమునంటి లేదు సర్పము ద్రష్ట యొక్క మనస్సంకల్పములో మాత్రమే యున్నది కాని రజ్జువు నందులేదు అలాగే మాయ (యెరుక) కూడా జీవుని అంతః కరణమునకు సంబందించినదేకాని బ్రహ్మమునందే మాత్రము లేదు.

కనుక త్రాడుపాముగా మారకపోయినప్పటికిని తాడు తాడు గానే యున్నప్పటికిని పాముగా చూడటం, భయకంపాదులు- అనుభవించడం, ద్రష్టయైన వాని యొక్క సంకల్ప వికల్పములచే మందబుద్ధిగల్గి అవిధ్యా అజ్ఞాన రూవుడై భవబంధములనే జన్మబంధమున చిక్కుకొని దుఃఖముననుభవించుచున్నాడు-

"**స్వప్నేప్రతీయ మానాని శరీరం యధాతధా**" అంటే కలలోదోచిన శరీరాలు. ఎలాగో ఆలాగేననే పంచదశియైన కలదృంష్టాంతము చేత- జాగ్రత్తలోని- జాగ్రత్తయందు నిలచి, అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణస్తితి గల్గిన సద్గురుముఖతా విచారణ జరిపినప్పుడు "**మూలాభావమిదం జ్ఞాతు-నశరీరం నభిమపి**" యంటే మూలములేని గుర్తెరిగే, శరీరం ఏమీ లేదు.

అనే పోడషి- '**అయం వ్యర్థః బాహ్యాకోవనభతి**" అంటే ఉత్తదీ బట్ట బయలు ఏమీ లేదు. అనే పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలు అనేద్యాదశి యందు, ఎండమావులవలే లేకనే ఉన్నట్లు తోచుచున్నది- యిదే భ్రాంతి మూలం మిదంజగత్- విచారణ చేత భ్రాంతిరహితం మిదంమోక్షం-

సత్యలోకం సత్యలోకం

సంసార అస్వస్థ మహావృక్ష నిర్ణయం

(వ్యాసం)

పాతాళలోకం పాతాళలోకం

మానవోపాధియందున్న జీవునకు అంటే మానవునికి జనన మరణములనే ఘోర సంసార దుఃఖము రహితము కావాలి. అలాగు జన్మరహితం కావాలంటే ఏం చేయాలి. అసలెందుకు ఈ జన్మబంధములో నుండి బయటపడాలని అనుకొంటున్నాడు. యిలాగున అందరూ అనుకుంటున్నారా అంటే లేదు!

కొందరు యిదేహమునందుండి- దేహాదిదృశ్య ప్రపంచములో కూడి. ఆనందము నొందుచున్నారు. దీనివలన వారికి దుఃఖము కనుబడుటలేదు. ఏ

కొద్ది మంది మాత్రమో. వివేక జ్ఞానము చేత విచారణ జేసి, దేహాది దృశ్య ప్రపంచము నందుండు విషయ సుఖభోగములు క్షణికములని- అశాశ్వతములని. పెద్దల సాన్నిద్యమున గుర్తెరిగి శాశ్వత దుఃఖరాహిత్యము కొరకు, ప్రయత్నము చేయుచున్నారు-

అయితే ముందుగా యీ జనన మరణ బంధ కారణము దుఃఖమునకు మూలాన్ని ఎరిగి దానినుండి విడివడుట చేతనే జన్మ రహిత మవుతుంది. అయితే దీనికి మూలము ఏమిటి ? ఆ మూలము ఎక్కడ వుంది దాని యొక్క నిర్ణయం ఎలా తెలుస్తుంది.

అది స్వతః సిద్ధమా? లేక దేనిమీదనైన ఆధార పడిఉందా అయితే దీనికి, దేహములో యుండబడిన, జ్ఞాత కారణమా మనస్సు కారణమా బుద్ధికారణమా లేక ప్రాణము కారణమా, సత్తా రూప చైతన్యము కారణమా వీటిలో దేనికి జన్మ రహితం కావాలి. జనన మరణములలో గూడి దుఃఖము ననుభవించుచున్న యీపిండాండ సంసారమహావృక్షములో దేని కారణముచేత మానవులు జన్మిస్తున్నారు?

పిండాండమునకు బ్రహ్మాండము ఆధారమన్నారు గదా అయితే యీబ్రహ్మాండ కారణ మహా సంసార వృక్షమును చేదించాలా లేక పిండాండ మహావృక్ష నిర్ణయము ఖండించితే సరిపోతుందా, బ్రహ్మాండ మహాసంసార వృక్షమును చేదించితే పిండాండము రహితమౌతుంది. అంటారు.

మరి బ్రహ్మాండ అధిష్టాన అఖండ చేతన మహావృక్షమును మనము చేదించగలమా యీ అధిష్టాన అఖండ చేతన బ్రహ్మము మనము పుట్టుక ముందే, యీ బ్రహ్మాండము పుట్టుకముందే ఆ అఖండ చేతనము సూక్ష్మ రూపమై బీజమరూపముగా యున్నది దానిచేతనే ఉద్భవించిన దానిని చేధంచగల వా? అది తనంతట తానుగా, స్వతసిద్ధమై స్వయంభువై అధిష్టాన అఖండ చేతనమై ఆనాదియై యుండి ఆవిర్భావతి రోభావములు గల్గి తిరుగుచు సమస్తమును తనయందుంచుకొనినది.

కం॥ మీదను మూలము గలదియు అధముకు పరిణామ మొందె అశ్వత్థంబున్ వేదము ఆకులు గాగల మోదముతో నున్నదదియె. మూల యెరుక

య్యా ! సద్గురు నీచే విడువావలెనయ్యా ! బోధద్వాద శియానే శస్త్రాము గెకోని - ఛేధించి యెరుకాను పాదు పెకలించవలెను మూలాయెరుకయ్యా ! సద్గురునిచే విడువవెనయ్యా.

యీసృష్టి యావత్తును తన సత్తా మాత్రము చేత, ఆడించుచున్నది అయితే యిది దాని యొక్క స్వాభావికమే అట్టి స్వాభావికమైయున్న ఆ బ్రహ్మాండ అవ్యక్త అదిష్టాన బ్రహ్మమును మనము రహిత పరచగలమా ? అంటే రహితపరచలేము అందుకే జగద్గురు శ్రీకృష్ణపరమాత్మ సంసార మహావృక్ష నిర్ణయమును (15:1 శ్లో యీలా చెప్పినారు.)

శ్లో॥ ఊర్ద్వ మూల మధః శాఖః- అశ్వత్థ ప్రాహురవ్యయం-
చంధాంసి యశ్వపర్నాని- యస్తం వేద సవేదవిత్

ఈ సంసార మహావృక్షము పైకివేళ్ళుగలదిగానూ,క్రిందికి కొమ్మలు కలదిగాను, వేదములే ఆకులుగా గలిగి, దాని యొక్క ఆదిగాని అంతముకాని మధ్యముకాని కనబడుచున్నది. యిట్టి సంసారమహావృక్షమునందు సూత్రాత్మయైన యీశ్వరుడు ఆవిర్భవించి, విరాట్టు హిరణ్య గర్భుడు అన్యాకృతుడు. సర్వసాక్షియను నాలుగు తనువులుగా ఏర్పడి అంటే పైనతెలిపి విధము, ఏలననగా విరాట్టుఅంటే పంతన్మాతృక పంచభూతముల సమూహము.

హిరణ్య గర్భుడు అనగా పంచ శక్తుల సమూహము. అవ్యాకృతుడునగా పంచభూతముల సమూహము. సర్వసాక్షి అనగా పంచదేవతల సమూహము, వీటినే బ్రహ్మ పాద చతుష్టయము యందురు. మరియు ఆకార ఉకార మకార ఓంకారములనే ప్రణవదపాద చతుష్టయముగా మరియు విశ్వతైజస, ప్రాజ్ఞ ప్రత్యగాత్మలు అనే, ఆత్మ పాద చతుష్టయములుగా మారి తమోగుణ రజోగుణ సత్వగుణము అనే త్రిగుణముల యొక్క సంకల్పముతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులుగా స్తావరము మొదలుకొని బ్రహ్మలోక పర్యంతము వరకు యీ సూత్రాత్మ1) బ్రహ్మాండమునందు పృద్వి భూత అధిష్టాన దేవతయైన బ్రహ్మస్వరూపంబున "**లం**"భీజము యొక్క ప్రేరణచే క్రియాశక్తి రూపమున గంధన్మాతృక ధ్వారా సర్వమును సృష్టిచేయుచున్నాడు.

2) యీ సూత్రాత్మ జలభూత అధిష్టాన దేవతయైన విష్ణు స్వరూపమున "**వం**" భీజము యొక్క ప్రేరణచే ఇచ్ఛా శక్తి రూపుడైన రసతన్మాతృక ద్వారా జలభూతమునందుండి, సర్వమును పోషించుచున్నాడు.

3) మరియు రుద్ర రూపమున "**రం**" బీజముయొక్క ప్రేరణ చేత జ్ఞానా శక్తి రూపతన్మాతృక ద్వారా జలభూతమునందుండి, రూపముల నిచ్చి మార్పుచేయుచున్నాడు. మరియు యీశ్వరరూపమున "**యం**"భీజము యొక్క ప్రేరేపణ చేత ఆదిశక్తి రూపుడై స్పర్శతన్మాతృక ద్వారా వాయుభూతమునందుండి మార్పు చేయుచున్నాడు.

మరియు సూత్రాత్మ సదా శివరూపమున "**అం**"భీజము యొక్క ప్రేరేపణచేత పరాశక్తిస్వరూపుడై శబ్దతన్మాతృక ద్వారా ఆకాశభూతముననుండి, సర్వమును, ఆకర్షింపజేయుచున్నాడు. యీ తీరుగబ్రహ్మాండ సంసారమహా వృక్షరూపుడైన అఖండ పరమాత్మ యీశ్వరతనువులతో గూడి, సకల వ్యవహారములు చేయుచున్నాడు.

అట్టి బ్రహ్మాండమందున్న యీశ్వరుని వ్యవహారములను, సిండాండమందున్న మనము ఆయనను రహితపరచలేముగదా, ఎందుచేత నంటేఅది అనంతముగా అఖండముగా, ఆదిమధ్యాంతరములులేక, ఆవిర్భావ, తిరోభావములనే కర్మకలిగి చేదించటానికి రహితపరచటానికి సర్వచరాచర జీవస్వరూపములు తానేయై యున్నది.

మనము ఖండస్వరూపముగా, మితముగా ఉన్న ఉపాధితో కూడుకొని బ్రహ్మండఅంవమూన ఈశ్వరుని యెుక్క నంకల్ప వికల్పములను అచలపరిపూర్ణపరబ్రాహ్య నిర్వాణస్తితిగల్గిన శ్రోత్రియుడైన బ్రహ్మజ్ఞాని ముఖతా, ఖండరూపముగాయున్న తన సంకల్పములను, అసంగములనే ఆయుధముచేత చేదించవలెను.

అప్పుడు బ్రహ్మండము బ్రహ్మండ అఖండయెరుక ఉన్నను, పోయినను నీకు సంబందములేదు. నిన్ను నీవు రహితమొనర్చుకొనుటయే ముఖ్యము. ముందుగా మనము పిండాండ అధిష్టాన చేతనము (ఖండయెరుక) యీపిండాండమునందు, ఎలా వ్యవహారం చేయుచున్నదో తెలుసుకుందాము. తర్వాత దానిని చేదించే పద్దతిని తెలుసుకుందాము.

బ్రహ్మండమునందు ఏ పదార్ధములున్నవో పిండాండమునందు ఆ పదార్ధములే ఉన్నవి. బ్రహ్మండమునందున్న శబ్ద తన్మాతృక అంతరేంద్రియములుగా స్పర్శాతన్మాతృక ప్రాణేద్రియములుగా, రూపతన్మాత్రృక జ్ఞానేంద్రియములుగా, రసతన్మాతృక, విషయయేంద్రియములుగా, గంధతన్మాతృక కర్మేంద్రియములుగా , బ్రహ్మండమందున్న సూర్యుడే పిండాండమునందు నేత్ర మాయెను.

చంద్రుడు మనస్సాయెను. యీ విధముగా బ్రహ్మండమందున్న యీశ్వరుడు పిండాండమునందు జీవుడుగా మారి త్రికూటస్థానమునందుండి పైన తెల్పిన యింద్రియముల ద్వారా సకల వ్యవహారములు చేయుచున్నాడు. యిట్టి జీవరూపముగా యున్న జీవునకే జన్మ రహితునిగా చేయవలెను.

యీ జీవుడు తనయందు ప్రేమచే బంధములోపడినాడు. యీ ప్రేమబంధము,జీవునిబాగాబంధించి జనన మరణములకు లోనుచేయుచున్నాడు.

అయితే ఇక్కడ జీవుడన్న మనస్సున్న, ప్రాణమన్న, బుద్ధియున్న చిత్తమన్న అహంకారమన్నా యెరుకేయని గుర్తెరుగవలెను. ఇన్నీరూపములుగా యున్నది. ఒక్క ఆత్మచైతన్యమే. యిట్టి జ్ఞాతయైనఆత్మదేహమునుండి,సకలవిషయ బోగముల ననుభవించు జన్మకు కారణమగుచున్నది. (దీనినే మూలములేని గుర్తెరిగే శరీరము అన్నారు) యిదియే సంసార అశ్వత్థ మహావృక్షము,యీ మూలములేని సంసార మహావృక్షము బ్రహ్మండ పిండాండములుగా మారి పిండాండమునందు అవిద్యా ఆవరణ

విక్షేపమనే కూకుడువేరుగల్గి సప్తావరణములనే పిల్లవేరులు త్రిగుణములనే గట్టిమొదలుకలిగి అరిషడ్ వర్గములనే కొమ్మలు కలిగి యీషణత్రయమనే ఊడలతో, విషయవాంచలనే చిగుళ్ళను కల్గి తాపత్రయ-వ్యాది త్రయమనే రోగములు గల్గి కర్మత్రయమనే కర్మఫలములతో, సంకల్పములనే ఆకులతో, దట్టముగా అల్లుకొని జననం-మరణం అనే సంసార దుఃఖముతో పెద్దమిద్యా వృక్షమై చేదించుటకు, శక్యముగాక యున్నది.

యిట్టి బ్రహ్మాండ పిండాండ రూపములుగా యుండబడిన అధిష్టాన అఖండ చైతన్య సంసార అశ్వత్థ మహావృక్షము సర్వబ్రహ్మాండమునకు అధారము కారణమైయున్నది.

సృష్టి స్థితిలయ విస్తీర్ణ ఆకర్షణములకు తానే కర్త అయినప్పటికినీ, పిండాండమందున్న కారణ రూపసంకల్పమును రహితపరచుకొనినచో మరల బ్రహ్మాండమునందు తానుచేరక రహితమైపోవును. అప్పుడు జన్మయెత్తుటకు గల కారణము బీజమును పిండాండదేహమునందు మనము నశింపజేసుకొనినట్లైతే జన్మరహితస్తితి కల్గును.

శ్లో॥ అగ్ని దగ్ధం యదాబీజం- శాఖాపల్లవ వర్పితం
జ్ఞాన దగ్ధం తదాయోగీ, పునర్జన్మ నవిధ్యతే.

అగ్నిలో వేయించబడిన విత్తనము మొక్క మొలవనట్లు జ్ఞానాగ్ని చేత కాల్చబడిన జీవుడు తిరిగి జన్మమెత్తుటకు అవకాశములేదు. కాబట్టి వివరికివారు తమకు కారణమై దేహాధిష్టానమై చైతన్యమైయున్న జీవేశ్వరుని మాత్రమే మనము జన్మరహిత విధానమునందు జన్మకు రాకుండా, చేయవలయును. కాని అఖండయెరుక అవ్యక్త బ్రహ్మమును మనము రహిత పరచలేము. బ్రహ్మాండమును ఆడించేవాడు యీశ్వరుడు పిండాండమును ఆడించేవాడు జీవుడు ఎలాగంటే.

కం॥ ఆటాడియాడకుండును ఆటాడిన మేనుబొమ్మ ఆటాడకనే ఆటాడు
యెరుక యిది అని, అటాడించేటివాడు అతడేరాకర్తా అన్నిటికీ
అచలామకర్త, చేటుపాటుల రెంటిచే వచ్చు ఫలము
ముమ్మాటికనుభవించి మరణా జననములొందా అతడే కార్తా॥

అని అన్నారు. భాగవత కృష్ణదేశిక, ప్రభువులవారు భగవద్గీతలో కృష్ణ పరమాత్మ నిర్ణయించిన అశ్వద్ధామహావృక్షముయిదే. పిండాండము జీవుడు బ్రహ్మాండము యీశ్వరుడు, యీ నాల్గు మొత్తం అఖండ అధిష్టాన బ్రహ్మమే యిదే బ్రహాండ అశ్వత్థ మహావృక్షము.

దీనిలోనుండి పిండాండ అశ్వత్థ మహావృక్షమునకు, జీవుడధిపతి. యిట్టి జీవుడు చేయు కర్మలు జీవునినంటి మరలా జన్మకు కారణమవుచున్నవే కాని

బ్రహ్మాండకారణ అవ్యక్యబ్రహ్మమునకు ఆపాదించకూడదు. మనముచేయు పాప పుణ్యములకు సుఖ దుఃఖములకు జనన మరణములకు బ్రహ్మాండ కారణ అధిష్టాన అవ్యక్త బ్రహ్మమే కారణమైతే, యిట్టి బంధమునుండి దానిని యెవరూ తప్పించలేరు. ఒకవేళ అదే కారణమై జనన మరణములనుభవించుచున్నచో, నీకు జనన మరణములనే దుఃఖము, భయము నీకు లేదు కదా.

అయితే సర్వకారణములకు అధిష్టాన బ్రహ్మయనే అశ్వత్థ మహావృక్షము కారణమయినప్పటికిని దానినుండి పుట్టిన, నీవు ఒక గింజ మాత్రమే అయి వున్నావు. అట్టి గింజ రూపముగా ఉన్న నిన్ను నీవు. రహితపరచుకొన్నట్లైతే నీకు నీవుగా మొలకెత్తుటకు (పుట్టుటకు) అవకాశము లేదుకదా.

బ్రహ్మాండ మహావృక్షమునందు ఏ లక్షణాలైతే యున్నవో పిండాండ వృక్షబీజమునందుకూడా ఆ లక్షణాలే యున్నవి. బీజరూపమైన నీవు మాత్రమే మరలా రాకుండా ప్రయత్నం చేయవలయునుగాని అఖండముయున్నది. అనేక కొమ్మలతో అనేక పూవులతో, అనేక కాయలతో, అనేక గింజలతో, నిండియున్న బ్రహ్మాండ అశ్వత్థ మహావృక్షమును నీవు చేదించలేవు

నేను మేనులు జనన మరణములు లేంది పరిపూర్ణ పరబ్రహ్మమని నేను మేనులుగా జడా జడములుగా జనన మరణములు అనే రాక డపోకడ కలిగినది. మాయ యెరుకయని విచారణజేసి బ్రహ్మాండ అశ్వత్థ మహావృక్షమునుండి వేరై పిండాండమునందున్న నేను అను బీజరూపమును గురుముఖతా దగ్ధ మొనరించినచో నీవే లేకుండా పోవుదువు. నీవు లేకుండా పోవడమే జన్మరహితము.

నీవు లేకపోయిన వెనుక అశ్వత్థ బ్రహ్మాండ మహావృక్షము వుండినను పోయినను నీకు సంబంధములేదు. కనుక ముందుగా నిన్ను నీవు విచారించుకొని నీకు నీ జన్మలకు కారణమైన వస్తువును లేకుండాచేసుకోవడమే నీప్రయత్నమని గుర్తుంచకో. బ్రహ్మాండ అధిష్టాన అఖండ యెరుకను రహిత పరచటమనేది. నీ వెర్రితనమే.

అందుకే భాగవత కృష్ణ ప్రభుదుల వారు తమకందార్ధములలో యీ విధముగా తెల్పినారు.

కం॥ తానే ననకను యుండిన దానికి పేరేమి బయలు తానే ననుచున్, నేనని
యెద నేనెవ్వరు, లేనెరుకవు, యుండి, వుంటే లేనే లేనను మీ అంటిని యంటే
లేనేలేవు సమ్మి లేనేలేనని నేను లేకపోయిన వెనుక తానుండుగద యుంటే,
దాన్నెట్లేరిగిదెవునీవు. లేనే లేననుమీ అంటిని యంటే లేనేలేవు సుమ్మీ.

బ్రహ్మాండవముతో నీకువని లేకుండా, నీకు నీవుగా నిన్నును రహితమొనర్చుకోవడమేకాని అదివుంటేమి అది లేకుంటేమి నీకు దానితో పనిలేదు.

అధిష్టాన అఖండచేతన అవ్యక్త బ్రహ్మాండ అశ్వత్థ మహావృక్షమునందుండి పిండాండ అధిష్టాన ఖండచేతన అశ్వత్థ సంసార వృక్షమును ఎలా రద్దు చేసుకోవాలో ఉపమానము ద్వారా తెలుసుకుందాము.

ఉదా॥ ఒక మర్రిచెట్టు అనేకమైన కొమ్మలతో, రెమ్మలతో,పూవులతో, కాయలతో, లనేక గింజలతో ఉన్నది. అనేకమైన కాయలతో ఒక్కోకాయలో అనేకమైన గింజలు ఉన్నాయిగదా, అయితే ఒక్కోగింజలో ఆ మర్రి చెట్టుకు ఏ లక్షణాలైతే ఉన్నాయో ఆ లక్షణములన్నీయు ప్రతి గింజలో ఉన్నవి.

అయితే చెట్టులోని ఒక కాయను తీసి కాయలలో ఉన్న ఒక గింజను తీసి వేయించినట్లయితే ఆ గింజ మొలకెత్తలేదు ఎందుకనగా అందులోఉండే మొలకెత్తే అంకురము కాల్చి వేసినాము కాన, వేయించిన గింజమాత్రమే మొలకెత్తలేదు. కాని అఖండ అధిష్టానమైయున్న అశ్వత్థ మహావృక్షము నశిస్తుందా అంటే నశించదు.

యీ బ్రహ్మాండమనే అశ్వద్ధ మహావృక్షము అనంతమూ అయి ఉన్నది. యీ అనంత మహావృక్షమునకు కాసిన కాయలే యీ పిపిలి కాది బ్రహ్మ పర్యంత వరకు ఉన్నసమస్త జీవరాసులు ఒక్కొక్క కొమ్మ ఒక్కొక్క బ్రహ్మాండముగా, ఒక్కొక్క కాయ ఒక్కొక్క పిండాండముగా, ఒక్క గింజ ఒక్క జీవుడుగా అనంతకోటి బ్రహ్మాండ రూపములతో అలరాలుచున్నది.

అట్టి బ్రహ్మాండమునందున్న అశ్వత్థ మహావృక్షమునకు కాసిన అనేక కాయలు వాటిలోని లనేక గింజలున్నప్పటికిని నీవు నీ స్వరూపం ఒక గింజ మాత్రమే అయి యున్నావు. అట్టి గింజరూపమైన నిన్ను నీవు రాకపోకలు లేని

సుఖదుఃఖములులేని జన్మరహితస్తితి యైన నిరామయ నిర్వాణ పరిపూర్ణ పరబయలునందు నిన్ను నీవు విచారణ చేసినచో ఎండమావులవలె ఉండే మానవులవలె రజుసర్పమురాలాగా, లేననే వున్నావు. కనుక ముందుగా నిన్ను నీవు విచారణ చేసుకోని నీ సంకల్పములను రహితమొనర్చుకొనినట్లైతే, జన్మరహితుడవుకాగలవు నీకు జన్మకు కారణమైన, ఏవస్తువు ఏదియో ఏవస్తును తెలుసుకొంటే యీ జన్మబంధమువీడి సర్వము తెలియబడుతుందో దానిని అచలపరిపూర్ణ సద్గురువు సున్ని ధానమున విచారించవలెను. కాబట్టి నీ జన్మకు కారణం నీ సంకల్పమే.

శ్లో॥ మనః ఏవమును ఫ్యాణాంకారణం బంధమోక్షః
బంధాయ విషయాసక్తం! ముక్త్యై నిర్విషయం స్మితమ్-
బంధానికి గాని, దుఃఖానికి గాని మోక్షానికి గాని నీ సంకల్పమేకారణం.

ఎలాగంటే దేహాది దృశ్య జగత్తునందు యీ మనస్సు పరివేష్టితమై నానా విషయ నంకల్పములకు లోనై పావ వుణ్యములకు కారణమై కర్మలననుభవించుచు జన్మలకు వచ్చుచున్నది.

కం॥ సంశయమే జన్మహేతువు
సంశయమే గురుని మాట చవిగొననీయదా
సంశయమే కీడునొదవును
సంశయమెడ బాస్తి వేని చాలును వత్సా

సందేహము కలుగుటయే జన్మకు కారణమగును. కాన ఎటువంటి సంశయములున్నను జనన మరణములనే బాధ తప్పదు కాన సంశయమును వదలవలయును. యీ సంకల్పమునకు కారణం మనస్సు ఈ మనస్సుకు కారణం ప్రాణం ఎట్లనగా అన్నము యొక్క సూక్ష్మాంశము ప్రాణము.

యీ రెంటియొక్క కలియక చేత సంకల్పము కలుగుచున్నది. యీ దెన్నడు కలియవో ఆనాడే యెరుక రహితం అన్నాడు. అపుడే జన్మరహితమవుతుంది. యీ సంకల్పసహితమైన యీమాయెకెరుక నిస్సంకల్పస్తితియైన అచలపరిపూర్ణ పరబాహ్యామునందు మాత్రమే యిది లేకుండా పోతుంది.

జన్మభావము కలిగినపుడు మృత్యుభావముస్ఫురించును. సంపూర్ణముగా నిండి,నిబడీకృతమైయున్న పరిపూర్ణ పరబ్రహ్మమునందు జనన మరణములకు మరిఅట్టి భావములకు తావేలేదు. దేనికి సంకల్ప భ్రాంతి కల్గినదో, అదియే లేని దని నిశ్చయంకల్గితే పుట్టినదనిగాని గిట్టినదనిగాని తోచినది, అని గాని ఏ మాటలు పలుకుటకు సావకాశంలేదు.

యిట్టి పల్కులేని స్తితియందు జనన మరణములులేని స్తితియందు అంతటా నిండియుండు పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలునందు మాత్రమే యీ పిండబ్రహ్మాండములుగా యుండబడిన అశ్వత్థ సంసారమహావృక్షము లేనిదై పోవును.

శ్లో॥ అబీజం వృక్ష సంపన్నం శాఖాపల్లవ వర్జితం
పుష్పం నాస్తి ఫలంనాస్తి - సంపూర్ణవృక్షవర్జితం

గురువు అనగా పరిపూర్ణమా ? ఎరుకా ?

(వ్యాసము)

శ్రు॥ " గుకారంచగుణాతీతం-రు కారంచ-రూపవర్జితం"

గుణరూప రహితమైనదే గురుస్వరూపమని శృతి నిర్ణయం అయితే గుణ మిశ్రితమై సృష్టికి అధిష్టానమై. సర్వసంకల్పములు తనయందే గర్భీకృతమై, యున్న అవ్యక్త బ్రహ్మమును మాత్రమేగురుస్వరూపమని నిర్వికార, నిరాకార,శుద్ధ నిర్గుణ అచలపరిపూర్ణ పరబ్రహ్మమును "**గురు**" అనే శబ్దమును వాడటానికి, అనడానికి వీలులేదని అచల **గురు** సాంప్రదాయకులంటారు.

అయితే పైన తెల్పిన అఖండచేతన అవ్యక్త బ్రహ్మము సృష్టికి కారణమై సర్వసంకల్పములు తనయందే సగుణ, నిర్గుణములు గర్భీకృతమైయున్నందున దానిని ఎంతమాత్రము **గురు** అని అనుటకు ఎంతమాత్రం వీలులేదు. ఎందుచేతననగా దీనిలో గుణమున్నది.రూపమున్నది.

గుణరూపములుండుటచేత, సర్వబ్రహ్మాండముగా తానే పరిణమించి సర్వమునందు తానుండి నడిపించుచున్నది.

"**శ్రు" సోకామయుత బహుస్యాం ప్రజాయేయం**"అను శృతి ఆధారముగామనకు తెలియుచున్నది. కావున యిట్టి వికారస్వరూపము కల్గిన రాకడపోకడ కల్గిన యీ అవ్యక్త చేతన అధిష్టాన బ్రహ్మమునే శ్రీ శివరామ దీక్షితులవారు, "**మూలము లేని గుర్తెరిగి శరీరము**" అన్నారు.

ఇది మాయా స్వరూపమై ఒకప్పుడు ఒక తీరుగా వేరొకప్పుడు మరొక తీరుగా వుండిలేకనే అబద్ధమై, శశివి ప్రాణమువలె, గొడ్రాలు బిడ్డవలే ,స్థాణు పురుషుని రీతి, రజ్జు సర్వభ్రాంతి రూపముగా ఉన్నది.

యిట్టి చలనము కలిగి యిన్ని అవలక్షణములుతో కూడియున్న అధిష్టాన అవ్యక్త చేతన బ్రహ్మమును "**గురు**" అనే శబ్దముతో పలకటానికి ఎలాకుదురును. అంటే దోషమేకదా. ఒకవేళ "**గురు**" అనే శబ్దముతో దానిని ఉచ్చరించుతూ వాడుకున్నప్పటికి, అసభ్యకరమైన వాక్యములతో ఎందుకు పలుకుతున్నారు. ఎందుకనగా, అఖిలానికి ఆత్మ "**గురు**"వైయున్నది.

బ్రహ్మాండము నందు అవ్యక్త బ్రహ్మము(చైతన్యము) పెద్దది దానికంటే పెద్దదిలేదు. యిట్టి బ్రహ్మాండ అధిష్టాన అవ్యక్త చైతన్య"**గురు**"స్వరూపము. అచలపరిపూర్ణ పర బ్రహ్మ నిర్వాణ పరబాహ్యమైన పరమ"**గురు**" స్తితి యందు బ్రహ్మాండ అధిష్టాన చైతన్య "**గురు**" స్వరూపము, మూలములేకపోపుచున్నది.

యిట్టి మూలములేక రహితమై పోవునటువంటి చైతన్యమును "**గురు**"స్వరూపమని అనవచ్చునా, "**గురు**"అనగా గుర్తు రహితమైనది.

గుణ రూపములేనిది సర్వకాల సర్వావస్తల యందు ఏ వికారములు జెందనిది. సర్వే సర్వత్ర నిండినిబిడీకృతమైయుండునదేదో దానినే ."**గురు**" గురుస్వరూపము అనాలి.

మాయా రహితమైనది "**గురు**" స్వరూపము.

స్మృతి:- శివరామదీక్షతీయం భ్రాంతి రహిత ప్రకరణమునందు 415 పేజీలో "**గురు**" నిర్ణాయాన్ని యీలాగున తెలిపినారు.

ప్రశ్న:- గురు స్వరూపము ఎటువంటిది?

జ॥ శరీరము లేనిది పుట్టిని చావనిది. మొదలు కొనాలేనిది రాకడపోకడ లేనిది. సకల దేశముల యందు సర్వకాలములయందు చలించకఉండేది. జ్ఞానకర్మాలు లేక తనకు తానే స్వతసిద్ధమై చలించక ఉన్నది. "**గురు**" స్వరూపం, అటువంటి "**గురు**"స్వరూపంలో, "మూలాభావ మితం జ్ఞాతున శరీరం నఖీమపీ" యనే మూలములేని గుర్తుఎరిగే చైతన్యము. తనకు తానే గానే వచ్చి తనకు తానుగానే లేక పోవుచున్నది.

యిలాగున తనకుతానే వచ్చి ఆవిర్భావతిరోభావముకల్గి ఆత్మానాత్మలుగా గుణసహితముగాయున్న మాయాశబలిత బ్రహ్మమును మాత్రమే "**గురు**"వని అచల గురు సాంప్రదాయకులు పలుకుచున్నారు. యీ లేని మాయ శబలిత బ్రహ్మమునకు గురువని పేరిడి దీనిని అనేక విధములుగా పేర్లపెట్టి చలనముగల్గిన దానిని అచలాయనమః

అనియు గుణ సహితముగా యున్న దానిని త్రిగుణతాతీయ నమః యనియు రాకడపోకడ కల్గిన దానికి జరామరణ వర్జితాయ నమః యనియు సత్తు చిత్తు ఆనందములే స్వరూపముగాగల దానిని సచ్చిదానంద రహితాయనమఃయనియు. అకార వికారములు కల్గిన దానిని నిరాకారాయనమఃయనియు ఆవరణముగల్గి యున్నదానిని నిరావరణ పరిపూర్ణాయనమః యనియు యీ లేని మాయ అవ్యక్త బ్రహ్మమును (యెరుకను) స్తుతించుచున్నారు. ఇంకా యీ అవ్యక్త చేతన బ్రహ్మమును మాయ అని అబద్ధమని నీచంపు యెరుకయని మోసపు టెరుక యని మాల ఎరుక అని యిదిఎండమావులవలె రజ్జు సర్పపు రీతిగా ఉన్నదని అంటారు. అలాంటపుడు యీ యెరుకను యీ గురుస్వరూపమును.

పైన తెల్పిన విధముగా యిన్ని అవలక్షణములతో నున్నపుడు దానిని యీ విధముగా ఎందుకు స్తుతించాలి. మృగతృష్టాయ నమః, రజ్జు సర్పభ్రాంతి రూపాయనమః, మోహరూపాయ నమః దొంగాయనమః, తుచ్ఛయెరుకాయనమః

గుర్తెరిగే శరీరాయనమః. సచలాయనమః,అబద్ధాయ నమః, సంకల్పదోషాయ నమః, జనన మరణ రూపాయనమః,అని స్తుతించాలికదా. అట్లుగాక పైవిధముగా

స్తుతించడమేమిటి. గుణ రూపములు దాని స్వాబావికము అంటారు. మరలా త్రిగుణ తీతాయనమః, అంటారు. ఆకార వికారములగల యెరుకను విరాకారాయనమః,అనడమేమిటి? జనన మరణములు దాని స్వరూపముగదా, అట్టి దానిని జనన మరణ వర్జితాయనమఃఅని అనడమేమిటి? అహంకారము దాని నైజము అట్టి దానిని అహంకారా వర్జితాయనమః అనమేమిటి?

యీ బ్రహాండమునకు తానే కర్తృత్వము వహించింది అంటారు. రహితాయనమః అని అనడమేమిటి? వీరి దృష్టిలో "**గురు**"స్వరూపము ఎరుకైతే అట్టి అబద్ధపు మోసపు నీచపు, దొంగమాయ "**గురు**"స్వరూపమును మనమెందుకు పూజించాలి. ఎందుకు గురుపూజ చేస్తూ చేయిస్తున్నారు. అనేమాటకు చేసేపనికి రెండు ఒక్కటిగా ఉండాలి.

అట్లుగాక ఒక చోట ఒకరకంగా వేరోకచోట యింకోరకంగా మాట్లాడడమేమిటి? వీరలను అచల గురుసాంప్రదాయకులని అని అనవచ్చునా ! "**గురు**" ఏదో లఘువు ఏదో అచలమేదో సచలమేదో పరిపూర్ణమేదో యెరుక ఏదో తెలుసుకోజాలక వారికి యిష్టమువచ్చిన రీతిగా ప్రవర్తించుచున్నారు. ఏన్ని విధముల విచారించి "**గురు**" అనేది ఒక్కటే గాని రెండులేవు.

ఆ "**గురు**"అనేది పరిపూర్ణ పరబాహ్యామునకే సరిపోతుంది. నిఘంటువు ప్రకారము చూసి విచారించినాకూడా "**గురు**"అంటే పెద్దదని, ఎంత పెద్దది అంటే దానికి సరిపోయిన వస్తువు వేరొకటి లేదు. కం॥ యింతింతని అనరానిది వింతటు చేయనిది ఎన్ని విదములగనినన్ అన్నారు. లఘువు అనగా చిన్నదని కొద్దిదని సూక్ష్మమని, ఆవరణముతోకూడియుండునది. అని తెలియుచున్నది.

ఉదా:- ఈ క్రింది విధముగా విచారంచుదము. నీవున్న యిల్లును గ్రామమనే బోర్డరు వద్ద చూచి విచారించితే, నీయిల్లు లఘువువయినది. గ్రామము గురువైనది. అట్టి గ్రామమును జిల్లా బోర్డరు వద్ద విచారించితే గ్రామము లఘువైనది. జిల్లా గురువైనది.ఆ జిల్లాను రాష్ట్రమనే బోర్డరు వద్ద విచారించితే జిల్లాలఘువైనది.

రాష్ట్రమనుదేశము అనే బోర్డరు దగ్గర నిలబడిచూచి విచారించినపుడు రాష్ట్రములఘువైనది. ప్రపంచము గురువైనది. అట్టి ప్రపంచము

(పంచభూతములు)అధిష్టాన అవ్యక్తచేతన అఖండ బ్రహ్మమునందు విచారించితే ప్రపంచము లఘువైనది. ఆత్మగురువైనది. యిట్టి అవ్యక్త చేతన ఆత్మనే మనము, లేని యెరుక అని మాయయని మూలములేని గుర్తెరిగే శరీరము ఏమిలేదు. అని ఎలా అనగల్గుచున్నామండి

ఆత్మానాత్మలుగా ప్రపంచపరమాత్మలుగా యుండబడిన అవ్యక్త అధిష్టాన అఖండయెరుక స్వతసిద్ధమై అప్రమాణమై, సర్వకాల సర్వావస్తలయందు ఒక్కతీరుగా యుండి ఏమీలేని ఉత్త బట్టబయలై, కేవల అమలశుద్ధ నిర్గుణ పరిపూర్ణపరబ్రహ్మ నిర్వాణ పరబయలు యందు విచారంచితే పైన తెల్పిన అధిష్టాన అవ్యక్తచేతన అఖండయెరుక మూలములేక పోవుచున్నది.

అపుడు అధిష్టాన అవ్యక్త చేతన అఖండ యెరుక లఘువవుచున్నది. పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలు గురువైనది. యిట్టి పరిపూర్ణ పరమగురువు కంటే ఎక్కువైనది లేదు. యిట్టి పరిపూర్ణ పరగురువు స్వరూపములోనే, సర్వము ఉండినను పోయినను గుర్తెరుగక గుణరూపరహితమై యుండుటచేత దీనినే పరిపూర్ణ పరమ "**గురు**"వనబడును.

దీనిని మాత్రమే దీనికి మాత్రమే "**గురు**"అనే పవిత్రమైన వాక్యముచేత ఇచ్చుటకు తగియున్నది. కనుక "**గురు**"వనగా గుణరూపములు లేనిది. పరిపూర్ణమే పరిపూర్ణమునే "**గురు**" వనబడును.

సర్వప్రపంచము ప్రపంచ అధిష్టానము (ఆత్మ) గుణ రూపములతో గూడినదై రాకడ,పోకడ గల్గియున్న మాయ శబళిత బ్రహ్మమును, "**గురు**" అని అనవచ్చునా, అంటే గురుద్రోహమేకదా. ఒకవేళ అధిష్టాన అవ్యక్త చేతన అఖండ యెరుక, సమస్తమునకు అదే పెద్దది గాన దానిని "గురు" అని అయినప్పటికి తుచ్ఛపదముల చేత దానినికించపరచకూడదు. ఎందువలనంటే పిపిలికాధి బ్రహ్మపర్యంతము ఆ పరమాత్మ యొక్క కరుణ చేతనే మనమందరము పోషింపబడుచున్నాము కదా, "**గురు**" తరువాత గురువు యిదే కాన,

యిట్టి గురువును త్రికరణశుద్ధితో ధ్యానముచేసి స్తుతించి ఆవలయున్న పరిపూర్ణ పరమ "**గురు**"ను పొందవలెను. అపుడే నీకు జన్మరహితమగును.

కనుక "గురు" అనే శబ్దము పదము ఒక విశిష్టమైనటువంటిది. పవిత్రమైన "**గురు**" పదమును శబ్దమును మాయకు అంటకట్టి రాకడ, పోకడ కల్గిన యెరుకకు తగిలించి, నీచాతి నీచమైన పదములతో తుచ్ఛమని మాయయని అబద్ధమని మోసమని దొంగయని, పలుకుచున్నారు.

అయితే నీవు మంచివాడవే పరమాత్మ దొంగట. నీవు నీ ఆలొచన మంచి దేనట పరమాత్మ మోసకారియట, ఏమి యీ విపరీతపుమాటలు, అబద్ధం మోసము, దొంగ అయిన పరమాత్మకు "**గురు**" అనే పదమును ఎందుకు చేర్చుతున్నారో చేర్చి ఎందుకు "**గురు**" శబ్దమును కించిత్ పరచుచున్నారో, అర్థం కావటం లేదు. వీరినేమనాలి.

వీరు అచలులా లేక సచలులా. అచల పరిపూర్ణ గురు సాంప్రదాయమంటే యిదేనా? శివరామదీక్షితులు వారు వ్రాసిన, శివరామదీక్షితీయములో ఎక్కడైనా "**గురు**"అను శబ్దమును వాక్యమును కించపరచినాడా. "గురు" అంటే పరిపూర్ణమే అచలమే, అని వ్రాసినాడు. శివరామదీక్షితీయము 360 వ పేజీలో ఎప్పటికి అచల మనే గురువు మాత్రమే వుండెను. 345వ పేజీలో పుట్టినవి, చావనిదే పరిపూర్ణ పరబాహ్మపరమగురువు.

చలాచలవాక్యాలు 107వ పేజీలో మూలములేని గుర్తెరిగే శరీరాలకు మూలము గానిది గురుస్వరూపం అన్నారు.

నేనులేని వారు గురువులు, నేను లేనిదే గురుస్వరూపం 264పేజీ అన్నిటికి గురుస్వరూపముమే ముఖ్యం అట్టి గురుస్వరూపము పరిపూర్ణమే 204 ఆవరణములేని గురుద్వారా ఆవరణ సహితమైన శిష్యుడు రహితమైపోతా, 296 శివరామ దీక్షిత సాంప్రదాయం మనది అయితే శివరామదీక్షితులు వారు ఎక్కడా "గురు" అను పదమును కించపరచలేదు.

పైగా "గురు" వంటే అచల పరిపూర్ణ పరబ్రహ్మమే యని తెల్పినాడు.(యింకా అచలగురుసాంప్రదాయకులైన అచలగురువులు శివరామ దీక్షతులు వారు "గురు" నిర్ణయము గురించి వ్రాసిన వాక్యములను చివరగా తెలియచేస్తాను.) కనుక "గురు" వనే పవిత్రమైన పదము ఏ వికారములు లేని పరమపవిత్రమైన అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ పరబయలుకు మాత్రమే సరిపోతుంది.

అయితే ప్రపంచములో అనేక సాంప్రదాయక గురువులున్నారు. ఎవరికి వారు వారి సాంప్రదాయ పద్ధతిగా గురువును పూజించుచున్నారు. మనము అచలపరిపూర్ణగురుసాంప్రదాయ పద్ధతిలో గురువును కూర్చోపెట్టి పూజచేస్తున్నాము. అయితే యిక్కడ గురువు అనగా వ్యక్త్యా? గురువు వేరు గురుస్వరూపము వేరని కాదు.

నీవు చేస్తున్న గురుపూజ గురువు యెరుకని చేస్తున్నావా! పరిపూర్ణ స్వరూపుడని అచలుడని చేస్తున్నావా అచల పరిపూర్ణడనే చేస్తున్నావు కదా అంటే గురువు గురుడు వేరుగాలేదు. గుణరూప రహితమై యెరుక రహితమై యున్న ఏ గురుస్వరూపమున్నదో అట్టి గరుస్వరూపస్తితిని పొందిన నీ గురువును నీవు పూజించుచున్నావు. అప్పుడు గురువు అంటే యెరుకాని లేక పరిపూర్ణమాని ఒక వేళ గురువు మాయ అయినట్లే కదా.

(అంటే అబద్ధమే నిజమని నమ్మినట్లే కదా) "గురు" మాయ అయితే నీ మాయనెవరు తొలగించగలరు. చీకటి చీకటిని పోగొట్టగలదా, రాతిమీద నిలబడి రాతిని పైకెత్తగలవా, జననమరణములతో గూడినది. గురుస్వరూపమైతే తనను చేరిన "గురు" శిష్యులకు జన్మరాహిత్యమెట్లు ఒనర్చగలరు.

కనుక ఎన్ని విధముల విచారించినా, "గురు" "గురు"స్వరూపము శాశ్వితమని జనన మరణములు లేనిదని సర్వకాల సర్వత్రా అంతటా నిండి ఎప్పటికి ఒక తీరుగా యుండునని, త్రికరణ శుద్ధిగా నమ్మి ఉండాలి.

నగురోరధికం "**నగురోరధికం**" గురువు కంటే ఎక్కువైనది లేదని శృతి శాసనము కాన అఖిలానికి అధిష్టాన అవ్యక్త అఖండచేతన బ్రహ్మము గురువైయున్నది. యిట్టి చేతన అఖండ బ్రహ్మమునకు అచలం గురువైయున్నది. యీ పరిపూర్ణ పరబాహ్మ పరమగురువకంటే ఎక్కువైనది లేదు.

యిదే అచల పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ గురు, గురు బోధ సిద్ధాంత నిర్ణయము నెరిగినవారినే గురువు అని గాని , శివరామదీక్షిత అచల గురుసాంప్రదాయకులని గాని అనవచ్చును. వీరినే నిజమైన అచల గురు పూర్ణ బోధ సాంప్రదాయకులనాలి.

గురు స్వరూపమును గురువును గుర్తెరుగలేక గురుస్వరూపమంటే మాయయని యెరుకయని తుచ్ఛమైన మాటలచేత కించిత్ పరిచేవారు. అధిష్టాన అవ్యక్త అఖండ చైతన్య పరబ్రహ్మ గురుస్వరూప నిర్ణయమును కూడా వారు తెలుసుకోలేదని స్పష్టమగుచున్నది. యిట్టి వారు అహంసంహిత మాయ శబళిత యెరుక నేలావిడిపించుకోగలరూ.

పరిపూర్ణ యెరుకల నిర్ణయము వీరికి తెలయనే తెలియదు. అ వ్యక్త అధిష్టాన అధ్వయ బ్రహ్మనిరూపణ కూడ చేయలేని వీరు అవ్యక్త అధిష్టాన అధ్యయ చైతన్య బ్రహ్మమునకు ఆవలనున్న అచల పరిపూర్ణ పరబాహ్మపరమ "గురు" నిర్ణయము వీరికి అసలే తెలియదు.

కం॥ పిండ బ్రహ్మండంబులు రెండును,రెంటిలోని, రెండహములు, ఖండములు
నాల్గుగూడి అఖండబగు యెరుకరూపు గన రామాతండ్రి,యిది
తెల్పిన ఘనుడేతల్లిదండ్రి యున్నారు.

కృష్ణదేశిక ప్రభువులవారు. వెనుకటి పెద్దలంతా గురూ సాన్నిద్యములో సాంఖ్యతారక, అమనస్కమహావాక్య అచలపరిపూర్ణ ప్రబోధనిర్ణయ ములను బాగుగా విచారణ చేసి తదుపరి యీ బ్రహ్మండము నంతటికి ఆధారమైన అవ్యక్త బ్రహ్మమును వారు నిరసించి దానిని మూలములేని గుర్తెరిగే శరీరము ఏమీలేదు.

అని వుత్తదీ బట్టబయలే ఉన్నదని గురుముఖతా గురుసేవ జేసి వారు నిర్ణయముచేసినారు. యిప్పుడు మనము అట్టి విచారణ చేయకయే పరిపూర్ణమున్నది యెరుకలేదు.

అని ఊకదంపుడు మాటల చేత సర్వాధిష్టానమైయున్న పరమాత్మను మూలముగుర్తెరుగకనే తుచ్ఛమైన మాటలచేత మిడిమిడి జ్ఞాన అల్ప పరాయణులు యిష్టమొచ్చిన రీతి పలుకుచున్నారు.సర్వాధిష్టానమైన అఖండ పరమాత్మను నీవు మాయ యని యెరుకయని లేనిదని తుచ్ఛమని అబద్ధమని పలుకవలెనంటే ఎంతటి పరిపూర్ణమైన విచారణలభ్యమై యుండాలో గమనించాలి. నీవు వరివూర్ణుడవైనప్పుడు, నీవు అచలమైయున్నవుడు సర్వాధిష్టాన అఖండపరమాత్మను పైవిధముగా పలికితే సరిపోతుంది. లేక పరమాత్మను

దూషించినదోషము నిన్ను వెంబడించి, రౌరవాది నరకమునపడి, జన్మజన్మలు అనుభవించవలసివస్తుంది. కాన విజ్ఞుడు జాగ్రత్తగా గురుసాన్నిధ్యములో మెలగి, గురుభావమును తనయందు ఇమిడింపజేసుకొని నడువవలయును.

(పెద్దలు పల్కినారంటే వారట్టి స్థితినిపొంది అవ్యక్తచేతన పరమాత్మంను మాయయని యెరుకని పలికినారు. నీవు అట్టి స్థితిని పొందిపలికితే పరవాలేదు. కనుక ఒకసారి నీవు బాగా ఆలోచించుకొని మహావాక్యనిర్ణయానుసారము సర్వాధిష్టానమైన బ్రహ్మము నైతివో లేదోచూడుము.

బ్రహ్మమే నీవు నీవే బ్రహ్మము నిర్ణయము నీకు కలుగవలెనంటే ఎంతటి ప్రయత్నము చేస్తే అవుతావో బాగా విచారించుకో. దేహాది దృశ్య ప్రపంచము అనగా యీషణ త్రయ తాపత్రయ గుణత్రయ అరిషడ్ వర్గాది, గుణముల నన్నింటినిగ్రహించగలిగితేనే నీవు బ్రహ్మమవుతావు.

కాన యిట్టి దేహాది దృశ్యప్రపంచ వ్యామోహమును దేహేంద్రి యాదులవలనెంత నిగ్రహించ గల్గినావో, అవలోకనముచేసి గట్టి ప్రయత్నముచేత బ్రహ్మమేనేను. నేనే బ్రహ్మము అను నిర్ణయము ఎరుగవలెను. అప్పుడు నీకాలవలయున్న పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణస్తితిని పొందెదవు.

వేదములు ఉపనిషత్తులు భగవద్గీత బ్రహ్మసూత్రములు సర్వమతములు, సర్వమానవులు యీ సర్వ బ్రహ్మండాధారమైన పరమాత్మను దైవమని పలుకుచున్నారు. ఆ బ్రహ్మమునే సర్వమానవులు స్తోత్రము చేయుచున్నారు. అయితే యీ అచల పరిపూర్ణ గురుసాంప్రదాయకులు అందులో ఆరూఢస్తితి లేని వారుకూడా పైన తెల్పిన బ్రహ్మమును మాయయని యెరుకయని, అదే సర్వానికి కారణమని అదే గురుస్వరూపమని పల్కుచు గురువు యెరుకయని గురువును కూర్చోబెట్టి పౌర్ణమి ఆరాధన సమయములలో ఎందుకు పూజచేస్తున్నారు.

గురువున్నప్పుడు పూజచేయటం మంచిదే కాని గురువులేనప్పుడు గురుపోటోలు పెట్టి పూజ చేస్తున్నారు. విగ్రహారాధన వేదాంతము ఖండించినది గదా. మరి వీరు ఎందుకు చేస్తున్నట్లు, సర్వాధిష్టాన పరుమాత్మనే అబద్ధమని లేనిదని మాయయని అనినవీరు కేవలము జడపదార్ధముల పూజించడమేమిటి? వీరినేమనాలి.

"గురు శిష్యరహితం" అన్నారు. ఏ గురువు రహితం ఏ శిష్యుడు రహితంకావలో వీరు తెలుసుకోలేక పలుకుచున్నారు. గురువును విడచితే దోషమన్నారు. గురువును విడువక పోతే దోషమన్నారు. అనగా అధిష్టాన అవ్యక్తచేతన అఖండ గురువును విడువకపోతే దోషము అచల పరిపూర్ణ పరబాహ్మ పరమ గురువును విడచితే దోషము ఎన్ని విధముల విచారించినప్పటికి ఎప్పటికిఉండే అచలం అనే గురువు మాత్రమే యున్నది.

గురు శిష్య రహిత మనగాఉదా:- పరిపూర్ణ పరబాహ్మ పరమగరువును అనే అగ్నికి అధిష్టాన అవ్యక్తన చేతన యెరుకయనే శిష్యకర్పూరము ఎప్పుడు తగులుతుందో అపుడే రెండూ లేనట్లుగా మనకు తోచబడుతూ ఉన్నది. అయితే యిక్కడ "గురువు" రహిత మనడానికి వీలులేదు. యీ పరమ"గురు" స్వరూపము ఎప్పుడు ఏమీలేనిదై సర్వకాల సర్వావస్తలయందు సకల దేశములయందు అంతటా సంపూర్ణమై నిండి యున్నది.

అది పంచతన్మాతరహితము గాన దానికి రహితమనే మాట పొసగదు. పంచతన్మాత్ర సహితమైన యెరుకే తన ఉనికిని పోగోట్టుకొనుటకు తానే పరబయల "గురు" స్వరూపముగా (అనగా యిక్కడ రూపము లేనిదై) మారి పరిపూర్ణమై పోతుందేకాని పరిపూర్ణ పరమగరువు ఎప్పటిలాగ ఏమి లేకనే ఉంటుంది. ఎప్పటికైన యీ యెరుకే తనను తాను విచారించుకొని వుత్తబట్టి బయలులో ఉత్తదై పోయి ఉత్తబట్టబయలుగా మారవలెను. దీనికి అవదూత సచ్చిదానంద పగడాల వెంకటేశ్వరస్వామి వారు యీ క్రింది విధముగా తెల్పినారు.

కం॥ తానే పరిపూర్ణుండై లేనిది యీ యెరుక మరుపు లేకన్ ఎపుడున్
స్వానుభవతీతుండై తాననకను యుండవలయు, ఏతలపూలు లేక
నిలకడయయ్యీచల నాముగాక ఫలమూ యిట్లేరిగితే పరిపూర్ణమవుదూవు
తెలసి విడచితే చాలు . తెలివీ లేకుండగా తలపూలు లేక నిలకడయయ్యీ
చలనాముగాక !

గురువు అనగా పరిపూర్ణమే

దీనికి కొన్ని దృష్టాంతములు :-

1. అహంకారము అందరికీ కలదు. బ్రహ్మవిష్ణు మహేశ్వరులకు 33 కోట్ల దేవతలకు కలదు. కాని గురువునకు లేదు. (అంటే గురు స్వరూపము పరిపూర్ణమే) అధార్టి :- శివరామదీక్షితీయం స్వప్న దృష్టాంత(ప్రకరణం 20 పేజీలో)

2. గురువునకు సమయములేదు. గురువుకు దేహమున్నట్లు కనబడినను అది ఏనుగు మ్రింగిన వెలగపండువలె పైకి మాత్రమే కనపడును. అట్లాంటి వారే గురువులు, అదే గురుస్వరూపం. (శివరామదీక్షితీయె 46 పేజీ)

3. (చలాచల వాక్యాలు 103వ పేజీ)

4. మూలములేని గుర్తెరిగే శరీరాలకు మూలముగానిదె గురుస్వరూపం.

5. అచలగురువును వెతుక్కోవలెను (అట్టి గురు స్వరూపం అచలం) చలాచల వాక్యం 107 పేజీ

6. శీఘ్రముగా మూలములేని గుర్తెరిగే శరీరం లేని అచల గురువును వెతుక్కోవలెను. (అంటే గురువు అచలమే) (చైతన్య నిరసన శివరాదీక్షి:231 పేజీ.

7. గురువు పరిపూర్ణమై ఉన్నాడు.265 పేజీ

8. నేను లేనివారే గురువులు, నేను లేనిదే గురుస్వరూపం.

9. గురూపదేశము పరిపూర్ణమే. 265 పేజీ.

10. యీ చైతన్య యెరుక గురువు కావలెనని కోరదు. 295 పేజీ.

11. ఆవరణములేని గురుద్వారానే ఆవరణ సహిత యెరుక యనే శిష్యుడు ఆవరణము లేని గురువైపోతాడు. (యిది నిరావరణముగా గురుస్వరూపము అచలమునకే చెందుతుంది.)296 పేజీ.

12. ఎప్పటికి అచలమనే గురువు మాత్రమే యున్నది. 306 పేజీ.
శ్రోతి॥ గురుణా వర్ణత్యాగో అనావర్ణముత్తమం

13. పరిపూర్ణం పూర్ణమేవ పూర్ణాచల సముద్రవత్.

జనుడు సద్గురువు వలన దేహేంద్రియాది సమస్త వృత్తులు గల్గి యుండినను ప్రకృతి పురుషలనెడి శరీరాత్మలను దీసి వేయబడిన వారై ఆవర్ణరహిత అచల పరిపూర్ణుడై చలనములేని మహాసముద్రమువలె పరిపూర్ణుస్వరూపుడైన వాడగును. శివరామదీక్షితీయం మహావాక్య స్వప్రకాశ ప్రకరణం. 323 వపేజీ.

14. యీ ఉత్త బట్టబయలే ప్రభుస్వామి అన్నారు. 333వ పేజీ.

15. నిజ గురువు పుట్టిన చావని గురువుకావలె 344 వపేజీ.

16. పుట్టచావనివాడే పరబ్రహ్మమైన పరమ గురువు 345 వపేజీ.

17. యీ ఉత్త బట్టబయలే పరమ పురుషుడు- యీ పరమపురుషుడు వలన క్షేత్ర క్షేత్రజ్ఞుడనే జీవుడు పుట్టనేలేదు.332 వ పేజీ.

18. మాయా కార్యం ఇదంనాస్తి అహంనాస్తి, సదాస్తితం
అంతర్బాహ్య సదాలింగం- సర్వమయ గరుం-పరం
మాయా కార్యము కార్యమునకు కారణమున అహంకారముకూడా అచల పరిపూర్ణ పరబ్రహ్మ పరమగురు స్వరూపమునందు లేనివి. అట్టి గురు స్వరూపము దాని నెరుగదు. (పండిత శివానందం గ్రంథం)

19. (ఆరట్ల రామారావు గారి గ్రంథం118 పేజీలో) బ్రహ్మమేనీవు నీవే బ్రహ్మము అయిన ప్రజ్ఞానము ఏరిగేది లేకమాటే బట్టబయలై ఉన్న"గురు" స్వరూపమును ఎరిగిన వారే లేరు.

20. కం॥ గురుడనగ గుర్తురహితుడు గురుడనగా లేనివాడు.
గురుడే పరమౌ (127 పేజీ ఆరట్ల రామారావు గ్రంథం)

21. అకార రహితుడైన అచల ఋషి, గురుప్రభుడు సాకార రూపమున చనుదెంచి పరిపూర్ణబోధ మర్మధర్మములు తెలిపినారు. 132 ఆరట్ల రామారావు గారి గ్రంథం)

22. గురు స్వరూపము ఎటువంటిది?

శరీరములేనిది, సకల దేశములందు సర్వకాలములందు చలించక ఉన్నదే. అదేగురుస్వరూపం. (శివరామదీక్షి భ్రాంతి రహిత ప్రకరణం 415 పేజీ)

23. గుణ రహితమైన పదవిని. గుణరహితమైన సద్గురువును చేరి తెలుసుకో వలెను. యెరుకను వదలినవాడు పరిపూర్ణుడు ఇతడే గుణ రూపములు లేనివాడు. (బూరహాను గారి గ్రంథము 29 పేజీ)

24. గురువనగా సర్వము లోనుండి, నిబిడీకృతమై యుండునట్టిది. నిన్ను రహిత పరచునటువంటిది. (శిలువేరు సైదయ్య గారి గ్రంథం 25 పేజీ)

25. నీవు నేను లేనిదే గురువు. సర్వము గురుస్వరూపమే అడుగడుగునా గురు స్వరూపమే ఉన్నది. (శీలమేరు సైదయ్యా గారి గ్రంథం31పేజీ)

సజ్జన సాంగత్యం యొక్క మహిమ

(వ్యాసం)

శ్లో॥ సత్యం గత్యే నిస్సంగత్యం నిస్సంగత్యే నిర్మోహత్వం
నిర్మోహత్యే నిశ్చల తత్వం నిశ్చలతత్వే జీవన్ముక్తిః.

తా॥ సజ్జన సాంగత్యము వలన సర్వసంగసపరిత్యాగము సర్వసంగ సపరిత్యాగమువలన సర్వభ్రాంతి శూన్యత్వమును సర్వభ్రాంతి శూన్యత్వము వలన చలన రహితమయి యదార్ద వస్తు నిశ్చయాజ్ఞానంబును యదార్ద వస్తుజ్ఞానంబు వలన జీవన్ముక్తియు సంప్రాప్త మగును.

కాబట్టి "సాధుపురుష సంగము గంధ విక్రయనిలయము " గంధము నీకు అందనిదే అయినా సువాసన నీసొంతము. సత్పురుషుల సాంగత్యమునునది అత్తరు అంగడిలో సువాసన వంటిది. అంగడివాడు నీకేమియు యివ్వక పోయినను అక్కడ వెదజల్లుబడే వాసన నీవనుభవింపగలవు అంటారు.

కబీరు. మహాత్ముల యొక్క సన్నిధిలో జన్మ తరించగలదు. ఆత్మా సాక్షాత్కారముఅనునది మహాత్ములైన గురువుల యొక్క అనుగ్రహమే. కాని వేరొకటి కాదు. భగవధానుభూతి పొందిన భక్తుల రూపమే భగవత్స్వరూపము భక్తుని యొక్క వచనమే శాస్త్ర ప్రమాణము సాధు ఏ పుంగవులైన సద్గురువులు సలహాయే మంత్రదీక్ష సత్పురుషులను సేవించుట భగవంతుని సేవించుటయే సాధుసాంగత్యమేదైవకృప సాధువుల మధ్య నిలచుటయే ఉత్కృష్టమైన పుణ్యము.

సత్పురుషుల సన్నిధిలో జ్ఞానమువెదజల్లుబడు తుంది. వారి సన్నిధిలో ఆసీనమైనచాలును. పవిత్రత దానంతట అదే వచ్చి మనలను ఆవరించుకొనును.

గంగ పవిత్రమైనదే కానీ తనలో మునకవేసిన వానినే పవిత్రమొనర్చును. కానీ సాధుపుంగవులు గంగకన్నను పవిత్రులు.

శ్లో॥ సాధునాం దర్శనం పుణ్యం సంభాషణం పాపనాశనం.
స్పర్శనం కోటితీర్దం వందనం మోక్ష దాయకం.

సాధువు పురుషుల దర్శనం వలన పుణ్యమును. వారితో సంభాషించుట చేత పాపనాశనము, వారియొక్క స్పర్శచేత కోటితీర్ధములు సేవించిన ఫలితమును, వారికి పాదాభివందనము చేయుటచేత మోక్షము లభించును. సత్ప్రవర్తన కల్గి మంచి ఆచారముకల్గియుండు మహాత్ముల సాంగత్యమే అంత ఫలితమునివ్వగా శ్రోత్రియం బ్రహ్మనిష్టడై, బ్రహ్మమేనేను నేనే బ్రహ్మము అను నిర్ణయములో ఉన్నవాడై ఆత్మానాత్మా విచారణపరుడై జనన మరణములకు మూలమైన కారణమైన మాయ యెరుకను తొలగించుకొన్నవాడై, యితరుల మాయను పోగోట్టు సమర్ధత గల పూర్ణ గురువు యొక్క సాంగత్యము ఎంత గొప్పదో,

కనుక గురు వద్ద దీక్ష పొందనివాడు ఎన్ని జేసినను ప్రయోజనము లేదు. ఆతడు రాతి మీద వేయబడిన విత్తనములాంటివాడే, కాబట్టి సద్గురువుల తో సాంగత్యము మహత్తరమైనది. నిన్ను జనన మరణ భ్రాంతి నుండి విడుదల పొందింపజేయును. పవిత్రులైన మహాత్ముల సాంగత్యము ఎంతటి ఘోరవిపత్కరపరిస్తితినైనను దాటింపజేయగలదు. యిందుకు ఒక కథ కలదు.

కథ:- విశ్వామిత్ర మహర్షి గొప్ప తపస్సంపన్నుడు. తన తపోబలముచే ఎంతటి కార్యమునైనా అవలీలగా చేయు సమర్ధత గలవాడు.సృష్టికి ప్రతిసృష్టి చేసి త్రిశంకు స్వర్గమును నిర్మించినాడు. ఎన్ని చేసినప్పటికిని విశ్వామిత్రునికి బ్రహ్మర్షి అనే బిరుదు లేదు. అయనను విశ్వామిత్ర మహర్షి అన్నారే కాని బ్రహ్మర్షి విశ్వామిత్ర అనే పేరు ఆయనకు రాలేదు.

వషిష్టునకు మాత్రము బ్రహ్మర్షి అనే బిరుదు కలదు. అయితే విశ్వామిత్ర మహిర్షికి, బ్రహ్మర్షి కావాలనే కోరిక కల్గి బ్రహ్మర్షి వషిష్టులవారి దగ్గరకు వెళ్ళి

నేను బ్రహ్మ ఋషిని కావాలి, అని చెప్పినాడు. అప్పుడు వశిష్టిడు బ్రహ్మజ్ఞాన సంపన్నుడైన వారినే బ్రహ్మర్షి అని పిలుస్తారు. అట్టి బ్రహ్మరుషి కావాలంటే యింద్రియ జయముకావాలి అన్నాడు. ఇంకా ఎందరో మహాఋషుల దగ్గరకెళ్ళాడు. ఎవ్వరూకూడా స్వామీ నీకంటే సమర్థులము కాదు. దీనికి సమర్థుడు ఒక వషిష్ట బ్రహ్మర్షి మాత్రమే అని చెప్పినారు.

అయనే యోగ్యుడు అన్నారు. అప్పుడు విశ్వామిత్రుడు వశిష్టుని దగ్గరకు వచ్చి ఆ బ్రహ్మ తత్వాన్ని తెలుపమన్నాడు. అపుడు వశిష్టుడు దానికి యోగ్యతకావాలి. ఆ విషయం నాకు స్వల్ప, కొంతకాలం ఓపికపట్టు అన్నాడు. అందుకు విశ్వామిత్రునికి కోపమువచ్చి, ఒక రాత్రి సమయాన వషిష్ట ఆశ్రమానికి, నిప్పు పెట్టాడు. వషిష్టుడు అతని భార్యా మాత్రము తప్పించుకొన్నారు.

కాని వారి యిద్దరు పిల్లలు మాత్రం మంటలో పడిచనిపోయారు. అపుడు వషిష్టుని భార్య స్వామీ ఆ విశ్వామిత్రునికి బ్రహ్మజ్ఞానాన్ని తెలిపినట్లయితే యింత అనర్థము జరిగేదికాదుగదా. అన్నది. అందుకు వషిష్టుడు, అతనికి యీ బ్రహ్మజ్ఞానాన్ని ఎలా బోధించను. కామక్రోదములైన అరిషడ్ వర్గముల జయించలేని వానికి యింకా యింద్రియములన్నింటిని నిగ్రహించని వానికి అలాంటి వానికి బ్రహ్మజ్ఞానం అలవడదు.

అంతేకాని నాకు అతని మీద ఎలాంటి ద్వేషములేదు. ఎలాంటి కోపములేదు. అని భార్యతో చెపుతూవుంటే యీ మాటలను చాటుగా ఉన్న విశ్వామిత్రుడు విని వెంటనే వచ్చి వషిష్టుని పాదముములపైబడి క్షమించమని ప్రార్థిస్తాడు. అపుడు వశిష్టుడు నాయనా విశ్వామిత్రా యీ బ్రహ్మ జ్ఞానాన్ని యిది ఇరకు నేను సూర్యుని దగ్గర నేర్చుకొన్నాను.

అక్కడకు వెళ్ళు అనగానే సూర్యుని దగ్గరకు వెళ్ళి విశ్వామిత్రుడు, సూర్యున్ని బ్రహ్మజ్ఞానాన్ని గురించి అడుగుతాడు. అపుడు సూర్యుడు నాయనా నేను యీ లోకాన్ని వెలుగునివ్వటంకోసం, మానవులకు సహాయపడుచున్నాను. నేను ఒక్క నిమిషం ఆగితే యీ బ్రహ్మాండమంతయు కారు చీకటితో కూడుకొని సర్వజీవులుదుఃఖపడతాయి.

కాబట్టి యిదివరకు నేను, ఆదిశేషుడు యిద్దరము యీ బ్రహ్మవిద్యను అనంతదేవుని దగ్గర నేర్చుకొన్నాము. నీవు ఆదిశేషుని దగ్గరకు వెళ్ళమంటాడు.అపుడు ఆదిశేషుడు దగ్గరకొచ్చి బ్రహ్మజ్ఞానాన్ని గూర్చి తెలుపమని అడుగుతాడు, విశ్వామిత్రుడు. అపుడు ఆదిశేషుడు నాయనా యీ బ్రహ్మాండాన్నంతటిని నా తలపై మోస్తున్నాను.

నేను ఏ మాత్రము ఏమరుపాటుగా యున్నచో బ్రహ్మాండము తల్లక్రిందులై, సర్వజీవులు కూడ నశించి పోతాయి. ఆ పాపం నన్ను చుట్టుకొంటుంది. కాబట్టి యీ భూభారాన్ని కనుక నీవు మోయగల్గినట్లైతే చెబుతాను. అంటాడు, ఆదిశేషుడు. అపుడు విశ్వామిత్రుడు ఓహో లెక్కేమిటి మహాతపస్సంపన్నుడను, సృష్టికి ప్రతిసృష్టి చేసిన గొప్పవాడను.

త్రిశంక స్వర్గాన్ని నిర్మించిన నాకే భూగోళం మోయడం ఎంత అని ఆ భూగోళాన్ని ఆదిశేషుని తలపైనుండి తనతలపైకి ఎత్తుకుంటాడు. ఎపుడైతే భూగోళాన్ని ఎత్తుకున్నాడో, విశ్వామిత్రుడు దానిని మోయలేక కృంగిపోతుంటాడు. అపుడు తన తపశ్శక్తి సగం దారపోస్తానంటాడు భూగోళమా ఆగున్నాడు.

అయినను భూగోళము క్రిందికి శూన్యంలోనికి జారిపోతున్నది. తర్వాత తన తపశ్చక్తినంతా దారపోస్తూన్నాను. భూగోళమా ఆగు అన్నాడు. అయినను భూగోళము విశ్వామిత్రునితో పాటు క్రిందికి శూన్యంలోనికి జారిపోతూనే ఉన్నది. అపుడు ఆదిశేషుడినే సలహా అడిగాడు.

ఆదిశేషుడు ఆలోచించి నిష్కల్మషమైన మనస్సుతో త్రికరణ శుద్ధితో శ్రోత్రయం బ్రహ్మనిష్టుడైన బ్రహ్మజ్ఞాన సంపన్నులైన వారి సన్నిధిలో ఎపుడైనా ఒక్కక్షణం కాలంవున్నావా ఉంటే అట్టి క్షణకాలము యొక్కఫలితాన్ని దారబోయి. ఆ భూగోళము ఆగిపోతుంది అన్నాడు.

అపుడు విశ్వామిత్రుడు బ్రహ్మర్షి వషిష్టులవారి సన్నిధిలో ఒక క్షణకాలం నిష్కల్మషమైన మనస్సుతో త్రికరణ శుద్ధితో ఉన్నాను. ఆ క్షణకాలము యొక్క ఫలితాన్ని దారపోస్తున్నాను. భూగోళమా ఆగుమా అని ప్రాదేయపడ్డాడు.వెంటనే అమిత వేగంతో విశ్వామిత్రుని తో పాటు శూన్యంలోకి జారిపోతున్న ఆ భూగోళము టక్కున ఆగిపోయింది.

మరుక్షణం ఆదిశేషుని యొక్క వేయితలలపై నిలిచింది. అపుడు అనుకున్నాడు, విశ్వామిత్రుడు బ్రహ్మర్షి బ్రహ్మజ్ఞాన సంపన్నుడైన వషిష్టుల వారి సన్నిధిలో వారి సాంగత్యము ఒక్క క్షణకాలమునకే ఇంతటి శక్తి ఉంటే బ్రహ్మర్షి బ్రహ్మజ్ఞాన సంపన్నులైన మహాత్ములెంతటి గొప్పవారో ఎంతటి మహాత్ములోయని అని అహంకారహితుడై తన తవశ్శక్తియంతయు క్షీణించి, తన పుణ్యఫలముంతయు క్షీణించిపోవుట చేత, మరలా తపస్సుచేసి, పుణ్యఫలమును సంపాదించి, ఆ పుణ్యఫలితముగా, బ్రహ్మజ్ఞాన సంపన్నుల నాశ్రయించి తుదకు విశ్వామిత్ర బ్రహ్మర్షిగా అయిపోయినాడు.

చూచితిరా శ్రోత్రియం బ్రహ్మ నిష్టులు, బ్రహ్మజ్ఞానసంపన్నులు పరిపూర్ణ పరమ గురువుల యొక్క సన్నిధిలో ఒక్క క్షణకాలము ఉన్నందుకు ఎంతటి ఉపద్రవమునుండి తప్పించుకొన్నాడో విశ్వామిత్రుడు, అందుకనే మానవులా పెద్దలు సాంగత్యము ఎపుడు మరువరాదు. వారితో సావాసమున నీ జన్మతరించి పోగలదు. "**సావాన దోషేగుణాను భవతి**" అన్నారు. మనము ఏ సహవాసము చేస్తామో ఆ గుణమే వస్తుంది.

ఎలాగంటే నీరు స్వచ్ఛమైనదే కాని మట్టితో కలియుట చేత బురదగా మారిపోయినది. అట్టి బురదనుండి మరల మనము స్వచ్ఛమైన నీటిని వేరుచేయాలంటే ఎంతో ప్రయత్నము చేయాలి. కాబట్టి జాగ్రత్తకల్గి ఉండాలి. అలాగే ఇనుము మన్నుతో స్నేహముచేస్తే తుప్పుపడుతుంది. అగ్నితో కలిస్తే శుద్ధ అవుతుంది. అదే యినుము పరుశవేదితో ఉంటే బంగారమవుతుంది.

అలాగే దారము పూలతో స్నేహము చేస్తేదేవుని మెడలో ఉంటున్నది. ఆదారమే కసాయి వానిచేతిలోకి పోతే జీవుల ప్రాణంతీసే ఉరితాడవుతుంది. కాబట్టి నీవు సత్పురుషులైన సద్గురు ఫలసాంగత్యము జీవితాంతము చేస్తూనే ఉండాలి. అపుడే సంకల్ప వికల్పములు కల్గిన మనస్సు నిస్సంకల్పముగా మారి సంకల్పరహితమై పోతుంది. సంకల్ప రహితమే జన్మరాహిత్యము. యిట్టి జన్మరాహిత్యము మనస్సు పొందాలంటే సద్గురు సన్నిధిలో నీవు ఉండవల్సిందే.

శ్లో॥ గురునాందర్శనం జ్ఞానం,- స్పర్శనం మనోనిర్మలం.
సంభాషణంసచల మాయరహితం- వందనం ప్రత్యక్ష పరమవదం.

అందుకే మహానుభావులు సజ్జన సాంగత్యము గూర్చి యింతగా బోధించినారు. యీ సాంగత్యము యొక్క నిర్ణయమును, వాచ్చార్ధముగా కాక లక్ష్యార్ధముగా గురుముఖతాగుర్తెరుగ వలయను కాని యిపుడు కొంతమంది ఏ బాబాలనో ఏ స్వాములనో, ఏ భగవాన్‌లనో, నమ్మికొని వారితో సంభందములేకుండగనే సద్గురువులను చేరకుండగనే సత్‌సాంగత్యకూటములు ఏర్పరచుకొని,

నిత్యము ఏవో కొన్ని నామములను భజనచేస్తూ ఏవో దేవతామూర్తులను పెట్టి పూజలుచేస్తూ, యోగాలు, యజ్ఞాలు, వ్రతములని, దీక్షలని, సప్తాహ ఏకాహములని, బెట్టి మేముకూడ సత్‌సాంగత్యము చేస్తున్నాము. అని అనుకుంటూ, చేస్తూ ఉంటే వారు ఎప్పటికినీ తరించలేరు.

చివరకు మరలా జన్మించవలసినదే. అసలు సత్ సాంగత్యముఅనగా పెద్దల యొక్క సాధుపురుషుల యొక్క పరిపూర్ణ గురువుల యొక్క సమక్షంలో ఆత్మానాత్మ విచారణ చేస్తూ అనాత్మ భావము వీడి ఆత్మభావము నందుచేరి అట్టి ఆత్మభావమునకుకూడా మీరి కేవలాత్మస్తితి జేరుకొరుకై వారితో అన్ని విషయములను వేదాంత శాస్త్రగ్రంథముల దృష్టాంతముతో తెలుసుకోవడమే సత్‌సాంగత్యమనబడును.

వేదాంత గ్రంథములైన బ్రహ్మసూత్ర ఉపనిషత్ భగవద్గీతాది పవిత్ర గ్రంథములు లోని నిర్ణయమును సత్‌పురుషుల సన్నిధిలోప్రతి విషయ ఆద్యాత్మికా విచారణ చేసి తెలుసుకోవలెను." **గుర్మోన్ముఖేన జ్ఞాతవ్యం అన్యధా గ్రంథ కోటిభిః**" సాధు పుషురుల సత్ పురుషులైన సద్గురువులముఖతా మాత్రమే వేదాంతరహస్యములు బోధపడునుకాని, ఎన్ని కోటిగ్రంధములు చదివినప్పటికిని సాధుపురుషులు లేకుండా సద్గురువులు లేకుండా ఎన్ని సత్ సాంగత్యములు పెట్టి నప్పటికీ ఫలితము లేదు.

పైన తెల్పిన విధముగా పెద్దలను కూర్చోబెట్టి వారి సమక్షములో సత్‌సాంగత్యము చేయక త్రిగుణముల యందు చిక్కి అరిషడ్ వర్గములను అంతరించలేక యీషణ త్రయ తాపత్రయీ బందములలో చిక్కియుండిన మనస్సుతో సాంగత్యము చేసినప్పటికినీ ఫలితము శూన్యమేయగును.

అట్లుగాక నిష్కల్మషమైన మనస్సుతో త్రికరణశుద్ధిగా, తమోగుణ రజోగుణముల విడిచి, సత్వగుణప్రధానులై, జనన మరణ భ్రాంతి రహితస్తితి పొందేందుకు అస్కలిత సద్గురు మూర్తిని ఆశ్రయించి తను మన ధనములు ధారబోసి, వారి ఈ జ్ఞానుసారమునడచుకొనుచు గురుభక్తి గురుసేవ, గురునిష్ట, గురుమంత్రమును ఎపుడు మరువకుండా వుండు వారికే జనన మరణ భ్రాంతిరహిత స్తితి కలుగుతుంది. కాబట్టి అట్టి సద్గురువుల సాంగత్యమును ఎన్ని కష్టములు సంభవించినను వదలరాదు.

శ్రుతి॥ " త్రిజగతి సజ్జన సంగతిరేకా, భవతి భవార్ణవతరుణౌనౌకా"

మూడులోకముల యందుకూడా సజ్జన సాంగత్యమొక్కటి మాత్రమే జనన మరణమనే ఘోరసంసార సముద్రమును దాటింపజేయునౌక అన్నారు.

శ్లో॥ యఃస్నాతి శీతతరయా - సాధుసంతిగంగయా
కిం తస్యదానేః కింలోర్దైః, - క్రిందపోభి, కిమధ్యరైః

తా॥ ఎవరు పరమశీతలమైన పుణ్యపురుషులను సాధుసంపర్గమును గంగానది యందు స్నానము చేయుదురో వారికి షోడష మహాదానములేల సప్తసాగర పర్యంతము తీర్ధ స్నానములేల? క్రుచ్చరాంద్రాయణ తపములేల? అశ్వమేధాది యాగములేల? అనగా వీటి అన్నిటికంటే గొప్పఫలమును కలుగజేయునది సజ్జన సాంగత్యమే గొప్పదని భావము

గంగానది తనలో మునకవేసిన వారికి మాత్రమే పవిత్రమొనర్చగలదు. చంద్రుడు శరీర తాపమును మాత్రమే నివారిస్తుంది. సజ్జన సాంగత్యము యీ మూడుకార్యాలను సాధిస్తుంది. యిట్టి సజ్జన సాంగత్యములో ఒక్క ఫలము లభిస్తుంది. అది జనన మరణములనే ఘోరసంసార సాగరాన్ని దాటడానికి, నావగా ఉపయోగపడుతుంది

అందుకే మానవుడా ! ఉత్తమోత్తమమైన మానవజన్మ లభించినందులకు జన్మరాహిత్య విధానమముకొరకై ప్రయత్నము చేయుము. అందుకు నీకు సజ్జనసాంగత్యము తోడ్పడుతుంది.

శ్లో॥ నతపాంసి నతీర్దాని నశాస్త్రాణి జయంతిచ
సంసార సాగరోత్తారే సజ్జనసేవనంవినా.

సంసార సాగరమనే జననమరణ రాహిత్యము కలగాలంటే మంత్రాలు, జపాలు, తపాలు స్నానాలు, తీర్ధాలు, పూజలు, క్షేత్రాలు నగర సంకీర్తనలు దేవీనవరాత్రులు యజ్ఞయాగాదులు పురాణాలు పారాయణాలు యింకేమీ లాభం కలిగించవు.

రామా ఒక్క సజ్జన సాంగత్యసేవనము వల్ల మాత్రమే ఆత్మనాత్మ వివేకము కల్గి తనయందున్న బ్రహ్మమును తానేనని యెరిగినవాడై సంకల్పరహితుడై ఆశారహితుడైయున్న మానవునికి మాత్రమే పరిపూర్ణ పరమగురుస్వరూపస్తితి సంప్రాప్త మౌతుంది. (ని.ఉ.అ.36-44)

శ్లో॥ నాహమిత్యేన"నిర్వాణం" రియూతావతి మూఢతా
సత్సంగమ విచారేభ్యాం- వితత్ ఆశ్వప గమ్యతే

తా॥ నేను దేహము దేహేంద్రియముకాను. అనే దృడ నిశ్చయం సత్సంగ సద్విచారాలచేత, యిట్టి మహోన్నతమైన జన్మరాహిత్య సౌభాగ్యప్రథమైన పరిపూర్ణ పరబ్రహ్మ నిర్వాణ స్తితికి పెద్దల సాంగత్యముచేత మాత్రమే లభిస్తుంది.

యింకా అసలు నేను ఎవరు ? నా స్వరూపమేమిటి ? నాకు ఈ దేహానికి గల సంభంధమేమిటి ? ఈ దేహమును ధరించకముందు నేను ఎక్కడ ఉన్నాను, ఈ దేహమును విడచిన తర్వాత నేను ఎక్కడ వుంటాను ? ఈ భార్యా పిల్లలు, బంధువుల, ధన సంపద, మొదలగునవి నాకు ఎలా ప్రాప్తమైనవి.

వీటన్నిటినీ వదలిపెట్టి ఎందుకు వెళ్ళిపోతున్నాను ? అనే సర్వసంశయములన్నియు, విచ్ఛేద మొనర్చుకొరకై సత్పురుషులైన సాధుపుంగవులు పెద్దలు గురువులు, మహాత్ములు అయినవారిచే సాంగత్యము చేయుటచేత నీకు కలుగును.

కనుక సత్పురుషులైన సాధుపుంగవులు, గురువులు, పెద్దలయొక్క, సాంగత్యము నీవు బ్రతికియున్నంత వరకూ, నీవు పోయేవరకు వదలిపెట్టవద్దు.

జై అచలసద్గురు సాధుపుంగవులకు - జై

-జై గురుదేవ్-